టి. దేవేందర్ గౌడ్

# శాసనసభ ప్రసంగాలు

## 1999 - 2004

**దేవేంద్ర ఫౌండేషన్**

8-25/1, శ్రీనగర్ గ్రామం, తుక్కుగూడ,
మహేశ్వరం మండలం,
రంగారెడ్డి జిల్లా - 501 359

**SAASANASABHA PRASANGALU**

**Selected Assembly Speaches of Sri T. Devender Goud**
**as Cabinet Minister, 1999 - 2004**

**Edited by:**
Vikram Poola

**First Edition:**
March, 2022

**Copies:** 3000

**Price:** 100/-

Published by:
**DEVENDRA FOUNDATION**
H.No. 8-25/1, Srinagar Village,
Tukkuguda, Maheshwaram Mandal,
Rangareddy Dist, Pin: 501 359.

**DTP :**
Ismaiel Baig

**Design & Layout :**
Balu & Prasad P.

**Printed at:**
Kala Jyothi Process Pvt. Ltd.
1-1-60/5, RTC Cross Roads,
Musheerabad, Hyderabad - 500 020.

ప్రజా శ్రేయస్సుకై శాసనాలు చేసే
సందర్భంలో.. అవి ప్రజలకు సంపూర్ణంగా
ఉపయోగపడేందుకు సూచనలు,
సలహాలు ఇచ్చిన మహానుభావులందరికీ
ఈ పుస్తకం అంకితం

# ప్రధాన ప్రసంగాలు

## హోం శాఖ


1. గ్రాంట్ల కొరకు అభ్యర్థన – చర్చ 9
2. 304 నిబంధన కింద చర్చలు 27
3. స్టేట్‌మెంట్స్ 83
4. బిల్లులు – చట్టాలు 149
5. ప్రశ్నలు – సమాధానాలు 171


## సభాపతి ఎన్నిక


1. సభాపతిగా శ్రీమతి ప్రతిభా భారతి ఎన్నిక 287
2. ఉపసభాపతిగా కె. చంద్రశేఖరరావు ఎన్నిక 289


## ప్రభుత్వ తీర్మానాలు


1. గుజరాత్ పెను భూకంపంలో జరిగిన అపార ప్రాణ, ఆస్తి నష్టాలపై తీర్మానం 291
2. న్యూయార్క్ ట్విన్ టవర్స్‌పై తీవ్రవాదులు 11.9.2001న జరిపిన దాడిని ఖండిస్తూ తీర్మానం 293


## సంతాప తీర్మానాలు


1. శ్రీ ఎలిమినేటి మాధవరెడ్డికి సంతాపం 301
2. శ్రీ పి. ఇంద్రారెడ్డికి సంతాపం 303
3. శ్రీ జి. రాగ్యానాయక్‌కి సంతాపం 304
4. లోక్‌సభ స్పీకర్ శ్రీ గంటి మోహన చంద్ర బాలయోగికి సంతాపం 308
5. శ్రీ కరణం రామచంద్రరావుకి సంతాపం 311

# హోం శాఖ

సమాజాభివృద్ధిలో శాంతిభద్రతల పాత్ర కీలకం. పౌర సమాజంలో నిశ్చింత, భద్రతభావం కలుగజేసేందుకు ప్రభుత్వం పూర్తి అప్రమత్తతతో రాజీపడకుండా శాంతిభద్రతల్ని కాపాడాలి. నేరాలు అరికట్టడంలో రాజీలేని వైఖరి అవలంభించాలి. అయితే, ఇది సులభమేమీ కాదు. ముఖ్యంగా, వైవిధ్యంతోపాటు సంక్లిష్టత కలిగిన భారత సమాజంలో ప్రజలమధ్య భిన్న ఆలోచనా ధోరణులు, సైద్ధాంతిక వైరుధ్యాలు, సామాజిక, ఆర్థిక అసమానతలు శాంతిభద్రతలకు పెనుసవాళ్లుగా మారాయి. వీటితోపాటు దేశంలోని కొన్ని అంతర్గత, బహిర్గత శక్తుల ప్రమేయం వల్ల తీవ్రవాదం, సీమాంతర ఉగ్రవాదం వంటి సమస్యలు తలెత్తాయి. కశ్మీర్ సమస్య, ఖలిస్థాన్ ఉద్యమం, తీవ్రవాదం వంటి సమస్యలు ఎక్కడి నుంచి మొదలైనా.. వాటి ప్రభావం దాదాపుగా అన్ని రాష్ట్రాల మీద చూపింది. ఆంధ్రప్రదేశ్‌లో ఈ సమస్యలతోపాటు అనాదిగా కొన్ని ప్రాంతాల్లో ముఠా కక్షలు బలంగా వ్రేళ్లూనుకొని ఉన్నాయి. అదేవిధంగా.. దేశంలోకి ఉదార ఆర్థిక విధానాలు ప్రవేశించాక వైట్ కాలర్ నేరాలు పెరిగాయి. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అమాయకులను మోసం చేయడం ఎక్కువైంది. ఈ సవాళ్లతోపాటు ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే వారు, కొన్ని పార్టీ లేవదీసిన ఉద్యమాలు హింసాత్మకంగా మారడం జరిగింది.

ఈ నేపథ్యంలో **1999-2004** మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి హోంశాఖా మంత్రిగా పనిచేసిన శ్రీ టి. దేవేందర్ గౌడ్ తన విధి నిర్వహణను అత్యంత సమర్థవంతంగా నిర్వహించారన్న పేరు తెచ్చుకున్నారు. ప్రజాస్వామ్యం పట్ల అచంచల విశ్వాసం కలిగిన ఆయన నాడు చోటుచేసుకున్న అనేక అంశాలను అసెంబ్లీ వేదికగా ప్రస్తావించారు. ప్రతి అంశంపైన ప్రజలకు నిజాలు తెలియజెప్పారు. ఆయా సందర్భాలలో వివిధ రాజకీయ పక్షాలు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేశారు. వారు ఇచ్చిన సలహాలు, సూచనలను స్వీకరించారు. పోలీస్ శాఖను పటిష్టపరచడం, ఆధునీకరించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం, అనేక సంస్కరణలను ప్రవేశపెట్టి పోలీస్ వ్యవస్థలో జవాబుదారీతనాన్ని పెంచి ప్రజలకు చేరువ చేయడం శ్రీ టి. దేవేందర్ గౌడ్ సాధించిన విజయాలలో కొన్ని!

# గ్రాంట్ల కొరకు అభ్యర్థన



**15 సెప్టెంబర్, 2000**

**అంశం: 2000 – 2001 సం.నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక(బడ్జెట్)**
**హోం మంత్రి (టి. దేవేందర్ గౌడ్) ప్రసంగం**

అధ్యక్షా, ఈ రోజు పోలీసు పద్దు పైన, ఫైర్ సర్వీసెస్ అదే విధంగా మిగతా పద్దులపైన జరుగుతున్న చర్చల్లో అనేకమంది శాసనసభ్యులు తమతమ అభిప్రాయాలను తెలియజేశారు. చాలా విషయాలు చెప్పారు, చాలా సజెషన్స్ ఇచ్చారు, అదే విధంగా చాల విమర్శలు కూడా చేశారు. మా నర్సింహయ్యగారైతే ఇంకా కొంచెం ముందుకు పోయి శాపనార్థాలు పెట్టారు. ఉదయం నుంచీ అందరూ సభ్యులు దీనిపైన మాట్లాడారు. వారందరికీ నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఈరోజు ప్రభుత్వంలో అతి ప్రధానమైన, కీలకమైనది ఈ పోలీసుశాఖ. గవర్నమెంట్ యొక్క పనితీరును నిర్ణయించడానికి చాలా మంది దీన్ని కొలబద్దగా తీసుకొంటున్నారు. ప్రజానీకంతో చాలా సంబంధాలు ఉన్న శాఖ ఇది కాబట్టి సహజంగానే సమస్యలుంటాయి. ఈనాడు పెరుగుతున్నటువంటి నేరప్రవృత్తి ఒకసారి చూస్తే, మనం ఉన్న పరిస్థితులను అవగాహన చేసుకుంటే, పోలీస్ యంత్రాంగం, పనితీరును మనం ఎసెస్ చేసుకోవడానికి కరెక్టుగా అనలైజ్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది మనది ప్రజాస్వామ్యదేశం. స్వేచ్ఛాయుత వాతావరణంలో అందరూ కూడా ముందుకు పోవడానికి అవకాశం కల్పిస్తున్నాము. జీవనప్రమాణాలు పెరుగుతున్నాయి. దానికి తోడుగా టెక్నాలజిలో మార్పులు వస్తున్నాయి. ఎకానమి కూడా బాగా పెరుగుతున్నది. పోటీతత్వం పెరుగుతున్నది. వాటిమూలంగా అనేక సమస్యలు వస్తున్నాయి. వీటిని

అధిగమించడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఎక్కడ అయితే న్యాయపరంగా ముందుకు పోజాలరో, ఏదోరకంగా సాధించుకోవాలనే తత్వం సమాజంలో పెరుగుతూ ఉంది. అక్కడే నేరాల సంఖ్య పెరుగుతున్నాయి. ఒకవిధంగా చూస్తే చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది. మన రాష్ట్రంలో ఒక్కో ప్రాంతంలో ఒక్కోవిధంగా సమస్యలున్నాయి. ఇవన్నీ వారసత్వంగా వచ్చిన సమస్యలు. అన్నీకూడా కొత్తగా మేము వచ్చిన సమయంలో వచ్చిన సమస్యలుకావు. 30, 40 సంవత్సరాలుగా రాష్ట్రంలో ఉన్న సమస్యలు కొన్ని జిల్లాలలో ఉన్నాయి. ఫ్యాక్షనిజం ఉంది. కరడుకట్టి ఉంది.

తోటి ప్రజలు, డెమోక్రటిక్‌గా, స్వేచ్ఛగా ఉండకుండా, కొద్ది మంది ముఠానాయకులు ఆ ప్రాంతంలో ప్రజలను భయభ్రాంతులనుచేసి, ఆ ప్రాంతంలో తమదే రాజ్యంగా చెలామణి అవుతున్నారు. అది రాష్ట్ర ప్రజానీకానికి తెలుసు. ఎక్స్‌ట్రీమిజమ్ రెండవ వైపు ఉంది. ఇది చాలా జిల్లాలలో, చాలా ప్రాంతాలలో ఉంది. కొన్ని ప్రాంతాలలో రాపిడ్ అర్బనైజేషన్ అవుతూ ఉంది. ఎకనమిక్ యాక్టివిటిస్ పెరుగుతున్నాయి. ఎక్కడ అయితే అర్బనైజేషన్ పెరుగుతున్నదో అక్కడ రౌడీయిజం, ఎకనమిక్ ఓరియెంటెడ్ ప్రాబ్లమ్స్ విపరీతంగా పెరుగుతున్నాయి. ఎకనమిక్ అఫెన్సెస్ పెరుగుతున్నాయి. ఈ విధంగా కొత్త సమస్యలు ఉద్భవిస్తున్నాయి. వీటినన్నింటిని కూడా సమర్థవంతంగా ఎదుర్కొంటూ శాంతి భద్రతలను పరిరక్షించవలసిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. వాటిని పరిష్కరించడానికి యంత్రాంగాన్ని సిద్ధం చేసుకుంటూ ముందుకు పోతున్నాము. ఒకసారి గౌరవ సభ్యులకు జవాబు చెప్పే ముందు కొన్ని వాస్తవాలను వారి ముందు పెట్టదల్చుకున్నాను. మాకు ఇచ్చిన సమయం తక్కువగా ఉంది. ఎక్కువ సమయం తీసుకోకుండా ఈనాడు ఫాక్షన్స్ ఒకసారి చూస్తే, నేడు 30, 40 సంవత్సరాల చరిత్రలోకి వెళ్లదల్చుకోలేదు.

అది అందరికి తెలుసు. కఠినంగా వ్యవహరించడంతో,స్వేచ్ఛగా ఉండి, కొంతమంది పోలీసు అధికారులను అక్కడ ఖచ్చితంగా ఉండాలని చెప్పాము. ఆ విధంగా క్లియర్‌కట్‌గా గైడ్‌లైన్సు ఇచ్చాము. గ్రామాల్లో వెహికిల్స్ చెకింగు చేస్తున్నారు. ఇల్లీగల్ వెపన్స్ బాగా బయటికి తీసుకువస్తున్నారు. చాలామందికి గన్‌మెన్‌లను విత్‌డ్రా చేశాము. ఆ విధంగా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాము. దానివల్ల కొంతవరకు తగ్గింది. ఫాక్షన్స్‌వల్ల మర్డర్స్ చూస్తే – 1996లో 43, 1997లో 29, 1998లో 39, 1999లో 19, ఈ సంవత్సరం ఇప్పటి వరకు ఏడుగురు మాత్రమే చనిపోయారని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఆ విధంగా ఫ్యాక్షన్‌పై తీసుకున్న చర్యలవల్ల కొంతవరకు ఫలితాలు వస్తున్నాయి. అయితే, సమస్య అంతా తీరిపోయింది అనను.

ఎక్కడ కూడా రాష్ట్రంలో ఫ్యాక్షన్స్ లేవని చెప్పడంలేదు. ఇప్పటికి కూడా ఇంకా ఎదుర్కోడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. ప్రజలు కూడా ఫ్యాక్షన్ వల్ల ఇబ్బంది పడుతున్నారు. ఆ విషయంలో ప్రజలను చైతన్యవంతం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఏ సమస్య అయినా సరే పభుత్వ యంత్రాంగం ద్వారానే సమస్యలు పరిష్కారం జరగవు. ప్రజాస్వామ్యంలో ప్రజలను భాగస్వాములను చేయాలి, చైతన్యం తీసుకురావాలి. చివరకు ఈ సమస్యల మూలంగా లాభపడేది ఏ కొద్దిమందో అయితే నష్టపోయేది లక్షలాదిమంది ఉన్నారు. వారి పరిస్థితులను ఫాక్షన్ లీడర్లు వాడుకుంటున్నారు. ఆ వ్యక్తుల చరిత్ర చూస్తే, వారు అంతా పేదవారు, అమాయకులు, నిరక్షరాస్యులు వారిని

ఉపయోగించుకొనడానికి ఫాక్షన్ లీడర్లు అంతా ఆ ప్రాంతంలో ప్రయత్నం చేస్తున్నారు. అలాంటి ప్రజానీకంలో చైతన్యం తీసుకువచ్చి, ఆర్థికపరమైన ఇబ్బందులు, సంఘపరంగా ఉన్న వెనుకబాటుతనం వల్ల ఎక్స్ప్లాయిట్ కాకుండా వారిలో చైతన్యం తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఫలితంగా ఈ రోజు వారిని జనజీవన స్రవంతిలోకి తీసుకుని వస్తున్నాము. నీరు – మీరు కార్యక్రమంలో ఫ్యాక్షన్ విలేజెస్‌లో వారు ముందుకు వచ్చి ట్యాంక్సు బాగు చేసుకుంటామంటున్నారు. గ్రామాల్లో ఇది జరగడానికి వీలులేదు అని కొందరు అంటున్నారు. ప్రజలు ధైర్యంగా ముందుకు వస్తున్నారు. ఇంటర్‌యాక్టు అవుతున్నారు.

It is the problem of not only Police Department, but also of other departments of the Government. గ్రామాల్లో మంచినీరు లేదు. ఆ విధంగా భయంకరంగా ఉంది. నలుగురు వ్యక్తుల మధ్యఉన్న తగాదా వల్ల మొత్తం గ్రామంలో తగాదాలు పెడుతున్నారు. అభివృద్ధి లేకుండా జరుగుతున్నది. ప్రజలను ఎడ్యుకేట్ చేయడం వల్ల చైతన్యం వస్తూ ఉంది. దాని మూలంగా ఫాక్షన్ నుంచి బయటకు తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నాము. దానిని టోటల్‌గా తీసివేయడం మాత్రం ఇప్పట్లో సాధ్యంకాదు. ప్రయత్నాలు మాత్రం చిత్తశుద్ధితో గట్టిగా చేస్తున్నాము. ఫలితాలు వస్తున్నాయి. అందరూ సహకరించాలి. అప్పుడు మనం అనుకున్న గమ్యం చేరుకోవడానికి అవకాశం ఉంటుంది. ఇదే విధంగా రాష్ట్రంలో ఇంకొక ప్రధానమైన సమస్య ఉంది.

అంటే, మతపరమైన సమస్యలున్నాయి. 20–30 సంవత్సరాలుగా, ప్రధానంగా హైదరాబాదు నగరం, మిగతా ప్రాంతాలను చూస్తే, ఎక్కడ చూసినా మతకల్లోలాలు ప్రతి చిన్న విషయానికి సృష్టించడం, భయభ్రాంతులను చేయడం జరుగుతున్నది. ఏదైనా ఒకచిన్న సంఘటన జరగడం, రాష్ట్రవ్యాప్తంగా ఇబ్బంది పడుతున్నాము. దీనిని ఆసరాగా చేసుకుని రాజకీయపార్టీలు, రాజకీయంగా దీనిని ఏదో రకంగా అడ్డు పెట్టుకుని కార్యక్రమాలు చేసిన సంఘటనలు మనం చాలా చూశాము. రాష్ట్ర ప్రజానీకానికి తెలుసు. వాటినన్నిటిని కంట్రోలు చేయడానికి ఏ విధంగా తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత, కాంప్రమైజ్ లేకుండా చాలా పకడ్బందీగా చర్యలు తీసుకోవడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి.

Behalf of the Government, thank all the political parties, Peace Committees and every one concerned for having peacefully and successfully ending the Lord Ganesh procession. గణేష్ ఉత్సవంలో 6 లక్షల మంది పాల్గొన్నారు. ఏదో ఒక ఉత్సవం నిర్వహిస్తుంటారు. పబ్లిక్ మీటింగ్స్ జరుగుతుంటాయి. అనేకరకమైన ఉద్యమాలు వస్తుంటాయి. లక్షలాది మంది ప్రజానీకం ఉన్న సిటి, ఇక్కడ ఏ చిన్న విషయం జరిగినా ఇబ్బందులు ఏర్పడుతుంటాయి. లాస్ట్ ఇయర్, ఈ ఇయర్ కూడా మతకల్లోలాలు వల్ల ఎవరు కూడా చనిపోలేదు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉందని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. అందరూ సహకరిస్తున్నారు. ప్రతి ఒక్క రాజకీయ పార్టీలవారు, ప్రతి ఒక్కరూ కూడా బాధ్యతతో వ్యవహరిస్తున్నారు. ప్రజలు కూడా చక్కగా కోఆపరేట్ చేస్తున్నారు. వారిని అభినందిస్తున్నాను. ఎటువంటి సంఘటనలు జరగకుండా, ముందుకు పోతున్నాము. అన్ని పొలిటికల్ పార్టీల లీడర్స్‌ను

ప్రభుత్వం తరపున అభినందిస్తున్నాను. మంచి మత సామరస్యంతో, వివిధ మతాల వారు అన్నదమ్ముల మాదిరిగా ఉండే సంస్కృతి మనది. పీస్ కమిటీలు పెట్టాము. పండుగల సమయంలోనే కాకుండా రెగ్యులర్‌గా ఈ కమిటీలు కలవాలి.

వివిధ మతాలకు సంబంధించినవారు అన్నదమ్ముల వలే ఉండేలా ప్రయత్నం చేస్తున్నాము కనుకనే ఎటువంటి ఇబ్బందులు లేవు. ఇతర ప్రాంతాలలో వచ్చినా మన దగ్గర రావడంలేదు. ఈ మధ్యకాలంలో దీన్‌దార్ సంస్థలు, ఐ.ఎస్.ఐ. యాక్టివిటీస్ కానీ ఏవిధంగా బ్లాస్ట్స్ జరిపాయి, ఏవిధంగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలోని ప్రజలలో ఎంత ఆందోళన కలిగిందో, దానిని ఆసరాగా తీసుకుని కొన్ని రాజకీయ పార్టీలవారు రాజకీయం చేసే ప్రయత్నం చేశారో అందరికీ తెలుసు. ఏకంగా తెలుగుదేశం పార్టీనో, కేంద్రంలో గల ప్రభుత్వమో, కొన్ని రాజకీయపార్టీలు, రాజకీయ శక్తుల్తో చేయిస్తున్నారని ఎంతో మంది మాట్లాడారు. మేము ఆ రోజునే మాట్లాడాము. తొందరపడరాదని చెప్పాము. తప్పకుండా దాన్ని వెనుక బలమైన శక్తులు పని చేస్తున్నాయని, ఖచ్చితంగా పట్టుకుని తీరుతాము అని అన్నాము. పట్టుకున్నాము. 12 ప్రదేశాలలో బాంబు బ్లాస్టులు జరిగాయి. 7 ప్రదేశాలలో మన వద్ద, కర్నాటకలో ఒకచోట, గోవాలో ఒక చోట జరిగాయి. చాలా ఆందోళనగా ఉంది.

> **వివిధ మతాలకు సంబంధించినవారు అన్నదమ్ముల వలే ఉండేలా ప్రయత్నం చేస్తున్నాము కనుకనే ఎటువంటి ఇబ్బందులు లేవు. ఇతర ప్రాంతాలలో వచ్చినా మన దగ్గర రావడంలేదు.**

ఏ మసీదులోనో, చర్చిలోనో చిన్న బాంబు పెట్టడం, ఆ ప్రాంతంలో ఉద్రిక్తత వాతావరణం వచ్చి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో ప్రజలు ఆందోళన చెందడం, ఏం జరుగుతుందో, ఎవరు చేస్తున్నారో తెలియని పరిస్థితులలో పోలీసులు ఉండడం జరిగింది. ఈ పరిస్థితులలో పోలీసులు దీని వెనుక దీన్‌దార్ సంస్థ ఉందని బయటకు తీయగలిగారు, 29 మందిని అరెస్టులు చేశారు. ఇంటరాగేషన్ చేశారు. వారు ఇచ్చిన సమాచారాన్ని బట్టి ఏవిధంగా అల్లకల్లోలాన్ని సృష్టించడానికి చేశారో తెలిసింది. పోలీసులు పకడ్బందీగా పట్టుకున్నారు. వాటిని నిలుపగలిగారు. దానికి ప్రత్యేకంగా వారిని అభినందిస్తున్నాను. మన రాష్ట్రంలోనే కాదు, మొత్తం దేశమే మనవైపున చూసింది. చాలా చక్కగా ఈ సంస్థ కార్యకలాపాలను పట్టుకోగలిగారని అన్నారు. సౌత్ ఇండియాలోనే కాకుండా, ఇతర ప్రాంతాలకు కూడా ఈ కార్యకలాపాలు తీసుకుపోయిన సందర్భంలో ఆపగలిగాము. ఆ రోజు నుంచి ఎటువంటి బాంబుదాడులూ లేవు. ప్రజలలో ఒక విధమైన నమ్మకాన్ని, విశ్వాసాన్ని కలగచెయ్యగలిగాము. ఇటు కేంద్రప్రభుత్వం కూడా మన రాష్ట్రాన్ని ఈ విషయంలో ప్రత్యేకంగా చాలా మెచ్చుకోవడం జరిగింది. 45 మందిని పట్టుకోవడం, అందులో 29 మందిని మన వద్ద, కర్నాటకలో 16 మందిని పట్టుకోవడం జరిగింది. మన రాష్ట్రంలో ప్రధానమైన సమస్య తీవ్రవాదం.

ఈ సమస్యను చూస్తే గత 30 సంవత్సరాలకుపైగా రాష్ట్రంలో శ్రీకాకుళం నుంచి బయలుదేరి చాలా ప్రాంతాలలో ఈ సంస్థలు అనేక రకాలుగా విస్తరించి ఇంచు మించు చాలా జిల్లాలలో

ప్రధానమైన సమస్యగా ఎట్లా మారిందో మనకు తెలుసు. దీని విషయంలో చూస్తే, ఇదికేవలం పోలీసు డిపార్ట్‌మెంట్‌కే కాకుండా, కలెక్టర్లను కూడా ఇన్‌వాల్వ్ చేసి, వారి ద్వారా చాలా కార్యక్రమాలు తీసుకున్నాము. ముఖ్యంగా సరెండర్ పాలసీ మీద ప్రకటన చేసిన తరువాత చాలామంది సరెండర్ కావడం జరిగింది. చాలామందిని రీహ్యాబిలిటేట్ చేసే ప్రయత్నం చేస్తున్నాము. ఫలితంగా గత సంవత్సరం కంటే ఈసారి చాలా వరకూ తగ్గింది. ఆ విధంగా 118 హత్యలు, వీటిలో 37 మంది పోలీస్ పీపుల్ ఉన్నారు. 660 గత సంవత్సరం అఫెన్సెస్ జరిగితే ఈ సంవత్సరం 66 హత్యలలో 29 మంది చనిపోయారు. 264 అఫెన్సెస్ మాత్రమే జరిగాయి. రాష్ట్రంలోగల పి.డబ్ల్యు.జి.నే కాకుండా జనశక్తి, సిపియు, ఎస్ ఐ, ప్రజా ప్రతిఘటన, న్యూ డెమాక్రసీ, రెడ్‌స్టార్, ఆర్‌వోసి వంటి వాటికి సంబంధించినవారి పైన 41 మర్డర్ కేసులలో ఇన్‌వాల్వ్ అయి ఉన్నారు.

గవర్నమెంట్ ఎఫర్ట్స్ వల్ల 655 మంది తీవ్రవాదులు అరెస్ట్ అయి ఉన్నారు. అందులో 315 మంది తీవ్రవాదులు సరెండర్ అయి ఉన్నారు. సరెండర్ పాలసీ ప్రకటించిన తరువాత సరెండర్ కావడం జరిగింది. 125 మంది ఎక్స్‌చేంజ్ ఆఫ్ ఫైరింగ్‌లో చనిపోయారు. 226 వెపన్స్ దొరికాయి. 5,460 రౌండ్స్ అమ్యూనిషన్ దొరికింది. 250 జిలెటిన్ స్టిక్స్, గ్రెనేడ్స్ చాలా పెద్దయెత్తున దొరికాయి. వాటిని పట్టుకోవడం జరిగింది. దానికి తోడు కేంద్రప్రభుత్వం కూడా కో ఆర్డినేషన్ ఏర్పాటు చేసి ఈ రాష్ట్రంలోనే కాకుండా, ఇతర రాష్ట్రాలలో కూడా మహారాష్ట్ర, ఒరిస్సా, మధ్యప్రదేశ్‌లకు వెళ్లి యాక్టివిటీస్ చెయ్యడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయని, సమస్యలు వస్తున్నాయని కేంద్రప్రభుత్వం కూడా చొరవతీసుకుని, అన్ని రాష్ట్రాల మధ్యన కోఆర్డినేషన్ ఏర్పాటు చేసి, ఆవిధంగా ముందుకు పోవడం జరుగుతోందని మనవి చేస్తున్నాను. దానికితోడు కేంద్రప్రభుత్వం కూడా ఆర్థిక సహాయం బాగా చేస్తోంది. కొంత మాడ్రనైజేషన్‌కు అవకాశం ఏర్పడింది.

ఈ సంవత్సరం ఎప్పుడూ లేని విధంగా 11వ ఫైనాన్స్ కమిషన్‌లో రూ.60 కోట్లు ముందుగా ఇచ్చారు. అదే కాకుండా ఇటీవల అదనంగా మరొక రూ.29 కోట్లు 11వ ఫైనాన్స్ కమిషన్ ఇయర్ మార్క్ చేశారు. వాటికి తోడుగా ట్రెయినింగ్ ప్రోగ్రామ్స్ ఎఫెక్టివ్‌గా చేసుకోడానికి రూ.2.50 కోట్ల గ్రాంటును కూడా ఇవ్వడం జరిగింది. జిల్లాలలో తీవ్రవాద సోదరులకు మరొకసారి ఈ సభ ద్వారా విజ్ఞాపన చేస్తున్నాను. ఈనాడు మనకు సరెండర్ పాలసీ ఉంది. చాలా మంది జనజీవన స్రవంతిలోకి వస్తున్నారు. చాలామంది సరెండర్ అవుతున్నారు. రెగ్యులర్‌గా డిస్ట్రిక్ట్ మినిస్టర్స్, ఇన్‌ఛార్జి మినిస్టర్స్ నాయకత్వంలో మీటింగ్స్ ఏర్పాటు చేసుకోవాలని చెప్పాము. ఆ విధంగా సరెండర్ అయితే వారికి రీహాబిలిటేషన్ వంటివి కల్పించాలని మొన్ననే నిర్ణయం తీసుకుని ఆవిధంగా ఎవరు సరెండర్ అయినా సరే జనజీవన స్రవంతిలోకి రమ్మని చెబుతున్నాము. డెమోక్రసీలో అనేక రంగాలున్నాయి. అనేక అవకాశాలు ఉన్నాయి. వాటిని ఉపయోగించుకోవాలని, తీవ్రవాదాన్ని వదిలిపెట్టాలని మీ ద్వారా అప్పీల్ చేస్తున్నాను. రాష్ట్రంలో చాలా అవకాశాలున్నాయి.

ప్రభుత్వం యొక్క కార్యక్రమాల వల్ల జన్మభూమి, సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్స్ వంటివి వచ్చిన తరువాత ప్రజల భాగస్వామ్యం చాలా పెరిగిపోయింది. బడుగు, పేదవర్గాలవారి సమస్యలను చర్చించడానికి అనేక వేదికలు, అనేక అవకాశాలు వచ్చాయి. తీవ్రవాదులు జనజీవన స్రవంతిలోకి

రావాలి. వారికి కావలసిన సహాయ సహకారాలు అందించడానికి ఎల్లవేళలా ప్రభుత్వం ముందుకు వస్తుంది. ఏవయినా ఇబ్బందులు వస్తే, సెంట్రల్ గవర్నమెంట్‌స్థాయిలో సెల్‌ను పెడుతున్నాము. అదేరకంగా జిల్లాలలో ఇబ్బందులు వస్తే, రాష్ట్ర స్థాయిలో సెల్‌పెట్టి, వారికి రీహ్యాబిలిటేషన్ చెయ్యడానికి, వారి విషయంలో సింపథటిక్‌గా పరిశీలన చేసి, సహాయం చెయ్యడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియచేస్తున్నాను. మరొక ప్రధానమైన సమస్య ఉంది. మహిళల మీద జరుగుతున్న అత్యాచారాలు. ఇది కొంత ఆందోళన కలిగిస్తున్నది. ఈ కేసుల సంఖ్య పెరుగుతున్నది. దీనికి కారణం జిల్లాలలో చాలా మంది సోదరీమణులు డ్వాక్రా కార్యక్రమాలలో పాల్గొని, వారిలో చైతన్యంకానీ, అన్నిటి కంటే ఎలక్ట్రానిక్ మీడియావల్ల చాలా క్రైమ్ పెరిగింది.

అది కూడా ఒక కారణం. మహిళల మీద అత్యాచారాలు చాలా రిపోర్ట్ అవుతున్నాయి. పోలీస్ యంత్రాంగానికి చాలా స్పష్టంగా చెప్పాము. ఖచ్చితంగా ఇటువంటివి రిజిస్టర్ చెయ్యండి, ఎటువంటి కేసయినా తప్పకుండా రిజిస్టర్ చెయ్యండి, వారిమీద ఎటువంటి కేసులు వచ్చినా, రిజిస్టర్ చేసి, ఇన్వెస్టిగేట్ చెయ్యవలసిన అవసరం ఉంది. చాలా విపరీతంగా కేసులు పెరుగుతున్నాయి. వీటితోబాటు కొన్ని సామాజిక సమస్యలు అంతుబట్టకుండా ఉన్నాయి. గనుకనే కౌన్సిలింగ్ సెంటర్స్‌ను పెద్ద ఎత్తున పెంచాలని అనుకుంటున్నాము. వీటితో బాటు మహిళల సమస్యలను పరిష్కరించడానికి ఉమెన్ కానిస్టేబుల్స్ రిక్రూట్‌మెంట్ కూడా ఎక్కువ చేయాలనే నిర్ణయం కూడా తీసుకున్నాము. కార్యక్రమాలు మొదలు పెట్టాము.

ఇంకా ఎఫెక్టివ్‌గా చేస్తామని కూడా తెలియజేసుకుంటున్నాను. ముఖ్యంగా ఈరోజు ప్రభుత్వంలో నాలుగు మహిళా కోర్టులు, ఆరు ఫ్యామిలీ కోర్టులు ఉన్నాయి. ముఖ్యంగా ఐ.పి.సి.లో ఉన్న బెయిల్ ప్రొవిజన్స్ 354, 376, 494, 498లను పకడ్బందీగా చేయాలని, ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్స్‌ను పెద్ద ఎత్తున ఇంకా తెరవాలని అనుకుంటున్నాము. ఇప్పటికే చాలా వరకు కౌన్సిలింగ్ సెంటర్స్ పనిచేస్తున్నాయి. ఇంకా పెంచాలని అనుకుంటున్నాము. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా దురదృష్టం ఇంకా మనం సమానత్వం గురించి మాట్లాడుతున్నాము. ముఖ్యంగా బడుగు, బలహీనవర్గాలు, అట్టడుగువర్గాలపైన చాలా దౌర్జన్యాలు జరుగుతూఉన్నాయి. వాటిని పకడ్బందీగా కంట్రోల్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం తగ్గు ముఖంపడుతూ ఉన్నదని తెలియజేసుకుంటున్నాను. 1995వ సంవత్సరంలో 2004, 1996వ సంవత్సరంలో 1997, 1997వ సంవత్సరంలో 2122, 1998వ సంవత్సరంలో 2056, 1999వ సంవత్సరంలో 1966 కేసులు వచ్చాయి గనుక ఇక్కడ కూడా చాలా ఎఫెక్టివ్‌గా ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. ఇవిగాకుండా మర్డర్స్, డెకాయిట్స్, రాబరీస్, జనరల్‌క్రైమ్స్ దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే సౌత్‌లో అందరికంటే లోయస్ట్‌లో వున్నామని, రాష్ట్రంలో ఈనాడు 19వ స్థానంలో వున్నామని, మనవాళ్లు ఎఫెక్టివ్‌గా ఫంక్షన్ చేస్తున్నందువలననే కంట్రోల్ చేయగలుగుతున్నామని మనవి చేసుకుంటున్నాను.

ముఖ్యంగా డిపార్ట్‌మెంట్‌ను గేరప్ చేసుకోవడానికి ఫింగర్ ప్రింట్స్ కానీ, ఇంకా సైంటిఫిక్ మెథడ్స్‌ను వాడుకుని, ఎవిడెన్స్‌ను గాదర్ చేయడానికి మోడరన్‌గా ఆధునికమైన పద్ధతిలో

ఇన్వెస్టిగేషన్ చేసుకోవడానికి కావలసిన సహకారాలు డిపార్ట్‌మెంట్‌కు అందజేయడం జరుగుతూఉన్నది. అదేవిధంగా మోడరనైజేషన్‌కు, మ్యాన్ పవర్ ఆఫ్ ప్లానింగ్‌కు కావలసిన ఏర్పాట్లు చేస్తున్నాము. ఈనాడు వైట్‌కాలర్ అఫెన్సెస్ కానీ, బోగస్ కంపెనీలు కానీ, అదే విధంగా దొంగనోట్ల చెలామణి బాగా జరుగుతూ ఉన్నది. ఈ రోజు టెక్నాలజీ పెరిగింది. దానికి తోడుగా ఇతర ప్రాంతాల నుంచి ఈ దొంగనోట్లు పెద్ద ఎత్తున రావడం, వాటినన్నింటిని ఎఫెక్టివ్‌గా మనవాళ్లు పట్టుకోవడం జరుగుతూ ఉన్నది. ఈ విషయంలో డిపార్ట్‌మెంట్ చాలా పకడ్బందీగా పని చేస్తున్నది.

కాకపోతే ఒకటి మాత్రం ఈ విషయంలో అర్థం చేసుకోవాలి. ముఖ్యంగా డిపాజిటర్స్ విషయానికి వచ్చేసరికి ప్రభుత్వం ఒక్కటే డిపాజిటర్స్‌ను రక్షించాలంటే సాధ్యంకాదు. ఎవరి డబ్బులు వాళ్లవి జాగ్రత్తగా ఉంచుకోవలసిన అవసరం ఉన్నది. ఎవరో ఒకరు వడ్డీ ఎక్కువగా ఇస్తున్నారని చెప్పి, ఇంకా ఏదో రకమైన ప్రకటనలు చూసి అందులో డబ్బులు పెట్టడం, అతను, వీళ్ల బాగున్నంతసేపు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఒకేసారి అతను ముంచితే ఇమీడియట్‌గా పోలీసుస్టేషనుకు వచ్చి ఆ సొమ్ము ఇప్పించాలని అంటే అది ఏ రకంగా సాధ్యం అవుతుందనేది ఆలోచన చేయాలి. అనేకరకాలైన లొసుగులు అందులో ఉన్నాయి. వాటినన్నిటిని కూడా సాధించాలంటే చాలా ఇబ్బందికరంగా ఉంటుంది.

ఎన్ని చట్టాలువున్నా, ఏమి వున్నా ఇండివిడ్యువల్‌గా ఎవరికి వాళ్లు జాగ్రత్త పడితే బాగుంటుందని, మోసపోవద్దని, ఈ విషయంలో చాలా వరకు ప్రజలను ఎడ్యుకేట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ముఖ్యంగా రౌడీయిజం లాంటి కార్యక్రమాలు చాలా వరకు కంట్రోల్‌లో ఉన్నాయి. వారి విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారు. 7 కోట్ల 60 లక్షల జనాభాఉన్న ఇంత పెద్ద రాష్ట్రంలో ఈ సమస్యలు అక్కడక్కడ వస్తూనే ఉంటాయి. చాలా పకడ్బందీగా కంట్రోల్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇంత చేస్తూవున్నా, ఇంకా కొన్ని కార్యక్రమాలు పెరుగుతూ ఉన్నందున ఈనాడు మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా పోలీసు వ్యవస్థలో కూడా చాలా మార్పులు తీసుకురావాలనే ప్రయత్నాలు మొదలు పెట్టాము. దీనిలో ఈనాడు రాష్ట్ర వ్యాప్తంగా అనేక చట్టాలు ఉన్నాయి. దాని మూలంగా చాలా కన్‌ఫ్యూజన్ వస్తున్నది. స్వాతంత్ర్యం రాకముందు ఎన్నడో తయారు చేసిన చట్టాలు ఇప్పటికి కొనసాగుతున్నాయి. ఇంత లోపల చాలా మార్పులు వచ్చాయి.

ఈ మార్పులకు అనుగుణంగా చట్టాలను మార్చాలని ఈనాడు పోలీసు యాక్ట్‌ను కూడా మారుస్తున్నాము. సింగిల్‌గా రాష్ట్రవ్యాప్తంగా ఒకే ఒక పోలీసు యాక్ట్‌ను తీసుకురావాలని అనుకుంటున్నాము. దానిలో అనవసరమైన సెక్షన్స్‌ను తొలగించి పోలీసు యంత్రాంగం బాధ్యతాయుతంగా పనిచేసే విధంగా చట్టాలను తీసుకురావాలని అనుకుంటున్నాము. అదేవిధంగా రివిజన్ ఆఫ్ మ్యాన్యువల్స్ కూడా ఆల్‌మోస్ట్ పూర్తి అయింది. విజయరామారావుగారు ఇచ్చిన సూచనలు ఉన్నాయి. అదేవిధంగా పోలీసు అధికారులు, అనధికారులు, ఈ రంగంలో అనుభవం ఉన్న వ్యక్తులందరి సూచనలు తీసుకుని మ్యాన్యువల్స్ కూడా ప్రిపేర్ చేస్తున్నాము. కాలానుగుణంగా ఈనాటి అవసరాలకు అనుగుణంగా స్ట్రక్చర్‌లోచాలా మార్పులు తీసుకువస్తున్నామని, తొందరలోనే

మీముందుకు వస్తున్నామని ఈసందర్భంగా తెలియజేసుకుంటున్నాను. అదేవిధంగా రోడ్డు ప్రమాదాలు రాష్ట్రంలో ప్రతి సంవత్సరం 8 వేల మంది చనిపోతూఉన్నారు. మనదేశంలో జరిగిన యుద్ధాల కంటే ఎక్కువ మంది రోడ్డు ప్రమాదాలలో చనిపోతూఉన్నారు. ఇది చాలా భయంకరంగా ఉన్నది.

ఈమధ్య కాలంలో రోడ్లు బాగా ఇంప్రూవ్ కావడంతో రోడ్డు ప్రమాదాలు కూడా విపరీతంగా పెరగడంతో రోడ్డుసేఫ్టీ కూడా ఆలోచన చేయవలసిన అవసరం ఉన్నదని, దానికి ఒక అథారిటీని క్రియేట్ చేయడానికి తొందరలోనే శాసనసభ ముందుకు చట్టం తెస్తున్నాము. అది ప్రిపేరై ఉన్నది. రోడ్డుపైన ట్యాక్సెస్ కలెక్ట్ చేస్తూ వున్నాము. అవన్నీ ఈ అథారిటీకి ఇచ్చి ఎంటైర్ హైవేస్ పైన మొత్తం ఒక ఆంబులెన్స్‌ను, పెట్రోలింగ్‌ను పెట్టినట్లయితే యాక్సిడెంట్ జరగగానే ఇమీడియట్‌గా అక్కడకు పోగలిగే వాతావరణం ఏర్పడడానికి ఈ రోడ్ అథారిటీని క్రియేట్ చేస్తున్నాము. ట్రాఫిక్ చాలా పెద్ద సమస్యగా మారిపోయింది.

ఈ ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి అవన్నీ కూడా ఇందులో పొందుపరుస్తున్నాము. ఒక హైవేలో చిన్న యాక్సిడెంట్ జరిగితే రెండు గంటలు, మూడు గంటలు ట్రాఫిక్ అంతా బ్లాక్ అయిపోతున్నది. ఒక్క హైదరాబాద్ నగరం చూసినట్లయితే ప్రతి సంవత్సరం లక్ష వెహికల్స్ క్రొత్తగా యాడ్ అవుతున్నాయి. ఇప్పుడు ఆల్రెడీ10 లక్షల వెహికల్స్ నడుస్తున్నాయి. ఆవిధంగా విపరీతమైన వెహికల్స్ రద్దీ పెరిగిపోవడం మూలాన ఈ ఫైన్స్అథారిటీకి ఇచ్చి పకడ్బందీగా కార్యక్రమాలు చేయాలని అనుకుంటున్నాము. ముఖ్యంగా మెడికల్ ఫెసిలిటీస్, రోడ్ సేఫ్టీ స్టడీ చేయించడం, హైవే పెట్రోలింగ్ చేయించడము ఇవన్నీ అందులో పెట్టాలని అనుకుంటున్నాము. 85 వేల మంది పని చేస్తున్న డిపార్ట్‌మెంట్ గనుక సభ్యులు ప్రస్తావన చేసిన విషయాలు, అదేవిధంగా బైట ప్రజల ఒపీనియన్ తీసుకుని ఎంతమంది పనులు చేసినా ఇంకా విమర్శలు ఈనాడు వస్తున్నాయి. ఆవిధంగా ఎట్టి పరిస్థితులలో ఎక్కడా కుడా వదిలి పెట్టలేదు. వదిలి పెట్టేది కూడా లేదు. ఆవిధంగా చాలా పకడ్బందీగా ఉండడం జరుగుతాఉన్నది. ఎన్ని చేసినా ఒక్కటి మాత్రం ఇంటర్నల్‌గా కంప్లయింట్స్ కూడా చాలా వస్తున్నాయి. పోలీసులు ప్రజలతో సరిగ్గా ఉండడంలేదు.

రూడ్‌గా బిహేవ్ చేస్తున్నారని ఒక మర్యాదస్థుడైన వ్యక్తి పోలీసుస్టేషన్‌కు పోవాలంటే జడుస్తూ వున్నాడు అనేది ఎక్కడ సెమినార్స్ పెట్టినా కంప్లెయింట్‌గా వస్తున్నది. I am not the counsel for the police department. I am the public representative. I represent the public. I always tell my officers as not to think that I am going to defend them in the House. But whenever they do a good thing, definitely I will defend them. Come what may. But if they commit any mistake, I am not going to spare them. చాలామటుకు సమస్యలు వున్నాయని విమర్శలు వస్తున్నాయి. విమర్శలను అధిగమించాలంటే ఒకవ్యక్తిని పట్టుకొని మార్చడానికి ప్రయత్నిస్తే సరిపోదు. సిస్టం చెక్‌చేసే యంత్రాంగాన్ని సృష్టిస్తే తప్పకుండా పనిచేస్తుందనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంది. త్వరలో పోలీస్ కాంపిటెంట్ అథారిటీని క్రియేట్ చేయాలని, ఇండిపెండెంట్‌గా పోలీసుల మీద వస్తున్న కంప్లయింట్స్ విషయంలో ఇది పని చేస్తుందని తెలియజేస్తున్నాను. పోలీసులు తమ బాధలను కూడా వారికి చెప్పుకోవచ్చు.

డిపార్ట్‌మెంటల్‌గా అధికారులు పెడుతున్న బాధలను గురించి కంప్లయింట్ చేస్తే ఇండిపెండెంట్‌గా ఎంక్వయిరీ చేసే విధంగా దీన్ని త్వరగా తీసుకురాబోతున్నామని ఆవిధంగా మీ ముందుకు వస్తామని, విజిలెన్స్ లేదా పోలీస్ కంప్లయింట్ అథారిటీ ఏదనేది చర్చించి క్రియేట్ చేయాలని అనుకుంటున్నాము. డిపార్ట్‌మెంట్‌లో కూడా డిసిప్లిన్ మెయిన్‌టెయిన్ చేయాలి. చాలా మంది తమకు అన్యాయం జరుగుతోందని చెబుతున్నారు. చిన్నవారు తమకు అన్యాయం జరిగిందని, అన్యాయంగా రిమూవ్ చేశారని ఆ రకంగా డిపార్ట్‌మెంట్‌లో రకరకాల కంప్లయింట్స్ వస్తూఉంటాయి. ఇంటర్నల్ డిసిప్లిన్ విషయంలో అథారిటీకి కొన్ని అధికారాలను యిచ్చి, ఇండిపెండెంట్‌గా ఉంచే విధంగా పెడతామని తెలియజేస్తున్నాను. పోలీస్ పర్సనల్స్ పైన వస్తున్న కంప్లయింట్స్ విషయంలో కూడా అథారిటీ ఎప్పటికప్పుడు పరిశీలించి తగుచర్యలు తీసుకోవడానికి పవర్స్ యివ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

**పోలీసులు డ్యూటీ మీద వారం, పదిరోజులు రోడ్ల మీదనే ఉండవలసిన పరిస్థితి ఉంటుంది. పోలీస్ స్టేషన్లలో పడుకోవడానికి స్థలంఉండదు. అప్పుడు వారి పరిస్థితి చాలా దారుణంగా ఉంటుంది.**

ఈనాడు పోలీసులకు కూడా చాలా సమస్యలు ఉన్నాయి. అధ్యక్షా, నేను రెవ్యూ చేశాను. టోటల్‌గా వారి మ్యాన్‌పవర్ ఎట్లా యుటిలైజ్ చేస్తున్నారో చూడడం కోసం రెవ్యూ చేశాను. ఒక్కొక్క కానిస్టేబుల్, స్పెషల్ పోలీసులు 250 నుండి 255 రోజులు కుటుంబానికి దూరంగా ఉంటారు. మారుమూల ప్రాంతాలలో నెలల తరబడి పనిచేస్తూ ఉంటారు. డ్యూటీ మీద వారం, పదిరోజులు రోడ్లమీదనే ఉండవలసిన పరిస్థితి కూడా ఉంటుంది. పోలీస్‌స్టేషన్లలో పడుకోవడానికి కూడా స్థలంఉండదు. అటువంటప్పుడు కానిస్టేబుల్స్ పరిస్థితి చాలా దారుణంగా ఉంటుందని మనవి చేస్తున్నాను. We must also think about the welfare of those people who are working for us. వారు పడుతున్న బాధలు, యిబ్బందుల గురించి కూడా ఆలోచన చేయవలసిఉన్నది. వారు రెస్పాన్సిబిలిటీస్ ప్రకారం పని చేయకపోతే తప్పకుండా యాక్ట్ చేద్దాము. పనిచేసే విధంగా పకడ్బందీగా చర్యలు తీసుకుందాము. వారికి కావలసిన మినిమం ఫెసిలిటీస్ కల్పించవలసిన అవసరంఉంది. వాటికోసం కొన్ని ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలియజేస్తున్నాను. గౌరవ శాసనసభ్యులు మైత్రీ సదస్సులను గురించి కూడా మాట్లాడారు. గౌరవ శాసన సభ్యులను కూడా అందులో ఇన్‌వాల్వ్ చేయవలసిందిగా చెప్పాము. వారి ఏరియాలో వారి ఆధ్వర్యంలో నిర్వహించండని చెప్పాము. ఇది స్మాల్ బిగినింగ్, పోలీసులకు ప్రజలతో ఇంటిమసీ పెంచడం కోసం మైత్రీ సదస్సులు పెట్టాము. మధ్యలో దళారీలు ఉన్నట్లుగా చెప్పారు.

ఇంత పెద్ద రాష్ట్రంలో వేల సంఖ్యలో ఏర్పాటు చేసినప్పుడు కొంతమంది దాన్ని అడ్వాంటేజ్‌గా తీసుకోవడానికి ప్రయత్నం చేస్తూ ఉంటారు. హైదరాబాదులో, మిగతా కొన్ని పట్టణాలలోనూ దృష్టికి వస్తే అధికారుల దృష్టికి తీసుకువచ్చాను. ఇది ఎలక్టెడ్ బాడీలాంటిది కాదు. మనం ఎన్నుకున్న వాళ్లవి పర్మనెంట్‌గా ఉంటారనుకునేది కాదు. ఇది వాలంటరీ ఆర్గనైజేషన్. వాలంటరీగా సమాజ సేవకు ముందుకు వచ్చే వ్యక్తులకు సమస్యలు చెప్పడం, వారియొక్క సలహాల మూలంగా, వారి

సలహాలు సూచనలతో ముందుకు పోవడం జరుగుతుంది. ఏవయినా అవకతవకలు ఉంటే మార్చుకోవచ్చు. కానీ వ్యవస్థ అవసరంలేదు, ఎబాలిష్ చేయండని ఒకరిద్దరు చెప్పారు. అధ్యక్షా, నాకు బాధగాఉందని తెలియజేస్తున్నాను. ఇనిషియేటివ్ తీసుకున్నప్పుడు, ఏదయినా పొరబాటు జరిగితే సక్రమంగా చేయడానికి ప్రయత్నం చేయాలని ఈసందర్భంగా తెలియజేస్తున్నాను. చాలామంది మాట్లాడారు. నేను లోతుగా వెళ్లకుండా చెబుతున్నాను. నేను జవాబు చెప్పకపోతే మిమ్ములను యిబ్బంది పెడతారు. ఆ సిట్యుయేషన్ రాకుండా ఉండడం కోసం వారికి జవాబు చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను. గౌరవ రఘువీరారెడ్డిగారు డిబేట్‌ను యినిషియేట్ చేశారు. చాలా విషయాలు చెప్పారు. ఆయన హోంవర్క్ ఏమీచేయరు అధ్యక్షా, అపోజిషన్‌లో ఉన్నారు కాబట్టి అన్నీ అపోజ్ చేయడమే అపోజిషన్ అనుకుంటారు. ఓవైసీగారికి పోలీస్ అంటే ఫిక్స్‌డ్ ఒపీనియన్ ఉన్నట్లుంది. ఆయన హోంవర్క్ బాగాచేస్తారు.

రఘువీరారెడ్డిగారు యింకా కాస్త హోంవర్క్‌చేస్తే బాగుండేది. వారు చదివినట్లులేదు. విమర్శించాలి కనుక విమర్శించారు. ఇది చాలా పెద్ద డిపార్ట్‌మెంట్, జనంతో సంబంధం ఉండే డిపార్ట్‌మెంట్. డిపార్ట్‌మెంట్‌లో ఉన్న అవకతవకలను గురించి చెప్పి, సజెషన్స్ యిస్తే బాగుండేది తప్ప అన్నిటిలో ఫెయిల్ అయినారు, మీ సంగతి అయిపోయింది అనడం యిబ్బంది కరమైన పరిస్థితి. వారిని హోంవర్క్ చేసి యింప్రూవ్ చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ పోరబాట్లు చేస్తుందని, అది దేశంలో ఉండకూడదని నేను ఎప్పుడూ కోరుకోను. వారు మంచి నాయకత్వంలో ఉంటూ పనిచేసుకోవాలి. ఎఫెక్టివ్ అపోజిషన్‌గా ఉంటూ వారు బాగా పనిచేయాలి. అపోజిషన్ ఉంటే అందరూ బాగా పని చేస్తారు. వారు డెమోక్రసీలో ఇంపార్టెంట్ రోల్ ప్లేచేయాలని కోరే వ్యక్తిని నేను. రఘువీరారెడ్డిగారు బాగా చదువుకొని వచ్చి మంచి పాయింట్స్ రెయిజ్ చేస్తారంటే మేము కూడా జాగ్రత్తగా ఉంటాము. నువ్వు ఫెయిల్ అయ్యావంటే నువ్వు ఫెయిల్ అయ్యావు అనుకుంటే డిబేట్ అయిపోతుంది. అలా కాకుండా చక్కటి పాయింట్స్ ఉంటే డిబేట్ బాగుంటుంది. కడప జిల్లా గురించి వారు మాట్లాడారు. అసలు ఏమీ పట్టించుకోవడం లేదని చెప్పారు. నేను జీరో అవర్‌లో చెప్పాను.

అప్పటికప్పుడే జిల్లా కలెక్టర్‌గారికి, యస్.పి.గారికి ఆ గ్రామానికి వెళ్లవలసిందిగా చెప్పాను. రెండు గంటల్లోనే అక్కడకు వెళ్లి జరిగిందేమిటో ఎంక్వయిరీ చేసి చెప్పమన్నాను. ఈ కాలంలో సోషల్ బాయ్‌కాట్ ఏమిటి? మీరు తప్పకుండా అక్కడకు వెళ్లండి అనిచెప్పాను. మధ్యాహ్నం చెబితే సాయంత్రానికల్లా అధికారులు అక్కడకు వెళ్లారు. అక్కడి రిపోర్ట్ పంపించారు. సమయంలేక, డిబేట్‌కి అవకాశం లేక చెప్పలేదు. మా దృష్టికి వస్తే మాత్రం వదిలిపెట్టేది లేదు, వదిలిపెట్టలేదని తెలియజేస్తున్నాను. నిన్నకూడా చనిపోయిన వ్యక్తులను గురించి చెబితే వెరిఫై చేయవలసిందిగా చెప్పాము. ఆఫీసర్లను సరిగా వేయడంలేదని చెప్పారు. ఉన్న అధికారులతో ఎంత ఎఫెక్టివ్‌గా చేయగలమో అంత ఎఫెక్టివ్‌గా చేస్తున్నాము. కర్నూలులో పోలీస్ ఆఫీసర్‌ను మూడు రోజులకే మార్చారని అన్నారు. మేము మార్చలేదు. వుయ్ నెవర్ ఛేంజ్డ్.

**(ఇంటరప్షన్స్)**

అందుకే మా దగ్గర వేసుకున్నాము. విత్‌డ్రాయల్ ఆఫ్ గన్‌మెన్ గురించి చెప్పారు. ఒక సిస్టం ఎడాప్ట్ చేశాము. కాంగ్రెస్ వర్కర్స్, తెలుగుదేశం వర్కర్స్ అనే సమస్యలేదు. వోవరాల్‌గా ఫ్యాక్షనిజం తొలిగిపోవాలనే వుద్దేశంతో చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నాము. అక్కడక్కడ ల్యాప్సెస్ జరిగితే మా దృష్టికి వస్తే సరిచేయడానికి ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. రవీంద్రనాథ్ రెడ్డిగారు కొన్ని విషయాలు చెప్పారు. అవన్నీ కూడ వెరిఫై చేయిస్తాను అని ఈ సందర్భంగా తెలియ చేసుకొంటున్నాను. టెండర్స్ విషయం చెప్పారు. మేము కూడ టెండర్స్ వేసే వాళ్లతో చెపుతున్నాం. చాలా టెండర్స్‌ల్లో చాల వ్యవహారాలున్నాయి. టెండర్స్ వేసే టైమ్‌లో జరిగే అవకవతవకలు కంట్రోలు చేయాలి. I want to have a meeting even with contractors. కావాలంటే మీకు పోలీసు ప్రొటెక్షన్ ఇస్తామని చెప్పాం. మీరు ధైర్యంగా వెళ్లండి, టెండర్స్ వేయండి అని చెపుతున్నాం, ఆవిధంగా చర్యలు తీసుకొంటున్నాం. వాళ్లలో చాలావరకు కాన్ఫిడెన్స్ క్రియేట్ చేశాం.

ఇంకా ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాం. శివప్రసాద్‌గారు హైదరాబాద్ సిటీ గురించి మాట్లాడారు. మైత్రీ సదస్సులు గురించి చెప్పడం జరిగింది. జైళ్ల రిఫామ్స్ గురించి చాలా చెప్పారు. జైలు అడ్మినిస్ట్రేషన్‌ను ఒకసారి కనుక మనం చూసి నట్లయితే, వాటిని రిఫార్మేటివ్ సెంటర్స్‌గా మార్చాలని మేము ప్రయత్నం చేస్తున్నాం. మీకు అవకాశం దొరికితే (అంతరాయం) అంటే మీరు జైలుకు వెళ్లాలనికాదు, మీ అందరినీ మౌలాలీ వద్ద కట్టిన ఓపెన్‌జైల్‌కు తీసుకొనివెళ్లి చూపిస్తాను. టోటల్‌గా This is a model Jail not only for the entire country but for the entire Asia. We can go and see and verify నాకు చాల సంతోషం అనిపించింది. వారు ఏదైన నేరం చేసి ఉండవచ్చుగాక, కాని వాళ్లలో ఈ ఓపెన్ జైలువల్ల చాల మార్పు వస్తున్నది. ఖైదీలకు కొన్ని ఫెసిలిటీస్ పెంచాం. యోగా స్టార్ట్ చేశాం. అన్ని మతాలకు చెందిన పెద్దలు వస్తూ ఉంటే, వారిని తీసుకొని వెళ్లి క్లాసెస్ కండక్టు చేయిస్తున్నాం.

అక్కడ యోగ, మెడిటేషన్ చేయించడంవల్ల ఈనాడు ఖైదీల్లో చాలామార్పు వస్తున్నది. అక్కడ ఉన్న ఓపెన్ ఏరియాలో ఖైదీలు కూరగాయలు పండిస్తూ, జైలుకు కావలసిన డిమాండ్‌ను తీర్చడమే కాకుండా బయటకు కూడ పంపించి అమ్మడానికి ఉపయోగపడుతున్నాయి. చాలబాగా చేస్తున్నారు I will take you. మీరు కూడ సజేషన్స్ ఇవ్వండి. I will take you and bring you back. I assure you that I would not leave you there. అదే విధంగా గౌరవ అపోజిషన్ లీడర్ రాజశేఖర్‌రెడ్డిగారు ఒక క్లారిఫికేషన్ అడిగారు. ఆర్టికల్ 356 క్రింద ప్రెసిడెంట్ రూల్ గురించి వారు అడిగారు. Our Party line is very clear about it సి.ఎం.గారు అక్కడ, ఇక్కడ ఎప్పుడు మాట్లాడినా ఒకటే చెపుతున్నారు.

We always oppose Article 356. ఆనాడు వ్యతిరేకించాం, ఈనాడు వ్యతిరేకిస్తున్నాం. దానినే నేను రీఇటరేట్ చేస్తున్నాను. బెంగాల్‌లో పరిస్థితి బాగా లేదని చాల స్పష్టంగా చెప్పారు. దానిని ఏవిధంగా సెట్‌రైట్ చేయాలో చెప్పారు. కాబట్టి దాని గురించి పెద్దగా క్లారిఫికేషన్ అవసరం లేదు. అదే విధంగా రాథోడ్‌గారు ఐ.ఎస్.ఐ. యాక్టివిటీస్ గురించి చెప్పారు. నా గురించి మాట్లాడుతూ, మీరు మజీద్‌లకు వెళ్లతారు, చర్చిలకు వెళ్లతారు గుళ్లు చూడడానికి ఎందుకురారు

అని అడిగారు. నేను మజీద్‌కు వెళ్లతానో, చర్చికే వెళ్లతానో వారికి ఎందుకు? అదే విధంగా హైదరాబాద్‌సిటీలో ఏర్పాటు చేసిన మైత్రీ సంఘాల్లో బోగస్ మెంబర్స్‌ను చేర్పించుకొన్నారని చెప్పారు. అదినా నోటీసుకు రాగానేను సి.పి. గారికి చెప్పాను మీరు సీనియర్ ఆఫీసర్‌తో వెరిఫై చేయించండి, తొందరపడి కనుక మెంబర్స్‌ను చేర్చుకున్నట్లయితే ప్రాబ్లమ్ వస్తుందని చెప్పాను. ప్రెస్‌లో కూడ చూశాం. వాటిని కూడ సెట్‌రైట్ చేయడం జరుగుతుంది.

ఎవరినీ తీసుకోవడంలేదు. అదే విధంగా వారు ఫైర్‌స్టేషన్స్ గురించి చెప్పడం జరిగింది కొన్ని సజెషన్స్ ఇచ్చారు. జైళ్ల యొక్క కండిషన్స్ గురించి కూడా వారు మాట్లాడటం జరిగింది. పోలీసులకు టి.ఎ., డి.ఎ.లు ఇవ్వడం లేదన్నారు. ఆ విషయంలో కొంత బాధ ఉన్నా, దానిని కూడ తీరుస్తామని మనవి చేసుకొంటున్నాను. అదేవిధంగా ఓవైసీగారు మాట్లాడుతూ పోలీసు రాజ్యం అన్నారు. మరి పోలీసు రాజ్యం అయితే వారు ఎలా ఎన్నిక కాబడతారు? అక్కడక్కడ కొన్ని ఇబ్బందులున్న మాట వాస్తవమే.

అయితే వారికి పోలీసు డిపార్టుమెంట్ అనగానే వారికి ఒకరకమైన ఫిక్స్‌డ్ ఐడియాలున్నాయి. మంచి సజేషన్స్ ఇస్తారుకాని, ఫిక్స్‌డ్ ఐడియాలు ఉన్నాయి. వాటిని కొద్దిగా మార్చు కొంటే బాగుంటుంది. ముఖ్యంగా టాస్క్‌ఫోర్స్, పోలీసు వెహికల్స్ గురించి కూడ చెప్పడం జరిగింది. అదే విధంగా పోలీసు స్టేషన్స్ కండిషన్స్ గురించి చెప్పారు. కొద్దిగా ఇంప్రూవ్ చేశాం. పోలీసు హౌజింగ్ కార్పోరేషన్ ద్వారా పోలీసుస్టేషన్స్ భవనాలు కట్టాం. అయితే ఓల్డ్‌సిటీలో ప్లేసెస్ ఇయర్ మార్క్ చేయడంలో కొద్దిగా ఇబ్బంది పడ్డాం.

**జియోగ్రాఫికల్‌గా లోకేషన్స్‌ను రీఅలొకేట్ చేయవలసిన అవసరం ఉందని చెప్పారు దానిని కూడ చూస్తాం. రౌడీషీటర్స్ గురించి చెప్పారు. మేము క్లియర్‌కట్‌గా గైడ్‌లైన్స్ ఇచ్చాం.**

జియోగ్రాఫికల్‌గా లోకేషన్స్‌ను రీఅలొకేట్ చేయవలసిన అవసరం ఉందని చెప్పారు దానిని కూడ చూస్తాం. రౌడీషీటర్స్ గురించి చెప్పారు. ఈ విషయంలో మేము క్లియర్‌కట్‌గా గైడ్‌లైన్స్ ఇచ్చాం. ఎవరైతే మంచి వారిగా మారారో వారిని ఎప్పటికప్పుడు రెవ్యూ చేస్తూ ఉండమని చెప్పాం. అయితే సరిగ్గా ఫాలో కావడం లేదన్నారు. నేను సిటీ పోలీసు గురించి రెవ్యూ చేస్తాను. అదే విధంగా వుమెన్‌సెల్ గురించి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ చేస్తున్న ఛీటింగ్ గురించి, అక్రమాల గురించి మెన్షన్ చేశారు. నేను ఇంతకు ముందే వారికి చెప్పడం జరిగింది. నోముల నరసింహయ్యగారు మాట్లాడారు. కొన్ని బాధలున్నాయని చాల బాధతో చాల విషయాలు చెప్పారు. ముఖ్యంగా ఎక్స్‌ట్రీమిస్ట్స్, ల్యాండ్ రిఫామ్స్ గురించి చెప్పారు. నేను కూడ వారితో అగ్రీ అవుతున్నాను. చాలా చోట్ల మార్పులు తీసుకొని రావలసిన అవసరం ఉంది.

అదేవిధంగా వారు, వారి నియోజకవర్గంలో ఫైర్‌స్టేషన్ కావాలన్నారు. వారి నియోజకవర్గంలో ఒక ఫైర్‌స్టేషన్ ఇవ్వాలి. డబ్బు కట్టించారు. దానిని తప్పకుండా ఫుల్‌ఫిల్ చేస్తాం. నేనే వచ్చి దానిని ప్రారంభిస్తానని కూడా ఈ సందర్భంగా మనవి చేసుకొంటున్నాను. ఇక పోతే

రేవతిపతిగారు, వరదరాజులరెడ్డిగారు డిటేల్డ్‌గా చెప్పడం జరిగింది. మొట్టమొదటిసారిగా భక్తుడికి భగవంతుడికి అనుసంధానమైన అంబికా కృష్ణగారు కూడ మాట్లాడారు. వ్యవస్థకు అవస్థకు మధ్య ఉన్న అనుసంధానం గురించి వారు చెప్పారు. అదేవిధంగా ఉదయభానుగారు, రెడ్యానాయక్‌గారు మాట్లాడారు. రెడ్యానాయక్‌గారు మాట్లాడుతూ ఎస్.సి, ఎస్.టి., బ్యాక్‌లాగ్ వేకన్సీలు పోలీసు డిపార్టుమెంట్‌లో చాల ఖాళీగా ఉన్నాయన్నారు. నిన్న నేను చాలా క్లియర్‌గా చెప్పాను. పోలీసు డిపార్టుమెంట్‌లో ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ వేకన్సీలు ఏవీ లేవని. అయితే మినిస్టీరియల్ పోస్టుల్లో బ్యాక్‌లాగ్ ఉండవచ్చు. వాటిని ఫిల్ అప్ చేయడానికి తప్పకుండా చర్యలు తీసుకొంటాం. మైత్రీ సంఘాలు ఇంకా ఎఫెక్టివ్‌గా పనిచేయాలని చెప్పారు, అదేవిధంగా మమ్మల్ని పిలవలేదని అన్నారు. నేను మళ్లీ ఒకసారి ఏయే నియోజకవర్గాల్లో మైత్రీ సంఘాలు ఏవిధంగా పనిచేస్తున్నాయో రెవ్యూ చేస్తాను అని తెలియచేస్తూ, పోలీసుశాఖకు చెందిన డిమాండ్స్‌ను పాస్ చేయవలసిందిగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

మేడమ్ స్పీకర్, ఒక దురదృష్టకరమైన సంఘటన జరిగింది. దానిపై హౌజ్‌కు ఇన్‌ఫర్మేషన్ ఇవ్వాలని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. కలెక్టర్, విశాఖపట్నం ఇంతకు ముందే రిపోర్ట్ పంపించారు. జి.మాడుగుల మండలం, కాటారం గ్రామంలో, కొంతమంది ఇల్లీగల్ క్వారీయింగ్ చేస్తుంటే, లాండ్ స్లయిడింగ్ జరిగి 9 మంది అక్కడికక్కడే చనిపోయారు. ముగ్గురు ఇంకా క్వారీ లోపలే వున్నారని తెలిసింది. ప్రొక్లెయినర్లను రషప్ చేసారు. ట్రైబల్ వెల్ఫేర్ మినిస్టర్, సబ్ కలెక్టర్, డెప్యూటీ సూపరింటెండెంట్ ఇమ్మీడియట్‌గా అక్కడకు వెళ్లిపోయారు. మిగతా సీనియర్ ఆఫీసర్స్ అందరూ రెస్క్యూ ఆపరేషన్‌లో వున్నారని గౌరవ సభ్యులకు ఇంటిమేట్ చేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవసభ్యులు చాలా సూచనలు చేశారు. కొన్నింటికి జవాబు చెబుతాను, మరికొన్నింటిని రెవ్యూ చేస్తాను, అన్నింటికీ సమాధానం చెప్పాలంటే సమయం సరిపోదు. మైసూరారెడ్డిగారు క్రైమ్ ఇన్‌స్పెక్టర్స్ గురించి అడిగారు. వాటిని మేము కూడా కన్సిడర్ చేస్తున్నాం. అది మాదృష్టిలో కూడా ఉంది. తర్వాత వెస్ట్‌బెంగాల్‌లో ఆర్టికిల్ 356ను ఇంపోజ్ చేసే విషయం గురించి చెప్పారు. He is a Chief Minister. He is our Party Leader వారు మాపార్టీకి అధ్యక్షులు కూడా, మా పార్టీకి కొన్ని అభిప్రాయాలున్నాయి, వాటిని చెప్పాము. ఇంతకు ముందు కూడా క్లారిఫై చేశాను. Not only he is a Chief Minister, he is also the Party President. మీరు కూడా హోంమినిస్టర్‌గా పనిచేశారు, అక్కడ ఏమి జరుగుతుందో మీకు మేము వివరించాలా? అధ్యక్షా, కొన్ని ఉచిత సలహాలు కూడా ఇచ్చారు. పోలీసు ఫైరింగ్ గురించి కూడా చెప్పారు, ఇంతకు ముందే దీనిపైన డిబేట్ జరిగింది, కాంగ్రెస్ వారు వాకౌట్ చేశారు, మేము వివరణ కూడా ఇచ్చాము. ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ, హైదరాబాదు సిటీ పోలీసులకు టి.ఎ., డి.ఎ.లు ఇవ్వలేదని చెప్పారు. టి.ఎ. అన్నది ట్రావెలింగ్ చేసిన వారికే ఇస్తారు.

హైదరాబాదు సిటీలో ఉన్నవారికి ఇవ్వరని క్లారిఫై చేస్తున్నాను. అదే విధంగా 15 రోజుల గురించి చెప్పారు, దాని గురించి కూడా చూస్తాను. క్రైమ్ ఇన్‌స్పెక్టర్స్ గురించి అడిగారు, దీనికి మేము మాన్యువల్స్‌ను రెవ్యూ చేస్తాం, లా అండ్ ఆర్డర్‌ను ఏవిధంగా చేయాలో దానిపైన త్వరలో

ఒక మేజర్ డెసిషన్ తీసుకోబోతున్నాం. జైళ్లలో ఉండే అండర్‌ట్రయల్స్ గురించి, ఎస్కార్ట్ సమస్య గురించి అడిగారు. ఇది నిజం, ఎస్కార్టుకు సంబంధించి కొన్ని సమస్యలున్నాయి. అందుకే వీడియో కాన్ఫరెన్సింగ్ ఫెసిలిటీని ఏర్పాటు చేస్తున్నాం. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి ఆమోదం కోసం కూడా పంపాము, వారి నుంచి అనుమతిరాగానే ఒక బిల్లు తీసుకొచ్చి వీడియో కాన్ఫరెన్సింగ్‌ను పెడితే చాలా వరకు సమస్య ఉండదని, అందుబాటులోకి వచ్చిన ఆధునిక మోడల్స్‌ను ఉపయోగించుకుని ఈ సమస్యలను పరిష్కారం చేయాలని అనుకుంటున్నాం.

అదే విధంగా జైల్ అడ్వయిజరీ కమిటీల గురించి అడిగారు, కమిటీలు జరగాలని ఉందిగాని జరగడంలేదన్నారు. కమిటీలు మీట్ అయ్యేలా చూస్తాను. ఓవైసీగారు మాట్లాడుతూ, ఎక్స్‌ట్రాగా రూ.90 కోట్లు ఖర్చు పెట్టారని అన్నారు. I know it very well because of elections and other factors. అదే విధంగా లీగల్ పవర్స్, టాస్క్‌ఫోర్స్ గురించి అడిగారు. టాస్క్‌ఫోర్స్‌ను మొత్తం సిటీ పోలీసుస్టేషన్ కింద నోటిఫై చేశారని మాకు క్లారిఫికేషన్ ఉంది. దాన్ని కూడా నేను వెరిఫై చేస్తాను. ఎఫ్.ఎస్.ఎల్. ఇండిపెండెంట్‌గా ఉండాలనే విషయం గురించి అడిగారు. It is the best FSL we are having now. However, I will review it. దాన్ని ఇండిపెండెంట్‌గా ఏవిధంగా చేయాలో నేను చర్యలు తీసుకుంటాను. He is talking about SCPC. We are planning not only in the city but in the entire State. That I will keep it in mind. అదేవిధంగా మస్తాఖాన్ గురించి చెప్పారు, అదేమిటో, దాని సంగతేంటో నేను కనుక్కుంటాను. శాలిబండ రీ ఆర్గనైజేషన్ గురించి అడిగారు. He has given suggestions. I have already told. We will try to re-organise. I know the entire old city. In particular areas, it expanded. The remaining parts are still as they are. I will try to reorganise the whole system in the old city.

శ్రీ నర్సింహయ్యగారు మాట్లాడుతూ, ఒక కేసు గురించి చెప్పారు. వారు చెప్పిన తరువాత నేను వెరిఫై చేశాను. చాలా బాధాకరమైన సంఘటన. చూసిన తరువాత బాధవేసింది. టీమ్స్ కూడా ఫారమ్ చేశారు. స్పెషల్ ఎఫర్ట్సు చేస్తున్నాము. ఖచ్చితంగా ఎక్కడ వున్నా, వెతకాలని, స్పెషల్‌టీమ్‌ను ఫారమ్ చేయాలని సిబిసిఐడికి స్పెషల్‌గా చెప్పాను. ఎస్‌సి, ఎస్‌టిలపై జరిగిన అట్రాసిటిస్ గురించి చెప్పారు. దానిపై బాగా ఎఫెక్టివ్‌గా చేస్తున్నాము. చాలా దళిత సంఘాలు, ఎస్‌టి సంఘాలతో తొందరలో సమావేశం ఏర్పాటు చేస్తున్నాము. రిపోర్టు కొరకు వెయిట్ చేస్తున్నాము. తప్పకుండా ఎఫెక్టివ్‌గా చేస్తామని తెలియచేస్తున్నాను. దయాకర్‌గారు వరంగల్‌లో పోలీసుస్టేషన్ల గురించి అడిగారు.

ఆవిధంగా స్ట్రెంతెన్ చేస్తాము. శ్రీ జక్కంపూడి రామమోహన్‌గారు మాట్లాడుతూ, ఒక కేసు గురించి చెప్పారు. న్యాయంగా ఎవరి మీద కేసులు పెట్టనవసరం లేదు. అది ఉండదని తెలియచేసుకుంటున్నాను. శ్రీ అంబటిరాంబాబు మల్లాపురం గురించి చెప్పారు. వెరిఫై చేస్తున్నాను. రిప్రజెంటేషన్ ఇవ్వండి చూస్తాను. డా.ఆర్. రవీంద్రారెడ్డిగారు వాలిడ్ పాయింటు రెయిజ్ చేశారు. వాటిపై రీసెంటు జడ్జిమెంట్సు ఉన్నాయి. ఇంతకు ముందు కూడా చెప్పాను. చర్చిద్దాము దాని

గురించి ఆలోచన చేయవచ్చు. పిల్లవాడు హాస్పిటలైజ్ అయి ఇబ్బంది పడ్డారు. చాలా ఉన్నాయి. అది ఏవిధంగా చేస్తే బాగుంటుందో ఆలోచిస్తాము. పోలీసుస్టేషన్ షిఫ్టు చేసిన విషయం చెప్పారు. Let us have a debate on it and later on we can take a decision on this.

పోలీసుస్టేషన్ షిఫ్టింగ్ గురించి చెప్పారు. అది కూడా ఇంపార్టెంటు పాయింటు. డిస్కస్ చేస్తున్నాము. కొన్ని డిఫెక్టు ఉన్నాయి, అయినా సరే, మళ్లీ అక్కడ పక్కా బిల్డింగు ఏర్పాటు చేస్తాము. ఇంకా ప్రజల సమస్యల గురించి చెప్పారు. నిర్ణయాలు తీసుకోవడానికి అమలుచేయడానికి ఒక జ్యుడిషియల్ కమిటి ఉంది. రెగ్యులర్‌గా చేస్తున్నారు. శ్రీ గద్దెబాబూరావుగారు కొన్ని ప్రమోషన్స్ గురించి చెప్పారు. మైత్రీ సంఘాల గురించి చెప్పారు. పోలీసుమెడల్స్ గురించి చెప్పారు. జనరల్ పీపుల్స్ ఉన్నారో వారి కోసం

**(అంతరాయం)**

I appeal to them that it is nothing but a political statement given by different political parties. They are responsible people. ఈ మాదిరి స్వేచ్ఛ కూడా లేదు అంటారు. కొంత మంది స్టేట్‌మెంట్స్ ఇస్తున్నారు. All political parties are giving. బాంబు బ్లాస్టింగు విషయంలో రకరకాల స్టేట్‌మెంట్స్ ఇచ్చారు. మేము ఎక్కడా మాట్లాడలేదు. తెలిసింది అని చెప్పాము. కాన్‌ఫ్లిక్టు బయటకు వచ్చాయి. ముఖ్యమంత్రిగారు గాని, డైరెక్టరు జనరల్‌గాని ఆఫ్టర్ ఇన్‌సిడెంట్సు గురించి చెప్పారు. మజిద్‌లో కాంగ్రెసు వారు పెట్టలేదని చెప్పాము. బాంబుబ్లాస్టు జరిగిన తరువాత బస్సులను కాల్చిన దాంట్లో ఇన్‌వాల్వ్ అయ్యారని చెప్పారు. బాంబును కాంగ్రెసువారు పెట్టినట్లు ఎక్కడ కూడా చెప్పలేదు ఒకసారి వెరిఫై చేయండి?

జీవన్‌రెడ్డిగారు మాట్లాడుతూ ప్రాపర్టీస్ గురించి చెప్పారు. ప్రైవేటు ప్రాపర్టీస్‌కు ఇన్స్యూరెన్సు అమలుచేయా లన్నా. అక్కడ దురదృష్టం ఏమిటంటే, ఇది పబ్లిక్‌కు సంబం ధించినది, చాలా వెనుకబడిన ప్రాంతం, ప్రజలకు అందు బాటులో ఉండాలి. గవర్నమెంటు ప్రాపర్టీస్, ఎంఆర్‌ఓ, రైల్వేస్టేషన్స్, అన్ని పోవడంతో పేదజనం బాధపడుతున్నారు కనుక ఇవి చాలా ఉన్నాయి. ఏవిధంగా చేస్తే బాగుంటుంది అని. గ్రాడ్యుయల్‌గా రెస్టోర్ చేయడానికి ప్రయత్నం చేస్తాము. రిక్రూట్‌మెంటు గురించి చెప్పారు. డైరెక్టు రిక్రూట్‌మెంటు వారిని ఎఫెక్టెడు ఏరియాస్‌లో వేస్తే బాగా పనిచేస్తారని ఫస్టు పోస్టింగు ఆవిధంగా ఇచ్చారు. వారి సర్వీసెస్‌ను యుటిలైజ్ చేయాలని తప్ప ఇంకొకటికాదు. అదిబాగా పనిచేసింది. దాని మూలంగా రిజల్టు వస్తుంది. శ్రీమతి శోభగారు మాట్లాడారు. పోలీసుస్టేషన్ల గురించి మెన్షన్ చేశారు. If it is the Chief Minister’s promise I will definitely keep it up.

ఆ విధంగా తెలియ చేసుకుంటున్నాను. శ్రీ మారెప్పగారు మాట్లాడిన విషయానికి కాల్ ఫర్ చేశాను. శ్రీ వెంకటేశ్‌గారు మాట్లాడుతూ ట్రాఫిక్ ఆగిపోతే ఎట్లా ఉంటుంది అని అడిగారు. అందుకు ఒక ట్రాఫిక్ అథారిటీని క్రియేట్ చేస్తున్నాము. డిస్కస్ చేస్తాము. సజెషన్స్ వచ్చాయి. శ్రీ నర్సయ్యగారు వరంగల్‌కు సంబంధించి కమిషనరేట్ గురించి చెప్పారు. కమీషనరేట్ కావాలని డిమాండు ఉంది.

బడ్జెట్ ఇబ్బందిగా ఉంది. ఇప్పటికే వెయ్యి కోట్లు దాటిపోతున్నది. కనుక ఏమిచేస్తే బాగుంటుందో ఆలోచన చేస్తున్నాము. ఆవిధంగా మేము కూడా ప్రయత్నం చేస్తాము. ధర్మారావుగారు మాట్లాడుతూ ఎస్.పి. గన్‌మెన్ గురించి చెప్పారు. చనిపోయిన వ్యక్తి గురించి చెప్పారు. ఆ రిఫరెన్స్ ఇవ్వమనండి. తప్పకుండా జస్టిస్ చేయడం జరుగుతుంది.

**(అంతరాయం)**

నాగేందర్‌గారు వచ్చి ఏదేదో చెప్పేశారు. ఇప్పుడే వచ్చారు. ఇప్పటి వరకూ అతను ఆటలు ఆడివచ్చారు. వారు చెప్పింది నేను మరచిపోయాను. చెప్పకపోయినా ఫరవాలేదు. ఈరోజు ఉదయం నుండీ ఇప్పటివరకూ అందరికీ అన్నిటికీ జవాబులు చెప్పాను. కనుక దయచేసి కట్‌మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకుని, డిమాండ్ నెం. 12, 13, 16లను పాస్ చెయ్యాలని కోరుతున్నాను.

**21 మార్చి, 2001**

## అంశం: 2001 - 2002 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక(బడ్జెట్) రాష్ట్ర హోంమంత్రి (టి. దేవేందర్ గౌడ్) ప్రసంగం

అధ్యక్షా, అభ్యర్థన నంబర్ 12, హోంశాఖ క్రింద రూ.1228,10,21,000కు మించని సొమ్మును ప్రభుత్వానికి మంజూరు చేయవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను. అధ్యక్షా, అభ్యర్థన నంబర్ 13 జైళ్ల నిర్వహణ క్రింద రూ.73,26,50,000కు మించని సొమ్మును ప్రభుత్వానికి మంజూరు చేయవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను.

అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ గౌరవ శాసనసభ్యులకు స్మాల్ అప్పీల్ చేస్తున్నాను. చాలామంది ఇక్కడ సభ్యులు అంతా లాస్ట్ వన్‌వీక్ నుంచి ఇదే సభలో డిస్కషన్ జరుగుతోంది. 304పైన 3 గంటలో, 4 గంటలో ఇంకా ఎంత టైమ్ మాట్లాడారో తెలియదు కాని చాలా సేపు మాట్లాడడం జరిగింది.

వారు చాలా విషయాలు తెచ్చారు. మేము చెప్పాము. చాలాసార్లు క్లారిఫికేషన్ అయింది. తరువాత మీదగ్గరకు రమ్మన్నారు. ఫైల్స్‌కాని, రిపోర్టులుకాని ఏది కావాలంటే అది ఇవ్వడానికి మేము కూడా సిద్ధంగా ఉన్నాము. వారు ఏ క్లారిఫికేషన్స్ కోరినా ఫైల్స్‌తో సహా వారి ముందు పెట్టాము. మినిట్స్‌తో పెట్టాము.

**(అంతరాయం)**

లెట్‌మి కంప్లీట్. నేను అసలు సంగతి చెబుతాను. ఇక్కడ డిస్కషన్ అయింది. అక్కడ జరిగిన విజిలెన్స్ కమిషన్ రిపోర్టు, ఏ ఆఫీసర్స్ ఏవిధంగా నోట్స్ ఇచ్చారు, వారి డిఫికల్టీస్ ఏమిటి, రేటు

ఫిక్సేషన్ విషయంలో ఎన్ని ఇబ్బందులు పడ్డారు ఇన్‌క్లూడింగ్ ఫైల్స్ ఇచ్చాము. ఒట్టిగా మాట్లాడడం కాదు. గవర్నమెంట్ నోట్ ఫైల్స్ 10,15 మంది అధికారులు కూర్చుని వారు ఏ విధంగా డెసిషన్‌కు వచ్చారు వారికి వచ్చిన ఇబ్బందులు ఏమిటి అన్నది అన్నీ కూడా అందులో ఉన్నాయి. నేను ఒకటి అడగదలచుకున్నాను. రెండు సంవత్సరాల క్రితం నుంచి ఇదంతా జరుగుతూ వచ్చింది.

**(అంతరాయం)**

ఒక్క నిముషం మీరు ఆగండి. నన్ను చెప్పనివ్వండి. కొన్ని విషయాలు మీకు కూడా తెలియకపోవచ్చు. ప్రొహిబిషన్ లిఫ్ట్ చేసిన తరువాత ఇమీడియట్‌గా ఈ రాష్ట్రంలో ఒక పర్టిక్యులర్ కంపెనీ వారికి నూటికి 70 శాతం మార్కెట్ అంతా వారి చేతులలో, వారి గుప్పెట్లో పెట్టుకుని మోనోపలైజ్ చేశారు. వారికి తప్ప రెండవ వారికి అవకాశం ఇవ్వలేదు. ఆ విధంగా ఎడిక్ట్ చేశారు జనాన్ని. ప్రొహిబిషన్ లిఫ్ట్ చేయగానే ఆ రోజులలో ఉన్న ఆఫీసర్స్ అందరూ కూర్చుని తప్పని సరిగా ఆ కంపెనీని బ్యాన్ చేయాలని తప్పనిసరి పరిస్థితులలో తీసుకున్న సందర్భం తెలుసు.

**(అంతరాయం)**

మేడమ్, వారికి తెలియని విషయాలు తెలియజేయాలి. ఆనాడు కొంత మందికి తెలియక పోవచ్చు. ఆనాడు వారికి ఆలోచన రాలేదు. ఎప్పుడైతే ఆ కంపెనీని బ్యాన్‌చేశామో, ఎప్పటి నుంచీ ఆ బ్రాండ్ రాకుండా చేశామో అప్పుడు వారికి ఆలోచన వచ్చింది. పేమెంట్ ఎందుకు చేయలేదో అన్న ఆలోచన చేయలేదు. కోర్టు డైరెక్షన్ తరువాత కూడా మేము ఒప్పుకోకుంటే డివిజన్ బెంచ్‌కు కూడా పోయాము. ఈనాడే వారికి ఆలోచన వచ్చింది. ఈనాడు ఇట్లా చేస్తున్నారు. గడచిన రెండు సంవత్సరాలుగా ఏమిచేశారు? ఈరోజు వారికి బెనిఫిట్ చేయడానికి వారి తరఫున వకాల్తా తీసుకోవడానికి వచ్చారు.

**(కాంగ్రెస్‌పార్టీ శాసనసభ్యుల నుంచి నోనో అన్న మాటలు)**

రెండు సంవత్సరాల క్రితం నుంచీ ఎందుకు రాలేదు? ఎన్నోసార్లు ఈ సభ సమావేశం అయింది. మూడు బడ్జెటులు పాస్ అయ్యాయి. డిమాండ్స్ పాస్ అయ్యాయి. డిస్కషన్ జరిగింది ఇక్కడ. ఆనాడు మాత్రం రాలేదు. ఆ కంపెనీని ఆపిన తరువాత, ఆ కంపెనీని రాకుండా చేసిన తరువాత – పకడ్బందీగా ఆపితే – ఈ రోజు ఫ్రీమార్కెట్ చేసినట్లయితే, అమ్ముకోవడానికి ఓపెన్ అప్ చేసినట్లయితే మళ్లీ ఆ కంపెనీ ఇక్కడకు రావడానికి 70 శాతం గతంలో వారికి మార్కెట్ ఉంది కాబట్టి ఆవిధంగా రాష్ట్రాన్ని దోచుకు తినడానికి ఈ డోర్స్ ఓపెన్ చేసుకోవడానికి చేస్తున్న ప్రయత్నం, కుట్రలు మీ నాయకులు చేస్తున్నారు. మీరు కళ్లు తెరిచి ఈ వాస్తవాన్ని మీరు తెలుసుకోండి. వాస్తవాన్ని తెలుసుకోవలసిందిగా గౌరవసభ్యులకు, ప్రజానీకానికి, అందరికీ తెలియజేస్తున్నాను. We are not going to allow.

# 304 నిబంధన కింద చర్చలు

**22 మార్చి, 2000**

**అంశం: రాష్ట్రంలో ధర్మవరం తదితరచోట్ల మునిసిపల్ ఎన్నికల సందర్భంగా జరిగిన దౌర్జన్యాల గురించి రాష్ట్ర హోంమంత్రి (టి. దేవేందర్ గౌడ్) సమాధానం**

అధ్యక్షా, 4.3.2000 నాడు ప్రెస్ ద్వారా ఒక రిపోర్టు వచ్చింది. వెంకటరాయుడు వార్డు నెం.24, కేశవ నారాయణ వార్డు నెం.14. పర్వతయ్య వార్డు నెం.6, కృష్ణమూర్తి వార్డు నెం.25 ఈ అభ్యర్థులను బలవంతంగా కొంతమంది వ్యక్తులు తీసుకొని వెళ్లారని చెప్పి ప్రెస్ రిపోర్టు రాగానే ఇమ్మీడియట్‌గా మా ఎస్.పి. అక్కడ ఉన్న ఎస్.డి.పి.ఓ. ద్వారా విషయాన్ని ఎంక్వయిరీ చేయించి ఎప్రాప్రియేట్ యాక్షన్ తీసుకోవాలని చెప్పడం జరిగింది. ఆ విధంగా ఎస్.డి.పి.వో గారు ఎంక్వయిరీ చేయడం కూడా జరిగిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఆ ఎంక్వయిరీలో జి. లక్ష్మణదాసు అనే కాంగ్రెస్ సానుభూతిపరుడు వారు నాపై దౌర్జన్యం చేశారని కంప్లయింట్ ఇచ్చారు.

దానిపైన నలుగురినీ 147, 148, 323, 149 ఐ.పి.సి. సెక్షన్ల క్రింద కేసు పెట్టడం జరిగింది. దాని ప్రకారం అరెస్ట్ చేయడం కూడా జరిగిందని తెలియజేస్తున్నాను. నలుగురినీ కూడా వారు ఎంక్వయిరీ చేశారు. చేసినప్పుడు మేము స్వయానా వెళ్లడం జరిగింది. తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని వేరే ఇంకొకరి సమక్షంలో చెప్పారని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఆ విధంగా జరిగిన కేసులో, పత్రికలు ఇచ్చిన సమాచారం ఆధారంగా మా అధికారులు బాధ్యతాయుతంగా ఇమ్మీడియట్‌గా ఎంక్వయిరీ చేసి ఎవరయితే తప్పు చేశారని తెలిసిందో, వారిపైన కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని మీ అందరికీ ఈ సందర్భంలో తెలియచేస్తున్నాను. సూర్యప్రతాపరెడ్డిగారు కాని, మిగతా గౌరవ శాసనసభ్యులు కాని చాలా విషయాలను ప్రస్తావనకు తీసుకొచ్చారు. వారు ఇక్కడ మాట్లాడుతున్నా దానికి విరుద్ధంగా అక్కడ వాస్తవాలు ఉన్నాయి. చిత్తూరులో జరిగిన ఇన్సిడెంట్ గురించి కూడా అడిగారు. అక్కడ కూడా ఎలక్షన్ ఇష్యూలో, వన్ టౌన్ పోలీసు స్టేషన్‌లో కేసు రిజిస్టర్ చేస్తాము. అదే విధంగా ఎలక్షన్ రిలేటెడ్ కేసులో, మొన్న జరిగిన మునిసిపల్ ఎలక్షన్‌లో 18 ఎలక్షన్ రిలేటెడ్ కేసులు రాష్ట్ర వ్యాప్తంగా మరొక 17 కేసులు రిజిస్టర్ అయ్యాయి.

ఇక్కడ ఇంకొక విషయం ప్రస్తావనకు తీసుకురావాలి. రాయలసీమ జిల్లాలలో జరుగుతున్న సంఘటనలకు, ఆ పరిస్థితులకు చాలా హిస్టరీ ఉంది. అక్కడ ఏ విధంగా ఫాక్షన్‌లు, ముఠా తత్వాలు,

రాజకీయాలు నడుస్తున్నాయో రాష్ట్రమంతటా కూడా తెలుసు. వాటిని తగ్గించడానికి, కంట్రోల్ చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకొంటోంది. అందులో భాగంగానే నేను నాలుగు జిల్లాలూ తిరిగి వచ్చాను. అక్కడ ఉన్న పరిస్థితులను, మొదటినుండే అక్కడ ఉన్న హిస్టరీని మా వారు సమీక్షిస్తున్నారు. ఆ విధంగా అధికారులను చాలా మందిని మార్చాము. అక్కడ పరిస్థితులను చక్కదిద్దడానికి సామాన్య ప్రజానీకానికి భవిష్యత్తులో ముఠాతత్వం వల్ల ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని జాగ్రత్త చర్యలూ తీసుకుంటున్నాం. ఇవి అందరికీ తెలిసిన సమస్యలే. ఇక్కడ తెలియకుండా ఎవరూ లేరు. చాలా మందికి చాలా స్పష్టంగా ఈ విషయాలు తెలుసు.

ఇది అందరికీ సంబంధించిన సమస్య కనుక మీ దగ్గర సజెషన్స్ ఏమైనా ఉంటే మాకివ్వండి. ఫర్దర్‌గా ఏమి చేస్తే ఈ ముఠాతత్వ రాజకీయాలు అదుపు అవుతాయో అందుకు తగిన సూచనలు ఇవ్వమని మిమ్మల్ని అందరినీ కోరుకుంటున్నాను. ఏదైనా మాకు జరిగితే ఒక ధర్మం, మరొకరికి జరిగితే ఇంకొక ధర్మం అనడం న్యాయం కాదు. ఈ ముఠాతత్వం ఏదో ఒక సందర్భంలో అందరినీ కాటేస్తూ ఉంది. దానిని కంట్రోల్ చేయడానికి ఏమి చేస్తే బాగుంటుందో అందరమూ కలిసి గట్టిగా ప్రయత్నిద్దాం. ఈ విషయంలో ఎవ్వరినీ ఒదిలిపెట్టేది లేదు. నిర్ధాక్షిణ్యంగా, వారు ఎవరైనా సరే. ఎటువంటి వారైనా సరే, వారిపై చర్య తీసుకుంటాం.

అధ్యక్షా, నేను మళ్లీ రిపీట్ చేయవలసిన అవసరం లెదు. అక్కడ ఎవరూ కూడా కంప్లయింట్ ఇవ్వలేదు. న్యూస్ పేపర్ రిపోర్టును బేస్ చేసుకుని మా డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ కదిలింది. ఎస్.పి.గారు చాలా స్పష్టంగా, ఇమ్మీడియేట్‌గా ఎంక్వైరీ వేయగా, వెంటనే డి.ఎస్.పి.గారు అక్కడకు వెళ్లి ఎంక్వైరీ చేసిన తరువాత అక్కడ ఉన్న నలుగురు క్యాండిడేట్లూ మమ్మల్ని ఎవరూ బలవంత పెట్టలేదు. అని అందరిముందూ చెబుతుంటే ఏ విధంగా చేస్తామో మీరే ఆలోచన చేయండి. ఒక్క వ్యక్తి మాత్రం నన్ను బలవంతం చేసారని చెప్పారు, బాధ్యులను ఇమ్మీడియేట్‌గా అరెస్టు చేస్తాము. చాలా విషయాలను ప్రస్తావనకు తీసుకొచ్చారు. అక్కడ ఏ పరిస్థితులు వున్నాయో చెప్పారు. నేను అదే విషయాన్ని చెబుతున్నాను. విషయాలు మీకు తెలియనివి కాదు. రాయలసీమలో ఎలా జరుగుతున్నదీ, వారి పరిస్థితి ఎలా ఉన్నదీ మనకందరికీ తెలుసు. చాలామటుకు వాటిని కంట్రోల్ చేయడానికి ప్రయత్నిస్తున్నాము. మేము అన్న మాటకు కట్టుబడి వున్నాం. అక్కడ ఉన్న పరిస్థితులను బట్టి ఒక పద్ధతి ప్రకారం ముందుకు వెళుతున్నాం. అధికారులకు చాలా స్పష్టంగా చెప్పాం. ఎవరినీ, ఉపేక్షించేది లేదు. మీరు పద్ధతిగా, ఫ్రీగా యాక్ట్ చేయండి. అక్కడ ముఠాకక్షలు ఉండడానికి వీలులేదు. అక్కడి ప్రజలు స్వేచ్ఛగా తమ హక్కులను ఉపయోగించుకోడానికి, కావలసిన పరిస్థితులను అధికారులకు చెప్పడం జరిగింది.

ఇంక ఎలక్షన్లను రద్దు చేయాలని అడిగారు. But the Government is not competent. ఎలక్షన్లను ఎలక్షన్ కమీషన్ వారు కండక్ట్ చేస్తారు. మీరు కంప్లయింట్ ఇవ్వండి. వారు పరిశీలిస్తారు కాని, గవర్నమెంటుపరంగా మేము చేయగలిగింది ఏమీ లేదు. ఎలక్షన్ కమీషన్ ఉంది, న్యాయస్థానాలు ఉన్నాయి. ఎక్కడైనా పొరపాట్లు జరిగితే, వారి దృష్టికి తీసుకెళ్లి అక్కడ రెమిడీ కోరవచ్చునని చెబుతున్నాను. The investigation is still going on. ఇన్‌వెస్టిగేషన్

జరుగుతోంది. ఎక్కడా కూడా ఎవరినీ ఒదిలిపెట్టేది లేదు. అధ్యక్షా, ఈ చట్టాలు, అవన్నీ కూడా మనస్సాక్షిగానా, లేక మీరు ఈ సందర్భంలో, ఏ విధంగా జరిగిందని మీరు నమ్ముతున్నారని కాదు. చట్టంలో కొన్ని పద్ధతులున్నాయి. There are certain procedures. ప్రొసీజరు ప్రకారంగా మనం ఫాలో అవుతూ ఉంటాము. మా పోలీసు యంత్రాంగం ఇంపార్షియల్‌గా ఉన్నారు. మా వారు సుమోటోగా వెళ్లి సమీక్షించారు. అక్కడ ఒకరు చెప్పగానే కేసు నమోదు చేశారు. అరెస్టులు చేయడం జరిగింది. అంతేకానీ మీ మనస్సాక్షి, నా మనస్సాక్షి అన్నది ఇక్కడ సమస్య కాదు. వాస్తవంగా ఏమి జరిగిందో దానిని రిపోర్ట్ చేశారు. దీనిపైన అడ్మినిస్ట్రేషన్ ఏ విధంగా అయినదన్న దానికి కన్‌ఫైన్ కావాలి.

గౌరవ సభ్యులు శ్రీ రెడ్యానాయక్ గారిని నేను నిజంగా అభినందిస్తున్నాను. ఆయన ఒక విషయం నాకు గుర్తు చేశారు. ఆయన కూడా మనస్ఫూర్తిగా మాట్లాడే ఉంటారు. నాకు అనుమానం లేదు. రాయలసీమలో సామాన్య ప్రజానీకం ముఖ్యంగా బడుగువర్గాలు, అట్టడుగు వర్గాలవారికి అక్కడ స్వేచ్ఛా జీవితం లేదు. ఈ విషయమై నేనెప్పుడూ బాధపడుతుంటాను.

నేను ఆ స్టేట్‌మెంట్ ఎందుకు ఇచ్చానో చెప్పనీయండి. అక్కడ ఉన్న వాతావరణం, పరిస్థితుల్లో పేదవర్గాల వారు, అట్టడుగు వర్గాల వారు ఏ విధంగా హింసకి గురౌతున్నారో, చూసి నేను బాధపడి నాకు భగవంతుడు ఒక అవకాశం ఇచ్చాడు కావున నేను ఆ స్టేట్‌మెంట్ ఇచ్చాను. నాకు ఉన్న ఈ అవకాశంతో. రాయలసీమలో ముఠాకక్షలు లేకుండా నా వంతు కృషి నేను తప్పనిసరిగా చేస్తాను. ఆ రోజు అన్నాను. నేడు కట్టుబడి ఉన్నాను. రాయలసీమలో ముఠా కక్షలు లేకుండా స్వేచ్ఛగా ప్రతి ఒక్కరూ ఉండడానికి తగిన వాతావరణాన్ని ఈ శాసనసభనుండి ముందు మనం మొదలెడదాము. ధర్మంగా మీరంతా కలసి ఆత్మసాక్షిగా ముందుకు రండి. అక్కడి పరిస్థితులను అదుపు చేద్దాము. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా అక్కడి చాలా గ్రామాలలోని ప్రజలకు నోరులేదు. వారికి మాట్లాడే స్వేచ్ఛ కల్పించడానికి మనమంతా చిత్తశుద్ధితో ప్రయత్నం చేద్దాము. నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఈ శాసనసభ ద్వారా ప్రమాణం చేసి ముఠాకక్షలను మేమెవ్వరం ఎంకరేజ్ చేయమని, వాటిల్లో పాలుపంచుకోమని మనస్సాక్షిగా ప్రమాణము చేద్దాము.

అధ్యక్షా, ముఠాకక్షల అంశం, రామ్మూర్తినాయుడుగారి అంశం పూర్తిగా వైరుధ్యమైన అంశాలు. ఈ రోజు చర్చిస్తున్న అంశం ముఠాకక్షలకు సంబంధించింది. రామ్మూర్తినాయుడుగారి అంశం ఎన్నికలకు సంబంధించింది. దీనికి దానికి ముడిపెట్టడమన్నది అసంబద్ధంగా ఉంది. It is totally a different issue. ఆ విధంగా అంటే ఇక్కడ ఉన్న గౌరవ శాసనసభ్యులు ఎలక్షన్స్‌లో ఏమేమి చేశారన్న అంశాలపై నా వద్ద లిస్ట్ ఉంది. ఇక్కడ ఉన్న శాసనసభ్యులపై ఎన్ని కేసులు ఉన్నాయో నా దగ్గర లిస్ట్ ఉంది. ఎలక్షన్స్ ఇష్యూ తీసుకువచ్చి ముఠాకక్షల అంశంతో ముడిపెట్టడం సరైనది కాదు. We have registered a case. We are investigating that.

※ ※ ※

**25 మార్చి, 2000**

## అంశం: రాష్ట్రంలో బూటకపు చిట్‌ఫండ్ మరియు ఫైనాన్షియల్ కంపెనీల గురించి రాష్ట్ర హోం మంత్రి (టి. దేవేందర్ గౌడ్) సమాధానం

అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు 304 నిబంధన క్రింద కొన్ని ముఖ్యమైన ఇష్యూలు రెయిజ్ చేశారు. ఈ మధ్యకాలంలో ఈ బోగస్ ఫైనాన్స్ కంపెనీల బెడద యావత్ దేశంలో కూడా ఉంది. మన రాష్ట్రంలో కూడా వీటి మూలంగా అనేక రకాలయిన ఇబ్బందులు వస్తున్న విషయాన్ని గౌరవ సభ్యుల దృష్టికి నేను తెస్తూనే ఉన్నాను. గత శాసనసభలో కూడా చాలా సందర్భాలలో ఈ కంపెనీలు చేసే మోసాలను వాటిని ఏమి చేస్తే బాగుంటుందనే విషయాన్ని ఏ విధంగా రెగ్యులేట్ చేయాలనే విషయాలు చాలాసార్లు చర్చకు వచ్చిన విషయం మీకందరికీ తెలుసు. ఇది ఒక ఎకనమిక్ యాక్టివిటీ. మనది డెవలపింగ్ సొసైటీ, డెవలపింగ్ ఎకానమీ. కనుక కొంత సేవింగ్స్ రూపంలో ఏదో కొంత ఇంటరెస్టు వస్తుందనే ఉద్దేశ్యంతో చాలామంది ప్రజలు వీరి వద్ద డబ్బులు పెట్టుకుంటున్నారు. దీనిపై బేసిక్‌గా ఒకసారి ఆలోచన చేస్తే వీటి నియంత్రణకు చాలా చట్టాలు ఉన్నప్పటికీ అవి అమలు జరుగుతున్న తీరు, ఎఫెక్టివ్ గా అమలు చేయడంలో మనం ఎదుర్కొంటున్న ఇబ్బందులు మనకు బాగా తెలుసు. ప్రధానంగా ప్రజలు తమ సొమ్మును ఎక్కడైనా ఒకచోట ఇన్వెస్ట్ చేసేప్పుడు ఆ కంపెనీలలో డిపాజిట్ చేసేప్పుడు ఆ కంపెనీ బ్యాక్ గ్రౌండ్ జాగ్రత్తగా చూసుకొని డిపాజిట్ చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. వీటికోసం ఆర్.బి.ఐ.లో ఒక యాక్ట్ ఉంది.

**ప్రజలు తమ సొమ్మును ఎక్కడైనా ఇన్వెస్ట్ చేసేప్పుడు, కంపెనీలలో డిపాజిట్ చేసేప్పుడు వాటి బ్యాక్ గ్రౌండ్ జాగ్రత్తగా చూసుకొని డిపాజిట్ చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.**

దాని అధారంగా గత సమావేశాలలో కొన్ని రెగ్యులేషన్స్ తేవడం జరిగింది. వాటి పరిధి దాటిపోయిన కొన్ని కంపెనీలు రకరకాల పేర్లతో కొత్తగా వస్తున్నాయి. వ్యక్తిగతంగా ఇన్వెస్ట్ చేస్తున్న వ్యక్తి బెస్ట్ జడ్జిగా వ్యవహరించాలి. ప్రభుత్వపరంగా చూస్తే కొన్ని లిమిటేషన్స్ ఉన్నాయి. ప్రభుత్వానికి, చట్టానికి ఇంతకు ముందు అసదుద్దీన్ గారు చెప్పారు. అరెస్ట్ చేస్తారు. బెయిల్ తెచ్చుకుంటారు. రెండు నెలల శిక్ష వేస్తారు. మళ్ళీ తప్పించుకుని పారిపోతారు. వచ్చిన డబ్బు ఎక్కడ పెట్టారో తెలియదు. అది ప్రూవ్ చేయలేని వాతావరణం ఏర్పడింది. దీనివలన చాలామంది ప్రజలు మోసపోతున్నారు. సామాన్య ప్రజానీకం ఎప్పుడు బయట పడతారంటే.. ఇంటరెస్ట్ ఇచ్చినంత వరకు బాగానే ఉంటారు. వడ్డీకి ఆశపడి 24, 30 శాతం ఇస్తామని అనగానే పెట్టుబడి పెడతారు.

ఎప్పుడైతే పూర్తిగా టోటల్ క్యాపిటల్‌తో సహా అతను పరారవుతాడో ఇమ్మీడియట్‌గా పోలీసు స్టేషన్‌కు రావడం, డిపార్ట్‌మెంట్ దృష్టికి తేవడం, ఇప్పుడే డబ్బు వాపసు ఇప్పించాలని ఆశిస్తారు. అది సాధ్యం కాదు. ఎందుకంటే మోసం చేయాలని అనుకునే వ్యక్తి చాలా సిస్టమ్యాటిక్‌గా, ప్లాన్‌గా మొదటి నుండి మభ్య పెట్టుకుంటూ డబ్బు ఇతరత్రా రంగాలలోకి పంపుకొని వెళ్ళి పోతూఉంటారు.

పోలీసుల దృష్టికి వచ్చి నేరస్థుడని ప్రూవ్ చేయడానికి, మనకున్న చట్ట పరిధిలోకి తేవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నాము. ఎవరయితే మోసపోయారో వారికి డబ్బు ఇప్పించడానికి చాలా ఇబ్బంది అవుతున్నది. దానికి ప్రభుత్వపరంగా కొన్ని చర్యలు తీసుకుంటున్నాము. దీనికి సంబంధించి ఈ మధ్యకాలంలో, అంటే గత సమావేశాలలో ఏ.పి.ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిట్స్ ఆఫ్ ఫైనాన్స్ యాక్ట్, 1999ను మనరాష్ట్రంలో మొదటిసారిగా తెచ్చాము. దీనికి సంబంధించి ఆల్ ఇండియా లెవెల్లో సెంట్రల్ ఫైనాన్స్ మినిస్టరుగారు ఒక కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసినప్పుడు రెవెన్యూ మినిస్టరుగా నేను అటెండ్ అయ్యాను. యావత్ భారతదేశంలో ఈ యాక్ట్ గురించి ప్రస్తావనకు వచ్చినపుడు వారు మనలను అప్రిషియేట్ చేశారు. అందరూ మాట్లాడుకొని ఎడాప్ట్ చేస్తే బాగుంటుందని ఆరోజు ఫైనాన్స్ మినిష్టరు గారు చెప్పారు. అందుచేత గత నవంబరులో ఇమీడియెట్‌గా 1.11.1999న ఈ యాక్ట్ తెచ్చి అమలు చేయడం జరిగింది.

దీనిద్వారా మనకు కొన్న పవర్స్ వచ్చాయి. ముఖ్యంగా పోలీస్ కమిషనర్ హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్టణం, అన్ని జిల్లా కలెక్టర్లను ఇందుకు ఆథరైజ్ చేయడం జరిగింది. కాంపిటెంట్ అథారిటీగా వాళ్ళు ఉంటారని తెలియచేస్తున్నాను. ఈ పరిధిలో హైకోర్టు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి, డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి, స్పెషల్ కోర్టులకు వెళ్ళడానికి గాని స్పెషల్ పిపి, స్పెషల్ జిపి ఈ ప్రకారం ఇందులో ఉంటారు. ఆర్.బి.ఐ. పరిధిలో ఉన్న వాటిని వారి దృష్టికి తెచ్చాము. ఆ లిస్ట్ ఆఫ్ కంపెనీస్ ఆర్.బి.ఐ. వారి ఇచ్చారు. ఆశ్చర్యం ఏమిటంటే అందులో ఒక్క 84 తప్ప మిగతావి రిజిస్టర్ కాలేదని తెలియచేస్తున్నాను. సి.ఐ. లెవెల్ పోలీసు ఆఫీసరుకు కూడా కొన్న పవర్స్ ఇచ్చి, వాటితోపాటు మనకు చిట్‌ఫండ్ కంపెనీల సమస్య కూడా చాలా ఎక్కువగా ఉన్నందున క్యాబినెట్ సబ్ కమిటీ దీనిపై ఒక యాక్ట్ తేవాలని కూడా నిర్ణయించింది. దానికి గాను సెంట్రల్ యాక్ట్ చూశాము. స్టేట్ యాక్ట్ చూశాము. అనంతరం క్యాబినెట్ సబ్ కమిటీకి కొన్ని రెకమెండేషన్స్ చేశాము. దీనిద్వారా త్వరలోనే మార్పులు వస్తాయని ఆశిస్తున్నాము.

ఈ మధ్య రాష్ట్ర వ్యాప్తంగా సి.బి.సి.ఐ.డి. ద్వారా ఎన్ని ఫైనాన్స్ కంపెనీలు ఉన్నాయనే విషయమై వెరిఫై చేయించాము. ఆగ్రోఫండ్, మ్యూచువల్ ఫండ్ వంటివి 811, హైర్ పర్చేజ్ కంపెనీలు 1498 ఉన్నాయని తెలిసింది. ఇందులో 84 కంపెనీలకు మాత్రమే ఆర్.బి.ఐ. పర్మిషన్ ఉంది. మిగతా వాటికి ఏ విధంగా చేస్తే బాగుంటుందనే విషయమై ఆలోచన చేస్తున్నామని తెలియచేస్తున్నాను. దీనికి ప్రజలు కూడా కోఆపరేట్ చేయాలి. వారు డబ్బు డిపాజిట్ చేసేటప్పుడు సరైన నిర్ణయం తీసుకోవాలి. ఎక్కడయినా ఎక్కువ వడ్డీ వస్తుందంటే డబ్బు పెట్టడం, వారు కంపెనీ ఎత్తివేస్తే నానా ఇబ్బందులు పడడం జరుగుతోంది. ఇది చాలా ముఖ్యమైన సమస్య. దీనికి మేము కూడా రాష్ట్ర స్థాయిలోఎకనామిక్ అఫెన్సెస్‌ను అరికట్టేందుకు గాను ఒక ఐ.జి ని నియమించడం జరిగిందని కూడా తెలియచేస్తున్నాను. ప్రజలు సహకరించాలి. అందరి సహకారం కావాలి. మేము ఎడ్యుకేటివ్ ప్రోగ్రాం పెట్టి పేపర్లలో ప్రకటిస్తున్నాము. టీ.వి.లలో చెబుతున్నాము. ఎక్కువ వడ్డీ రేటు ఇస్తారని పెట్టుబడి పెడితే మోసపోతారని చెబుతున్నాము. చట్ట పరిధిలో ఉన్న చర్యలన్నీ తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ సభ్యులు ఓవైసీగారు స్పెసిఫిక్‌గా పరదేశ్ కంపెనీ గురించి చెప్పారు. అది నేను నోట్ చేసుకున్నాను. If any information he is having, let him kindly pass it on to me. Since the Hon'ble Member is asking about the specific incidence, I will give that information to him. అతని ప్రాపర్టీస్ గురించి కూడా ఏమైనా ఇన్‌ఫర్మేషన్ ఉంటే మీరు ఇవ్వండని కోరుతున్నాను. మా వాళ్లు చాలా డెప్త్‌గా ఈ కేసును పరిశోధించారు. వరల్డ్‌వైడ్‌గా ఇంటర్‌పోల్‌ను అలెర్ట్ చేశారు. ఈ మధ్యకాలంలో అతని కొడుకును అరెస్ట్‌చేయడం జరిగింది. మీకు ఫర్దర్ డీటైల్స్ కావాలంటే కూడా I can give as to what happened to that case. As of now, I am having only small information regarding that company. మీకు ఈ ఇన్ఫర్‌మేషన్ కావాలంటే కూడా I have no objection, definitely I will ask my officers to give that information. అందుచేత ఈ కేసు విషయంలో మా శాఖవారు చాలా ప్రత్యేకమైన కృషిచేశారు.

ఓవైసీగారు చెప్పినట్లుగా ప్రజలు ఈ కంపెనీలలో చాలా డబ్బు డిపాజిట్స్‌గా పెడుతున్నారు. గ్రామాలలో జరిగే ఇటువంటి చాలా వ్యవహారాలు మన దృష్టికి రావు. చర్చ జరిగినపుడు రకరకాలైన ఒపీనియన్స్ వచ్చాయి. టోటల్ రెగ్యులేషన్స్ పెడదామంటే, it is nothing but a financial activity. ప్రతి ఫైనాన్స్ కంపెనీ మీదా పడి మీరు ఏమి చేస్తున్నారు, మమ్మల్ని అడగకుండా ఏమీ చేయడానికి వీలులేదని అంటే కష్టం. ట్రెడిషినల్‌గా గ్రామాలలో చిన్న చిన్న ఫైనాన్షియల్ యాక్టివిటీస్ చేస్తూ ఉంటారు. పెద్ద ఎత్తున వాటినన్నిటినీ రెగ్యులేట్ చేయడం మొదలుపెడితే దాని ఇంపాక్ట్ ఏ విధంగా ఉంటుందనే అభిప్రాయం అధికారులలో ఉంది. అది మనకు కూడా తెలుసు. అనేక విషయాలలో మనం ఇక్కడ ఇచ్చిన ఆర్డర్స్ క్రింది స్థాయికి వెళ్లేసరికి అవి ఏ విధంగా వెళతాయో ప్రాక్టికల్‌గా మనం చూస్తున్నాం. Let us have some regulatory powers. గవర్నమెంట్ టోటల్‌గా రెగ్యులేట్ చేస్తుందా ఇటువంటి వ్యవహారాలలో అని నేను ఆలోచన చేస్తున్నాను.

ఆ విషయం గురించి మనం ఆలోచన చేయాలి. మనకున్న లిమిటెడ్ పవర్స్‌లో ఏ విధంగా యాక్ట్ చేయాలో ఆ విధంగా యాక్ట్ చేస్తే బాగుంటుంది. దీనిని ఆర్.బి.ఐ. దృష్టికి తీసుకు వెళ్లాము. Regarding this Reserve Bank of India, there is lot of debate going on at the Government of India level. వారికి కూడా పెద్దగా పవర్స్ లేవు, వారికి మెషినరీ లేదు. ఏ విధంగా ఇది జరుగుతోందో తెలుసుకుని, దానిని పట్టుకునే పరిస్థితులలో లేరు. వారికి లిమిటెడ్ పవర్సే ఉన్నాయి. అయినా వారి దృష్టికి కూడా తీసుకొచ్చాము. రెగ్యులర్ ఇంటరాక్షన్‌లో పెట్టాము. మన డి.జి.పి. గారు ఆర్.బి.ఐ. దృష్టికి కూడా తీసుకెళ్లారు. అసలు ఎన్ని కంపెనీలు ఉన్నాయి. అని వారు లిస్ట్‌తో ఒక బుక్‌లెట్ కూడా ఇచ్చారు. ఇక్కడ స్పెషల్ ఫోర్స్ తయారు చేస్తున్నాము. ఇటువంటి కేసులు రిజిస్టర్ అయినప్పుడు జాగ్రత్తలు తీసుకుంటున్నాము. అందువల్ల కొంచెం ఫర్మ్‌గా ముందుకు వెళ్లడానికి అవకాశం ఉంటుంది. పబ్లిక్ కోపరేషన్ అన్నిటికంటే ఇందులో అధిక ప్రాధాన్యత వహిస్తుందని నేను చెప్పదలచుకున్నాను.

గౌరవ శాసనసభ్యులు చాలామంది సూచనలిచ్చారు. ఇటువంటి కంపెనీలు ప్రారంభించేవారు

ఎం.ఎల్.ఎలు, మంత్రులవంటి రెస్పెక్టబుల్ పర్సన్స్‌ను ఎన్నుకుంటారు. వారిచేత ఇనాగరేట్ చేయిస్తారు. ముందర వారికి మంచి ఉద్దేశ్యం ఉంటుందేమో తెలియదు కాని, వచ్చిన డబ్బును వేరేచోట పెట్టుబడి పెట్టడం, తరువాత మూసివేయడం జరుగుతూ ఉంటుంది. ముందర ఒక క్రిమినల్ ఇంటెంట్‌తో ఒక పెద్ద వ్యక్తిని తీసుకెళ్లి ఇనాగరేట్ చేయిస్తారు. దానిని ఫోటో తీయించి అడ్వర్‌టైజ్‌మెంట్ ఇచ్చేస్తారు. ఆ తరువాత ఏమి జరుగుతుందని ఆ ఎం.ఎల్.ఏకు, మినిష్టర్స్‌కు తెలియదు. మనం వచ్చేస్తాం. ఆ అడ్వర్‌టైజ్‌మెంట్లతో అతను డిపాజిట్స్ సేకరించడం మొదలుపెడతాడు. మన ప్రక్కన నిలబడి ఫోటో తీయించుకుని, ఒక మెమొంటో ఇచ్చి, ఫలానా మంత్రిగారు వచ్చారు, మమ్మల్ని ఆశీర్వదించారు అని అడ్వర్‌టైజ్‌మెంట్ పేపర్లో వేయించుకుంటాడు. అది అతనికి పెట్టుబడిగా ఉపయోగపడుతుంది. I cannot regulate your activity and nobody can regulate it. This is also not good. పబ్లిక్ యాక్టివిటీ విషయంలో మీరు ఇది చేయండి.

అది చేయండని చెప్పడానికి అవకాశం ఉండదు. అటువంటి కంపెనీల ఓపెనింగ్‌కి పోకుండా ఉంటే బాగుంటుందని తెలియజేసుకుంటున్నాను. ఆ విధంగా ఇంకా చాలా కంపెనీలున్నాయి. మనము వాటి మీద చర్య తీసుకుందాం. only one I.G.is there in the economic offences cell and what about his supporting staff అని ఓవైసీగారు అన్నారు. కొందరు టెక్నికల్ పీపుల్ కన్‌సల్టెన్సీ కూడా తీసుకోవడానికి, ఆయనకు అధికారాలు ఇవ్వాలని అనుకుంటున్నాము. సైబర్ క్రైమ్స్ పెరిగిపోతున్నాయి. దానికి స్పెషలైజేషన్ అవసరం, ఇప్పుడున్న స్పెషలైజేషన్ సరిపోదు. They require some training. Right now I am not having any information. I will verify and give you the information.

అధ్యక్షా, ఈ ఉక్కుపాదం ఏమిటో మాకు అర్థం కావడం లేదు. ఒక రోజు ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఒకరు 'ఉక్కుపాదంతో మీరు కంట్రోల్ చేయాలని అన్నారు. ఆ రోజు ఉక్కుపాదం అన్న పదంతో వ్రాశారు. I don't use such a word. ఆ వర్డ్ మీరు వాడుతున్నారు కాబట్టి అది సూటబుల్ అయితే ఫర్వాలేదని నేను ఊరుకున్నాను. The same confusion Sri Raghuveera Reddy is having today. Everyone is having. ఒకవైపు అధికారాలు ఇచ్చిట్లయితే వాటి పరిణామాలు ఎట్లా ఉంటాయో కూడా ఆలోచించాలి. టోటల్ పవర్స్ ఇచ్చి You act on it ఇమ్మీడియట్‌గా వారిపైన చర్య తీసుకోండి అంటే వారు నాలుగు డబ్బులు పోగు చేసుకొంటున్న వారిపైన రెయిడ్ చేసి మొత్తం రికార్డులన్నీ మా ముందుకు తీసుకురండి. మేము చెక్ చేస్తామని మొదలు పెట్టే అవకాశం ఉంటుంది. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ వారిని చెక్ చేస్తున్నారని చెప్పారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ జోలికి వెళ్లకూడదు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌కి వెళ్లే అధికారం ఎవరికీ లేదు. It is news for me. Mutually Aided Co-operative క్రింద రిజిస్టర్ చేసుకొంటున్నారు. అసలు రిజిస్ట్రేషన్ కూడా అక్కరలేదు.

డ్వాక్రా, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ వారిని చెక్ చేయడం మొదలు పెడితే చాలా ప్రమాదం ఉంటుంది. లీగల్‌గా, సెల్ఫ్‌గా ఎవరికి వారే రెగ్యులేట్ చేసుకొంటారు. ఏదో పోలీసులు వెళ్లి రెగ్యులేట్ చేయాల్సిన పరిస్థితి రాకూడదు. అటువంటి పవర్స్ ఎవరికీ ఇవ్వలేదు. ఇవ్వమని కూడా

తెలియచేస్తున్నాను. ఎవరికి వారే రెగ్యులేట్ చేసుకొంటున్నారు. ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ కలెక్షన్ రేషియో 40- 50 శాతం రికవరీ ఉంటే సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌లో రికవరీ 95 శాతం ఉంది. ఆ విధంగా without support of the Government- without the support of anyone హాయిగా చేసుకొంటున్నారు. This message must go. People must realise. కింది వారు ఏ విధంగా యాక్ట్ చేస్తున్నారో వారికి చెప్పాల్సినదిగా తెలియచేస్తున్నాను. స్పెసిఫిక్‌గా, ఆ విధమైన కంపెనీలు మీ దృష్టిలో ఉంటే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురండి. మేము స్పెషల్ కోర్టులను కాన్‌స్టిట్యూట్ చేస్తున్నాము. దీని మూలంగా కొంత రెగ్యులేట్ చేయగలుగుతాము, తప్పనిసరిగా యాక్షన్ తీసుకుంటాము. ఫైనాన్స్ కమిటీలో పుర్తిగా హెల్ప్‌లెస్‌గా ప్రభుత్వం ఉందని చెప్పడం సబబుగా లేదని తెలియచేస్తున్నాను. ప్రజలకు రాంగ్ మెసేజ్ వెళుతోంది.

**మేము స్పెషల్ కోర్టులను కాన్‌స్టిట్యూట్ చేస్తున్నాము. దీని మూలంగా కొంత రెగ్యులేట్ చేయగలుగుతాము, తప్పనిసరిగా యాక్షన్ తీసుకుంటాము.**

ఈ ప్రభుత్వం హెల్ప్‌లెస్ కాదు. ప్రభుత్వం యొక్క లిమిటేషన్స్ అని చెపుతున్నాను. ఆ లిమిటేషన్స్‌తో వెళ్లడానికి వీలు ఉంటుంది. ఇవన్నీ ప్రజలను ఎడ్యుకేట్ చేయడానికే చెపుతున్నాను కాని మరొకటి కాదు. రాబోయే కాలంలో ఎకనమిక్ యాక్టివిటీస్ పెరుగుతున్నందున దానికి ప్రజలు సహకరించాలి. వారి సొమ్ముపై కేర్ తీసుకోవాలి. ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తప్పక తీసుకొంటాము. కేంద్ర ప్రభుత్వం దృష్టికి, ఆర్.బి.ఐ. దృష్టికి తీసుకువెళ్లి పవర్స్ ఇవ్వమని చెప్పాము. యాక్ట్ కొంత వరకు మార్పు చేసుకొనేటప్పుడు స్టేట్ గవర్నమెంట్స్‌ని కూడా భాగస్వాములను చేయమని చెప్పాము. ఈ విధంగా అనేక చర్యలు తీసుకొంటున్నామని తెలియచేస్తున్నాను.

**27 మార్చి, 2000**

## అంశం: రాజమండ్రి 3వ టౌన్ పోలీసుస్టేషనులో కార్మిక సంఘ నాయకునిపై ఎమ్మెల్యే శ్రీ జక్కంపుడి రామమోహన రావు దాడి గురించి. రాష్ట్ర హోం మంత్రి (టి. దేవేందర్ గౌడ్) సమాధానం

అధ్యక్షా, ఐ.ఎన్.టి.యు.సి.కి గంగాధరరావు అనే వ్యక్తి నాయకత్వం వహిస్తున్నారు. ఐ.ఎన్.టి.యు.సి. వర్కర్స్ అక్కడ విభజించబడి ప్రసాద్ అనే వ్యక్తి ఇంకో డివిజన్‌ను ప్రారంభించి 20.3.2000 తారీఖున రాత్రి సుమారు గం.10.30కు దుర్గా ప్రసాద్ అనే వ్యక్తి కొన్ని కరపత్రాలు పంపిణీ చేస్తుండగా గంగాధరరావు మద్దతు దారులు ఆయనను కొట్టారు. ఈ సంఘటనపై వెల్లంకి ప్రసాద్ అనే వ్యక్తి దుర్గా ప్రసాద్, ఇతరులను తీసుకువెళ్లి రాజమండ్రి 3వ టౌన్ పోలీస్ స్టేషన్‌కు కంప్లెయింట్ ఇవ్వడానికి వెళ్లారు. వారు కంప్లెయింట్ ఇస్తుండగా శాసనసభ్యుడు రాంమోహన్‌రావుగారు తమ అనుచరులతోపాటు పోలీసు స్టేషన్‌లోకి ప్రవేశించి ఆ పోలీస్

స్టేషన్‌లో నైట్ డ్యూటీ సిబ్బంది చెపుతున్నా వినకుండా ప్రసాద్‌ను తీసుకువెళ్లి కొట్టారని కూడా మీకు తెలియజేస్తున్నాను....

**(అంతరాయం)**

వారి ఫిర్యాదుకు అనుగుణంగా రాంమోహన్‌రావుగారిపై కేసులు కూడా నమోదు చేయడం జరిగింది. ఐ.పి.సి.147, 353, 324 సెక్షన్ల క్రింద 82వ నెంబరు కేసుగా నమోదు చేసారు. గాయపడిన వెల్లంకి ప్రసాద్‌ను చికిత్సకోసం రాజమండ్రిలోని ప్రభుత్వ ఆసుపత్రికి పంపడం జరిగింది. 20.3.2000న ఉదయం 10.00 గం.లకు శాసనసభ్యుడు రాంమోహన్‌రావుగారు రాజమండ్రి 3–టౌన్ పోలీసు స్టేషన్‌లో సరెండరైతే అరెస్టు చేసి బెయిల్‌పై విడుదల చేసారు. అదేవిధంగా మిగిలిన నలుగురు నిందితులను జుడిషియల్ కస్టడీకి రిమాండ్ చేయడమైంది. అటుపిమ్మట రాజమండ్రిలోని 3వ ఎడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ నిందితులకు బెయిలు మంజూరు చేసారని మీకు తెలియ జేస్తున్నాను.

అధ్యక్షా, ఆరోజు జరిగిన సంఘటన – పాంప్లెంట్స్ డిస్ట్రిబ్యూట్ చేస్తుంటే వారిని కొట్టడం, వారు ఫిర్యాదు చేయడానికి పోలీసు స్టేషన్‌కు వెళ్లడం జరిగింది. అయితే ఎవరైనాసరే ఒక వ్యక్తి – అతను ఎలాంటివాడు అనేది అప్రస్తుతం – అతను తనను ఫలానా వారు కొట్టారని ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషనుకు వెళ్లారు. అయితే పోలీస్ స్టేషన్‌లోనే ఆ వ్యక్తిని పట్టుకొని కొట్టడం ఎంతవరకు సమంజసమో ఒకసారి గౌరవ శాసనసభ్యులందరూ ఆలోచన చేయాలని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

ఆ విధంగా వాళ్లు చెప్పడం, it is very clearly mentioned.... మీరు తీసుకువెళ్లి పోలీసు స్టేషన్‌లో చితకబాది, అతన్ని కొట్టి పైగా అతనికి మేము ఏదో ఫేవర్ చేస్తున్నామని అన్నట్టు మాట్లాడితే అది ఎంతవరకు సమంజసం? హౌ కెన్ యు డు లైక్ దట్? పైగా నాకు ఏమీ ఎరుకలేదని మాట్లాతారా? మీరు అతనిని కొట్టారు, అతన్ని కొట్టి నాకు ఏమీ తెలియదంటే ఏమిటి? పైగా ఇతరులు ఏదో పొరబాటు చేసినట్టు మాట్లాడుతున్నారు ఇక్కడ.

అధ్యక్షా, నేను రూల్ 304 క్రింద ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో జరిగిన సంఘటన ఏవిధంగా జరిగింది అనేది గౌరవ సభ్యులకు క్లియర్ కట్‌గా చెప్పాను. వారు ఆ విధమైన పొరపాటుచేసినట్టు కేసు నమోదు చెసారు. ఆ విషయాలు చెప్పాను; అయితే ఆయన ఒక ప్రస్థావన తీసుకువచ్చి నేను పోలీస్ స్టేషన్‌లో కొట్టలేదు, పోలీసు స్టేషన్ బయట జరిగింది ఆ సంఘటన అని ఆ విధంగా.

**(అంతరాయం)**

యూ గో త్రూ ది రికార్డ్స్...

స్పీకర్‌గారిని రికార్డ్సు చూడమనండి, నేనేదో గుడ్డ తీసుకువచ్చి అతనికి గాయాలు తగిలితే తుడిచాను అన్నారు.

**(అంతరాయం)**

మీరు రికార్డు చూడండి, ఆయన ఇక్కడ ఒప్పుకొన్నారు. కాకపోతే పోలీస్ స్టేషన్‌లో కొట్టలేదు. నేను బయట కొట్టాను అని చెపుతున్నాడు అతను

**(అంతరాయం)**

అతను క్లియర్‌గా మాట్లాడుతున్నాడు. పోలీసు స్టేషన్‌లో జరగలేదని.

Sir, I stand by word. నేను చెప్పదలచుకుంది ఏమిటంటే, ఆ రోజు సంఘటన చాలా తీవ్రంగా జరిగింది. 24వ తారీఖున జరిగిన సంఘటనలో గౌరవసభ్యులు శ్రీ రామ్‌మోహనరావుగారు తన అనుచరులతో పోలీస్ స్టేషన్‌కు వెళ్లి, పోలీస్ స్టేషన్లో ఉన్న ప్రసాద్‌ను కొట్టారని చెప్పి అక్కడ ఉన్న ప్రసాద్ ఫిర్యాదు ఇచ్చారు. ఫిర్యాదు నోట్ చేసుకున్నాము. కేసు పెట్టాము. తరువాత రోజు అతను పోలీస్ స్టేషన్‌కు వచ్చి, సరెండర్ అయ్యారు – అరెస్టు చేశారు. బెయిల్ ఇచ్చారు. This is the fact. That is What has happened - This is What I am repeating again. అక్కడ జరిగిన సంఘటన గురించి చాలా స్పష్టంగా నేను రికార్డుగా ఇచ్చాను. నేను మళ్లీ చెపుతున్నాను. దానికి మీరు చెప్పవలసిందిలేదు. మీకు క్లియర్‌గా నాయొక్క ఇన్ఫర్మేషన్‌ను చెప్పదలచుకున్నాను. అప్పుడు చెప్పాను– ఇప్పుడు చెపుతున్నాను. ప్రజలు ఎన్నుకున్న శాసనసభ్యులు పోలీసు స్టేషన్‌కు వెళ్లి, యీ విధంగా చేయడం, ప్రవర్తిస్తున్నారనే దానిపై చాలా స్పష్టంగా చెప్పాను. కేసు ఉంది. ఈ కేసే కాకుండా ఇంకా 40 కేసులు ఇతనిపై ఉన్నాయి. What are you talking about him? Forty cases are there.

ఇంకా చాలా ఉంది – రికార్డు అంతా.

గౌరవ సభ్యులు రామమోహనరావుగారి పైన మరొక నలుగురి పైన త్రీ టౌన్ స్టేషన్‌లో కేసులు బుక్ చేయడం జరిగింది. గౌరవసభ్యులు కేసులకు సంబంధించి సెక్షన్స్ పెట్టలేదని చెప్పారు. కేసులకు సంబంధించి సెక్షన్ 353, సెక్షన్ 324 పెట్టాము. కేసు ఇన్వెస్టిగేషన్‌లో ఉన్నది. ఛార్జ్ ఫైల్ చేసే ముందు ఇన్వెస్టిగేషన్ జరుగుతుంది. ఫ్రెష్ ఫ్యాక్ట్స్ ప్రభుత్వ ఇన్‌వెస్టిగేషన్ ఆఫీసర్ దృష్టికి వస్తే అవి కూడా కన్సిడర్ చేస్తామని చెబుతున్నాను.

**27 మార్చి, 2000**

## అంశం: చిన గంజాంలో రైతుల పైన పోలీసు కాల్పుల గురించి

అధ్యక్షా, చిన గంజాం గ్రామంలోని అత్యధిక భూములలో సాంప్రదాయకంగా ఉప్పు తయారుచేసుకోవడం జరుగుతోంది. సాల్ట్ కమీషన్ వారికి 1934 ఎకరాల భూమి ఉంది. ఆ భూమి నుంచి సుమారు 565 ఎకరాల భూమిని బహిరంగ వేలంలో స్నోవైట్ లిమిటెడ్ ప్రొప్రైటర్ ఆనంద్ కౌలుకు తీసుకున్నారు. గ్రామస్తులలో కొందరు. ఆ కౌలును బయట వ్యక్తులు

తీసుకోవడానికి వీలులేదు. కాలుష్యం వస్తుందని ఆందోళన మొదలు పెట్టారు. ఈ విషయాన్ని జిల్లా అడ్మినిస్ట్రేషన్ దృష్టికి కూడా వారు తీసుకెళ్లారు.

అధ్యక్షా, దివాకరరెడ్డిగారు మా మంత్రిగారిని ఏదో రకంగా ఇబ్బంది పెట్టాలని చెప్పి కేసుకు సంబంధం లేని విషయాలు కూడా ప్రస్తావించారు. రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ చనిపోయిన వాళ్లు పేదవాళ్లు అని చెప్పారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి రాగానే ముఖ్యమంత్రిగారు స్పందించారు. వారికి రెండున్నర ఎకరాల వ్యవసాయ భూమి ఇవ్వడం జరిగింది. లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా, ఆపద్భందు పథకం క్రింద లక్షో, రెండు లక్షల రూపాయలు ఇచ్చాము. అక్కడ ఇల్లు కట్టుకోడానికి 5 సెంట్ల భూమి ఇవ్వడం జరిగింది. ఐ.ఎ. వై. లోపల వాళ్లు ఇల్లు కట్టుకోడానికి ఇవి అన్నీ కూడా చేశామని చెప్పి మీద్వారా తెలియచేస్తున్నాము. అదే విధంగా హౌస్ సైట్స్ ఇచ్చాము. రూ. 2 లక్షలు మా పరిధి లోపల మేము ఇవ్వటం జరిగింది.

అధ్యక్షా, మరొకసారి గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను ఈ దురదృష్టకరమైన సంఘటనకు స్పందించి ప్రభుత్వం తరపున రూ. 2 లక్షలు ఇవ్వటం జరిగింది. అదేవిధంగా సి.పి.ఐ. శాసనసభ్యులు మాట్లాడుతూ పొల్యూషన్ కంట్రోల్ గురించి మాట్లాడారు. పొల్యూషన్ బోర్డ్ సంగతి చెప్పారు. అదే విధంగా లీజు కేన్సిలేషన్ గురించి మాట్లాడారు. ఇది గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన వ్యవహారం, వారి దృష్టికి తీసుకుపోతామని చెబుతున్నాను.

**31 మార్చి, 2000**

**అంశం: అంగవాడి కార్యకర్తల అజిటేషన్**

అధ్యక్షా, అంగన్‌వాడీ వర్కర్స్ న్యాయంగా, పీస్‌ఫుల్‌గా డెమాన్‌స్ట్రేషన్ చేసుకొంటామంటే, పోలీసులు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. ఇందిరాపార్క్ నుండి బాగ్‌లింగంపల్లి వరకు ప్రొసెషన్‌గా వెళతామని వారడిగితే శాంతియుతంగా వెళ్లండని పోలీసులు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. దురదృష్టవశాత్తు అక్కడ గ్యాదరైన మహిళలు అక్కడే ఉండడమే కాకుండా కొంతమంది నాయకులు ప్రొవెకేటివ్ స్పీచెస్ ఇచ్చి, బాగ్‌లింగంపల్లికి ప్రొసెషన్‌గా వెళ్లకుండా, అసెంబ్లీ వైపు వెళితేనే తప్ప సమస్యకు పరిష్కారం కాదని చెప్పడం జరిగింది అంగన్‌వాడీ కార్యకర్తల్లో చాలామంది ముందుకు వచ్చి అసెంబ్లీ వైపు రావడానికి ప్రయత్నం చేశారు. పోలీసులు ఎంతో సంయమనంతో వారిని ఉదయం నుండి సాయంత్రం వరకు రీస్ట్రేన్ చేసి సాయంత్రం గం. 4.45 ని.లకు వెళ్లిపోండని పంపించడానికి ప్రయత్నం చేశారు. వారు వెళ్లకుండా అక్కడే కూర్చున్నారు.

అక్కడ ఉన్న లీడర్స్ ప్రొవొకేటివ్ స్పీచెస్‌కి ఆకర్షితులై అసెంబ్లీ వైపు రావాలని ప్రయత్నం చేశారు. వారిని ఆపాలన్న ఉద్దేశ్యంతో పోలీసులు ప్రయత్నం చేశారు. వాటర్ క్యానన్స్ ద్వారా నీటితో వారిని అడ్డు పెట్టినట్లయితే వారు ఆగిపోతారని అనుకొన్నారు. 5వేల మందికి పైగా ఉన్నవారు ఇందిరాపార్కు వైపు నుండి అసెంబ్లీకి దూసుకు రావడానికి ప్రయత్నం చేయడంతో

వారిని కంట్రోల్ చేయడం సాధ్యం కాదని గ్రహించి పంపులతో నీటిని కొట్టి వారిని ఆపడానికి ప్రయత్నం చేయడం జరిగింది. అక్కడ ఉన్న నాయకత్వం ముఖ్యమంత్రిగారిని కలిశారు. సమస్య గురించి వివరించారు. వారు కొన్ని హామీలు ఇచ్చారు. ఆ తరువాత వారు (అంగన్‌వాడి వర్కర్స్) నిష్క్రమించి ఉంటే బాగుండేది ఆ విధంగా కాకుండా కొంత మంది రాజకీయం మధ్యలో తీసుకురావాలని ప్రొవొకెట్ చేయడంతో ఈ దురదృష్టకరమైన సంఘటన జరిగింది. వారు అసెంబ్లీ వైపుకి దూసుకు వస్తే కంట్రోల్ చేయడం సాధ్యం కాదన్న ఉద్దేశ్యంతో ఆపు చేశారు. ఈ ఉద్దేశ్యంతోనే వారిని ఆపుచేశారు కానీ మరో ఉద్దేశ్యం లేదని గౌరవ సభ్యులకు తెలియ జేస్తున్నాను.

మేడమ్ స్పీకర్ మార్చి 25వ తేదీ నాడు అంగన్‌వాడీ వర్కర్స్ 30వ తేదీ తమ ర్యాలీకి సంబంధించి అడిగారు. వారు చాలా పీస్‌ఫుల్‌గా ర్యాలీని నిర్వహిస్తామని అన్నారు. ప్రశాంత వాతావరణంలో మా యొక్క రిప్రజంటేషన్స్ ఇస్తామని చెప్పడం జరిగింది. నిన్న జరిగిన సంఘటనకు చాలా బాధగా ఉంది. చాలామంది అమాయకులను వారు ప్రొవోక్ చేయడం మూలంగా ఈ సంఘటన జరిగింది....

**కొంతమంది రాజకీయం చేసి, రెచ్చగొట్టి అసెంబ్లీకి వెళితే పరిష్కారం అవుతుందని, అసెంబ్లీకి వెళదామని చెప్పడంవల్ల ఈ సంఘటన జరిగింది తప్ప వేరే కాదు.**

ఎవరూ కూడా ఒక కొత్త విషయాన్ని మాట్లాడలేదు. ఎంతమంది మాట్లాడినా అదే మాట్లాడుతారు. పదిమంది శాసనసభ్యులు అదే మాట్లాడారు. ఆ సంఘటన గురించి పది మంది శాసనసభ్యులు చెప్పారు. స్టేట్‌మెంట్ ఇచ్చినప్పుడు జనరల్‌గా డిస్కషన్ ఉండదు. దయతో మీరు డిస్కషన్‌కు అంగీకరించారు. 45 నిమిషాలు దానిపై మాట్లాడారు....

**(అంతరాయం)**

నిన్న జరిగిన సంఘటనపై స్టేట్‌మెంట్ ఇవ్వమన్నారు. స్టేట్‌మెంట్ ప్రిపేర్ చేసి గౌరవ శాసనసభ్యులకు ఇచ్చాము. దానిమీద పది మంది సభ్యులు మాట్లాడారు. మేము కూడా ఒప్పుకున్నాము. ఇది చాలా దురదృష్టకరమైన విషయం. వారి సమస్యను పరిష్కరించడానికి ఇతర మార్గాలు ఉన్నాయి. నిన్న జరిగిన సంఘటన పట్ల మాకూ చాలా విచారముగా ఉంది. మరల మాట్లాడుకోవచ్చు. చర్చించుకోవచ్చు. ఒక ఇష్యూను రాజకీయం చేయడమనేది తప్పు. దీనిని పొలిటికలైజ్ చేయడమే వారియొక్క ఇంటెన్షన్ తప్ప వేరే కాదు. వారు రాజకీయం చేయడానికి చూస్తున్నారు. ఆ సంఘటన అలా జరగవలసింది కాదు. కాకపోతే వారిని రెచ్చగొట్టారు. వారికి ఎటు వెళ్లాలో కూడా తెలియదు. వారికి బాగ్‌లింగంపల్లికి ఎటు వెళ్లాలో కూడా తెలియదు. కొంతమంది రాజకీయం చేసి, రెచ్చగొట్టి అసెంబ్లీకి వెళితే పరిష్కారం అవుతుందని, అసెంబ్లీకి వెళదామని చెప్పడంవల్ల ఈ సంఘటన జరిగింది తప్ప వేరే కాదు. వాస్తవాలు ఆ విధంగా ఉంటే వీరు రాజకీయం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన.

**(అంతరాయం)**

ఆ విధంగా వారిని రెచ్చగొట్టింది మీరు కాదా? ఇక్కడ నిన్న మీరంతా ఉన్నారు. సి.ఎం. గారి దృష్టికి తీసుకువచ్చారు. నిన్న మాత్రం ప్రశాంతంగా ఉన్నారు. అయితే బయటకు వెళ్లి వాళ్లను అసెంబ్లీలోకి తీసుకువద్దామనుకొని తీసుకువచ్చారు. ఈ విషయాలన్నీ ప్రక్కకు పెట్టి ఈ రోజే ఇట్లా మాట్లాడితే ఎట్లా? ఫ్యాక్ట్స్ ఆర్ ఫ్యాక్ట్స్. వాస్తవాలను వాస్తవాలుగా మాట్లాడుకొందాం. వారిపై లాఠీఛార్జ్ చేయడం మంచి సంఘటన కాదు. మాకు కూడా బాధగా ఉంది.

**(అంతరాయం)**

అధ్యక్షా, 29న సి.ఐ.టి.యు. నాయకులు వచ్చి పర్మిషన్ కావాలని అంటే పర్మిషన్ ఇచ్చాము. మా అధికారులు పర్మిషన్ ఇచ్చారు. ఆ సమయంలో చాలా స్పష్టంగా కూడా చెప్పారు. అసెంబ్లీ సెషన్ ఉంది. ఇంత మందికి అసెంబ్లీ వద్దకు రావడానికి పర్మిషన్ ఇవ్వాలంటే సాధ్యం కాదు. అసెంబ్లీకి వస్తే కొంత కంట్రోల్ తప్పుతారు. ఇందిరా పార్కు నుండి బాగ్‌లింగంపల్లి వద్దకు ప్రొసెషన్ వెళ్లడానికి పెట్టుకోవచ్చు అన్నారు. పీస్‌ఫుల్‌గా పెడతామని వారు హామీ ఇచ్చారు. క్లింటన్ పర్యటన సందర్భంలో లెఫ్ట్ పార్టీలు సమావేశం ఏర్పాటు చేసుకుంటామని అన్నారు. దేశంలో ఎక్కడా ఏ సిటీలోనూ పర్మిషన్ ఇవ్వలేదు. ఢిల్లీ. ముంబాయిలో ఎక్కడా ఇవ్వలేదు. హైదరాబాద్‌లో మాత్రమే ఇచ్చాము. పీస్‌ఫుల్‌గా చేసుకోమని చెప్పాము. సి.పి.ఎం., సి.పి.ఐ. పార్టీల నాయకులు 6 వేల మందికి పైగా జనం ఉంటారు. అంతా పీస్‌ఫుల్‌గా నిర్వహించారు. మేము కూడా ఇంటర్‌ఫియర్ కాలేదు. అప్పుడు ఎవరూ పర్మిషన్ ఇవ్వడానికి ఇష్టపడకపోయినా, పర్మిషన్ ఇచ్చాము.

ఆ కార్యక్రమం బాగా జరిగింది. వీరు కూడా అదే విధంగా చేస్తామని హామీ ఇచ్చారు. రూట్‌ను ఏర్పాటు చేసారు. ఇందిరాపార్క్ నుంచి బాగ్‌లింగంపల్లి వరకూ వెళ్లడానికి వారు మాట్లాడి వెళ్లిపోయారు. బాగ్‌లింగంపల్లికి వచ్చిన చాలామంది వర్కర్స్‌కు తెలీదు. చాలామందిని తీసుకువచ్చారు. సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రిగారిని కలుద్దాము. తప్పకుండా యాజిటేషన్ చేస్తే, తప్పక న్యాయం జరుగుతుంది. ఉద్యోగాలు పర్మనెంట్ అవుతాయి. జీతాలు పెరుగుతాయి అంటే ఎవరైనా ఆశపడతారు. ఆ రకంగా పెద్దయెత్తున హామీలు ఇచ్చారు. ఆ హామీల గురించి ఇక్కడ చెబితే బాధ కలగవచ్చు. అందుకు చెప్పడం లేదు. వాటిలోకి పోను. చాలా హామీలు ఇచ్చేసి, అక్కడకు తీసుకువచ్చారు. కొంత డెలిగేషన్ వచ్చింది.

ముఖ్యమంత్రిగారు సమయం ఇచ్చారు. మాట్లాడారు. ఉన్న విషయాలు చెప్పారు. పీస్‌ఫుల్‌గా బాగానే మాట్లాడారు. ప్రశాంతంగానే అయిపోయిందని అనుకున్నాము. ఇంతలోనే బయటకు వచ్చి ఇక్కడ ప్రెస్‌తో "ఏ మాత్రం శాటిస్‌ఫై కాలేదు. ముఖ్యమంత్రిగారు మేము కోరిన విధంగా స్పందించలేదు కనుక మహిళలను తీసుకువస్తున్నాము అసెంబ్లీకి" అని పత్రికా విలేఖరుల ముందు, ఎలక్ట్రానిక్ మీడియా ముందు చెప్పారు. ఆ విధంగా చేస్తే పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. అమాయకులు చాలామంది వచ్చారు. ఒక రాజకీయ పార్టీ రాజకీయం చేస్తున్నప్పుడు తీవ్ర సంఘటన ఏదయినా జరుగుతుందని అదుపులోకి తీసుకోవడం వాస్తవమే. ఆ తరువాత సాయంత్రం గం.4.45కు అక్కడే ఉన్నారు. చాలామంది ఈ ఏరియా అంతా ఉదయం నుంచీ

సాయంత్రం వరకూ ఆపాము. మీ నాయకులు ముఖ్యమంత్రిగారిని కలిశారు. వారే ఏదో రకంగా సెటిల్ చెస్తారు. ఇంత మంది లేడీస్ రాష్ట్రం నలుమూలల నుంచీ వచ్చారు. దారిలో ఇబ్బందులు వస్తాయి. రాత్రివేళ ఉండడం కష్టం" అని చెప్పినా వినలేదు.

అసెంబ్లీకి పోదాం అని బాగ్‌లింగంపల్లి నుంచి పెద్ద ప్రొసెషన్‌గా అసెంబ్లీకి తెస్తుంటే, దానిని ఆపడానికి ప్రయత్నాలు చేశారు. 8 మంది అధికారులకు ఆ ప్రయత్నంలో దెబ్బలు తగిలాయి. లేడీ ఎస్.ఐ.కి చెయ్యి విరిగింది. ఒకరికి తలకి గాయాలు అయినాయి. సంఘటన చెయ్యి దాటుతోందంటే వాటర్ క్యానన్ వాడారు. ఏదో 500 మందో 400 మందో అంటే కంట్రోల్ చెయ్యవచ్చు. కానీ ఇంత పెద్ద సంఖ్యలో వచ్చారు. మహిళలమీద లాఠీ ఛార్జ్ చేస్తే ఇన్‌జ్యూర్ అవుతారని నీటితో ఆపే ప్రయత్నం చేశారు. నాలుగయిదు టియర్ గ్యాస్‌లను ఉపయోగిస్తే డిస్‌పర్స్ అవుతారని చేశారు తప్ప వేరే ఉద్దేశంతో కాదు. బాధ్యత గల రాజకీయ పార్టీలవారు ఎంతోమందిని ఇక్కడకు తెచ్చినప్పుడు వారు వెళ్లవలసిన చోటుకు క్షేమంగా తీసుకుపోయే బాధ్యత తీసుకోవాలి. వారిమాట మీద వచ్చారు. శాసనసభ నడుస్తోంది. శాసనసభ్యులు ఇక్కడ సభలో ఆ పార్టీవారు ఇద్దరు ఉన్నారు. ఒపీనియన్ తీసుకోవచ్చు. శాసనసభలో వారు గట్టిగా అడగవచ్చు. 304 నోటీసు ఇస్తే ఈ రోజు ఉదయం ఎలవ్ చేసేవారు. ఆ విధంగా వారిని రెచ్చగొట్టారు. ఏనాడూ మేము మాట్లాడడానికి రెఫ్యూజ్ చెయ్యలేదు. ఎప్పుడు రిప్రజెంటేషన్ ఇచ్చినా, చేయగలిగింది చేస్తాము అంటాము లేదా చెయ్యలేమని నచ్చ చెబుతాము. ఇందులో ఫైనాన్షియల్ ఇన్‌వాల్వ్‌మెంట్ ఉంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రెమ్యూనరేషన్ ఇస్తుంది. ఆల్ ఇండియా లెవెల్‌లో ఇస్తారు. మన వద్ద కాదు. చిన్న స్కీమ్‌లో టెంపరరీగా తీసుకున్నారు. కొంత ఇస్తున్నారు. రు.500 చాలదు అంటున్నారు. తక్కువ అంటున్నారు. దీనిని పొలిటిసైజ్ చెయ్యడానికి, ఏదో విధంగా అశాంతిని పెంచడానికి, రాజకీయం చెయ్యాలంటే దానికి పరిష్కార మార్గం ఉండదు.

ఈ సంఘటన అయితే తప్ప హైలెట్ కాదనేది పెడితే, పరిష్కారం ఉండదు. దీనికి ఆస్కారం వారే ఇచ్చారు. ఆర్గనైజర్స్ బాధ్యత ఫీల్ కావాల్సి ఉంది. వారిని రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం మంచిది కాదు. మాస్‌గా గ్యాదర్ అయినప్పుడు నాయకులు స్ట్రయిట్‌గా ఉండాలి. అసెంబ్లీకి పోదాం. అసెంబ్లీ మీద దాడిచేస్తే తప్ప సమస్య తీరదు అనడం మంచిది కాదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పుడు గల కొందరు నాయకులు హౌస్‌లోకి వచ్చిన సందర్భాలు చూశారు. ఆ విధంగా జరగడానికి ఆస్కారం ఉంటుందని , కంట్రోల్ చెయ్యడం, సాధ్యం కాదని చేశారు తప్ప మహిళలమీద లాఠీఛార్జి చెయ్యాలని, వారిని హింస పెట్టాలని, ఏ దుర్మార్గుడికి కూడా ఉండదు. ఎవరికీ ఉండదు అటువంటి ఇంటెన్షన్ అని రాజశేఖరరెడ్డిగారు అన్నారు. మేము చాలా గర్వంగా చెప్పుకుంటాము. రెండవసారి మేము అధికారంలోకి రావడానికి మహిళలు, తల్లులు, చెల్లెళ్ళు ప్రధాన కారణం. ఇంటింటికీ మా కోసం వాళ్లు తిరిగారు. వారి కోసం అనేక కార్యక్రమాలు తీసుకున్నాము.

దేశంలో ఏ ప్రభుత్వం చెయ్యని కార్యక్రమాలు చేశాము. వారికోసం ఏ కార్యక్రమాలు చెయ్యడానికయినా సిద్ధంగా ఉన్నాము. వారి ఆదరణ, దయలతోనే ఈ రోజు అధికారంలోకి

వచ్చాము. ఈ మాట సగర్వంగా చెప్పుకుంటున్నాము. ఎప్పుడూ వెనక్కి పోలేదు. మా నాయకులు చెబుతున్నారు. మేమూ చెబుతున్నాము. అందులో సందేహం లేదు. ఇష్యూ సున్నితమైనది. ఫైనాన్షియల్ ఇన్‌వాల్వ్‌మెంట్ ఉంది. వారు చేస్తున్న యాక్టివిటీకి జీతం పెంచాలా, తగ్గించాలా ఎట్లా అనేది చర్చల ద్వారా పరిష్కారం కావాలి. రాష్ట్రంలో నలుమూలల నుంచి మహిళలను పర్మనెంట్ చేస్తామని, జీతాలు పెద్దయెత్తున వస్తాయని చెప్పి తెచ్చారు. ఆశతో ఎవరయినా వస్తారు. వారిని క్షేమంగా వారి ఇళ్లకు చేర్చడానికి బదులు ఈ రకంగా చేసిన వారే వారికి క్షమాపణలు చెప్పాలి. మేము కాదు. బాధ్యత వారిదే తప్ప మాది కాదు. ఈ సంఘటనల పట్ల చాలా విచారంగా ఉంది. చాలా బాధగా ఉంది. సంతోషపడడం లేదు. మేము చాలా బాధపడుతున్నాము. అటువంటి సంఘటన జరగవలసింది కాదు. ఇటువంటి సున్నితమైన విషయంలో అనవసరంగా రాజకీయం చెయ్యకుండా వేరే విధానాలు ఉంటే మాట్లాడుకుందామని మరొకసారి గౌరవ సభ్యులతో, రాజకీయ పార్టీలతో చెబుతున్నాను. దీని ద్వారా రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం మంచిది కాదు.

**3 ఏప్రిల్, 2000**

### అంశం: రాష్ట్రంలో తీవ్రవాదుల కార్యకలాపాల గురించి

> **ప్రపంచవ్యాప్తంగా అనేకరకాలుగా వస్తున్న మార్పులు– డెవలప్‌మెంట్ ఏక్టివిటీస్‌ను మారుమూల ప్రాంతాలకు తీసుకెళ్లడానికి ఇది పెద్ద సమస్యగా తయారు అయిన సంగతి మనకందరికి తెలుసు.**

అధ్యక్షా, ఈ రోజు చాలా ప్రధానమైన సమస్యపై చర్చ గౌరవ శాసనసభలో జరుగుతున్నది. ఈ రోజు రాష్ట్రంలో, అనేక ప్రాంతాలలో, ఉత్తర తెలంగాణాలో, ఉత్తరాంధ్రలో, అనంతపూర్, గుంటూరు, ప్రకాశం లాంటి కొన్ని పాకెట్స్‌లో ఈ ఉద్యమం కొనసాగుతున్న విషయం అందకీ తెలుసు. అధ్యక్షా, ఇది ఈనాడు ప్రధానమైన సమస్య. మనం ఈనాడు రాష్ట్రంలో పరిష్కారం కనుక్కోకుంటే అభివృద్ధి కాకుండా, ప్రపంచవ్యాప్తంగా అనేకరకాలుగా వస్తున్న మార్పులు– డెవలప్‌మెంట్ ఏక్టివిటీస్‌ను మారుమూల ప్రాంతాలకు తీసుకెళ్లడానికి ఇది పెద్ద సమస్యగా తయారు అయిన సంగతి మనకందరికి కూడా తెలుసు. అధ్యక్షా, ఇది 45 సంవత్సరాల నుంచీ రాష్ట్రంలో, ఈ సమస్య ఉందని తెలియజేస్తున్నాను. 1967లో వెస్ట్ బెంగాల్ నుంచి స్టార్ట్ అయింది. ఈ మూవ్‌మెంట్ ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం నుంచి బయలుదేరి ఈనాడు రాష్ట్రంలో చాలా ప్రాంతాలలో ఉందనే సంగతి మనకు తెలిసిందే. మన రాష్ట్రంలోనే కాకుండా మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, ఒరిస్సా, వెస్ట్ బెంగాల్‌లో ఈ ఉద్యమం ఉన్న విషయం మనకు తెలిసిన విషయమేనని తెలియజేస్తున్నాను.

ఈరోజు ఎక్స్‌ట్రీమిస్ట్ మూవ్‌మెంట్‌కి ముఖ్యంగా పార్లమెంటరీ డెమోక్రసీ మీద నమ్మకం లేదని, ప్రజాస్వామ్యం బూటకమని, ప్రజాస్వామ్యంలో సమస్యలు పరిష్కారం కావని కనుక ఈ వ్యవస్థ

దేశంలో పనికిరాదని వారు చాలా స్పష్టంగా చెప్పారు. మావో చెప్పినట్లు power flows from the barrel of gun. ఆ సిద్ధాంతానికి కట్టుబడి ఉన్నామని వారు బహిరంగంగా చెబుతున్నారు. Strong United Group for Left Wing, Political Military Organisation by forming Guerrilla zones and Strong Peoples Army కావాలని బహిరంగంగా చెబుతున్నారు. దండకారణ్యాన్ని గొరిల్లా రీజియన్‌గా ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో, మిగతా ప్రాంతం preparation for Guerrilla జోన్స్‌గా ఫామ్ చెయ్యాలని గ్రామస్థాయిలో కమిటీలు వేశారు. వారి స్ట్రెంగ్త్ 3 మిలటరీ ప్లాటూన్స్, 71 ఆర్మ్ దళాలున్నాయి. వారి అడ్మినిస్ట్రేషన్‌ను గ్రాస్ రూట్ వరకూ తీసుకుపోతామని అంటున్నారు. వారికి గల ఈ ఆర్మ్ దళాలతో ల్యాండ్ మైన్ పెట్టడం. ప్రజాప్రతినిధులను చంపడం. వారి సిద్ధాంతాన్ని వ్యతిరేకించిన వారిని చంపడం జరుగుతోందని నర్సయ్యగారు చెప్పారు. దానిని కమ్యూనిష్టు మూవ్‌మెంట్, సోషల్ ఎకనామికల్‌గా వారి ప్రాబ్లమ్స్‌కి లైక్ మైండెడ్‌గా గల ఇతర పార్టీల వారిని చంపుతున్నారని స్టాటిస్టిక్స్ చెబుతున్నాయి.

పోలీస్ ఇన్‌ఫార్మర్స్ గ్రామాలలో వారి సిద్ధాంతాలకు కట్టుబడి లేకపోతే, వారి మాట వినకపోతే వారిని చంపుతున్నారు. ఆ విధంగా స్టాటిస్టిక్స్ ఇవ్వడం జరిగింది. తెలంగాణా వంటి వెనుకబడిన ప్రాంతాలలో ఈ ఉద్యమం ఉంది. పబ్లిక్ ప్రాపర్టీస్, టెలిఫోన్ ఎక్స్ఛేంజీలు, పోలీసు స్టేషన్స్ మాత్రమే కాకుండా మిగతా గవర్నమెంట్ బిల్డింగ్స్, ఎం.ఆర్.ఒ; ఎం.డి.ఓ. బిల్డింగ్స్, ఈ మధ్యనే హాస్పిటల్స్ బిల్డింగ్స్ దెబ్బతిన్నాయి. పబ్లిక్ ప్రాపర్టీస్, ప్రైవేట్ ప్రాపర్టీస్ అన్నీ వీరి ఉద్యమానికి దెబ్బతింటున్నాయి. ముందే తెలంగాణా వెనుకబడిన ప్రాంతం. అక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు. మౌలిక సదుపాయాలు లేవని బాధపడుతుంటే ఉన్నవి కూడా వాటి మూలంగా దెబ్బతినడం జరుగుతోంది. మొత్తం పేల్చి వేస్తున్నారు. మనం ఆలోచించాలి. మనకు టోటల్ ప్రొఫైల్ ఉంది. ఎంత మంది పోలీసులు చనిపోయారు. ఎన్ని బస్సులు తగులబడ్డాయి. ఎన్ని కోట్ల విలువ గల ప్రాపర్టీ దెబ్బతిన్నది అన్న స్టాటిస్టిక్స్ ఇచ్చాము. ఆ వివరాలు శాసనసభ్యులకు అందుబాటులో ఉన్నాయి. ఈ మూవ్‌మెంట్ ఫలితంగా బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌లో, ఇతర ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు సరిగా రావడంలేదని తెలియజేస్తున్నాను.

ఇవన్నీ చూసిన తరువాత ప్రభుత్వపరంగా చాలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోంది. వెనుకబడినతనం ఉంది. మౌలిక సదుపాయాలు సరిగ్గా లేవు. దీనిలో ప్రభుత్వానికి చాలా స్పష్టంగా అవగాహన ఉంది. టోటల్‌గా ఈనాడు అంతా డెవలప్ అయింది. అంతా బాగా ఉంది. అయినా అక్కడ ఉద్యమం ఎందుకు వచ్చిందని, అనడం లేదు. అక్కడ ప్రాబ్లమ్స్ ఉన్నాయి. ప్రజాసమస్యలు ఉన్నాయి. వాటిని ప్రజాస్వామ్య పద్ధతిలో పరిష్కరించే ప్రయత్నం మొదలుపెట్టాము. మొదటినుంచీ బ్యాక్‌వర్డ్ ఏరియాస్ మీద ఒక విధంగా ఖర్చు చేస్తే బహుశా ఈ సమస్య ఈ రోజు ఉండేది కాదు. దురదృష్టం ఏమిటంటే సరైన నిధులు లేక, వనరులు ఉన్నా వాటిని ఉపయోగించుకోలేక ఇబ్బంది పడుతున్నాము. 4,5 సంవత్సరాల నుంచి చూస్తున్నాము. ఈనాడు చాలా కార్యక్రమాలను తీసుకున్నాము. 15,20 సంవత్సరాల క్రితం కొన్ని ప్రాంతాలకు అధికార యంత్రాంగం పోయేది కాదు. భయపడేవారు, యూనిఫామ్ వేసుకున్న పోలీసులు తప్ప ఇతర అధికార యంత్రాంగం కనిపించేది కాదు. పోలీసే ప్రభుత్వం, ప్రభుత్వమే పోలీసు అన్న పరిస్థితిని చాలావరకు ఈనాడు

తగ్గించాము. మూడు నెలలుగా అధికార యంత్రాంగం గ్రామాలకు వెడుతున్నారు. గ్రామీణ సమస్యలను తెలుసుకుంటున్నారు.

పది సమస్యలుంటే కనీసం మూడు, నాలుగు సమస్యలయినా పరిష్కారం అవుతున్నాయి. పేద ప్రజలు ప్రభుత్వాన్ని నిలదీసే అధికారం ప్రభుత్వం ఇచ్చింది. సామాన్య ప్రజలు కూడా అధికార యంత్రాంగాన్ని వారి సమస్యల గురించి అడుగుతున్నారు. తెలుసుకుంటున్నారు. ఏం జరుగుతోందనేది అర్థం చేసుకుంటున్నారు. మహిళలు ఒక ఉద్యమంగా రాష్ట్రంలో కదులుతున్నారు. 40 లక్షల మంది డ్వాక్రా ద్వారా గ్రామాలలో మహిళలు ముందుకు వచ్చి, చైతన్యవంతులవుతున్నారు. వనసంరక్షణ సమితులు ఏర్పాటు చెయ్యడం ద్వారా ఫారెస్ట్ డెవలప్‌మెంట్ జరుగుతోంది. వాటర్‌షెడ్ ప్రోగ్రామ్‌తో, ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వం ముందుకు పోతోంది. దీనివల్ల ప్రజానీకం కూడా తమ భాగస్వామ్యాన్ని ప్రభుత్వంలో తెచ్చుకుంటోందని మనవి చేస్తున్నాను. ఓవర్‌నైట్ డెవలప్‌మెంట్ రాదు. రెండు, మూడు సంవత్సరాలలో రాదు. అనేక సంవత్సరాలుగా పేరుకుపోయిన సమస్య ఇది.

వివిధ కారణాల వల్ల పేదరికంలో ఉన్న గ్రామాలలో, ఏదో ఒక చిన్న రెజల్యూషన్‌తోనో, చిన్న నిర్ణయంతోనో పేదరికం పోతుందని నేను అనుకోను. ఇది చాలా సంవత్సరాలుగా ఉన్న సమస్య. ప్రణాళిక కావాలి. పద్ధతిద్వారా పోతే సమస్యలు పరిష్కారం అవుతాయి. వయొలెన్స్ ద్వారానో, తుపాకులు చేతిలో పట్టుకునో, తిరుగుబాటు చేస్తేనో సమస్యలు పరిష్కారం అవుతాయి అనుకుంటే పొరపాటు. ప్రపంచవ్యాప్తంగా చూస్తే చాలా మార్పులు వస్తున్నాయి. అనేక దేశాలు తీవ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నాయి.

ప్రజాస్వామ్యం తప్ప మరొక వ్యవస్థ లేదని ప్రతి దేశం కళ్లు తెరిచి చూస్తున్నది. డెమోక్రసీ మాత్రమే సొల్యూషన్ అని ప్రతి దేశము గుర్తించింది. అంతే కాకుండా ఇంతకు మించిన సిస్టమ్ లేదు. దీనిలో డిఫెక్ట్స్ ఉన్నాయి. కాదనడంలేదు. వాటిని మార్చుకునే ప్రయత్నం చేస్తున్నాము. రిఫార్మ్స్ చేసే ప్రయత్నం చేస్తున్నాము. మా చిన్నప్పుడు గ్రామీణ వ్యవస్థలో నోరెత్తని పరిస్థితి ఉంది. ఆనాడు గ్రామాలలో వాతావరణం చూస్తే, సామాన్య ప్రజలు తలయెత్తలేని పరిస్థితి ఉండేది. ఇప్పుడు లేదు. గ్రామాలలో పేద, బడుగు వర్గాలవారు గ్రామ సర్పంచ్‌గా, మండలాధ్యక్షులుగా, ఎం.ఎల్.ఎ.లుగా అవకాశాలు పొందుతున్నారు. ప్రజాస్వామ్య ధోరణిలో చాలామంది సామాన్య కార్యకర్తలకు కూడా ఈనాడు అన్ని సామాన్య పార్టీలతో తమ హక్కును, గొంతును వినిపించుకునే అవకాశం కలిగింది. ప్రతి గ్రామంలోను సామాన్య కుటుంబాల నుంచి వచ్చిన వ్యక్తులు తమ ఆలోచనా విధానాన్ని అమలు చేసుకునే అవకాశాలు వచ్చాయి. ఆ విధంగా ఈనాడు అధికారమంతా కూడా పేద ప్రజల చేతులలోకి మారుతున్న దశలో ఈనాడు ఇటువంటి సమస్య పరిష్కారం జరగక ఇంకా చిక్కులలో పడుతున్నాము. కనుక దీని గురించి మనం ఆలోచించాలి.

ఈనాడు ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోబడినవారు ప్రజల యొక్క సంక్షేమ కార్యక్రమాలలో ఎంతో ఉత్సాహంగా పాలు పంచుకొంటున్నారు. ఎన్నోసార్లు నక్సల్స్ వీరందరు కూడా పిలుపునిస్తే ఆ పిలుపును కూడా ఖాతరు చేయకుండా ప్రజలు వచ్చి ఎన్నికలలో పాలుపంచుకుంటున్నారు.

ప్రజా ప్రతినిధులను ఎన్నుకున్నారు. ఎందుకు ఎన్నుకున్నారు? ఒక ఆశతో ఎన్నుకున్నారు. ఖచ్చితంగా మాకు ఒక ప్రజాప్రతినిధి ఉండాలి. మా గొంతు వినిపించే వ్యక్తి ఉండాలి మా యొక్క సమస్యల పరిష్కారానికి ఇతను ఉపయోగపడతాడు అనే ఉద్దేశ్యంతో వారిని ఎన్నుకోవడం జరిగింది అని తెలియజేస్తున్నాను. అలాంటి ప్రజా ప్రతినిధి ఈనాడు గ్రామాలలో వెళ్లడానికి వెనుకా ముందు అవుతున్నారని చెప్పి కూడా మీకు తెలియజేస్తున్నాను. మొన్నీ మధ్య కాలంలో మాధవరెడ్డిగారు, అనేక మంది ప్రజాప్రతినిధులు ఏ విధంగా మట్టుబెట్టబడ్డారో మీరు ఒకసారి ఆలోచన చేయాలని కోరుకుంటున్నాను. ఈనాడు బహిరంగ ప్రకటన చేయడం జరిగింది.

ఈనాడు అతి ఉన్నతమైన పదవులలో ఉన్న వారిని మట్టుపెడతామని బహిరంగ ప్రకటనలు చేస్తున్నారు అది ఎంతవరకు సమంజసమో ఆలోచన చేయాలని తెలియజేస్తున్నాను. వయొలెన్స్ అన్నది మనకు ఒక్కటే సమాధానం కాదు.ఏ దేశంలో అది సాధ్యపడలేదని మీకు అందరికి తెలియజేస్తున్నాను. కనుక మనం ఆలోచన చేయాలి. కనుకనే ఈనాడు బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌లో ప్రభుత్వపరంగా డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చాలా చేపట్టడం జరిగింది. కొన్ని ఫలితాలు వస్తున్నాయి. మనకు ఇంకా నిధులు ఉన్న పరిస్థితులో ఈ ప్రాంతాల పైన శ్రద్ధ పెట్టడం జరిగింది. ఇంకా పెట్టవలసిన అవసరం ఉంది కూడా! కనుకనే కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. కేంద్రాన్ని కూడ ఈ రోజు బ్యాక్‌వర్డ్ ఏరియాల డెవలప్‌మెంట్ కోసం ఫండ్స్ అడగడం జరిగింది. ప్రత్యేకంగా ఈ ఏరియాల మీద దృష్టి కేంద్రీకరించాలి. దానికోసం నిధులను సమీకరించుకోవాలి. ఆ నిధులను సక్రమంగా ఖర్చుపెట్టే యంత్రాంగాన్ని నిర్మాణం చేసుకోవాలి. ఈనాడు యంత్రాంగంలో చాలా మార్పులు తీసుకురావాలి. పరిపాలనా విధానంలో మార్పులు తీసుకురావాలి. ఈనాడు ఉన్న పరిపాలన దీనిలో సరిగా సరిపోవడం లేదు. దానిలో సంస్కరణలు తీసుకురావాలి. దానికి తగ్గ టెక్నాలజీని ఉపయోగించుకోవాలి.

ఆ పరిపాలన పేదవారి వరకు చేరుకునే విధంగా మార్పులు తీసుకురావాలని ఈ ప్రభుత్వం ముందుకు పోతున్నదని మీ అందరికీ తెలియజేస్తున్నాను. వాటికోసం అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతోంది. కేంద్రాన్ని కోరాము. నిధులు ఇవ్వండి. మీరు కావలసిన సహాయం చేయండి. కావలసిన పరికరాలు ఇవ్వండి అన్నాము. ఆ విధంగా వారు కూడ సహాయం చేస్తాము అని చెబుతున్నారు. రేపు కూడ సమావేశం ఉంది. గౌరవసభ్యులు చాలామంది సలహాలు ఇస్తారని మేము అనుకున్నాము. ఎవరు ఏమి చేస్తే బాగుంటుంది. ఈ కేంద్రం రోల్ ఏమి ఉంటే బాగుంటుంది. ఏ విధంగా కేంద్రం దృష్టికి తీసుకువెళ్లాలి?అన్న విషయాలు చాలా ప్రస్తావన చేస్తారని అనుకున్నాము. కొంతమంది చెప్పారు. అయినా కూడ పద్దతి ప్రకారం కేంద్ర ప్రభుత్వం దగ్గరకు కొన్ని నిధుల కోసం వెళుతున్నామని మీకు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా ల్యాండ్ సీలింగ్ కొంతమంది ప్రస్తావన తెచ్చారు. ల్యాండ్ సీలింగ్‌లో నూరుశాతం పేదవారికి చెప్పిన విధంగా అమలు చేశామని, నేను ఇంతకు ముందు గతంలో కూడ రెవిన్యూ మినిస్టర్‌గా ఉన్నప్పుడు చెప్పాను. పేదవారిని అన్ని సంస్థలు మోసం చేశాయి. నేను కాదని అనడంలేదు. పేదవారి చేతికి నూటికి నూరు పాళ్లు మొత్తం ల్యాండ్ వెళ్లింది అని చెప్పడానికి

సాహసించడంలేదు. అయితే ఈ సమస్యకు పరిష్కారం ఏమిటి? దానిని ఏ విధంగా పరిష్కారం చేద్దాము. ఈనాడు ఉన్న ల్యాండ్స్ వేలాది ఎకరాలు ప్రతి జిల్లాలో ఉన్నాయి. నేను రెవిన్యూ మినిష్టర్‌గా ఉన్నప్పుడు కరీంనగర్ నుంచి సమాచారం తెప్పించాను. రఫ్‌గా ఫిగర్స్ ఇచ్చారు. సుమారు 50 వేల ఎకరాలు ఈనాడు సాగుచేయడానికి అందుబాటులో ఉంది. కాని వ్యవసాయం జరగడం లేదు అని స్టాటిస్టిక్స్ ఇచ్చారు. అన్ని అందుబాటులో ఉన్నాయి. కాని బికాజ్ ఆఫ్ దిస్ ప్రాబ్లమ్ అక్కడ వ్యవసాయం జరగడం లేదు అని అధికార యంత్రాంగం సమాచారం ఇచ్చారు.

ఆ విధంగా అన్ని జిల్లాల్లో చూసినట్లయితే కొన్ని వేల ఎకరాలు ఈనాడు పుర్తిగా వ్యవసాయ యోగ్యమైన భూములు వ్యవసాయం చేసుకోలేక ఒకవైపు, పని చేసుకుందాము అంటే పనిలేదు. మరో వైపు భూమి ఉంది. నీళ్లు లేవు అంటున్నారు. అవన్నీ అందుబాటులో ఉన్న ల్యాండ్స్ చాలా ఉన్నాయి. వాటిని ఏమి చేస్తే బాగుంటుందో ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. ఇక్కడ ఉన్న గౌరవ శాసనసభ్యులు చాలామంది చెప్పారు. మనం అందరమూ పర్చేజ్ చేసి ఇచ్చేద్దాము అన్నారు. దానికి కొన్ని వేల కోట్ల రూపాయలు కావాలి. ఒక్క సంవత్సరంలో సాధ్యం అయ్యే పని కాదు. కనుకనే దానికి బాండ్స్ ఇష్యూ చేయాలా? ఏమి చేస్తే బాగుంటుంది అన్న దానిపైన అందరూ సజెషన్స్ ఇస్తే బాగుంటుందని అందరినీ కోరుతున్నాను. ఆ విధంగా ప్రభుత్వం కూడ సిద్ధంగా ఉంది. అది పేదల చేతికి వెళ్లినట్లయితే వారు పని చేసుకుంటారు. వారు దానిపైన వ్యవసాయం చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఉపాధి వస్తుంది. దానిపైన సంపద కూడ పెరుగుతుంది. దానికి కావలసిన కార్యక్రమాలు చేసుకోవాలని అందరికి తెలియజేస్తున్నాను. ఆ దిశలో ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. దానిమీద మీరు సూచనలు ఇవ్వవలసిందిగా మీ అందరికి తెలియజేస్తున్నాను.

అదే విధంగా ఇరిగేషన్ ఫెసిలిటీస్ ఇంప్రూవ్ కావాలి. ఎక్కడ నేచురల్ రీసోర్సెస్ ఉన్నాయో ఆ ప్రాంతంలో వాటిని వినియోగించుకునే ప్రోగ్రామ్స్ వేసుకోవడం జరుగుతోందని కూడా తెలియజేస్తున్నాను. అదే విధంగా ఈ ప్రాంతంలో ఉన్న మెడికల్ ఫెసిలిటీస్, ఎడ్యుకేషన్ ఫెసిలిటీస్ కాని ఇంప్రూవ్ చేసుకోవడానికి ఈ మధ్య కాలంలో చాలా చొరవ తీసుకోవడం జరిగింది. అదే విధంగా కౌన్సిలింగ్ కూడ పెట్టడం జరుగుతోంది. యువకులు ఎవరైతే ఉన్నారో, సోదరులు ఉన్నారో చాలామంది ఈనాడు ఎక్స్‌ట్రీమిస్ట్ అయిపోతున్నారు. వారి కుటుంబాలలోకి వెళ్లి వారికి ఒక అధికార యంత్రాంగాన్ని ఒప్పచెప్పి చాలా మందిని ఆ దిశ నుంచి తప్పించే ప్రయత్నం కూడ చేయడం జరుగుతోంది. అదే విధంగా ఈ మధ్య కాలంలో చాలామటుకు చాలామంది సరెండర్ కావడం జరిగింది. పోలీసుల ముందుకు వచ్చారు. జన జీవన స్రవంతిలోకి రావాలన్న విజ్ఞప్తి మేరకు చాలామంది వచ్చారు. ఆ స్టాటిస్టిక్స్ కూడ ఇవ్వడం జరిగింది. వారికి కావలసిన ఫెసిలిటీస్ ఇవ్వడం. వారికి ఉపాధి కల్పించడం, క్యాష్ రివార్డ్ అవన్నీ కూడ ఇవ్వడం జరిగింది. దాని ఫలితమే 1109 సింపతైజర్స్ వీరందరూ కూడ వచ్చారని మీకు ఈ సందర్భంలో తెలియజేసుకుంటున్నాను. ఈ విధంగా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోంది. చాలా కార్యక్రమాలు ఈ ప్రాంతంలో చేపట్టాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉంది అని మీ అందరికీ తెలియజేసుకుంటున్నాను. గౌరవ శాసనసభ్యులకు, అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది ఎవరి వ్యక్తిగతమైన సమస్య కాదు.

ప్రభుత్వం ఒక్కటే పూర్తి బాధ్యత కాదు. అదే విధంగా పోలీసు నక్సలైట్ల సమస్య కూడ కానే కాదు. ఇటీజ్ నాట్ ఎ బిగ్ ఇష్యూ బిట్వీన్ పోలీస్ అండ్ నక్సలైట్స్, ఇది టోటల్‌గా రాష్ట్రానికి సంబంధించిన సమస్య. ఇది పూర్తిగా డెమోక్రసీకి సంబంధించిన సమస్య. ప్రజాస్వామ్యం అక్కర్లేదు. ప్రజాస్వామ్యం వ్యవస్థ మీద మాకు నమ్మకం లేదు. ప్రజాస్వామ్యం ఈ దేశానికి పనికిరాదు అనే ఆర్గనైజేషన్‌కు సంబంధించిన సమస్య. అన్ని రాజకీయ పార్టీలు యునానిమస్‌గా ఆలోచన చేసి దీనికి పరిష్కార మార్గం కనుక్కోవాలని మీ అందరినీ కోరుతున్నాను ఎక్కడైనా పొరపాట్లు జరిగితే సరిదిద్దుకోవచ్చు. దానికి ఇంకో విషయం కూడ చెప్పదలచుకున్నాను. ఈనాడు సర్వం ప్రభుత్వం, ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని చాలామంది మాట్లాడారు. ప్రభుత్వం అనేది పూర్తిగా గౌరవ ముఖ్యమంత్రి, మంత్రులు ఇక్కడ ఉన్న శాసనసభ్యులు సర్వం కాదు. ఈ డెమోక్రసీలో భాగం అని మీకు తెలియజేస్తున్నాను. ఈనాడు కోర్టులు ఉన్నాయి. మనకు అనేక రంగాల్లో ప్రతి ఒక్క స్టేజ్‌లో కోర్టులు ఉన్నాయి. అదే విధంగా మనకు ఉమన్ కమిషన్ ఉంది. అనేక రకాల కమిషన్స్ ఉన్నాయి. అదే విధంగా ప్రతిచోట చెక్స్ ఉన్నాయి. ప్రతిదీ ఏమి చేసినా కావలసిన రెమిడీస్ ఉన్నాయి. ఎవరు కూడ సర్వం కాదు. వారు తీసుకున్న ప్రతి చర్య పైన స్క్రూటినీ ఉంది. అలాంటి అవకాశం ఈనాడు వ్యవస్థ పర్మిట్ చేస్తున్నది. కనుక వాటి ద్వారా అనేక రంగాల్లో రిలీఫ్ పొందుతున్నారు. ఎవరో ఒక వ్యక్తి, కొంతమంది వ్యక్తులు తీసుకున్న నిర్ణయాలతో సర్వం జరిగిపోతుంది అనుకోవడం చాలా పొరపాటుఅని తెలియజేసుకుంటున్నాను.

> **మాకు ఎవరు అడ్డం వచ్చినా సరే వారిని మేము తొలగించుకుంటాము. ముందుకు పోతూ ఉంటాము ఎవరూ అడ్డుకోవడానికి వీలు లేదు అనడం ఎంతవరకు సమంజమో ఆలోచన చేయాలి.**

అలాగే ఎక్స్‌ట్రీమిస్ట్స్ విషయానికి వస్తే వారు చెప్పిందే న్యాయం, మేము చెప్పిందే కరక్టు, సర్వం మేము ఏది చెప్పితే అది జరగవలసిందే. మాకు ఎవరు అడ్డం వచ్చినా సరే వారిని మేము తొలగించుకుంటాము. మేము ముందుకు పోతూ ఉంటాము మమ్ములను ఎవరూ అడ్డుకోవడానికి వీలు లేదు అని చెప్పడం ఎంతవరకు సమంజమో ఒక్కసారి మీరు ఆలోచన చేయాలి అని కూడ మీకు తెలియజేస్తున్నాను. ఈనాడు న్యూ డెమాక్రసీ, ఎం.ఎల్. గ్రూపు యొక్క శాసనసభ్యుడు వచ్చాడు. ప్రజాస్వామ్య పద్ధతిలో వారు ఎన్నికలలో నిలబడ్డారు. వారిపైన అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులను పోటీకి పెట్టారు. అయినా ప్రజలు తిరస్కరించి అతనిని ఇక్కడకు సభ్యునిగా పంపించారు.

అతని హక్కును అతను ఉపయోగించుకుంటున్నారు. ఆ విధంగా మీరు కూడ 'రండి'. ప్రజాస్వామ్యంలో మీ అందరికీ అవకాశాలు ఉన్నాయి. ఎన్నికలలో నిలబడి రాజ్యాధికారానికి వస్తాము అంటున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో రండి. ఎవరూ కూడ కాదని అనరు. ఈ దేశంలో అనేక రాజకీయ పార్టీలు ఉన్నాయి. ఈ భారత దేశంలో ప్రతి జిల్లాలో ప్రతి రాష్ట్రంలో చాలా రాజకీయ పార్టీలు ఉన్నాయి. అందరూ కూడా వస్తున్నారు. వారి అభిప్రాయాలు తెలియజేసుకుంటున్నారు. కొందరు అధికారంలోకి వస్తున్నారు. ఆ అధికారం ద్వారా వారు చేపట్టవలసిన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఆ విధంగా మీరు కూడ రావాలి అని చెప్పి మీ

ద్వారా వారికి పిలుపును ఇస్తూ ఏదయితే ఈ మారణహోమం జరుగుతున్నదో కొన్ని ప్రాంతాలలో దానిని నిలిపివేయాలని చెప్పి కోరుతూ, దానికి అన్ని రాజకీయ పార్టీలు ఒకే తాటిపైన నిలబడాలని, దానికి మనం పరిష్కారాలు కనుక్కోవాలని, ప్రభుత్వంతో అందరమూ సహకరించాలని మీకు అందరికీ తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

## చర్చ కొనసాగింపు

**3 ఏప్రిల్, 2000**

అధ్యక్షా, గౌరవ సభ్యులు ఓవైసీగారు అడిగారు, క్యాబినెట్ సబ్ కమిటీ గురించి, ఎన్‌కౌంటర్స్ గురించి, ఇంకా కొన్ని విషయాలు ప్రస్తావించారు. 12 క్యాబినెట్ సబ్ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. దానిలో లా అండ్ ఆర్డర్, పీస్ అండ్ హార్మనీ మీద కూడా ఒక క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. దానిలో అన్ని వర్గాల ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలన్నింటినీ తీసుకోవడం జరిగింది. వాటిని క్రోడీకరించడం జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీ వేశాము. చర్చ జరగలేదు. త్వరలోనే జరుగుతుంది. The moment the discussion is over in the Cabinet Sub-Committee, We will take decisions of the Cabinet Sub-Committee Report and we will definitely circulate it. ఇమీడియెట్‌గా సర్క్యులేట్ చేస్తాము. గౌరవ సభ్యులందరికీ యివ్వడం జరుగుతుంది.

ఇప్పుడు అన్ని సమస్యలపైన సమగ్రంగా చర్చించడం జరిగింది. ఎన్‌కౌంటర్స్ మీద చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. బోగస్ ఎన్‌కౌంటర్స్ మీద మీరు చెబుతున్నారు. గవర్నమెంటు నోటీసులో వచ్చినపుడు మీరు చూస్తున్నారు. ఇమీడియేట్‌గా కావలసిన విధంగా చర్యలు తీసుకుంటున్నాము. ఆ విధంగా చట్ట విరుద్ధంగా ఎవరూ కూడా చేయకూడదు. దానిని ఒప్పుకోము అని ప్రభుత్వం ఈ సందర్భంగా స్పష్టంగా మీ అందరి సమక్షంలో చెబుతోంది. ఇకపోతే రెడ్యానాయక్‌గారి గురించి చెప్పారు. కనుక్కుంటాను. అదేమిటో, ఎందుకు అరెస్ట్ చేశారో కనుక్కుంటాను. సంబంధిత అధికారులతో మాట్లాడి తగు విధంగా వారికి న్యాయం చేస్తాను. రాజయ్యగారు ల్యాండ్ డిస్ట్రిబ్యూషను, ఆ ఏరియా డెవలప్‌మెంటు గురించి చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు. భవిష్యత్తులో ఎటువంటి కార్యక్రమాలు చేయబోతున్నారో, ఆ ఏరియాలో డెవలప్‌మెంటు గురించి, వరంగల్ శాసనసభ్యులు మోహన్‌రావు అనే వ్యక్తి గురించి చెప్పారు. బహుశా మా వద్ద పెండింగు ఉందేమో. క్యాబినెట్ సబ్ కమిటీ ఉంది. ఎఫెక్టెడ్ పర్సన్స్‌ని అన్ని యిష్యూస్ వస్తాయి. ఇమీడియెట్‌గా అసిస్టెన్సు యివ్వడం జరుగుతుంది. పర్టిక్యులర్ కేసు కనుక్కుంటాను. అదేవిధంగా జీవన్‌రెడ్డిగారు ఒక సజెషను ఇచ్చారు.

వరవరరావుగారు, గద్దర్‌గారు ప్రకటించారని చెబుతున్నారు. అనేక సందర్భాలలో ప్రభుత్వం చాల స్పష్టంగా అప్పీలు చేశాము. మీ వద్ద ఉండే ఆయుధాలు వదలిపెట్టి, జనజీవన స్రవంతిలోకి రమ్మని కోరాము. ఈ రోజు కూడా అప్పీలు చేస్తున్నాము. అందరమూ కలిసికట్టుగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెడదాం. రాష్ట్రంలో శాంతిసామరస్యాలుంటే అభ్యుదయం సాధ్యమవుతుందని కోరుతున్నాం. ఎలాంటి కండిషన్సు లేకుండా ఎవరితోనైనా సమస్య పరిష్కారం జరుగుతుందని

అంటే, ఆల్ పార్టీస్‌తో కూర్చోడానికి కూడా మాకు అభ్యంతరం లేదు. At any time we are ready. చాలా దీర్ఘకాలంగా అనేక సంవత్సరాల నుండి పట్టి పీడిస్తున్న ప్రధానమైన సమస్య యిది. దీనికోసం అందరం కూర్చుని పరిష్కార మార్గం ఆలోచిద్దాం. తర్వాత అప్పీలు చేద్దాం. వారు దానికి రెస్పాండ్ కావచ్చు. ఎలాంటి యిబ్బంది లేదు. అన్ని వేళలా ఓపెన్ మైండ్‌తో ఉన్నాం. ఎవరూ వ్యక్తిగతమైన సమస్యగా తీసుకోవడం లేదు. వ్యవస్థాపూర్వకంగా వస్తోన్న విషయం యిది. ఈ సమస్య పరిష్కారానికి ఏ ఒక్క కోణంనుంచి సూచనలు వచ్చినా తీసుకోవడానికి సిద్దంగా ఉన్నాం.

ఆ విధంగా ఆల్ పార్టీ మీటింగు మీరు ఏర్పాటు చేయదలచుకుంటే అభ్యంతరం లేదు. ఇది వరకు పెట్టాం. మళ్లీ పెట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అధ్యక్షా, వారు ఎన్నో శాపాలు పెట్టారు. అధ్యక్షా ఈనాడు సమాజంలోని అతి ప్రధానమైన ఫంక్షన్ అయిన లా అండ్ ఆర్డర్ పైన గౌరవ శాసనసభ్యులు చాలామంది మాట్లాడారు. అన్ని పార్టీల వారు మాట్లాడడం జరిగింది. కొంతమంది మంచి సూచనలు ఇచ్చారు. కొంతమంది విమర్శించారు. నర్సింహయ్యగారు ఏకంగా పత్రికల్లో వచ్చిన విషయాలన్నీ చదివారు. నేను వారు క్రొత్త విషయాలు చెబుతారని అనుకున్నాను. చాలామంది సభ్యులు ప్రస్తావించడం జరిగింది. లా అండ్ ఆర్డర్ విషయం ఒకసారి చూసినట్లయితే సమాజంలో ఉన్నటువంటి అనేక సమస్యలు, వాటన్నింటికి పరిష్కారమార్గాలు. వీటికోసం ప్రయత్నం చేస్తున్నా క్రొత్తగా అదనంగా క్రొత్త సమస్యలు యింకా వస్తూ వున్నాయని మీ అందరికీ తెలియజేస్తున్నాను. ఈనాడు ఉన్నటువంటి పరిస్థితుల్లో సామాజికంగా అనేక మార్పులు మనకు వస్తూ ఉన్నాయి. ముఖ్యంగా అర్గనైజేషన్ ఎక్కువగా పెరుగుతోంది. అర్గనైజేషన్ మూలంగా డెవలప్‌మెంట్ ఎకానమిలో పవర్ సెంటర్స్ ఏర్పడుతున్నాయి. అందుమూలంగా అనేక రంగాల్లో క్రొత్త సమస్యలు మనం ఎదుర్కోబోతున్నాము. ఆల్రెడీ ఎదుర్కోవడం మొదలు పెట్టామని తెలియజేస్తున్నాను.

దానికి తగినట్లుగా పోలీసులను మనం సిద్ధం చేసుకోవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు కొన్ని సమస్యలను గురించి ప్రస్థావించడం జరిగింది. రాష్ట్రంలో మనం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ఫ్యాక్షనిజం ఒకటని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇది ముఖ్యంగా రాయలసీమ జిల్లాలలో ఉన్నది. ఇప్పుడు అక్కడున్న పరిస్థితులకు అనుగుణంగా పోలీసు ఆఫీసర్స్‌ను పటిష్టవంతం చేస్తున్నాము. ప్రజలను ఎడ్యుకేట్ చేయడానికి, ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రయత్నాలు మొదలుపెట్టాము. పోలీస్ డిపార్ట్‌మెంట్ మాత్రమే కాకుండా, మొత్తం ఫ్యాక్షన్ విలేజెస్‌లో ఫ్యాక్షనిజం మూలంగా ప్రజలు ఏమి కోల్పోతున్నారో ఏ విధంగా అభివృద్ధి సాధించలేకపోతున్నారో, ఏయే సమస్యలు ఎదుర్కొంటున్నారో, ప్రభుత్వం ఇస్తున్న సదుపాయాలను ఏ విధంగా పొందలేక పోతున్నారో, ముఖ్యంగా పేదవర్గాల ప్రజలకు తెలియజెప్పడం జరుగుతోందని మీ అందరికీ తెలియజేస్తున్నాను. ఈ విషయానికి సంబంధించి పీస్ కమిటీలను ఏర్పాటు చేయడంతో మంచి ఫలితాలు వస్తున్నాయని తమ ద్వారా గౌరవసభ్యులకు స్టాటిస్టిక్స్ చెప్పడానికి ఎక్కువ సమయం లేనందున, గౌరవ సభ్యులందరికీ స్టాటిస్టిక్స్ అందజేయడం జరిగిందని చెబుతున్నాను. 1990 నుండి ఫ్యాక్షన్ మర్డర్స్ తగ్గుతూ వచ్చిన విషయం ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

కమ్యూనల్ వయొలెన్స్‌కు సంబంధించి యిది మన రాష్ట్రంలో ప్రధాన సమస్యగా ఉంది. 1990లో కమ్యూనల్ వయొలెన్స్ మూలంగా 229 మంది చనిపోవడం జరిగిందని మీ అందరికీ తెలియజేస్తున్నాను. గత మూడు, నాలుగు సంవత్సరాలుగా చనిపోయిన వారి వివరాలు అందిస్తాను. 1995,96 సంవత్సరాల్లో ముగ్గురు, 1997లో యిద్దరు 1998లో ఆరుగురు చనిపోవడం జరిగింది. 1999 నుండి ఎవరూ చనిపోలేదు. కమ్యూనల్ ఎటాక్స్ మన రాష్ట్రంలో తగ్గుతున్నాయి. ఇది శుభసూచకం. ఇందుకు అందరూ సహకరిస్తున్నారు. దీనికి సంబంధించి చాలా సజెషన్స్ వస్తున్నాయి. ఎప్పుడో, ఏదో సంఘటన జరిగినపుడు కాకుండా మిగతా సమయంలో కూడా రెగ్యులర్‌గా మత సంబంధిత వ్యక్తులతో, మత పెద్దలతో మనం మాట్లాడుతూ ఉండాలి. వివిధ మతాల వారు సామరస్యంగా మెలిగే వాతావరణం సృష్టిస్తే కమ్యూనల్ ఎటాక్స్ తగ్గడానికి అవకాశం ఉంటుందని సజెషన్స్ రావడం జరిగింది. ఆ సజెషన్స్ గౌరవ శాసనసభ్యుల ముందు పెట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

మహిళలపైన రోజు రోజుకు క్రైమ్ పెరుగుతోంది. గత పది సంవత్సరాల్లో క్రైమ్ ఎగెనెస్ట్ వుమెన్ రాష్ట్ర వ్యాప్తంగా పెరుగుతోంది. దేశ వ్యాప్తంగా కూడా యిదే పరిస్థితి ఉంది. చాలామంది మహిళలు అనేక రంగాల్లో ముందుకు వస్తున్నారు. ఈనాడు సామాజికంగా చాలా పరివర్తన వస్తోంది. ఉద్యోగావకాశాలు కూడా ఎక్కువగా వస్తున్నాయి. గ్రామాలలో డ్వాక్రా మూవ్‌మెంట్, యింకా యితర హెల్ప్ గ్రూప్స్ యాక్టివిటీస్ పెరుగుతున్నాయి. వారిపైన జరుగుతున్న అత్యాచారాలు రిపోర్టు అవుతున్నాయి. వారు ముందుకు వస్తున్నారు. భవిష్యత్తులో కుడా ఎక్కువ సంఘటనలు జరిగే ప్రమాదం ఉంది. కనుక దానికి తగినట్లుగా ట్రైనింగ్ ఫెసిలిటీస్ పెంచాలి. మహిళలు నిర్భయంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తమకు జరిగిన అన్యాయం గురించి చెప్పుకునేందుకు వీలుగా వాతావరణం కల్పించాలి. రూల్స్‌ను సరళం చేయాలి. అందరూ ముందుకు వచ్చే విధంగా అవకాశాలను కలుగజేయాలి. దానిపైన చాలా సూచనలు వస్తున్నాయి. పీస్ అండ్ హార్మనీ మీటింగ్‌లో మహిళా సంఘాల వారిని పిలిపించాము. వారు అనేక రకాల సూచనలు చేశారు.

**మహిళలు నిర్భయంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తమకు జరిగిన అన్యాయం గురించి చెప్పుకునేందుకు వీలుగా వాతావరణం కల్పించాలి. రూల్స్‌ను సరళం చేయాలి. అన్ని అవకశాలు వారికి అందించాలి.**

వాటిని పరిగణలోకి తీసుకుంటామని తెలియజేస్తున్నాను. ఇప్పుడు నాలుగు మహిళా కోర్టులు ఉన్నాయి. మహిళా కౌన్సిలింగ్ సెంటర్స్‌ను పెద్ద సంఖ్యలో పెంచాలని ప్రభుత్వం అనుకుంటున్నదనే విషయం తెలియజేస్తున్నాను. స్పెషల్ కోర్టులను పెంచాలని, అదేవిధంగా మహిళలకు ఇస్తున్న మనోవర్తిని రూ. 500 నుండి రూ. 3,000కి పెంచాలని అనేక సజెషన్స్ వచ్చిన విషయం తెలియజేస్తున్నాను. యస్.సి. యస్.టి. వీకర్ సెక్షన్స్ పైన కూడా చాలావరకు అత్యాచారాలు జరుగుతున్నాయి. దురదృష్టం, స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడిచినా బలహీనవర్గాల పైన చాలావరకు అత్యాచారాలు జరుగుతున్నాయి. సమాజంలో కులవివక్ష ఉంది. దాన్ని కంట్రోల్ చేయడానికి శాసనబద్ధంగా అవకాశాలు ఉన్నాయి. అయినా అమలును పకడ్బందీగా చేయవలసిన

అవసరం ఉందని తెలియజేస్తున్నాను. ఎకనమిక్ క్రైమ్ విషయానికి వచ్చినప్పుడు, ఈ క్రైమ్స్ ఎక్కువగా పెరుగుతున్నాయి. ఫైనాన్స్ కంపెనీస్, చిట్‌ఫండ్ కంపెనీస్ గురించి శాసనసభలో చర్చ చేశాము వీటికి సంబంధించి మేము ఒక యాక్ట్ తెచ్చాము. ఈ సంవత్సరం నుండి ఆ యాక్ట్ అమల్లోకి వచ్చింది. స్పెషల్‌గా సిఐడి విభాగాన్ని తెరిచాము. దానిని కూడా బలోపేతం చేస్తామని తెలియజేస్తున్నాను. ఒక ఐజిని, స్పెషల్ స్టాఫ్‌ను పెట్టాలని గౌరవసభ్యులు చెప్పారు.

చర్యలు తీసుకుంటున్నామని తెలియజేస్తున్నాను. ఇవే గాకుండా ట్రాఫిక్ సమస్యలు ఉన్నాయి. ట్రాఫిక్ రద్దీ రోజు రోజుకు పెరుగుతోంది. అర్బన్ ప్రాంతాలలో పోలీస్ స్టాఫ్‌ను పెంచడానికి, సిగ్నలింగ్ సిస్టంను మోడ్రనైజ్ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. కొందరు సభ్యులు జైళ్ల గురించి ప్రస్తావన చేశారు. జైళ్లలో ఎస్కార్ట్స్ సిబ్బంది ఉందని అన్నారు. ఇప్పటికే వెయ్యిమంది వరకు కాన్‌స్టేబుల్స్ ఈ పనిలో ఉన్నారు. ఇప్పుడు మోడ్రన్ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. దాన్ని మనం వినియోగించుకోవాలి. వీడియో ప్రజెంటేషన్ ఉంటే బాగుంటుందని అనుకున్నాము. దీనికి సంబంధించి హైకోర్టు రిజిస్ట్రార్ ముందు డిమాన్‌స్ట్రేట్ చేశాము. హైకోర్టు పర్మిషన్ కొరకు వ్రాశాము. హైకోర్టు అందుకు అనుమతిస్తే, చట్టంలో మార్పు తెచ్చి మోడ్రన్ టెక్నాలజీ వాడుకుంటే సమస్య పరిష్కారం అవుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

పీస్ అండ్ హార్మని కమిటీలలో చాలామంది శాసనసభ్యులు పాలుపంచుకుంటున్నారు. సబ్ కమిటీ మీటింగ్‌కు చాలామందిని పిలిచాము. అనేక రంగాల్లో పీపుల్స్ పార్టిసిపేషన్‌తో చాలా మార్పులను తీసుకురావాలని అనుకుంటున్న సంగతి తెలియజేస్తున్నాను. మాకు ఫ్యాక్షనిజం పైన చాలా సజెషన్స్ వచ్చాయి. దానికి కారణం చాలావరకు యిల్లీగల్ వెపన్స్ చాలామంది దగ్గర ఉండడం ఆ వెపన్స్‌ను వెనక్కు తీసుకోవలసిందిగా చాలా మంది సజెషన్స్ యిచ్చారు. వెపన్స్‌కు లైసెన్స్ యివ్వడానికి వీలులేదని అన్నారు. పొలిటికల్ పార్టీస్‌లో వీరి యాక్టివిటీస్‌ను తగ్గించండని అన్నారు. ఫ్రీక్వెంట్ ట్రాన్స్‌ఫర్ ఆఫ్ పోలీస్ ఆఫీసర్స్, దీని మూలంగా కూడా వారు ఏరియాస్‌లో సరిగా పనిచేయలేక పోతున్నారు. దాని విషయం కూడా ఆలోచించవలసిందిగా గౌరవ సభ్యులు సూచించారు. అంతేకాకుండా సీనియర్ అండ్ హనెస్ట్ పోలీస్ ఆఫీసర్స్‌ను ఆ ఏరియాలో నియామకం చేయాలని, బెయిల్ యివ్వడాన్ని డిస్కరేజ్ చేయాలని కొందరు సూచించారు.

టేకప్ చేస్తున్నామని తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఎక్స్‌ట్రీమిస్ట్స్ గురించి మార్నింగే చాల సేపు మాట్లాడటం జరిగింది. గవర్నమెంట్ యొక్క స్టాండ్ చెప్పడం జరిగింది. అదేవిధంగా కమ్యూనలిజమ్ మీద కూడ పీస్ కమిటీలను ఎక్కువగా ఫార్మ్ చేయాలి. ఫ్రీక్వెంట్‌గా మీటింగ్స్ జరపాలి. ఎప్పుడో ఒక సంఘటన జరిగినప్పుడే పీస్ కమిటీస్ మీట్ అవుతున్నాయని చెప్పడం జరిగింది. వాటిని ఫ్రీక్వెంట్‌గా మీట్ కావడం కోసం మేము చర్యలు తీసుకొంటాం. పీస్ ర్యాలీస్‌ను అవసరమైనప్పుడల్లా చేపట్టాలని చెప్పారు. దానిని అమలు చేయడం జరుగుతుంది. చిన్నపిల్లల్లో మతసామరస్యభావం పెంచే విధంగా చర్యలు చేపట్టాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా సైబర్ క్రైమ్. ముఖ్యంగా ఈనాడు సిబ్బందికి దాని గురించి సరైనటువంటి తర్ఫీదు ఇవ్వవలసిన అవసరం

ఉంది. అవసరమయితే టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ యొక్క సహాయం తీసుకొంటాం. కంప్యూటరైజేషన్ బాగా పెరిగినందున సైబర్ క్రైమ్స్ బాగా పెరిగి పోతున్నాయి. ఆల్‌రెడీ వెస్ట్రన్ కంట్రీస్‌ల్లో ఈ క్రైమ్ చాల విపరీతంగా పెరిగిపోతున్నది. దానిని దృష్టిలో పెట్టుకొని, సైబర్ క్రైమ్స్‌ను ఏ విధంగా కంట్రోల్ చేయాలో ఆలోచించి దానిని కంట్రోలు చేయదానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. వాటన్నింటిని అమలు చేస్తాం. దానికి కావలిసిన ట్రైనింగ్‌ను కూడ ఏర్పాటు చేస్తాం అని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

అయితే వీటన్నింటికి ప్రజల యొక్క కో ఆపరేషన్ చాలా అవసరం. ప్రజల యొక్క ఇన్‌వాల్వ్‌మెంట్ చాలా అవసరం. ఈ రోజు చాల మంది గౌరవ సభ్యులు మాట్లాడుతూ చాల విషయాలు చెప్పడం జరిగింది. పోలీసులతో ప్రజల యొక్క కోఆపరేషన్ ఉన్నట్లయితే వారి యొక్క ఇంటరాక్షన్స్ రెగ్యులర్‌గా ఉన్నట్లయితే బాగుంటుందనే ఉద్దేశ్యంతో, అన్ని మతాల ప్రజలతో "మైత్రీ" సదస్సులను రేపు ఉగాది రోజున మొత్తం రాష్ట్రంలో లాంచ్ చేయడం జరుగుతున్నది. ప్రజల యొక్క సహకారంతో, వారి యొక్క అడ్వయిజ్‌తో మన యొక్క అకౌంటబిలిటి కూడ పెరుగుతుంది. ఆ విధమైన చర్యలు తీసుకోవాలని ఆలోచిస్తున్నాం.

అదేవిధంగా ఏదైన నేరం జరిగినపుడు పోలీసు స్టేషన్‌కు వెళ్లితే కేసు రిజిస్టర్ చేసుకోవడం లేదని చెపుతున్నారు. అందులో చాల వాస్తవాలున్నాయి. కాబట్టి సామాన్య పౌరుడు పోలీసు స్టేషన్‌కు వెళ్లి, నిర్మొహమాటంగా, నిర్భయంగా వారి యొక్క బాధలను చెప్పుకోగలిగే వాతావరణం సృష్టించడానికి, ఆ విధంగా మెరుగుపరచడానికి ప్రయత్నం చేస్తాం అని కూడ ఈ సందర్భంగా తెలియజేసుకొంటున్నాను.

గౌరవ సభ్యులు వరదరాజులరెడ్డిగారు చాల విషయాలు చెప్పారు. అనేక విషయాలు ప్రస్తావనకు తీసుకొని వచ్చారు. చాల అలిగేషన్స్ కూడా చేశారు. మార్నింగ్ ఎక్స్‌ట్రీమిస్ట్స్ మీద డిబెట్ జరిగినపుడు చాల అంశాల్ని వారు ప్రస్తావనకు తీసుకొని వచ్చారు. లా అండ్ ఆర్డర్‌ను ఇంప్రూవ్ చేయాలని చెప్పారు. వారి సూచనల్ని పరిగణలోకి తీసుకొంటామని తెలియజేస్తున్నాను. అదేవిధంగా రాథోడ్‌గారు మాట్లాడుతూ ముఖ్యంగా హైద్రాబాద్ సిటీలో జరుగుతున్న చాల సంఘటనలు గురించి చెప్పారు. అందులో కొన్ని వాస్తవాలు కూడ ఉన్నాయి. వాటిని ఏ విధంగా సరిదిద్దాలో ఆలోచించి, ఆ దిశగా ప్రయత్నాలు చేస్తాం. అదేవిధంగా వారు ఐ.ఎస్.ఐ. ఏజెంట్ల సమస్య గురించి కూడ ప్రస్తావనకు తీసుకొని వచ్చారు. నేను దానిని కాదనడం లేదు. ఆ యాక్టివిటీ ఉంది దానిని కూడ ఏ విధంగా కంట్రోలు చేయాలో ఆలోచిస్తున్నాం అని మీకు తెలియజేసుకొంటున్నాను.

ఓవైసీగారు మాట్లాడుతూ రిక్రియేషన్ క్లబ్స్ గురించి కూడ వారు చెప్పారు. అయితే వాటి యొక్క లైసెన్సు నిబంధనలు చాల పకడ్బందీగా ఉన్నాయి. మొన్ననే శాసనసభ్యులు ఈ ప్రస్తావన తీసుకొని వచ్చినపుడు, మేము మొన్న జరిపిన మీటింగ్‌లో రివ్యూ చేశాము. అందులో కొన్ని ఇబ్బందులున్నాయి. కోర్టు ఆర్డర్స్ వస్తున్నాయి. వాటిని ఎట్లా అధిగమించాలో ఆలోచిస్తున్నాం. అవసరమయితే చట్టంలో మార్పులు తీసుకొని వచ్చి, తప్పకుండా ఆ యాక్టివిటిస్ కర్బ్ చేయవలసిన అవసరం ఉంది.

అదేవిధంగా వారు మదర్సా మీద కూడ చెప్పారు. అది నా దృష్టికి రాగానే సిటీ పోలీసు అధికారులతో మాట్లాడటం జరిగింది. నేను ఇంతకుముందు చెప్పినట్లుగా "మైత్రీ సదస్సు"లు గురించి పోలీసు ఇన్‌ఫర్‌మేషన్ గ్యాదర్ చేస్తున్నారు.

అయితే, The way they started gathering information naturally has created confusion among the people. దానిని ఇమ్మీడియేట్‌గా స్టాప్ చేయమని చెప్పాను. నేను చాల స్పష్టంగా చెప్పదలచుకున్నాను. ఈ రోజున బయట నుండి వస్తున్నటువంటి కొన్ని ఫోర్సులు, ఐ.ఎస్.ఐ. వంటి ఏజెన్సీలు వస్తున్నాయి. వాటి యొక్క కార్యకలాపాల్ని అదుపు చేసే చర్యల్లో భాగంగా, ప్రతిదీ చెక్ చేయడం, ప్రతి వారిని అనుమానించడం ప్రమాదం అవుతుంది కాబట్టి ఈ విషయంలో చాల జాగ్రత్తగా చేయమని పోలీసు అధికారులకు చెప్పడం జరిగింది అటువంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని చెప్పి నేను మీ ద్వారా ఓవైసీగారికి ప్రామిస్ చేస్తున్నాను. అదేవిధంగా టాస్క్‌ఫోర్స్ గురించి కూడ చెప్పారు. ముఖ్యంగా 20 సంవత్సరాల క్రితం ఓపెన్ చేసిన రౌడీ షీట్స్‌ను అదేవిధంగా ఇప్పటి వరకు కంటిన్యూ చేస్తున్నారని చెప్పారు. రౌడీ షీట్స్‌ను ప్రతి ఏడాది రివ్యూ చేయడం జరుగుతుంది. రౌడీ షీటర్స్ వల్ల మళ్లీ ఎలాంటి ఇబ్బంది లేదని పోలీసులు దృష్టిలో ఉంటే తొలగించడం జరుగుతుంది. అయినా వారు ప్రస్తావించారు. కాబట్టి, I will get it verified and see what procedure is adopted and if there is any need for the change in that procedure we will definitely try to change the procedure, అని చెప్పి మీ అందరికీ తెలియచేసుకొంటున్నాను.

అదేవిధంగా గన్స్ గురించి ప్రస్థావించారు. I will verify how many gun Licences they are having. ఆ విధంగా గన్స్ ఎవరి దగ్గర ఉన్నాయి. ఏ విధంగా ఉన్నాయో వాటన్నింటిని ఒకసారి వెరిఫై చేయిస్తాను. అదేవిధంగా రఘునాథరెడ్డిగారు చాల చక్కగా చెప్పారు చాల శాంతియుతంగా వారు చెప్పడం జరిగింది వారి సూచనల్ని కూడ పరిగణలోకి తీసుకోవడం జరుగుతుంది. వారు ఇచ్చిన స్ఫూర్తితో అందరూ పనిచేస్తే బాగుంటుందని మీకు తెలియచేసుకొంటున్నాను. నర్సింహయ్యగారు ముఖ్యంగా జైళ్ల గురించి ప్రస్థావనకు తీసుకొని వచ్చారు. నేను ఇంతకుముందే చెప్పాను. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలిగేఫెసిలిటీస్ గురించి ఈ మధ్యనే జైలు శాఖాధికారులకు చూపించడం జరిగింది దీని ద్వారా ఎస్కార్ట్స్ ప్రాబ్లమ్ తగ్గించడానికి అవకాశం ఉంది.

గౌరవ శాసనసభ్యులు మైసూరారెడ్డిగారు ఎస్.ఐ. నుండి సి.ఐ. ప్రమోషన్ విషయం గురించి అడిగారు. అది పరిశీలనలో ఉంది. జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల గురించి ప్రస్తావించారు. నేను కూడా దానికి సంబంధించిన కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి పిలవడం జరిగింది. దానికి కొన్ని గైడ్‌లైన్స్ అనుకొన్నాము. అలాంటివి జరగకుండా జాగ్రత్తలు తీసుకొంటాము. నాగేందర్‌గారు మాట్లాడుతూ టి.ఎ., డి.ఏ ఇవ్వలేదని అన్నారు. నేను వెరిఫై చేస్తాను. ఈ మంత్ ఏదయినా ఇబ్బంది ఉండి ఆగితే చూచి సాల్వ్ చేస్తాను. ప్రెస్ ఫోటోగ్రాఫర్ గురించి చెప్పారు. స్పెసిఫిక్‌గా దాని గురించి కూడా వెరిఫై చేస్తాను. రిక్రియేషన్ క్లబ్స్ గురించి కూడా మరొకసారి ప్రస్తావనకు

తెచ్చారు. దాని గురించి ఈ హౌస్‌లో చర్చ జరిగినపుడు రెవ్యూ చేశాము. హైదరాబాద్ సిటీలో దాని గురించి కొన్ని లీగల్ సమస్యలున్నాయి తప్పకుండా వాటిని ఏ విధంగా సాల్వ్ చేయాలో చేయించడం జరుగుతుంది. అవుట్‌స్కర్ట్స్‌లో ఇప్పుడయితే లేదు. స్పెసిఫిక్‌గా చెబితే ఫర్మ్‌గా ఉంటాము. రాథోడ్‌గారు సైరన్‌ల వెనుక పడ్డారు. సైరన్ ఇవ్వవద్దు అంటారు.

నార్మల్‌గా దానికి ఒక మెథడ్ ఉంటుంది. కామ్‌గా, సౌండ్ చేయకుండా వెళితే ఎట్లా? దానికొక పద్ధతి ఉంటుంది. సైరన్ ఇవ్వవద్దు, లాఠీ చప్పుడు చేయవద్దు అంటే పోలీసులు వచ్చినట్లు ఎట్లా తెలుస్తుంది? బ్రహ్మయ్యగారు రెంటెడ్ భవనాల గురించి చెప్పారు. పోలీసు స్టేషన్లకు కొన్నిచోట్ల పక్కా బిల్డింగులు లేవు. నాకు తెలుసు. గ్రాడ్యుయల్‌గా కట్టుకుంటూ వస్తున్నాము. దీనికి సంబంధించి కొంత మంది శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు ఫండ్స్ కూడా ఇచ్చారు. ప్రభుత్వం వైపు నుండి కొన్ని ఫండ్స్ ఇచ్చి చేయిస్తున్నాము. అదేవిధంగా చేస్తాము. ఓవైసీగారు పోలీసుకోడ్ గురించి చెప్పారు. అది గవర్నమెంట్ కన్సిడరేషన్‌లో ఉంది.

దానికి సంబంధించిన కొన్ని సూచనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. Yes. it is under consideration of the Government. We are going through that recommedation and we are going to implement that also. నర్సింహయ్యగారు మాట్లాడుతూ, సమాధానం ఇవ్వకముందే నిరసన తెలియజేస్తూ వెళ్లి పోతామని అన్నారు. అక్కడ ఏవో ఎంగేజ్‌మెంట్లు పెట్టుకొని చెప్పకముందే అభాండాలు వేసి వెళ్లిపోయారు. ఆల్‌పార్టీ మీటింగ్ పెట్టడానికి అభ్యంతరం లేదు. ట్రేడ్ యూనియన్ల గురించి ముఖ్యమంత్రిగారు ఏదో స్టేట్‌మెంట్ ఇచ్చారని చెప్పారు. దానికి ఉదయం సమాధానం చెప్పారు. టోటల్‌గా బ్యాన్ చేస్తామని తప్పుడు అర్థం వచ్చేట్లు చెప్పారు. అది కానే కాదు. పాపారావుగారు వడ్డెరల గురించి చెప్పారు. అది మైన్స్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి మీరు ఆ పర్టిక్యూలర్స్, లెటరు ఇస్తే ఆ డిపార్ట్‌మెంట్‌కు పంపించి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడడంలో అందరూ సహకరించాలని మనవి చేస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

మేడమ్ స్పీకర్, వాళ్లు శాసనసభలో మాట్లాడడానికి తమరు అవకాశం కల్పించారు. అయినా మళ్లీ ఇందులో మాట్లాడదలచుకొంటే నాకు అభ్యంతరం లేదు. ప్రొటెస్ట్ పేరుతో ఎంటైర్ సబ్జక్టు రీఓపెన్ చేసి సాటిస్‌ఫై కాలేదు. గనుక ప్రొటెస్ట్ చేస్తున్నామని అంటున్నారు. మీ సమయంలో శాంతిభద్రతలు ఏ విధంగా మీరు సమీక్ష చేశారో రాష్ట్ర ప్రజానీకానికి అందరికీ తెలుసు. మీరు చేసిన కార్యక్రమాలనూ ఒకసారి చూస్తే అప్పుడు మీరు కంపేరిటీవ్ స్టేట్‌మెంట్ ఇస్తే, the Members themselves will know it. ఏ విధంగా వున్నాయో అవి ఇస్తే మనకి తెలిసేది. మేము దానిని కంపేర్ చేసి, We are trying to improve. Definitely we will further improve it. అంతే తప్ప, అసలు శాంతిభద్రతలే లేవు, పూర్తిగా ఇది మీ అసమర్థత అని చెప్పడం చాలా దురదృష్టకరమైన విషయం. మీరు కోపరేట్ చేస్తే, దేశంలో, రాష్ట్రంలో అసలు ఎక్కడా అశాంతి అనేదే ఉండదు. ముందుగా మీరు కోపరేట్ చేయాలని కోరుతున్నాను.

**21 ఆగస్టు, 2000**

### అంశం: ఆంధ్రప్రదేశ్‌లో ఐ.ఎస్.ఐ. కార్యకలాపాల గురించి

అధ్యక్షా, ఈ మధ్యకాలంలో రాష్ట్రంలోను, దేశంలోని ఇతర ప్రాంతాలలో జరిగిన బాంబు బ్లాస్ట్‌ల సంఘటనలు మనకు, రాష్ట్ర ప్రజానీకానికి ఎంతో ఆందోళన కలుగజేసిన విషయం మనకందరికీ తెలుసు. ఇప్పుడు కూడా గౌరవ శాసనసభ్యులు చాలా విషయాలు ప్రస్తావనకు తీసుకురావడం జరిగింది. గౌరవ శాసనసభ్యులు సర్వశ్రీ ఇంద్రసేనారెడ్డిగారు, ఎస్.చంద్రమోహనరెడ్డిగారు, లక్ష్మణరావుగారు, మిస్‌గాడ్‌ఫ్రే, పుష్పరాజుగారు, రాథోడ్‌గారు ఈ అంశంపైన చాలా విపులంగా మాట్లాడడం జరిగింది. సభ్యులు చాలా ముఖ్యమైన పాయింట్లు రెయిజ్ చేయడం జరిగింది. బిజెపి సభ్యులు చాలా విషయాలు ప్రస్తావనకు తెచ్చారు. ఇందులో ఆర్.ఎస్.ఎస్, సంస్థ గురించి కూడా చెప్పారు సమస్య ఈ రోజు ఇతర సంస్థల గురించి కాదు.

మనకు ఫారిన్ ఏజెన్సీ, వివిధ ప్రాంతాల, వివిధ మతాలు, అనేక సంప్రదాయాలున్న మన భారతదేశంలో, డైరెక్టుగా పాకిస్తాన్ మనతో యుద్ధంలో గెలవ లేదు కనుక ప్రచ్ఛన్న యుద్ధం ప్రారంభించి వివిధ సంస్థల సహకారంతో, ఈ దేశంలో అల్లకల్లోలాలు సృష్టించాలని, పథకం ప్రకారం చేస్తున్న కుట్రలో భాగంగా ఈ మధ్యకాలంలో చాలా బాంబ్‌బ్లాస్ట్‌లు జరిగిన విషయం మీకు తెలుసు. చాలామంది గౌరవసభ్యులు, ఇంద్రసేనారెడ్డిగారు కూడా చెప్పారు. 1945 నుండి ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. దీన్‌దార్-ఎ-అంజుమన్ సంస్థ కూడా1925లో హైదరాబాదులో స్థాపించబడింది. కర్ణాటకలో మొదట ప్రారంభించబడి, తరువాత హైదరాబాదులో ఎస్టాబ్లిష్ చేయడం జరిగింది. ఇంటిలిజెన్స్ ఏజెన్సీలు ఏమి చేసున్నారు? అని ప్రశ్నించారు.

> **పాకిస్తాన్ మనతో యుద్ధంలో గెలవ లేదు కనుక ప్రచ్ఛన్న యుద్ధం ప్రారంభించి వివిధ సంస్థల సహకారంతో, దేశంలో అల్లకల్లోలాలు సృష్టించాలని, పథకం ప్రకారం చేస్తున్న కుట్రల్లో భాగం ఈ పేలుళ్లు.**

ఈ దీన్‌దార్-ఎ-అంజుమన్ సంస్థ గురించి పరిశీలించినపుడు ఇది 1925లో కర్ణాటకలో ప్రారంభమై, 1930లో హైదరాబాదుకు మార్చబడింది. దీనితో వారు ఇక్కడికి వచ్చిన తరువాత అసిఫ్‌నగర్‌లో దీని హెడ్‌క్వార్టరును పెట్టారు. వీరు ఈ మధ్య కాలంలో చాలా కార్యక్రమాలు చేపట్టారు. చాలా కాలంగా రాష్ట్రంలోనే కాకుండా దేశంలోని ఇతర ప్రాంతాలలో కూడా వీరు అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. దీంట్లో సిద్దిఖిహుస్సేన్ అనే వ్యక్తి చెన్న బసవేశ్వర దీన్‌దార్ అంజుమన్ పేరుగా మార్చి1952లో చనిపోయారు. వారి దర్గా ఆసిఫ్‌నగర్‌లో ఉంది. దాని తరువాత వారి పెద్ద కుమారుడు జియా ఉల్‌హసన్ అనే వ్యక్తి పాకిస్తాన్‌కు మైగ్రేట్ అయిన తరువాత అక్కడ ఒక సంస్థను స్థాపించి యాక్టివిటీస్ చేస్తున్నారు. ప్రతి సంవత్సరం వారి తండ్రిగారి పేరు మీద జరిగే ఉర్సుకు రావడం అందులో పాలు పంచుకోవడం జరుగుతుండేది. వారి కార్యక్రమాలు ఏమాత్రం బయటకు రాకుండా చాలా జాగ్రత్తగా చేసుకొనేవారు. వారు సర్వధర్మ మీటింగులు పెట్టడం జరిగేది.

చాలా మతాలకు సంబంధించిన మత చర్చలు జరుగుతున్నాయనే అభిప్రాయాన్ని కలుగజేశారు. ఒకసారి శ్రీబండారు దత్తాత్రేయగారు కూడా ఈ సర్వధర్మ సమావేశాలకు వారు పిలిచినపుడు వెళ్లారు. ఎందుకు చెబుతున్నానంటే, చాలా మంది ఈ సంస్థ గురించి తెలియకుండా ఉండేందుకు వారు చాలా జాగ్రత్తగా కార్యక్రమాలు చేసుకొనేవారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అయితే ఈ మధ్యకాలంలో వారు హైదరాబాదుకు రావడం జరిగింది. 1925, 1930 ప్రాంతాలలో సంస్థను స్టార్ట్ చేసిన తరువాత ఈ మధ్య కాలంలో యాక్టివిటీస్‌ను పెంచారు. ఫలితంగా రాష్ట్రంలోను, దేశంలోను 12 ప్లేసెస్‌లో బాంబులుబ్లాస్ట్ అయ్యాయి. 7 సంఘటనలు ఆంధ్రప్రదేశ్‌లోనూ, 4 సంఘటనలు కర్ణాటకలోనూ, 1 సంఘటన గోవాలో జరిగాయి. అందులో మన రాష్ట్రంలో 4 చర్చిలలో పెట్టారు, అందులో ఒకటి కిస్టియన్ కాంగ్రిగేషన్ ఎక్కడుందో, అక్కడ పెట్టడం జరిగింది. 1 మసీదులో పెట్టారు, 1 టెంపుల్‌లో పెట్టారు.

ఇవన్నీ జరుగుతున్న సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రిగారు, మేము, మిగతా పోలీసు అధికారులందరూ కూడా ఈ పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసుకుంటూ, అధికారులతో సమావేశాలను ఏర్పాటు చేసుకుని ప్రజలను ఎప్పటికప్పుడు ఎడ్యుకేట్ చేస్తూ, ఇది ఇతర సంస్థలు చేసుకుంటున్న వ్యవహారమని, జాగ్రత్తగా ఉండాలని ఎప్పటి కప్పుడు చెప్పడం జరిగింది. స్వయంగా ముఖ్యమంత్రిగారు, మేము, గుంటూరుకు వెళ్లి అక్కడఉన్న పరిస్థితిని అంచనా వేసి, అక్కడ ప్రజానీకంలో ఏర్పడుతున్న భయాందోళనలను తొలగించి, వారిని ఎడ్యుకేట్ చేసుకుంటూ ఈ సమస్యలను పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. మొదట్లో 21వ తారీఖున మచిలీపట్నంలో పెట్టారు. అందులో 22 మంది సభ్యులు గాయపడ్డారు. అక్కడ జరుగుతున్న క్రిస్టియన్ సోదరుల సమావేశంలో బాంబులు పెట్టడం జరిగింది. ఆ తరువాత కృష్ణలంకలోని రామమందిరంలో పెట్టడం జరిగింది.

అక్కడ పెద్ద ఇన్‌సిడెంట్స్ జరగకపోయినా బాంబు ఎక్స్‌ప్లోడ్ అవడం జరిగింది. 28వ తారీఖు నాడు మెదక్ జిల్లాలో రోమన్‌క్యాథలిక్ మిషన్ చర్చ్‌లో పెట్టారు. అదృష్టవశాత్తు అక్కడ ఏమీ ఎక్స్‌ప్లోడ్ కాలేదు. వికారాబాదులో చర్చ్‌లో పెట్టారు. అది పేలలేదు. అది 28వ తారీఖునాడు పెట్టడం జరిగింది. అదే విధంగా ప్రకాశం జిల్లాలోని ఒంగోలులో పెట్టిన బాంబు పేలింది. కాని అక్కడ కొంత మేరకు చర్చికి నష్టం కూడా జరిగింది. అదే విధంగా తాడేపల్లి గూడెంలోని రోమన్ కాథలిక్ మిషన్ చర్చిలో 8వ తారీఖు నాడు పెట్టడం జరిగింది. అదే విధంగా వాడి, గుల్బర్గాలో 8వ తారీఖు నాడు బాంబు పెట్టారు, అది కూడా పేలడం జరిగింది. గోవాలో, 25-6-2000 నాడు గుంటూరు జిల్లాలో వారు బాంబు పెట్టడం జరిగింది. అక్కడకు ముఖ్యమంత్రిగారు కూడా వెళ్లారు, మేము కూడా వెళ్లాము. అక్కడ బాంబును పెట్టిన తరువాత కొంత మంది యువకులు ఆ బస్ స్టాండ్ అంతా నష్టం చేసారు.

రు.1.80 కోట్ల వరకు నష్టం జరిగింది. చివరిగా బెంగుళూరులో 9-7-2000 నాడు జరిగిన బాంబు బ్లాస్ట్‌లో విషయమంతా బయటకు వచ్చింది. అక్కడ ఇద్దరు చనిపోవడం జరిగింది. మారుతివ్యాన్‌లో వారు వెళుతూఉంటే అక్కడ కూడా బాంబు బ్లాస్ట్ జరగడంతో, అక్కడ నుంచి క్లూ

దొరకగానే మన రాష్ట్రానికి సంబంధించిన అధికారులందరూ ఇమ్మీడియట్‌గా ఇక్కడి పరిస్థితులను అంచనా వేసి బెంగుళూరు, గోవా వెళ్లారు. అక్కడ, ఇక్కడ జరుగుతున్న ఇన్‌సిడెంట్స్ సిమిలర్‌గా వున్నాయని ఒక నిర్ధారణకు వచ్చారు. ఒకసారి దీన్‌దార్ అంజుమన్ సంస్థను చూసినట్లయితే, వీరు చాలా భయంకరమైన ప్లాన్ తయారు చేసారు. రాష్ట్రంలోను, దేశంలోనూ అల్లకల్లోలం సృష్టించడానికి ప్లాన్ చేసారు. మాకు ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు 3 బ్యాచెస్‌గా ఏర్పడి, 1991 నుంచి 1994 వరకు లాహోర్ నుంచి మార్ధాన్ వరకు ట్రైనింగ్ ఇవ్వడానికి తీసుకెళ్లారు. అక్కడ ఈ సంస్థ అధ్యక్షులు వీరితో సమావేశం ఏర్పాటు చేసుకుని, రాకెట్ లాంచర్స్‌ను, ఎ.కె.47 రైఫిల్స్‌ను ఎలా ఉపయోగించాలి, బాంబులు ఎలా తయారుచేయాలని నేర్పించేవారు.

అలా 12 నుంచి 17 రోజుల వరకు ట్రైనింగ్ ఇచ్చారు. 4 నుంచి 6 బ్యాచెస్‌గా చేసి వారికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఆ తరువాత ట్రైనింగ్ కంప్లీట్ కాగానే, వారిని మార్ధాన్ నుంచి లాహోర్ తీసుకు వచ్చి ఇండియాకు పంపించడం చేసేవారు. జియా-ఉల్-హుస్సేన్, తన కుమారులతో కలసి అక్టోబరు, నవంబరు 1999లో హైదరాబాదుకు వచ్చారు. వారు 13,14 తేదీలలో ఒక సమావేశం కూడా ఏర్పాటు చేసారు నూజివీడులో, కాలిక్‌జమాల్ ఇంటిలో. అక్కడ చాలా మంది అటెండ్ అయ్యారు. మిగతా వారిలో కొందరు, కర్ణాటక, మహారాష్ట్ర, ఇతర ప్రాంతాల నుంచి కూడా మీటింగ్‌కు వచ్చారు. మళ్లీ హైదరాబాదులో 24వ తారీఖున మరొక సమావేశం నిర్వహించారు. అక్కడ జియా ఉల్ హుస్సేన్, అతని కుమారులు షర్ఫుద్దీన్, ఆదిల్‌పాషా హైదరాబాదు నుంచి, రెహ్మాన్ బెంగుళూరు నుంచి, బర్కత్ నాంధేడ్ నుంచి, సుఫీక్ ఇక్బాల్ షోలాపూర్ నుంచి, సయ్యద్ మీర్ సాహెబ్ కర్ణాటక నుంచి, సయ్యద్ హుస్సేన్ గుంటూరు నుంచి, ఇబ్రహీం బెంగుళూరు నుంచి, కాలిక్ జమాన్ నూజివీడు నుంచి, సయ్యద్ మస్తాన్ విజయవాడ నుంచి, అనాసిన్ జమాన్ నూజివీడు నుంచి సమావేశంలో పాల్గొనడం జరిగింది.

అక్కడే కృష్ణాజిల్లా డి.సి.సి. బ్యాంకులో ఉన్న కాలిక్ జమాల్ అనే వ్యక్తిని సౌత్ ఇండియా మొత్తంలో ఈ యాక్టివిటీస్‌ను నిర్వహించడానికి ముఖ్యుడిగా నియమించారు. ఇక్బాల్ అహ్మద్ అనే అతనిని విజయవాడలో, సయ్యద్ మీర్ సాహెబ్ అనే అతనిని కర్ణాటకలో, అబ్దుల్ రెహ్మాన్‌షేక్ అనే అతనిని బెంగుళూరు లోపల, మునీరుద్దీన్ ముల్ల అనే అతనిని హుబ్లీకు, మహ్మద్ సిద్దిఖి అనే వ్యక్తిని చిక్‌మగుళూర్‌కు, బర్కర్‌భాయ్ అనే అతనిని నాందేడ్‌కు, సయ్యద్‌హుస్సేన్‌ను గుంటూరుకు, షఫ్రుద్దీన్‌ను హైదరాబాదుకు – ఈ విధంగా ఒక్కొక్క పర్సన్‌ను ఒక్కొక్క ప్రాంతానికి ఇన్‌ఛార్జ్‌గా పెట్టేసి, యాక్టివిటీస్ చేయడానికి కుట్రపన్నారు. ఈ విధంగా చేసిన వ్యక్తులు, ఈ ప్రాంతాలలోని చర్చిలలో, దేవాలయాలలో, మసీదులలో బాంబులు పెట్టి, వివిధ మతాల మధ్య అనుమానాలు సృష్టించి, తగాదాలు పెట్టడం, అంబేద్కర్ విగ్రహాలను అపవిత్రం చేసి దళితుల మధ్య, ఒక సమస్యను క్రియేట్ చేయాలని, ఇంటర్నల్‌గా డిస్టర్బెన్స్ తీసుకురావాలని కుట్రతో వారు కార్యక్రమాలను నిర్వహించారు.

బెంగుళూరులో ఇన్‌సిడెంట్ ఎప్పుడైతే జరిగిందో మా అధికారులు ఒక సెల్‌ను ఏర్పాటు చేసారు. వారు బెంగుళూరు వెళ్లారు. అక్కడ జరిగిన పరిస్థితులను బట్టి ఇమ్మీడియట్‌గా అంచనా

వేసుకుని అక్కడ జరిగిన దానికి, ఇక్కడ జరుగుతున్న పరిణామాలకు ఒకే రకమైన పోలికలు రావడంతో, ఇమ్మీడియట్‌గా మాకు ఉన్న సమాచారంతో హైదరాబాదులోను, విజయవాడలోనూ, ఇంకా ఇతర ప్రాంతాలలోనూ ఇబ్రహిం, జాకీర్, వారికి ఉన్న కాంటాక్ట్స్, టెలిఫోన్ నెంబర్స్ తీసుకుని అరెస్ట్ చేయడం జరిగింది. ఇప్పటి వరకు 29 మందిని ఆంధ్రప్రదేశ్‌లోను, 15 మందిని కర్ణాటకలోను అరెస్టుచేసారు. ఈ విధంగా పోలీసులు ఇమ్మీడియట్‌గా ఎక్కడా, ఎవ్వరికీ ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా సమాచారం దొరకగానే వీరినందరినీ అరెస్టుచేసి, ఇంటరాగేట్ చేసి చాలా సమాచారాన్ని సేకరించడం జరిగింది. వాటితోబాటు ఐ.ఎస్.ఐ. యాక్టివిటీస్ చూసినట్లయితే, దేశం మొత్తం అల్లకల్లోలం సృష్టించడానికి వివిధ రకాలయిన దీన్‌దార్ అంజుమన్, లష్కర్-ఏ-తోయిబా, ముజాయిద్దీన్ మొదలగు సంస్థలతో వీరు సపోర్ట్ చేస్తూ, మన దేశంలో అల్లకల్లోలాలు సృష్టించాలని పాకిస్తాన్ వారు చేస్తున్న కుట్ర అంతా ఈ ఐ.ఎస్.ఐ. ద్వారా నిర్వహిస్తున్నారు. వారు మన రాష్ట్రంలోనే కాకుండా దేశంలో ఇతర రాష్ట్రాల్లో కూడా ఇటువంటి సమస్యలను సృష్టించారు.

ముఖ్యంగా మన రాష్ట్రంలో 1992లో కృష్ణప్రసాద్‌ని హత్య చేశారు. ఆ తరువాత చాలా మంది వ్యక్తులను హత్య చేశారు. ప్రభుత్వం ఇంత వరకూ ఈ ఆర్గనైజేషన్‌కి సంబంధించి 93 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. అందులో ముగ్గురు పాకిస్తాన్ నేషనల్స్ ఉన్నారని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఒక వ్యక్తి కాశ్మీర్‌లో, ఒక వ్యక్తి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్‌కౌంటర్‌లో చనిపోయారని కూడా తెలియచేస్తున్నాను. నేను ప్రత్యేకంగా ఇక్కడున్న సభ్యులకు, గౌరవ ప్రజానీకానికి చెప్పేది ఏమిటంటే, ఈ దీన్‌దార్ అంజుమన్ వ్యవస్థ, ఐ.ఎస్.ఐ. యాక్టివిటిస్ ద్వారా వివిధ మతాల మధ్యన, ఇక్కడున్న ప్రాంతాల మధ్యన చిచ్చు పెట్టి అల్లకల్లోలాలను సృష్టించాలని ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**ఈ సంస్థ ఏదో ఓ మతానికి సంబంధించింది కాదు. ఏ వ్యక్తులకు సంబంధించిన సంస్థలు కావు. ఒక విదేశీ సంస్థ వారు ఇస్తున్న డైరెక్షన్ ప్రకారంగా నడుస్తున్న సంస్థ.**

మాకు అందచేసిన సమాచారం ప్రకారం అంటే మేము వారిని ఇంటరాగేట్ చేసినప్పుడు తెలిసిన సమాచారం చాలా ఉంది. దీన్‌దార్ సంస్థ వారు ఇక్కడ ఎవరినయితే ట్రైనింగ్ చేశారో వారే చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. సమయం ఆసన్నం అయ్యింది, మీరంతా అల్లకల్లోలం చేయండి, మేము ఇక్కడ ఆఫ్ఘనిస్తాన్ నుండి తొమ్మిది లక్షల మందితో భారతదేశం మీద దాడి చేయబోతున్నాము. ఆ సమయంలో మీరు ఇక్కడున్న రైలు బ్రిడ్జిలను పేల్చడం మొదలైన ఇంటర్నల్ డిస్ట్రబెన్సెస్ చేయాలని చెప్పారు. ఇదంతా వారు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. వీరికి ట్రైనింగ్ ఇప్పించి, అన్ని విధాలా సపోర్ట్ చేసి ఇక్కడికి పంపించడం జరిగింది. ఈ సంస్థ ఏదో మతానికి సంబంధించింది కాదు. ఏ వ్యక్తులకు సంబంధించిన సంస్థలు కావు. ఒక విదేశీ సంస్థ వారు ఇస్తున్న డైరెక్షన్ ప్రకారంగా నడుస్తున్న సంస్థ. అటువంటి సంస్థలన్నీ కుడా దేశంలో అల్లకల్లోలాలు సృష్టించేవి. కొంత మంది సభ్యులు ఇక్కడ మాట్లాడారు. రకారకాల సమస్యలని చెప్పడం జరిగింది.

చాలా మంది చాలా సంస్థల గురించి చెప్పారు. మాకు తెలుసు. దీనిలో కొన్ని అనుమానాలు ఉన్నాయి. విదేశీ హస్తం ఉందనీ, మొత్తం పట్టుకుంటేనే తప్ప పూర్తిగా బయటకురాదనే ఉద్దేశ్యంతో ఆరోజు ఎక్కువగా మాట్లాడలేదు. ఈ రోజు మొత్తం స్పష్టంగా చెప్పగలుగుతున్నాము. ఈ సంస్థలకు పాకిస్తాన్ సపోర్ట్ ఉంది. దేశంలో అన్ని మతాల మధ్య చిచ్చు పెట్టడం, ఏదో రకమయిన అల్లకల్లోలం సృష్టించి ఈ దేశాన్ని వీక్ చేయాలనే ఉద్దేశ్యంతోనే ఈనాడు కరెన్సీ నోట్స్ పంపుతున్నారు. అవకాశం దొరికినప్పుడల్లా సమస్యలు సృష్టించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. కాబట్టి ఒక రాజకీయపార్టీగా రాజకీయాలకు అతీతంగా ఇటు వంటి సంస్థలను మనం ఖండించాలి. ఇటువంటి సమస్యలు వచ్చినప్పుడు తొందరపడి స్టేట్‌మెంట్స్ ఇవ్వకుండా ఉండాలి. హిందూ, ముస్లిం మతాల మధ్య చేస్తున్న పోరాటం కాదని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఒక విదేశీ సంస్థ వారు మనదేశం మీద ప్రచ్ఛన్న యుద్ధం చేస్తున్నారు. ఏదో రాజకీయాలు పులుముకొని రాజకీయ సంస్థలకు, వ్యక్తులకు ఇటువంటి సందర్భాలు వచ్చినప్పుడు ముడిపెట్టడం మంచిది కాదు. అన్ని మతాలలోనూ ఉన్నారు.

ముస్లిం ఫండమెంటలిజం, హిందూ ఫండమెంటలిజంలు ఉన్నాయి. చాలా సంస్థలు ఈ విధమయిన ఇబ్బందులు పెట్టేవి ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినంత వరకూ ఎవరు మతపరమయిన సమస్యలు సృష్టించినాసరే వారు ఎవరయినా, ఎట్టి మతపరమయిన సంస్థలయినా అటువంటి వారిని వదలి పెట్టే సమస్య లేదు. మీరంతా చూస్తున్నారు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఏ విధంగా మతకలహాలను కంట్రోల్ చేసిందో అందరికి తెలుసు. ఎక్కడ ఎటువంటి వారయినా సరే వారిని అణచివేసి మత సామరస్యాన్ని ఏ విధంగా కాపాడుతున్నామో అందరికి తెలుసు. వీరి విషయంలో ఇంకా సమాచారం వస్తోంది. ఇంకా అరెస్టులు జరుగుతున్నాయి. ఎటువంటి వారయినా వారి పట్ల కఠినంగా ఉంటూ ఎటువంటి సమస్యలు రాకుండా చేస్తామని తెలియచేస్తున్నాను. ఇందుకుగాను స్పెషల్‌గా ఒక సెల్‌ను క్రియేట్ చేశాము.

ఇంటెలిజెన్స్ రిపోర్ట్‌ని ఎప్పటికప్పుడు గ్యాదర్ చేసి కేంద్ర ప్రభుత్వ సంస్థలతో టచ్‌లో ఉంటూ, ఇతర రాష్ట్రాలతో టచ్‌లో ఉంటూ సమాచారాన్ని షేర్ చేసుకుంటూ బాగా యాక్ట్ చేస్తున్నాము. మొన్న జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో ప్రధానమంత్రి, మిగతా వారు అంతా కూడా మన పోలీసులు చేసిన పనిని బాగా మెచ్చుకున్నారు. ఢిల్లీలో, ఇతర రాష్ట్రాలలో బాంబు పేలుళ్లు జరిగాయి. మన వద్ద జరిగినట్లుగా అక్కడ త్వరగా ఇన్వెస్టిగేషన్ జరగలేదు. ఎవరినీ అరెస్ట్ చేయలేదు. చాలా విషయాలు ఇంకా తెలుసుకోకుండా ఉన్నారు. మన వద్ద సమాచారం అందగానే రియాక్ట్ అవుతున్నారు. మొన్న సమాచారం తెలియగానే వెంటనే మన అధికారులు బెంగళూరు, గోవాకు వెళ్లి అక్కడి సంఘటనలు, ఇక్కడి సంఘటనలు ఒకే విధంగా ఉన్నాయని నిర్ధారణ చేసుకొని మన వారు ఆ పోలీసు వారితో, సెంట్రల్ ఏజెన్సీతో కో-ఆర్డినేట్ అయి పగడ్బందీగా అరెస్ట్ చేయడం జరిగింది. ఈ విధంగా ఈ సంఘటనలను ఆపడం జరిగింది. ఈ విషయంలో నిజంగా చక్కగా పని చేసే పోలీసు అధికారులను అభినందించాలని తెలియచేస్తున్నాను. వీరంతా రాత్రి పగలు కష్టపడి వారిని బయటకు తీశారు. అది చాలా ప్రమాదకరమయిన ఆర్గనైజేషన్. ఈ దేశానికి, ఈ రాష్ట్రానికి అనేక రంగాలలో ప్రతి దగ్గర ముప్పు తెచ్చే ఆర్గనైజేషన్. చాలా చాకచక్యంగా వారిని పోలీసులు పట్టుకున్నారు. ఇటువంటి

సంస్థలన్నింటిని ఖండించాలి. ఇటువంటి సంస్థల గురించి మాట్లాడేటప్పుడు మనం జాగ్రత్తగా ఉండాలని అందరికి తెలియచేస్తూ, దీనికి సంబంధించి పగడ్బందీగా ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అందరికి తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

అధ్యక్షా, రవీంద్రనాథ్‌రెడ్డిగారు మాట్లాడుతూ, మీరేదో ఎన్నో సంవత్సరాల తరువాత పట్టుకొని, చాలా పెద్దగా చెపుతున్నారని అన్నారు. అదే విధంగా స్పెషల్ కోర్టుల గురించి శ్రీ ప్రేమ్‌సింగ్‌రాథోడ్‌గారు మెన్షన్ చేశారు. ఈ సంస్థ చాలా సంవత్సరాల నుండి పకడ్బందీగా కార్యకలాపాలను నిర్వహిస్తోంది వీరు సర్వ ధర్మ సభలు హైదరాబాద్‌లో నిర్వహించారు. గౌరవ బి.జె.పి. సభ్యులు కూడా ఆ సభలకు వెళ్లారు. ఇంక్లూడింగ్ శ్రీ దత్తాత్రేయగారు కుడా వెళ్లారు. దీన్‌దార్‌వారు చేసిన సర్వధర్మసభలకు మీవారు కుడా వెళ్లారు. ఎవరికీ అనుమానం రాకుండా వారు ఒక ఆర్గనైజేషన్‌ని నడిపారు.

**(అంతరాయం)**

నేను ఈ సమస్యను ఇక్కడ ప్రస్తావించకూడదనుకున్నాను. కానీ మీరు రిపీటెడ్‌గా అంటున్నారు. కనుక చెప్ప వలసివస్తున్నది. ఒక డేంజరస్ ఆర్గనైజేషనును, ఇంత తక్కువ సమయంలో రేయింబవళ్లు కష్టపడి పోలీసు డిపార్ట్‌మెంటువారు కనిపెట్టడం జరిగింది. ఆ విషయం నాకూ, మీకూ అందరికీ తెలుసు. అలాంటప్పుడు మీరు వారిని అభినందిస్తారని అనుకుంటే, అది వదలిపెట్టి, ఇలా మాట్లాడుతున్నారు. ఆ ఏజన్సీస్‌లో మీరు కూడా ఉన్నారు. ఆ విషయాలు ఇప్పుడు ప్రస్తావనకు తెస్తే మీరు బాధపడతారు. మీరు చేసిన కార్యక్రమాలు వదలిపెట్టి....

**(అంతరాయం)**

ఇక్కడకెళ్లి ఇచ్చింది కూడా మేమే. పట్టుకుంది మేమే, అరెస్టూ చేసింది మేమే. ఇదంతా కూడా దేశానికి తెలియజేసింది కూడా ఆంధ్రప్రదేశేనని మీకు తెలియజేస్తున్నాను. That is why, we have occupied it. కనుక ఒక సంస్థ ఉంది, ఒక సమస్య ఉంది, దానిని రాజకీయం చేయవద్దని. దీనిని గూర్చి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిది. ఈ సమస్యలకు అనవసరంగా రంగు పులమకూడదని గౌరవసభ్యులను కోరుతున్నాను. It is the problem of the nation. It is not the problem of BJP or some other organization. వీటిని మీరు గ్రహించాలని తెలియజేస్తున్నాను. మీ ఒక్కరికే దేశభక్తి ఉంది, ఇతరులకు సంబంధం లేదంటే ఎలా? Everybody is worried and every organization is worried about it. కనుక మీరు ఒక సారి చూసి నట్లయితే, ఈ సమస్య ప్రభుత్వం దృష్టికి రాగానే చాలా పకడ్బందీగా 25 లక్షల రూపాయలను వారిని గూర్చి ఎవరు సమచారం ఇచ్చినా ఇవ్వడం జరుగుతుందని, మన ముఖ్యమంత్రిగారు ప్రకటన చేశారు.

ఆ విధంగా స్వయంగా ముఖ్యమంత్రిగారు, ఉన్నతాధికారులు అంతా రేయింబవళ్లు కంటికి రెప్పలా కాపాడారు. ఇక్కడ ఇదంతా మూడు వారాలలో చేయడం జరిగింది. 1999లో వాళ్లు ఇక్కడికి వచ్చారు. అక్కడ వాళ్లు ఒక నిర్ణయం తీసుకున్నారు. ఆ నిర్ణయం తీసుకునేంత వరకూ ఇది

సర్వధర్మసభలంటూ, వాళ్ల ఆర్గనైజేషను కొంచెం లిమిటెడ్‌గా చేసుకుంటూ పోయింది. వాళ్లు హైదరాబాదుకు వచ్చిన తరువాత, నూజివీడు సమావేశంలో బాంబులు పెట్టాలని, సమయం ఆసన్నమయిందని, ఒక నిర్ణయం తీసుకున్నారు. ఒక టెర్రరిస్ట్ ఆర్గనైజేషన్‌ను మూడు నెలల్లో బ్రేక్‌చేయడం సాధ్యమయ్యే పనికాదు. మనం చేశామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అరెస్టూ చేశాము. ఇంటరాగేషనులో ఈ విషయాలు తీసుకు వచ్చాము. కేంద్రానికి కూడా మొట్టమొదటిసారిగా ఇటువంటి కుట్ర జరుగుతోందని తెలియజేసింది మేమే. అంతవరకూ వారికి తెలియదు. సెంట్రల్‌కి కూడా తెలియదు. We have informed first. Our Police informed first వాళ్లతో కోఆర్డినేట్ చేసి ఏ విధంగా బ్రేక్‌త్రూ తెచ్చామో తెలియజేస్తున్నాను. అయితే స్పెషల్ కోర్టులకు బదిలీ చేస్తున్నట్లుగా కాన్స్‌స్టిట్యూట్ చేయడం జరిగింది. కేసులు స్పెషల్ కోర్టులకు తీసుకోవడం జరిగింది. వీరందరినీ శిక్షించడం జరుగుతుంది. కనుక ఇది రాజకీయాలకు, వ్యక్తులకు, సంస్థలకు చెందకుండా ఉండే విధంగా, ఇలాంటి ఆర్గనైజేషన్‌ను మనం కఠినంగా, ఖచ్చితంగా ఖండించాలని, వాటితో ముప్పు రాకుండా జాగ్రత్త పడాలని మీద్వారా శాసనసభ్యులకు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**23 ఆగష్టు, 2000**

**అంశం: వరంగల్‌జిల్లా సంగం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఐదుగురు వ్యక్తుల సజీవ దహనం గురించి**

అధ్యక్షా, వరంగల్లు జిల్లాలోని తిమ్మాపూరు గ్రామంలో జరిగిన సంఘటనపైన గౌరవసభ్యులు ఇచ్చినటు వంటి 304లో వివరాలు అన్నీ చెప్పడం జరిగింది. ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన. 2/3 తేదీ అర్ధరాత్రి ఒంటి గంట ప్రాంతంలో ఈ గ్రామంలో కొంత మంది చేతబడి చేస్తున్నారు అనేటటువంటి అనుమానంతో 5 గురువ్యక్తులను సజీవ దహనం చేశారు. దాంట్లో పెట్టబోయిన అయిలు మల్లమ్మ, వేలపుల నరసమ్మ, కొల్కనూరి ఎల్లయ్య, కొల్కనూరి రాజమ్మ, ఏరోళ్ల ఉషకాంత అనే వారు చనిపోయారు. అదే విధంగా పండుగ రేణుక, పోషాల యశోదలు అనే వారు అక్కడ నుంచి పారిపోవడం జరిగిందని చెప్పి ఈ సందర్భంగా తెలియ చేస్తున్నాను. ఈ సంఘటనకు 15 రోజులు ముందు బిక్షపతి, నిర్మల అనే వ్యక్తులు చనిపోవడం జరిగింది. వారు కూడా ఈ చేతబడి మూలంగా చనిపోయారు అనేటటు వంటి అనుమానంతో గ్రామస్తులు అందరూ కలసి దీనికి బాధ్యులైనటువంటి వారిని శిక్షించాలని చెప్పి ఒక నిర్ధారణకు వచ్చారు.

కిరోసిన్ డీలర్ నుంచి కిరోసిన్ తీసుకొచ్చి ఈ 5 గురి మీద కిరోసిన్ చల్లి సజీవ దహనం చేశారని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను. చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామస్తుడైన మోరుగు యాకయ్య ఆర్. ఎం.పి.గా ఉన్నటువంటి వ్యక్తి. ఆ చుట్టు ప్రక్కల ప్రాంతాలలో ప్రాక్టీస్ చేసుకొంటూ ఈ గ్రామంలో చేతబడి చేసేవాళ్లు ఉన్నారని వీరు పేర్లు

చెప్పడం దీనికి ప్రధాన కారణంగా ఉన్నది. ఇద్దరు వ్యక్తులు చనిపోయారని అనుమానంతో ఈ గ్రామస్తులు అంతా కలసి వీరిని గ్రామం మధ్యలోకి తీసుకొనివచ్చి సజీవదహనం చేశారని ఈ సందర్భంగా మీకు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, పోలీసులు అక్కడకు చేరుకుని ఐ.పి.సి. 148,307,302 సెక్షన్ల క్రింద సంగం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి 42 మందిని అరెస్ట్ చేశారు. 20, 22 మందిని అరెస్ట్ చేయటానికి చర్యలు తీసుకుంటున్నామని గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను. గౌరవ సభ్యులు తెలియచేసినట్లు నిందితుల్లో మహిళలు కూడా ఉన్నారు. ఇన్వెస్టిగేషన్ చేసి ఆ ఇన్వెస్టిగేషన్‌లో నిర్ధారణ అయినప్పుడే మహిళలను కూడా అరెస్ట్ చేయటం జరిగింది. కొంతమంది అమాయకులను అరెస్ట్ చేయటం జరిగిందని దయాకరరావుగారు చెప్పారు. ఈ విషయంలో విచారణ జరిపించి అమాయకులైన వారి పేర్లు తొలగిస్తాము. ఇది ఒక సాంఘిక సమస్య. ఈ సమస్య తెలంగాణా జిల్లాల్లో ప్రబలంగా ఉంది. ఒకసారి స్టాటిస్టిక్స్ చూస్తే ప్రధానంగా వరంగల్, కరీంనగర్, మెదక్ జిల్లాల్లో ఈ సమస్యచాలా అధికంగా ఉంది. మిగతా జిల్లాల్లో, ప్రధానంగా శ్రీకాకుళంలో ఒక చిన్న సంఘటన జరిగింది. వెస్ట్‌గోదావరిలో కూడా ఈ సమస్య కొంత ఉన్నది.

గత నాలుగు సంవత్సరాలుగా చూస్తే 1997లో మొత్తం 50 మంది, 1998లో 40మంది, 1999లో 50 మంది, నడుస్తున్న సంవత్సరంలో 30 మంది వరకు చనిపోయారు. గత మూడు సంవత్సరాలుగా జిల్లాల వారీగా చూస్తే వరంగల్‌లో 32 మంది, కరీంనగర్‌లో 25 మంది, రంగారెడ్డిలో 6 మంది, మహబూబ్‌నగర్‌లో 15 మంది, నల్గొండలో 23 మంది, నిజామాబాద్‌లో 23 మంది, మెదక్‌లో 10 మంది, ఖమ్మంలో 16 మంది, ఆదిలాబాద్‌లో 26 మంది, వెస్ట్ గోదావరిలో ఒకరు ఈ మూఢ నమ్మకాల వల్ల చనిపోయారు. దీనికి ప్రధాన కారణం నిరక్షరాస్యత. ఆ విధంగా చేస్తే మంత్రాలు సిద్ధిస్తాయనే ఒకరకమైన మూఢనమ్మకంతో అక్కడి ప్రజలు చేస్తున్నారు. చాలా సంవత్సరాలుగా పేరుకుపోయిన ఒక విశ్వాసంతో, నమ్మకంతో ఇలాంటి కార్యక్రమాలకు ఒడిగట్టటం జరుగుతోంది. అయితే ఈ సంఘటన జరగగానే గౌరవ ముఖ్యమంత్రిగారు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఆ తరువాత విక్టిమ్స్‌ను ఆదుకోవటానికి జిల్లా కలెక్టర్, ఎస్.పి., డి.ఐ.జి. మరియు స్వచ్ఛంద సంస్థలు ఆ ప్రాంతానికి వెళ్లి మూఢ నమ్మకాలపై ప్రజలలో కొంత చైతన్యం తీసుకురావటానికి ప్రయత్నించాయి.

ఇది ఒక గ్రామానికి సంబంధించిన సమస్య కాదు. వెనుకబడ్డ ప్రాంతాల్లో ఉన్న ప్రజల అమాయకత్వాన్ని, నిరక్షరాస్యతను ఆసరాగా తీసుకుని కొంత మంది ఈ సమస్యను సృష్టిస్తున్నారు. ఇప్పటికి కూడా చాలా మంది ప్రజలు వీటిని నమ్ముతున్నారు, ఏదైనా జబ్బు చేస్తే చేతబడి చేశారని, బాణామతి చేశారని నమ్ముతున్నారు. నిజాం పీరియడ్ నుండి ఈ సమస్య ఉంది. నిజాం పీరియడ్‌లో 'బాణామతి ఇన్స్‌పెక్టర్లు' అనే పోలీస్ ఇన్స్‌పెక్టర్లను పెట్టారు. అంత భయంకరంగా ఈ సమస్య ఉండేది. అనాది నుండి కొన్ని గ్రామాల్లో ఈ నమ్మకాలు కొనసాగుతున్నాయి. ప్రజలలో ఈ సమస్యపై చైతన్యం తీసుకురావటమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలి. కొన్ని జిల్లాల్లో ఇది ప్రధానంగా ఉంది కాబట్టి ఆయా జిల్లాల్లో వచ్చే జన్మభూమిలో దీనిని ఒక అంశంగా పెట్టి ప్రజలలో

చైతన్యం తీసుకురావటానికి, మూఢనమ్మకాలను తొలగించటానికి ప్రయత్నం చేస్తాము. టి.వి.లలో ఈ మధ్యకాలంలో ఇటువంటి సీరియల్స్ చాలా వస్తున్నాయి. వాటిపైన కూడా ఏమిచేస్తే బాగుంటుందనే ఆలోచన చేస్తాము. అటువంటి సీరియల్స్ ఈ మూఢనమ్మకాల ఆధారంగానే ఉంటాయి కాబట్టి వాటి విషయంలో ఏమి చేస్తే బాగుంటుందనే ఆలోచన చేస్తాము. దానికి సంబంధించిన వ్యక్తులతో తొందరగా ఒక సమావేశం ఏర్పాటు చేసి వీటిని ఏవిధంగా కంట్రోల్ చేయాలనే ఆలోచన చేస్తాము, తప్పనిసరిగా దీనిపై చర్య తీసుకుంటాము. రాజమ్మ, మరో ఇద్దరు బి.సి.లకు ఎక్స్‌గ్రేషియా రాలేదని చెప్పారు. ఇమ్మీడియెట్‌గా కలెక్టర్‌గారికి చెప్పి ఎక్స్‌గ్రేషియా వచ్చేట్లు ఏర్పాటు చేస్తాము. ఇది ఒక సాంఘిక సమస్య. ఆ ప్రాంతంలో ఉన్న ప్రజల్లోని మూఢనమ్మకాలు దీనికి ప్రధాన కారణం. వాటిని తొలగించటానికి ఒక కార్యక్రమంలాగా తీసుకుని జిల్లా యంత్రాగం, ప్రజానాట్య మండలి, మరి కొన్ని స్వచ్ఛంద సంస్థలవారు ఈ గ్రామాలకు వెళ్లి ప్రజలను చైతన్యపరుస్తారని మీకు తెలియచేస్తున్నాను.

**పేద, బడుగు వర్గాలకు చెందిన అమాయకులను ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. మంచి కార్యక్రమాలను తీసుకుని ఈ మూఢనమ్మకాలని తొలగిస్తేనే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదు.**

స్వచ్ఛంద సంస్థలు ఇంకా ముందుకు రావాలి. ఇటువంటి కార్యక్రమాలు చేయటానికి ప్రభుత్వం ఒక్కటే సరిపోదు, ప్రజలలో చైతన్యం తీసుకురావాలంటే అందరం కలసి కొన్ని కార్యక్రమాలు తీసుకుంటే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదు. పేద, బడుగు వర్గాలకు చెందిన అమాయకులను సరైన రీతిలో ఎడ్యుకేట్ చేయకుండా చాలా మంది ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. మంచి కార్యక్రమాలను తీసుకుని ఈ మూఢనమ్మకాలని తొలగిస్తేనే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదు. మా జిల్లాలో కూడా నేను చూశాను. వికారాబాద్, తాండూరు మారుమూల ప్రాంతాలు మరియు చాలా వెనుకబడిన ప్రాంతాల వారికి ఏది చెప్పినా విన్పించుకోరు, ఊరంతా అదే విశ్వాసంంతో ఉంటారు. ఎవరో ఏదో చేస్తున్నారని, వారికి మంత్రాలు వచ్చని, వారిని శిక్షించాలనే అపోహలోనే ఉంటారు. ఇది జరిగిన గ్రామానికి పోలీసులు వెళ్లినప్పుడు నేరస్థులైనవారు తామే చేశామని ముందుకు వచ్చారు. గ్రామానికి, సమాజానికి చెడు చేస్తున్నందువల్ల తామే శిక్షించామని వారన్నారంటే వారు ఏ విధంగా మూఢనమ్మకాల్లో మునిగి ఉన్నారో తెలుస్తోంది.

అందు వలననే వారిని చైతన్య పరచటం మన తక్షణ కర్తవ్యంగా తీసుకోవాలి. ఇందు కొరకు ప్రభుత్వమే కాకుండా స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలి. డిస్ట్రిక్ అడ్మినిస్ట్రేషన్‌ను కూడా తప్పని సరిగా చర్యలు తీసుకోమని చెబుతాము. రేషన్‌ను గ్రామానికి నిలిపి వేశారని చెప్పారు. అటువంటిది ఏమీ లేదు. రేషన్ షాప్ డీలర్ కూడా ఇందులో అరెస్ట్ అయ్యాడు. కాబట్టి ప్రక్క గ్రామంలో ఉండే డీలర్ నుండి రేషన్ తీసుకోమని చెబుతున్నాము. అమాయకులైన వారు ఎవరైనా ఈ కేసులలో ఇరుక్కుని ఉంటే తగిన విచారణ జరిపించి వారి పేర్లు తొలగిస్తామని తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

గౌరవ సభ్యులు తెలియచేసినట్లు పూర్తిగా గ్రామాన్ని శిక్షించటం సరైనది కాదు. అటువంటిది ఏమైనా జరిగితే ఆ విధంగా చేయకుండా ఉండటానికి నేను చర్యలు తీసుకుంటాను. రేషన్ అక్కడ ఇవ్వటం లేదని గౌరవ సభ్యులు చెప్పారు. నాకు ఇచ్చిన సమాచారం ప్రకారం రేషన్‌ను ప్రక్క గ్రామంలోని డీలర్‌కు ఎటాచ్ చేశారు. ఆ విధంగా చేయక పోయినట్లయితే ఇమ్మీడియెట్‌గా చేయమని చెబుతాము. ఎలక్ట్రిసిటి ఆపేయటం సరైనది కాదు, ఆ విధంగా చేయకూడదు. వెయ్యి మంది వరకు జనాభా ఉన్న ఆ గ్రామంలో సుమారు 64 మంది ఇన్‌వాల్వ్ అయితే మొత్తంగా గ్రామాన్ని పనిష్ చేయటం సరైనది కాదు. ఈ విషయంలో తప్పుని సరిగా చర్య తీసుకోవటం జరుగుతుంది. మంత్రాలు, తంత్రాలు చేస్తామని చెప్పి కొంత మంది బహిరంగంగా చెప్పుకుంటున్నారు. వాళ్లను కంట్రోల్ చేయటం కోసం ఒక యాక్ట్ ఉన్నది. "Drugs and Magic Remedies Act, 1954" అనే యాక్ట్‌ను ఉపయోగించి వారిపై యాక్షన్ తీసుకునేట్లు చేస్తామని చెబుతున్నాను.

గౌరవ సభ్యులు రామకృష్ణారెడ్డిగారు, రాజయ్యగారు మాట్లాడుతూ, వీటిని అరికట్టడానికి ఒక ప్రత్యేక చట్టం తీసుకరావాలని అన్నారు. ఈ రోజు డ్రగ్ మరియు మ్యాజిక్ రెమిడీస్ యాక్ట్ ఒకటి ఉంది, ఆ యాక్ట్‌లో, ఎక్జిస్టింగ్ యాక్ట్స్‌లో కొన్ని సెక్షన్స్ ఉన్నాయి, వాటి ప్రకారం చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంది. మంత్రాలు, తంత్రాలు చేసే వారి మీద ఎటువంటి చర్యలు తీసుకుంటారని అడిగారు. ఈ ప్రాక్టీసు చేస్తున్న వాళ్లను ఈ సెక్షన్స్ కిందకు తీసుక రావడం జరుగుతుంది. ప్రజల్లో అవేర్‌నెస్ తీసుకరావడానికి ప్రోగ్రాం పెట్టాలి గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, ఏ వైద్యశాస్త్రంలో కూడా ఈ మంత్రాలు, తంత్రాలు లేవు. గ్రామీణ ప్రాంతాల్లో మెడికల్ ఫెసిలిటీస్ పెంచవలసిన అవసరం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో కొంత మంది ఏదో వారికి తోచిన విధంగా భూతవైద్యమని, మంత్రాలు, తంత్రాలు చేయడం, వ్యాధి నయం అయితే వారికి పలుకుబడి రావడం, అయితే ఇటు వంటి సంఘటనలు జరిగినపుడు జనం అంతా వీరిని అనుమానించడం జరుగుతోంది. ప్రజల్లో అవేర్‌నెస్ తీసుకరావడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలియజేసుకుంటున్నాను.

**17 ఫిబ్రవరి, 2001**

## అంశం: ప్రకాశం మరియు కడప జిల్లాలలోని కొన్ని గ్రామలలో రాజకీయ కార్యకర్తలపై దౌర్జన్యాలను గురించి

మేడమ్, నిన్న ప్రస్తావించారు. చాలా గొడవ చేశారు. చాలా విషయాలు ప్రస్తావించారు. ఎలక్షన్స్ విషయం కనుక ప్రస్తావించరాదని తమరు నిన్న రూలింగ్ ఇచ్చారు. దానికి కట్టుబడి ఉండాలని మీరు రూలింగ్ ఇచ్చారు. ఆ విధంగానే ఉన్నారు. ఎటొచ్చీ నాకు అవస్థ వచ్చింది. ఉదయం వారికి ఏం మాట్లాడాలో తెలియక జనరల్‌గా కొంత ఇన్ఫర్మేషన్ ఇచ్చారు. దానిమీద రాత్రంతా మా అధికారులు, మేము కూర్చుంటే రాత్రి గం.2 అయింది. మొత్తం వెతగ్గా, చివరకు

రెండు కేసులు మాత్రం దొరికాయి. 15 రోజులుగా సమస్యలే లేవు. వారికీ తెలుసు. ఎలక్షన్స్ జరుగుతున్నాయి కనుక కొంత ప్రస్తావన తెచ్చి, ఈ శాసనసభ ద్వారా చెబితే ప్రచారం వస్తుందని, ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రచారం చేసుకోవచ్చని ప్రయత్నం చేశారు.

మేడమ్, మీ ఛేంబర్‌లో అందరం కూర్చున్నాము. ఎలక్షన్స్ విషయం ప్రస్తావించరాదని అన్నారు. 304 క్రింద లా అండ్ ఆర్డర్‌కు సంబంధించి ఏవయినా, ఎలక్షన్స్ ప్రస్తావన లేకుండా చెప్పమని మీరు చెప్పారు. ఆ విధంగా వారు కూడా ఇచ్చారు. కానీ వారికి సమయం లేకనో, ప్రిపరేషన్ లేకనో, అందుబాటులో గల రెండు పేర్లు ఒప్పుకున్నారు కనుక ఇచ్చారు. దాని మీద అవస్థపడి సమాచారం తెప్పించాను. 15 రోజులుగా చాలా భయానక పరిస్థితి ఉందని, తమవర్కర్స్ మీద అట్రాసిటీస్ జరుగుతున్నాయని అన్నారు. అందులో ముఖ్యంగా వీకర్ సెక్షన్ మీద అని ఇచ్చారు.

ఖమ్మం శాసనసభనియోజకవర్గంలోని బెస్తవారి పేటగ్రామంలో 30.12.2000 తేదీన ఒక కేసు నమోదు అయింది. వాస్తవాలు ఉంటే కదా. మీరు నేను చెప్పేది వినండి. కొనేపల్లి గ్రామం సర్వే నెం. 605, 607, 609, 610లలో 24 ఎకరాల వ్యవసాయ భూమిని షెడ్యూలు కులాలవారికి కేటాయించడం జరిగింది. వారు ఆ ల్యాండ్‌ను చేసుకుంటున్న సందర్భంలో కొంతమంది ఆ ల్యాండును అన్యాయంగా ఆక్రమించుకోవడానికి కుట్రపన్నారు అని చెప్పి, వారిపైన కేసు నమోదు చేయడం జరిగింది. వారిపైన దౌర్జన్యం చేయడంతో అట్రాసిటీస్‌యాక్ట్ క్రింద కేసు నమోదు చేశాము. కేసు రిజిస్టర్ అయింది. కేసు దర్యాప్తు జరుగుతున్నది.

రెండవది - కడప జిల్లా, టి. సుండుపల్లి మండలం, గొల్లపల్లి శివారు గంగన్నగారిపల్లి గ్రామంలో 1.1.2001 తేదీన రామకృష్ణ నాయుడు, వెంకటరమణ నాయుడు అనే ఇద్దరు వ్యక్తులు బుక్కెబాబు నాయక్‌కు చెందిన భూములలోనికి దౌర్జన్యంగా ప్రవేశించి ఆ ల్యాండ్‌లో దారి కోసం అనిచెప్పి దౌర్జన్యంగా రోడ్డు వేసుకుని బండ్లబాట తయారు చేసుకున్నారు. వారిపైన ఫిర్యాదు రావడంతో వారిపైన కేసు కూడా నమోదుచేశాము. ఆ విధంగా కేసు అట్రాసిటీస్ యాక్ట్ క్రింద చేయడం జరిగింది. ఈ యొక్క రాజకీయాలకు సంబంధంలేదని తేలింది. అక్కడ ఉన్న గ్రామ తగాదాలు, భూమి కేసులకు సంబంధించిన కేసులు అని తెలియజేశారు. ఆ విధంగా వారిపైన కేసులు నమోదు చేయడం జరిగింది. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అదే విధంగా మిగతా గౌరవ శాసనసభ్యులు కడపజిల్లా, ప్రకాశంజిల్లాకు సంబంధించిన కొన్ని కేసుల గురించి ప్రస్తావనకు తెచ్చారు. దానిలో ప్రధానంగా పులివెందులకు చెందిన శ్రీ విశ్వ ప్రసాదరెడ్డిని, పులివెందులపట్నం, ఎస్.బి.ఐ. కాలనీలో 9.5.99 తేదీ సాయంత్రం సుమారు 4.45 నిముషాలకు నిందితుడు అయిన వెంకట్రామరెడ్డి, మరో ముగ్గురు హతమార్చారు. వారిని అందరినీ అరెస్టు చేసి రిమాండుకు పంపించారు. 8.1.2001 తేదీన రాత్రి సుమారు 8.45 ని మిషాలకు హిమకుంట్ల క్రాస్‌రోడ్ వద్ద నిందితుడు, సింహాద్రిపురం గ్రామానికి చెందిన మూలె వాసుదేవరెడ్డి, మరో ఐదుగురు హిమకుంట్ల గ్రామానికి చెందిన శ్రీ పోరెడ్డి ప్రభాకరరెడ్డిపైన నాటుబాంబు వంటి మారణాయుధాలతో దాడి జరిపి గాయపరచినట్లు తెలిసింది. అది కూడా కేసు రిజిస్టరు చేశారు. వారిని కూడా అరెస్టు చేసి రిమాండుకు పంపడం జరిగింది. ఈ కేసులో ఛార్జ్‌షీట్ చేయడం ఫైల్

జరిగింది. ప్రకాశం జిల్లా, మార్కాపురం మండలం, కొలభీమునిపాడు గ్రామంలో ఒక హత్య కేసు జరిగినట్లు తెలిసింది. చినకాశిరెడ్డి కుమారుడు అంబటిపిచ్చిరెడ్డి, ఆయనసోదరుడు రామిరెడ్డి 23-12-2000 తేదీ అర్థరాత్రి అదే గ్రామానికి చెందిన 26 సంవత్సరాల తెలుగు యువత కార్యకర్త అయిన వెంకటరెడ్డి కుమారుడు వెన్నమోహనరెడ్డిపై గొడ్డళ్లతో దాడి చేసి వారిపైన హత్యా యత్నం జరిగింది. వారిని కూడా అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగింది. వారు బెయిలు తెచ్చుకున్నారు. ఇది కూడా గ్రామంలోని రాజకీయ వైషమ్యాల వల్లే జరిగింది. ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబరేటరీ రిపోర్టు రావలసి ఉంది. రిపోర్టు రాగానే ఫర్దర్ ఇన్వెస్టిగేషన్ జరుగుతుంది. అదే విధంగా స్పెసిఫిక్‌గా ఏదైతే గౌరవ శాసనసభ్యులు ఉభయ పార్టీలకు సంబంధించి చెప్పారో అవి రొటీన్‌లో జరుగుతున్నవాటిపైన కొన్ని కేసులు వారు ప్రస్తావన చేశారు. I donot think there is any political rivalry. ఇందులో పొలిటికల్ ఇంటెన్షన్‌కాని మరేమీ కాని పెద్దగా ఉన్నట్లు లేదని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఏదయినా సరే పొలిటికల్‌గా ఉంటే అనేక వేదికలు ఉన్నాయి. వారు ఆ వేదికలపైన మాట్లాడుకోవచ్చు. అంతే కాని అనవసరం అయిన విషయాలకు సభా సమయం వృథా చేసుకుని దీనిపైన ఇంత చేయడం కొంత బాధగా ఉంది. ఇంకా ఏదైనా ఉంటే అడిగితే తప్పనిసరిగా సమాధానం చెబుతాను.

మేడమ్, ఇప్పుడు మేము ఇచ్చిన ఇన్‌ఫర్మేషన్ మళ్లీ వారు చెబుతున్నారు. కొత్తగా ఏమీ చెప్పడం లేదు. డిమాండ్ వచ్చినప్పుడు మాట్లాడమనండి. అందులో చర్చించుకుందాము. సభ్యుల వద్ద కొత్తగా ఇన్‌ఫర్మేషన్ ఏమీ లేదు. నేను ఇచ్చినదే మళ్లీ చదువుతున్నారు. నాగేందర్‌గారు మాత్రం బాగా చేయమని అన్నారు. డిమాండ్ వస్తుంది. అందులో చర్చించుకుని సూచనలు ఇస్తే దానికి సమాధానం చెబుతాను.

**ఎలక్షన్స్‌కు సంబంధించిన అంశాలను శాసనసభలో ప్రస్తావన చేయరాదని తమరు రూలింగ్ యిచ్చారు. ఎలక్షన్స్‌కు సంబంధించి ఎలక్షన్ కమిషన్ ఉన్నది.**

మేడమ్ స్పీకర్, తమరు కూడా చూస్తున్నారు. నిన్న కూడా వారు ఎలా ప్రవర్తించారనేది తమరు చూశారు. ఏదో ఒక రకంగా శాసన సభను రాజకీయ వేదికగా చేసుకొని, రాబోయే బై ఎలక్షన్స్‌పైన ప్రభావం చూపే విధంగా యిక్కడ శాసనసభను ప్రచారానికి వాడుకోవడం కోసం నిన్నటి నుండి వారు ప్రయత్నం చేయాడాన్ని తాము కూడా గమనిస్తున్నారు. తదుపరి తాము రూల్స్ కోట్ చేసి రూలింగ్ కూడా యిచ్చారు. ఎలక్షన్స్‌కు సంబంధించిన అంశాలను శాసనసభలో ప్రస్తావన చేయరాదని తమరు రూలింగ్ యిచ్చారు. ఎలక్షన్స్‌కు సంబంధించి ఎలక్షన్ కమిషన్ ఉన్నది. కాంగ్రెస్ పార్టీ వారికి వారి సమస్యలు వారికున్నాయి. అదే రకంగా మాపార్టీ సమస్యలు మాకున్నాయి.

మేము కూడా మా సమస్యలను ఎలక్షన్ కమీషన్‌కు చెప్పుకున్నాము. తమరు రూలింగ్ యిచ్చారు. మేము ఎక్కడా తమ రూలింగ్‌ను అధిగమించే ప్రయత్నం చేయలేదు. వారికి ఏ సబ్జెక్టు లేక 304 క్రింద రూలింగ్ యిచ్చి, ఆ రెండు గ్రామాలలో గత 15 రోజుల్లో ఫలానా రకంగా జరిగిందంటూ యాగీ చేస్తున్నారు. అక్కడ ఏమి జరిగిందనేది కేసు నంబర్‌తో సహా యిచ్చాను.

అసలు విషయం పక్కకు పెట్టి 304 నిబంధన క్రింద యిచ్చిన నోటీసుతో సంబంధంలేని అంశాలను ప్రస్తావనకు తెచ్చి ప్రభుత్వంపై లేనిపోని ఎలిగేషన్స్ పెట్టి ప్రచారం కోసం వాకౌట్ చేస్తున్నారు తప్ప మరొకటికాదని తమ ద్వారా మనవి చేస్తున్నాను. శాసనసభను రాజకీయాలకు, వారి పార్టీ ప్రోగ్రామ్స్‌కు, ప్రచారానికి వేదికకాకుండా తమరు చూస్తారని ఆశిస్తున్నాను.

**23 ఫిబ్రవరి, 2001**

## అంశం: నల్గొండజిల్లాలోని సంస్థానారాయణపురం కార్లగడ్డ తండాకు చెందిన గిరిజన మహిళపై సి.ఆర్.పి.ఎఫ్. జవాన్లు జరిపిన అత్యాచారం గురించి

అధ్యక్షా, ఈ రోజు శాసనసభలో పార్టీలకు అతీతంగా ఈ సంఘటనపై సభ్యులు తమ అభిప్రాయాలను ఒకే విధంగా వ్యక్తం చేశారు. ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన. అతి తీవ్రమైన సంఘటనగా నేను తెలియజేస్తున్నాను. పోలీసులు ప్రజల యొక్క మానప్రాణాలను కాపాడవలసినవారు. అటువంటి వ్యవస్థలో వారే ఈ విధంగాచేయడం, ఆ వ్యవస్థకే పెద్ద మచ్చగా తెలియజేస్తున్నాను.

ఇది రాజకీయం చేయడానికో, ఎవరినో ఒకరిని, ఒక గౌరవసభ్యున్ని కాపాడేందుకు ఒత్తిడి తెస్తున్నారని గౌరవసభ్యులు కొందరు మాట్లాడటం చాలా బాధాకరమైన విషయం. ఇటువంటి చర్యకు బాధ్యులైనవారు ఎవరైనా సరే, ఏ రాజకీయ నాయకుడైనా సరే తప్పు చేసిన వ్యక్తి అయితే వారిని తప్పక శిక్షంచడం జరుగుతుంది.

వారు ఎవరు అన్న పేరు మెన్షన్ చేయలేదు. మనం విమర్శలు చేయడంలో తప్పులేదు. కానీ ఈ లాంటి సంఘటన జరిగినప్పుడు, మనం ఏమి చేస్తే బాగుంటుందో చూడాలి తప్ప, వారిని తప్పించడానికి తప్పుత్రోవ పట్టిస్తున్నారనడం మంచిది కాదు. అది బాధగా ఉంటుంది. ఈ సంఘటన యొక్క వివరాలను చూసినట్లయితే, 23 సంవత్సరాల వయసు గల గిరిజన మహిళ, పొర్లగడ్డ తాండాకు సంబంధించిన వ్యక్తి. ఆమె నారాయణపురం మండలంలో పోలీసుస్టేషనులో తనకు అన్యాయం జరిగినట్లుగా ఫిర్యాదు చేశారు. ఆమె ఆ పోలీసు స్టేషనులో 20వ తారీకు మ. 3.15 నిమిషములకు ఫిర్యాదు చేశారు. అందులో వారిచ్చిన స్టేట్‌మెంట్‌లో, తాను 16వ తారీఖున, 6 సంవత్సరాల వయసుగల తన మేనకోడలితో ఒక జీపులో వెళుతున్నది, చౌటుప్పల్ ప్రాంతంలో వెళుతున్న సందర్భంలో పోలీసులు అక్కడ చెకింగ్ చేస్తున్నారనీ, వారు ఈ జీపును కూడా ఆపారనీ, ఆపిన తరువాత అందులో దొంగసారాయి ఉందన్న నెపంతో, జీపులోని వారిని దించి ప్రక్కన కూర్చో బెట్టారని చెప్పడం జరిగింది.

ఆ తరువాత ప్రక్కన ఉన్న కమ్యూనిటీ హాలులోకి తీసుకుపోయి తనపైన అత్యాచారం చేశారని తెలపడం జరిగింది. సంఘటన 16వ తేదీన జరిగినప్పటికీ, తండాకు చేరిన ఆమె రెండు మూడు రోజుల వరకు ఈ సంఘటనను గూర్చి ఎవరికీ తెలుప లేకపోయారు. సహజంగా మహిళలు

అత్యాచారం తమపైన జరిగినట్లు చెప్పుకుంటే సంఘంలో కలిగే మార్పులను తట్టుకోవడం అత్యంత బాధాకరం. ఈ విషయం అందరికీ తెలిసిందే. అయితే ఆమె భర్త 19వ తారీఖున ఇంటికి రావడం జరిగింది. అతను వచ్చిన తరువాత పోలీసు స్టేషనుకు వెళ్లి 20వ తారీఖున ఫిర్యాదు చేశారని తెలియజేస్తున్నాను. 20వ తారీఖున మ. 3.15 ని మిషాలకు కంప్లైంటు రావడం జరిగింది. ఆరోజు సాయంత్రం ఎస్.పి. నోటీసుకు రాగానే స్వయంగా ఆ తాండాకు వెళ్లడం జరిగిందని తెలియజేస్తున్నాను. అలాగే ఎస్.పి. గారు తాండాలో 3 గంటలపాటు సంఘటనకు సంబంధించిన వివరాలను కనుక్కోవడం జరిగింది. 21వ తారీఖున డి.ఐ.జి. గారు కూడా అక్కడికి వెళ్లారు. పేపరులో చూడగనే నేనువారితో మాట్లాడాను. వెంటనే ఎస్.పి.తో కూడా మాట్లాడాను. వారు పర్సనల్‌గా అక్కడికి వెళ్లడం జరిగిందాని కూడా ప్రశ్నించాను. వారు వెళ్లానన్నారు. కంప్లైంటు గూర్చిన ఎవిడెన్స్‌ను అక్కడి వారి దగ్గర తీసుకున్నారాని కూడా అడిగాను. వారు ఎవిడెన్స్ కలెక్ట్ చేశామని చెప్పారు.

అక్కడ గుడ్డలు దొరకడం జరిగిందనీ, వాటిని ప్యాక్ చేసి తెచ్చి, వెంటనే డి.ఎన్.ఏ. టెస్టుకు పంపడం జరిగిందన్నారు. సి.సి.ఎమ్.బి.కి దానిని పంపించారని కూడా తెలియజేస్తున్నాను. డి.ఐ.జి. కూడా అక్కడికి వెళ్లారు. ఆ విధంగా మనం శాంపిల్స్ కలెక్ట్ చేయడం జరిగింది. ఆమెను నల్గొండ హాస్పటల్‌కు మార్చడం జరిగింది. 21వ తారీఖున అక్కడికి ఎమ్.పి.

మినిష్టరుగారలు కూడా వెళ్లడం జరిగింది. నేను'ఇంద్రజిత్ గుప్తా' గారి దహన సంస్కారానికి 'కలకత్తా' వెళ్లాను. అందువలన పర్సనల్‌గా అక్కడికి వెళ్లలేకపోయాను. ఎమ్.పి.గారు, మినిస్టరుగారు అక్కడికి వెళ్లడం జరిగిందని మీ ద్వారా మరోసారి తెలియజేస్తున్నాను. ఎందుకంటే ఈనాడు మనకు ఉన్న టెక్నాలజీ ప్రకారం డి.ఎన్.ఏ.టెస్టులో ఖచ్చితంగా నిందితులు ఎవరన్నది తెలుస్తుంది. ఆ సందర్భంలో ఎస్.ఐ. దగ్గర నుంచీ కానిస్టేబుల్స్ వరకు అక్కడ ఉన్న వారందరి బ్లడ్‌శాంపిల్స్ తీసుకుని, టెస్ట్‌కు పంపించడం జరిగింది. రెండు, మూడు రోజులలో రిపోర్టు వస్తుంది. నిందితులెవరినీ వదిలే ప్రసక్తిలేదు. వారిని అరెస్టు చేయడమేగాక, ప్రాసిక్యూట్ చేసి, ఖచ్చితంగా హైయ్యేస్ట్ పనిష్మెంట్ యిప్పించడం జరుగుతుంది. ఇది ఏదో ఆషామాషీగా తీసివేసే సమస్య కాదు. ఎవరినీ వదిలే ప్రసక్తి లేదని తెలియజేస్తున్నాను.

ఏదో రాజకీయంగా మాట్లాడటం కాదు. I am not going to leave anybody అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ కేసుకు సంబంధించి రెడ్యానాయక్‌గారు చాలా బాగా మాట్లాడానని, ఏదో రాజకీయంగా మాట్లాడానని అనుకోవడం కాదు. నేను ఈ విషయమై ఖచ్చితంగా, పర్సనల్‌గా మానిటర్ చేస్తున్నాను. ఈ శాసనసభలోనే మీకు తెలియచెపుతాను. ఈ సభ ముగియక ముందే మీకు రిపోర్టులు తెప్పించి, ఏమి యాక్షను తీసుకున్నామో తెలియజేస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మీరు సజషన్స్ యివ్వండి. నిజంగా ఇలాంటి సందర్భంలో, ఇలా మహిళలు అత్యాచారానికి గురయినప్పుడు సమాజంలో చాలా యిబ్బందులను ఎదుర్కోవలసివస్తుంది. ఆ విషయం మనందరికి తెలుసు. కనుక వారికి ఎక్స్‌గ్రేషియా యివ్వాలని, హౌస్‌సైట్ యివ్వాలని తెలియజేస్తున్నాను.

అదే విధంగా ఇల్లుకట్టి ఇవ్వడం. అమ్మాయి తన యొక్క కూతురికి పూర్తిగా ఎడ్యుకేషన్ చెప్పించడం. నేను జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఆ ప్రాంతంలో ప్రభుత్వ భూమి ఏమైనా ఉంటే ల్యాండ్ ఇవ్వడానికి ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన. అందరికి, సమాజానికి ఒక మచ్చ తెచ్చే సంఘటన కనుక ఎట్టి పరిస్థితులలోను వదిలి పెట్టమని చెప్పి మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు ఇంతకు ముందు చెప్పిన అంశాలే రిపీట్ చేశారు. దోషులను అరెస్ట్ చేయడం, వారిపై ఇమ్మీడియెట్‌గా కేసులు బుక్ చేయటం వంటివి ప్రస్తావించారు. ఎస్.సి., ఎస్.టి.యాక్టు క్రింద కేసు వెంటనే బుక్ చేయటం జరిగింది. విప్‌గారు అభిప్రాయపడినట్లు ఈ కేసులో ఎవిడెన్స్ తారుమారయ్యే సమస్యలు వస్తాయనే ఉద్దేశ్యంతోనే డి.ఎన్.ఎ.రిపోర్ట్ కొరకు పంపటం జరిగింది. ఈ రిపోర్ట్ వచ్చినట్లయితే దోషులు ఎట్టిపరిస్థితుల్లో తప్పించుకోవటానికి వీల్లేదు. సీనియర్ ఆఫీసర్స్‌ను మానిటర్ చేయమని చెప్పాము. రిపోర్ట్ తొందరలోనే వస్తుంది. అది రాగానే వారిని ఇమ్మీడియెట్‌గా అరెస్ట్ చేసి డిస్మిస్ చేయటం జరుగుతుంది. వారు సి.ఆర్.పి. జవాన్లు కాబట్టి వారిపై అధికారులకు ఇంటిమేషన్ ఇచ్చాము. ఖచ్చితంగా ఈ నేరానికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టి హయ్యస్ట్ పనిష్‌మెంట్ ఇవ్వటం జరుగుతుంది. అదేవిధంగా ఎక్స్‌గ్రేషియా గురించి, ల్యాండ్ ఇచ్చే విషయం గురించి కూడా గౌరవసభ్యులు చెప్పటం జరిగింది.

అదే తండాలో వారు నివసించటం కూడా ఇబ్బందిగా ఉంటుంది కాబట్టి వేరే తండాలకు వారు వెళ్లినట్లయితే సహాయం చేయాలని చెప్పారు. వారి అనుమతి తీసుకుని వేరే తండాకు వారు వెళతామన్నట్లయితే అందుకు అవసరమైన సహాయం చేస్తామని తెలియచేస్తున్నాను. వారికి జీవనాధారం కూడా కల్పించటానికి కొంతవరకు ప్రయత్నం చేస్తాము. లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇస్తాము. వారి పిల్లలకు అన్ని విధాలా చదువు చెప్పిస్తాము. గౌరవ సభ్యులకు మరొకమారు విన్నవించేదే మంటే మూడు, నాలుగు రోజుల్లో డి.ఎన్.ఎ. రిపోర్ట్ వస్తుంది. రిపోర్ట్ రాగానే దోషులెవరో తేలుతుంది. ఎందుకంటే అక్కడ 14 మంది ఉన్నారు. నలుగురు, అయిదుగురు మాత్రమే ఈ ఘాతుకానికి పాల్పడినట్లు అనుకుంటున్నాము. వారెవరో ఈ రిపోర్ట్ రాకుండా గుర్తించటం సాధ్యం కాదు.

డిఫరెంట్ డిఫరెంట్ వర్షన్స్ ఇక్కడ వినిపిస్తున్నాయి, కన్‌ఫ్యూజన్ వస్తున్నది. అయిదుగురు మాత్రమే అక్కడ ఉండి ఉన్నట్లయితే మీతో చెప్పించుకునేదాకా చూడాల్సిన అవసరం లేదు. డి.ఎన్.ఎ. రిపోర్ట్ రాగానే ఆ పర్సన్స్ ఎవరనేది ఖచ్చితంగా తేలిపోతుందని వేచి ఉన్నాము తప్ప, తెలిసిన తరువాత ఇంత జరిగిన తరువాత వారిని అరెస్ట్ చేయకుండా, వారిపై యాక్షన్ తీసుకోకుండా ఎట్లా ఊరుకుంటామనేది గౌరవసభ్యులు కొంచెం ఆలోచించాలి. రెండు, మూడు రోజులో ఎవరెవరు ఇందులో ఇన్‌వాల్వ్ అయ్యారనేది తేలుతుంది. సైంటిఫికల్‌గా ఎనాలిసిస్ జరుగుతుంది కాబట్టి ఎవరు నేరం చేశారో స్పష్టంగా బయటకు వస్తుంది. వెంటనే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని, క్రిమినల్ కేసుపెట్టి హయ్యస్ట్ పనిష్‌మెంట్ ఇస్తామని తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ సభ్యులకు నేను ఇంతకు ముందే చెప్పాను. విక్టిమ్‌ను ఇమ్మీడియట్‌గా

నిమ్స్‌కు షిఫ్ట్ చేయడం జరిగింది. మెడికల్ కేర్ తీసుకోవడం జరుగుతున్నది. ల్యాండ్ గురించి చెప్పారు గవర్నమెంటు ల్యాండ్ అవైలబుల్‌గా ఉంటే ఇవ్వమని లేకపోతే ల్యాండ్ పర్చేజ్ చేసే అవకాశం గురించి పరిశీలించమని కలెక్టర్‌గారికి చెప్పడం జరుగుతుంది. 14 మంది ఉన్నారని చెప్పారు. అందులో ఒక జవాను భార్యకు ఆరోగ్యం బాగాలేదని సెలవు పెట్టి వెళ్లి అప్పుడే డ్యూటీలో జాయిన్ అయినట్లు తెలుస్తున్నది. ఆ 14 మందిలో ఎవరు చేశారో బాధితురాలు చెప్పలేకపోతున్నది. మీరు ఇవన్నీ అర్థం చేసుకోండి. మూడు, నాలుగు రోజుల్లో డి.ఎన్.ఎ. రిపోర్టు రాగానే దోషులెవరన్నది ఖచ్చితంగా తెలుస్తుంది. అప్పుడు ప్రాసిక్యూషన్ స్టార్ట్ చేస్తాము. దోషులెవరైనప్పటికీ కఠినంగా శిక్షించడం జరుగుతుంది. వారిని వెనకేసుకొచ్చే ప్రసక్తిలేదు. అలాంటి వారిని వెనకే సుకొచ్చే దౌర్భాగ్యం ఈ పభుత్వానికి పట్టలేదు. Let us just wait for three to four days We are very firm about it. సాక్ష్యధారాలు కట్టుదిట్టంగా ఉండాలని, ప్రాసిక్యూషన్ బలంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది అంతే తప్ప ఇందులో కేసును పక్కదారి పట్టించడమో మరేదో చేయడమో జరగడం లేదు.

ఏదైనా పొరపాటు జరిగితే ప్రాసిక్యూషన్ టైమ్‌లో దోషులు ఎస్కేప్ అయ్యే అవకాశం లేకుండా ఐ.పి.సి. ప్రొసీజర్ ప్రకారం కేసును తయారు చెయ్యవలసిన అవసరముంది. ఇమ్మీడియట్‌గా కేసును టేకప్ చేయడం వలన ఏదైనా పొరపాటు జరిగే అవకాశముంది. అందువల్ల రెండు మూడు రోజులు ఆలస్యమైనా కేసు పక్కాగా ఉంటుందనే ఉద్దేశంతో డి.ఎన్.ఎ. రిపోర్టు కోసం వెయిట్ చేస్తున్నాము. ఒక డి.ఐ.జి. ఈ కేసును స్వయంగా మానిటర్ చేస్తున్నారు. ఆమె దోషులను ఐడెంటిఫై చేయలేకపోతున్నది. పైగా డిఫరెంట్ కాంట్రడిక్షన్స్ ఉన్నాయి. తాండాలో కూడా డిఫరెంట్ కాంట్రడిక్షన్స్ ఉన్నాయి. చాలా జాగ్రత్తగా ఈ కేసును డీల్ చేయవలసి ఉంటుంది. మూడు, నాలుగు రోజులు ఆగినందువల్ల అసలు దోషులెవరో తేలుతుంది. ఎలాగూ శాసనసభ సమావేశాలు జరుగుతున్నాయి కాబట్టి ఆ విషయం సభ దృష్టికి కూడా తీసుకురావచ్చు.

అధ్యక్షా, ఇంత క్లియర్‌గా చెప్పినప్పటికీ వినకపోతే ఏమిచేయాలి? మీకు, వాళ్లకూ ఏవైనా వేరే కారణాలుంటేనే నేమీ చెప్పజాలను కాని ఇంతకంటే నేమీ చెప్పలేను. అటువంటి ఘోరమైన తప్పిదం చేసిన వారిని రక్షించవలసిన దౌర్భాగ్యం మాకు పట్టలేదు. ఎస్.ఐ గారి నాయకత్వంలో గల సి.ఆర్.పి.ఎఫ్.వారు, సివిల్ కానిస్టేబుల్స్ తప్ప సి.ఐ. లేనే లేరు. వారివద్ద సమాచారం ఉంటే ఇవ్వమనండి. అక్కడ గల ఎస్.ఐ. మిగతా వారు అందరూ కూడా ఐదుగురు వ్యక్తులు ఆ సంఘటనతో సంబంధంగల వారు ఉన్నారని చెబుతున్నారు. వారిని వెంటనే ఐడింటిఫై చేసి ఉంటే ఈపాటికే వారిని అరెస్టూ చేసి ఉండేవారము. ఐడింటిఫికేషన్ కోసం ప్రయత్నం చేస్తే, ఆ అమ్మాయిని ఒక కానిస్టేబుల్ అత్యాచారం చేసిన వారిలో ఉన్నట్లు గుర్తించింది. తీరా కనుక్కుంటే, ఆ కానిస్టేబుల్ లేరు, పోలీస్‌స్టేషన్‌లో సెంట్రీ డ్యూటీలో ఉన్నారని తెలిసింది. ఈ విధంగా కన్ఫ్యూజన్ ఉంది.

రెడ్యానాయక్, నువ్వేమో మా అధికారితో పాటు నిన్ను పంపుతాను. వారిని కాపాడడానికి ప్రయత్నం చేస్తున్నట్లు అంటున్నారు. ఇంత దుర్మార్గం చేసిన వారిని మనిషి అనేవాడు ఎవరయినా

కాపాడడానికి ప్రయత్నం చేస్తారా? మీకు ఎస్.ఐ.తో వేరే ప్రాబ్లమ్స్ ఉంటే, అవి కూడా ఇక్కడ సెటిల్ చేసుకుంటామంటే ఎట్లా? అక్కడ గల ఎస్.ఐ, మిగతా కానిస్టేబుల్స్ అంతా వెహికిల్స్ చెకింగ్‌లో ఉన్నారు. ఒక వెహికిల్‌ను చెకప్ చేశారు. అంతకు ముందు ఒక మహిళ, ముసలామెను సారాయి ఉందని ప్రక్కన కూర్చోబెట్టారు. ఆమెతో పాటు ఒక పిల్లవాడు కూడా ఉన్నాడు. ఈలోగా వీరు వచ్చారు. ఎస్.ఐ.చెట్టు వద్ద ఉన్నాడు. వీరివద్ద సారాయి బాటిల్స్ ఉన్నాయని కూర్చోబెట్టారు. ఈలోగా పిల్లవాడు వచ్చి, పేదవారం, వదిలిపెట్టండి అంటే ఎస్.ఐ. ఆ ముసలామెను వదిలి పెట్టాడు. వెళ్లి పొమ్మన్నాడు.

డబ్బు తీసుకున్నాడో, లేదో నేను ఎట్లానమ్మాలి? ఆవిధంగా జరిగింది.

అన్నిటికీ రాజకీయం చేసి మాట్లాడడం నాకు అర్థం కావడంలేదు. ఆమె వెళ్లిపోయింది. ఆ విధంగా వెళ్లిపోయిన తరువాత ఈ సంఘటన జరిగింది. వీరు కూడా వెళ్లిపోయారు. ఇది 16వ తేదీన జరిగింది. 19వ తేదీ వరకూ చెప్పలేదు. 19వ తేదీన అత్త, భర్త వస్తే చెప్పింది. 20 తేదీన 3 గంటలకు రిపోర్టు చెయ్యగానే కేసును రిజిస్టర్ చేశారు. గోవర్ధనరెడ్డిగారు అంటున్నారు. సి.ఐ, ఎస్.ఐ.కేసు రిజిస్టర్ చేసుకోలేదని. దానిమీద నేను వెరిఫై చేయిస్తాను. నోటీసు ఇచ్చినా, కేసు నమోదు చెయ్యకపోతే, డెఫినిట్‌గా చర్య తీసుకుంటాము. ఆ విధంగా పోలీస్‌స్టేషన్‌లో కేసు రిజిస్టర్ చేయడం జరిగింది.

**ఇష్యూ మీద మేము చాలా సీరియస్‌గా ఉన్నాము. వారికి పనిష్‌మెంట్ దొరకాలి. తప్పించుకునే అవకాశం ఎక్కడా ఇవ్వరాదనే కొన్ని విషయాలు నేను ఇక్కడ చెప్పడంలేదు.**

ఆ అమ్మాయిని వెంటనే హాస్పటల్‌కు పంపడం జరిగింది. ఎస్.పి.పర్సనల్‌గా తండాకు వెళ్లారు. 6గంటల నుండి రాత్రి వరకూ అక్కడే ఉన్నారు. ఎవరు కారకులు అనే దానిపై వెరిఫై చేశారు. ఆ తరువాత ఐడింటిఫికేషన్ చెయ్యాలని చెప్పారు. రాంగ్ ఐడింటిఫికేషన్ అయితే ఆ ఎస్.పి. మాత్రం ఏం చేస్తారు? ఆ కన్‌ఫ్యూజన్ ఉంది. ఆ అమ్మాయికే కన్‌ఫ్యూజన్ ఉంది. ఆ దుస్తుల మీద ఏమయినా మరక ఉన్నా, కనుక్కోవచ్చని, దుస్తులను ప్యాక్‌చెయ్యండి అని, వాటిని డి.ఎస్.ఎ. టెస్ట్‌కు పంపారు. డి.ఎస్.ఎ రిపోర్టు రెండు, మూడు రోజులలో వస్తుంది. రాగానే వెంటనే వారిమీద క్రిమినల్ యాక్షన్ తీసుకుంటాము. ఎక్స్‌గ్రేషియా గురించి చెప్పాను. రిపోర్టు ప్రకారం క్రిమినల్ యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. సస్పెన్షన్ అనేది శిక్షకాదు.

ఖచ్చితంగా క్రిమినల్ కేసులను పెట్టవలసిందే. దానికిగాను ఇక్కడ జరుగుతున్న చర్చ ప్రభావితం కారాదని కొన్ని విషయాలు నేను చెప్పదలుచుకోలేదు. అంతే కానీ మరొకటి కాదు. కొంత కన్‌ఫ్యూజన్ ఉంది. తండాలోనే ఉంది. అక్కడికి వచ్చిన విట్‌నెస్‌లలో కూడా కన్‌ఫ్యూజన్ ఉంది. అమ్మాయికి కూడా కన్‌ఫ్యూజన్ ఉంది. అవి ఇక్కడ డిస్కస్ చేస్తే, ఎవిడెన్స్ క్రింద డిఫెన్స్‌కి అవతల వారు పెట్టుకునే అవకాశం ఉంటుంది. ఇష్యూ మీద మేము చాలా సీరియస్‌గా ఉన్నాము. వారికి పనిష్‌మెంట్ దొరకాలి. తప్పించుకునే అవకాశం ఎక్కడా ఇవ్వరాదనే కొన్ని విషయాలు నేను ఇక్కడ చెప్పడంలేదు తప్ప మరొకటికాదు. హౌవుస్ జరుగుతూనే ఉంటుంది. మాకు తెలుసు.

ఏవిధంగా చర్య తీసుకుంటామో మీరే చూడండి. మేము ఎక్స్‌గ్రేషియా రూ.1 లక్ష ఇస్తామని చెప్పాము. మొదటి నుంచీ చెబుతూనే ఉన్నాము.

**(కాంగ్రెస్‌పార్టీ నుండి అంతరాయం)**

నేను చెబుతుంటేనే అందరూ మాట్లాడితే ఎట్లా? రీహ్యాబిలిటేషన్ గురించి అడిగారు. అదే ప్రాంతంలో కాకుండా, వేరేచోట, వారికి ఎక్కడ కన్వీనియెంట్‌గా ఉంటుందని అనుకుంటే అక్కడ ఏర్పాటు చేస్తాము. వారి పిల్లలకు చదువు గురించి అడిగారు. ఖచ్చితంగా ఏర్పాటు చేస్తాము. బాధ్యుల మీద కఠిన చర్యలు తీసుకుంటాము. అక్కడకు సీనియర్ అధికారులు ముగ్గురు వెళ్లారు. ఎస్.ఐ. కానిస్టేబుల్స్ వెహికిల్స్ చెకింగ్ చేస్తున్నారు. అప్పుడు జరిగిన సంఘటన. సంఘటనకు ముందే ఎక్కడివారు అక్కడికి వెళ్లిపోయారు. వెళ్లిపోయిన తరువాత ఈ సంఘటన జరిగితే, ఎస్.ఐ. ఉన్నారు అంటే ఎట్లా? అయినప్పటికీ నేను క్లియర్‌గా చెప్పాను. అందరినీ ఎగ్జామిన్ చెయ్యమని చెప్పాను. కొద్దిగా నాలెడ్జి ఉన్నా, కనీసం చెప్పగానే కేసు రిజిస్టర్ చేసుకోకపోయినా యాక్షన్ తీసుకుంటాము. దానిపై 5 నిమిషాలలో, ఇక్కడే, ఇప్పుడే తేలే సమస్యకాదు. రెండు, మూడు రోజులు ఆగితే తేలుతుంది. ల్యాప్సెస్ ఉంటే ఎవరినీ వదిలేదిలేదు.

అధ్యక్షా, జరిగిన సంఘటన వివరాలు చాలా స్పష్టంగా చెప్పాను. స్టేట్‌మెంట్ కూడా ఇచ్చాను. ఎక్కడెక్కడైతే చెకింగ్ చేశారో అక్కడ సారాయి ఉన్నదని తేలింది. సరే, అపుడు ఆ అమ్మాయిని ప్రక్కన కూర్చోమన్నారు. ట్రైబల్స్ అంతావచ్చి, ఏదో మేమూ మామూలుగా త్రాగుతూ ఉంటాం సార్ అని రిక్వెస్ట్ చేసిన తర్వాత వెళ్లిపొమ్మన్నారు. మీరు అన్నదే కరెక్టా? నేను చెప్పేది కరెక్ట్‌కాదు. ఆ విధంగా వాళ్లు వెళ్లిపొమ్మన్నారు కాబట్టి వెళ్లిపోయారు. చెకింగ్ పార్టీ కూడా అక్కడి నుంచి వెళ్లిపోయింది. తర్వాత ఈ సంఘటన వాళ్ల దృష్టికి వచ్చింది. నాకు అందిన సమాచారం ప్రకారం చెకింగ్ పార్టీ అక్కడి నుంచి వెళ్లిపోయింది. వెళ్లిపోయిన పది నిమిషాల తర్వాత ఈ సంఘటన చోటు చేసుకున్నది.

అధ్యక్షా, నేను మళ్లీ రిపీటెడ్‌గా చెబుతున్నాను. ఎక్స్‌గ్రేషియా విషయం చెప్పాను. నిందితుల మీద తప్పకుండా యాక్షన్ తీసుకుంటాం. ఈ విషయం మీ ఒక్కరికే సంబంధించినది కాదు, డిపార్టుమెంట్ పరువుకు సంబంధించిన అంశం కూడా. ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని వదలి పెట్టేది లేదు. వారు చేసిన పొరపాటును మొత్తం డిపార్టుమెంటు మీద రుద్దుకుని చెడ్డపేరు తెచ్చుకుంటూ, వీళ్లను వెనకేసుకొచ్చి కాపాడడానికి చేస్తున్న ప్రయత్నం మాత్రం కాదు. డి.ఎన్.ఏ. రిపోర్టు వస్తుంది, వాళ్లను ప్రాసిక్యూట్ చేసి శిక్షించడం జరుగుతుంది. ఎస్.ఐ. తనకున్న ఇన్‌ఫ్లుయన్స్‌తో అక్కడే ఉంటారనే అనుమానం మీకందరికీ ఉంటుంది. వాళ్లను ఇమ్మీడియేట్‌గా అక్కడి నుంచి షిఫ్ట్ చేయమని చెబుతున్నాను. Now, itself he will be shifted. ఎవరైతే తప్పు చేశారో, పొరపాటు చేశారో వాళ్లను వదలి పెట్టం. సంబంధంలేని వ్యక్తులను పనిష్ చేయడమన్నది కూడా పద్ధతికాదు. ఖచ్చితంగా రెండు రోజుల్లో రిపోర్టు వస్తుంది. ఇమ్మీడియేట్‌గా వారిమీద క్రిమినల్ చర్య తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

నేను యింతకు ముందు చాలా స్పష్టంగా చెప్పాను. ఎక్స్‌గ్రేషియా లక్ష రూపాయలు యివ్వడం

జరుగుతుంది. ఆ అమ్మాయిని, ఆమె కుటుంబ సభ్యులను అడిగి అక్కడ కాకుండా మరెక్కడయినా సెటిల్ అవుతామంటే అక్కడ వారికి ఇల్లు కట్టించడం జరుగుతుంది. గవర్నమెంట్ ల్యాండ్ ఉంటే యివ్వండని చెప్పాము. లేదా ల్యాండ్ పర్చేజ్ స్కీమ్ క్రింద అందుబాటులో ల్యాండ్ ఉంటే యిస్తామని మనవి చేస్తున్నాను. ఇది నాలుగు కోట్ల మంది మహిళలకే కాదు, అందరికీ తలవంపులు తెచ్చే సంఘటన. ఈ సంఘటనకు సంబంధించి బాధ్యులెవరినీ వొదిలి పెట్టేది లేదు. డ్యూటీలో ఉండి పొరబాటు చేస్తే వదిలి పెట్టము. యస్.ఐ.ని అక్కడ నుండి షిఫ్ట్ చేస్తాము. కాన్స్టేబుల్స్‌ను సరండర్ చేయవలసిందిగా కోరాము. ఎక్కడా యిన్‌ఫ్లూయెన్స్ చేయడానికి వీలులేదు. డి.యస్.ఏ. రిపోర్టు మూడు, నాలుగు రోజుల్లో తెప్పిస్తున్నాము. రిపోర్టు రాగానే బాధ్యులపైన క్రిమినల్ యాక్షన్, కఠిన చర్యలు తీసుకుంటాము. Severe punishment will be imposed on the guilty as they are not ordinary citizens. చట్టాన్ని పరిరక్షించవలసిన వ్యక్తులు, న్యాయం చేయవలసిన వ్యక్తులు దీనిలో యిన్‌వాల్వ్ అయినప్పుడు కఠిన శిక్ష విధించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

రాజశేఖరరెడ్డిగారు హౌస్‌లో ఉన్నారు. సభ్యులకు ఎవరికీ దీని మీద భేదాభిప్రాయం లేదు. ఇది చాలా దుర్మార్గమైన సంఘటన. అపోజిషన్ లీడర్‌గారు కానీయండి, వారి పార్టీ సభ్యులుకానీయండి వారి పార్టీ తరపున రమ్మనండి. అన్ని రాజకీయ పార్టీల వారము నా ఛాంబర్‌లో కూర్చుందాము. ఆఫీసర్స్ ఉన్నారు. వారు చెప్పిన వెర్షన్ కూడా విందాము. ఆ తరువాత కూడా సస్పెండ్ చేయమంటే చేయడానికి సిద్ధంగా వున్నాము. ఏమి జరిగిందో, ఎట్లా జరిగిందో అదంతా కొన్ని సభలో చెప్పదగినవి ఉంటాయి, కొన్ని చెప్పదగనివి ఉంటాయి. అక్కడ జరిగే ఇన్‌వెస్టిగేషన్‌లో దీని ప్రభావం పడవచ్చు. నేరస్థుడు తప్పించు కోవడానికి, దీన్ని సాధనంగా వాడుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. లీడర్ ఆఫ్‌ది అపోజిషన్ ఉన్నారు. రెడ్యానాయక్ గారు, యింకా ఎవరయినా అభ్యంతరం లేదు. అధికారులు యిక్కడే ఉన్నారు. టోటల్‌గా ఎక్స్‌ప్లెయిన్ చేస్తాము. జరిగిన సంఘటనను పూసగుచ్చినట్లు చెబుతాము. ఏమి యాక్షన్ తీసుకోమన్నా తీసుకోవడానికి సిద్ధంగా వున్నానని తెలియజేస్తున్నాను.

**24 ఫిబ్రవరి, 2001**

# ప్రభుత్వం దృష్టికి అత్యవసర విషయాలు

### అంశం: రాష్ట్రంలో రోడ్డుప్రమాదాల నివారణ గురించి

అధ్యక్షా, రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల సమస్య అత్యధికంగా పెరగడం వల్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీవ్ర ఆందోళన చెందుతున్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 1,14,058 కి.మీ రోడ్డు నెట్‌వర్క్ ఉంది. ఇందులో ప్రాథమిక రోడ్డు వ్యవస్థ 34,298 కి.మీ, సెకండరీ రోడ్డు వ్యవస్థ 1,28,622 కి.మీ. పెద్ద తరహా జిల్లా రోడ్లతో సహా ఇతర రోడ్లు 27,37,080 కి.మీ. ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో

1999 ఆఖరు వరకు నమోదైన వాహనాల సంఖ్య 33,42,492 వీటి సంఖ్య విపరీతమైన స్థాయిలో పెరుగుతూఉన్నది. 2000 సంవత్సరంలో దాదాపు 26, 052 రోడ్డు ప్రమాదాలు జరిగాయి ఈ ప్రమాదాలలో 8,338 మంది మృతి చెందారు. 33, 382 మంది గాయపడ్డారు. రోడ్డు ప్రమాదాల గురించి అనేక అధ్యయనాలను జరిపి ప్రమాదాలకు దారితీసే విధంగా ఉన్న వివిధ కారణాలను గుర్తించడమయింది. లోపాలుగల రోడ్లు, డ్రైవర్ల అజాగ్రత్త, లోపభూయిష్ట వాహనాలు, పాదచారులు, పర్యావరణ అంశాలు వంటివి ఇందులో ఉన్నాయి.

రాష్ట్రస్థాయిలో రాష్ట్ర ట్రాఫిక్ సలహా సంఘం, జిల్లాస్థాయిలో జిల్లాట్రాఫిక్ సలహా సంఘం మినహా, ప్రస్తుతం రాష్ట్రవ్యవస్థ ఏదీలేదు. ప్రతి జిల్లా కమీషనరేటు, తమ స్వంత రోడ్డు ట్రాఫిక్ నియంత్రణ యంత్రాంగాలను రూపొందించుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికే కాకుండా, ప్రమాదాలకులోనైన క్షతగాత్రుల విషయంలో సత్వరమే ప్రతిస్పందించి, భద్రతను కల్పించి, వైద్య సహాయం అందేట్టు చూడడానికి వీలుగా చర్యలను ఆరంభించింది. ఈ దిశగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్రరోడ్డు భద్రత అధారిటీని ఏర్పాటు చేసే ఒక బిల్లును తీసుకురావాలని ప్రతిపాదిస్తున్నది.

**ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి, అలాగే ప్రమాదాలకులోనైన క్షతగాత్రుల విషయంలో సత్వరమే ప్రతిస్పందించి, వైద్య సహాయం అందేట్టు చర్యలు ఆరంభించింది.**

ప్రయాణీకులకు రోడ్లపై భద్రతను కల్పించడం కోసం కట్టుదిట్టమైన సమన్వయీకరణను తీసుకురావడానికి సంబంధిత సంస్థలన్నింటి ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ రోడ్డు భద్రత అధారిటీలో ఉంటారు. ఈ పథకం క్రింద పారా వైద్య సిబ్బంది, ప్రాథమిక చికిత్స సామగ్రితో ఒక సంచార గస్తీ వాహనం ఉంటుంది. ప్రతి వాహనం రహదారులపై 100 కి.మీటర్ల వరకు గస్తీలు తిరుగుతూ ఉంటుంది అదే విధంగా, రహదారుల వెంబడి వైద్యసౌకర్యాలను గుర్తించి వాటిని ట్రామాకేర్ సెంటర్లుగా నెలకొల్పడమవుతుంది. వీటిని కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లపై ఏకీకృతంచేసి, ప్రమాదాల కేసులను నిర్వహించడానికి అనువైన సౌకర్యాలను కల్పించడమవుతుంది. కాలక్రమేణా ప్రమాదాలకు గురైన వ్యక్తులను విమానం ద్వారా స్పెషలిస్టు ఆసుపత్రులకు తరలించడానికై మెరుగైన చర్యలను తీసుకోవచ్చును. రహదారుల వెంబడి అక్రమణలను తొలగించడానికి, గుర్తించినట్టి రోడ్డు అలైన్‌మెంటు, ప్రమాదాలు జరిగే ప్రదేశాలలోని లోపాలను సరిదిద్దడానికి ఆంధ్రప్రదేశ్ రోడ్డు భద్రతా అధారిటీకి అధికారమివ్వడమవుతుంది.

రహదారుల వెంబడి రిక్రియేషన్ సౌకర్యాలను ఏర్పాటు చేయడం కోసం ప్రైవేటు సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంటుంది. దృశ్యశ్రవణ ప్రచార సాధనాలు, ఇతర పద్ధతులను ఉపయోగిస్తూ వినూత్న విద్యాకార్యక్రమాల ద్వారా రోడ్డు వాడకందారులలో కూడా చైతన్యాన్ని తీసుకువస్తుంది. నిరంతరం పర్యవేక్షించి, రోడ్డు సాంద్రత మున్నగువాటినిబట్టి, రోడ్డు ఇంజనీరింగులో లోపాలను సరిదిద్దడానికై సలహా ఇవ్వడానికి పరిశోధన, అభివృద్ధి విభాగానికి ఈ అధారిటీకి ఉంటుంది.

**24 ఫిబ్రవరి, 2001**

## అంశం: ఖమ్మం జిల్లా, లక్ష్మీనగర్ గ్రామంవద్ద లారీ ప్రమాదంలో మరణించిన కార్మికుల గురించి

14.2.2001 న సుమారు మధ్యాహ్నం 2గంటల సమయంలో లక్ష్మీనగర్ గ్రామం దగ్గర నూటంకల గ్రామ నివాసి 38 సంవత్సరాల రామయ్య కుమారుడు పాటిబండ్ల దుర్గారావు అనే డ్రైవరు ఎ.పి 20టి 6999 నెంబరు గల లారీని దురుసుగా అజాగ్రత్తగా నడుపుతూ రోడ్డు కల్వర్ట్‌ను గుద్దాడు. ఫలితంగా లారి కాల్వలో బోల్తా పడిపోయింది. అందులో 33 మంది ప్రయాణీకులు ప్రయాణిస్తున్నారు. వారిలో దళితుడైన 30 సంవత్సరాల భూషణంగారి కుమారుడు, ముదుగు బాబురావు, 25 సంవత్సరాల బెంజ్‌మిన్ కుమారుడు, మేసపాము రమేష్, అక్కడికక్కడే మృతి చెందారు. వీరిద్దరు కృష్ణాజిల్లా విస్సన్నపేట మండలం కార్లమండల గ్రామానికి చెందిన దళిత లేబర్లు. లారీలో ప్రయాణిస్తున్న మరో 23 మందికి కూడా గాయాలయ్యాయి. సమాచారం అందగానే తల్లాడ ఎస్.ఐ. ఆ సంఘటన స్థలానికి వెళ్లి ఆ లారీని తొలగించారు.

గాయపడిన వారందరిని ఖమ్మంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన 23 మందిలో 6గురిని ఇన్‌పేషెంట్లుగాను, మిగిలిన వారిని అవుట్ పేషెంట్లుగాను చికిత్స చేయడమయినది. సంఘటన జరిగినప్పుడు లారీలో 33 మంది ప్రయాణిస్తున్నారు. లారీ ఖమ్మం జిల్లా జన్నారం గ్రామం నుండి కృష్ణా జిల్లా కొర్లమండల గ్రామానికి వెళుతున్నది. 14.2.2001 తేదీ సాయంత్రం 4 గంటల సమయంలో కొర్ల మండల గ్రామ నివాసి గొల్లమండల వేంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదుపై ఐ.పి.సి 304,337 సెక్షన్స్ క్రింద తల్లాడ పోలీసుస్టేషనులో నేరం నెం. 25/2001గా ఒక కేసు నమోదు చేయడమయినది. కొర్లమండల గ్రామస్తుడు దళితుడు అయిన 35 సంవత్సరాల పోతయ్య కుమారుడు గడ్డల సారయ్య 21.2.2001వ తేదీ తెల్లవారు జామున 4 గంటలకు ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. నిందితుడైన డ్రైవరును 15.2.2001 తేదీన అరెస్టు చేసి జుడిషియల్ కస్టడీకి పంపడమయినది. కేసును దర్యాప్తు చేయడం జరుగుతున్నది.

మేడమ్ స్పీకర్, గౌరవసభ్యులు చాలా మంచి విషయాలు చెప్పారు. వారు చెప్పిన విషయాలతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. మంచి సూచనలు ఇచ్చారు. ఇది నిజంగా మనం ఆందోళన చెందవలసిన అంశం. ప్రతి సంవత్సరం రోడ్ యాక్సిడెంట్స్ విపరీతంగా జరుగుతున్నాయి. మనం రోడ్లు వేయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. వాహనాల సంఖ్య కూడా బాగా పెరిగిపోతోంది. రాష్ట్రంలో ఇప్పుడు 33 లక్షల వాహనాలున్నాయి. హైదరాబాదు నగరంలోనే పది లక్షలు దాటిపోయింది. ప్రతి సంవత్సరం ఒక లక్ష వాహనాలు యాడ్ అవుతున్నాయి. ప్రతి సంవత్సరం రాష్ట్రంలో మూడు నుంచి మూడున్నర లక్షల వాహనాలు పెరుగుతున్నాయి. వాహనాల సంఖ్య ఊహించనంతగా పెరిగిపోతున్నందున రోడ్లను వివిధ పథకాల క్రింద పెంచుకుంటూ పోతున్నాం. దీనివల్ల విపరీతమైన స్పీడు పెరిగిపోతోంది. కాని దానికి తగినట్లుగా రోడ్‌సేఫ్టీ మీద శ్రద్ధ తీసుకోలేదన్న విషయం వాస్తవం. ఇన్ని సంవత్సరాలుగా దానిపైన బాగా శ్రద్ధతీసుకోలేని కారణంగా విపరీతమైన యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి.

గత సంవత్సరం 8003 మంది చనిపోయారు. ఇతర రాష్ట్రాల్లో ఇంకా ఎక్కువగా ఉన్నాయి. మహారాష్ట్ర అయితే 23 శాతంతో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంది. నేను వారితో కంపేర్ చేసుకోవడంలేదు. కాని మనం ఇంకా ఎక్కువ శ్రద్ధ తీసుకోవలసిన అవసరంఉంది. ఈ రోడ్స్ అన్నవి ఒక డిపార్టుమెంటుకు సంబంధించిన అంశం కాదు. ఆర్ అండ్ బి వారు రోడ్స్ వేస్తుంటారు, ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంట్ వారు కూడా వేస్తుంటారు, ఏవైనా ఎన్‌క్రోచ్‌మెంట్స్ అయితే రెవెన్యూ డిపార్టుమెంటు వారు చూస్తారు. ఆ విధంగా వివిధ డిపార్టుమెంట్లు ఈ విషయంలో ఇన్వాల్వ్‌మెంటు కావడం మూలంగా వివిధ డిపార్టుమెంట్ల మధ్య సరైన కోఆర్డినేషన్ లేకపోవడంవల్ల రోడ్ సేఫ్టీ మీద ఎవ్వరూ కూడా సరైన శ్రద్ధ చూపలేకపోయారు. దీనిని గ్రహించి ఈ రోజున యాక్సిడెంట్స్ తగ్గించడానికి ఒక సైంటిఫిక్ సిస్టం ఉండాలని, అన్ని డిపార్టుమెంట్లు కోఆర్డినేషన్స్ చేసుకోవాలనే ఉద్దేశ్యంతో రోడ్ సేఫ్టీ అథారిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది.

అందుకే ఈ బిల్లు తీసుకరావడం జరుగుతోంది. బిల్లు వచ్చే దాకా ఆగవలసిన పనిలేకుండా కొన్ని చర్యలపై ఇనీషియేట్ తీసుకోవడం జరిగింది. హైవేస్ పైన పెట్రోలింగ్ కోసం వెహికల్స్ ఏర్పాటు చేస్తున్నాం. వంద కిలోమీటర్లకు ఒక వెహికల్ చొప్పున హైవేస్ పైన పెట్రోలింగ్ పెట్టడం జరుగుతోంది. అందులోనే మెడికల్ ఎయిడ్ కూడా ఉంటుంది. యాక్సిడెంట్ జరిగిన గంట లోపల వారిని హాస్పిటలైజ్ చేయగలిగితే వారి ప్రాణాలు కాపాడే అవకాశం ఉందని వివిధ రిపోర్టులు తెలుపుతున్నాయి.

అందుకే ఇటువంటి చర్యలు తీసుకోవడం కోసం ఈ అథారిటీకి పలురకాల అధికారాలు ఇస్తున్నాం. దీనిలో భాగంగా సామాన్య ప్రజలను ఎడ్యుకేట్ చేయడం, రోడ్ల నిర్మాణానికి సక్రమంగా ప్లానింగ్ చేసుకోవడం, జంక్షన్స్‌ను సక్రమంగా ఐడెంటిఫై చేయడం, పట్టణ ప్రాంతాల్లో ట్రాఫిక్ లైటింగ్ సిస్టంను ఇంప్రూవ్ చేసుకోవడం, యాక్సిడెంట్స్‌ను నివారించడానికి కావలసిన చర్యలను తీసుకోవడం జరుగుతోంది. అందుకే రోడ్‌సేఫ్టీ అథారిటీ ద్వారా ఇవన్నీ చేయాలనే ఉద్దేశ్యంతో ఇపుడు కాకపోయినా అయిదు సంవత్సరాలకో, పది సంవత్సరాలకో అవసరమైతే ఇటువంటి సందర్భాల్లో హెలికాప్టర్‌ను కూడా పెట్టాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం. అది ఇప్పుడు అయ్యే పనికాదు. ఈరోజు అంబులెన్స్‌లే పెట్టలేకపోతున్నాం. కాని విజన్ అంటూ ఉండాలి. భవిష్యత్తులో హెలికాప్టర్ ఉపయోగించాలనే ఉద్దేశ్యంతో మేము బిల్లులో మెన్షన్ చేశాం. మొన్న జరిగిన యాక్సిడెంట్‌లో చనిపోయిన వారికి" ఆపద్బంధు" పథకం క్రింద రావలసిన సహాయ సహకారాలను ప్రభుత్వపరంగా కల్పిస్తామని తెలియజేసుకుంటున్నాను.

※ ※ ※

**1 మార్చి, 2001**

## అంశం: ప్రపంచ బ్యాంకు మరియు నాబార్డు నిధులతో చేపట్టిన రాష్ట్ర రహదారులు, జాతీయ రహదారులు వేయడంలో ఆవకతవకలను గురించి

అధ్యక్షా, జీరో అవర్లో మనవాళ్లు లేచి కొంతమంది అడిగినప్పుడు నేను కొంత సమాచారం తెప్పించాను. డబ్బులు ఏమీ ఇవ్వలేదని వాళ్లు చెప్పడం జరిగింది. వి.ఎ.ఒ. నల్గొండ, బాబురావు అనే వ్యక్తి ఎస్.బి.హెచ్. బ్యాంక్ చెక్ నెం. 9915141, నల్గొండ, 24వ తారీఖున 25 వేల రూపాయల చెక్ తీసుకొనిపోయాడు. మాకు మొత్తం క్యాష్ తీసుకొని రండి అది కూడా మా లీడర్సును అడిగిన తరువాత నేను తీసుకుంటాను అని ఆవిడ చెప్పడం జరిగింది. ఆ కారణంతోటే నేను ఇవ్వలేదని చెప్పడం చాలా పొరపాటు. వెంటనే మావాళ్లు వెళ్లారు. 24వ తేదీనే చెక్ నెంబరుతో సహా వెరిఫై చేయమని అన్నాను. ఆ వ్యక్తి వెళ్లాడులే అని చెప్పి కూర్చొంటే కుదర్దు అని చెప్పాను. ఈ ఫ్లోర్ల్ మీద చెప్పిన తరువాత ఏ విధంగా ఇవ్వకుండా ఉంటాము. ఖచ్చితంగా ఇవ్వడం జరుగుతుందని చెప్పి మీ ద్వారా గౌరవ శాసనసభ్యులకు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, ఈ ఫ్లోర్ ఆఫ్‌ది హౌస్‌లో ఏది అయితే కమిట్ మెంటు చేశామో దానికి కట్టుబడి ఉంటాము. 24వ తారీఖున చెక్‌తో సహా వెళ్లిన తరువాత, వాళ్లు మా లీడర్సును అడుగుతాము మీరు కాష్ మొత్తం తీసుకొని రండి అని చెప్పిన తరువాత అధికారులు వెంటనే ఏమి చేస్తారు చెప్పండి దె ఆర్ జస్టు వెయిటింగ్, మళ్లీ ఏమి కావాలో మాట్లాడి అరేంజిమెంటు చేస్తాము. దానిని డిగ్రేడ్ చేయాలని కాదు.

**(అంతరాయం)**

శాసనసభలో ఇంత మంది శాసనసభ్యులు ఉన్నారు. మేము ఈరోజు ఒక ప్రామిస్ చేసిన తరువాత మేము నిలబెట్టుకుంటాము. చెప్పి ఇవ్వరు, ఏ విధంగా ఇస్తారు? అంటే ఇది కూడా ప్రొసీజర్, ప్రొసీజర్ కూడా మీరు డిస్‌కషన్‌కు పెడితే ఎట్లాగండీ? ప్రభుత్వం ఒప్పుకున్న దానికి కట్టుబడి ఉంటుంది. లేకపోతే మీరు ఊరుకుంటారా? మీరేకాదు మేము కూడా ఇది చేస్తాము అంటే, ఇస్తాము, వెంటనే ఫాలో అప్ యాక్షన్ తీసుకున్నాము. ఫాలో అప్ యాక్షన్‌లో చెక్ వద్దు అన్నారట క్యాష్ కావాలన్నారు ఇవ్వాలని అన్నారు ఆ సమస్యను రిజాల్వు చేస్తాము. ఏమి యాక్షన్ తీసుకోవాలి అనేది మాత్రము నేను మీ దృష్టికి తీసుకొని వస్తాను. రెండవది, మీరు ఎప్పుడైతే హౌస్‌కి చెప్పమన్నారో ఐయామ్ వైటింగ్ ఫర్ ఫైనల్ రిపోర్టు.

**(అంతరాయం)**

ఇది చాలా దురదృష్టం. ఇక్కడ ఇటువంటి సంఘటన జరిగినప్పుడు చర్చ ఎక్స్‌గ్రేషియాపై రావడం చాలా దురదృష్టకరం. ఆ విక్టిమ్‌కు ఇమ్మీడియట్‌గా ఉన్నపళంగా డబ్బులు తీసుకొని వెళ్లి ఇవ్వరు. సంఘటన జరిగిన తరువాత వారికి ఏవిధంగా ఉపయోగపడుతుందో జాగ్రత్తగా అధికారులు ఆలోచన చేసి, వారి కుటుంబానికి ఆ విధంగా సహాయం చేయాలని ఉంటుంది. ఈవెన్

ఏ కేసులో అయినా విక్టిమ్‌కు జరగగానే రు.25 వేలు ఇస్తారు. Immediately they will give it. That is the usual procedure which will be adopted in any case. ఈ కేసులో కూడా అలాగే రూ.25,000 చెక్ తీసుకెళ్లారు. చెక్ తీసుకోకపోతే మన నర్సింహులుగారు చెప్పినట్లుగా గిరిజన మహిళకు బ్యాంకులు తెలవదన్నారు. అందుకోసం డబ్బు అడిగి ఉంటారని అన్నారు.

ఎమ్.ఆర్.ఒ.కి చెప్పి క్యాష్ తీసుకువచ్చి, వారికిచ్చే ఏర్పాటు చేస్తామని తెలియచేస్తున్నాను. రిమెయినింగ్ అమౌంట్ ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయడమో లేక ఏవిధంగా ఆకుటుంబాన్ని ఆదుకోవడమో అడిగి ఆ విధంగా చేస్తారు. ప్రెస్ రిపోర్టులు వస్తున్నాయి. రకరకాల రిపోర్టులు వస్తాయి. సెంటర్ ఫర్ డి.ఎన్.ఎ. ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నస్టిక్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆర్గనైజేషన్‌లో చేయిస్తున్నాము. ఎక్కడ పడితే అక్కడ చేయించడం లేదు. ఆ విధంగా రిపోర్టు వచ్చిన తరువాత. the moment we get the report from the Centre for D.N.A. Finger Printing and Diognistic, which is a Government of India institute I will inform the House.

※ ※ ※



రాష్ట్ర హోంమంత్రిగా శ్రీ టి.దేవేందర్ గౌడ్‌తో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న గవర్నర్ శ్రీ సి.రంగరాజన్




ఎగ్జిబిషన్ సొసైటీ డైమండ్‌జూబ్లీ వేడుకలలో హోంమంత్రి శ్రీ టి.దేవేందర్ గౌడ్‌కు జ్ఞాపిక అందిస్తున్న గవర్నర్ శ్రీ సి.రంగరాజన్




రాష్ట్ర కరక్షనల్ అడ్మినిస్ట్రేషన్ సంస్థ సాల్యూటింగ్ బేస్‌కు ప్రారంభోత్సవం చేస్తున్న హోంమంత్రి శ్రీ టి.దేవేందర్ గౌడ్, రాష్ట్ర డిజిపి శ్రీ ఎస్.ఆర్.సుకుమార, ఇతర పోలీసు ఉన్నతాధికారులు




పోలీసు ఉన్నతాధికారుల శిక్షణ శిబిరం ప్రారంభం సందర్భంగా హోంశాఖామాత్యులు
శ్రీ టి.దేవేందర్ గౌడ్, శ్రీ మహేందర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు



పోలీసు ఉన్నతాధికారులతో
ముచ్చటిస్తున్న
హోంశాఖామాత్యులు
శ్రీ టి.దేవేందర్ గౌడ్

రాష్ట్ర డిజిపి
మరియు హోంసెక్రటెరితో
కలిసి ప్రభుత్వ కార్యక్రమంలో
పాల్గొనడానికి వెళుతున్న
హోంమంత్రి శ్రీ టి.దేవేందర్ గౌడ్





రాష్ట్ర హోంమంత్రి శ్రీ టి.దేవేందర్ గౌడ్‌కు సాదర ఆహ్వానం పలుకుతున్న పోలీసు అధికారులు,
డిజిపి శ్రీ హెచ్.జె.దొర, ఇతర ఉన్నతాధికారులు



ప్రజలకు అభివాదం

రాష్ట్ర ముఖ్యమంత్రి
శ్రీ చంద్రబాబునాయుడుతో కలిసి
స్వయంగా సహాయక బృందాల
స్టాల్స్ ప్రారంభం వేడుకల్లో
పాల్గొన్న హోంమంత్రి
శ్రీ టి.దేవేందర్ గౌడ్





విధినిర్వహణలో అత్యున్నత ప్రమాణాలు చూపిన పోలీసులకు రిపబ్లిక్‌డే సందర్భంగా
పురస్కారాలు అందిస్తున్న హోంమంత్రి శ్రీ టి.దేవేందర్ గౌడ్



పోలీసు వందన స్వీకరణ

'గ్రేహౌండ్స్' తో గ్రూప్ ఫోటో



# స్టేట్‌మెంట్స్

**12 మార్చి, 2001**

**అంశం: గుంటూరు జిల్లాలోని దుర్గిలోని 10-3-2001వ తేదీన జరిగిన హత్యల గురించి**

10.3.2001 తేదీన జూలకంటి సాంబిరెడ్డి మరియు అతని అనుచరులు 14 మంది మాచర్ల నుండి దుర్గి పోలీసు స్టేషనుకు జీపులో వెడుతూఉండగా, వారి ప్రత్యర్థులు 18 మంది దారికాచి, లారీతో అడ్డగించి వారిపై కత్తులతో, నాటు బాంబులతో దాడి చేశారు. ఫలితంగా ఈ క్రింది ఐదు మంది అక్కడికక్కడే మరణించారు. 1. జూలకంటి సాంబిరెడ్డి, 2. పులుసు పెదనాగిరెడ్డి, 3. కాయితి నాగిరెడ్డి, 4. కాయితి నారాయణరెడ్డి, 5. జూలకంటి కోటిరెడ్డి సన్ ఆఫ్ జూలకంటి సాంబిరెడ్డి. మరొక యిద్దరు నందివెలుగు బాలవెంకటరెడ్డి మరియు పులుసు వెంకటరెడ్డి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. డ్రైవర్‌తోసహా ఐదు మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సంఘటనకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే మాచర్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హత్యాస్థలానికి చేరుకొని, గాయపడిన వారిని ఆసుపత్రికి తన జీప్‌లో తరలించారు. గుంటూరు రేంజ్ డిఐజి మరియు గుంటూరు జిల్లా యస్.పి. సంఘటనా స్థలానికి చేరుకొని మాచేర్లలో, వెల్దుర్తిలో పోలీసు పికెట్స్‌ను ఏర్పాటు చేసి ముద్దాయిలను పట్టుకోవడానికి స్పెషల్ పార్టీలను, పోలీసు జాగిలాలను ఉపయోగించారు.

గతంలో అనగా 25.12.99 తేదీ నాడు జూలకంటి సాంబిరెడ్డి (ఈ కేసులో హతుడు) మరియు అతని 9 మంది అనుచరులు మాచర్లలో జూలకంటి హనుమారెడ్డిని హతమార్చిన కేసులో నిందితులుగా ఉన్నారు. హతుడు జూలకంటి సాంబిరెడ్డి మరియు 28 మంది అనుచరులు కండ్లకుంట గ్రామ పొలాల్లో నాటు బాంబులు తయారు చేసే కేసులోను మరియు కొత్తకుంట వెంకటరెడ్డి బొప్పాయి తోటలో 388 నాటుబాంబుల స్వాధీనం మరియు బోరు బావుల నాశనం చేసిన 8 కేసులలోను నిందితులుగా ఉన్నారు. సదరు బాంబు కేసులోను, బోరు బావుల ధ్వంసం కేసులలో మాచర్ల జెయఫ్‌సియంవారు విధించిన కండిషనల్ బెయిలు మేరకు ప్రతి శనివారం, హతుడు జూలకంటి సాంబిరెడ్డి మరియు అతని అనుచరులు దుర్గి పోలీసుస్టేషనులో హాజరు నిమిత్తం జీపులో వెడుతుండగా ఈ సంఘటన జరిగింది. ఇప్పటి వరకు ఇద్దరు ముద్దాయిలు 1.పులుసు పెదరామిరెడ్డి, 2. కుర్రి బ్రహ్మారెడ్డిలను పోలీసులు అరెస్టు చేశారు. ప్రభుత్వం ఒక్కొక్క ముద్దాయిని పట్టించిన వారికి రు. 50,000 రివార్డుగా ప్రకటించింది. ప్రభుత్వం ఈ హత్యాకాండను తీవ్రంగా ఖండిస్తున్నది. ముద్దాయిలను కనుగొని కఠిన చర్య తీసుకొనబడుతుంది.

అధ్యక్షా, ఈ యొక్క సంఘటనపైన గౌరవ శాసనసభ్యులు ప్రతి స్పందిస్తూ కొన్ని విషయాలు లేవనెత్తారు. ముఖ్యంగా మైసూరారెడ్డిగారు కేసు వివరాలు, అక్కడి పోలీసు అధికారులు, సిఐ సరైన విధంగా స్పందించకుండా పక్షపాతధోరణితో వ్యవహరించారు, అదే విధంగా ఎవరో బాంబులు తయారు చేస్తుంటే వాళ్లమీద కేసు పెట్టారు. గన్‌మ్యాన్‌లను ప్రొవైడ్ చేయడంలో కూడా పక్షపాతధోరణితో వ్యవహరించారని అన్నారు. ప్రభుత్వపరంగా ఎలాంటి పక్షపాతంతోనూ, ఏదో ఫాక్షన్‌ను పెంచాలనే ఆలోచనగాని, ఒకవర్గాన్ని కాపాడాలనే దృక్పథంతోగాని ప్రభుత్వం ఆలోచన చేయడంలేదని గౌరవ శాసనసభ్యులకు తెలియజేస్తున్నాను. బాంబులు తయారు చేసే కేసు పెట్టిన విషయం, వారు బాంబులు తయారు చేస్తుంటే ఇద్దరు చనిపోయారు. కోటిరెడ్డి, రమణారెడ్డి, వెంకటరెడ్డి చనిపోవడం జరిగింది, సాంబిరెడ్డి అనే చనిపోయిన వ్యక్తికి కూడా బాంబుల తయారీలో దెబ్బలు తగిలాయి. ఆ విధంగా క్లియర్‌గా ఉంటేనే కేసు పెట్టడం జరిగింది.

అదే విధంగా సి.ఐ. గురించి చెప్పారు. సంఘటన జరిగిన తరువాత సమాచారం అందిన అరగంట లోపలనే పోలీసులు వెళ్లి గాయపడిన వారిని హాస్పిటల్‌కు తీసుకొనివెళ్లారు. పోలీసులు చాలా ప్రాంప్ట్‌గా యాక్ట్ చేసి, విషయం తెలియగానే డిఐజి గారు బయలుదేరి వెళ్లి సంఘటనాస్థలాన్ని చూడడం జరిగింది. ఒకేసైడ్ నుండి కేసు పెట్టారని గౌరవ శాసనసభ్యులు అనడం జరిగింది. అవతలి సైడ్ నుండి వాళ్లు వెపన్స్ తీసుకుని పోతున్నప్పుడు 11.1.2000 నాడు శ్రీనివాసరెడ్డి గుంపుపై కేసు నమోదు చేశారు. ఈ సైడ్ వారిపై కూడా కేసులు పెట్టడం జరిగింది. సాంబిరెడ్డి గ్రూపుకు సంబంధించిన వ్యక్తి, బ్రహ్మారెడ్డి అనే వ్యక్తి బోర్లు పాడుచేశారని ఒక కేసు వారిమీద కూడా రిజిస్టర్ అయింది. గన్‌మ్యాన్‌లకు సంబంధించినంత వరకు లక్ష్మారెడ్డిగారికి గానీ, బ్రహ్మారెడ్డిగారికి గానీ పేమెంట్ బేసిస్ మీద గన్‌మ్యాన్‌లను ఇవ్వడం జరిగింది. ప్రతి ఒక్కరికీ గన్‌మ్యాన్‌ను ఇవ్వాలంటే సాధ్యమయ్యేదికాదు. ఒక గన్‌మ్యాన్‌ను ప్రొవైడ్ చేయాలంటే ప్రభుత్వానికి సంవత్సరానికి ఒక లక్ష అవుతుంది. ఫ్యాక్షన్‌లో ఉన్న ప్రతి ఒక్కరికీ గన్‌మ్యాన్‌ను ప్రొవైడ్ చేయాలంటే సాధ్యం కాదు. ఈ మధ్యకాలంలో గన్‌మ్యాన్‌లను చాలా వరకు తగ్గించాము. ఎక్స్‌ట్రీమిస్ట్ సమస్య ఉన్నవారికి, ఏదయితే పేపర్లో ప్రజా ప్రతినిధులపైన ప్రకటనలు చేస్తున్నారో వారికి మాత్రమే గన్‌మ్యాన్‌లను ఇవ్వడం జరిగింది. ఆ ఫిగర్స్ కావాలంటే కూడా ఇవ్వడం జరుగుతుంది.

ఆ విధంగా సిన్సియర్‌గా చిత్తశుద్ధితో, ప్రభుత్వం సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో ముందుకు పోతున్నది. ఇంద్రసేనారెడ్డిగారు, ఫ్యాక్షన్ సమస్య గురించి చెప్పడం జరిగింది. రాష్ట్రం మొత్తం ఫ్యాక్షన్ గ్రామాలు ఎన్నిఉన్నాయి? వీటిని జనరలైజ్ చేసి మాట్లాడకుండా, రాయలసీమలోని ఫ్యాక్షన్ వున్నా ప్రత్యేకించి ఉన్న గ్రామాలను ఐడెంటిఫై చేశాము. 347 గ్రామాలలో ఫ్యాక్షన్ ఉందని తేలడం జరిగింది. అది కూడా ఒక్కొక్క గ్రామానికి ఒకరకమైన కారణాలుఉన్నాయి. ఆ కారణాలు ఎనలైజ్‌చేసి, ఇది ఏవిధంగా వస్తున్నది, మూలకారణం ఏమిటి చూచి, కొంతవరకు పోలీసులు చొరవ తీసుకుని కమిటీలను ఏర్పాటు చేసుకుని వాటిని పరిష్కరించడానికి చొరవ చూపుతున్నారు. వెపన్స్‌ను కూడా ఎప్పటికప్పుడు సీజ్ చేస్తున్నాం. 440 ఈ సంవత్సరం సీజ్ చేశాము. ఇప్పటి వరకు 4 వేలు సీజ్ చేయడం జరిగింది. ఈ విధంగా చాలా ఎఫెక్టివ్‌గా పని చేయడం వలన ఫ్యాక్షన్ మర్డర్స్ చాలావరకు తగ్గుముఖం పట్టడం జరిగిందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

వీటిని ఇంకా తగ్గించాల్సిన అవసరం ఉంది. ఇంకా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. అసదుద్దీన్ ఒవైసీగారు మాట్లాడుతూ, గన్‌లైసెన్సుల గురించి, ఫ్యాక్షన్ కేసుల్లో క్రిమినల్స్ హైదరాబాదు చట్టుప్రక్కల స్థిరపడడం గురించి చెప్పారు.

ఇదిచాలా వరకు వాస్తవం. మిగతా ప్రాంతాలకు ఈ సమస్య వ్యాపించుతూ, వారు ఈజీ మనీకి అలవాటు పడుతున్నారు. కుటుంబ కక్షలతో, వ్యక్తిగత ప్రతిష్ట కోసం చేసుకుంటున్నారు. ముఠాలు ఏర్పాటు చేసుకుంటూ, కాంట్రాక్టుల మాదిరిగా వీరి కార్యక్రమాలు చేసుకుంటూ, ఇల్లీగల్‌గా డబ్బులు వసూలు చేసుకుంటూ, అభివృద్ధి నిరోధక శక్తులుగా మారుతున్న పరిస్థితిలో హైదరాబాదు చుట్టుప్రక్కల ప్రాంతాలలో చేరారు. వారిపైన వాచ్ పెట్టడం జరిగింది. వారి మూవ్‌మెంట్, ఫాక్షన్స్ ఏవిధంగా ఉందంటే వారు కొన్ని క్లబ్బులు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ విధంగా ఇల్లీగల్ యాక్టివిటీస్‌ను అణచివేయడానికి ప్రయత్నం చేస్తూ చాలా పకడ్బందీగా కంట్రోల్ చేస్తున్నాము. ఏది నోటిసులోకి వచ్చినా ఇమీడియట్‌గా యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ శాసనసభ్యులకు తెలియజేస్తున్నాను. నర్సింహయ్యగారు రూలింగ్ పార్టీ గురించి, జరుగుతున్న కొన్ని సమస్యల గురించి ప్రస్తావించారు.

ఈ రోజు పార్టీ అనే పక్షపాత ధోరణితో పనిచేయాల్సిన అవసరంలేదు. ఇది కొత్తగా వచ్చింది కాదు మా పార్టీ మ్యానిఫెస్టోలోనే పెట్టాము, ఫ్యాక్షనిజం తగ్గిస్తామని చెప్పడం జరిగింది. ఇది కొన్ని సంవత్సరాలుగా జరుగుతోంది, ముఠాకక్షలను తగ్గించడానికి ఏమి చేస్తే బాగుంటుందని సీరియస్‌గా అందరూ ఆలోచన చేయాలి. దీనివలన రాజకీయంగానూ, ఆర్థికంగానూ చాలా సమస్యలు వస్తున్నాయి. ఆయా ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందని పరిస్థితి ఉంది. ఫ్యాక్షన్ కార్యక్రమాలున్న జిల్లాలకుగానీ, గ్రామాలకుగాని పరిశ్రమలు రావడంలేదు. అభివృద్ధి సరిగా సాగడంలేదు. అందువలన వీటన్నింటిని రాజకీయాలకు అతీతంగా ఆలోచించి ఎంత త్వరగా ఈ సమస్యకు పరిష్కారమార్గం కనుగొంటే ఆ ప్రాంతాలు అంత ముందుకు తీసుకొనివెళ్లే దానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. I am telling all the officers very frankly. ఎలాంటి పాలిటిక్స్‌కు పోకుండా సమస్య పరిష్కారం కావాలనే ప్రభుత్వ విధానంగా ముందుకు పోవాలని చెప్పాము. విచారణకు ఇతర ప్రాంతాలనుండి ఆఫీసర్స్‌ను వేశాము. లోకల్‌గా పనిచేసిన వారిని కాకుండా ఇతర ప్రాంతాల వారినే వేశాము.

మీకు తెలుసు, మాకు తెలుసు అధికారులు ఏవిధంగా ఎఫెక్టివ్‌గా పనిచేస్తున్నారనేది. అందరూ సహకరించినపుడు ఈ సమస్య పరిష్కారం అవుతుంది, తద్వారా ఆ ప్రాంతం అభివృద్ధికి అది దోహదపడుతుందని గౌరవ శాసనసభ్యులకు తెలియ జేస్తున్నాను. డిస్ట్రిక్ట్ కమిటీలకు మాకు ఎలాంటి అభ్యంతరంలేదు. ఆల్ పార్టీ కమిటీ కావాలంటే వేసుకుందాము, అందులో కూడా స్వచ్ఛంద సంస్థలకు చెందిన సభ్యులు జాయిన్ అయితే ఎటువంటి అభ్యంతరం లేదు. ఆవిధంగా పెర్‌ఫార్మెన్స్ చేస్తే బాగుంటుందని మేము ఆశిస్తున్నాము. 1,2 డిమాండ్లు అడిగారు, సి.బి.ఐ. ఎంక్వయిరి వేయమని డిమాండ్ చేశారు. సి.ఐ.పైన యాక్షన్ తీసుకోవాలని గౌరవసభ్యులు అడిగారు. నేను ఉన్నతాధికారులతో తప్పని సరిగా ఎంక్వయిరీ చేయించుతాను. if there is any lapse on the part of the C.I. ఇందులో అధికారులు ఎలాంటి ప్రయత్నం, పార్షియాలిటీ

చూపించినా అందులో వారిపైన కూడా చర్య తీసుకోవడం జరుగుతుందనీ, దీనిని ఒక సీనియర్ మోస్ట్ అధికారితో ఎంక్వయిరీ చేయించడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఎంక్వయిరీ పొరబాటని తేలితే ఖచ్చితంగా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవ రాజశేఖర్‌రెడ్డి గారు కొన్ని స్పెసిఫిక్ ఇష్యూలను రైజ్ చేశారు. వారు ఏవిధంగా ఆందోళన చెందుతున్నారో అదే విధంగా ప్రభుత్వం కూడా నిజంగా ఈ రోజు జరిగిన ఈ సమస్యపై చాలా సీరియస్‌గా ఉంది. ఫ్యాక్షనిజం అన్నది నిజంగా ఎక్కడా ఉండకూడదని ప్రభుత్వ ఉద్దేశ్యం. ఇందుమూలంగా చాలా డ్యామేజ్ జరిగింది. ప్రపంచవ్యాప్తంగా చాలా మార్పులు వస్తున్నాయి. స్టేట్‌లో చాలా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నాము. కొన్ని ప్రాంతాలలో అది సాధ్యం కావడంలేదు. అందుకుగాను అనేక రకాల ఇబ్బందులుఉన్నాయి. వాటిని పరిష్కరించడమే ప్రభుత్వోద్దేశ్యం. దానిని జనరలైజ్ చేయకుండా ఎన్నో గ్రామాలలో వర్కౌట్ చేయించాము. కడప అంటే కడప జిల్లాలోనే ఫ్యాక్షనిజం ఉన్నట్లు, కర్నూలు అంటే కర్నూలు జిల్లాలోనే ఫ్యాక్షనిజం ఉన్నట్లు అనడం చాలా పొరపాటు. కొన్ని ప్రాంతాలలో, కొన్ని గ్రామాలలోనే యిలాంటి సమస్య ఉందని తేలిన తరువాత, ప్రజలలో అవేర్‌నెస్ కలుగజేయడానికి, అక్కడ అభివృద్ధి కార్యక్రమాలను ప్రత్యేకంగా చేపట్టడం జరిగిందని తెలియజేస్తున్నాను. వారు నాలుగైదు ముఖ్యమయిన విషయాలు అడిగారు.

**గుడ్ ఆఫీసర్స్‌ని పోస్ట్ చేయాలని సజెషన్ యిచ్చారు. ఇక్కడమాత్రం డి.ఎస్.పి. స్థాయి వరకు, లేక మొత్తం ఎంటైర్ స్టేట్‌కు సంబంధించిన ఆఫీసర్లను వేయడం జరుగుతోంది.**

సి.ఐ. గురించి ఎవరూ యాక్షను తీసుకోవడంలేదనీ, యాక్షను తీసుకోవలసిందిగానూ వారు కోరడం జరిగింది. సి.బి.ఐ. ఎంక్వయిరీ వేయాలనీ, అలాగే ఆల్‌పార్టీ కమిటీస్‌ని వేయాలని, అలాగే గుడ్ ఆఫీసర్స్‌ని పోస్ట్ చేయాలని సజెషన్ యిచ్చారు. ఇక్కడమాత్రం డి.ఎస్.పి. స్థాయి వరకు, లేక మొత్తం ఎంటైర్ స్టేట్‌కు సంబంధించిన ఆఫీసర్లను వేయడం జరుగుతోంది. లోకల్‌గా లాస్ట్ వన్ ఇయర్ నుంచి అక్కడ సర్వీస్ చేసిన వారిని వేయడం లేదు. ఆ పాలసీని పెట్టడం జరిగింది. అది మంచి ఫలితాలిస్తున్నది. ఆవిధంగా మేగ్జిమమ్ ఎప్పుడూ లేని విధంగా ఇతర ప్రాంతాల నుంచి డైరెక్టుగా డి.ఎస్.పి.లను వేశాము. ఇంతకు ముందు నక్సల్స్ ఏరియాలలో మాత్రమే ఈ విధంగా వేయడం జరిగేది. ఇలా చేయడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి. వారు చెప్పినట్లు, మిగతా సిబ్బంది చాలా సంవత్సరాలుగా పాతుకుపోయారు. టోటల్‌గా నేను రెవ్యూ చేయిస్తున్నాను. ఎవరు ఎన్ని సంవత్సరాలుగా ఏ ప్రాంతంలో ఉంటున్నారో వారందరినీ అక్కడ నుండి తీసివేయడానికి అవకాశం ఉండాలని, తప్పనిసరిగా వెంటనే ఈ విధానాన్ని అమలు చేస్తున్నాను. వ్యక్తిగతంగా కూడా ఇలాంటి ఎక్సర్‌సైజ్ చేయడం జరుగుతోందని తమద్వారా తెలియజేస్తున్నాను. అదేవిధంగా యాక్షన్ ఎగనెస్టు సి.ఐ.అని వారు కోరారు. ఒకవ్యక్తి పొరపాటు చేసినట్లయితే కనీసం పొరపాటు అనేది ఎమోషనల్‌గా ఒక సంఘటన జరిగితే వెంటనే యాక్షన్ తీసుకోవడం మొదలు పెట్టడం కూడా బాగుండదు. వారికి నేను ప్రామిస్ చేస్తున్నాను.

You name any senior most I.P.S. Officer in the State, we will definitely get it enquired by him. ఇతనిపాత్ర ఏమాత్రం ఉన్నాసరే తప్పని సరిగా యాక్షన్ తీసుకుంటాము దాంట్లో ఏమాత్రం స్పేర్ చేయమని చెప్పి తమరి ద్వారా తెలియచేస్తున్నాను. టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్ కూడా నేను పెట్టిస్తున్నాను. వెంటనే ఎంక్వైరీ కూడా స్టార్ట్ చేయిస్తామని మీద్వారా తెలియచేస్తున్నాను. ఒక ప్రత్యేక సంఘటన గురించి సి.బి.ఐ ఎంక్వైరీ అడుగుతున్నారు, దానికి కేంద్ర ప్రభుత్వానికి రాయడం, ఫ్యాక్షన్ దానికి వాళ్లు ఎంతవరకు ఒప్పుకుంటారు? కావాలంటే సిబిసిఐడి మన దగ్గర ఉన్నది. ఎన్నో సందర్భాలలో వారు చాలా పర్‌ఫైక్టుగా, ఫర్మ్‌గా వాళ్లు రికమెండేషన్ చేశారు. ఆ విధంగా మనం చేసుకోడానికి అవకాశం ఉన్నది. లేదా సమ్ అదర్ ఏజన్సీ ద్వారా చేయిద్దామన్నా మాకు ఏమి అభ్యంతరంలేదు. ఫ్యాక్షన్లు జరగడానికి కారణాలు ఏమిటి? ఏమి చేస్తే బాగుంటుంది? ఎబౌవ్ పాలిటిక్స్‌తో మనకు కొన్ని సలహాలు ఇవ్వడానికి కూడా టర్మ్స్ అండ్ రిఫరెన్సులో అది కూడా పెట్టడానికి మాకు అభ్యంతరంలేదు. దానికి కూడా పీరియడ్ పెట్టి ఎంక్వైరీ వేయించడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదని నేను తెలియచేస్తున్నాను. ఆల్ పార్టీ కమిటీస్‌కు మేము ఇప్పటికి కూడా సిద్ధంగా ఉన్నాము, జిల్లాలో కమిటీస్ వేద్దాము డిస్కస్ చేయమని చెప్పండి. కాకపోతే అందరు కూర్చొని నీ పార్టీకి ఐదుగురు గన్‌మెన్‌లు, నా పార్టీకి ఐదుగురు గన్‌మెన్‌లు అంటే ఇది మాత్రం బాగుండదని నేను తెలియచేస్తున్నాను.

ఆ పాజిబులిటీస్ కూడా ఉన్నాయి ఎందుకంటే ఫ్యాక్షనిస్టులు ఎప్పుడు కూడా ఒక పార్టీలో ఉండరు. ఈ పార్టీలో ఇవ్వక పోతే ఆ పార్టీలోకి పోతారు. వాళ్లకి పార్టీ సిద్ధాంతం, ప్రజా సంక్షేమం ఇవి ఏవీ పట్టవు. ఈ ఫ్యాక్షనిష్టులు ఎలాగైనా సరే డబ్బు దోచుకోవడం తమ యొక్క అధికారాన్ని చెలాయించడం ఆ విధమైనటువంటి ధోరణిలో పోతూ ఉంటారు, కనుక అలాంటి వ్యక్తులు ఇంకొక రకంగా మనం వెళ్లడం బాగుండదు. కావాలంటే I will supply you the list. ఏ జిల్లాలో ఎవరికి గన్‌మెన్‌లు ఇచ్చారు? ఎప్పుడు ఇచ్చారు? ఇక్కడ ఇవ్వడం పొరపాటు అని పాయింట్ అవుట్ చేయమనండి, ఏ సందర్భంలో ఇచ్చారు? ఇన్ క్లూడింగ్ రీజన్సుతో సహా మీకు కావాలంటే ఇవ్వడానికి ఎలాంటి ఇబ్బందిలేదు. We do not want to provide gunmen to the anti-social elements. మీరు అందరు ఒప్పుకుంటే దానికి ఎలాంటి అభ్యంతరంలేదు. వాళ్లు ఏమిచేస్తారు అంటే ఈ గన్‌మెన్‌లను తీసుకొనిపోయి సోషల్ స్టేటస్‌కు పోయి ఇంకా నలుగురు కాంట్రాక్టర్సును బెదిరించడమో లేకపోతే దౌర్జన్యాలు చేయడానికి ఉపయోగిస్తారు. చాలా సందర్భాలలో మన దృష్టికి వచ్చాయని చెప్పి మీకు తెలియచేస్తున్నాను. సాధ్యమైనంత వరకు గన్‌మెన్‌లను తగ్గించడానికి ప్రయత్నం చేశాము ఆవిధంగా చేపట్టడం కూడా జరుగుతోంది అని రాజశేఖరరెడ్డిగారికి తెలియచేస్తున్నాను.

అతను పొరపాటు చేసిఉంటాడని మనకు ఒక డౌట్. మాకు వచ్చిన రిపోర్టులో లేదని తెలుస్తుంది. వెంటనే అతను స్పాట్‌కు వెళ్లిపోయి హాస్పటలైజ్ చేశారు. ఇతను ఇంపార్షియల్‌గా ఉన్నాడు. అతనిపైన వీళ్లు కంప్లైంటు చేశారు, వాళ్లు కంప్లైంట్ చేశారు చాలా స్ట్రిక్టుగా ఉన్నాడు ప్రతిదానికి మామీదనే కేసులు పెడుతున్నారు అనిచెప్పి, ఆవిధంగా బోత్ సైడ్స్ నుంచి కూడా అతని పైన కంప్లైంటు పెట్టారు. సో యుమస్ట్ దింక్ ఎబౌట్ ఇట్. గట్టిగా ఉన్నటువంటి అధికారిని ఒక

సంఘటన ఉంది కదా అని ఒక రకంగా ఇక్కడ డిబేట్ జరుగుతోంది కదా అని ఒక్కడినే సస్పెండ్ చేస్తే ఏమి అవుతుందని చెప్పి మనం ఆవిధంగా ఉంటే బాగుండదు. We must think about it. We will appoint any good officer either at the rank of I.G. or above that rank ఆఫీసర్‌తోటి అయినా సరే నాకు ఎలాంటి ఇబ్బందిలేదు. ఆ విధంగా చేద్దాము. అతని పొరపాటు ఉంటే మాత్రం తప్పని సరిగా అతని మీద యాక్షన్ తీసుకొంటాము చెప్పి తమ ద్వారా తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, నేను ఇంతకు ముందు కూడా చెప్పాను. బోత్‌సైడ్స్ ఇతను స్ట్రిక్ట్‌గా ఉంటున్నాడని చెప్పారు. గౌరవ శాసన సభ్యులు తెలియచేసినట్టు ఇతని యొక్క ఇన్‌వాల్వ్‌మెంటు ఎక్కడ ఉన్నా ఐ.జి.తో ఎంక్వైరీ చేయిస్తాను. ఇఫ్ మెంబర్సు వాంటెడ్ పొరపాటు చేశారని మీరు ఖచ్చితంగా చెబుతున్నారు. కావాలంటే అతన్ని వెంటనే అక్కడ నుంచి షిఫ్ట్ చేస్తాము. సోదట్ అతని యొక్క ఇన్‌ఫ్లూయన్సు ఉండకుండా వుయి విల్ షిఫ్టు ఇమీడియట్లీ ఖచ్చితంగా ఐ.జి.తో ఎంక్వైరీ చేయిస్తాము. If the Members want, we will shift him immediately whether his involvement is there or not.

ఏ అధికారినిగాని, ఏవ్యక్తినిగాని ఈకేసు నుండి తప్పించటానికి మేము ప్రయత్నం చేయటం లేదు, చేయవలసిన అవసరం లేదు. కాకపోతే పరిపాలనా పరంగా మనమేదైనా యాక్షన్ తీసుకునేప్పుడు there must be minimum justification. జానారెడ్డిగారు, మిగిలినవారు కొందరు సి.ఐ. ప్రవర్తన బాగోలేదన్నారు. ఏదైనా ఒక స్పెసిఫిక్ ఇన్సిడెంట్‌లో సి.ఐ. పొరపాటు చేశాడని చెప్పినట్లయితే దానిపై మనం తప్పనిసరిగా యాక్ట్ చేయవచ్చు. రెండు గ్రూపులున్న చోట ఒకగ్రూపుపై యాక్షన్ తీసుకోమని ఇంకొక గ్రూపువారు కంప్లైంట్ ఇస్తారు. ఆ విధంగా యాక్షన్ తీసుకున్నట్లయితే వారు కూడా ఆ గ్రూపుపై కంప్లైంట్ ఇస్తారు. ఈ విధంగా చేస్తూ పోతుంటే ఒక ఆఫీసు పనిచేయటమే కష్టమౌతుంది. ఒకవ్యక్తిని సస్పెండ్ చేసేప్పుడు, ఈ విషయంలో నిజంగా ఏమాత్రం పొరపాటు ఉన్నప్పటికీ, అదే విధంగా ఒక మంచి సీనియర్ ఐ.జి. ని రేపే విచారణ నిమిత్తం వేస్తాము. ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టి ఇతని వల్ల ఏమాత్రం పొరపాటు జరిగినా ఖచ్చితంగా యాక్షన్ తీసుకుంటామని హౌస్‌కు ఎస్యూరెన్స్ ఇస్తున్నాను.

ఈ ఫ్యాక్షన్ ఏరియాస్‌లో పనిచేసే అధికారులు చాలా ఒత్తిడికి గురవుతూ ఉంటారు. Because of politicalisation అనేక సమస్యలు వారికి వస్తూంటాయి. ఈనాడు మీవద్ద కొంత సమాచారం ఉన్నది. కొంత మంది చెప్పిన సమాచారాన్ని మీరు బేస్ చేసుకుని మాట్లాడుతున్నారు. అతనిపై నావద్ద కూడా రిపోర్ట్స్ ఉన్నాయి. ఒక అధికారిని ఇమ్మీడియెట్‌గా సస్పెండ్ చేస్తే అది ఇతర ప్రాంతాల్లోని అధికారులకు ఒక మెసేజ్ ఇచ్చినట్లు అవుతుంది. ఒక సంఘటన జరిగినతే ఆ సంఘటన చిన్నదైనా, పెద్దదైనా వెంటనే సస్పెన్షన్‌కు గురౌతామనే భావన అధికారులలో కలుగుతుంది. It is very difficult to function in these cases. ఒక సీనియర్ ఆఫీసర్‌తో ఎంక్వైయిరీ చేపిస్తాము, ఇమ్మీడియెట్‌గా ఎంక్వయిరీ చేపిస్తాము. అక్కడి అధికారిని కూడా ఇమ్మీడియెట్‌గా షిఫ్ట్ చేస్తాము.

ఎంక్వయిరీ రిపోర్ట్‌లో ఏది తేలితే దాని ప్రకారం యాక్షన్ తీసుకోవటానికి సిద్ధంగా ఉన్నాము. We will immediately act on it. ఇది చాలా సీరియస్ ఎలిగేషన్. ఫ్యాక్షన్‌ను కంట్రోల్ చేయాల్సిన అధికారులు ఫ్యాక్షన్‌లో తలదూర్చారంటే వదిలేదిలేదు. ఇందులో ఏమాత్రం పొరపాటు జరిగినా we will definitely quote it as an example to others that we are not going to spare them. Whether you ask it or not we are going to enquire into it and will find out whether his involvement is there or not. డెఫినెట్‌గా ఎంక్వైయిరీలో చిన్న పొరపాటు జరిగినా, అధికారుల ఇన్‌వాల్వ్‌మెంట్ ఉందని తెలిసినా maximum punishment ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియచేస్తున్నాను.

గౌరవసభ్యులకు బహుశా మా మాటల్ని అర్థం చేసుకోవటంలో, వినటంలో చిన్నసమస్య ఏమైనా వచ్చి ఉండవచ్చు. నేను ఇది చిన్న విషయం అని అనలేదు. ప్రతి చిన్న విషయానికి అందరూ అడుగుతుంటారు, because, as a Home Minister I know, రూలింగ్ పార్టీ నుండి కూడా మేగ్జిమమ్ ప్రెజర్స్ వస్తూంటాయి. ఫలానా ఎస్. ఐ.ను, సి. ఐ. ను వేయండనే ప్రెజర్స్ బిల్డప్ అవుతూంటాయి. ఇది చిన్న విషయమని అనటంలేదు. ఇది చాలా ఘోరమైన విషయమని మొదటినుండి చెబుతూనే ఉన్నాను. హంతుకులను పట్టుకోవటం కోసం స్పెషల్‌టీమ్స్ అన్నీ ఫామ్ చేశాము. పట్టుకున్న వారికి రివార్డ్స్ కూడా ఎనౌన్స్ చేశాము.

I asked them to publish their photos also. We have taken immediate action on that day itself. మరొక విషయం ఏమంటే పొలిటికల్‌గా కూడా మేము వారిపై యాక్షన్ తీసకున్నాము. ఈ సంఘటన జరిగిందని తెలియగానే మా అధ్యక్షులు ఇమ్మీడియెట్‌గా పార్టీ నుండి సస్పెండ్ చేయటం జరిగింది. ఐ.జి., డి.ఐ.జి., ఎస్.పి.లను అక్కడే క్యాంప్‌వేసి నిందితులను అరెస్ట్ చేయమని చెప్పటం జరిగింది. దీనిని అండర్‌మైన్ చేయటంగాని, చిన్న విషయంగా కొట్టిపారేయటంగాని చేయటం లేదని తెలియచేస్తున్నాను. ఈ ఫ్యాక్షనిస్టులకు సంబంధించిన కేసులు ఎన్నో ఉన్నాయి. అలాంటి ఫ్యాక్షనిస్టులందరికీ సెక్యూరిటీ ఇవ్వాలంటే మా ప్రభుత్వానికే కాదు ఏప్రభుత్వానికైనా సాధ్యమయ్యే పనికాదు. ఎందుకంటే ఎంటైర్‌స్టేట్‌లో ఎంతో మంది ఫ్యాక్షనిస్టులున్నారు. వారందరూ సెక్యూరిటీ కావాలంటున్నారు. ఆవిధంగా అందరికీ సెక్యూరిటీ అరేంజ్ చేసినట్లయితే మనకున్న పోలీసులు సరిపోరు. ఈవిధంగా ఫ్యాక్షనిస్టులందరికీ గన్‌మెన్లను ఇవ్వాలంటే ఒక్కొకరికి సంవత్సరానికి లక్ష రూపాయలు ఖర్చు అవుతుంది. కాబట్టి అది సాధ్యం అయ్యేపని కాదు. ఏ ప్రభుత్వానికైనా అది స్యాధ్యంకానిపని కాబట్టి గౌరవ సభ్యులు దయచేసి అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా వాళ్లు సెక్యూరిటీ అడిగినట్లు మా రికార్డులలో సమాచారంలేదు. ఇకపోతే వాళ్లు ఏ పోలీసుస్టేషన్లో సంతకం పెట్టాలన్నది పోలీసులు డిసైడ్ చేసింది కాదు. కోర్టు డైరెక్షన్ ప్రకారం జరిగిందే తప్ప అందులో పోలీసులు చేసింది ఏమీలేదు.

గౌరవ సభ్యులు మైసూరారెడ్డిగారు గతంలో హోంమంత్రిగా పనిచేశారు. వారికి మనకున్న పోలీసు స్ట్రెంగ్త్ ఎంత, ఎంతమంది ఫ్యాక్షనిస్టులున్నారు, ఎంత మంది సెక్యూరిటీ కోరుకుంటున్నారు అనే విషయాలు తెలియనివికావు. ఆ విధంగా అడిగిన వారందరికీ ప్రభుత్వం సెక్యూరిటీ

కల్పించడం ఇంపాజిబుల్. ఖచ్చితంగా నేను ఈ హౌస్‌కు అస్యూరెన్స్ ఇస్తున్నాను. ఈ సంఘటనకు కారకులైన అధికారి ఎవరైనా సరే రెండు రోజుల్లో ఒక ఐజీతో ఎంక్వైరీ చేయించి, అతని మీద తగిన చర్య తీసుకొంటాం. ఒక ఐ.జి.ను ఇమ్మీడియేట్‌గా పంపించి ఎంక్వైరీ చేయిస్తాం.

ఆ ఐ.జీ. పేరు కూడా మీరే సూచించండి. మీరు చెప్పినటువంటి ఐ.జి తోనే ఎంక్వయిరీ చేయిస్తాను. ఎంక్వయిరీలో నిజానిజాలు తేలిన తరువాత ఆ అధికారి మీద యాక్షన్ తీసుకుంటాం. అంతే కాదు అతన్ని ప్రస్తుత బాధ్యతల నుండి తక్షణమే తప్పించి డీ.ఐ.జీ.కి రిపోర్ట్ చేయమని కూడా ఆదేశిస్తాం. ఈ సంఘటనలో ఆ అధికారి (సి ఐ) పాత్ర ఉన్నట్లు తేలితే వెంటనే సస్పెండ్ చేస్తాం, అంతకు ముందే అతన్ని ఇమ్మీడియేట్‌గా షిఫ్ట్ చేయడానికి చర్యలు తీసుకుంటాం. అతనికి ఎటువంటి బాధ్యతలు అప్పజెప్పకుండా డీ.ఐ.జి.కి రిపోర్టు చేయమని చెబుతాం.

అధ్యక్షా, ఇందులో పొలిటికల్‌గా ఆలోచనచేస్తే వాళ్లు ఈ పార్టీ నుండి ఆ పార్టీకి, ఆ పార్టీ నుండి ఈ పార్టీకి మారుతూ వచ్చారు. 1994 ఎలక్షన్లలో తెలుగుదేశం పార్టీకి సపోర్ట్ చేశారు. మండల ఎలక్షన్లలో మళ్లీ మారిపోయారు. ఈ విధంగా ఎప్పుడూ ఒకే పార్టీ అఫిలియేషన్‌తో లేరు. వాళ్లకు వాళ్లకు కుటుంబ తగాదాలు, గ్రూపు తగాదాలున్నాయి. ఈగ్రూపులు, కుటుంబ తగాదాల మధ్య వాళ్ల పార్టీ అఫిలియేషన్స్ కూడా మారుతూవచ్చాయి. వాళ్ల వాళ్ల కుటుంబ తగాదాలు, గ్రూపు తగాదాల మూలంగా జరిగిన దానికి డిబేట్ అయిన దాని ప్రకారం యాక్షన్ తీసుకున్నారని భావిస్తారు. అడ్మినిస్ట్రేషన్‌లో డీమోరలైజేషన్ ఉండకూడదని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. హానెస్టీ ఆఫీసర్ పేరును మీరే సూచించండి. ఆయనతో ఎంక్వయిరీ జరిపించి ఖచ్చితంగా అతను దోషి అని తెలిస్తే తప్పకుండా సస్పెండ్ చేయడమే కాదు కఠినమైన యాక్షన్ తీసుకుంటాము అధ్యక్షా...

> **జస్టిస్ అంతటా ఉండాలి. మనం అడ్మినిస్ట్రేషన్ చక్కగా నడుపుకోవాలి. అయితే ఎక్కడా కూడా డీమోరలైజేషన్ ఉండకూడదు. దానికి ఒక పద్ధతి పెట్టాం.**

అధ్యక్షా, నేను రిపీటెడ్‌గా చెబుతున్నాను. ఎందుకంటె జస్టిస్ అంతటా ఉండాలి. మనం అడ్మినిస్ట్రేషన్ చక్కగా నడుపుకోవాలి. అయితే ఎక్కడా కూడా డీమోరలైజేషన్ ఉండకూడదు. దానికి ఒక పద్ధతి పెట్టాం, మీకు మామీద నమ్మకం లేకుంటే ఎలా? మీరు కూడా (కాంగ్రెస్ పార్టీ వారినుద్దేశించి) గతంలో అధికారంలో ఉన్నారు You name any officer. I will appoint him. ఏదో ఒకటి వెంటనే చేసేయండి, పర్పస్ తీరిపోతుందని మీరు అనుకుంటే ఎలా? For the sake of the debate or for the satisfaction of the House, immediately today itself I will appoint an IG - an honest IG ఇమ్మీడియేట్‌గా ప్రొసీడ్ అవ్వమని ఆయనకు చెబుతాను. ఎక్కడైనా ఏమాత్రం పొరపాటు జరిగినా, ఆయన ఇచ్చే రిపోర్టును బేస్ చేసుకుని కఠిన చర్యలు తీసుకుంటాం, అంతలోపల ఆ పోలీసు అధికారిని అక్కడ నుంచి షిఫ్ట్ చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేసున్నాను. నేను గౌరవసభ్యులను రిక్వెస్ట్ చేస్తున్నాను, దయచేసి పరిస్థితిని కొంత అర్థం చేసుకోండి. ఈ విషయానికి సంబంధించి మేము కచ్చితంగా ఇంపార్షియల్‌గా ఉంటాం. ఇది

ప్రభుత్వ ప్రిస్టేజీకి సంబంధించిన విషయం. ఫ్యాక్షన్‌ను కంట్రోలు చేయవలసిన అధికారి ఎవరైనా సరే ఆవిధంగా చేయకుండా దానికి ఒత్తాసు పలికినట్లు ఏమాత్రం తెలిసినా అతనిపై కచ్చితంగా ఫర్మ్ యాక్షన్ తీసుకుంటాం. అతన్ని సస్పెండ్ చేయడమే కాదు సర్వీసు రూల్స్ ప్రకారం మాగ్జిమమ్ ఎంతవరకు యాక్షన్ తీసుకోవడానికి ప్రొవిజన్స్ వున్నాయో, అంతవరకు యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

**24 మార్చి, 2001**

## అంశం: చేవెళ్లలో క్రైస్తవ సభకు ఆటంకం కలిగించిన సంఘటన గురించి

మేడమ్ స్పీకర్, చేవెళ్లలో డా.షౌరీలు అనే క్రైస్తవ బోధకుడి ఇంటి వద్ద 22-3-2001వ తేదీన సుమారు వంద మంది క్రైస్తవులు ప్రార్థన చేయుచుండగా రాత్రి 10.30 గంటలకు కొంత మంది యువకులు హఠాత్తుగా జొరబడి, షామియానాను తొలగించి, కుర్చీలను చెల్లాచెదురు చేసి, స్టేజ్ మీదఉన్న బోధకులను క్రిందకు దింపి, దౌర్జన్యం చేసారన్న సమాచారం అందిన వెంటనే దగ్గరలోనే డ్యూటీలో ఉన్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వారికి రక్షణ కల్పించారు.

డా. షౌరీలు ఫిర్యాదుపై చేవెళ్ల పోలీసులు ఒక కేసును క్రైమ్ నెం. 50/2001 అండర్ సెక్షన్ 147, 323, 435, 427, 295, 295), 296 మరియు 149 ఐ.పి.సి.గా నమోదు చేసారు. ఈ సంఘటనకు బాధ్యులైనవారిని 15 మందిని గుర్తించడం జరిగింది. అందులో నలుగురిని అరెస్టు చేయడం జరిగింది. ఇంతకు ముందే నాకు ఇన్‌ఫర్మేషన్ వచ్చింది. మిగతా వారిలో 10 మంది మెంబర్లను కూడా అరెస్టు చేయడం జరిగింది. ఇంకా ఒకరిని అరెస్ట్ చేయాల్సిఉంది. నాకు సమాచారం అందగానే, 23-3- 2001 నాడు సంఘటనాస్థలాన్ని నేను సందర్శించాను. ప్రభుత్వం ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నది.

**27 మార్చి, 2001**

## అంశం: అనంతపురంజిల్లా, పెద్దపావూరు మండలం, చిన్నయక్కలూరు గ్రామంలో జరిగిన హత్యల గురించి

25.3. 2001 తెల్లవారుజాము 2 గంటల ప్రాంతంలో బచ్చుల పెద్దిరెడ్డి వర్గానికి చెందినది. పెద్దరామన్న కుమారుడు పెద్ద గంగయ్య మరియు 32 మంది చిన్నయక్కలూరు గ్రామవాస్తవ్యులు పాత ముఠాకక్షల కారణంగా, తమ పొలాలకు నీరు పెట్టి నిద్రిస్తున్న గొల్ల చౌడప్ప తండ్రి పెద్ద ఓబులేసు మరియు గొల్ల చిననారాయణ తండ్రి చిననాగప్ప అను బచ్చుల శేషారెడ్డి వర్గీయులను కత్తులతో పొడిచి చంపినారు. డి. ఓబులేసు ఫిర్యాదు మేరకు, మచ్చుకోట పోలీసుస్టేషనులో ఒక

కేసును క్రైం. నెం. 18/2001 అండర్ సెక్షన్ 147, 148, 447, 302 మరియూ149 ఐ.పి.సి.గా నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అనంతపురం ఎస్.పి. మరియు ఇతర అధికారులు సంఘటనా స్థలాన్ని సందర్శించి, గ్రామంలో ఒక పోలీస్ పికెట్‌ను ఏర్పాటు చేసి, ముద్దాయిలను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను ఏర్పరచారు. బచ్చుల పెద్దిరెడ్డికి మరియు బచ్చుల శేషారెడ్డికి గల పాత ముఠాకక్షలే ఈ హత్యలకు కారణమని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది.

గౌరవసభ్యులు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లోనే కాంట్రడిక్షన్ ఉంది. ఒక వైపు ఎలాంటి ముఠా కక్షలు లేవు. నిద్రపోతున్న వ్యక్తులను చంపారని అన్నారు. రెండవవైపు కాంగ్రెస్ పార్టీ వర్కర్స్ గురించి చెప్పారు. ఒకవైపు గ్రామంలో ఉన్న తగాదాల మూలంగా వారు చనిపోయారని చెప్పే సారాంశాన్ని బట్టి అర్థమవుతుంది. పోలీస్ యాక్షన్ అని అన్నారు. వీరే చెప్పారు. వారు పోలేదు, వారి తరఫున డిలే అయ్యిందా? వీరిని ఎందుకు అరెస్ట్ చేయలేదనేది త్వరగా కనుక్కోవడం జరుగుతుంది. ఎక్స్‌గ్రేషియాకి సంబంధించి అడిగారు. ఈ ముఠా తగాదాలలో చనిపోతే పోలీసు కేసులలో ఎప్పుడూ ఎక్స్‌గ్రేషియా ఇచ్చిన సందర్భాలులేవు. ఆ విధంగా అది సాధ్యంకాదని మనవి చేస్తున్నాను.

వారిని ఖచ్చితంగా అరెస్ట్ చేయడం జరుగుతుంది. నేరం చేసిన ఏ వ్యక్తిని వదిలేది లేదు. ఎక్స్‌గ్రేషియా సాధ్యంకాదు. నేను కలెక్టర్‌గారితో ఈ విషయంలో మాట్లాడతాను. ఎందుకంటే వారిది పేదకుటుంబం, వారి మీద ఆధారపడినవారు ఉన్నారని చెప్పారు. కాబట్టి సాధ్యమయినంతవరకూ సోషల్ బెనిఫిట్, మిగతావి ఏమయితే ఉన్నాయో, అవి జరిగేటట్లు ఖచ్చితంగా ప్రయత్నం చేస్తాను.

**7 మార్చి, 2002**

## అంశం: 24-2-2002వ తేదీన సినీనటి కుమారి ప్రత్యూష మరణం గురించి

అధ్యక్షా, 23.02.2002 తేదీ రాత్రి సుమారు 7.50 గంటలకు, కుమారి ప్రత్యూష, సిద్ధార్థరెడ్డి మారుతి జెన్ కారులో బంజారాహిల్స్, రోడ్డు నెం. 1లోని కేర్ ఆసుపత్రికి వచ్చారు. ఆ కారును సిద్ధార్ధరెడ్డి నడిపారు. ప్రత్యూష, సిద్ధార్థరెడ్డి, తాము విషం త్రాగామని ఆసుపత్రి సిబ్బందికి తెలిపారు. కేర్ ఆసుపత్రిలోని డాక్టర్లు, వారిని ఆసుపత్రిలో చేర్చుకుని, చికిత్స ప్రారంభించారు. సిద్ధార్థరెడ్డితో పాటు తన కూతురు ఆసుపత్రిలో చేరడానికి సంబంధించి రాత్రి సుమారు 8.30 గంటలకు కేర్ ఆసుపత్రి నుండి ఫోన్ కాల్ అందిన ప్రత్యూష తల్లి, కీర్తిశేషులు ఎన్.లక్ష్మీనారాయణ భార్య, శ్రీమతి ఎన్. సరోజినీదేవి వెంటనే ఆసుపత్రికి చేరుకున్నారు. 24.02.2002 తేదీ ఉదయం సుమారు 11.45 గంటలకు, ఆసుపత్రిలో ప్రత్యూష మరణించింది. ప్రత్యూష తల్లి శ్రీమతి ఎన్. సరోజినీదేవి 24-02-2002 తేదీన 15.00 గంటలకు ఈ క్రింది విషయాలను పేర్కొంటూ పంజగుట్ట పోలీసు స్టేషనులో ఒక ఫిర్యాదును ఇచ్చింది.

నా కూతురు ఎన్. ప్రత్యూష విషం త్రాగి ఆసుపత్రిలో చేరిందని బంజారాహిల్స్ లోని కేర్ ఆసుపత్రి సిబ్బంది నుండి 23వ తేది రాత్రి 8.30గంటలకు నాకు ఫోన్‌కాల్ వచ్చింది. వెంటనే నేను నా కొడుకుతో పాటు ఆసుపత్రికి వెళ్లాను. అక్కడ నా కూతురు చాలా ప్రాణాపాయ పరిస్థితిలో ఉండగా చూశాను. నా కూతురు, బంజారాహిల్స్ నివాసి సిద్ధార్థరెడ్డి అనే యువకుడితో పాటు మారుతి జెన్ కారులో కొద్దిగా అపస్మారక స్థితిలో వచ్చి ఆసుపత్రిలో చేరిందని విచారణలో నాకు తెలిపారు. సిద్ధార్థరెడ్డి, నా కూతురు ప్రత్యూష కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. ఈ విషయం నా దృష్టికి రాగానే వారి వివాహానికి నేను అంగీకరించాను. ఈ వివాహ ప్రతిపాదనకు అబ్బాయి తల్లిదండ్రులు అంగీకరించలేదు. ప్రత్యూషను పెండ్లి చేసుకున్నట్లయితే తాను చచ్చి పోతానని తన తల్లి బెదిరించిందని నిన్న సిద్ధార్థ నా కూతురుకు ఫోన్‌చేసి చెప్పాడు. నా కూతురు నిరుత్సాహపడింది. ఆమె ఫోన్‌లో జరిగిన సంభాషణ గురించి తెలియజేసింది. ఆ అబ్బాయి బి.ఇ.ఫైనల్ చదువుతున్నాడు. కాబట్టి ఆయన పరీక్షలైన తరువాత ఈ విషయం గురించి ఆలోచించవచ్చని, బాధపడవద్దని నా కూతురును ఓదార్చాను.

అందుకు ఆమె ఒప్పుకొని సాయంత్రం బంజారాహిల్స్‌లోని బ్యూటీపార్లర్‌కు వెళ్లింది. అక్కడ ఆమె సిద్ధార్థరెడ్డిని కలిసి ఉండవచ్చును. సాయంత్రం 7.00 గంటల సమయంలో ఆమె సెల్‌ఫోన్‌లో ఆమె ఎక్కడ ఉన్నది తెలుసుకున్నాను. తాను సిద్ధార్థతో వున్నానని ఇంటికి తిరిగి వస్తున్నానని ఆమె తెలియజేసింది. అయితే రాత్రి 8.30 గంటలకు కేర్ ఆసుపత్రి నుండి నాకు ఫోన్ వచ్చింది. విషం వల్ల కుమార్తె చనిపోయినందున న్యాయం చేయవలసిందిగా కోరుతూ ఈ వాస్తవ విషయాలను సమర్పిస్తున్నాను. పై ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు పంజాగుట్ట పోలీసుస్టేషనులో సి.ఆర్.పి.సి. 174సెక్షన్ క్రింద నేరం 144/2002గా ఒక కేసును రిజిస్టర్ చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పోలీసులు చట్ట ప్రకారం గాంధీ ఆసుపత్రిలో శవపంచాయతి జరిపి పోస్టుమార్టం కోసం శవాన్ని అప్పగించారు. 26-2-2002 తేదీన దర్యాప్తు అధికారికి పోస్ట్‌మార్టం రిపోర్టు అందింది. ఆ నివేదికలో 'మెడమీద ఒత్తిడి, గొంతు పిసకడం వల్ల శ్వాస ఆగిపోయి మరణం సంభవించింది.

ఏదేని విషం ఉందేమో కనిపెట్టడానికి "విసరా"ను రసాయన విశ్లేషణ కోసం భద్రపరచడమయింది గ్రూపింగ్, డి.ఎన్.ఎ., ఫింగర్ ప్రింటింగ్ టెస్ట్ కోసం వజీనా నుండి సెమన్‌ను సేకరించడమైంది' అని పేర్కొన్నారు. కనుగొన్న సమాచారం ఆధారంగా 26-2-2002వ తేదీన ఈ కేసును సి.ఆర్.పి.సి. 174 సెక్షన్ నుండి ఐ.పి.సి.302 సెక్షన్‌కు మార్చడం జరిగింది. పోస్ట్‌మార్టంలో సేకరించిన సాంపిల్స్‌ను 27-2-2002వ తేదీన పరీక్షల కోసం ఫోరెన్సిక్ సైన్స్ లాబరేటరీకి పంపడం జరిగింది. అదే సమయంలో సిద్ధార్థరెడ్డికి చెందిన రక్త నమూనాలను, గోళ్ల క్లిప్పింగ్‌లను కూడా డి.ఎన్.ఎ. పరీక్ష కోసం ఫోరెన్సిక్ సైన్స్ లాబరేటరీకి పంపడం జరిగింది.

లైఫ్ సపోర్ట్ సిస్టంతో ఉన్న సిద్ధార్థరెడ్డి 3-3-2002వ తేదీన సాయంత్రం స్పృహలోకి వచ్చారు. తక్షణమే దర్యాప్తు అధికారి ఆయనను విచారించారు. సిద్ధార్థరెడ్డి స్టేట్‌మెంటును

హైదరాబాదులోని 14వ మెట్రో పాలిటన్ మెజిస్ట్రేట్ రికార్డు చేశారు. దర్యాప్తు సందర్భంగా ఇప్పటి వరకు 30 మంది సాక్షులను విచారించి వారి స్టేట్‌మెంట్లను రికార్డు చేయడం జరిగింది. ఆసుపత్రి నుండి సంబంధిత డాక్యుమెంట్లను, ఇతర అవసరమయిన సాక్ష్యాలను సేకరించడం జరిగింది. ఈ కేసులో గల మెడికో లీగల్ ప్రొఫెసర్ల ప్యానెల్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కేసు సి.ఐ.డి. దర్యాప్తులో ఉంది.

అధ్యక్షా, గౌరవసభ్యులు మాట్లాడుతూ ఈ వాస్తవాలు అన్నీ బయటకు తీసుకురావాలి అన్నారు. ఓవైసీగారు మాట్లాడుతూ ఆ అబ్బాయి స్టేట్‌మెంట్ చదవాలి అన్నారు. నేను స్టేట్‌మెంట్‌లోచాలా క్లియర్‌గా ఇచ్చాను. ఏవిధంగా ఇన్సిడెంట్ జరిగింది అనేది చెప్పాను. తల్లి ఎఫ్.ఐ.ఆర్ ఇచ్చింది. దానిమీద ఫాలో అప్ యాక్షన్ ఏం తీసుకున్నామనేది మెన్షన్ చేశాను. దానికి పోయేముందు స్టేట్‌మెంట్ చదివి, తరువాత నోముల నర్సింహయ్య, ఇతర సభ్యుల అంశాలకు క్లారిఫికేషన్ ఇస్తాను.

"Statement of Siddartha Reddy recorded by XIV Metropolitan Magistrate, Hyderabad on 03-02-2002 from 10.20 P.M. to 11.00 P.M. at CARE Hospital, Banjara Hills, Hyderabad - On 23.02.2002, at about 5.30 or 6.00 P.M., I picked Pratyusha in my car at Amrutha mall, Somajiguda. We roamed in the car, driven by me, for about one hour discussing about our marraige since her mother agreed to the proposal whereas my parents were against it. One Siri, cousin of Prathyusha had dropped Pratyusha at Amrutha mall and went away. For the last (6) Six years, myself and Pratyusha had been in love. After discussion, as stated above roaming in the car, both of us decided to die. Then we went to a pesticide shop in Himayatnagar and bought one pesticide bottle and also a bottle of coke to mix the pesticide in the coke. We also bought a knife at Food World, Himayathnagar and opened the pesticide bottle with it.

Then we went to Blue Fox Hotel lane and thrown down half the coke drink and then I had it. Then suddenly we thought we did not want to die. Therefore, both of us came to this hospital and drove the car. As soon as we arrived, Pratyusha vomited outside at the parking place and fainted. She was taken into the hospital on a wheel chair. I walked in and vomited in the I.C.U. Ward"

ఈ కేసులో ఒకసారి చూస్తే, రకరకాలైన స్టేట్‌మెంట్స్ పత్రికలలో వస్తున్నాయి. అనేకరకాలైన వార్తల మూలంగా రకరకాలైన అనుమానాలు వస్తున్నాయి. ఈ కేసు ఇన్వెస్టిగేషన్‌లో ఉంది. ఈ కేసు విషయంలో నార్మల్‌గా ఫోన్ చెయ్యగానే పంజగుట్ట పోలీసులు సూసైడ్ అనుకున్నారు. పోస్ట్‌మార్టమ్ రిపోర్ట్ వచ్చి, అనుమానం వస్తే, గొంతుపిసికి చంపారు అంటే మర్డర్‌లాగా ఉందని, ఇన్వెస్టిగేషన్ ప్రారంభించారు. హైదరాబాద్ సిటీలోను, అదేవిధంగా అన్ని ప్రాంతాలలోను సమస్యలున్నాయి. సీరియెస్‌గా మేము ఆలోచిస్తున్నాము. ఏం చెయ్యాలని చూస్తున్నాము. లా అండ్ ఆర్డర్ డ్యూటీ చేసేవారు ఈ ఇన్వెస్టిగేషన్ చేస్తారు. దీని వల్ల మరొక ప్రాబ్లం వస్తుంది. They will run away. తరువాత తీసుకోవడం, ఇవన్నీ నార్మల్‌గా జరుగుతాయి.

క్రైమ్ ఇన్వెస్టిగేషన్, లా అండ్ ఆర్డర్ సెపరేట్ చెయ్యాలని ఉంది. అది తరువాత చేద్దాము. చార్మినార్ బ్యాంక్ ఛైర్మన్ అప్పుడే చనిపోయారు. దాని వెనక పడ్డాము. అదే జ్యూరిస్‌డిక్షన్. దాంతో ఇది డిలే అయింది. ఈ అబ్బాయి, అమ్మాయి కూడా బ్యూటీపార్లర్ నుంచి వెళ్లారు. హిమయత్‌నగర్‌లో మా వాళ్లు ఇన్వెస్టిగేట్ చేశారు. వారు తిరుగుతూ, తిరుగుతూ హిమయత్‌నగర్ వెళ్లారు. హైదర్‌గుడాలో రేవతీ ఏజెన్సీ నుంచి నొవాక్రాన్ తీసుకున్నట్లుగా గుర్తించారు. అమ్మిన వ్యక్తిని గుర్తించారు. షాపులో రికార్డు ఉంది.

One bottle of pesticide in a plastic tin was sold on 23rd February, 2002 by the Sales Boy, Mr. Anil Kumar S/o. Ravi Kumar and when the latter was brought to the hospital, సిద్ధార్ధరెడ్డి కూడా అతనిని ఐడింటిఫై చేశారు. హాస్పటల్ వద్దకు తీసుకు వస్తే, గుర్తించడం జరిగింది. శివ మెడికల్ అండ్ జనరల్ స్టోర్, స్ట్రీట్‌నెం. 15 హిమయత్‌నగర్ నుండి కోక్ తెచ్చారు. అది కూడా ఐడింటిఫై చెయ్యడం జరిగింది. బ్లూఫాక్స్ హోటల్ లేన్ వద్ద కారు పార్క్ చేశారు. ఫుడ్‌వరల్డ్ నుంచి రెండు క్యాడ్‌బరీ చాక్లెట్స్, నైఫ్ కొన్నారు. ఏ టైంలో కొన్నారో రిసీట్ కూడా ఉంది. కత్తి దొరికింది. ఇంకా ఇన్వెస్టిగేషన్ జరుగుతోంది. మొత్తం స్నేహితులను, సంబంధిత వ్యక్తులను, పోలీసులను, డాక్టర్ల నుండి స్టేట్‌మెంట్ తీసుకుని రికార్డ్ చెయ్యడం జరిగింది. సుమారు 30,40 మందిని ఇన్వెస్టిగేట్ చేసి స్టేట్‌మెంట్ తీసుకున్నాము. మొత్తం ఈ సంఘటన మీద ఒక ఐ.పి.ఎస్ అధికారిని వేశాము. సి.సి.ఎస్. నుంచి వారి ఆధ్వర్యంలో ఎంక్వయిరీ జరుగుతోంది. ఆ మధ్యన వారి మదర్ ముఖ్యమంత్రిగారిని కలుసుకున్నారు. సి.ఐ.డి.కి ఇస్తే బాగా జరుగుతుందని అంటే సి.ఐ.డి.కి కేసు ఇచ్చాము. డి.జి. లెవెల్‌లో డీటెయిల్డ్‌గా ఇన్వెస్టిగేషన్ జరుగుతోంది. అంతే కాకుండా సి.ఐ.డి. డిపార్ట్‌మెంట్ అంటే కొంత చెప్పాలి.

**ఈ ఇష్యూలో రకరకాలుగా మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇన్వెస్టిగేషన్‌లో ఇంకా అనుమానాలు వస్తున్నాయి. ప్రతిదాని మీద కూడా వెంటనే చెప్పాలంటే సాధ్యంకాదు.**

We had a open discussion in which we had discussed on various aspects viz., strenghening of the department, rectifying defects and loopholes. అప్పుడు చెప్పాను. సి.ఐ.డి మీద చాలా విమర్శలు వస్తున్నాయి. దీనిని స్ట్రెంత్తెన్ చెయ్యాలి, చాలా వేకెన్సీలున్నాయి, చాలా ప్రాబ్లమ్స్ ఉన్నాయి, స్టాఫ్ కావాలి. వీక్‌నెసెస్ ఏమిటి, క్రెడిబిలిటీ ఏ రకంగా పెరగాలి అనేది చెప్పాము. అది వాస్తవం. అది పత్రికలలో వచ్చింది. Credibility of the Department has to be strengthened. ఆర్గనైజేషన్‌ను ఇంకా బాగా, సైంటిఫిక్‌గా చెయ్యడానికి ప్రయత్నిస్తున్నాము. Already we are doing that job. రకరకాల ఎలిగేషన్స్ వస్తున్నాయి. ఈ ఇష్యూలో రకరకాలుగా మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇన్వెస్టిగేషన్‌లో ఇంకా అనుమానాలు వస్తున్నాయి. ప్రతిదాని మీద కూడా వెంటనే చెప్పాలంటే సాధ్యంకాదు. ఇన్వెస్టిగేషన్ జరుగుతోంది. ఈ స్టేజ్‌లో పత్రికలలో వస్తున్న ప్రతి వార్తకు జవాబు చెప్పాలంటే సాధ్యంకాదు.

ఆ విషయం మనం కూడా అర్ధం చేసుకోవాలి. పత్రికలలో చూస్తున్నాము. ఎన్నో రకాలుగా చెబుతున్నారు. మంత్రులున్నారని, మంత్రుల పిల్లలున్నారని అన్నారు. ఎవరు అని చెప్పడంలేదు. అదికూడా వస్తే ఇన్వెస్టిగేట్ చేయడానికి అభ్యంతరం లేదు. చాలా స్పష్టంగా ఉంది. మా పిల్లలు బయట ఉన్నారు. ఎవరూ కూడా ఇక్కడలేరు. తెలంగాణాలో సీనియర్ మంత్రులు అన్నారు. శ్రీహరిగారికి ఆడపిల్లలే. జనార్ధనరెడ్డిగారి పిల్లలు బయట ఉన్నారు. ఇక్కడలేరు. ఆ అమ్మాయిని గొంతునులిమి చంపారు అని, పొలిటీషియన్స్ ఉన్నట్లున్నారు అంటూ ఊహాగానాలు రాస్తూపోతే అనుమానాలు వస్తున్నాయి. అనుమానాలు చెబుతూ పోతుంటే అంతం ఉండదు. ఇటువంటి అనుమానాలకు ఎవరూ జవాబు ఇవ్వలేరు. ఫ్యాక్ట్స్ ఉంటే, రియలిస్టిక్‌గా ఉంటే చెయ్యవచ్చు. లేకపోతే అనుమానం ఉంటుంది.

"మా పిల్లలు లేరు" అని మేము చెప్పుకోవలసిన పరిస్థితి వస్తోందంటే ఏ స్థితికి దిగజారి పోతున్నామో ఒక్కసారి మనమంతా ఆలోచించుకోవాలి. దీని మీద సభ్యులంతా అడిగారు. సభ్యులేకాక బయట కూడా మీడియాలో రకరకాలుగా రావడం, రకరకాల ఇన్వెస్టిగేషన్స్‌తో, స్టోరీస్‌తో కన్‌ఫ్యూజన్ వచ్చింది. గవర్నమెంట్ ఏ మాత్రం ఇబ్బంది పడే పరిస్థితి లేదు. సి.బి.ఐ. జ్యుడిషియల్ ఎంక్వైయిరీకి అంగీకరిస్తాము. దీనికి సంబంధించి ఎటువంటి సమాచారం గౌరవ సభ్యుల వద్ద ఉన్నా, బయట వారి వద్ద ఉన్నా, ఇవ్వాలని కోరుతున్నాను. ఎంక్వయిరీలో ఎటువంటి వ్యక్తులు బయటపడినా, రియలిస్టిక్‌గా, నేను ప్రామిస్ చేస్తున్నాను. జూబ్లీహిల్స్ బాంబ్ ప్రేలుడు కేసులో దోషులను బయటకు ఏ విధంగా తెచ్చామో అ మాదిరిగా ఖచ్చితంగా కఠినంగా శిక్షించడం జరుగుతుంది. ఏ కార్నర్‌లో కూడా వదిలిపెట్టము అని హామీ ఇస్తున్నాను. స్పెషల్‌కోర్ట్ కాన్‌స్టిట్యూట్ చేస్తాము. జ్యుడిషియల్ ఎంక్వయిరీకి, సి.బి.ఐ ఎంక్వయిరీకీ ఒప్పుకుంటాము. వెంటనే కేసు ట్రాన్స్‌ఫర్ చేస్తాము. సభ్యులవద్ద కానీ, పత్రికల వారి వద్ద కానీ బయట ఎవరి వద్దనైనా సమాచారం ఉంటే దయచేసి మాకు పంపించవలసినదిగా కోరుతున్నాను.

అధ్యక్షా, స్మాల్ టెక్నికాలిటీ ఇష్యూ. జీవన్‌రెడ్డిగారు లాయర్. ఆయనకు అన్ని సెక్షన్స్ తెలుసు. నేను కూడా అదే అడిగాను. దానిని ఇమీడియట్లీ ఆల్టర్ చేశారు. (జీవనరెడ్డిగారిని ఉద్దేశించి) మీరు కూర్చోండిసార్. దిసీజ్ నాట్ ఎ కోర్ట్. ఇటీజ్ అసెంబ్లీ. 174 నుంచి ఎందుకు ఇమీడియట్‌గా అల్టర్ చేశారని నేను అడిగాను. మీకు వచ్చిన డౌటే నాకు కూడా వచ్చింది. విత్ ఎ లిటిల్ నాలెడ్జ్. ఒరిజినల్‌గా174వేసిన తరువాత In the meanwhile there is a preliminary enquiry పోస్టుమార్టం రిపోర్టులో గొంతు పిసికి చంపేశారని ఏదైతే వచ్చిందో ఇమీడియట్‌గా సెక్షన్ ఆల్టర్ చేశారు. సెక్షన్ అల్టర్ చేసి they are investigating from that angle also. కనుక మీరు అన్నట్లుగా ఫైనల్ ఇన్వెస్టిగేషన్‌లో ఏ విధంగా అన్నది తేలుతుంది. తేలిన తరువాత సెక్షన్స్ చేస్తారు. ఆ విధమైన సెక్షన్స్ పెట్టి ఫైనల్‌గా ఛార్జి షీట్ వేయడం జరుగుతుంది. ఇన్వెస్టిగేషన్‌లో ఉంది కనుక అది జరుగుతుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మాకు ఎవరినీ కూడా అందులో ప్రొటెక్ట్ చేయవలసిన అవసరంలేదు. నేను ఆల్‌పార్టీ మీటింగ్ పిలిచాను. అప్పుడు కూడా మేము డిస్కస్ చేశాము. నర్సింహయ్యగారు అందరూ

ఉన్నారు. హౌస్ కమిటీ వేస్తే కనుక బాగుంటుంది అనుకున్నాము. మీన్ వైల్ నేను ఇమీడియట్‌గా స్పీకర్‌గారికి లెటర్ వ్రాశాను. సెక్రటరీగారితో మాట్లాడాను. ఔట్‌సైడ్ డిస్కషన్‌లో హౌస్‌కమిటీ డిసైడ్ చేయడంకాదు హౌసులో దీనిని డిస్కస్ చేసినప్పుడు డిసైడ్ చేసుకుంటే బాగుంటుంది అని చెప్పారు. ఈ రోజుకూ నేను స్టికాన్ అయి ఉన్నాను. ఎందుకంటే ఆ కేసులో కూడా ఎవరినీ దాచి పెట్టాలని లేదు. ఎవరు తప్పు చేశారని చెప్పినా తప్పు చేసిన వారిని వెనకేసుకు రావలసిన అవసరం లేదు. ఆరోజే డిబేట్‌లో చెప్పాను. ఈరోజు కూడా అదే చెబుతున్నాను. ఆ కేసులో కూడా మీరు కావాలంటే ఈరోజుకూ మీరు హౌస్‌కమిటీ వేయమంటే ఎంక్వయిరీ రిపోర్టులు తెప్పించుకుని చేయవచ్చు. నర్సింహయ్యగారికి విషయాలు తెలుసు అంటున్నారు. మాకు ఏమాత్రం అభ్యంతరంలేదు. నేను అప్పుడూ చెప్పాను. ఇప్పుడూ చెబుతున్నాను. హౌస్‌కమిటీకి రిఫర్ చేద్దాము. కొంత పీరియడ్ కూర్చుంటారు. లేకపోతే ఏదైనా సిట్టింగ్ హౌస్ కమిటీ ఉంటే ట్యాగాన్ చేయమని కూడా చెప్పాను. మాకు అభ్యంతరంలేదు. వాస్తవాలు ఏమి ఉన్నా అవికూడా బయటకు రావాలి. మీరు వేసుకోవచ్చు. అది మీకే వదిలేస్తున్నాను.

**7 మార్చి, 2002**

**అంశం: 6-3-2002వ తేదీన కరీంనగర్‌జిల్లా వేములవాడ మండలంలోని కొడుముంజ గ్రామంలో సంభవించిన ప్రేలుడు సంఘటన గురించి**

On 6-3-2002 at about 11-30 AM while a DCM van carrying explosves were being unloaded by Mogili Devaiah at his house in Kodumunja village of Vemulvada Mandal, Karimnagar District, suddenly the van exploded. In the explosion the van was blown into pieces, 12 persons died, 9 received injuries and 59 houses were damaged. The dead includes 7 male, 3 female and two female children Eight bodies have been identified. Four bodies are yet to be identified. On information, Revenue and Police Officials rushed to the spot and organised rescue operations by securing local doctors and ambulance and pressing the service of Fire Engine and shifted the injured to the hospital for treatment. A case in Cr.No. 22/2002, u/s.304 IPC and 3 and 5 of E.S. Act was registered and investigation taken up. Explosives and Forensic experts also visited the scene.

Mogili Devaiah, R/o. Kodumunja is doing contract work of digging agricultural bore wells by engaging tractor mounted compressor. The DCM truck belongs to one Dasari Hanumaiah of Hanumakonda, Warangal.

The Chief Minister visited the scene on 6-3-2002 and consoled the victims families and announced exgratia of Rs.1.00 lakh to the families of the deceased and total medicare for the injured persons. Financial assistance of Rs.25,000/- to the seriously injured and Rs.5,000/- to other injured was also announced.

Immediate relief of Rs.500/- and 25 Kgs. of rice and ten litres of kerosene provided to the 59 families whose houses were damaged. Permanent housing under I.A.Y. to all the 59 affeted families has been announced. A Magisterial Enquiry by the Joint Collector has also been ordered.

స్పీకర్ మేడమ్, ఇది క్లోజ్ అయిపోయింది, జనరల్ బడ్జెట్ డిబేట్‌కు రావడం జరిగింది అన్న ఉద్దేశ్యంతో మేము బయటకు వెళ్లాము. ఎందుకంటే నల్గొండలో ఒక ఫంక్షన్‌లో ముఖ్యమంత్రిగారితో బాటు మేము కూడా వెళ్లాలన్న ఉద్దేశ్యంతో వెళుతున్నాము తప్ప, అది మాబాధ్యత కాదని కాదు. నల్గొండలో పబ్లిక్ మీటింగ్స్ వున్నాయని చెప్పి ముఖ్యమంత్రిగారితో కలసి వెళ్లవలసిన అవసరంఉందని చెప్పి వెళ్లబోతూ ఉన్నాము తప్ప మాకు దీనిపైన ఎటువంటి యిది లేదు. నిన్న బాలయోగిగారి అంత్యక్రియలకు వెళ్లడంవల్ల ఆలస్యం అయింది. నేను ఫ్లైట్‌లో వచ్చాను. ముఖ్యమంత్రిగారు హెలికాప్టర్‌లో వచ్చారు. వారు అక్కడకు స్వయంగా వెళ్లారు కనుక వారు కూడా జవాబు చెప్పడం జరిగింది. మెజిస్టీరియల్ ఎంక్వయిరీ కూడా ఇందులో కొనసాగుతోంది. భవిష్యత్తులో ఇలాంటివి జరుగకుండా ఏమి చేయాల్సిఉందో చూడాలి. ఎక్స్‌ప్లోజివ్స్‌తో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారికి కొద్దిగా ఇన్వాల్వ్‌మెంట్‌ఉంది. వారందరితో కూర్చుని రెగ్యులేట్ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

**మెజిస్టీరియల్ ఎంక్వయిరీ కూడా ఇందులో కొనసాగుతోంది. భవిష్యత్తులో ఇలాంటివి జరుగకుండా చూడాలి. అందరితో కూర్చుని రెగ్యులేట్ చేయడానికి చర్యలు తీసుకుంటాం.**

అధ్యక్షా, ఓపెన్ అయిన ఒక ఇష్యూ, ఇందులో దాపరికం ఏమిలేదు. ఆయన ఎక్స్‌ప్లోజన్ తీసుకొనివెళ్లారు. ఎక్స్‌ప్లోడ్ అయినది, ఆ మనిషి కూడా అందులోనే చచ్చిపోయాడని చెబుతున్నారు. మెజిస్ట్రేరియల్ ఎంక్వైరీ ఆర్డర్ వేశాము. చాలా కరెక్టివ్ మెజర్సు తీసుకొన్న విషయం నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను. దీనిని సరిగా చేయాలనే ఉద్దేశ్యంతోటి మేము చేయడం జరుగుతుంది. మెజిస్ట్రేరియల్ ఎంక్వైరీకి జాయింట్ కలెక్టరుగారు వెళతారు రిపోర్టు ప్రభుత్వానికి పంపుతారు దట్ ఈజ్ సఫిషియంట్. కావలసినటువంటి కరెక్టివ్ మెజర్సు అన్నీ తీసుకోవడం జరుగుతుందని మీద్వారా తెలియచేస్తున్నాను.

**22 నవంబర్, 2002**

### అంశం: రంగారెడ్డి జిల్లాలోని దిల్‌షుక్‌నగర్‌లో 21.11.2002న జరిగిన బాంబు విస్ఫోటం గురించి

On 21-11-2002 evening, large number of devotees gathered near Sai Baba Temple at Dilsukhnagar Rangareddy District for offering prayers. The temple is

located nearby Saroornagar Police Station. At about 8.14 p.m., a blast took place from a Bajaj Chetak scooter, which was parked in front of a jewellery shop adjacent to Sai baba temple, causing injuries to 21 persons who were outside the temple. The bajaj chetak scooter was also blown into pieces due to the blasting. On hearing the blasting sound, the police rushed to the spot and found devotees injured, and the injured were shifted to Yashoda hospital, Malakpet. Out of the 21 injured, Smt.Padmamma, 52 years., R/0 Dilsukhnagar died while being shifted to OGH. 14 injured persons are undergoing treatment as inpatients while 6 were treated as out patients. The injured include 6 women, 2 male children and 1 female child. In this connection, a case in crime No.835/2002 under Section 302, 307 IPC, sections 3,4 & 5 of Explosive Substance Act was registered at Saroornagar Police Station of Rangareddy District and case is under investigation. Dog squad, Clues team, Explosive experts, BD teams were rushed to the spot and pressed into service to assist the investigation.

నిన్న సాయంకాలం, హౌస్ జరుగుతున్న సందర్భంలో, ఒక ఫంక్షన్‌కు వెళుతుంటే దిల్‌షుక్‌నగర్‌లో బాంబ్‌బ్లాస్ట్ అయినదని సడన్‌గా ఇన్ఫర్మేషన్ వచ్చింది. వెంటనే ముఖ్యమంత్రిగారు, మేము ఇమ్మీడియెట్‌గా అక్కడకు వెళ్లాము. అప్పటికే అక్కడ పోలీసులు ఇన్‌వెస్టిగేషన్ మొదలుపెట్టారు. సాయిబాబా టెంపుల్ చాలా ఫేమస్ టెంపుల్. లోకల్‌గా చాలామంది జనం ఆ టెంపుల్‌కు పూజకు వస్తారు. అక్కడి పరిస్థితులు, అక్కడికి తెచ్చిన మెటీరియల్ అంతా చూసిన తరువాత ఖచ్చితంగా ఆ ప్రాంతంలో ఒక భయానక వాతావరణం సృష్టించి పెద్ద యెత్తున నష్టం కలుగచేయాలనే దురుద్దేశ్యంతో ఈ బాంబు పెట్టినట్లుగా చాలా స్పష్టంగా కన్పిస్తోంది. ఇమ్మీడియెట్‌గా ఇన్‌వెస్టిగేషన్ మొదలు పెట్టటం జరిగింది.

ఫోరెన్సిక్ లాబొరేటరీ నుండి టీమ్స్ రావటం, సి.ఐ.డి. అధికారులు, ఉన్నతాధికారులందరూ ఆ ప్రాంతానికి రష్ కావటం జరిగింది. టోటల్‌గా this is the background అక్కడకు తెచ్చిన స్కూటర్ ఎవరిది, నిజామాబాద్ పర్సన్ ఎవరనేది ట్రేస్ చేయటం జరుగుతోంది. వీటన్నింటినీ చూస్తే ఖచ్చితంగా ఏదో ఒక రకమైన సంఘటన క్రియేట్ చేసి హైదరాబాద్ నగరంలో సమస్యలు సృష్టించాలనే దురుద్దేశ్యంతో చేసిన సంఘటనగా చాలా స్పష్టంగా కన్పిస్తోంది. ఈనాడు హైదరాబాద్ పట్టణవాసులే కాకుండా యావత్ రాష్ట్రం అంతా ఎటువంటి అపోహలకు పోకుండా, అనవసరమైన విషయాల జోలికి పోకుండా ఉండాలి. ఎట్టి పరిస్థితుల్లో దీనికి సంబంధించినటువంటి వ్యక్తులను పట్టుకోవటం జరుగుతుందని, వారిపై కఠినమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని నేను ఈ హౌస్‌కు ప్రామిస్ చేస్తున్నాను, ఈ హౌస్‌లో ఎస్యూరెన్స్ ఇస్తున్నాను. You will see the result అని చెబుతున్నాను.

గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఇంటెలిజెన్స్‌కు సంబంధించిన విషయాలు, మిగతా విషయాలు ప్రస్తావనకు తీసుకువచ్చారు. గౌరవనీయులు నరసింహయ్యగారు, ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ సెక్షన్స్ పెట్టే విషయం చెప్పారు. అవసరమైతే ఫోటో, మిగిలినవి ఇందులో వాడటం

జరుగుతుంది. ప్రిలిమినరీగా, ఇమ్మీడియెట్ ఈ సెక్షన్స్ ఇందులో వాడటం జరిగింది. మిగిలిన ఇన్‌వెస్టిగేషన్ టీమ్‌ల పర్మిషన్ తీసుకుని పోటా వంటి చట్టాలను వాడటం జరుగుతుంది. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు ఏదో హడావుడి చేస్తున్నామని గౌరవసభ్యులు చెబుతున్నారు. ఇటువంటి సంఘటనలు హ్యాండిల్ చేయటానికి, దీనికోసం కౌంటర్ ఇంటలిజెన్స్ ఏజెన్సీస్‌ను పెట్టాము. మోస్ట్ మోడ్రన్ టీమ్స్ వారికి ఇచ్చాము. మోడ్రనైజేషన్‌లో భాగంగా మోడ్రన్ ఎక్విప్‌మెంట్ కూడా వారికి ఇవ్వటం జరిగింది. చాలా విషయాలు మీ దృష్టికి రావు, ఇక్కడవరకు రావు, కొన్ని విషయాలు రాకుండా ఉంటాయి. But, I am telling with proud, మనకు ఉన్నటువంటి చరిత్రను మీరు చూస్తూనే ఉన్నారు.

హైదరాబాద్ నగరంలో చిన్నదేదైనా జరిగితే ఇమ్మీడియెట్‌గా వదంతులు వ్యాపిస్తాయి. పెద్ద యెత్తున ఇబ్బందయ్యేది. కర్ఫ్యూ పెట్టుకోవటం వంటివి చేయాల్సి వచ్చేది. We must thank the people of Hyderabad and our State నేడు వారు ఎటువంటి వదంతులకు స్థానం ఇవ్వకుండా విషయ పరిజ్ఞానంతో ఆలోచన చేసుకుని అందరూ కలసి మెలసి ఉంటున్నారు. ఏదైనా చిన్న సంఘటన జరిగితే వారికి వారే కంట్రోల్ చేసుకుంటూ వస్తున్నారు. I proudly say that our people many a time ఎన్నోసంఘటనలను వారు ప్రివెంట్ చేయగలిగారు. పకడ్బందీగా యాక్ట్ చేశారు. ఖచ్చితంగా ఈ విషయంలో ప్రభుత్వం యాక్ట్ చేసి తీరుతుంది. నేరస్తులు ఎక్కడ ఉన్నా వదిలి పెట్టే ప్రసక్తే లేదు. వారిని ఖచ్చితంగా కఠినంగా శిక్షిస్తాము. Whoever may be, we don't allow them to do this kind of activity.

ఎవరైనా సరే, వారిమీద ఖచ్చితంగా యాక్షన్ తీసుకోవటం జరుగుతుంది. ఇక ఫర్‌దర్‌గా దీనిపై పెద్దగా డిస్కషన్ పెట్టుకోకుంటే ఇన్‌వెస్టిగేషన్ ఫాస్ట్‌గా జరుగుతుందని రిక్వెస్ట్ చేసున్నాను. రిజల్ట్స్ ఉంటాయి, ఖచ్చితంగా వారిమీద యాక్షన్ తీసుకుంటాము. ఇమ్మీడియెట్‌గా నేను హాస్పటల్‌కు వెళ్లాను. వారంతా మామూలుగా సాధారణ కుటుంబాలకు చెందినవారు. పాపం వారేదో చిన్న ట్రక్ తెచ్చుకుని పూజ చేసుకుంటుంటే ఈ సంఘటన జరిగింది. ఎక్స్‌పెన్సెస్ ఎంతైనా మేము పెడతామని హాస్పటల్ వారికి చెప్పాము. కలెక్టర్‌గారిని కూడా పంపించాము. చనిపోయినవారికి ఇమ్మీడియెట్‌గా ఎక్స్‌గ్రేషియా ఇస్తాము. ఎక్స్‌గ్రేషియా ఎంత ఇవ్వాలనే విషయంలో standards are there. అదే విధంగా ఇన్‌జ్యూర్డ్ పర్సన్స్‌ను కూడా ప్రభుత్వం ఆదుకుంటుందని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. అన్ ఎక్స్‌ప్లోజివ్ మెటీరియల్ కొంత ఉండిపోయింది, అదిసీజ్ చేశారు.

అధ్యక్షా, నాగేందర్‌గారు చెప్పినట్టు total traffic as well as surveillance కోసం ఇన్వెస్ట్‌గేషన్ కంప్లీట్ అయిపోయింది. దానికి కావలసిన టెండర్స్ పబ్లిష్ చేశాము. తొందరలోనే దానిని ఫైనలైజ్ చేయడం జరుగుతుంది. ఆవిధంగా the most modern system హైదరాబాద్ సిటీకి తొందరలో కావలసిన బడ్జెటరీ ప్రావిజను అంతా కూడా ఇవ్వడం జరుగుతున్నది. ఆ విధంగా తొందరలో యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. అదే విధంగా లక్ష్మణ్‌గారు మాట్లాడిన విషయంలో దేవేందర్ అండ్ అదర్స్‌కేసులలో8మందిని అరెస్ట్ చేయడం

జరిగింది. మెయిన్ అక్యూస్డ్ అజర్‌గోరీ అనే అతను పోలీసుల ఎన్‌కౌంటర్‌లో చనిపోవడం దరిగిందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ ఒకటి చాలా ఎఫెక్టివ్‌గా పనిచేస్తున్నది. I cannot explain all these things in the House. It is very effectively functioning మోడర్నైయిజేషన్ గ్రాంట్స్ చాలా ఇస్తున్నాము. ఆ విధంగా ఎటువంటి సమాచారమైనా సరే వాళ్లకు వస్తున్నది. అలాగే అందిన చాలా సమాచారాన్ని బట్టి ఏ విధంగా చేయాలో ఆవిధంగా చేస్తున్నారు. ఈ కేసులకు సంబంధించిన వ్యక్తులను ఎట్టి పరిస్థితులలోనూ పట్టుకోవడం, శిక్షించడం జరుగుతుందని చెప్పి మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఎక్స్‌గ్రేషియా ఇవ్వడంలో మా వద్ద స్టాండర్డ్ జి ఓ రూల్స్ ఉన్నాయి. సభ్యులు చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ ఎబౌహౌస్ అని అన్నారు. నా ఉద్దేశ్యం అది కానేకాదు. I don’t want to go into the technicalities. టెక్నికాలిటీస్‌లోకి నేను వెళ్లదలచుకోలేదు. దానిని గురించి చాలా ఇన్ఫర్మేషన్, వాళ్లవి చేసే యాక్టివిటీస్ వాళ్లవి.... if you want, I cannot tell. I cannot tell all the facts. అది మన సేఫ్టీకోసం, మన సెక్యూరిటీకి సంబంధించిన సమాచారం ఉంది which we cannot share with all of you. సమయం వచ్చినపుడు we are leaving it to the organisation itself. That is my intention.

అధ్యక్షా, మైసూరారెడ్డిగారు కాంట్రడిక్టరీ స్టేట్‌మెంటు ఇచ్చారు. ఇంతకు ముందు ఏమి చెప్పారంటే మా పార్టీలో ఉన్న ఆల్ రీజియన్స్ లీడర్స్ కూర్చుని మాట్లాడుకున్నాం, చర్చించుకున్నాం, ముఖ్యమంత్రిగారు పిలవడమే ఆలస్యం, పోయి చెప్పదలుచుకున్నామన్నారు. ఇప్పుడేదో మాట్లాడుతూ దాన్ని తన సొంత అభిప్రాయంగా తీసుకోమంటున్నారు. Their leader is there. ఆయనను మాట్లాడమని చెప్పండి. Over all Krishna Water పై అసలు మీ పార్టీ అభిప్రాయం ఏమిటి? ట్రిబ్యునల్ ముందు ఏ విధంగా ప్రాజెక్ట్ చేద్దామో చెప్పండి. Let him tell. గోవర్ధన్‌రెడ్డిగారు ఒకటి మాట్లాడతారు, మైసూరారెడ్డిగారు మరొకటి మాట్లాడతారు, చిన్నారెడ్డిగారు ఇంకొకటి మాట్లాడతారు, మీ లీడరు ఏమీ మాట్లాడరు. ఇదేమి పార్టీ? ఇదేమి పాలసీ? Over all State interest ఎలా కాపాడాలో చెప్పండి. పార్టీలో ఉండి ఒక్కొక్కరు ఒక రకంగా, గంటకోరకంగా మాట్లాడుతున్నారు, ఇదేమి పద్ధతండీ?

**25 ఫిబ్రవరి, 2003**

**అంశం: ఫిబ్రవరి24, 2003న రంగారెడ్డిజిల్లా కలెక్టర్‌కార్యాలయం ముందు జరిగిన సంఘటన గురించి**

As a part of State wide agitation on 24.2.2003 at about 10.00 A.M CPI Members about 100 of Ranga Reddy district under the leadership of D.G. Narasimha Rao, District Secretary staged dharna without any permission in front of Ranga Reddy District Collectorate by raising slogans demanding immediate

relief measures in drought affected areas. At 10.15 A.M the District Collector, Ranga Reddy was prevented by the agitators to enter his Office. Police persuaded and made way for the Collector. The agitators continued slogan-shouting. When they were offered to take a delegation to meet the Collector, the agitators refused. By 11.00 A.M the agitators turned violent, attacked the police men and caused injuries to five constables and forcibly tried to break open the gate.

Police used minimum force and disbursed the agitators. In this connection, the Saifabad Police arrestyed 1. D.G. Narasimha Rao 2. P. Madhu 3. M. Chandram 4. G. Narasimhulu 5. K. Mallesham and 6. M. Ramesh, vide Cr. No. 154/03 u/s 147, 353, 341 R/W 149 IPC and produced them before the Hon'ble Court of XV Metropolitan Magistrate, Hyderabad on 24.2.2003. The Hon'ble Court ordered to produce them today ie., on 25.2.2003. Case is under investigation. The CPI (M) also organized dharnas in other districts. In this connection, about 1,000 agitators were taken into preventive custody u/s 151, Cr. P.C and later were released on bail.

**19 జూలై, 2002**

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

**అంశం:** **హైదరాబాదుజిల్లాలో మెట్రిక్ అనంతర విద్యార్థి వేతనాల మొత్తాలను దుర్వినియోగపరచుట గురించి**

అధక్ష్యా, గౌరవ సభ్యులు ఫోటో గురించి మాట్లాడుతూ ఒక న్యూస్ పేపర్లో వచ్చిన వార్త గురించి చెప్పారు. అధ్యక్షా, ఫోటోలన్నీ రాంగ్ అని మేము చెప్పటంలేదు. అతను నాతో ఉన్నట్లు ఒక ఫోటో చూపించారు, that I want to clarify. నేషనల్ ఎస్.సి., ఎస్.టి. కమిషన్ ఛైర్మన్, కర్ణాటక మంత్రిగారు మన రాష్ట్రానికి వచ్చినప్పుడు ఒక సమావేశం ఏర్పాటు చేశారు. బంజారా మిత్రులు తమకు సమస్యలు ఉన్నాయని అప్పుడు నన్ను కూడా ఆ సమావేశానికి ఇన్వైట్ చేశారు. నేషనల్ ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్, కర్ణాటక మంత్రిగారు కూడా ఆ సమావేశానికి వస్తున్నారని తెలిసి నేను కూడా హాజరయ్యాను. ఆ సమయంలో అతను నా ప్రక్కన కూర్చుని ఒక ఫోటో దిగారు. I must clarify this సిస్టమ్‌లోని డిఫెక్ట్స్ గురించి ఇప్పుడు మనం కళ్లు తెరిచి మాట్లాడుకుంటున్నాము.

ఈ చర్చను మా పార్టీ తరపున మేమే పెట్టాము. సిస్టమ్‌లోని డిఫెక్ట్స్ కారణంగా ఈవిధంగా స్కామ్స్ జరుగుతున్నాయని చెబుతున్నాము. అదే విధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా చెప్పిందేమంటే దీనిని పొలిటికల్‌గా చూడకుండా డిఫెక్టివ్ సిస్టమ్ వల్ల ఎంతటి క్రైసిస్ క్రియేట్ చేసినదో గమనించాలన్నారు. అందుకు దీనిని ఒక ఎగ్జాంపుల్‌గా చెప్పదలచాము. ఈ సిస్టమ్‌ను

ఇంకా ఏ విధంగా స్ట్రెంతెన్ చేయాలనే దానిపై పాజిటివ్‌గా ఒక కన్‌స్ట్రక్టివ్ డిబేట్ జరుగుతుందని, ఫలితాలు వస్తాయని ఆశించాము. ఈ విధంగా రాజకీయం చేస్తూ ఎదుటి వారిపై బురద చల్లటం సరికాదు. ఎంతో మందితో ఎన్నో రకాలైన ఫోటోలు ఉంటాయి. పబ్లిక్‌లైఫ్‌లో ప్రతిరోజు వందలాది మందితో ఫోటోలు దిగుతుంటాము. వారితో ఎందుకు ఫోటోలు దిగారు, ముందు దీనికి సమాధానం చెప్పాలని పట్టుపడితే సమస్య ప్రక్కకు పోతుంది, బురదచల్లే కార్యక్రమం చర్చకు వస్తుంది. ఆ విధమైన చర్చ చేయకపోవటం మంచిది. మైసూరారెడ్డిగారూ, ఫోటోల్లో మీరు ఉండవచ్చు లేకపోతే ముఖ్యమంత్రిగారు ఉండవచ్చు. పబ్లిక్‌లైఫ్‌లో రకరకాలైన వ్యక్తులతో ఫోటోలు దిగుతుంటాము. దానిని ఇక్కడ హైలైట్ చేసి అసలు విషయాన్ని ప్రక్కన పెట్టటం బాగుండదు.

**22 జూలై, 2002**

**అంశం: 304 నియమం క్రింద ప్రస్తావించబడిన అంశము రాష్ట్రంలో పనికి ఆహార కార్యక్రమం అమలులోని అవకతవకల గురించి**

**రాష్ట్రానికి ఇంత పెద్ద ఎత్తున బియ్యం రావడంవల్ల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయబడ్డాయి. దీన్ని రాజకీయం చేయడం కోసం ఈ రకంగా ఉపన్యాసం ఇస్తున్నారు.**

అధ్యక్షా, మనం ఈ స్కీమ్ గురించి ఇక్కడ డిబేట్ చేస్తున్నాము. అధ్యక్షా మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 9 నెలల కాలంలో రు. 3000 కోట్ల వరకు ఖర్చు పెట్టింది ఈ పథకానికేనని, రాష్ట్ర చరిత్రలో ఇంతవరకు ఈ రకంగా ఖర్చు చేసింది లేనే లేదని తెలియజేస్తున్నాను.

**(అంతరాయం)**

ఈ పథకానికి సంబంధించి మొదటినుండి కూడా కాంగ్రెస్ పార్టీ దీన్ని రాష్ట్రంలో భ్రష్టు పట్టించాలని చేస్తున్న ప్రయత్నాలను ఒకసారి మనం ఆలోచన చేయాలి. ఫస్ట్ ఆఫ్ ఆల్ డిబేట్‌కు పోయే ముందు మీ వుద్దేశం, ఇంటెన్షన్ ఏమిటి? ఏ విధంగా రోశయ్యగారు లెటర్ వ్రాశారు? ఇతర రాష్ట్ర ముఖ్యమంత్రులను రెచ్చగొట్టే విధంగా ఈ రాష్ట్ర పథకం యొక్క వివరాలను యితర రాష్ట్రాలకు ఇచ్చుకుంటూ లెటర్ వ్రాశారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇంత పెద్ద ఎత్తున రైస్ యిస్తూఉంటే మీరు చేసేది ఏమిటి? అంటూ వారిని రెచ్చగొట్టారు. రాష్ట్రానికి ఇంత పెద్ద ఎత్తున బియ్యం రావడంవల్ల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయబడ్డాయి. దీన్ని రాజకీయం చేయడం కోసం ఈ రకంగా ఉపన్యాసం ఇస్తున్నారు అధ్యక్షా, ఇది నిజంగా రాష్ట్రానికి ఉపయోగపడుతోంది. ఈ డిబేట్ మూలంగా రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంది. ఈ విషయం మీద మీరు ఆలోచన చేయండి అని చెబితే ఈ రకంగా చెబుతున్నారు. ఇది మంచి స్కీమ్. కొన్ని లక్షల వర్క్స్ జరిగాయి. లక్షలాది వర్క్స్ జరిగినప్పుడు ఎక్కడయినా పొరబాటు జరిగితే మా దృష్టికి తీసుకు రావచ్చు. 2900 పైన పొరబాట్లు జరిగినట్లు మేము చెప్పాము. వాటిపై చర్యలు తీసుకున్నాము.

ఏవైనా పొరబాట్లు ఉంటే వాటిపైన యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. అంతే తప్ప ఇలాంటి స్కీమ్స్ తీసుకోవడం పొరబాటని, ఇంత బియ్యం అవసరమా అని అడగడం సరికాదు. ఈ రకంగా ఒకవైపు రోశయ్యగారు, మరొకవైపు ఇక్కడ నాయకులు మాట్లాడడం చాలా దురదృష్టకరమైన విషయం. ఇంతకంటే దుర్మార్గం మరొకటి లేదని, ఇది చాలా దుర్మార్గమైన ఆలోచన అని తెలియజేస్తున్నాను. మా పార్టీకి ఇందువల్ల మంచిపేరు రావడమే కాకుండా ప్రజలకు మౌలికంగా న్యాయం జరుగుతోంది. ఇది మంచి పథకం. ఈ రోజు రాష్ట్రంలో ఇంత మంచి పథకం స్వాతంత్ర్యానంతరం యింతవరకు రాలేదు. ఇటువంటి పథకంలో ఏవయినా పొరబాట్లు జరిగితే మీరు ఎత్తి చూపండి. మేము సరి చేసుకుంటాము. ఈ విధంగా మాట్లాడడం పొరబాటు. ఏదైనా దుర్వినియోగం ఉంటే, స్పెసిఫిక్‌గా మెన్షన్ చేయవలసిందిగా కోరుతున్నాను.

రోశయ్యగారు కూడా లేఖ వ్రాశారు. తమరు అవకాశం యిస్తే చదివి వినిపిస్తాను. వారు రెచ్చగొట్టే విధంగా వ్రాశారు. పత్రికల్లో కూడా వచ్చింది. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ ఈ పథకం వల్ల ప్రభుత్వానికి ఎక్కడి మంచి పేరు వస్తుందో అనే దురుద్దేశంతో మొదటి నుండి రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నది. ఇక్కడా అదే ప్రయత్నం చేస్తున్నారని తమద్వారా తెలియజేస్తున్నాను. వారిని స్కీమ్‌కు, అందులో జరిగిన ఇర్రెగ్యులారిటీస్‌కు కన్‌ఫైన్ కావలసిందిగా కోరుతున్నాను. ఇర్రెగ్యులారిటీస్ ఉంటే సరిచేస్తాము. అంతే తప్ప స్వీపింగ్ రిమార్క్స్‌చేసి, కన్‌ఫ్యూజ్ చేసే విధంగా ఉండకూడదని తమద్వారా తెలియజేస్తున్నాను.

**28 మార్చి, 2001**

## అంశం: రాష్ట్రంలో ఎఫ్.సి.ఐ.చే ధాన్యం కొనుగోలు గురించి

అధ్యక్షా, వారు చెప్పిన దానిపైన మాకెలాంటి అభ్యంతరం లేదు. ప్రొటెస్ట్ చేసే హక్కు నార్మల్‌గా డెమోక్రసీలో అపోజిషన్ పార్టీకి గాని, మెయిన్ అపోజిషన్ పార్టీకిగాని ఉంటుంది. అపోజిషన్ వాళ్లకు ఒక రోల్ ఉంది. వారు సబ్జెక్ట్ మీద ప్రొటెస్ట్ చేసి వాకౌట్ చేయడమో, కూర్చోవడమో జరుగుతోంది. ఆవిషయంలో మాకు అభ్యంతరంలేదు. అధ్యక్షా, మీరు బాగా అబ్జర్వ్ చేయండి, వాళ్లు ప్రొటెస్ట్ చేయాలనుకున్నప్పుడెల్లా ప్రభుత్వం మీద ఎలిగేషన్స్‌పెడుతున్నారు, ఈ ప్రభుత్వం ఈవిధంగా చేస్తోందనో, లేకపోతే మరీ ఘోరంగా వెళ్లి రకరకాలుగా ఎలిగేషన్స్ పెడుతున్నారు. అప్పుడు మాకు అవకాశం ఇవ్వకపోతే, వాళ్లు అన్నదానికి క్లారిఫికేషన్ లేకపోతే రాష్ట్రప్రజలు తప్పుగా అర్థం చేసుకునే పరిస్థితిఉంది. ఒకవైపు లైవ్ టెలికాస్ట్ పెట్టారు. ఇక్కడ జరిగే ప్రతి విషయమూ రోజూ రాష్ట్ర ప్రజలకు తెలుస్తోంది. వాళ్లు చెప్పేదంతా చెప్పేసి కూర్చున్న తర్వాత మీరు మాట్లాడకండని మాకు చెబితే అదెలా సాధ్యమవుతుంది? డిబేట్ అయిన తర్వాత కామ్‌గా ప్రొటెస్ట్ చేస్తే, ఓ.కె. ఆసబ్జెక్ట్ మీద మేము మాట్లాడం, మేము మీతో ఏకీభవించడంలేదు కాబట్టి ప్రొటెస్ట్ చేస్తున్నాం అంటే బాగానే ఉంటుంది. ఆవిధంగా కాకుండా ఎంటైర్‌థింగ్స్ మీద ఎలిగేషన్స్ పెట్టడం ఏమాత్రం సమంజసం కాదని తెలియజేస్తున్నాను.

**29 మార్చి, 2001**

**అంశం: స్పెక్ట్రమ్, జి.వి.కె. విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల ప్రాజెక్టు వ్యయాన్ని పెంచుటకు సంబంధించిన ప్రతిపాదనలను, పరిశ్రమలకు విద్యుత్‌ను అమ్మడానికి ఎన్.టి.పి.సి ని అనుమతించుట గురించి**

SRI T.DEVENDER GOUD: Les us come to point. What exactly you want and what is the stand of the State Government particularly in this matter. From Government side, we want to make it crystal clear. Capital cost minimum rates and other important issues were already deabted at length in the last Assembly. It is the number one company and it is purely an internal matter of M/s. Spectrum Company. This is what I could able to understand from the arguments of the Hon'ble Members. .Only escalation towards the foreign exchange. అప్పటికపుడు చెప్పినపుడు... The project....

అధ్యక్షా, శివారు ప్రాంతాలకు ఎంత నీరు వెళుతోందో మున్సిపల్ మినిష్టర్‌గారినే చెప్పమనండి. మొత్తం నీటిలో పదిశాతం కూడా శివారు ప్రాంతాలకు పోవడంలేదు. అదికూడా సి.ఎం. గారు ఇంట్రెస్ట్ తీసుకుని చేశారు. ఇక్కడి నుంచి మొత్తం భువనగిరి వరకు పొల్యూషన్‌ను భరించాల్సి వస్తోంది శివారు ప్రాంతాల వారు. మొన్న స్కీము వచ్చిన తర్వాత కొంతవరకు బయటపడ్డాం. అధ్యక్ష్యా వాళ్ల వూరు కూడా ఆప్రాంతంలోనే ఉంది, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఆయన ఇక్కడ ఉంటున్నారు. వారి నాయకుడు స్పీకర్‌గారి ఛేంబర్‌లో నిర్ణయం తీసుకున్నప్పుడు ఉన్నారు. ఇప్పుడు వచ్చి ఈ రకంగా మాట్లాడడం ఏమిటి?

అధ్యక్షా, జరిగిన మొత్తం డిబేట్‌లోకి నేను వెళ్లడం లేదు. let us come to the point ఇది క్రొత్త డిబేట్ కాదు. గత శాసనసభా సమావేశాల్లో చాలా సమయాన్ని దీని విషయమై కేటాయించి చర్చించాము. మీరు శాసనసభ రికార్డ్సు చూడండి. వీరు చాలా అలిగేషన్స్ చేశారు. ఏవిధంగా ఫిక్సేషన్ జరిగింది, క్యాపిటల్ కాస్ట్ ఏమిటి? మినిమం రేటు ఎట్లా ఫిక్స్ చేశారు? ఇవన్ని గత శాసనసభా సమావేశాల్లో చర్చించాము. మన అపోజిషన్ లీడర్‌గారు మాట్లాడుతూ PPAల్లో Gas based plant గౌతమిని స్టాండర్డ్‌గా తీసుకొంటారా? it is lowest అనివారు చెప్పడం జరిగింది. ఇవన్నీ డిస్కషన్ జరిగాయి.

చాలాసార్లు వీటన్నిటిని క్లారిఫై చేయడం జరిగింది. ఏవిధంగా చెప్పాలో చెప్పుకొన్నాము. ఈరోజు ఒక కంపెనీ గురించి స్పెసిఫిక్‌గా ప్రస్తావనకు తెచ్చారు. అది స్పెక్ట్రమ్ కంపెనీ వ్యవహారం. గౌరవ సభ్యులు మైసూరారెడ్డిగారు కొన్ని అంశాలు లేవనెత్తారు. వారు ఇక్కడ కొన్ని కిక్‌బ్యాక్స్ గురించి వ్రాసుకొన్నారు. ఒక కంపెనీ మరో కంపెనీకి కాంట్రాక్టు ఇచ్చారు. ఆ కాంట్రాక్టర్ ఇతనికి కిక్‌బ్యాక్స్ ఇచ్చారు. ఆ విధంగా క్యాపిటల్ కాస్ట్‌ని బూస్ట్ చేశారు. క్యాపిటల్‌కాస్ట్‌ని రెడ్యూస్ చేయాలి. చేస్తే ఆటోమెటిక్‌గా PPA తగ్గుతుంది This is what I.

అధ్యక్షా, 1994లో టెక్నో ఎకనామిక్ క్లియరెన్స్ ఇచ్చారు. TEC was ఆ సంవత్సరంలో రూ.748.43 కోట్లకు టెక్నో ఎకనామిక్ క్లియరెన్స్ వచ్చింది. మీ ప్రభుత్వమే ఇచ్చింది. ఇవన్నీ చూసి ఆ రోజు క్లియరెన్స్ ఇచ్చారు. అట్లా కంటిన్యూ ఔతోంది. Finalగా fixed costకి రూ.972 కోట్లు ఫిక్స్‌డ్ కాస్ట్ కావాలని క్లెయిమ్ పెట్టారు. ఆల్ మోస్ట్ రూ. 200ల కోట్ల కోసం ఎక్స్‌ట్రా క్లెయిమ్ పెట్టారు. వారుపెట్టిన క్లెయిమ్ ట్రాన్స్‌కోలో ఉంది. ఇంతవరకు మీరెదైతే చెప్పారో ఆ లిక్విడ్ డెవలప్‌మెంట్ ఛార్జెస్ ఉన్నాయో అవి కావాలని ట్రాన్స్‌కో వారే అడిగారు. వారు ఇంతవరకు జవాబు చెప్పలేదు. వారిచ్చిన దాని విషయంలో ట్రాన్స్‌కో ఒక కాంపిటెంట్ అథారిటీకి ప్రైవేటు ఇండిపెండెంట్ అథారిటీకి, ICRAకి అడ్వయిజరీ సర్వీసెస్ ఎగ్జామిన్ చేయాలని వారిచ్చిన ప్రపోజల్ అని ఇచ్చారు. ఇన్‌టోటో వారేమి చెపుతున్నారంటే only escalation తప్ప మిగతావి అలౌ చేయమని ఒక రిపోర్టు ఇచ్చారు. అది ఫైనల్ కాలేదు.

**రూ. 200ల కోట్ల కోసం ఎక్స్‌ట్రా క్లెయిమ్ పెట్టారు. క్లెయిమ్ ట్రాన్స్‌కోలో ఉంది. ఇంతవరకు మీరెదైతే చెప్పారో ఆ లిక్విడ్ డెవలప్‌మెంట్ ఛార్జెస్ ఉన్నాయో అవి కావాలని ట్రాన్స్‌కో వారే అడిగారు.**

ఏదైతే 748.56 ఉందో that is ఇంతవరకు ట్రాన్స్‌కో దానిని పెంచలేదు. ఇంకా పెంచే అధికారాలు వీరికి లేవు. only they can అది ఇంకా వాళ్లు పంపనేలేదు. వాళ్లు ఫైనల్ డెసిషన్ తీసుకోనేలేదు. మరి మీరు రొయ్యలంటారు, గంపలంటారు. ఏదో పదిసార్లు చెబుతూఉంటే, 200 కోట్లు తినేశారు, 300 కోట్లు తినేశారు అంటే ఎట్లా జస్టిఫై చేసుకుంటారు? మీరు కంప్లీట్‌గా సిబిఐ ఎంక్వయిరీ వేయించండి అని, కమిటీ వేయించండి అని అంటే that is the internal matter. వాళ్లు వాళ్లు తన్నుకుంటున్నారక్కడ. కోర్టులకు, సుప్రీంకోర్టుకు పోయారు. ఆ మహానుభావులే కాగితాలు వీళ్లకు ఇచ్చింది. వాళ్లూ వీళ్లూ కలిసి దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లు ఉంటే మధ్యలో మీరెందుకు తలకాయ నొప్పిలోకి ఇరికేరు? ఆ కాగితాలు పట్టుకుని మేము కాపిటల్ కాస్టు తగ్గిస్తాము, మీరు కాగితాలు పట్టుకురండి అంటే వాళ్లిక్కడకు వచ్చారు. ఇదివాళ్ల ఇంటర్నల్ తగాదా. It is the internal matter of the company. How can the Government take it up? దానికి వీళ్లు వకాల్తా తీసుకున్నారు. కోర్టులో వకాల్తా తీసుకుని చెయ్యండి.

లేకపోతే ఇద్దరిమధ్య కోతుల తగాదాలాగా వెడితే వారేమన్నా ఇస్తే తీసుకోండి. మాకెందుకు రుద్దుతారు? It is totally an internal matter of the company. వాళ్ల కంపెనీ ఇంటర్నల్ తగాదాలలో ఉంటే, మీరొచ్చి అసెంబ్లీలో డిస్కషన్ పెట్టేరు. కాంట్రాక్టర్లు కిక్‌బ్యాక్స్ తీసుకున్నారు. ఎప్పుడెప్పుడు తీసుకోవాలో కాంట్రాక్టులో రాసుకున్నారు. మీరు పేపర్సు తీసుకువస్తున్నారు. ఇది తేలనీయండి, కిక్‌బ్యాక్స్ నిజంగా తీసుకుంటే వాళ్లు క్రిమినల్ యాక్షను పెట్టుకుంటారా అనేది తేల్చుకున్నాక what is the company role and what is the TRANSCO role. ట్రాన్స్‌కో రోల్ అప్పుడు ఏమిటి? How can it come? దీనిని ఇష్యూ చేసుకుని ఏదో భయంకరమైన భూతంలాగా చేసి చూపిస్తున్నారు. అంతేగాని మరొకటి కాదు. What more do you want? రెండవది, సిఎజి రిపోర్టు అడుగుతున్నారు. ఎస్. మా నాలెడ్జిలో ఉంది. లేదనడం లేదు. జస్టిఫికేషన్సు కొన్ని

ఉన్నాయి. కావాలంటే పిఏసి కమిటీ ఛైర్మన్ మీవారే. పిలవమని చెప్పండి. Call for the record. They will explain. If you are not satisfied You recommend it. పి.ఎసి.లో అడగండి. They will explain entire thing. వారు కాదంటే మీరు చెప్పండి. ఆవిధంగా పరిష్కారం చేసుకోవాలి. There are certain systems. కొన్ని పద్ధతులున్నాయి. ఆ ప్రకారం చేసుకోవాలి. పొలిటికల్‌గా మమ్మల్ని తిట్టదలచుకుని, ఆఖరి రోజు కదా, ఏదో రుద్దిపోదాం అంటే ఇంతకన్నా మా నుంచి జవాబు ఉండదని మీద్వారా మనవి చేస్తున్నాను.

స్పీకర్ సర్. It is very very interesting subject ఏవిధంగా ఉంటోందో చూడండి. 1994లోవాళ్లు అధికారంలో ఉన్నపుడు...

**(అంతరాయం)**

మీ తెలివితేటలకు మాజోహార్లు అని చెప్పడానికే. 1994లో, ఈ క్యాపిటల్ కాస్టులు కంప్లీట్‌గా సెటిల్ చేసి సంతకాలు పెట్టారు. అధ్యక్షా, వారికి తెలుగుదేశం ప్రభుత్వం అయినా, కాంగ్రెస్ ప్రభుత్వం అయినా, ఏ ముఖ్యమంత్రి అయినావారు ఎప్పుడు వన్‌సైడే మాట్లాడుతూ ఉంటారు. ఇవి అన్నీ కంప్లీట్‌గా వాళ్లు సెటిల్ చేసి సంతకాలు పెట్టారు. 1994లో 748 కోట్ల రూపాయలకు పి.పి.ఎ.లు ఫైనల్ చేశారు. (కాంగ్రెస్ సభ్యులను ఉద్దేశించి చేశారుకదా? ఇప్పుడు ఏమంటున్నారు అంటే

**(అంతరాయం)**

వారు అరిచినంత మాత్రాన కాదు. వారు ఇక్కడ ఎందుకు రైజ్ చేస్తున్నారో అదికూడా నేను చెబుతాను. 748కోట్ల రూపాయల కోసం పిపిఎలు ఫైనల్ చేశారు. వాళ్లు ప్రపోజల్ చేశారు. అది కంప్లీట్ అయిపోయింది. 6,7 సంవత్సరాల తరువాత ఇప్పుడు ఏమి చెబుతున్నారు అంటే 748 కోట్ల రూపాయలు కాదు వాళ్లు కంపెనీ లోపల కొన్ని కాంట్రాక్టు ఇచ్చి వేసి ఆ డబ్బులు అంతా వాళ్లు కొట్టివేశారు. ప్రాజెక్టు కాస్టు వాళ్లు పెంచుకొన్నారు. ఆ డబ్బులు అంతా కొట్టివేశారు అవి ఎట్లా పంచుకోవాలని అగ్రిమెంటులో రాసుకొన్నారు. ఆ అగ్రిమెంటు తాలుకా కాగితాలు మాదగ్గర ఉన్నాయి. ఆప్రాజెక్టు కాస్టు తినివేశారు. దొంగలు దొంగలు ఊళ్లు పంచుకొన్నారు. ఆ కాస్టు అంతా ఇప్పుడు ఇందులో తగ్గించండని మా దగ్గరకు తీసుకొచ్చారు. పంచాయితీ ఈవిధంగా ఉన్నది. టోటల్‌గా వాళ్లు అప్పుడు చేసుకొన్నారు. ఇంతకంటే ఘోరమైనది ఇంకా ఏమైనా ఉన్నాదా? ఆ రోజు డబ్బులు అన్నీ పంచుకొని వాళ్లే కాంట్రాక్టులు చేసుకొని ఇంటర్నల్ మ్యాటర్సు అన్నీ కూడా చేసుకొని ఇంత కంటే అన్యాయం ఏమైనా ఉన్నదా? In what way is this Government concerned? It is their internal matter. ఈ యొక్క ఇంటర్నల్ మ్యాటర్సు వాళ్లు పాజెక్టు కాస్టు సంగతి....

**(డా. ఎం.వి.మైసూరారెడ్డి తన చేతిలోని కాగితాలను వెల్‌లో వేసి సభ నుంచి బయటకు వెళ్లిపోయారు)**

కాదండీ ఉట్టిగా కాగితాలు పడవేసి వెళ్లిపోతే ఎవరి మీదనో దుమ్ము పడేసి వెళ్లిపోతే అవుతదా అండీ. కనీసం మాకు క్లారిఫికేషన్ ఇవ్వడానికి లేకపోతే ఎట్లా అండీ. ప్రాజెక్టు కాస్టు లోపల వచ్చిన

వేరియేషన్సుకు ఇవాళ్ల డిస్కషన్ పెట్టారు. ఈ ప్రాజెక్టు కాస్టు వేరియేషన్ అనేది 7 సంవత్సరాల తరువాత ఆ యొక్క పార్టనర్సు వాళ్లు, వాళ్లు కొట్లాడు కొని వాళ్లు పంచుకొనే దాంట్లో ఎప్పుడో మేసి వేసి వాళ్లు కోర్టుల చుట్టూ తిరుగుతున్న సందర్భంలో ఆ సంగతి తేల్చమంటారు ఇప్పుడు. వాళ్లు పంచుకొనే డబ్బులు సంగతి వాళ్లు రాసుకొన్న ఇంటర్నల్ సంగతి దాని మూలంగా ప్రాజెక్టు కాస్టు తగ్గుతుంది అంటారు ఇవ్వాళ. వాళ్లు నిజంగా కోర్టుకు వెళ్లారు. వాళ్లు ఇన్‌కంమ్ ట్యాక్స్ రెయిడ్ అయినాయని అంటారు. ఇన్‌కంట్యాక్స్ 40 కోట్లరూపాయలు పట్టుకొన్నారు అంటున్నారు.

ఇవాళ డిఫరెంటు, డిఫరెంటు ఏజెన్సీస్ ఫ్యాక్ట్సు ఏమిటో తెలుస్తున్నాయి. ఆ ఫ్యాక్ట్సు ఏమిటో కూడా ప్రభుత్వానికి తెలియదు. వాళ్లు పంచుకొనే సంగతి ప్రభుత్వానికి తెలియదు, వాళ్లకి తెలిసే ఉంటుంది. వాళ్లకు అన్నీ తెలుసు. ఆ తలకాయ నొప్పి వచ్చిందని చెప్పివాళ్లు, వాళ్లు. Yes, it is there. వాళ్లు ఫైనల్ కాస్టు 972 కోట్ల రూపాయలు క్లెయిమ్ చేస్తున్నారు. వాళ్ల క్లెయిమ్ 200 కోట్ల రూపాయలు మేము యాక్సెప్టు చేస్తే then definitely you can question us. డిఫనెట్‌గా మీరు క్వొశ్చన్ చేసుకోవచ్చు. అది వదిలి పెట్టివేసి 1994 లోపల చేసినటువంటి అగ్రిమెంటు, ఆ అగ్రిమెంటు కూడా ఫైనల్, ఆ అగ్రిమెంటులోపల ప్రాజెక్టు కాస్టులో వాళ్లు ఎస్కలేషన్ చేసేసి ఆ కాస్టువాళ్లు తినేసుకొంటున్నారు. వాళ్లు తిన్న కాస్టు అంతా కూడా దొంగతనంగా చేసుకొన్నారు. ఆ కాస్టు అంతా కూడా ఇందులో తగ్గించాలని చెప్పారు. దాని కోసం ఈ రొయ్యలు గంపలు ఇవి అన్నీ తీసుకొని వచ్చి వాళ్లు మాట్లాడతాఉంటే వాళ్లను ఏమనాలి ఒకసారి ఆలోచనచేయాలని చెప్పి మీకు తెలియచేసుకొంటున్నాను.

ఇష్యూ లేని దానిని ఇష్యూ చేసి వేసి చెప్పుకోడానికి వాళ్లు ప్రయత్నం చేస్తున్నారు. వాళ్లకి ఉన్న వాక్‌చాతుర్యంతో ఏదో చెప్పాలని అనుకొంటున్నారు తప్ప ఇంకొటికాదు. కాగ్ రిపోర్టు అంటారా? Yes, C.A.G. report is a public document. Nobody can say that it is a private one. కాగ్ రిపోర్టు మాకు ఇవ్వలేదు, మాకు సంబంధంలేదని మేము అనడంలేదు. పిఎసి చైర్మన్ కాంగ్రెస్ పార్టీవారు ఉన్నారు. వారు డిస్‌కస్ చేసిన తరువాత అధికారులు ఏమి చెబుతారో మీరు చూడండి. ఆ తరువాత మీకు ఏది కావాలనో whether the Government accepts it or not you can see. అది మీరు ఒకసారి చూడాలని చెప్పి మీకు తెలియచేసుకొంటున్నాను. ప్రాజెక్టు కాస్టు గురించి చాలా మాట్లాడాము. దాని గురించి నేను పోదల్చుకోలేదు. ఒకవేళ మాట్లాడదామని అంటే మీరు సఫిషియంట్ టైము ఇవ్వండి ఈయొక్క ప్రాజెక్టు ఎట్లా చేశారు? ఎట్లా అగ్రిమెంటు చేశారు We are ready to discuss what is the cost and how it is arrived at. For that you must give ample opportunity to the Government to clartify.

అధ్యక్షా, ఈనాడు ఈ డిబేట్ చూస్తే స్పెక్ట్రమ్ కంపెనీలోని లోపాలు, వారి పార్టనర్‌షిప్‌లో వచ్చిన తగాదాలు, ఎస్కలేషన్ మొదలైనవన్నీ దృష్టిలో పెట్టుకుని మరియు వారివద్ద కొన్ని డాక్యుమెంట్స్ పెట్టుకుని ఈవిధంగా చేస్తున్నారు. దానికోసం వీరిని వారు అప్రోచ్ అయ్యారు. ఒకపార్టీ తరపున వీరు ఇక్కడ ఈవిధంగా చేస్తున్నారు. కిషన్‌రావు అనే వ్యక్తి అక్కడ డబ్బులు తిన్నాడు, రూ.100 కోట్లు, రూ.40 కోట్లు తిన్నాడని చెబుతున్నారు. వీళ్లు కావాలనే ఈవిధంగా మాట్లాడుతున్నారు తప్ప

మరొకటికాదు. బ్లాక్‌మెయిలింగ్ చేస్తున్నట్లు క్లియర్‌గా ఇక్కడ కనపడుతోంది. It is a very clear-cut case hatched out by them. That is why, we made it very clear. పదేపదే లేనిపోని ఎలిగేషన్స్ చేస్తున్నారు. గతంలో దీనిపై చాలా చర్చ జరిగింది. మేము చాలా క్లియర్‌గా ఉన్నాము. లోయస్ట్ కాస్ట్‌కు పవర్ తీసుకురావటానికి ప్రయత్నం చేస్తున్నాము.

ఈ విషయం దేశం మొత్తం యాక్సెప్ట్ చేస్తోంది. వాస్తవమైన రిఫామ్స్ ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్నాయి. ఇలాంటి అర్థంపర్థంలేని తగాదాలు, గవర్నమెంట్‌కు సంబంధంలేని తగాదాలు అన్నీ తీసుకువచ్చి ఏదో ఒకవిధంగా ఎలిగేషన్స్ చేయాలనే ఉద్దేశ్యంతో చేస్తున్నారు తప్ప మరొకటి కాదు. 1994 ఎగ్రిమెంట్‌లో పొరపాట్లు ఉన్నాయేమో, రేట్లలో ఎస్కలేషన్ వచ్చిందేమో. ఇటువంటి కేసెస్ మాత్రమే గాక ఐ.టి. ప్రాబ్లంలు కూడా ఉన్నాయని అంటున్నారు. Let all issues come up. పి.ఎ.సి.లో డిస్కస్ చేయండి. Let them recommend to the Government on this issue. ఆవిధంగా చేస్తే బాగుంటుంది తప్ప లేనిపోని ఎలిగేషన్స్ పెట్టి, లాస్ట్ డిబేట్ కాబట్టి ప్రభుత్వంపై బురద చల్లాలని తీసుకున్న కార్యక్రమం తప్ప మరొకటికాదని మనవి చేస్తున్నాను. సభా సమయాన్ని చాలామటుకు వృధా చేశారు. దీనిని నేను తీవ్రంగా ఖండిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**17 సెప్టెంబర్, 2001**

**అంశం: స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా జరిగిన హింస గురించి**

నేను రిప్లయి ఇస్తాను. కాకపోతే ఒక లాంగ్‌లిస్టు పట్టుకొని చదువుతున్నారు. కనీసం ఆ లిస్టు నాకు ఇస్తే ఐ విల్ గెట్ ఇట్ వెరిఫైడ్. ఏమి జరిగిదో తెలుస్తుంది. ఇప్పుడు ఇచ్చిన హిస్టరీ అంతా మెన్షన్ చేసుకొని చివరకు ఆయన చెప్పేది ఏమిలేదు. డప్పులు ఎక్కువ వాయిస్తారండి. What are they talking about? ఏడ్ చేసుకుంటూ పోతే, సీరియస్‌నెస్ ఉండదు. సీరియస్‌నెస్‌కు ఒక పద్ధతి అర్థం ఉంటుంది. సబ్‌స్టాన్స్ చెప్పండి, పొరపాట్లు ఉంటే సరిచేసుకుంటాము. లేకుంటే, ఈవిధంగా జరగలేదని చెప్పుతాము. ఒకలిస్టు పట్టుకుని ఏదోరకమైన ఈ ఖూనీలు, రక్తపాతాలు అంటున్నారు. What type of language he is using? This is an important matter posted under Rule 304 దాని గురించి చాలా జాగ్రత్తగా తీసుకోవాలని చెప్పి ఒక టైమ్ పెట్టండి? ఇంపార్టెన్స్ ఉంటే, నార్మల్‌గా కొంతసేపు మాట్లాడాలి. వన్ అవర్ మాట్లాడాడు. ఒక లిస్ట్ తయారు చేసుకుని చదవడం జరిగింది. దీనికి ఒక పద్ధతి ఉండాలి. ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడవద్దు. ఏది అంటే అది ఎలిగేషన్స్‌పెడితే ఎలా?

※ ※ ※

**19 సెప్టెంబర్, 2001**

## అంశం: 18-9-2001న కొన్ని జిల్లాలో ఎఫ్.సి.ఐ మరియు సిడబ్ల్యుసి గోదాముల వద్ద జరిగిన సంఘటన గురించి

అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులు రాజశేఖరరెడ్డిగారు, నోములనర్సింహయ్యగారు, శివరాంగారు, పెదరత్తయ్యగారు, ధర్మారావుగారు మాట్లాడారు. పోలీసుల చర్యలను తీవ్రంగా నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ వారు ఎడ్జర్న్మెంట్ మోషన్ యిచ్చారు. అధ్యక్షా, ఇక్కడ మనం విషయం అర్థం చేసుకోవలసిఉంది. గోడౌన్స్‌కు వెళ్లి దోపిడీ చేసి ఆ యొక్క రైస్‌ను డిస్ట్రిబ్యూట్ చేయాలనేది కార్యక్రమం అధ్యక్షా,

గోడౌన్ లూటీ అందామా? ఏదో ఒక పేరు చెప్పండి. ఏమంటారు దాన్ని? అనాథరైజ్డ్ దోపిడీ అందామా?

**(అంతరాయం)**

రాజశేఖరరెడ్డిగారూ, పొలిటికల్‌గా మీరు పదవులు నిర్వహించారు. అనుభవంఉంది. నాకు అర్థంకానిది ఒకటే. మీరు చెప్పినట్లుగా రెస్పాన్సిబుల్ పొలిటికల్ పార్టీ యిచ్చినకాల్ అది. ఎవరో యిచ్చిన కాల్‌కాదు అది. దాన్ని పొలిటికల్ స్లోగన్ క్రింద తీసుకోవాలని అంటున్నారు. ఐ ఎగ్రీ. గోడౌన్‌లో ఎవరున్నారు? మీకు పని కావాలి. ఆకలితో, పని కల్పించండని, రైస్ యివ్వండని అడుగుతున్నారు. You can go to the Collectorate or go to some other Office. క్లియర్‌గా ఇదే శాసనసభలో కరువు గురించి చర్చించాము. అందరు కలెక్టర్స్‌కు క్లియర్‌గా డైరెక్షన్స్ ఉన్నాయి. ఎక్కడెంత రైస్ కావాలో పొసెషన్‌లో పెట్టుకోవలసిందిగా చెప్పాము. మూడు లక్షల టన్నుల రైస్‌ను పూర్తిగా డ్రా చేశాము. అన్ని మండలాలకు, అన్ని ప్రాంతాలకు పంపించాము. ఎవరికి వర్క్ కావాలంటే వారికి వర్క్ ఇవ్వండని చెప్పాము. అందుకు కావలసిన గైడ్‌లైన్స్ ఫ్రేమ్ చేశాము.

5 కిలోలు కాదు, కావాలంటే 10 కిలోలు యివ్వండని చెప్పాము. వర్క్ చేయడానికి ఎవరు ముందుకు వచ్చినా తీసుకోవాలని గైడ్‌లైన్స్ ఉన్నాయి. There is a system and there is a functioning. ప్రతి దానికి ఒక పద్ధతి ఉంది. You can go and ask. I can understand తాము పని కావాలని అడిగితే కలెక్టర్ యివ్వలేదనో, స్పెసిఫిక్‌గా ఫలానా వర్క్ గ్రామంలో చేసుకుంటామనో, ఆకలితో పనిలేకుండా వున్నాము, పనికావాలనో కలెక్టర్ దగ్గర ధర్నా చేసి అడిగితే ఐ కెన్ అండర్‌స్టాండ్. గోడౌన్‌కు ట్రాక్టర్స్‌తో వెళ్లి రైస్ తీసుకువెళ్లి పంచుకుంటామనడం ఎంతవరకు సమంజసం? దీన్ని ఏమనాలి? రాజశేఖరరెడ్డి గారూ, మీరు ఆలోచనచేయండి. మేమేకాదు, దేశంలో అదర్ పార్టీస్ కూడా ఉన్నాయి. మధ్యప్రదేశ్, కర్నాటక, వెస్ట్ బెంగాల్ మొదలైన రాష్ట్రాలు ఉన్నాయి. అక్కడ యిదే పద్ధతి ప్రకారం గోడౌన్ దగ్గరకు వచ్చారా? విశాఖపట్నంలో రైస్ పట్టుకొని పోతున్నారు మీరు.

**(అంతరాయం)**

ఇటువంటి సంఘటనలు జరుగుతుంటే, పోలీసుల్ని చూస్తూ కూర్చోమంటారా? కనీసం ప్రివెంట్ కూడ చేయకూడదా? ఇది పద్ధతికాదు అని చెప్పకూడదా? Okay. If you want to highlight the issue I agree. ప్రజాస్వామ్యంలో పొలిటికల్ పార్టీలు కొన్ని సమస్యల్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చేందుకు కొన్ని పద్ధతులుంటాయి. But, it is not the way ఇది పద్ధతి కాదు. ఇటువంటి పద్ధతులు రాష్ట్రంలో అరాచకాలకు దారీ తీస్తాయే తప్ప ఇంకొకటి కాదు..

పనులు లేని వ్యవసాయ కూలీలకు పనులు అవసరమే. దాంట్లో ఇంకొక ఆలోచనలేదు. ఒకవైపు సరిగ్గా వర్షాలులేవు. వర్కర్స్‌కు పనులు కావాలి. దాని గురించే గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో పదేపదే గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడి అనేకసార్లు లెటర్లు వ్రాయడం జరిగింది. ఈనాడు ఇచ్చిన బియ్యం నవంబర్ వరకు మాత్రమే సరిపోతాయి, వచ్చే సంవత్సరం జూన్ వరకు బియ్యం కంటిన్యూగా ఇవ్వాలి, ఎంతపని కావాలో అంతవరకు సరిపడ బియ్యం కావాలని కోరడం జరిగింది. అన్నివిధాలుగా ప్రయత్నం చేస్తున్నారు. మీరు కూడ చేయండి. అనేక వేదికలున్నాయి, పార్లమెంట్ ఉంది, సదస్సులున్నాయి అక్కడ ఏవైన యాజిటేషన్స్ చేయండి. అంతేకాని ఈవిధంగా గోదాముల మీదపడి, ఇష్టం వచ్చినట్లు లూటీ చేయడం అంత మంచి పద్ధతికాదు. మీరు గోడౌన్ల మీదపడి లూటీ చేసే సమయంలోనే పోలీసులు ఇంటర్‌వీన్ అయ్యారే తప్ప ఇంకొకటికాదు. ఆ పోలీసులు ఇళ్ల మీదపడి దౌర్జన్యం చేసి, పొలిటికల్ పార్టీ లీడర్లును అనవసరంగా ఏదైనా చేస్తే,

**(అంతరాయం)**

**పనులు లేని వ్యవసాయ కూలీలకు పనులు అవసరమే. ఒకవైపు సరిగ్గా వర్షాలులేవు. దాని గురించే కేంద్రంలో పదేపదే గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడి అనేకసార్లు లెటర్లు వ్రాయడం జరిగింది.**

I totally accept. But, it is not the way. It is the duty of the Government. గవర్నమెంట్ ప్రొటెక్షన్ ఇవ్వాలి. లా అండ్ ఆర్డర్ మెయిన్‌టేయిన్ చేయాలి.ఇక్కడ నిర్ణయాలు తీసుకొనే వ్యక్తులున్నారు. వాళ్ల దృష్టికి తీసుకొనివస్తే బాగుంటుంది. పనులు కల్పించే బాధ్యతగల ఇన్‌స్టిట్యూషన్స్ ఉన్నాయి. అటువంటి ఇన్‌స్టిట్యూషన్స్ దగ్గరకు వెళ్లి, అక్కడి అధికారులను కలిసి చెప్పుకోవాలికాని, రెస్పాన్సిబుల్ గల పార్టీ ఈవిధంగా గోడౌన్స్ మీదపడి, అరాచకం సృష్టించడం మంచి పద్ధతికాదు. పరిస్థితులు చేయిదాటి పోకూడదనే ఉద్దేశ్యంతోనే పోలీసులు యాక్షన్ తీసుకోవలసి వచ్చింది తప్ప, ఇంకొకటికాదని తమరి ద్వారా తెలియచేస్తున్నాను.

ఇక కేసుల విషయంలో... అవి పేద్దకేసు లేమి కాదండీ. సి.ఆర్.పి.సి. 151 క్రింద ప్రివెంటివ్ సెక్షన్స్ క్రింద పెట్టిన కేసులే అవి. వారిని ఎవరిని జైలులో పెట్టలేదండి. ఈసంఘటన జరిగిన తరువాత ఎవరి ఇళ్లకు వాళ్లు వెళ్లిపోయారు. వారిని అరెస్టు చేసి జైలులో పెట్టాలని మాకేమి లేదు. అయితే పొలిటికల్ పార్టీస్ కూడ రెస్పాన్సిబుల్‌గా బిహేవ్ చేయమని కోరుతున్నాను.

స్పీకర్‌సార్, పనులు ఎవరెవరికి కావాలో లిస్ట్ ఇవ్వమనండి. వాళ్లందరికీ పనికల్పిస్తాం. ఇవ్వక పోతే I will definitely act. పనులు లేని వారందరికీ పనులు కల్పించమని మేము వెంటనే

కలెక్టర్లకు ఆదేశాలు ఇస్తాం. We will take up the work. ఎక్కడ కావాలో మీరు లిస్ట్ ఇవ్వండి. వారందరికీ పని కల్పిస్తాం. మేము ఇక్కడే శాసన సభలో ఒప్పుకుంటున్నాం. పనులు ఇవ్వక పోతే మమ్మల్ని అడగండి.

గౌరవ సభ్యుడు చెప్పినట్లు స్పీకరుగారివద్ద మాట్లాడింది, it is a very good procedure. కాదనడం లేదు. మంచి ప్రొసీజరు. సమయం తక్కువ ఉంటుంది కాబట్టి, టైంబౌండ్ కాబట్టి, ఒక మెంబరు మాట్లాడేక గవర్నమెంటు నుంచి రిప్లయి వస్తే, it is a good procedure. ఈ 304 లోపల మనం దానిని పట్టించుకోలేదు బిగినింగులో. ఒక సభ్యుడు గంటా పదిహేను నిమిషాలు మాట్లాడారు. చాలా విషయాలు మాట్లాడారు. దానికి తిరిగి మేము జవాబు చెబుతాము. సబ్జెక్టు వెనుకవి కూడ మాట్లాడారు. అయితే, it is a continuous thing. 304 అయిపోలేదు. కొత్తవి బిగిన్ చేసినపుడు మీరు పెట్టండి. 304 మధ్యలో మీ సభ్యుడు గంటా15 నిమిషాలు మాట్లాడేక తర్వాత మాతరపున మాట్లాడుతూ ఉంటే కొత్తరూలు పెట్టడం అన్యాయం. ఇది అవ్వనీయండి. నెక్ట్స్ 304 నుంచి ఆ పద్ధతిని పెట్టడానికి we have no objection at all.

**19 సెప్టెంబర్, 2001**

## అంశం: స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా జరిగిన హింసను గురించి

ఛైర్మన్, మూడు రోజులుగా అతి ముఖ్యమైన డిబేట్ ఇక్కడ జరుగుతున్నది. చాలా వేడిగా, వాడిగా చాలా విషయాలు ప్రస్తావించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంతో బందోబస్తు పెట్టి నిర్వహించటం జరిగింది. ఈ ఎన్నికలప్పుడు స్థానికంగా ఉండే అనేక విషయాలు ప్రస్తావనకు వస్తూంటాయి. స్థానికంగా ఉండే బేదాభిప్రాయాలు ఈ సందర్భంలో వ్యక్తమౌతూ ఉంటాయి. జడ్.పి.టి.సి.,ఎమ్.పి.టి.సి. ఎలక్షన్స్ 12-7-2001 నాడు, 15-7-2001 నాడు రెండు ఫేజ్‌లలో జరిగినవి. 21,421 గ్రామ పంచాయితీలకు మూడు ఫేజ్‌లలో 14-8-2001, 17-8-2001, 20-8-2001 నాడు నిర్వహించటం జరిగింది. ఈ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రివెంటివ్ మెజర్స్ క్రింద 31,564 మంది బైండోవర్ చేయటం జరిగింది. అదే విధంగా 853 మంది ఇంపార్టెంట్ వారెంట్స్ సర్వ్ చేయటం కూడా జరిగింది. ఈవిధంగా చర్యలు తీసుకున్నాము. 60,000 మంది సివిల్ పోలీసులను, 8,622 మంది ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్‌ను, 4,515 ఎ.పి.ఎస్.పి.ని, 735 సి.ఆర్.పి.ఎఫ్., 4,708 హోమ్ గార్డ్‌లను ఈ ఎన్నికల బందోబస్తులో నియమించటం జరిగింది. వీరితోపాటు 5 కంపెనీల పోలీసు బలగాన్ని కర్ణాటక నుండి, 2 కంపెనీల పోలీసుబలగాన్ని తమిళనాడు నుండి తెప్పించి వాడుకోవటం జరిగింది.

ఒకసారి ఈ ఎన్నికల్లో జరిగిన సంఘటనలను విశ్లేషిస్తే జడ్.పి.టి.సి.ఎన్నికలప్పుడు ఎలక్షన్స్‌కు ముందు నలుగురు చనిపోయారు. ఎలక్షన్స్ రోజున 5గురు, ఎలక్షన్స్ అయిన తరువాత 4గురు చనిపోయారు. అదేవిధంగా గుంటూరు జిల్లా రాయవరంలో పోలీసుల ఓపెన్‌ఫైర్‌లో ఒక

మనిషి చనిపోయాడు. గ్రామ పంచాయితీ ఎలక్షన్స్ తీసుకున్నప్పుడు ఎలక్షన్స్‌కు ముందు నలుగురు, ఎలక్షన్స్ రోజున ఐదుగురు, ఎలక్షన్స్ అయిన తరువాత 7 మంది చనిపోయారు. దీనిలో ఒక ఎస్.ఐ., ఏడుగురు కానిస్టేబుల్స్ గుంటూరు జిల్లాలో ల్యాండ్‌మైన్ పేలుడులో దురదృష్టవశాత్తు చనిపోయారు. నల్గొండ జిల్లాలో పోలీస్ ఫైరింగ్‌లో ఇద్దరు చనిపోయారు. నేను ఇంతకు ముందే చెప్పినట్లుగా ఇంతపెద్ద రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో స్థానిక సమస్యల ప్రభావం, స్థానిక బేధాభిప్రాయాలు ఇలాంటివి ఎన్నో ముఖ్య పాత్రవహిస్తాయి. ఆ ఉద్దేశ్యంతోనే ఈ ఎన్నికల్లో భారీ యెత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయటం జరిగింది.

గౌరవ సభ్యులు కూడా గమనించి ఉంటారు, గతంలో ఏవిధంగా జరిగింది, ఇప్పుడు ఏవిధంగా జరిగింది ఆ తేడా వారు తెలుసుకుని ఉంటారు. 1995లో జరిగిన ఎన్నికలకు, ఈ ఎన్నికలకు వ్యత్యాసం స్పష్టంగా గమనించి ఉంటారు. అప్పటికీ, ఇప్పటికీ హింస చాలా వరకు తగ్గినట్లు తెలుస్తుంది. 1995లో జరిగిన ఎన్నికల్లో 61 మంది మర్డర్ చేయబడ్డారు. ఈ ఎన్నికల్లో 26 మంది చనిపోయారు. 1995లో 94 ప్లేసెస్‌లో పోలీస్ ఫైరింగ్ జరిగి 9 మంది చనిపోయారు. 2001 ఎన్నికల్లో 47 ప్లేసెస్‌లో పోలీస్ ఫైరింగ్ జరిగి ముగ్గురు చనిపోయారు. 1995 లో జరిగిన ఎన్నికల్లో 71 చోట్ల బాంబులు విసురుకున్నారు. అదేవిధంగా మొన్న జరిగిన ఎన్నికల్లో 43 చోట్ల బాంబులు విసురుకున్నారు. ఆ విధంగా అప్పటికీ, ఇప్పటికీ సంఖ్య తగ్గిపోయింది. నేను సీనియర్ ఆఫీసర్స్‌కు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వటం వలన వారు కూడా పర్సనల్ ఇంట్రస్ట్ తీసుకుని ఈ ఎన్నికల్లో పక్కాగా బందోబస్తు చర్యలు చేపట్టటం వలన 50శాతం హింసాత్మక సంఘటనలు తగ్గిపోయాయి.

అనేక సమస్యలవలన, పొలిటికల్ పార్టీస్ మరియు ఇండివిడ్యుయల్స్ ప్రవర్తనల వలన అక్కడక్కడ చిన్నచిన్న హింసాత్మక సంఘటనలు జరిగాయి తప్ప ఈసారి చాలా పకడ్బందీగా ఏర్పాట్లు చేయటం జరిగింది. ఎవరెవరు బాంబులు విసురుకుంటారో, ఎవరెవరికి నేరచరిత్ర ఉందో వారందరినీ ముందుగానే అరెస్ట్ చేయటం జరిగింది. అందువల్ల ఎలక్షన్లకు ముందే కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి ఆ హింసను చాలా వరకు తగ్గించగలిగాము. ఎవరెవరు హింసను ప్రేరేపిస్తారో అలాంటి వారందరినీ ముందుగానే పసిగట్టి అరెస్ట్ చేయటం జరిగింది. నేను ఇంతకు ముందే చెప్పినట్లు స్థానిక సమస్యల మీద వారికున్న వ్యక్తిగత కక్షలు మొదలగు కారణాలవల్ల చిన్నచిన్న సంఘటనలు జరిగాయి తప్ప రఘువీరారెడ్డిగారు చెప్పినంత ఎక్కువగా హింసాత్మక సంఘటనలు జరగలేదు. రఘువీరారెడ్డిగారు ఒక గంట పదిహేను నిమిషాలు మాట్లాడి అనేక విషయాలు ప్రస్తావించారు. వారు మాట్లాడతారని నేను వాటిని నోట్‌చేసుకోవటానికి ఎక్కువ పేజీలు ఉన్న పుస్తకాన్ని కూడా తీసుకోవటంజరిగింది.

కాని వారు చెప్పిన దానిలో ముఖ్యమైన విషయాలను వ్రాసుకోవటానికి నాకు ఒక పేజీ సరిపోయింది. అంటే వారు చెప్పిన దాంట్లో అంతకంటే ఎక్కువ నోట్ చేసుకోదగ్గ విషయాలేమీ నాకు కన్పించలేదు. సాధారణంగా ప్రతిరోజు నాదగ్గరకు 50 మంది నుండి 100 వరకు పిటిషన్స్ ఇవ్వటానికి, తమ సాధక బాధకాలు చెప్పుకోవటానికి వస్తుంటారు. ఈరోజు ఆవిధంగా

వచ్చినప్పుడు నేను అసెంబ్లీకి త్వరగా వెళ్లాలని వారితో అన్నప్పుడు వారు అన్నదేమంటే ఏముంటుంది సార్ అసెంబ్లీలో వారేదో అంటారు, మీరేదో చెబుతారు, మరలా వారేదో అంటారు, ఇదేకదా జరిగేదని అన్నారు.

అంటే మన అసెంబ్లీలో జరిగే చర్చల గురించి సామాన్య ప్రజలకు కూడా సదభిప్రాయం లేదు. అందుకే ఏదైనా సంఘటన గురించి మాట్లాడేప్పుడు ప్రభుత్వానికి మంచి సలహాలు ఇచ్చినట్లయితే వాటిని స్వీకరించి ఆచరించటానికి ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం ఉండదు. ఉదాహరణకు ఈమధ్య అమెరికాలో ఉగ్రవాదులు దాడి చేసినప్పుడు అక్కడి ప్రజలందరూ ఏకత్రాటిపై నిలబడి, దానిని ఖండించి వారి ప్రెసిడెంట్‌కు మద్దతుగా నిలబడ్డారు తప్ప ఆయన రాజీనామా చేయాలని ఎవరూ కోరలేదు. వారందరూ కలసి ఒకేమాటపైన నిలబడి వారికి సంఘీభావాన్ని ప్రకటించారు. జరిగిన సంఘటనపట్ల నిరసన తెలిపారు ఉగ్రవాదాన్ని అంతమొందించడానికి అందరూ అమెరికా ప్రెసిడెంటుకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఆవిధంగా ఏవైనా సంఘటనలు జరిగినప్పుడు వాటి నిర్మూలనకు మార్గాలను అన్వేషించాలే తప్ప ఏవో ప్రభుత్వాన్ని విమర్శిస్తూ మాట్లాడాలని మాట్లాడటం సమంజసం కాదు.

> **నిర్మాణాత్మకమైన సలహాలు ఇచ్చినట్లయితే వాటిని తప్పకుండా చేయటానికి ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం ఉండదు. కాకపోతే మనం వాడుతున్న భాష గురించి కొంత బాధగా ఉంది.**

నిర్మాణాత్మకమైన సలహాలు ఇచ్చినట్లయితే వాటిని తప్పకుండా చేయటానికి ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం ఉండదు. కాకపోతే మనం వాడుతున్న భాష గురించి కొంత బాధగా ఉంది. కాంగ్రెస్ కార్యకర్తల గురించి మాట్లాడారు, తెలుగుదేశం కార్యకర్తల గురించి మాట్లాడారు. మీరు మాట్లాడారు, మా మిత్రులు కూడా మాట్లాడుతూ జవాబుచెప్పారు. అందరూ విశ్లేషణ చేసుకున్నారు. ఒకరిని మరొకరు తిట్టుకుని బయటకు వెళ్లడం తప్ప ఫలితమేముంది? మనం చేస్తున్న చర్చల వల్ల ఏమైనా ఫలితం వచ్చిందా, సమాజంలో ఏమైనా మార్పు వచ్చిందా లేదా అనే విషయం గురించి మనం ఆలోచించాలి.

మీ ముఖ్యమంత్రిగారు ఒక ఎజెండాను పెట్టుకుని ఈ రాష్ట్రంలో పందులను, మేకలను నరికేసినట్లుగా మా కాంగ్రెస్ కార్యకర్తలను నరికేశారని మీరంటుంటే అమాయకులైన కాంగ్రెస్ కార్యకర్తలు బాధపడుతున్నారు. అయ్యా, మీ ముఠా నాయకత్వంలో, మీ పదజాలంతో, మీకున్న చరిత్రతో మీకార్యకర్తలనే పందులు, మేకలతో పోల్చి ఎందుకు ఇన్‌సల్ట్ చేస్తున్నారో దయచేసి ఒకసారి ఆలోచించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఏదైనా సబ్‌స్టాన్స్ ఉన్న, స్పెసిఫిక్ ఇన్సిడెంట్ గురించి చెప్పండి. వాటికి సంబంధించిన సమాచారం ఇవ్వండి, వాటిని పరిశీలించి తగు విధంగా యాక్ట్‌చేస్తాం. జరగని ఇన్సిడెంట్స్ గురించి ఇక్కడ ప్రస్తావిస్తున్నారు. మనం ఇక్కడ ఒక విషయాన్ని ఆలోచించాలి, పోల్‌వాయిలెన్స్ జరిగింది, వాయిలెన్స్ జరిగిన చోట పోలీసులు స్పందించి చర్యలు తీసుకున్నారు.

పోలీసులు ఎక్కడ సరిగా యాక్ట్ చేయలేదో, ఎక్కడ అన్యాయంగా అరెస్ట్లు చేశారో, అరెస్ట్ చేయవలసిన వాళ్లను ఎక్కడ అరెస్ట్ చేయలేదో వీటన్నింటికీ సంబంధించి స్పెసిఫిక్ కేసులుంటే చెప్పండి, చర్యలు తీసుకుంటాం. అంతేగాని జనరల్‌గా ఏదో ఒకటి మాట్లాడాలి, తిట్టుకోవాలనే పద్ధతిలో మాట్లాడడం మంచిది కాదు. రఘువీరారెడ్డిగారు ఒక గంట పదిహేను నిముషాలు ఏదేదో మాట్లాడారు, ఒకనిముషానికి దాదాపుగా అయిదు వేల రూపాయలు ఖర్చు అవుతోంది ఇక్కడ. ఆయన ప్రసంగానికి సుమారు రూ.4,5 లక్షలు ఖర్చు అయింది. ఈ విషయాన్ని వారికే వదలేస్తున్నాను. గౌరవ సభ్యులు మాట్లాడుతూ కొన్ని స్పెసిఫిక్ ఇష్యూస్ చెప్పారు. కొన్ని ఇన్సిడెంట్స్ కూడా కోట్ చేశారు. వీటిపై ఏమి యాక్షన్ తీసుకున్నాం, తీసుకోకుంటే ఎందుకు తీసుకోలేదో తప్పకుండా తెలియజేస్తాను.

అదేవిధంగా చిననెమలిలో జరిగిన సంఘటన గురించి చెప్పారు. దీనికి బాధ్యులైన వారిని ఇమ్మీడియేట్ మా పార్టీ నుంచి సస్పెండ్ చేశాం. భవిష్యత్తులో ఎవరిమీద అత్యాచారాలు జరిగినా, we are trying to give a clear message to our cadre, అత్యాచారాలకు పాల్పడితే ఎవ్వరినీ కూడా వెనకేసుకొచ్చే ప్రసక్తేలేదని అందరికీ చాలా స్పష్టంగా చెప్పడం జరుగుతోంది. రఘువీరారెడ్డిగారు చాలా విషయాలు మాట్లాడారు. గౌరవ ప్రతిపక్షనాయకులైతే 'ఆత్మాహుతిదళాల' వరకు వెళ్లారు. నాకుచాలా విచిత్రంగా ఉంది. ఎందుకువారు ఆవిధంగా ఆత్మాహుతి దళాల గురించి మాట్లాడుతున్నారో అర్థం కావడంలేదు. చాలా మంది ప్రవర్తనలో మార్పు వస్తుంది. It is required. చాలా మంది ప్రిజనర్స్ ప్రవర్తనలో వస్తున్న మార్పును నేను గమనిస్తున్నాను. వారి ప్రవర్తనలో చాలా మార్పు వచ్చింది, వారిలో మార్పు రావడానికి మెడిటేషన్ వంటివి పెట్టాం.

There are very good results. వస్తున్న రిజల్ట్స్ మేము చూస్తున్నాం. ఎవరికైనా మంచి ప్రవర్తన చాలా అవసరం. ఏదైనా పొరపాటు చేసి కూడా దాన్ని పూర్తిగా సమర్థించుకుంటూ పోతే ఇంకా పొరపాట్లు చేయడానికి అవకాశం ఉంటుందే తప్ప చేసిన పొరపాటు సరిదిద్దుకోలేం. చేసిన పొరపాటును సరిదిద్దుకుంటే ఆటోమేటిక్‌గా ప్రశాంతత ఏర్పడుతుంది, మనసు కుదుటపడుతుంది, ఆ విధంగా మనం ముందుకు పోవడానికి అవకాశం ఉంటుంది. చేసిన తప్పులు సరిదిద్దుకోవడానికి ప్రయత్నం చేయకుంటే ఇంకా తప్పులు చేస్తాం. ఆత్మాహుతి దళాల గురించి మాట్లాడుతున్నారు, పేపర్లలో చూశాను, It is very dangerous issue. తీవ్రవాదంతో ఎంత బాధపడుతున్నామో మన కందరికీ తెలుసు.

రాజీవ్‌గాంధీ లాంటి మహానాయకుణ్ణి ఈ ఆత్మాహుతి దళాలు పొట్టన పెట్టుకున్న విషయం మనకందరికీ తెలుసు. ఈనాడు తీవ్రవాదులు భయపెడుతున్నారు, ఏకంగా ముఖ్యమంత్రిగారిని వెంబడిస్తున్నారు, చంపుతాం అనే వాతావరణం ఉంటే, ఇక పరిస్థితులు ఏ విధంగా వున్నాయో ఆలోచించాలి. రాజకీయ పార్టీలుగా, బాధ్యతగల వ్యక్తులుగా మనం తీసుకున్న చర్యలు, మాట్లాడు తున్న మాటలను ప్రజలు చూస్తున్నారు, కొంత మంది ఫాలో కూడా చేస్తున్నారు. కావున చాలా జాగ్రత్తగా వ్యవహరించవలసిన బాధ్యత మనందరి మీద ఉంది. పొరపాటు ఉంటే సరిదిద్దుకోవాలే తప్ప రెచ్చగొట్టే విధంగా మాట్లాడి సమస్యను జఠిలం చేయకుండా ఉండాలనేదే నా భావన.

వారి మాటలలో, వారి ప్రవర్తనలో, వారిభాషలో మార్పు వస్తే రాష్ట్ర ప్రజలతో బాటు నేనూ సంతోషిస్తాను. మనకు సమస్యలు చాలా ఉన్నాయి, వాటి పరిష్కారానికి సూచనలు ఇస్తే సంతోషిస్తాను. కొన్ని ఇష్యూస్‌కు సంబంధించి ఎస్.సి, ఎస్.టి. కేసులు పెట్టాలని చెప్పారు. స్పెసిఫిక్ సంఘటలను ఏవైనా ఉంటే నాకు చెప్పండి, చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మనకు స్వాతంత్ర్యం వచ్చి ఎన్నో సంవత్సరాలైనా దురదృష్టవశాత్తు ఈదేశంలో ఇంకా కులతత్వం, కులవివక్షత చాలా ప్రాంతాల్లో ఉంది. దీనిపై జస్టిస్‌పున్నయ్య కమిటి కూడా ఎపాయింట్ చేయడం జరిగింది, కమిటి వారు తమ రిపోర్టును కూడా సబ్‌మిట్ చేశారు, ఆ రిపోర్టును స్టడీ చేస్తున్నాం. దురదృష్టకరమైన ఈ కుల వివక్షతను రూపుమాపడానికి ఏవిధంగా చర్యలు తీసుకోవాలన్న విషయంపై అన్నిరాజకీయ పార్టీలతో కూర్చుని, చర్చించి నిర్ణయం తీసుకోవాలనే ఉద్దేశ్యంతో ముందుకెళుతున్నామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఏ స్పెసిఫిక్ ఇష్యూ గురించైనా సమాచారం ఇవ్వండి, ఫలానా విషయంలో అన్యాయం జరిగిందని మెన్షన్ చేయండి, ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

అధ్యక్షా, గౌరవ సభ్యులు జే.సి. దివాకర్‌రెడ్డిగారు స్పెసిఫిక్‌గా మెన్షన్ చేశామని, వాటి గురించి చెప్పాలన్నారు. సమయం వేస్ట్‌చేయాలనే ఉద్దేశ్యం లేక ఆ ప్రస్తావన తీసుకురాలేదు. రఘువీరారెడ్డిగారు మొన్న పదహారు ఇష్యూలు చెప్పారు. ఒక్కొక్క సంఘటనలో వాళ్ల కార్యకర్తలు ఎవరు హత్య చేయబడ్డారో చెప్పారు. ఎప్పుడు, ఏవిధంగా యాక్షన్ తీసుకున్నామో అవన్నీ రిపోర్టు తెప్పించాము. ఏవిషయం కరెక్ట్? ఏ విషయం ఏమిటి? వాటీజ్ ది రీజన్ ఫర్ ఇట్ అనేది కూడా తెప్పించడం జరిగింది. దివాకర్‌రెడ్డిగారు యాడికి గురించి చెప్పారు. ఒక్కో ఇన్సిడెంట్ కాగానే పోలీస్ యాక్టెడ్ ప్రాంప్టీ వారిని అరెస్టు చేశారు. వారు ఏవిధంగా రిమాండ్‌లో ఉన్నారో తెలుసు. ఆ సంఘటన జరగగానే అమాయకుల ఇళ్ల మీద లూటీలు, దహనాలు చేయడం జరిగింది. వాటి గురించి వారు అడగడం జరిగింది. చెర్లోపల్లిలో వీవర్స్‌పైన జరిగిన దాడి గురించి చెప్పారు. ఈరెండు విషయాలు కరెక్ట్‌గా కనుక్కుంటాను. ఇండివిడ్యువల్ వాయిలెన్సు జరిగిన వాటిలో ఎంత వరకు ఇవ్వగలుగుతామో, వ్యక్తుల కక్షలలో, వ్యక్తిగతమైన గ్రూప్ తగాదాలలో ఆస్తుల ధ్వంసం జరిగితే ప్రభుత్వం డబ్బు చెల్లించడమనేది ఆలోచన చేసి నిర్ణయం తీసుకుంటాము. ఇది కెలామిటీ కాదు. పుల్లారెడ్డిగారి అబ్బాయికి గన్‌మేన్ కావాలని అడిగారు. అక్కడ జరిగిన సంఘటనలోవారికి ప్రాణ భయం ఉందని, చాలామంది బెదిరిస్తున్నారని చెబుతున్నారు. ఇది ఇమ్మీడియట్‌గా ఐజి, ఇంటెలిజెన్స్‌కి చెబుతాను. You can put up a letter to me. ఇమ్మీడియట్‌గా చేస్తాము. దానికి సంబంధించి ఒక కమిటీ ఉంది. ఆవిధంగా గన్‌మేన్‌ని ప్రొవైడ్ చేయమని చెబుతాను.

అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు కొన్ని క్లారిఫికేషన్స్ అడిగారు. డా. శంకరరావుగారు ఎస్.సి, ఎస్.టిలపైన మా జిల్లాలో ఈమధ్య కాలంలో ఎక్కువ కేసులు పెడుతున్నారు అన్నారు. వారు, మిగతా వారు నిన్న కూడా వచ్చి రిప్రజెంట్ చేశారు. వారుకూడా కొన్ని సంఘటనలు చెప్పారు. అదేవిధంగా మహబూబ్ నగర్ జిల్లాలో ఈ కేసులు ఎక్కువగా జరుగుతున్నాయని పోలీసులు సరిగా యాక్ట్ చేయడంలేదు అన్న విమర్శ ఉంది. అందుకే చాలా స్పష్టంగా చెప్పాను. ఎవరి మీదా ఫాల్స్

కేసులు పెట్టవలసిన అవసరంలేదు. అదేవిధంగా సంఘటనలు జరిగితే ఏకేసూ రిజిస్టర్ కాకుండా ఉంటే మాత్రం ఖచ్చితంగా, కఠినంగా ఉంటాము అని చెప్పాను. అంతే కాకుండా నేను కూడా ఆ కమిటీ రిపోర్టులో చూశాను. అక్కడ చాలా ప్రాబ్లమ్స్ ఉన్నాయి. ఆ జిల్లాలో కుల వివక్షతపై అవేర్‌నెస్ తీసుకురావలసిన అవసరం ఉంది. సంఘటనలు జరుగుతున్నాయి. అన్నీ కేసులు పెట్టుకుంటే సంఘటనలు అన్నీ కంట్రోలు అయిపోతాయి అనుకోలేము. కాకపోతే ఫాల్స్ కేసులు ఉంటే సీనియర్ ఐ.ఏ.ఎస్. అధికారులను ఖచ్చితంగా వారి ఆధ్వర్యంలో వీటిని చూడమని చెప్పాను. కేసులు అన్నీ డి.ఎస్.పి.స్థాయి అధికారులే దానిని వెరిఫై చేసి కరక్టా, కాదా అని తెలుసుకోవాలి. క్రింది స్థాయి అధికారులు కాకుండా డి.ఎస్.పి.

**(అంతరాయం)**

They are supposed to do, దీనిలో ఫ్యాక్ట్స్ తప్పకుండా పెడతాము. దీనిలో వెనుకకుపోయే ప్రసక్తిలేదు. అందుకని ఏమైనా ఫాల్స్‌కేసులు ఉంటే మాత్రం తప్పనిసరిగా రెవ్యూ చేసి డ్రాప్ చేస్తారు తప్ప, టోటల్‌గా ఉన్న కేసులు అన్నీ కూడా ఫాల్స్ కేసులు అనడానికి స్వీపింగ్ అని చెప్పడానికి వీలులేదు. ఇవి ఏదో ఒక పొలిటికల్ పార్టీస్‌కు వ్యతిరేకంగా వేసినవి కావు. అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన కేసులు. మీరు వెళ్లిన తరువాత మళ్లీ నేను తెలుసుకున్నాను. It is purely based on SC ST cases. ఈ కేసులు ఎస్.సి, ఎస్.టి.లపైన జరిగిన దౌర్జన్యంపైన వేసిన కేసులు. పొలిటికల్ పార్టీలపైన పెట్టినవి కాదని చెప్పారు. అందుకని అవన్నీ కూడా థరోగా చూసి ఫాల్స్ ఉంటే తొలగిస్తారు. ఖచ్చితంగా పొరపాటు చేస్తే కనుక కేసులు పెడతారు. దీనిలో ఏమాత్రం వెనుకకు పోయే ప్రసక్తి లేదు అని మీద్వారా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా రఘువీరారెడ్డిగారు మాట్లాడుతూ జస్టిస్ పున్నయ్య రిపోర్టు గురించి, ఎస్‌సి, ఎస్‌టిల కేసుల సంఖ్య గురించి అడిగారు. ఆ డీటెయిల్స్ అన్నీ ఇక్కడ చెప్పాలంటే చాలా సమయం పడుతుంది. చనిపోయినవారిలో 9 మంది ఎస్.సి, ఎస్.టిలు ఉన్నారు. ఈ వయొలెన్స్ జరిగిన సంఘటనలో ఉన్నారు. ఆ 9 మంది ఎక్కడెక్కడ అంటే ఆ ఇన్‌ఫర్మేషన్ కావాలంటే I will furnish to him. అదేవిధంగా చాలా ఫాల్స్ కేసులు ఉన్నాయి. వాటి సంగతి వారు ప్రస్తావన చేశారు. ఇంతకు ముందు చెప్పినట్లు ఎస్‌సి ఎస్‌టిలు అని కాకుండా రిమెయినింగ్ కేసులు కూడా ఎలాంటి ఫాల్స్ కేసులు ఉన్నా ఎక్కడైనా జెన్యూన్ ఉంటే పొరపాట్లు జరిగితే ఇర్రెస్పెక్టివ్ ఆఫ్ పొలిటికల్ దిస్ థింగ్ పెట్టమని చెప్పాము. స్పెసిఫిక్‌గా లేదా పర్టిక్యులర్‌గా ఈ యొక్క కేసు లోపల ఫాల్స్‌గా పెట్టారని చెప్పి మీరు ఏదైనా మెన్షన్ చేయగలిగినా డెఫినెట్‌గా వెరిఫై చేయిస్తాను. అదేవిధంగా1995-2001 కంపేర్ చేశారు. అప్పుడు కూడా మా ప్రభుత్వమే ఉంది అన్నారు. ఎందుకంటే నేను ఏ విధంగా డిక్లెయిన్ అవుతుందో ఆవిధంగా మేము ఈసారి పకడ్బందీగా గత అనుభవాలు దృష్టిలో పెట్టుకుని చేశాము అని నేను ప్రస్తావన తెచ్చాను.

వారు ఎప్పుడూ ఎలక్షన్స్‌కు వెళ్లలేదు. మధ్యలో వారు ఉన్నారు. 1987 తరువాత మళ్లీ మేమే ఎలక్షన్స్ పెట్టాము. మధ్యలో వాళ్లు అధికారంలోకి వచ్చినా ఎలక్షన్స్ పెట్టలేదు. పెట్టి ఉంటే తప్పకుండా నేను ఆ ఫిగర్స్ చెప్పే వాడిని. ఎప్పుడో 30, 40 సంవత్సరాల క్రితం ఫిగర్స్ చెబితే

బాగుండదని లేటెస్ట్ అవైలబుల్ ఫిగర్స్ చెప్పాను తప్ప ఇంకొకటి కాదు. అందుకని పకడ్బందీగా ఈ సందర్భంలో చేశాము. నేను కంపారిటివ్‌గా విచారణ తీసుకున్నాను తప్ప ఇంకొకటి కాదు. అదే విధంగా కేసెస్ విత్ డ్రాయల్స్ గురించి అడిగారు. మేము మీరు చేసినట్లు బ్లంట్‌గా కేసెస్ విత్‌డ్రా చేయలేదు. కొన్ని జనరల్ కేసుల విషయం నేను చెబుతున్నాను. అవి కూడా we are rejecting 99% cases. If you want I will show మీ పార్టీలో హోంమంత్రిగా చేసిన వారు కూడా ఉన్నారు. ఇంతకు ముందు ఎన్ని కేసులు మీరు కుప్పలు కుప్పలుగా ఎత్తి వేశారో చెప్పండి. ఎన్ని గన్ లైసెన్సెస్ యిచ్చారు? ఎంత మందికి గన్‌మెన్ యిచ్చారు? మేము వచ్చాక ఎన్ని గన్ లైసెన్సెస్ యిచ్చాము? అన్నీ రికార్డెడ్‌గా ఉంటాయి. ఎత్తివేశామా, లేదా అనేది, లైసెన్సుల వివరాలు అన్నీ రికార్డెడ్‌గా ఉంటాయి, చూడండి. అదే విధంగా వైట్ పేపర్ పబ్లిష్ చేయాలని అడిగారు. దీనికి సంబంధించి పూర్తిగా డిబేట్ ఉంది. ఇష్యూస్ ఉన్నాయి. ప్రత్యేకంగా ఏ సంఘటన గురించి అడిగితే ఆ సంఘటన మీముందు పెడుతున్నాము. ఇంతకంటే వైట్ పేపర్‌లో సమాచారం ఎక్కువ ఎలా వస్తుందో నాకు అర్థం కావడం లేదు. జ్యుడిషియల్ ఎంక్వయిరీ గురించి అడిగారు. జ్యుడిషియల్ ఎంక్వయిరీ దేనిపైన కావాలో స్పెషల్‌గా మెన్షన్ చేయలేదు.

**(అంతరాయం)**

శివప్రసాద్‌గారు స్పెసిఫిక్ ఇన్సిడెంట్, కోయలకుంట సంఘటన గురించి ప్రస్తావిస్తూ, వారిపై ఫాల్స్ కేసెస్ పెట్టినట్లుగా తెలిపారు. ఎవరిపైన కూడా ఫాల్స్ కేసెస్ పెట్టడం జరగదు. పూర్తిగా వెరిఫై చేసిన తరువాత జెన్యూన్ కేసులను మాత్రమే పెట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. నాగేందర్‌గారు మాట్లాడుతూ "ఉక్కుపాదం" అనే మాట చెప్పారు. నేను ఉక్కుపాదం అనేమాట ఎక్కడా వాడలేదు అధ్యక్షా, మనిషిని తొక్కాలనే పదం చాలా దుర్మార్గమైనది. ఐడోంట్ లైక్ యిట్. అణచి వేయాలని చెప్పాము. కఠినంగా ఉంటామని, ఖచ్చితంగా అణచివేస్తామని చెప్పాము. వారు ఉక్కుపాదం అనే పదం ఎక్కడి నుండి పట్టుకువచ్చారో తెలియదు. అదేవిధంగా కాంగ్రెస్ వర్కర్స్‌కు వ్యతిరేకంగా కేసులుపెడుతున్న విషయం మెన్షన్ చేశారు. మీరు ఒకసారి గతాన్ని నెమరు వేసినట్లయితే కర్నూల్ జిల్లా ఎగ్జాంపుల్ చెబుతాను. ఇంతకు ముందు ఆ జిల్లాలో ఎంత వయొలెన్స్ ఉండేది? ఇతర రాయలసీమ జిల్లాలలో కూడా ఎలక్షన్స్ సందర్భంగా ఎంత వయొలెన్స్ ఉండేది? ఈసారి ఎంతో పకడ్బందీగా ఎలక్షన్స్ కండక్ట్ చేశాము. ఇతర ప్రాంతాలలో కూడా ఎంతో పకడ్బందీగా ఎలకన్స్ కండక్ట్ చేశాము.

అధ్యక్షా! తమకు కూడా తెలుసు. కొన్ని సంఘటనలు జరుగుతున్నాయి. వాటి ప్రస్తావనను నేను తప్పు పట్టడం లేదు. ఫర్దర్‌గా తగ్గించుకుంటూ పనిచేయాలని మీకు తెలియజేస్తున్నాను. వేమాగారు మాట్లాడుతూ రౌడీషీటర్స్ గురించి ప్రస్తావించారు. ఎలక్షన్స్ ముందే వారిని అరెస్ట్ చేయడం జరిగింది. మీమీ ప్రాంతాలలో ఏదయినా జరిగిఉంటే, తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా వెస్ట్ గోదావరి జిల్లాలో జరిగిన ఇన్సిడెంట్ గురించి చెప్పారు. దాన్ని గురించి స్పెసిఫిక్‌గా తెలుసుకుంటాను. దాన్ని 304 క్రింద కూడా ప్రస్తావించారు. అ ఇన్సిడెంట్ గురించి ఇమ్మీడియెట్‌గా నేను తెలుసుకొని మీకు తెలియజేస్తాను. నోముల నర్సింహయ్యగారు

మాట్లాడుతూ జస్టిస్ పున్నయ్య కమిషన్ రిపోర్ట్‌ను క్యాబినెట్ సబ్ కమిటీ ముందు ఎందుకు పెట్టడం జరిగిందని అడిగారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ వారు కొన్ని సజషన్స్, కొన్ని ఫైండింగ్స్ మాత్రమే కాకుండా, ఇటువంటి సంఘటనలు ఏ రకంగా జరుగుతున్నాయనేది, ఆ రకంగా జరగకుండా ప్రభుత్వపరంగా ఏ రకంగా చర్యలు తీసుకోవాలనేది కొన్ని సజషన్స్ యిచ్చారు. వాటి ఇంప్లిమెంటేషన్ విషయంలో బడ్జెట్ అడిగారు, ఫోర్స్ అడిగారు, అదనంగా వ్యక్తులను అడిగారు. చాలా అంశాలు అందులో ఉన్నాయి. క్యాబినెట్ సబ్‌కమిటీ కూర్చొని త్వరగా చేయమంటే, మేము ఆ ఎక్సర్‌సైజ్ చేస్తున్నాము. చాలా దురదృష్టకరం. స్వాతంత్ర్యం లభించిన ఇన్ని సంవత్సరాల తరువాత కూడా దళితుల మీద జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలు, కులం పేరుతో జరుగుతున్న వివక్ష, ఇవన్నీ సభ్య సమాజం సిగ్గుతో తలవంచుకోవలసిన అంశాలు.

ఇది పొలిటికల్ కాదు, సామాజిక అంశం. దీనికి సంబంధించి ఆల్ పొలిటికల్ పార్టీస్ మీటింగ్ త్వరలో పెట్టాలని అనుకుంటున్నాము. దీనికి సంబంధించి ఎలా చేస్తే బాగుంటుందో, కుల వివక్షకు గురవుతున్న సోదరులను ఎలా రక్షించుకోవాలో, సమానత్వం తీసుకురావడానికి ప్రభుత్వపరంగా ఇంకా ఏమి చేయాలో చర్చించడం జరుగుతుంది. అంతే కాకుండా యన్.జీ.వోస్. చేయవలసింది ఎంత ఉంది? వివిధ పొలిటికల్ పార్టీస్ పాత్ర ఏమిటి? మొదలగు అంశాలను గురించి సమావేశంలో చర్చించడం జరుగుతుంది. దీనికి సంబంధించి త్వరలో జిల్లా వారీ కమిటీలు పెట్టి, సెకండ్ అక్టోబర్ నుండి క్యాంపయిన్‌గా తీసుకొని, ఎడ్మినిస్ట్రేటివ్ సైడ్ టీమ్స్ కాన్‌స్టిట్యూట్ చేయాలని అనుకుంటున్నాము. ఆ విధంగా 900 పై చిలుకు గ్రామాల్లో మేము ఐడెంటిఫై చేశాము. సంఘటనలకు సంబంధించి అటువంటివి జరగకుండా ఏరకమైన చర్యలు తీసుకోవాలో వారి సజెషన్స్ తీసుకొని ముందుకు పోతామని మీ అందరికీ తెలియజేస్తున్నాను.

**కుల వివక్షకు గురవుతున్న సోదరులను ఎలా రక్షించుకోవాలో, సమానత్వం తీసుకురావడానికి ప్రభుత్వపరంగా ఇంకా ఏమి చేయాలో చర్చించడం జరుగుతుంది.**

సబ్ కమిటీ అనేది ప్రొలాంగ్ చేయడానికి కాకుండా స్పెసిఫిక్‌గా కొన్ని సజెషన్స్‌తో ఇమీడియేట్‌గా ముందుకు రావాలనే ఉద్దేశంతో వేయడం జరిగింది. కమిటీ కూర్చొని త్వరలోయాక్షన్ ప్లాన్ తయారు చేస్తుందని మనవి చేస్తున్నాను. దేవరకొండ సంఘటన గురించి, యస్.ఐ గురించి, నల్గొండలోజరిగిన కొన్ని సంఘటనలను గురించి స్పెసిఫిక్‌గా మెన్షన్ చేశారు. మావారు నోట్ చేసుకుంటున్నారు. మేము వెరిఫై చేయిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదేవిధంగా బాబూరావుగారు వారి కాన్‌స్టిట్యుయెన్సీలో జరిగిన రెండు స్పెసిఫిక్ ఇష్యూస్ గురించి మెన్షన్ చేశారు. బహుశా కేసులు బుక్ చేసి ఉంటాము. చేయకపోతే ఎందుకు చేయలేదో చూస్తాము.

బుక్ చేసి ఉంటే సంఘటనకు సంబంధించి యింకా ఏదయినా ఉందేమో కనుక్కుంటామని తెలియజేస్తున్నాను. కుతూహలమ్మగారు మాట్లాడుతూ జనరల్ ఇష్యూస్, సారాయి మొదలైన వాటిని గురించి ప్రస్తావించారు. ఇది అందరు పొలిటికల్ పార్టీస్ వారు కూర్చొని మాట్లాడవలసిన అంశం.

వీటన్నింటిని తగ్గించవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. ఏది ఏమయినా భవిష్యత్తులో ఎలక్షన్స్ సందర్భంగాను, నార్మల్‌గా కూడా హింసను తగ్గించే విషయంలో సంఘవిద్రోహ శక్తులను కఠినంగా శిక్షించడానికి ఏ పద్ధతులను అవలంబిస్తే బాగుంటుందో ఆ పద్ధతులను అవలంబిస్తాము. ఆ విధంగా ముందుకు పోతామని, రాష్ట్రంలో శాంతి భద్రతలను పరిరక్షించడానికి ఈ ప్రభుత్వం కట్టుబడిఉందని, ఖచ్చితంగా ఉంటామని ఈసందర్భంగా తెలియజేస్తున్నాను.

**(అధికార పార్టీ సభ్యుల నుండి చప్పట్లు)**

అధ్యక్షా, అపోజిషన్ లీడర్ రాజశేఖర్‌రెడ్డిగారు మాట్లాడుతూ, జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయమన్నారు. నార్మల్ ప్రాక్టీస్ కనుక మీరు ఒకసారి చూసి నట్లయితే, ఏదైన స్పెసిఫిక్ రిఫరెన్స్ ఇచ్చి, దానిపైన జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేస్తేనే ఎంతటైమ్ తీసుకొంటున్నారో మనం చూస్తూనే ఉన్నారు. కాబట్టి ఇప్పుడు మనం డిస్కస్ చేసిన మొత్తం ఎలక్షన్ ప్రాసెస్‌పైన జ్యుడీషియల్ ఎంక్వయిరీ అంటే ఎంతటైమ్ తీసుకొంటుందో ఒకసారి ఆలోచించండి. ఎలక్షన్ ప్రాసెస్‌లో అనేక వందల సంఘటనలున్నాయి. మీరు అనుభవస్తులు. ముందు మీరు చెపితే, అప్పుడు మనం ఆలోచించవచ్చు. ఈజ్ ఇట్ పాజిబుల్, ఈజ్ ఇట్ నెససరీ? స్పీకర్ సార్. నార్మల్‌గా జుడీషియల్ ఎంక్వయిరీలో కేసులు ఏమయినా జరిగి, ఇబ్బందులు ఏర్పడినపుడు ఆ వెర్షన్ కరెక్టుగా ఉందా లేదా అన్నది, చెప్పినవి వాస్తవాలా కావా అన్న వాటిని బయటకు తీయడం కోసం వేస్తాం. with my little knowledge and experience, i can say this. స్పెసిఫిక్‌గా ఎక్కడెక్కడ సంఘటనలు జరిగాయో, ఎక్కడ కేసులు పెట్టామో, పెట్టక పోతే ఆ సంఘటనలు ఎక్కడో మాకు చెప్పండి. యాక్షను తీసుకుంటాం. ఏవిధంగా యాక్టు చేశామో కావాలంటే తెలియజేస్తాము. Sir, what more do they want? కడపలో జరిగిన సంఘటన మెన్షన్ చేశారు. చెప్పాను. assured them that I would definitely look into it. పొరబాట్లు జరిగితే సరి చేస్తామని చెబుతున్నాను. కేసు పెట్టకపోతే ఎందుకుపెట్టలేదో I will enquire into it అని చెబుతున్నాను. స్పెసిఫిక్‌గా చెప్పండి యాక్షను తీసుకుంటాం. పొరబాట్లు జరిగితే సరి చేసుకుంటాం. జుడీషియల్ ఎంక్వయిరీ ఎందుకని, ఎందుకంటే మేజర్‌గా ఇంతకంటే ఏం చేయగలుగుతుందని తప్ప ఇంకేంలేదు.

**18 ఫిబ్రవరి, 2002**

**అంశం: రాష్ట్రంలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, మహిళలు, అల్ప సంఖ్యాక వర్గాలు, ఇతర బలహీన వర్గాలపై పోలీసులు దురుసుగా ప్రవర్తించడం గురించి**

అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు ఈ మధ్య కాలంలో చోటు చేసుకున్న సంఘటనలపై ఆందోళన వ్యక్తం చేస్తూ, కొంతమంది గౌరవసభ్యులు కొన్ని సూచనలు చేశారు. సంఘటన జరిగిన వివరాలు వారి దగ్గర ఉన్నవి సమయానికి అనుగుణంగా ఇవ్వడం జరిగిందని తెలియచేస్తున్నాను.

ఒకసారి సంఘటన జరిగిన దాని యొక్క తీరుతెన్నులు, అక్కడ ప్రభుత్వం తీసుకున్న చర్యలు, అదేవిధంగా ఇలాంటి సంఘటనలు జరగకుండా ఏమి చేస్తే బాగుంటుందో వాటిపై తీసుకుంటున్న చర్యలు మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియ చేయదలచుకున్నాను.

ఈ మధ్య కాలంలో ప్రధానంగా రెండు సంఘటనలు అందరి దృష్టినీ ఆకర్షించాయి. దురదృష్టకరమైన ఈ సంఘటనలో నేను కూడా చెప్పాను, ఈ వ్యవస్థకు చెడ్డపేరు తెచ్చే విధంగా జరిగింది అని అనడం జరిగింది. మైసిగండిలో 11న జరిగిన సంఘటన విషయంలో ఆ రోజు ముందుగా బజారు శ్రీను అనే వ్యక్తి దేవాలయం వద్ద కొందరికి పార్టీ ఏర్పాటు చేస్తే ఇద్దరు కానిస్టేబుల్స్ సత్తయ్యగౌడ్, పోలీస్ కానిస్టేబుల్, ఎ.పి.ఎస్.పి హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, బీచ్‌పల్లికి చెందిన రమణ, జగన్, అంజయ్య, రామకృష్ణయ్య వారంతా విందులో పాల్గొని మైకంలో ఉన్నారని చెప్పారు. రామావత్ భీమా షాప్‌లో కొంత సరుకు తీసుకున్నారు. వాటికి డబ్బు ఇవ్వమంటే, అతనిపై దాడిచేసి కొట్టి, చనిపోయే వరకూ కొడితే మరణించడం జరిగింది. 12న ఆ సంఘటన తెలియగానే గౌరవసభ్యులు, పార్లమెంట్ సభ్యులు వెళ్లి అతని దహన సంస్కారాలలో పాల్గొన్నారు. నాకు ఇక్కడ ఆరోజే నక్సలైట్స్ ఇష్యూలో ఆల్ పార్టీ మీటింగ్ ఉంది. క్యాబినెట్‌లో ఆ సమస్య చర్చించాల్సి ఉంది కనుక నేను వెంటనే అక్కడకు వెళ్లలేకపోయాను. ప్రధానమైన సమస్య రాష్ట్రంలో ఉంది కనుక దాని మీద డిస్కషన్ ఉంది కనక ఆగిపోయాను. తరువాతి రోజు 13న వెంటనే వెళ్లిపోయాను.

అప్పటికే అధికారులు వారిద్దరినీ సస్పెండ్ చెయ్యాలని, కేసుబుక్ చెయ్యాలని నిర్ణయించారు. మా ఊరి ప్రక్కనే మైసిగండి. నేను వెళ్లగానే అక్కడి వారంతా గుర్తుపడతారు, అంతా తెలిసిన వారే. మా వైపుకు ఆ సోదరులు వ్యవసాయ కూలీలుగా వస్తారు. మాకు సంబంధాలు ఉన్నాయి. మొత్తం వివరాలు తెలుసుకున్నాను. అమాయకుడు. ఏ తప్పూలేదు. సరుకు తీసుకున్నారు, డబ్బు ఇవ్వండి అన్నంత మాత్రాన ఈ విధంగా రెచ్చిపోయి, త్రాగిన మైకంలో చనిపోయేవరకూ కొట్టడం చాలా బాధాకరంగా ఉంది. డిస్‌మిస్ చెయ్యాలని అక్కడికక్కడే నిర్ణయం తీసుకున్నాను. సెక్షన్ 311 ప్రకారం కానిస్టేబుల్స్, హెడ్‌కానిస్టేబుల్‌ను డిస్‌మిస్ చేశాము. వారిపై క్రిమినల్ కేసు పెట్టి ప్రాసిక్యూషన్ మొదలు పెట్టమని చెప్పాము.

సంబంధించిన వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగింది. కొత్తూరులో జరిగిన మరొక సంఘటన. అక్కడ ఎస్.ఐ ప్రక్కనే గల తిరుపతి ఉద్యోగ్ లిమిటెడ్‌కు వెళ్లి స్టీల్ కోసం అడిగారు. అక్కడ దౌర్జన్యం చేశాడని ప్రజలకు తెలిసి వెళ్లారు. పవన్‌కుమార్‌గారు కారులో పోతుంటే, మళ్లీ తీసుకుని వచ్చి, పోలీస్ స్టేషన్‌లో కొట్టడం జరిగింది. వెంటనే అధికారులు రిపోర్టు పంపారు. జరిగిన సంఘటన మీద విమర్శలు, స్థానికంగా చాలా స్టేట్‌మెంట్స్ వచ్చాయి. పోలీసుల తప్పు అన్నారు. కాదు ఆ వ్యక్తిదే తప్పని అన్నారు. శంకరరావుగారు కూడా స్టేట్‌మెంట్ ఇచ్చారు.

ఇండస్ట్రియలిస్ట్ పొరపాటు చేశాడని, దౌర్జన్యం చేశాడనే రకంగా స్టేట్‌మెంట్స్ రావడం వల్ల కొంత కన్‌ఫ్యూజన్ వచ్చింది. సీనియర్ ఆఫీసర్‌ను పంపి వెంటనే...

**(కాంగ్రెస్‌పార్టీ నుండి అంతరాయం)**

నేను తప్పు పట్టడం లేదు. కొంత కన్‌ఫ్యూజన్ ఉంది. కావాలంటే చదివి వినిపిస్తాను. పోలీసు పొరపాటు లేదని ఉంది. ఇండస్ట్రియలిస్ట్ దౌర్జన్యం అని చెప్పారు. ( ఇంటరప్షన్స్)

If I am wrong, please correct my statement. I am having your statement with me. వారు ఇచ్చిన సమాచారాన్ని బట్టి చెబుతున్నాను. ఫస్ట్ హ్యాండ్ ఇన్ఫర్మేషన్ వస్తే ఎవరయినా, నేనయినా సరే అదే మాట్లాడతాను. నేను తప్పుపట్టడం లేదు. వర్కర్స్ చెప్పి ఉంటారు. నేను తప్పుపట్టడం లేదు. డిఫరెంట్ వర్షన్స్ వచ్చాయి. డిలే ఎందుకయింది అంటే చెబుతున్నాను. ఒవైసీగారు అన్నారు. ముస్లిం ఎస్.ఐ. కనుక వెంటనే యాక్షన్ తీసుకున్నారని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ శాసనసభ్యుడే రెడ్యానాయక్‌గారు వ్యక్తుల మీద దౌర్జన్యం చేశారని అన్నారు. హౌస్‌లోనే కొంత కన్‌ఫ్యూజన్ ఉంది. దానికోసం అడిషనల్ డి.జి.ని పంపి

**(కాంగ్రెస్‌పార్టీ నుండి అంతరాయం)**

**అందరి స్టేట్‌మెంట్స్ రికార్డు చేసి రిపోర్టు ఇచ్చారు. దానిలో చాలా స్పష్టంగా మెన్షన్ చేశారు. పోలీసులు చాలా హై హ్యాండెడ్‌గా బిహేవ్ చేశారు, ఆ విధంగా చేసి ఉండాల్సినది కాదు.**

రెడ్యానాయక్‌గారు చెప్పారు. ఒవైసీగారు చెప్పారు. కన్‌ఫ్యూజన్ ఉంది. Is it not a confusion about that incident? 3వ తేదీన ప్రెస్ కాన్ఫరెన్స్ వారు పెట్టారా, లేదా? దాని అంశాలేమిటో వారి లీడర్‌కు చెప్పమనండి. ఆ వివరాలకు పోను. అతను ఎం.ఎల్.ఎ. మేము కూడా ప్రజా ప్రతినిధులము. We are not investigating officers. ఫస్ట హ్యాండ్ ఇన్ఫర్మేషన్ మీద పెట్టి ఉండవచ్చు. వారిని నేను తప్పుపట్టడంలేదు. కావాలంటే మేము ఇస్తాము. ఎవరు పెట్టారో తెలుస్తుంది. ఇనీషియల్‌గా కొంత కన్‌ఫ్యూజన్ ఉంది. రెడ్యానాయక్‌గారు చెప్పారు.

**(కాంగ్రెస్‌పార్టీ నుండి అంతరాయం)**

పోలీసులది తప్పు అని అనలేదా? ఆయన కాదని స్టేట్‌మెంట్ ఇచ్చారని అన్నాను. ఒక కన్‌ఫ్యూజన్ వచ్చింది. రెండు, మూడు రోజులు ఎందుకు డిలే అయిందని చెప్పడానికి చెబుతున్నాను. శంకరరావుగారు పొరపాటు వ్యక్తిది అన్నారు. రెడ్యానాయక్‌గారు పోలీసుల పొరపాటు అన్నారు. ఎందుకు డిలే జరిగిందనే దానికి చెబుతున్నాను. ఇన్సిడెంట్ జరిగింది. వారిని ఆ విధంగా కొట్టారు. ప్రెస్‌లో హెడ్‌లైన్స్‌లో వచ్చింది. నేను కూడా వెళ్లాలి అనుకున్నాను. దానికంటే ముందు ఏం జరిగిందో తెలుసుకోవాలని అడిషనల్ డి.జి. సీనియర్ ఆఫీసర్‌ను ఎంక్వయిరీకి పంపాము. సీనియర్ ఆఫీసర్ విచారణ చేశారు. టోటల్ అందరి స్టేట్‌మెంట్స్ రికార్డు చేసి రిపోర్టు ఇచ్చారు. దానిలో చాలా స్పష్టంగా మెన్షన్ చేశారు. పోలీసులు చాలా హై హ్యాండెడ్‌గా బిహేవ్ చేశారు, ఆ విధంగా చేసి ఉండాల్సినది కాదు. వాళ్ల ఇద్దరిది పొరపాటు ఉన్నది కాబట్టి వాళ్ల మీద చర్య తీసుకోవాలని రిపోర్టు ఇచ్చిన తర్వాత ఇమ్మీడియేట్‌గా చర్యలు తీసుకున్నాం. హాస్పిటల్‌కు వెళ్లి వాళ్లను చూసి రాగానే, వెంటనే సంబంధిత వ్యక్తులను సస్పెండ్ చేస్తూ, కేసులను బుక్ చేసి చర్య

తీసుకోవడం జరిగింది. ఆ సందర్భంలో నేను చెబుతున్నాను తప్ప వేరొకటి కాదు. ఆ విధంగా ఒవైసీగారు అన్నట్లు ఇది ఏదో మైనారిటీస్‌కు, నాన్ మైనారిటీస్‌కు సంబంధించినది కాదు. వాళ్ల విషయంలో వేరు. ఇక్కడ జరిగిందేమంటే, ఒక దగ్గర తీసుకెళ్లి కేసు బుక్ చేశారు. ఆ తర్వాత మరొక చోట కొట్టారు. మళ్లీ పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లి అక్కడ కొట్టారు. ఆ విధంగా డెలిబరేట్‌గా చేశారని రిపోర్టులో చెప్పారు కాబట్టి, దాన్ని బేస్ చేసుకుని వాళ్లను సస్పెండ్ చేసి చర్యలు తీసుకున్నామని తెలియజేసుకుంటున్నాను. గౌరవసభ్యులు కొన్ని సంఘటనల గురించి మెన్షన్ చేశారు. వీరికందరికీ కూడా మొదటి నుంచీ చెబుతూనే వున్నాను.

పబ్లిక్ ఫోరమ్స్‌లో కూడా చెప్పాను, ఇక్కడ కూడా చెబుతున్నాను. అదే విధంగా మా ఆఫీసర్స్ మీటింగులలో చెబుతున్నాను. మన వ్యవస్థలో చాలా మార్పులు తీసుక రావలసిన అవసరం ఉన్నది. నేను చాలా సందర్భాలలో ఈ విషయం చెప్పాను. పోలీసు వ్యవస్థ చరిత్రలోకి వెళితే స్వాతంత్ర్యానికి ముందు పోలీసు వ్యవస్థను బ్రిటిష్ పరిపాలకులు గాని, నిజాం పరిపాలనలో గాని ప్రజా ఉద్యమాలను అణచి వేయడానికి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవ్వరూ మాట్లాడకుండా ఒక విధమైన అణచివేతకు ఉపయోగపడే యంత్రాంగంగా ఆ రోజు వాళ్లను వాడుకున్నారు. తర్వాత స్వాతంత్ర్యం వచ్చింది, మనమందరమూ ప్రజాస్వామ్య వ్యవస్థలోకి వచ్చాం. ఆ వ్యవస్థలో అనేక మార్పులు తీసుక రావలసిన అవసరం ఉన్నది. దానికోసం ఈ రోజు దేశమంతటా అనేకమైన రిపోర్టులు వస్తున్నాయి. అనేక రకమైన పోలీసు కమిషన్స్ వేశారు. పద్మనాభయ్య కమిటి రిపోర్టును కూడా నేను ఈ మధ్య కాలంలో చూశాను. అదే విధంగా మన రాష్ట్రంలో కూడా కొన్ని రిపోర్టులు వచ్చాయి.

ఈ వ్యవస్థలో ఏ విధంగా మార్పు తీసుక రావాలి, సమాజానికి అనుగుణంగా ఏ విధంగా వీరి ప్రవర్తనలోనే గాకుండా, పద్ధతుల్లో, మనకున్న చట్టాలలో ఏ విధమైన మార్పులు తీసుకరావాలనే విషయంలో అనేక రికమెండేషన్స్ మనం చూస్తున్నాం. ఆ దిశలోనే కొంత ముందుకు తీసుకపోవడానికి నేను ప్రయత్నం చేస్తున్నాను. ఈ రోజు పోలీసు యంత్రాంగంలో చూసినట్లయితే డ్యూటీ టైమింగ్స్ అనేది ఉండదు. 24 గంటలలో ఏ సమయంలోనైనా వారిని మనం పిలుస్తూఉంటాం. ఒక డ్యూటీ అంటూలేదు, ఈ టైములో రావాలి, ఈ టైములో పోవాలి అనేది ఉండదు. ఒక్కొక్కసారి ఇంచుమించు 12 గంటలు వారు పనిచేస్తున్నారు.

అదే విధంగా వారికి సరైన వసతులుండవు. పోలీసుస్టేషన్స్ సరిగా ఉండవు. వారు పనిచేసే వాతావరణం సరిగా ఉండదు. సమాజంలో ఎప్పటికప్పుడు అనేక మార్పులు వస్తున్నాయి. ప్రతి సమస్య కూడా పోలీసుల ద్వారా పరిష్కారం కావాలనే ధోరణి ఇటు ప్రజానీకంలో పెరగడంతో, టూమచ్ డిపెండెన్స్ ఆన్‌ది ఆర్గనైజేషన్‌తో కూడా ఈ ప్రెజర్ బిల్డప్ అయిపోతూ ఉన్నది. దీనిని అర్థం చేసుకుని మార్పులు తీసుకరావాలనే ఉద్దేశ్యంతో ట్రెయినింగ్ సదుపాయాలు పెంచడం జరుగుతున్నది. ఈనాడు మనం ఒకసారి సర్వీసులో ఎంటర్ అయిన తర్వాత జూనియర్ స్థాయిలో శిక్షణకు పోవడానికి అవకాశమే లేదు.

20, 30 సంవత్సరాలైనా ఇన్ సర్వీసులో ట్రెయినింగ్‌కి వెళ్లడానికి అవకాశాలు లేవు. ఒకవైపు మనం సమాజంలో చాలా మార్పులు వస్తున్న విషయాన్ని మనం గమనించాలి. ఈనాడు ఎలక్ట్రానిక్

మీడియా, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీల మూలంగా అనేక సంఘటనల విషయాలు ఎప్పటికపుడు నిముషాల మీద తెలుసుకోవడానికి అవకాశం ఏర్పడుతోంది. అదే విధంగా ప్రపంచ పరిణామాలు కూడా తెలుసుకోవడానికి అవకాశాలు ఏర్పడుతున్నాయి. సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆర్గనైజేషన్స్‌లో, ప్రభుత్వ డిపార్టుమెంట్లలో కూడా అదే స్పీడుతో మార్పులు రాకపోతే వ్యత్యాసాలు వస్తాయి. పాత పద్ధతుల్లో వెళ్లినట్లయితే ఈ క్రైసిస్ వస్తుంది. దానికి తగ్గట్టుగా మార్పులు తీసుక రావడానికి మేము ప్రయత్నాలు మొదలు పెట్టాం.

అందుకే పోలీస్ మాన్యువల్‌లో మార్పులు తీసుకురావడం, ట్రెయినింగ్ ఏర్పాట్లు, మైత్రీ సంఘాల ఏర్పాటు, ప్రజలతో సన్నిహితంగా మెలగడానికి చేస్తున్న ప్రయత్నాలు గాని ఇవన్నీ ఈ యొక్క మార్పుల్లో అంతర్భాగమని తెలియజేస్తున్నాను. ఇన్ని సంవత్సరాలుగా వస్తున్న వ్యవస్థలో 24 గంటలలో మార్పులు తేవడమన్నది మనకు సాధ్యంకాదు, కొంత టైము పడుతుంది. ఆ విధమైన ప్రయత్నాలు మేము చేస్తున్నాం. పోలీసు వ్యవస్థలో ఇన్ డిసిప్లిన్ టోలరేట్ చేయడం లేదని మనవి చేస్తున్నాను. అందుకే విషయంలో నిర్ణయం తీసుకోవడానికి ఎప్పుడు సంకోచించలేదు. ఎవరైనా పొరపాటు చేస్తే, ఖచ్చితంగా వారి మీద చర్య తీసుకోవడానికి ఏనాడూ మేము వెనక్కుపోలేదని తెలియజేస్తున్నాను. అదే విధంగా పోలీసువాళ్లు డ్యూటీ మైండెడ్‌గా, వారికి అప్పజెప్పిన న్యాయబద్ధమైన పనులు చేయడంలో పొరపాట్లు వచ్చినా, ఆ పొరపాట్లు సరిదిద్దుకోవడానికి ప్రయత్నం చేయాలని తెలియజేస్తున్నాను.

ఆ విధంగా ఎవరైనా న్యాయబద్ధంగా ఉన్న దగ్గర కచ్చితంగా ప్రొటెక్ట్ చేసున్నాం తప్ప పొరపాట్లు చేసిన దగ్గర ఎవ్వరినీ వదలి పెట్టడం లేదు. We are not going to tolerate any indiscipline in the police organization. సమాజంలో ఈనాడు జాయింట్ ఫ్యామిలీ వ్యవస్థ పోయింది. గ్రామాలలో ఉన్న చిన్న చిన్న తగాదాలుంటే అక్కడే పరిష్కారం అయ్యేవి గతంలో. కాని ఈనాడు ఆ పరిస్థితి లేదు. మామూలుగా భార్యాభర్తల మధ్య వస్తున్న చిన్న చిన్న తగాదాలకు సంబంధించి కూడా పోలీసు స్టేషన్స్‌కు పరిగెడుతున్నారు. ఈనాడు పట్టణాలలో చిన్న చిన్న ఆస్తి తగాదాలు గాని ఇంకా ఏ తగాదాలు వచ్చినా పోలీసుస్టేషన్‌కు పరిగెడుతున్నారు. న్యాయ వ్యవస్థలో మనం మార్పులు తీసుకురావలసిన అవసరం ఉంది. ప్రభుత్వ శాఖల విషయంలో కూడా చాలా మార్పులు తీసుకురావాలి. డిపార్టుమెంట్లలో ఏ సిస్టంఫెయిల్ అయినా ఆ భారం ఆటోమేటిక్‌గా పోలీసులపైన పడుతోంది. ఈ మధ్య కాలంలో నేను ఒక ఆఫీసర్‌ను చూశాను. చాలా మంచి ఆఫీసర్. ఆయన రిటైర్ అయ్యే ముందు నాకు వచ్చి చెప్పారు, అయ్యా, ఈ హోం డిపార్టుమెంటు చాలా కాంప్లికేటెడ్ డిపార్టుమెంటు, ఎందుకు తీసుకున్నారన్నారు.

ఆ విధంగా అన్న మనిషే ఇటీవల ఆయన ఇంటిలో దొంగతనం జరిగితే నా దగ్గరకు వచ్చి కష్టపడి సంపాదించిన డబ్బు అంతాపోయింది, మీరేదైనా చేసి తిరిగి ఇప్పించండని అన్నారు. కేసు బుక్ చేశారా అంటే చేశామన్నారు. పోలీసు వాళ్లకు ఒక పద్ధతి ఉంటుంది. వాళ్ల పద్ధతిలో ఏదైనా చేస్తే తప్ప వాళ్లు ఇవ్వరు. వీళ్లు ఏదో బుక్ చేస్తే సరిపోదు అనే అభిప్రాయం వ్యక్తం చేశారు. మన దగ్గరకు వచ్చే సరికి మాత్రం అన్ని బ్రహ్మాండంగా మీరు ఏదైనా చేయండి. ఏ రూలు ప్రకారం

అయినా నాకు అనవసరం. నా పని మాత్రం చేసి పెట్టండి అనే సరికి వాళ్లు ఈ రూలు, ఆ రూలు అనకుండా కొంతమంది చెడ్డ పని చేయడంతో ఆర్గనైజేషన్‌కు ఈ విధంగా వస్తున్నది. సొసైటీ ఆల్ సో ఎక్స్‌పెక్టింగ్ టూ మచ్.

మనం కూడా చాలా వరకు డిపెండ్ అవుతున్నామో ఆ విధంగా అనేక రూల్స్, రెగ్యులేషన్స్ ప్రక్కకు పెట్టి ఏదో రకంగా ఈ సమస్య పరిష్కారం చేస్తే చాలనే విధంగా ప్రయత్నం చేయడం మూలంగా ఈ విధమైన క్రైసెస్ వస్తున్నాయి. చాలా మార్పులు మనం తీసుకురావాలి. ఆ విధంగా మార్పులు తీసుకు రావడనికి ప్రభుత్వంలో ప్రయత్నం చేస్తున్నాము. I can without hesitation quote the crime statstics published by the Bureau of Police Research Institute, New Delhi. దీనిలో కంప్లీట్‌గా అథెంటికేటెడ్‌గా ఆల్ ఇండియా లెవల్‌లో ఫిగర్స్ ఇస్తూ ఉంటారు. ఈనాడు మన రాష్ట్రం అన్ని రాష్ట్రాలలో కంపారిటీవ్‌గా క్రైమ్ రేటు చాలా వరకు తగ్గుతూ ఉన్నది. తగ్గింది. కావాలంటే నేను ఫిగర్స్ ఇస్తాను. కాకపోతే ఏడున్నర కోట్ల జనాభా ఉన్న ఈ రాష్ట్రంలో 90 వేల మంది పోలీసులు ఉన్న ఈ రాష్ట్రంలో ఇలాంటి ఒకటి, రెండు సంఘటనలు జరిగినంత మాత్రాన పూర్తి వ్యవస్థనే భ్రష్టు పట్టి పోయింది, వ్యవస్థనే పొరపాటు చేసిందని అనడం మంచి పద్ధతి కాదు.

ఈ ప్రభుత్వం ముఖ్యంగా బలహీనవర్గాలపైన ఎక్కడ ఎటువంటి సంఘటనలు జరిగినా దానిపైన కఠినంగా చర్య తీసుకొంటున్నది. ఆ విధంగా ఎక్కడా కూడా ఏ పొరబాటు జరిగినా ఎవ్వరిని స్పేర్ చేయము. అందుకే ఈ మధ్య కాలంలో వారే చూశారు. పున్నయ్యగారి కమిటీ వేసి ఏ విధంగా చేయాలి, ప్రివెంటివ్ మెథడ్స్ మనం ఏమి తీసుకోవాలి అనే విషయం ఆలోచిస్తున్నాము. ఎందుకంటే పలు సోషల్ ప్రాబ్లమ్స్ మన రాష్ట్రంలో ఉన్నాయి. ఇప్పటికీ మనందరం తలవంచుకునే కుల వ్యవస్థ, అంటరానితనం ఈ రాష్ట్రంలో ఉన్నదనే సంగతి మనం మర్చిపోవద్దని తెలియజేస్తున్నాను.

దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో ఈ పరిస్థితులు ఉన్నాయి. దీనికి ఎవరో ఒకరు, వారో, మేమో బాధ్యులం కాము. ఇవి తరతరాలుగా వస్తున్న సమస్యలు. ఈ సామాజిక సమస్యలు ఈ పోలీసుల తోటి కంట్రోలు చేయడమనేది గాకుండా మనం ఒక విధంగా ఈ సమాజాన్ని ప్రిపేర్ చేయాలనే ఉద్దేశ్యంతో పున్నయ్యగారి కమిటీ ఇచ్చిన రిపోర్ట్ అంతా కూడా ఇన్‌టోటల్ యాక్సెప్ట్ చేసి పోలీసులకు సంబంధించిన రెకమెండేషన్స్ అన్నిటి పైన మేమే ఆర్డర్స్ ఇష్యూ చేసి దానిపైన చర్య కూడా మొదలుపెట్టామని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఏ విధంగా మనం సరిచేసుకుంటూ పోవడానికి వీలవుతుందో, ఆ విధంగా ప్రయత్నం చేస్తున్నాము. రెడ్యానాయక్‌గారు మైసిగండి విషయం ప్రస్తావించారు. వారు మాట్లాడినప్పుడు, ఎందుకు నవ్వుతున్నారని నన్ను ప్రశ్నించారు.

ఆయనపడే అవస్థని చూసి నవ్వేను. హోంమంత్రిగారు రిజైన్ చేయాలని, బలహీన వర్గాలకు సంబంధించిన వ్యక్తి, అనుభవం ఉన్న వ్యక్తిచేత అనిపిస్తూ ఉంటే, అది చూసి బాధపడ్డాను. వారు పూర్తిగా చెప్పలేక పోతున్నారు. ఏదో ఒక రకంగా చెప్పవలసిందిగా ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. వారి అవస్థ చూసి నవ్వేను తప్ప మరొకటి కాదని తెలియజేస్తున్నాను. అదే విధంగా

జనార్థనరెడ్డిగారు రిజైన్ చేసినట్లుగా చెప్పారు. నేను సభలో లేని వ్యక్తిని గురించి మాట్లాడను. నేను ఎవరితోను కంపేర్ చేసుకోను. నేను నేనుగా ఉంటాను తప్ప ఎవరితోను కంపేరిజన్ చేసుకోను. శాసనసభ్యులు జైపాల్ మాట్లాడుతూ జరిగిన సంఘటనలకు సంబంధించి, తీసుకున్న చర్యలకు సంబంధించి చెప్పారు. రవీంద్రనాథరెడ్డిగారు మాట్లాడుతూ కొత్తూరు, కర్నూల్ యిన్సిడెంట్స్ గురించి మెన్షన్ చేశారు. అదేవిధంగా పోలీసుల ప్రవర్తన గురించి కొందరు మెన్షన్ చేశారు.

ఇంతకు ముందే చెప్పినట్లుగా ఆ ప్రయత్నంలోనే వున్నాము. ఆ విధంగా మంచి సూచనలు యిచ్చారు. తప్పకుండా కన్సిడర్ చేస్తామని మనవి చేస్తున్నాను. రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి, ఎట్లా రిక్రూట్ చేయాలో, ఎగ్జామ్స్ ఎలా కండక్ట్ చేయాలో చెప్పారు. కొందరు మైత్రీ సంఘాలను గురించి చెప్పారు. కొంచెం శాంతంగా ప్రజల ముందు నిలబడి, ప్రజలు ఏమి అడుగుతున్నారో ఎప్పటికప్పుడు తెలుసుకుంటే, ప్రభుత్వాలు సిస్టమెటిక్‌గా చేయనప్పుడు ప్రజలే కొంతవరకు కంట్రోల్ చేయడానికి వీలుంటుంది. ఆర్గనైజేషన్‌ను డెమోక్రాటిక్‌గా చేస్తే చెక్ ఉంటుందనే వుద్దేశంతో మైత్రీ సంఘాలను పెట్టాము.

అందువల్ల కొంత వరకు మంచి ఫలితాలు వస్తున్నాయి. అక్కడ కూడా పొరబాట్లు జరగవచ్చు. ఎట్లా చేయాలో, ఏ రకంగా సరిదిద్దాలో చెప్పాలే తప్ప ఈ సిస్టం సరిగా లేదనడం సరికాదు. ఈ సిస్టం బాగా నడుస్తోంది. మంచి రిపోర్ట్స్ వస్తున్నాయి. పొరబాట్లు జరుగుతే సరిదిద్దవలసిందే. ఓవైసిగారు కొన్ని అంశాలకు సంబంధించి ప్రస్తావించారు. వారు ప్రస్థావించిన కేసు అవుతున్నది. అదే విధంగా కొత్తూరులో సంబంధిత అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని చెప్పారు. ఇంతకు ముందు కూడా మూడు రోజులు వెయిట్ చేశాము.

సీనియర్ ఆఫీసర్స్‌ను పంపించి ఎంక్వయిరీ చేయించి, రిపోర్ట్ వచ్చిన తరువాత after satisfying his report only we suspended both of them, అంతే తప్ప త్వరపడి యాక్షన్ తీసుకోలేదు. ఎలాంటి రిలీజియస్ కన్సిడరేషన్స్ లేవు. ఈ ప్రభుత్వంలో అలాంటివి ఉండవు అని చాలా స్పష్టంగా చెప్పదలచుకున్నాను. రౌడీషీటర్స్ గురించి కొందరు చెప్పారు. సంవత్సరానికి ఒకసారి అప్‌గ్రేడ్ చేస్తున్నాము. ఆరు నెలలకు ఒకసారి చేయండని చెబుతున్నాము. ఓల్డ్ ఏజ్ వారిని, కేసులు లేని వారిని తీసివేసి, మిగతా వారికి సంబంధించి అప్‌గ్రేడ్ చేయడం జరుగుతోంది. అది మేము వెరిఫై చేస్తాము. నర్సింహయ్యగారు మాట్లాడుతూ చాలా సూచనలు చేశారు. పి. బ్రహ్మయ్య గారు పెద్దలు, ఫ్రీక్వెంట్‌గా నన్ను కలుస్తూ ఉంటారు. సంఘటనలను గురించి చెబుతూ ఉంటారు. వారు చెప్పిన ప్రతి కేసు నేను రిఫర్ చేస్తున్నాను. ఎంక్వయిరీ చేయిస్తున్నాను. వారు చెప్పిన వాటిలో యివి కూడా ఉన్నాయి. వారు రిఫర్ చేసిన కేసులను గురించి పర్టిక్యులర్స్ యివ్వడానికి సిద్ధంగా వున్నాను.

ఆ విధంగా సిబిసిఐడికి కూడా రిఫర్ చేశాము. అట్రాసిటీస్‌కు సంబంధించి స్పెషల్ ఆఫీసర్స్ మీద చర్య తీసుకోవడం జరుగుతుందని తమ ద్వారా తెలియ జేస్తున్నాను. శంకరరావు గారు నాలుగైదు సంఘటనలను గురించి చెప్పారు. నా దృష్టికి తీసుకురాగా రిఫర్ చేయడం జరిగింది. అవి కేసులు నడుస్తున్నాయి. ఈ ప్రభుత్వం ఎక్కడా ఎవరినీ స్పేర్ చేయడం జరగలేదు. ఈ

వ్యవస్థలో కొన్ని మార్పులు తీసుకు రావలసి ఉన్నది. కాలానుగుణంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆర్గనైజేషన్‌ను బిల్డప్ చేయాలి. అందుకు చాలా రకాలుగా సజెషన్స్ చేశారు. ఆ ప్రపోజల్స్‌లో కొన్ని మాముందు ఉన్నాయి. స్ట్రక్చర్‌ను రీ ఆర్గనైజ్ చేయాలని అనుకుంటున్నాము. ఆ విధంగా ఎవరు పొరబాటు చేసినా ఇమ్మీడియెట్‌గా వారిపైన చర్య తీసుకోవడం జరుగుతుంది. ఎంత పెద్దవారయినా సరే, చర్య తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ శాసనసభకు హామీ యిస్తున్నాను. మీ అందరికీ, ఎట్టి పరిస్థితులలోను, ఎలాంటి సంఘటన జరిగినా ఈ ప్రభుత్వం ఉపేక్షించదని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

అధ్యక్షా, గౌరవ శాసనసభ్యురాలు కుతూహలమ్మగారు మాట్లాడుతూ మహిళలపై ఏ విధమైన అత్యాచారాలు జరుగుతున్నాయి, వాటిని తగ్గించడానికి ఏప్రయత్నం చేస్తున్నారు అని అడిగారు. మాన్యుయల్ గురించి మెన్షన్ చేశారు. పోలీసు మాన్యుయల్‌లో మహిళలకు సంబంధించిన చాప్టర్లు లేవని చెప్పారు. వారు బహుశా టోటల్‌గా చూచి ఉండకపోవచ్చు. అందులో ప్రతి ఇన్సిడెంట్ గురించి, ప్రతి వ్యవహారం గురించి చాలా డీటెయిల్డ్‌గా ఉంది. మాన్యుయల్‌లో ఉండకపోవడం అనే ప్రసక్తి లేదు. వారు చాలా సంవత్సరాలు అధికారంలో ఉన్నా దానిని కనీసం మార్చాలనే ఆలోచన కూడా చేయలేదు. మేము ఇప్పుడు దానిని టోటల్‌గా అప్‌డేట్ చేశాము. కావలసిన కౌన్సిలింగ్ సెంటర్లను ప్రతి రెవిన్యూ డివిజన్‌కు ఏర్పాటు చేయాలని అనుకున్నాము. మహిళా పోలీసు స్టేషన్లు, మహిళా పోలీసుల సంఖ్యను పెంచి మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఏ విధంగా తగ్గించాలో కావలసిన యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుని ముందుకు పోతున్నాము. టైంలేదు కనుక. I am not going into the details గౌరవ సభ్యులు జైపాల్ యాదవ్ గారు మాట్లాడుతూ, మైసిగండి మిగతా కేసుల గురించి ఎంక్వయిరీ చేశారా అని అడిగారు. కేసులు పెట్టాము. నడుస్తున్నాయి. కేసెస్ తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. శ్రీనివాస్‌గారు మాట్లాడుతూ నారాయణపూర్ ఎస్ ఎం విషయం ప్రస్తావించారు.

**మహిళా పోలీసుల సంఖ్యను పెంచి మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఏ విధంగా తగ్గించాలో కావలసిన యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుని ముందుకు పోతున్నాము.**

అంతకు ముందు మాట్లాడి నోముల నర్సింహయ్యగారు అడిగారు. నారాయణపూర్ విషయం గురించి రిపోర్టు వచ్చిన తరువాత శాసనసభ్యులతో ఒక మీటింగ్ పెట్టి డి.ఎన్.ఎ. రిపోర్టు నెగెటివ్‌గా వచ్చింది, రిపోర్టు చూడమని చెప్పడం జరిగింది. అప్పుడు కూడా అనుకున్నాము. ప్రభుత్వం ఏమి చేసిందో అది చెప్పడానికి సిద్ధంగా వున్నాము. వాస్తవం వస్తుంది అంటే ఏమి చేయడానికైనా సిద్ధంగా వున్నాము. న్యాయ విచారణకు ఆర్డర్ చేస్తున్నాను అని నేను చెప్పినట్లు నాకు జ్ఞాపకంలేదు. శాసనసభ్యులు ఎప్పుడు కోరినా నేను సిద్ధంగా వున్నాను. దీంట్లో ఎవరిని వెనకేసుకుని రావలసిన అవసరంలేదు. ఈనాడు ఏమి అడిగినా మేము ఇవ్వడానికి సిద్ధంగా వున్నాము. కావలసిన ఆఫీసర్స్ అందరిని అడిగి ఆ విధంగా తీసుకున్న దానిపై ఇంకా అసత్యం ఉంది, ఇంకా కొన్ని విషయాలు బయటకు రావాలన్నప్పుడు మేము సిద్ధంగా ఉన్నాము. ఏ మాత్రం

వెనక్కుపోయే ప్రసక్తి లేదని మీ ద్వారా తెలియజేస్తున్నాను. అదే విధంగా మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ ఏ రకమైన కేసులు పెట్టారని, ఏ సెక్షన్స్ క్రింద పెట్టారని అడిగారు. ఐ.పి.సి. సెక్షన్ 302, 323, 334 క్రింద, సెక్షన్3,5 ఎస్.సి., ఎస్.టి.యాక్ట్ క్రింద కేసులు పెట్టడం జరిగింది. ఎక్కడా కూడా ఎటువంటి లాప్సెస్ లేకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకుంటున్నాము. ఐ.జి., సి.ఐ.డి.ని పంపించాము. కేసులో ఎక్కడా పొరపాటు జరగకుండా, ఛార్జ్‌షీట్ వేయడంలో పొరపాటు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పడం జరిగింది. సీనియర్ ఆఫీసర్స్ సూపర్‌విజన్‌లో వారు వర్క్ చేస్తున్నారు. బాబూరావుగారు కొన్ని విషయాలను మెన్షన్ చేసారు. పొలిటికల్‌గా కొన్ని విషయాలను.

**(అంతరాయం)**

గవర్నమెంట్ ఈ మధ్యకాలంలో మోడర్‌నైజేషన్ కార్యక్రమం క్రింద చాలా డబ్బులను ఇస్తోంది. ఆ మోడర్‌నైజేషన్ కార్యక్రమం క్రింద పోలీసుస్టేషన్లు, గెస్ట్‌హౌజ్‌లు మొదలైన వాటి నిర్మాణాన్ని తీసుకోవడం జరుగుతోంది. గెస్ట్ హౌజెస్ నిర్మాణాలు వంటివి ఎవరి ఇష్టానుసారంగా వారు చేయకుండా ఆర్డర్స్ ఇస్తాము. ఆ విధంగా we will stop that one. లోకల్ డొనేషన్ క్రింద ఆ రకంగా చేస్తున్నారని అంటున్నారు. ఆ విధమైన కన్‌ఫ్యూజన్ లేకుండా ఉండేలా ఆర్డర్స్ ఇస్తాము.

నేను తప్పకుండా చేస్తాను. తప్పకుండా వారి అడ్వైజ్ తీసుకుంటాము, తప్పకుండా బాధ్యులైన వారిపై చర్య తీసుకుంటాము. నోముల నర్సింహయ్యగారు మాట్లాడుతూ డి.ఎస్.పి.ల గురించి చెప్పారు. మనకు డి.ఎస్.పి.లు ఉన్నారు, వారు ఎస్.సి, ఎస్.టి. యాక్ట్‌ను ఇంప్లిమెంట్ చేస్తున్నారు. ఒక కమిటీ రాష్ట్రస్థాయిలో సి.ఎం.గారి ఛైర్మన్‌షిప్‌లో మీట్ అయి, కొన్ని డెసిషన్స్‌ను తీసుకోవడం జరుగుతోంది. అది ఫ్రీక్వెంట్‌గా మీట్ అవవలసిన అవసరం ఉందని మేము రియలైజ్ అయ్యాము. ఇంతకు ముందర నేను ఆ మీటింగ్స్‌ను నిర్వహించే వాడిని. కాని సి.ఎం. గారి స్థాయిలో జరగాలని అనుకున్నాము, మొన్న ఒక మీటింగ్ కూడా జరిగింది.

అధ్యక్షా, రాజశేఖరరెడ్డిగారు కొన్ని విషయాలపైన చాలా స్పష్టంగా చెప్పారు. ముఖ్యంగా సంజయ్‌జైన్‌గారి గురించి, నిజామాబాదులో, కర్నూలులో జరిగిన ఇన్సిడెంట్స్ గురించి, నాయర్‌గారి గురించి కొన్ని విషయాలను ప్రస్తావనకు తీసుకొచ్చారు. ఒ.ఎస్.డి. గారు అక్కడ జరుగుతున్న ఎక్స్‌ట్రీమిస్ట్ యాక్టివిటీస్‌పై ఇన్‌వెస్టిగేషన్‌లో కొంత మందిని తీసుకువెళ్లి అక్కడ స్టేట్‌మెంట్ తీసుకోవడం జరుగుతోందని చెప్పారు. దానికి సంబంధించిన రిపోర్టర్లు, వారి జర్నలిస్టుల అసోసియేషన్ వారు నా దగ్గరకు వచ్చారు. నేను ఇమ్మీడియట్‌గా ఎస్.పి.గారితో మాట్లాడాను.

You personally enquire about it. ఎక్కడా పొరపాటు జరగడానికి వీలులేదని చెప్పాను. కోర్టుకు కూడా ప్రొడ్యూస్ చేసారు. ఎంక్వైరీస్ అంటే, రకరకాలైన ఎంక్వైరీస్ వస్తున్నాయి. వారు ఇచ్చిన ఇన్‌ఫర్మేషన్ ప్రకారం చాలా లింక్స్ ఉన్నాయి, కాన్‌ఫిస్కేట్ చేయడంవంటివి అన్నీ కూడా వారికి చెప్పాను. ఆ విధంగా ఎక్స్‌ట్రీమిస్ట్స్ యాక్టివిటీస్‌లో ఇన్‌వాల్వ్ అయి ఉన్నారు అనే ఉద్దేశ్యంతో కేసులో ముందుకు వెళుతున్నారు కాని, ఎవర్ని పడితే వారిని తీసుకు వెళుతున్నారని చెప్పడం కరెక్ట్ కాదు.

కావాలంటే, they can also enquire into it. మీకు కావాలంటే I am telling you because you are a responsible opposition leader. మీకు కావాలంటే, ఆ ఇన్‌ఫర్మేషన్ ఇవ్వడానికి అభ్యంతరం లేదు. ఆ విధంగా కాన్ఫిడెన్షియల్‌గా చాలా విషయాలలో అక్కడ ఎంక్వైరీ జరుగుతోంది. కాబట్టి ఆవిధంగా అక్కడ జరుగుతున్న ఇన్వెస్టిగేషన్ తప్ప ఎవర్ని పడితే వారిని తీసుకువెళ్లడంలేదని వారు నాకు చెప్పడం జరిగింది. సరే, నాయర్‌గారి గురించి చెప్పారు, వారు హౌజ్‌లో లేని వ్యక్తి కాబట్టి, వారిని గురించి మాట్లాడడం న్యాయంకాదు. I cannot defend him. వారు ఎంత గొప్పవారో, ఆయన క్యారెక్టర్ ఏ విధంగా ఉందో, I do not want to go into those details.

ఒక అపోజిషన్ లీడర్‌గా ఉండి ఏ విధంగా అతనిని ఎగ్జాంపుల్‌గా తీసుకుని కోట్ చేసే దారుణమైన పరిస్థితి ఉంది అంటే, I leave it to you. అది వారి విజ్ఞతకే వదిలి పెడుతున్నాను కాని నేను ఆ వివరాలలోకి పోవడం లేదు. 'పోలీసులు నిస్సహాయంగా ఉన్నారు, సమాజమే ఎక్కడికక్కడ మార్పులు చేసుకోవాలి, సమాజంలో అటువంటి పరిస్థితి రావాలి తప్ప నేనేమీ చేయలేనని అన్నట్లుగా చెబుతున్నారు. అధ్యక్షా, ఇది ఒక శాసనసభ. ఇది ఒక హయ్యెస్ట్ బాడీ. మనమందరమూ శాసనకర్తలము. ఈ రాష్ట్రంలో ఒక దశ, దిశ నిర్ధారణ చేసే అవకాశం ప్రజలు మాకు ఇచ్చారు. నేను ఒక వ్యవస్థలో వస్తున్న సమస్యలను మీ ముందర పెట్టాను. మీరు ఇచ్చిన 304 నోటీసు చూస్తే, ఒక జనరల్ నోటీసుగా, అట్రాసిటీస్ జరుగుతున్నాయి, పోలీసులు ఎక్సెస్ యాక్షన్ చేస్తున్నారు అని చెప్పారు. ఈ విధంగా నోటీసు ఇచ్చినపుడు, మనం ఒక డిబేట్‌లోకి పోతున్నాము.

నేను ఒక సిస్టమ్‌లో ఉండే సమస్యలను గురించి చెప్పాను. దానిని ఏ విధంగా సరిచేయాలో చెప్పాను. ఆ విధంగా ముందుకు వెళుతున్నాము అనే విషయాలను కూడా మీ ముందర పెట్టానే తప్ప మరొకటి కాదు. మనకు ఉన్న సామాజిక పరిస్థితులలో, ఉన్న సిస్టమ్‌లో ఉండే ప్రాబ్లమ్స్‌ను విశ్లేషించి, ఇటువంటి సంఘటన జరుగుతోంది, దానిపై ఏమి చర్య తీసుకుంటున్నారు అనేటటువంటివి మన ముందర ఉన్నాయి. భవిష్యత్తులో ఇంకా ఎక్కువ మార్పులు చేసుకోడానికి, ఇంకా లోతుపాతులను చూసి ఆలోచన చేసుకోడానికి ఇక్కడ చర్చ జరిగి, తద్వారా సత్ఫలితాలు వచ్చి, ఆ ఫలితాలను ప్రజల వద్దకు తీసుకువెళితేబాగుంటుందనే ఉద్దేశ్యంతో చెప్పాను తప్ప, మేము నిస్సహాయంగా వున్నామని కాదు, మేము నిస్సహాయులమూ కాదు. We know how to control. We know how to guard. We know how to control crime. We know how to control our own officers and our system. We know that. We are doing it and we will do it.

మీరు ఏదో అడిగినంత మాత్రాన పారిపోతారని అనుకోవడం తప్పు. ముఠా నాయకత్వాన్ని ఏ విధంగా కంట్రోల్ చేస్తున్నామో go and enquire in Rayalaseema. రాయలసీమలో గతంలో ఏ విధంగా జరిగింది, ఇప్పుడు ఏ విధంగా కంట్రోల్ చేస్తున్నామో You go and enquire the commonman. అత్యాచారాలు కాని, అన్యాయాలు కాని, రౌడీయిజమ్ కాని, వీటన్నటినీ ఏ విధంగా కంట్రోల్ చేస్తున్నామో you go and enquire. అని తెలియజేస్తున్నాను. సామాన్య ప్రజానీకానికి అన్నీ తెలుసు, మీరు ఏదో రాజకీయానికి మాట్లాడి, మీ మీద ఎన్నో రకాలైన సమస్యలు వస్తుంటే హోమ్ మినిస్టర్‌ను టార్గెట్‌గా చేసి రెండు మాటలు మాట్లాడి బెదరగొట్టేస్తే

అదిరిపోతారని అనుకోవడం చాలా పొరపాటు. ఎంతవరకు పీపుల్ కాన్ఫిడెన్స్ మాపై ఉంటుందో మేము ఇక్కడ ఉంటాము. అంతవరకూ మేము ఖచ్చితమైన, న్యాయబద్ధమైన, నీతివంతమైన పరిపాలన చేస్తాము, ఖచ్చితంగా మీకు చూపిస్తాము కాని ఈ విధమైన సంఘటనలను ఒదిలి పెట్టే పరిస్థితిలేదు. We will try. కాకపోతే సమాజంలో సమస్యలు ఉన్నాయి, అనేక ఇబ్బందులు ఉన్నాయి. వాటిని ఏవిధంగా సరి చేసుకోవాలి అనేదాని గురించి ఆలోచనలను మీ అందరితో షేర్ చేసుకోవాలని చెప్పానే తప్ప, లేకపోతే వీటినుంచి తప్పించుకోడానికీ కాదు, మేము హెల్ప్‌లెస్‌గా వున్నామని అనుకోవడం పొరపాటే. We will produce the results. We are already producing the results అని మీకు అందరికీ తెలియజేసుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

I have already told whatever I wanted to tell. నేను చెప్పదలచుకున్న విషయం చాలా స్పష్టంగా చెప్పాను. ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించవలసిన బాధ్యత మాది. ఆ విధంగానే చేస్తాము. వారేదో బెదిరించి, శాసనసభలో ఏదో ఒకటి బెదిరిస్తే, మళ్లీ మాట్లాడకుండా ఉండాలనేది రాంగ్. We are not going to yield for anything. మాకు అధికారం ప్రజలు ఇచ్చారు. ఖచ్చితంగా ప్రజలకు సేవచేసే విధంగా పరిపాలన చేస్తాము.

**25 ఫిబ్రవరి, 2003**

## అంశం: ఐ.ఎస్.ఐ క్రియాశీలక మద్దతుతో రాష్ట్రంలో అమాయక ప్రజలను హత్య చేయడంలో డి.జె.ఎస్ మరియు ఎస్.ఐ.ఎం.ఐల చట్ట విరుద్ధ కార్యకలాపాల గురించి హోంమంత్రి (టి. దేవేందర్‌గౌడ్) సమాదానం

బీజేపీ వారు 304 ఇచ్చారు. ఈరువాత ఎం.ఐ.ఎం. వారు ఇచ్చారు. రెండు అడ్మిట్ అయిన తరువాత మాకు వచ్చింది. కనుక సిమిలర్ సబ్జెక్టు... మా వద్ద సిమిలర్‌గా జవాబు ఉంది. అందుకే చెప్పాను. ఇద్దరికీ ఇంచు మించు సమాధానం అదే విధంగా ఉంటుంది కనుక నేను తమరిని రిక్వెస్ట్ చేశాను. మీరు దయతో అంగీకరించారు. ఇద్దరినీ మాట్లాడ మనండి. జవాబు చెప్పండి అన్నారు. స్టేట్‌మెంట్‌లో కొంతదాని ప్రకారం తయారు చేశాము. స్టేట్‌మెంట్ ఆవిధంగా ఇచ్చామని తెలియ చేస్తున్నాను. కనుక మీరు వారికి అవకాశం ఇవ్వండి. అందరికీ ఇవ్వండి. నేను గౌరవసభ్యులు రెయిజ్‌చేసే వాటన్నిటికీ సమాధానం చెబుతాను.

సర్, ఈ రోజు ఇచ్చిన 304 దీంట్లో లేవనెత్తిన అంశాలు చాలా ముఖ్యమైనవి. ఈ మధ్యకాలంలో జరిగిన రెండు సంఘటనలు కూడా చాలా ఆందోళన కలుగుజేస్తున్న విషయం. మొత్తం మీద ఇది ఏదో ఒక వర్గానికి సంబంధించిన ప్రజలకు చెందింది కాదు. ఇది దేశంలో కొంతమంది తప్పుదారి పట్టిన వ్యక్తులు వారేమి చేస్తున్నారో వారికే తెలియని వ్యక్తులు ఈ కార్యక్రమాల్లో ప్రధాన భూమిక వహిస్తునారు. ఈ 5 మంది సభ్యులను పట్టుకున్నప్పుడు, ఆ రిపోర్టులు చూచినపుడు నాకు కూడా చాలా ఆందోళన కలిగింది. 10 మంది అమాయకులను

చంపివేశారు. 12 రాబరీలు చేశారు. చనిపోయిన 10మంది ఎంత అమాయకులు అంటే ఇటువంటి కేసులతో ఏ మాత్రం సంబంధం లేదు. ఒక ప్రాంతానికి చెందిన వారు కాదు. అమాయకులైన 10మంది సామాన్యపౌరుల మర్డర్ కేసులు బయటకు వచ్చాయి. చంపిన విధానం నిజంగా ఆందోళన కలగజేస్తున్నది. అయితే ఆ 5 మందిని పట్టుకున్నారు. రంగారెడ్డిజిల్లా పోలీసు జూరిస్ డిక్షన్‌లోని అవుట్ స్కర్ట్స్‌లో చాలావరకు అదే ప్రాంతాలలో ఈ కేసులు జరిగాయి.

మహమ్మద్ జాఫర్‌ఖాన్, వయసు 25సం. లు ఇంటి యజమాని, అక్బర్ అలియాస్ లడ్డూ, ముఖ్తార్, ఖలీల్ వీరికి ఇంకొక లీడర్ ఇంతియాజ్ ఈ యువకులంతా కలిసి ఆ పదిమంది వ్యక్తులను చంపడం జరిగిందని తెలియ జేసుకుంటున్నాను. చనిపోయిన వారు అమాయకులు, ముందు చెప్పినట్లుగా ఎటువంటి బ్యాక్ గ్రౌండ్‌లేదు. ఒకరయితే ఇంజనీరు. మిగిలిన వారు సామాన్యపౌరులు. వీళ్లు బస్ స్టాండ్ దగ్గరకు టాక్సీ కిరాయి మాదిరిగా వెళ్లి వారిని ఎక్కించుకుని నిర్జన ప్రదేశాలకు తీసుకుని వెళ్లి సొమ్ములు ఉంటే తీసుకుని గొంతుకోసి చంపివేయడం, ఇది వీరు చేస్తున్న కార్యక్రమం. ఆ విధంగాపది మందిని చంపివేశారు. దీంట్లో ఎలాంటి ఎవిడెన్స్ లేదని సభ్యులు మాట్లాడుతున్నారు. మీరు చెప్పింది అంతా కూడా విన్నాను. అందుకే తెప్పిస్తాను. స్ట్రెయిట్ అవే నా దగ్గర లేవు.

**ఆ గ్యాంగ్ వారు మర్డర్స్, దోపిడీలు వంటివి చేసారు. మేము దీనిపై ఒక స్పెషల్ కోర్ట్‌ను కాన్‌స్టిట్యూట్ చేస్తున్నాము. ఆ గ్యాంగ్ యాక్టివిటీస్‌కు సంబంధించి మా దగ్గర ఖచ్చితమైన సాక్ష్యాధారాలుఉన్నాయి.**

ఇందులో అనిల్‌ప్రసాద్ అనే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఒకరు ఎస్కేప్ అయ్యారు. ఆయనను కొట్టి, చనిపోయాడనుకొని రామోజీఫిల్మ్ స్టూడియో ముందు పడేస్తే, అదే సమయంలో అటువైపు ఒక లారీవస్తోంటే వాళ్లు వెళ్లిపోయారు. అటువైపు వెళ్లేవాళ్లు ఎవరో చూసిచెప్పారు. అక్కడ నుంచి ఇదంతా వెలుగులోకి వచ్చింది. ఆ కారు నెంబరు ఆధారంగా, దాని ఓనర్ ఎవరు, వారి మూవ్‌మెంట్స్ ఎట్లా వున్నాయనేవి ఇన్‌వెస్టిగేట్ చేసిన తరువాత, లింకప్స్ దొరికాయి. ప్రేమ్‌నాథ్ కుమార్ అనే ఇంకొక వ్యక్తి కూడా వీరి కోరలలోంచి బయట పడ్డ వారిలో ఒకరు. అలాగే డి. రాజు, శ్రీనివాస్ అనే వ్యక్తులు కూడా తప్పించుకున్నారు. వారు ఇచ్చిన సమాచారంతో అదే గ్యాంగ్ చేసిన అనేక నేరాలన్నిటినీ ఒక దానితో మరొకటి లింకప్ చేసుకుని నేరస్థులను అరెస్ట్‌చేయడం జరిగింది, వారిని జుడిషియల్ రిమాండ్‌కు పంపడం జరిగింది.

ఆ గ్యాంగ్ వారు మర్డర్స్, దోపిడీలు వంటివి చేసారు. మేము దీనిపై ఒక స్పెషల్ కోర్ట్‌ను కాన్‌స్టిట్యూట్ చేస్తున్నాము. ఆ గ్యాంగ్ యాక్టివిటీస్‌కు సంబంధించి మా దగ్గర ఖచ్చితమైన సాక్ష్యాధారాలుఉన్నాయి, వారిని తప్పకుండా, తగిన విధంగా శిక్షించడం జరుగుతుందని మీ ద్వారా సభకు హామీ ఇస్తున్నాను. ఆ విధంగా ఎంతో దుర్మార్గమైన ప్రవర్తనతో అమాయక ప్రజలను ఊచకోత కోసారు. వారు ఏ మతస్తులు, ఎవరు అనేది కాదు. వారి చర్యలు అత్యంత అమానుషమైనవి, రాక్షసత్వంతో కూడినవి. It is sheer madness. ఈ రకమైన మ్యాడ్‌నెస్‌ను ఎవరు సపోర్ట్ చేసినా అది క్షమించరాని నేరమవుతుంది. కనుక, the police will prove it. Police will

definitely prove as to who was behind it and what kind of links these people are having ? ఆ విధంగా ఒకమానవత్వం లేకుండా రాక్షసుల్లాగ ప్రవర్తించి, అమాయక జనాన్ని చంపేసిన ఈ గ్యాంగ్‌ను పోలీసులు పట్టుకోవడం, ఎవిడెన్సెస్ అన్నీ గాదర్ చేయడం జరుగుతోంది. ఈ సమాచారం అంతా సేకరించడం జరుగుతోంది. ఆ విధంగా స్పెషల్ కోర్ట్సును కాన్‌స్టిట్యూట్ చేస్తాము, అది ఓపెన్ కోర్ట్, ట్రయల్ జరిగినపుడు మీరే చూస్తారు. వారు ఎన్ని కేసెస్‌లో ఇన్‌వాల్వ్ అయి వున్నారో బయటకు తీయడం జరుగుతుంది. అదే విధంగా రెండో విషయం, డి.జె.ఎస్. సంస్థ గురించి బి. జె. పి. సభ్యులు రెయిజ్ చేసారు. వారు కొన్ని యాక్టివిటీస్ చేస్తున్నారు. హైదరాబాదు సిటీ లోపల వారి యాక్టివిటీస్ ఉన్నాయి. అదే విధంగా షేక్ మహమూద్ ఆలీ అనే ఆయన ఆ సంస్థను 1983 లో ఫార్మ్ చేసారు. అతను ఒక రిటైర్డ్ వ్యక్తి, సైఫాబాద్‌లో ఉంటారు.

మెదక్, నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాలలో వీరి కార్యక్రమాలుఉన్నాయి. ఆ సంస్థ యొక్క కార్యకలాపాల మీద ప్రభుత్వం సాక్ష్యాధారాలను సేకరిస్తోంది. తప్పకుండా తగిన చర్యలను తగిన సమయంలో తీసుకుంటాము. 52 అదే విధంగా 'సిమి' గురించి అడిగారు. SIMI was banned by Government of India. It is a radical fundamentalist organization. ఏప్రిల్ 25, 1977లో దానిని స్థాపించడం జరిగింది. వారి ఐడియాలజీని వారు స్ప్రెడ్ అవుట్ చేస్తూఉంటే, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సెప్టెంబర్, 2001లో ఈ ఆర్గనైజేషన్‌ను బ్యాన్ చేయడం జరిగింది. అదే విధంగా సాయిబాబా టెంపుల్ దగ్గర జరిగిన బ్లాస్ట్ గురించి ఒవైసీగారు రెయిజ్ చేసారు. 21-11-2002 నాడు సాయిబాబా టెంపుల్ దగ్గర ఒక స్కూటర్‌లో 6 బాంబులను పెట్టారు.

అదృష్టవశాత్తు ఆ రోజు అందులో ఒకటే బాంబు పేలింది, ఇద్దరు చనిపోయారు, 19 మంది గాయపడ్డారు. ఆ టెంపుల్ ఎంత ప్రశాంత మైనదో అందరికీ తెలుసు, మన మెంబర్స్ చూసే ఉంటారు. అక్కడ చాలా ధార్మికమైన కార్యక్రమాలు చేస్తూఉంటారు. 6 బాంబులలో ఒకటే పేలింది. దురదృష్టవశాత్తు అన్నీ పేలి ఉంటే, కనీసం100 మంది చనిపోయి ఉండేవారు, అంత పెద్ద సాయిబాబా గుడి ఇంచు మించు కూలిపోయే పరిస్థితి వచ్చి ఉండేది. ఆ రోజు ఒక మధ్యతరగతి కుటుంబీకుడు తన లారీకి పూజ చేయించుకుందామని లారీని తీసుకొచ్చి అక్కడ పెట్టారు. అయితే ప్రతిరోజూ పూజ చేసిన తరువాత దేవుడిని ఊరేగింపుగా తీసుకెళతారు, ఆ ఊరేగింపులో అక్కడ ఉన్న భక్తులందరూ పాల్గొంటారు. ఊరేగింపు అయిన తరువాత అక్కడ నుంచి తిరిగి గుడికి తీసుకు వస్తారు.

సరిగ్గా అదే సమయంలో టైమర్‌ను కలిపారు. అప్పుడే ఆయన కాస్త హడావిడి చేసి, లారీని ముందుకు తీసుకొచ్చి పెట్టాడు. ఆ బ్లాస్టింగ్ సమయంలో, ఆ లారీ ఒక కవచం లాగ ఉపయోగపడింది. ఆ లారీని ముందుకు తీసుకురావడం ఆలస్యమైనా, ఆ టైమర్‌ను ముందే కలిపినా, కొన్ని వందల మంది చనిపోయేవారు. ఆ విధంగా ఒక పెద్ద ప్రమాదం తప్పి పోయింది. అక్కడ వారు పెట్టిన రకరకాలైన ఇన్‌స్ట్రుమెంట్స్ దొరికాయి. ఆ చనిపోయిన వారిని ఏదో ఒక రకంగా చంపాలంటే, దుండగులు వారిని వాళ్ల ఇంటి దగ్గరే చంపవచ్చు. కాని వారు దేవాలయాన్ని ఎంచుకోడానికి కారణమేమిటంటే, మత పరమైన అల్లర్లు జరగాలి, ఈ రాష్ట్రంలో పెద్ద గొడవలు జరగాలి, ఆ విధంగా రాష్ట్రమంతటా అల్లకల్లోలం జరగాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రయత్నం చేసారు.

అది తెలియగానే ఇమ్మీడియట్‌గా రెడ్ అలర్ట్ ప్రకటించడం జరిగింది. ప్రకటించిన తరువాత ఇద్దరిని పట్టుకోవడం కూడా జరిగింది, వారిని ఇంటరాగేట్ చేయడం కూడా జరిగింది. హజీజ్ అనే వ్యక్తిసౌదీ అరేబియాకు 2001లో వెళ్లి, అక్కడ నుంచి పాకిస్థాన్‌కు వెళ్లారు. పాకిస్థాన్ నుంచి లష్కర్–ఇ–తోయిబా కార్యక్రమాలలో పాలు పంచుకున్న తరువాత ఇండియా బోర్డర్‌లోకి... he had entered along with 9 members. ఆ తరువాత అతని దగ్గర దొరికిన పాస్ పోర్ట్‌లోచూస్తే, సౌదీకి వెళ్లి నట్లుగా ఉందికాని, ఇండియా లోకి ఎంటరైనట్లు ఎంట్రీలేదు. Then how did he enter this country ? అతను ఎక్కడెక్కడకి వెళ్లాడో అతని తల్లి తండ్రులకు కూడా తెలియదు. వారి తల్లితండ్రులు అతను ఇక్కడున్న సంగతి తెలియనే తెలియదని స్పష్టంగా స్టేట్‌మెంటలో ఒప్పుకున్నారు.

సరే, అతని దగ్గర టైమర్ సెట్స్, బాంబ్‌సెట్స్ దొరికాయి. ఇతను ఎక్కడెక్కడకో వెళ్లాడు, రకరకాలైన కార్యక్రమాలలో పాల్గొన్నాడు, అనేకరకాలైన దుష్ట కార్యకలాపాలకు ఇన్‌ఛార్జ్‌గా వున్నాడు. మొత్తం సౌదీ అంతా తిరిగి, ఒకబేస్ ఏర్పాటుచేసుకోవాలనే ఉద్దేశ్యంతో శ్రీలంకను కాంటాక్ట్‌లో పెట్టుకున్నాడు. ముంబయ్ వెళ్లాడు. చెన్నైలో అంబేద్కర్ స్టాట్యూస్‌ను పగలకొట్టాలని ఒక గ్యాంగ్‌ను తయారు చేసి విద్వేషాలు రెచ్చ గొట్టాలని వారు ప్రయత్నం చేసారు. అదే విధంగా ఇంకొకతను వున్నాడు.

Abdul Bari. He is incharge of All India Lashkar-e-Toiba, excepting Kashmir. Entire India లో ఇన్‌ఛార్జ్ అధ్యక్షుడు. He is regularly in contact with him. వారికి వచ్చిన సెల్‌ఫోన్స్ వివరాలు పరిశీలిస్తే, ఏ విధంగా కాంటాక్ట్ చేశారు, ఎవరెవరితో మాట్లాడారు, ఏ విధంగా మాట్లాడుతున్నారు వీటికి సంబంధించిన రికార్డులు ఉన్నాయి. తమిళనాడులో ఐ.జి. ఇంటెలిజన్స్ చెప్పినంత మాత్రాన పట్టుకొన్నారని చెపుతున్నారు. వీరు ఇచ్చిన ఇన్ఫర్మేషన్‌తో తమిళనాడు, ముంబాయిల్లోని మనుషుల్ని పట్టుకొన్నాము. అక్కడ ఏ విధంగా కాంటాక్ట్ చేశారు, ఏ విధంగా దేశంలో విద్రోహ కార్యక్రమాలు చేసి, ఎతవరెవర్ని చంపాలని అనుకొన్నారు అవన్నీ బయటకు వచ్చాయి. ఈ విధమైన కార్యక్రమాలు చేస్తున్న వ్యక్తులు.. అజావ్ సౌదీ అరేబియాకి వెళ్లిన తరువాత మళ్లీ ఇతని కాంటాక్ట్‌లోకి వచ్చారు. సౌదీ నుండి ఏ విధమైన సమాచారాన్ని ఇచ్చారు, ఏ విధంగా కనుగొని, వీరిద్దరు కలిసి ఈ విధమైన కార్యక్రమాలు చేయమని స్పష్టమైన ఆదేశాలు తీసుకొంటూ, రెచ్చగొట్టే విధంగా ఈ మత కల్లోలాలు సృష్టించి రాష్ట్రంలో, దేశంలో ఒక విధమైన దేశద్రోహ కార్యక్రమాలు చేస్తున్న వ్యక్తులు పోలీసులకు దొరికారు.

పోలీసుల ఎన్‌కౌంటర్‌లో చనిపోయారని తెలియజేస్తున్నాను. దీనిపైన మెజిస్టేరియల్ విచారణకు ఆదేశించడం జరిగిందని తెలియజేస్తున్నాను. టెర్రరిస్టులకు, క్రిమినల్స్‌కి మతాలు ఉండవని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. దేశంలో అశాంతిని నెలకొల్పి, విచ్ఛిన్న కర కార్యకలాపాలు చేయాలను కోవడమే వీరి ఉద్దేశ్యం. ఒక నేవల్ ఆఫీసర్‌ని పట్టుకొన్నాము. అతన్ని ఐ.ఎస్.ఐ. ఏజంటని అన్నారు. అలాగే చాలా మందిని పట్టుకొన్నాము. అప్పుడు ఎవరూ రాలేదు. ఐ.ఎస్.ఐ. కార్యక్రమాలు చేస్తున్నవారు ముస్లీమ్స్ కానీ, హిందువులు కానీ, ఎవరైనా కానీయండి.

దేశ ద్రోహానికి మతంలేదు. కేవలం డబ్బు సంపాదించడమే వారి ధ్యేయం. అవతల వ్యక్తులు చెప్పిందే వారు చేయడం జరుగుతుంది. డిఫెన్స్ ఫోర్సులో పని చేసే వ్యక్తిని విశాఖ పట్టణంలో పట్టుకొన్నాము.

ఆ విధంగా ప్రభుత్వం ఎవర్నీ స్పేర్ చేయడం లేదు. అటువంటి వ్యక్తులు చేస్తున్న కార్యక్రమాల వల్ల అమాయకులైన మైనారిటీ సోదరులకు అన్యాయం జరుగుతోంది. నిజంగా సాయిబాబా దేవాలయం సంఘటన జరిగిన వెంటనే అలర్ట్ చేశాము. Because of the credentials of this Government అక్కడ ప్రశాంతమైన వాతావరణం చెడిపోలేదు. Otherwise మత శక్తులన్ని ప్రోత్సహించే పార్టీల వారు ఉండవచ్చు, అన్ని మతాల్లో ఏవో కొన్ని ఎలిమెంట్స్ ఉన్నాయి. ఆ ఎలిమెంట్స్, ఈ సిట్యుయేషన్‌ని అనుకూలంగా మార్చుకోడానికి ప్రయత్నించి, అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టే అవకాశం ఉంది.

**వీరికి చాలా లింకులు ఉన్నాయి. అవి బయటకు చెప్పడం జరుగుతుంది. ఇతర రాష్ట్రాల్లో వీరు కొన్ని కార్యక్రమాలు చేశారు. కొంత మంది డిఫెన్స్ ఫోర్స్ అని చెప్పి తమిళనాడులో ఏర్పాటు చేశారు.**

I was really worried the moment I came to know about this incident. హైదరాబాద్‌లో అంటే because of the police force we have, we could control some how. But what will happen to the villagers? ఐదుగురో, పదిమందో మైనారిటీలు అనేక ప్రాంతాల్లో ఉండి సహజీవనం చేస్తూ ఉంటారు. ఇటువంటి వ్యక్తులపై అనేక విధాలుగా, అనవసరమైన అపోహలతో దాడులు జరిగితే ఎన్నో ఇబ్బందులు ఏర్పడతాయి. It is not a matter of two fellows. దీనికి సంబంధించి వారి ఉద్దేశ్యం They are not against any particular religion, they are against this country, they are against the whole society itself. ఆ విధంగా outisde this country fellows కు వారు బెనిఫిట్ చేయడానికి...... వారు చేస్తున్నది దేశ ద్రోహం తప్ప, వారి మతానికి సంబంధించిన వ్యక్తులు కానేకాదని తెలియజేస్తున్నాను.

We have the evidence. వీరికి చాలా లింకులు ఉన్నాయి. అవి బయటకు చెప్పడం జరుగుతుంది. ఇతర రాష్ట్రాల్లో వీరు చేసిన కార్యక్రమాలు, అక్కడ ఏ విధంగా ట్రెయినింగ్ చేసి వచ్చారో, కొంత మంది డిఫెన్స్ ఫోర్స్ అని చెప్పి తమిళనాడులో ఏర్పాటు చేశారు. ఏ విధంగాకో – ఆర్డినేట్ చేసుకొని, దేశ ద్రోహ కార్యక్రమాలు చేపడుతున్నారోనని వారిపైన నిఘా పెట్టడం జరిగింది. వారిపైన ఖచ్చితంగా యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. My humble request to every one is that ఇక్కడ తొందరపడి. ఏదో వ్యక్తులకు సంబంధించిందని, మతానికి సంబంధించిందని మత ముద్ర వేయవద్దని తెలియజేస్తున్నాను. These are all misguided elements. మిస్ గైడెడ్ ఎలిమింట్స్‌ను సరైన మార్గంలో పెట్టుకోవాలి. మిస్‌గైడెడ్ ఎలిమింట్స్ తప్పు చేస్తే కఠినంగా శిక్షించాలి. చట్టంలో లొసుగులు ఉన్నాయని, ఆధారాలు లేవని, కొంతమందిదొరడంలేదని, కోర్టులు వదిలేస్తున్నాయని చెప్పడంకాదు. ఈ విధమైన ఎలిమెంట్స్‌ని,

ఎవరి స్థాయిలో వారు ఖచ్చితంగా ఆపడానికి ప్రయత్నించి, సరైన మార్గంలో పెట్టడానికి ప్రయత్నం చేయాలి. దీనిని ఆసరాగా చేసుకొని రాజకీయ లబ్ది పొందడానికి మనం ఎవరు ప్రయత్నం చేసినా అంతకంటే చెడ్డ విషయం మరొకటి కాదు.

It is not good for the country, it is not good for any religion or individual persons or for the society itself. కనుక దీన్ని అర్థం చేసుకొవాలి. What kind of terrorists are they? పార్లమెంట్‌పై అటాక్ చేసింది లష్కరే తోయిబా సంస్థ. వారు ఇక్కడ కూడా బేస్ చేసుకోడానికి, ముంబాయి, చెన్నైలలొ కొద్దికొద్దిగా బేస్ చేసుకొని కార్యకలాపాలు చేస్తున్నారు. ఇక్కడ ఉన్న తప్పుదారి పట్టిన ఒకరిద్దరు యువకులను పట్టుకొని, మత ఘర్షణలను సృష్టించి అల్లకల్లోలం చేయడాన్ని ముక్తకంఠంతో అందరం ఖండించాలని, ఆ విధంగా ఖండిస్తారని నేను ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను. కె. కృష్ణారెడ్డి, మహేందర్‌రెడ్డి, శ్రీధర్, సంతోష్‌కుమార్, మాల్లారెడ్డి, వెంకటరావు. మిగిలిన వారి పేర్లు నేను తరువాత ఇస్తాను.

అధ్యక్షా, చాలా సందర్భాలలో నరసింహయ్యగారు ప్రతిరోజూ డిబేట్‌లో పాలుపంచు కుంటున్నారు. ఆయనకు చాలా విషయాలు లైటర్ వ్యూలో మాట్లాడటం తెలుసు. అది అలవాటు ప్రకారంగా చేస్తున్నారు. ఇక్కడ జరిగిన ఇన్సిడెంట్ బహుశా లక్షల్లో ఒకటిగా వారికి కన్పించవచ్చు. ఇది చాలా సీరియస్ ఇన్సిడెంట్. మీ వద్ద సమాచారం ఉంటే కంట్రిబ్యూట్ చేయండి. లేకపోతే దీంట్లో మీకు ఉన్న అమాయకత్వాన్ని వ్యక్తం చేయవద్దు. You must be very serious about the issue. ఏ విధమైన సమాచారం ఉండి మాట్లాడినా నాకు అభ్యంతరం లేదు. అది వదిలిపెట్టి ఇంత పెద్ద ఇష్యూపైన, భయంకరమైన పరిస్థితులకు దారితీసే ఇన్సిడెంట్ పైన అంత లైటర్ వ్యూలో మాట్లాడుతూ ఈ విధంగా చేయటం ధర్మంకాదు. ఒక సభ్యుడు మాట్లాడుతూ ఆఫీసర్స్ పేర్లన్నీ తీశారు. Because of their efforts, దేశద్రోహుల ప్రయత్నాలను మనం ప్రివెంట్ చేయగలిగాము. వారికి ఎన్నో లింక్స్ ఉన్నాయి. అధికారులు ప్రాణాలు పణంగా పెట్టిపని చేస్తున్నారు. ఒక సభ్యుడు మాట్లాడుతూ అధికారుల పేర్లు తీశాడు. మీరు మాట్లాడతూ పోలీసు అధికారులుపైన యాక్షన్ ఏమి తీసుకున్నారంటున్నారు. రాత్రింబవళ్లు దేశ ద్రోహులను పట్టుకోవటానికి ప్రయత్నించేవారిని అభినందించేందుకు బదులు వారిపైనే మాట్లాడటం, వారికి వార్నింగ్ ఇచ్చే పద్ధతిలో మాట్లాడటం సబబు కాదు. ఈ విధంగా మాట్లాడటం ఒక బాధ్యత గల రాజకీయపార్టీ, వ్యక్తులు గాని చేసే పనికాదు.

Kindly take it very seriously. దేశ ద్రోహులు చేస్తున్న పని ఇది, ఒక మతానికి సంబంధించినది కాదు. మైనారిటీ ప్రజలపైన దౌర్జన్యాలు చేసే విధంగా వేరేవారిని ప్రేరేపించటానికి చేసినపని తప్ప ఇది మరొకటి కాదు. It is a very serious issue మీ వద్ద సమాచారం లేకుండా మాట్లాడవద్దు. మీకు సమాచారం లేకుంటే నా వద్దకు రండి, నేను సమాచారం చెబుతాను. దయచేసి బయట జనానికి ఒక మెస్సేజ్ ఇవ్వాలి. Yes, the whole country is with you, అందరం కలసి మీ యంత్రాంగం వెనుక ఉంటాము, ఇలాంటి దేశ ద్రోహులను కంట్రోల్ చేయండి అనే విధంగా పోలీస్ ఆఫీసర్స్‌కు ఒక మెస్సేజ్ ఇవ్వాలి. మీరు

ఇవ్వాలనుకుంటే సూచనలు ఇవ్వండి తప్పితే లైటర్ వ్యూలో మాట్లాడవద్దు. వేలమంది పోలీసులు పార్లమెంట్ వద్ద కాపలా కాస్తుంటేనే బాంబులతోపార్లమెంట్ పైన దాడి చేశారు.

వారికి ఉన్న ఇన్ఫర్మేషన్ ఏమిటో మీరు ఆలోచన చేసుకోండి. టెర్రరిస్ట్‌లకు ఉన్న సదుపాయాలు, వారికి ఉన్న తెలివితేటలు ఏ స్థాయిలో ఉన్నాయో ఊహించుకోండి. టెర్రరిస్ట్‌ల ప్రభావం, వారి చూపు మన పైన పడకుండా ఏమైనా సజెషన్ చేయదలస్తే చేయండి. మీ వద్ద సమాచారం లేకపోతే మాట్లాడవద్దు. ఆపీసర్స్ మీద డిబేట్ చేయవద్దు. కష్టపడి పనిచేసే అధికారులను పని చేయటానికి కూడా ముందుకు రానీయకుండా చేసేట్లు ఈ డిబేట్ చేయ కూడదని నరసింహయ్యగారికి తెలియచేస్తున్నాను .

అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ డిజెయస్‌ను బ్యాన్ చేయాలని, "పోటా" క్రింద వారిని అరెస్ట్ చేయాలని, అదే విధంగా బ్యాక్ గ్రౌండ్ గురించి, యివన్నీ రెయిజ్ చేశారు. అధ్యక్షా యిన్వెస్టిగేషన్ జరుగుతూ ఉంది. ఇంకా కావలసిన ఎవిడెన్స్‌లు కొన్ని కలెక్ట్ చేస్తున్నాము. అప్రాప్రియేట్ టైమ్‌లో ఏ చర్య అవసరం అనుకుంటే ఆ చర్య ఈ ప్రభుత్వం తీసుకుంటుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా ఎక్స్ గ్రేషియా గురించి చెప్పారు. వారికి ఎక్స్‌గ్రేషియా యిచ్చినట్లు కొంత సమాచారం మా దగ్గర ఉన్నది. ఆ రోజు ప్రామిస్ చేసినట్లుగా ఫుల్‌ఫిల్ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. అదేవిధంగా డి. నాగేందర్ కొన్ని విషయాలు చెప్పారు. కేసుకు సంబంధించి కాకుండా మిగతా విషయాలు చెప్పారు. సిబిఐ గురించి అడిగారు. అందువల్ల లేట్ అవుతుంది.

Still it is going on. Our people are competent. They will do it. They are sharing with the Government of India. ఇంటర్‌స్టేట్ యిన్ఫర్మేషన్స్ ఉన్నాయి. మహారాష్ట్ర, తమిళనాడు గవర్నమెంట్, అదే విధంగా అక్కడున్న సెంట్రల్ ఏజన్సీస్‌తో అందరితో యిన్ఫర్మేషన్ షేర్ చేసుకుంటూ యిన్వెస్టిగేషన్ చేస్తున్నామని మీకు తెలియజేస్తున్నాను. ఓవైసిగారు వారికి సంబంధించిన...

**(ఇంటరప్షన్స్)**

అవి కూడా జరుగుతూఉన్నాయి. ఇన్వెస్టిగేషన్ జరుగుతూ ఉంది. ఖచ్చితంగా సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఓవైసిగారు టెక్నికాలిటీస్ చెప్పారు. ఏ విధంగా పాకిస్థాన్‌లోకి ఎంటర్ అయినారో, అక్కడ ఎక్కడ ట్రైనింగ్ తీసుకున్నారో, ఎక్కడ బార్డర్ క్రాస్ చేశారో, ఆ తరువాత హైదరాబాదుకు ఎప్పుడు వచ్చారో, దెన్ చెన్నయ్‌కి ఎట్లా వెళ్లారో, we have lot of information. What kind of links they are having with Chennai, we do have the information. Mr.Asaduddin Owaisi, let me tell you one thing in this particular case. Those who are dead, they may be muslims, but they are anti muslims. I can say, because you can find, if any incident or communal tension takes place, it is the minorities who suffer in the community clashes.

అధ్యక్షా, వారేమో నన్ను నమ్మండి అంటారు. With all the responsibility, the Government is telling the facts before the House. I know my responsibility. I know as to what kind of information we are having and I am placing whatever information I have with me. These are the facts. ఇది పబ్లిక్ మీటింగ్‌లో మాట్లాడడం లేదు. ఎక్కడికి వెళ్లారు, ఏమి చేశారన్నది సమాచారం ఉంది. పాస్‌పోర్ట్ ఉందంటే రాంగ్ అంటారు మీరు. తమిళనాడులో, ముంబయిలో టెర్రరిస్టులను పట్టుకున్నప్పుడు what kind of links they are having with Chennai, they stated. 'ఎల్‌టిటిఇ' వారు బాంబేలో ఒప్పుకున్నారు. ఆజం అన్న వ్యక్తి ఎన్నిసార్లు వారిని కలిశారో, ఎక్కడ ట్రైనింగ్ తీసుకున్నారో, ఇవన్నీ చెప్పిన తరువాత కూడా మమ్మల్ని నమ్మండి అంటారు వారు.

ప్రభుత్వాన్ని నమ్మడానికి వారు సిద్ధంగా లేకపోతే ఎలా? They are anti nationals. In any communal incident, minority people are suffering a lot. It is the history. This is a fact. These two persons want communal tensions in Hyderabad. It is a fact that they have lost their lives. వాళ్ల పర్పస్, చనిపోయిన వారి పర్పస్ కూడా రాష్ట్రంలో, దేశంలో మత కల్లోలాలను సృష్టించడమే. నిజంగా పదిమందినో, 20 మందినో చంపాలంటే ఏదో ఒక రకంగా ప్రార్థనా మందిరాలను సెలెక్ట్ చేసుకోవలసిన అవసరం లేదు. వారు టెంపుల్స్‌ను బేస్‌గా చేసుకున్నారు. టెంపుల్స్ మ్యాప్స్ తయారు చేశారు. అంబేడ్కర్ విగ్రహాలను ఎలా బ్లాస్ట్ చేయాలనేది ప్లాన్ చేసుకున్నారు. కులం, మతం ప్రాతిపదికగా తగాదాలు, అల్లకల్లోలాలు సృష్టించడానికి ప్లాన్ చేసుకున్నారు. వీరు మనుషులా? ఇటువంటి వ్యక్తులను గురించి ఎందుకు మాట్లాడడం? దీనికి సంబంధించి మెజిస్టీరియల్ ఎంక్వయిరీ జరుగుతోంది. అక్కడ ఫ్యాక్ట్స్ బయటకు వస్తాయి. మేము స్పష్టంగా చెప్పదలచుకున్నాము. ఏ మతంతో సంబంధమున్న వ్యక్తులైనా, ఎవరైనా సరే మత కల్లోలాలు సృష్టిస్తే సహించేది లేదు.

**7 మార్చి, 2003**

## అంశం: 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల పెరుగుదలపై

అధ్యక్షా, ఈ రోజు మన దేశంలో, అదే విధంగా మన రాష్ట్రంలో కూడా ఒక్కటే కీలకమైన సమస్య. మనకు ఆందోళన కలుగ జేస్తున్న విషయం ఈ పెరిగిపోతున్న రోడ్ యాక్సిడెంట్స్. ఈ రోడ్డు ప్రమాదాలలో చాలా విలువైన ప్రాణాలను మనం కోల్పోతున్నాము. ఒకసారి ఎనలైజ్ చేస్తే కూడా చాలామంది యువకులు ఎవరైతే కుటుంబాలను పోషించే వ్యక్తులు ఈ ప్రమాదాలలో చనిపోతున్నారు. నిన్న కూడాచూశాము. మన శాసనసభలో ఉండే కొడంగల్ మాజీ శాసనసభ్యుడు రోడ్ ప్రమాదంలో మరణించారు. ఆ విధంగా ఈ రోడ్డు ప్రమాదాలు ఇంకా పెరుగుతున్నాయి. దీనికి చాలా కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో రోడ్లు చాలా ఇంప్రూవ్ చేశాము.

చాలా చక్కగా హైవేస్ ఇంప్రూవ్ అవుతున్నాయి. అయితే దానికి తగ్గట్లుగా రోడ్ యాక్సిడెంట్స్‌ను దృష్టిలో పెట్టుకుని మార్పులు, చేర్పులు చేస్తే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదు. ఒకసారి మనం చూస్తే రాష్ట్రంలో 4104 కి. మీటర్లు నేషనల్ హైవేలెంగ్త్ ఉంది. అదే విధంగా స్టేట్ హైవేస్ కూడా 952 కి. మీటరు మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్స్ 34618 కి. మీటర్లు ఈ విధంగా పెద్దరోడ్ లెంగ్త్ మన రాష్ట్రానికి ఉంది. అదే విధంగా వెహికల్స్ కూడా ఈ మధ్యకాలంలో విపరీతంగాపెరిగి పోతున్నాయి. ఎకనమిక్ యాక్టివిటీ బాగా పెరిగింది. చాలా కొనుగోలు శక్తి పెరిగింది. దీనితో విపరీతమైన వెహికల్స్ సంఖ్య పెరిగి ఈనాడు రాష్ట్రంలో 2001-2002 సంవత్సరం 1వచ్చేసరికి 4.50లక్షల హెవీ వెహికల్స్, ట్రాన్స్‌పోర్ట్ వెహికల్స్ వచ్చాయి. ఆ విధంగా మొత్తం 44.50 లక్షల వెహికల్స్ ఈరోజు రాష్ట్రంలో ఉన్నాయి. దీనిని అర్థం చేసుకుంటే జస్ట్5 సంవత్సరాల క్రితానికి ఇప్పటికీ మనకు చాలా డిఫరెన్స్ ఉంది. 5 సంవత్సరాల క్రితం 2,66,058 ట్రాన్స్‌పోర్ట్ వెహికల్స్ ఉంటే 27 లక్షలు నాన్ ట్రాన్స్‌పోర్ట్ వెహికల్స్ ఉన్నాయి. విధిన్‌ఫైవ్ ఇయర్స్‌లో ఈ ఫిగర్44 లక్షలకు పెరిగిపోయింది అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదే విధంగా రోడ్ యాక్సిడెంట్స్ కూడా గత మూడు సంవత్సరాల నుంచి ఒకసారి చూస్తే 2000 లో 27235 యాక్సిడెంట్స్ జరిగాయి. దానిలో 8265 మంది ప్రాణాలు కోల్పోయారు. 35981మంది బాగా ప్రమాదాలకు గురయ్యి సీరియస్ ఇంజురీస్ అయ్యాయి. 2001 సంవత్సరం వచ్చేసరికి 28902 యాక్సిడెంట్స్ అయితే దానిలో 8248 మంది చనిపోయారు. 37391 మందికి గాయాలు అయ్యాయి. 2002 సంవత్సరం వచ్చేసరికి 23142 యాక్సిడెంట్స్ అయితే 9532 మంది చనిపోయారు. 6816 మందికి సీరియస్ ఇంజురీస్ అయ్యాయి. ఈ విధంగా ప్రమాదాల సంఖ్య రోజు రోజుకు పెరిగితే దీనిని బాగా సీరియస్‌గా తీసుకోవలసిన అవసరం ఉంది అని మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను. దీనిపైన ప్రభుత్వం కూడా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని వీటిని ఏ విధంగా తగ్గించాలి? ఏమి చేస్తే బాగుంటుంది? అన్నదానిపైన సీనియర్ ఆఫీసర్ లెవల్లో చాలాసార్లు సమావేశాలు ఏర్పాటు చేశాము. వివిధ డిపార్టుమెంటుల కోఆర్డినేషన్‌లో ఆ మీటింగ్స్ ఏర్పాటు చేయడం జరిగింది.

రోడ్ యాక్సిడెంట్స్ అనగానే అది ఏదో పోలీసు డిపార్టుమెంటుకు సంబంధించినదో లేకపోతే ఒక డిపార్టుమెంటుకు సంబంధించిన సమస్యో కాదు. పోలీసు డిపార్టుమెంట్ రెగ్యులేట్ చేయాలి. ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్, ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ ఉంది. అదేవిధంగా రెవిన్యూ వారు ఎన్ క్రోచ్‌మెంట్స్ తొలగించవలసిన అవసరం ఉంది. మెడికల్ డిపార్టుమెంట్ వారు మెడికల్ ఫెసిలిటీస్ క్రియేట్ చేయవలసిన అవసరం ఉంది. ఆ విధంగా అనేక డిపార్టుమెంట్స్ ఉన్నాయి కనుక ఈ డిపార్ట్‌మెంట్‌లు అన్నీ కో ఆర్డినేషన్‌తో పనిచేస్తే తప్ప ఈ సమస్య పరిష్కరించజాలము. అన్ని డిపార్టుమెంటులను కో ఆర్డినేట్ చేసుకోవాలని చెప్పి ఒక అథారిటీని క్రియేట్‌చేశాము. ఆ విధంగా రోడ్ సేఫ్టీ అథారిటీని ఏర్పాటు చేసి పోలీసు సీనియర్ ఆఫీసర్ డి.జి గారిని అథారిటీకి అధ్యక్షులుగా పెట్టుకుని వీటి మీద కో ఆర్డినేటర్‌గా వారిని పెట్టడం జరిగింది. ముఖ్యంగా వాటి ఆబ్జెక్ట్ ఒకసారి చూస్తే మొత్తం హైవేస్ పైన, అదే విధంగా రోడ్స్‌పైన సేఫ్టీగా ఉండేట్లు చూడడం ట్రాఫిక్ ఇంజనీరింగ్‌తో ఇంప్రూవ్ చేసే ట్రామో కేర్ సెంటర్లకు అంబులెన్స్‌లు ఏర్పాటు చేసేట్లు 32

చేస్తారు. అదే విధంగా ట్రాఫిక్ రెగ్యులేట్ చేసేట్లు, హైవేస్ మీద ఉన్న ఎన్ క్రోచ్‌మెంట్స్ తొలగించేట్లు, హైవే పోలీస్‌ను ఇంట్రడ్యూస్ చేసేట్లు, అదే విధంగా కమ్యూనికేషన్ సిస్టం బాగుపడేట్లు ఇన్వాల్వ్ చేసేట్లు, అదే విధంగా హాస్పిటల్స్‌కు వాటికి కో ఆర్డినేషన్‌తో పని చేసేట్లు ఇవన్నీ కూడా డిజిగారు కో ఆర్డినేట్ చేసేట్లుగా వారికి అధికారాలు ఇవ్వడం జరిగింది. ఆ విధంగా ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది అని తమరి ద్వారా గౌరవ శాసనసభ్యులకు తెలియజేస్తున్నాను. ఒకసారి మనం ఆలోచన చేస్తే వీటిని అన్నిటినీ కూడా ఆల్ ఎస్‌పిలను, సీనియర్‌మోస్ట్ ఆఫీసర్లను పిలిపించి దీనిపైన సుదీర్ఘమైన చర్చ చేశాము. పెరిగిపోతున్న మరణాల సంఖ్య ఆందోళన కలుగజేస్తున్నది.

రాష్ట్రంలో మొత్తం నేరాలలో, వివిధ సంఘటనలలో చనిపోయిన వారి సంఖ్య చూస్తే 2500 మంది ఉన్నారు. అదేరోడ్ యాక్సిడెంట్స్‌లో చూస్తే 9500 మంది చనిపోయినవారు ఉన్నారు. అదే విధంగా 39 నుంచి 40 వేల వరకు చాలా మంది వికలాంగులుగా అవుతున్నారు. ఇది ఆందోళన కలుగజేసే విషయం కనుక ఖచ్చితంగా ఇనీషియేట్ తీసుకుని ఎస్.పిలకు అందరికీ క్లియర్‌కట్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. దాని ప్రకారం ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేయమని చెప్పాము. దాని ప్రకారం మొత్తం యాక్షన్ ప్లాన్ ప్రిపేర్ చేశారు.

**యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాలను అన్నిటినీ కూడా ఐడెంటిఫై చేశారు. ఎక్కడెక్కడ యాక్సిడెంట్స్ జరుగుతున్నాయో, అక్కడ ఆ విధంగా యాక్సిడెంట్స్ జరగడానికి కారణాలు ఏమిటో ఎనలైజ్ చేశారు.**

అదే విధంగా మొత్తం యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాలను అన్నిటినీ కూడా ఐడెంటిఫై చేశారు. ఎక్కడెక్కడ యాక్సిడెంట్స్ జరుగుతున్నాయో, అక్కడ ఆ విధంగా యాక్సిడెంట్స్ జరగడానికి కారణాలు ఏమిటో ఎనలైజ్ చేశారు. దానితో పాటు ఏ టైమ్‌లో జరుగుతున్నాయో, ఏ టైప్ ఆఫ్ వెహికల్స్ ఇన్వాల్వ్ అవుతున్నాయో వాటిని డిస్ట్రిక్ట్‌వారీగా టోటల్‌గా ఎనలైజ్ చేయించి మొత్తం లెంగ్త్ అదీ కూడా సర్వేచేసి, జరిగినటువంటి యాక్సిడెంట్స్ బ్యాక్ గ్రౌండ్ అదే తీసుకుని అన్ని జిల్లాల్లో వీటి అన్నిటి కారణాలను కూడా ఎనలైజ్ చేయడం జరిగింది. దానికి తగినట్లుగా యాక్షన్ ప్లాన్ ప్రిపేర్ చేశాము.

దాని ప్రకారం రోడ్లు, హైవేస్ అన్నిటిపైన ఒక పెట్రోలింగ్ వ్యవస్థను పెట్టకపోయినట్లయితే, ఈ వ్యవస్థను కంట్రోల్ చేయడం సాధ్యం తకాదనే ఉద్దేశ్యంతో మేము హైవే పెట్రోలింగ్‌ను మార్చి నెలలో ఇంట్రడ్యూస్ చేస్తున్నాము. ఒక 60 వెహికల్స్‌ను హైవే పెట్రోలింగ్ కోసమని చెప్పి ఇంట్రడ్యూస్ చేయబోతున్నామని గౌరవ సభ్యులకు తెలియ జేసుకుంటున్నాము. ఈ హైవే పెట్రోలింగ్‌లో చాలా చక్కగా కొత్త వెహికల్స్ కొంటున్నాము. పారా మెడికల్ సిబ్బందిని కూడా దానిలో పెడతాము. పోలీసు వాళ్లు కూడా ఉంటారు. అందరికీ కొంత ట్రైనింగ్ యివ్వడం జరుగుతుంది. ఏదైనా ఒక యాక్సిడెంట్ జరిగి, దానిని ఎనలైజ్ చేస్తే, యాక్సిడెంట్ జరిగిన ఒక గంట లోపల వారిని హాస్పిటల్‌కు తీసుకుపోగలుగుతాము. దీనివల్ల 30% నుండి 40% వరకు మరణాల సంఖ్య తగ్గించడానికి అవకాశం ఉంటుంది. టైమ్ లోపల మెడికల్ ఎయిడ్ లేకుండా

చాలా మంది చనిపోతున్నారని రిపోర్ట్స్‌లో వస్తుంది. వారు సకాలంలో హాస్పటల్‌కు వెళ్లడం, రెగ్యులర్‌గా వెహికల్స్‌ను చెక్ చేయించడం, స్పీడ్ బ్రేకర్స్‌ను చెక్ చేయించడం, ఎవరైనా మత్తు పానీయాలు తాగి వెహికల్స్‌ను నడిపిస్తుంటే వారందరినీ చెక్ చేయించడం మొదలైనటువంటి గల హైవేస్ పెట్రోలింగ్ వ్యవస్థను ఈ మంత్ ఎండింగ్‌లోపల రాష్ట్రమంతటా మేజర్ రోడ్స్ అన్నింటిపైనా ప్రవేశపెట్టడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాము. వీటితో బాటు ఆల్‌రెడీ ఎక్కడైనా కొన్ని జిల్లాలలో ఎస్.పీస్‌కు కొంత అందుబాటులో ఉన్నటువంటి వెహికల్స్, మాన్‌పవర్‌తో ఆల్‌రెడీ స్టార్ట్ చేశారు. అక్కడ కొన్ని మంచి ఫలితాలు వస్తున్నాయి.

కనుక ఇది కాంప్రెహెన్సివ్‌గా ఉండేటట్లుగా ఇంటర్ స్టేట్ అంతా ప్రవేశపెట్టడం మూలంగా మంచి ఫలితాలు ఉంటాయని ఆశిస్తున్నాను. అదేవిధంగా మెడికల్ డిపార్ట్‌మెంట్ వాళ్లతో కోఆర్డినేట్ చేస్తున్నాము. ఎక్కడెక్కడయితే హాస్పిటల్స్ వున్నాయో హైవేస్‌పైన వాటితో కోఆర్డినేషన్ చేస్తున్నామని చెబుతున్నాము. వాటితో బాటుగా కమ్యూనికేషన్ సిస్టమ్‌లో హైవేస్ అన్నిటకీ ఒక నెంబరు ఇవ్వదలుచుకున్నాము. ఏదైనా ఒక యాక్సిడెంట్ జరిగినట్లయితే, ఎక్కడ ఎవరికి ఫోన్ చేయాలి, ఎవరిని కాంటాక్ట్ చేయాలనేది కూడా హైవేస్‌లో ఒక బోర్డు పెట్టివ్వాలని అనుకుంటున్నాము. అదేవిధంగా చీఫ్ ఇంజనీరుగారికీ, సబ్‌వేస్ అథారిటీ వారందరికీ చెప్పాము. టోటల్‌గా ఎక్కడెక్కడయితే రోడ్లు డిఫెక్ట్స్ వున్నాయో, వాటిని ఏ విధంగా రెక్టిఫై చేయాలో, వాటిని ఐడెంటిఫై చేసి వాళ్లకు పంపడం జరుగుతుంది. అదే విధంగా వారు కూడా స్పీడ్‌బ్రేకర్స్ ఎక్కడ వెయ్యాలో, సైన్ బోర్డ్స్ ఎక్కడెక్కడ పెట్టాలో పెద్దయెత్తున తీసుకోబోతున్నారు. దానికి కావలసిన డబ్బును కూడా రిలీజ్ చేస్తున్నాము.

ఈ విధమైన చర్యల మూలంగా యాక్సిడెంట్స్ బాగా తగ్గిపోతాయని చెప్పి మేము అనుకుంటున్నాము. దానికి పబ్లిక్ కూడా కోఆపరేట్ చేయాలి. ఇంకా కొన్ని డ్రాస్టిక్ స్టెప్స్ తీసుకోవాలి. ఎందుకంటే మనం డ్రైవింగ్ లైసెన్స్‌లు కూడా సరిగా చేయడంలేదు. కనుక లైసెన్స్‌లు యిచ్చేటప్పుడు చాలా జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉన్నది. అదే విధంగా యాక్సిడెంట్స్ ఫ్రీక్వెంట్‌గా చేస్తూ ఉంటే అందులో ఇన్‌వాల్వ్ అయిన వ్యక్తులకు, డ్రైవర్స్‌కు ఏ విధంగా లైసెన్స్‌లు కాన్సిల్ చెయ్యాలి, పనిష్‌మెంట్స్ ఏ విధంగా ఉండాలనేటటువంటి వన్నీ కూడా ఎనలైజ్ చేస్తున్నాము. దానిలో ఏమైనా చట్టంలో సవరణలు తీసుకు రావాలంటే, తీసుకు రావడం జరుగుతుందని చెప్పి మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ విధమైన చర్యల వలన తప్పని సరిగా యాక్సిడెంట్స్ తగ్గుతాయని మేము భావిస్తున్నాము. వీటితో బాటు ఆటోలను కూడా నేషనల్ హైవేస్ పైన బ్యాన్ చేస్తే చాలామంది నిరుద్యోగులైనటువంటి ఆటో డ్రైవర్స్ ఇబ్బందులు పడుతున్నారని చాలామంది గౌరవ సభ్యులు రిప్రెజెంటేషన్ చేశారు. కనుక వాటిని 10 కిలో మీటర్లవరకు అలౌ చేయమని చెప్పడం జరిగిందని మీ ద్వారా తెలియ జేసుకుంటున్నాము.

అయితే వాటిని కూడా ఎనలైజ్ చెయ్యాలి, ఎవరిని కూడా ఇబ్బంది పెట్టాలనేది మన ఉద్దేశ్యం కాదు. కాకపోతే యాక్సిడెంట్స్ చాలా పెరిగిపోతున్నాయి కనుక వాటిని తగ్గించాలనేటటువంటి ఉద్దేశ్యముతొనే కొన్ని చర్యలు తప్పడం లేదని మీకు తెలియజేసుకుంటున్నాము. హైదరాబాద్

నగరం అయితే మాకు చాలా ఆందోళన కలిగిస్తున్నది. ఇప్పటికి 13 లక్షల 50 వేల వెహికల్స్ హైదరాబాద్ సిటీలో వచ్చినవి, అంటే లాస్ట్ 10 సంవత్సరాలలోనే ఇవి మూడు రెట్లు పెరిగి పోయినవి. నాలుగు లక్షలు ఉండేటటు వంటి వెహికల్స్ ఈ రోజు13లక్షల50 వేలు వచ్చినవి. రోడ్డు అదే విధంగా ఉంది. ఇంతకు ముందు రోడ్డు ఎంత లెంగ్త్ఉందో ఇప్పుడూ అంతేఉంది.

ఈ మధ్య కాలంలో రోడ్డు వైడెనింగ్ చేశాము తప్ప, వెహికల్స్ విపరీతంగా పెరిగి పోవడంతో, ప్రతి సంవత్సరము ఒక లక్ష వెహికల్స్ అదనంగా యాడ్ అవుతున్నవి. హైదరాబాద్ సిటీ లోపల వాటిని కూడా రెగ్యులేట్ చేయడానికి ఏమి చేస్తే బాగుంటుందో కూడా ఆలోచిస్తామని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాము. మీ అందరి సహకారంతో, ఇంకా మీరంతా సూచనలు యివ్వండి. ఇది చాలా ప్రధానమైన, కీలకమైనటువంటి సమస్య కనుక దీనిని పరిష్కరించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నది. ఇంకా మేము ముందుకు వెళ్లడానికి ఏమి చేస్తే బాగుంటుందో మీరందరూ సలహాలు యివ్వవలసిందిగా గౌరవ సభ్యులను కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

స్పీకర్‌సార్. గౌరవసభ్యులు చాలా సూచనలు చేశారు. ముఖ్యంగా పల్లె రఘునాథరెడ్డి గారు యాక్సిడెంట్స్ టైము గురించి మెన్షన్ చేశారు. టైము ఎనలైజు చేశాము. ఎర్లీ అవర్సులో యాక్సిడెంట్సు ఎక్కువ జరుగుతున్నాయని రిపోర్ట్సులో ఉంది. ప్రత్యేకించి ఉదయం ఎర్లీ అవర్సులో నిద్రపోతూ ఉంటారు. అందువల్ల ఆసమయంలో యాక్సిడెంట్సు ఎక్కువ అవుతున్నాయి. దీనికి ఏమి చేయాలో ఆలోచిస్తున్నాము. అలాగే స్కూల్ చిల్డ్రన్‌ని ఎడ్యుకేట్ చేయాలన్నారు. ఇది చాలా అవసరం. చిన్నప్పటి నుంచి విద్యార్థులకు పాఠ్యాంశాలలో ట్రాఫిక్ గురించి చేర్చాలని ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు వారిని రిక్వెస్టు చేయదలచుకున్నాము. ఇది చాలా హెల్ప్ చేస్తుంది. గ్రామాలలో సెపరేట్‌గా మైత్రీ సంఘాలను ఏర్పాటు చేయడం జరుగుతోంది. వీళ్లుకూడా హెల్ప్ చేస్తున్నారు. వీళ్లనుంచి ట్రాఫిక్ గార్డ్సుగా తీసుకోవడం జరుగుతోంది. స్పీడ్ కంట్రోల్ కోసం కొన్ని సజెషన్సు ఇచ్చారు. వాటిని పాటించడానికి ప్రయత్నం చేస్తున్నాం.

రేవతీపతిగారు మాట్లాడుతూ హైరిస్క్ జోన్సు ఏవైతే 1994లో ఐడెంటిఫై చేశామో వాటిమీద యాక్షను తీసుకోవాలని అన్నారు. యాక్షను స్టార్టు అయింది. ఆల్ డిపార్టుమెంట్సుతో కోఆర్డినేషన్ జరుగుతోంది. తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాగే ఫ్లైయింగ్ స్క్వాడ్స్ గురించి చెప్పారు. హైవేమీద పెట్రోలింగ్ వెహికిల్సు వాటి గురించి పని చేస్తూ ఉంటాయి. వాళ్లు రెగ్యులేట్ చేస్తూ ఉంటారు. అలాగే శాటిలైట్ జిఐఎస్, జిపిఎస్ సిస్టం స్టడీ చేస్తున్నాం. హైదరాబాదులో ఆ సిస్టం స్టార్టు చేయదలచుకున్నాం. కంట్రోల్ కెమెరాలను కూడా వర్కవుట్ చేస్తున్నాం. హైవేస్ మీద ఏం చేస్తే బాగుంటుందో ఆలోచిస్తున్నాం. టెక్నికల్‌గా కాస్ట్‌లీగా అయ్యేటట్టు ఉంది. అయినా దానిని ఎడాప్టు చేయడానికి ప్రయత్నిస్తున్నాం. లైసెన్సింగ్ గురించి చెప్పారు. సిస్టం ఇంకా కఠినంగా ఉండాలన్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో ఈజీగా జరుగుతున్నాయి. దీనిని కఠిన తరం చేయాలని మేము ట్రాన్సుపోర్ట్ డిపార్టుమెంటు వారికి సూచనలు చేశాం. వారుకూడా ఫాలో అవుతున్నారని తెలియజేస్తున్నాను. అంబులెన్స్, క్రేన్స్ గురించి చెప్పారు. హైవేల పైన పెట్రోలింగ్‌తో పాటు

అంబులెన్స్, స్ట్రెచర్, ప్యారా మెడికల్ స్టాఫ్‌ను పెట్టాలని అనుకుంటున్నాము. దీనికి సెపరేట్ అంబులెన్స్ ఇంట్రడ్యూస్ చేయాలనే ఆలోచన చేస్తున్నాము. క్రేన్ కూడా పెట్టాలని అనుకుంటున్నాము. యాక్సిడెంట్ జరిగిన తరువాత వాహనం పక్కకు తీయకపోతే నేషనల్ హైవేలలో ట్రాఫిక్ జామ్ అవుతున్నది. అందువలన వీటిని అరేంజ్ చేయాలని నిర్ణయించాము. దీనికిగాను కొంత డబ్బు కూడా రిలీజ్ చేశాము. డేంజర్‌లైట్లు, సిగ్నల్స్‌కు సంబంధించి కొన్ని సూచనలు ఇచ్చారు. ఇవి చాలా అవసరం.

నేషనల్ హైవేలలో పార్క్ చేసిన వాహనాలకు వెనుక నుండి వెళ్లి యాక్సిడెంట్ చేస్తున్నారు. అందువలన హైవే పెట్రోలింగ్ వాహనాల ద్వారా తప్పనిసరిగా రెడ్‌స్టిక్కర్స్ పెట్టాలని అనుకుంటున్నాము. అక్కడ పార్క్‌చేసిన వాహనం చెడిపోతే పక్కకు పెట్టాలి తప్ప మెయిన్‌రోడ్ మీద పార్క్ చేయడం జరుగుతున్నది. అటువంటి వారిపై చర్య తీసుకుంటున్నాము. అటువంటి వెహికల్ మూవ్ చేయడానికి అవకాశం లేకపోతే రెడ్‌స్టిక్కర్స్ విజిబుల్‌గా ఉండే విధంగా కొంత మెటీరియల్ ఉంటుందని తెలియజేస్తున్నాను. రిఫ్లెక్టర్స్ పెట్టాలని కూడా అనుకుంటున్నాము. రోడ్ ఎన్‌క్రోచ్‌మెంట్స్ చాలా ఉన్నాయి. ఇతర డిపార్ట్‌మెంట్స్ కో ఆర్డినేషన్‌తో రోడ్లపై ఉన్న ఎన్‌క్రోచ్‌మెంట్లను తొలగించడం జరుగుతుంది. హైవేల పైన కొన్ని హాస్పిటల్ సదుపాయాలు, బ్లడ్‌బ్యాంకు పెట్టించాలని అన్నారు ఇది అవసరం. ఇవన్నీ ఒకేసారి చేయడం సాధ్యం కాకపోవచ్చు కానీ వీటిని ప్రైవేటు హాస్పిటల్స్‌కు టై అప్ చేసుకోవాలి. గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో ఇనీషియల్ స్టాక్ పెట్టాలని చెప్పారు.

**నేషనల్ హైవేలలో పార్క్ చేసిన వాహనాలకు వెనుక నుండి వెళ్లి యాక్సిడెంట్ చేస్తున్నారు. అందువలన హైవే పెట్రోలింగ్ వాహనాల ద్వారా తప్పనిసరిగా రెడ్‌స్టిక్కర్స్ పెట్టాలని అనుకుంటున్నాము.**

బొమ్మా వెంకటేశ్వర్‌గారు మాట్లాడుతూ పాతవాహనాల గురించి చెప్పారు. పాతవి 15 సంవత్సరాల తరువాత తీసివేయడం జరుగుతుంది. ఫిటింగ్స్ విషయంలోజరుగుతున్న అవకతవకలు కూడా ప్రభుత్వ దృష్టికి వస్తున్నాయి. ర్యాష్ డ్రైవింగ్‌కు సంబంధించి కూడా 304 (ఎ)యాక్ట్‌లో మార్పులు తేవడానికి గాను భారత ప్రభుత్వ పరిశీలనలో ఉంది. అది వస్తే కొంత భయం ఉంటుంది. ఆర్‌టీసి డ్రైవర్ల లైసెన్సుల గురించి కూడా చెప్పారు. ఇది ఆర్‌టీసి వారి దృష్టికి తీసుకుని వెళ్లాము. వారు కూడా స్ట్రిక్ట్‌గా అమలుచేస్తున్నారు. ఇసుక లారీలపై మంచి సూచన ఇచ్చారు. చాలా ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్నారు. వారి స్పీడ్ లిమిట్ చేసేందుకు గాను హై పెట్రోలింగ్ అధికారులకు ప్రత్యేకంగా సూచనలు ఇవ్వడం జరుగుతుంది. ఇసుకపై తప్పనిసరిగా టార్పాలిన్ వేసే విధంగా తప్పనిసరిగా చర్య తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. హైవేపై బార్లు, రెస్టారెంట్లు ఏ విధంగా ఇక ముందు కంట్రోల్ చేయాలి అనే దానిపై నిర్ణయం తీసుకుంటాము. ప్రస్తుతం ఉన్నవాటి విషయంలో కూడా ఆలోచన చేయవలసి ఉంది. ఇండికేషన్స్ ఎలా ఉండాలి? మూవింగ్ వాహనాల గురించి చెప్పారు. మనకున్న రోడ్ లెంగ్త్ తెలుసు. ప్రపంచంలో ఎక్కడా లేని రకరకాల వాహనాలు ఇక్కడ ఉన్నాయి ఎడ్లబండ్లు, రిక్షాలు, స్కూటర్లు, సెవెన్ సీటర్లు అన్ని రకాల వాహనాలు మన దేశంలో ఉన్నాయి. వీటికి కావలసిన జోన్లు పెట్టడానికి

సాధ్యం కాదు. ఈ మ్యధ్య కొంత మార్కింగ్‌లు సాధ్యమయినంతవరకు చేయాలని చెప్పాను. అచ్చన్నాయుడుగారు మాట్లాడుతూ, ఇతర రాష్ట్రాలతో కంపేరిజన్ చేయాలని అన్నారు. అక్కడ కూడా ఇలాంటి సమస్యలే ఉన్నాయి. మన స్టేట్ రోడ్లు బాగా ఇంప్రూవ్ చేశాము కాబట్టి స్పీడ్‌గా వాహనాలు డ్రైవ్ చేయడం వలన ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. అంబులెన్స్ గురించి చెప్పారు. వీటిపై తగు విధంగా చర్య తీసుకుంటాము. వెంకటరమణారెడ్డిగారు మాట్లాడుతూ స్టోన్‌క్రషర్స్ విషయం ప్రస్తావించారు. ఈ జోన్లను గుర్తించి ఎనలైజ్ చేస్తున్నాము. ఫిగర్స్ రావలసి ఉంది. దీనిపై చర్య తీసుకుంటాము. రిఫ్లెక్టర్స్ కూడా ఏర్పాటు చేస్తాము. నోముల నర్సింహయ్యగారు మాట్లాడుతూ రోడ్లమీద న్యారోకర్వ్ ఐడెంటిఫై చేశారా అని అడిగారు.

దీనిపై జిల్లా వారీ యాక్షన్ ప్లాన్ తయారు చేస్తున్నాము. మూడు రోజుల క్రితం తూర్పు గోదావరి జిల్లాకు వెళ్లినపుడు రోడ్‌కర్వ్‌లకు సంబంధించి ప్రెజెంటేషన్ కర్వ్ ఏ రోడ్‌లో ఉంది? ప్రెషర్ ఎక్కడ జరుగుతున్నది? ఏ టైంలో ఎటువంటి వాహనాల ద్వారా సంఘటనలు జరుగుతున్నాయి? అనేదానిపై మా అధికారులు జిల్లావారీ అనలైజ్ చేస్తున్నారు. నేషనల్ హైవేలలో పార్కింగ్ స్థలం, హాస్పిటల్స్ చాలా అవసరం. పుష్పలీల గారు నాగార్జునసాగర్ రోడ్‌పై ఉన్న కర్వ్‌ల గురించి చెప్పారు. ఇవి కొంత చేయించాము. ఆర్ అండ్ బి కల్వర్ట్‌లు ఇంప్రూవ్ చేశారు అయినా సరిపోవడం లేదు. ట్రాఫిక్ బాగా పెరిగింది. ఈ విషయం ఆర్ అండ్ బి దృష్టికి తీసుకునివెళ్లడం జరుగుతుంది. హోంఫెసిలిటీ అడిగారు. అదికూడా మాట్లాడుతామని తెలియజేస్తూ, హాస్పిటల్స్ పార్కింగ్ స్థలాలు ఉండాలి. వాహనాలకు రిపేరు వంటివి వచ్చినపుడు రాళ్లు పెట్టిచేసుకుని ఈ రాళ్లు అలాగే వదిలివేయడం వలన కూడా ఇబ్బంది కలుగుతున్నది. ఇదికూడా ఆందోళన కలిగిస్తున్న సమస్య. 9,500 మంది ఒకే సంవత్సరంలో యాక్సిడెంట్ల ద్వారా చనిపోవడం సామన్యమైన విషయం కాదు. ప్రతి సంవత్సరం జరుగుతున్నది. 10 నుండి 14 శాతం ఇది పెరుగుతున్నది. ఖచ్చితంగా అందరి సహకారంతో బాగా కంట్రోల్ చేయడానికి సైంటిఫిక్‌గా ముందుకు వాళుతున్నాము. బాగా తగ్గించగలమనే నమ్మకం మాకుంది. దీనికి అందరూ సహకరించాలని గౌరవ సభ్యులను కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

అధ్యక్షా, నోములనర్సింహయ్యగారు స్పెసిఫిక్‌గా రామంతాపూర్‌లో ఇసుక లారీల గురించి చెప్పారు. దీనిపై ఖచ్చితంగా చర్య తీసుకుంటాము. తగిన విధంగా వాటి పార్కింగ్ అక్కడక్కడ ఏర్పాటు చేశారు. నా కానిస్టిట్యుయెన్సీ, ఇసుక లారీలు ఉన్న ప్రాంతంలో తగు జాగ్రత్త చర్యలు చేపట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. వెంకట రమణారెడ్డి గారు రెఫ్లెక్టర్ల గురించి చెప్పారు. వీటి అవసరం ఉంది. ఈ విషయం అధికారులకు తెలియదు అనికాదు ఇండికేటర్స్ ఏ విధంగా ఉండాలనే దానిమీద సరైన అవగాహన లేదు. ఖచ్చితంగా మార్చాలి. దీనిపై కావలసిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈవెన్ ఎడ్యుకేషన్‌లో కూడా చిన్నప్పటి నుంచీ దానిని పాఠ్యాంశాలలో పెట్టాలని మేము కూడా అనుకుంటున్నాము కాబట్టి ఆవిధంగా కూడా చేయడం జరుగుతుంది.

※ ※ ※



పోలీసు స్టేషన్ ప్రారంభోత్స సందర్భంగా శ్రీ బుచ్చయ్య చౌదరి,
శ్రీమతి జయప్రదలతో హోంమంత్రి శ్రీ టి.దేవేందర్ గౌడ్



సాహితీవేత్త సినారే, సిఎం చంద్రబాబుతో కలిసి పుస్తక ఆవిష్కరణ సభలో పాల్గొన్న హోంమంత్రి శ్రీ టి.దేవేందర్ గౌడ్



సిఎం చంద్రబాబు, హోంశాఖ కార్యదర్శి మీనాతో హోంమంత్రి శ్రీ టి.దేవేందర్ గౌడ్



ప్రభుత్వ కార్యక్రమంలో
పోలీసు ఉన్నతాధికారులతో
హోంమంత్రి శ్రీ టి.దేవేందర్ గౌడ్

వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎం
చంద్రబాబుతో హోంమంత్రి
శ్రీ టి.దేవేందర్ గౌడ్, మంత్రులు
శ్రీ అశోక్ గజపతిరాజు,
శ్రీ యనమల రామకృష్ణుడు





ప్రతిష్టాత్మక సైబర్ టవర్ ప్రాంగణంలో విదేశీ ప్రముఖులు,
రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుతో హోంమంత్రి శ్రీ టి.దేవేందర్ గౌడ్



శ్రీ చంద్రబాబునాయుడు,
శ్రీ దగ్గుబాటి వెంకటేశ్వరరావుతో,
తదితరులతో హోంమంత్రి
శ్రీ టి.దేవేందర్ గౌడ్

పోలీసు ఉన్నతాధికారులతో కలిసి
వైజాగ్ తీర ప్రాంతం పరిశీలన
చేస్తున్న హోంమంత్రి
శ్రీ టి.దేవేందర్ గౌడ్





కాలనీల సందర్శన సందర్భంగా స్థానిక నేతలు,
ప్రజలతో హోంమంత్రి శ్రీ టి. దేవేందర్ గౌడ్



సీనియర్ పోలీసు అధికారులతో హోంశాఖామాత్యులు శ్రీ టి.దేవేందర్ గౌడ్




నేషనల్ పోలీస్ అకాడమీ (అప్పా) ఆవరణలో కొత్తగా నిర్మాణమైన ఆడిటోరియం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుతో హోంశాఖామాత్యులు శ్రీ టి.దేవేందర్ గౌడ్

హైటెక్‌సిటీ నమూనాను పరిశీలిస్తున్న సిఎం శ్రీ చంద్రబాబు నాయుడు, హోంమంత్రి శ్రీ టి.దేవేందర్ గౌడ్



# బిల్లులు - చట్టాలు

**12 మార్చి, 2001**

**అంశం: 2000, క్రిమినల్ ప్రక్రియా నియమావళి (ఆంధ్రప్రదేశ్ సవరణ) ఆర్డినెన్సు రాష్ట్ర హోంమంత్రి (టి. దేవేందర్‌గౌడ్) ప్రతిపాదన**

Sir, I beg to move:

"That the Code of Criminal Procedure (Andhra Pradesh Amendment) Bill, 2001 be taken into consideration."

స్పీకర్ సర్, జీవన్ రెడ్డిగారు బాగా చదువుకున్న వ్యక్తి. లాయర్ కూడా. అధ్యక్షా, ఇది వెరీ, వెరీ, వెరీ సింపుల్ ఎమెండ్‌మెంట్. సెక్షన్ నెం.167 కి సంబంధించి ఇప్పుడున్న పరిస్థితుల్లో No Magistrate shall authorise detention in any custody under this section unless the accused is produced before him. That is what the Section says. We are not altering any single word. 'No Magistrate shall authorise detention in any custody under this section unless the accused is produced before him' will continue as it is either in the prison or through the media of electronic linkage. This is the only amendment we are bringing. All media linkage in prison as it is ఎలక్ట్రానిక్ లింకేజ్ ద్వారా ప్రొడ్యూస్ చేయడం అనేది యాక్ట్‌లో లేదు కాబట్టి, చట్టం చేసే సమయంలో ఎలక్ట్రానిక్ మీడియా సంగతి తెలియదు గనుక, ఇప్పుడు ఆ ఫెసిలిటీ వచ్చింది కనుక దాన్ని వాడుకోవచ్చునని యాక్ట్‌లో పెడుతున్నాము తప్ప మరొకటికాదు. దానికి, ఇంకొక దానికి సంబంధంలేదు. మీరు యింకో దారికిపోతున్నారు. ఫర్ ది బెనిఫిట్ ఆఫ్ ది హౌస్ నేను క్లారిఫై చేయదలచుకొని చెప్పాను.

అధ్యక్షా, సి.ఆర్.పి.సి.1973 సెక్షన్ 167కి ఒక చిన్న ఎమెండ్‌మెంటును జత చేస్తున్నాము. ఇంతకు ముందు చెప్పినట్లుగా, ఆల్‌రెడీ ఎవరైనా ఒక వ్యక్తిని ప్రొడ్యూస్ చేయాలనే దానికి ఏమీ మార్చకుండా, అదే విధంగా ప్రొడ్యూస్ చేయడానికి ఉంచి, ఈ యొక్క ఎలక్ట్రానిక్ మీడియా లింకేజీ ద్వారా ప్రొడ్యూస్ చేయడానికి కూడా అదనంగా ఒక అవకాశం కల్పిస్తున్నాము. It is an additional facility తప్ప ఉన్నదానిని, సెక్షనును ఆల్టర్ చేయలేదని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, దీనికి ప్రధానమైన కారణం, ఈ రోజున్న టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురావాలని. టెక్నాలజీ కూడా కాస్ట్‌లీ కాదు. It is a very cheap technology. ఆ

టెక్నాలజీని అందుబాటులోకి తెస్తే, అందుమూలంగా సత్వరంగా కేసులు పరిష్కారం చేయడానికి అవకాశం ఏర్పడుతుంది. కాస్టు కూడా మిగులుతుంది. రిస్కు ఉండదు. ప్రిజన్ నుంచి ఒక వ్యక్తిని కోర్టు వరకూ తెస్తూఉంటే, మధ్యలో తప్పిపోవడం, లేక పారిపోవడం వంటివి ఉంటున్నాయి. అదే విధంగా costwise వెయ్యి మంది కానిస్టేబుల్సుకి పనిపెడుతున్నాం. పెట్టినప్పటికీ పర్సంటేజీ చూస్తే 57 నుంచి 60 శాతం డిమాండును మీట్ కాలేకపోతున్నాం. కనుక ఈ సమస్య యొక్క పరిష్కారానికి వీడియోలింకేజీ ఉపయోగపడుతుంది. సహజంగా ఒక న్యూటెక్నాలజీని చూడకుండాఉంటే అనుమానాలు చాలా వస్తాయి. చేసిన పొరబాటల్లా ముందుగా గౌరవసభ్యులకు చూపించకపోవడం.

గౌరవ సభ్యులకు, ముఖ్యంగా అపోజిషన్ మెంబర్సుకు ముందుగా చూపించి ఉంటే, ఇంతకంటే మంచి పని చేసిన వాళ్లెవరూలేరని చెప్పి ఉండేవారు. ఆ అవకాశం లేకపోయింది. Even High Courtను బట్టి వారికి రాశాము because High Court concurrence ఉంటే తప్ప ఇది మనం చేయడానికి లేదు. వాళ్లకు ఫెసిలిటీ క్రియేట్ చేస్తున్నాము. గౌరవ చీఫ్ జస్టిస్‌గారు, అందరూ కూడా, because it is totally new technology కనుక ఏవిధంగా ఉంటుందని వారందరూ చూశారు. చూసిన తర్వాతనే, జనరల్‌గా పర్మిషను ఇచ్చినపుడు, అండర్ ట్రయల్ ప్రిజనర్సు కోసం ఈ ఫెసిలిటీని క్రియేట్ చేస్తున్నాము. అందుబాటులో ఉంటే, Court can use it. ఏవిధంగా వాడుకుంటారో వారు అడిగాక, while giving permission- పెట్టడానికి అవకాశం ఉన్నపుడు మెన్షన్ కూడా చేశారు. Sytstem is such a good one and such a beautiful one మనకు ఈ విధంగా హాల్‌లో స్క్రీన్ పెట్టి, ప్రిజనర్‌ను తీసుకువచ్చి, ఓపెన్ కోర్టులో ప్రజెంట్ చేస్తారు. జీవన్‌రెడ్డిగారు, ఓవైసీగారు ప్రిజనర్‌ను ఫిజికల్‌గా చూడకపోతే ఎట్లా తెలుస్తుందని అడిగారు. ఒక రూమ్ కంప్లీట్‌గా జైలులో సెపరేట్‌గా పెట్టిస్తాము. ఆ రూములో ఎన్‌టైర్ కెమెరాలో చెక్ చేసుకోవచ్చు. అక్కడ ఎవరూ ఉండరు. ఒక్క ప్రిజనర్ మాత్రమే నిలబడతాడు. ఏం చెప్పుకోగలడో అది చెప్పుకుంటాడు. Anything cross-verification చేసుకోవచ్చు. సిస్టం ఎట్లా పని చేస్తోందో కావాలంటే గౌరవ శాసనసభ్యులు చూడవచ్చు.

ప్రస్తుతం 800 కేసులకు వాడుతున్నారు. జనవరి 24వ తేదీన దీనిని ఇంట్రడ్యూజ్ చేశాము. అదే నెలలో విథిన్ సిక్స్ డేస్‌లో 180 మంది ఈ ఫెసిలిటీని వాడారు. ఫిబ్రవరిలో 805 మంది వరకూ వాడారు. మార్చ్ 12వ తేదీ వరకూ 309 మంది వాడామని అన్నారు. నియర్‌లీ 800 నుండి 900 మంది వరకూ వాడారు. హైదరాబాదు పట్టణంలో మాత్రమే ఈ అవకాశం ఉంది. ఈ సంవత్సరం మిగతా డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్స్‌లో కూడా వాడాలనే ఆలోచన మాకు ఉంది. వారందరికి ఎక్స్‌టెండ్ చేయాలనే ఆలోచన ఉంది. దాని మూలంగా, ఎక్కువమందికి ఈ అవకాశాన్ని వాడుకునే అవకాశం ఏర్పడుతుంది. ఏ ప్రిజనర్స్ దీనిని వాడుకున్నారో వారిని మేము అడిగాము. వారంతా చాలా సంతోషంగా ఉన్నారు. అనందంగానే చెప్పారు. ఉదయం తీసుకువెళ్లి కోర్ట్‌లో పెట్టి ఎప్పుడో సమయం వచ్చిన తరువాత వరకూ ఉండి నానా ఇబ్బందులను ఎదుర్కొనేవారమని, కానీ ఈనాడు అరగంటలో వస్తున్నారు, రిమాండ్ ఎక్స్‌టెన్షన్ అన్నీ కూడా వెంటనే జరుగుతోందని అంటున్నారు. ఫుల్‌స్క్రీన్ లోపల రూమ్‌లోకి మనిషి వస్తూ ఉంటే మొత్తం

చూపుతూ ఉన్నారు. మాట్లాడుతూ ఉన్నారు. ఓపెన్‌గానే మాట్లాడుతూ ఉన్నారు. ఫ్రీగా మాట్లాడడానికి అవకాశం ఉంది. ఇది చాలా మంచి సిస్టం. దీనికి మనరాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి వచ్చి చూస్తూ ఉన్నారు. వారు వారి రాష్ట్రాలలో కూడా ఈ సిస్టమ్ ఇంట్రడ్యూజ్ చేయాలని అనుకుంటున్నారు. ఆ విధంగా ఇది బాగా పాపులర్ అయ్యింది. వేరే వారి నుండి డిమాండ్ ఉంది. మాకున్న జడ్జెస్ నుండి కానివ్వండీ, జైలర్స్ నుండి కానివ్వండి తమ వద్ద పెట్టాలని త్వరగా పెట్టాలని ఆవిధంగా ప్రెషర్ బిల్డప్ అవుతోంది. మా వద్ద ఉన్న డబ్బు పొజీషన్ చూడాలి. ప్రిజన్ డెవలప్‌మెంట్ బోర్డ్‌ని కూడా శాసనసభలో త్వరగా తేబోతున్నాము.

దానికి సంబంధించి బోర్డ్‌కి కొంత పవర్ ఇవ్వబోతున్నాము. ఫైనాన్షియల్ పవర్స్ ఇవ్వబోతున్నాము. అప్పుడు కొంచెం ఫ్లెక్సిబిలిటి మాకు వస్తుంది. ఇతర ప్రాంతాలలో కూడా ఇది ప్రవేశ పెట్టాలని ప్రభుత్వ ఆలోచన. గౌరవ సభ్యులు జీవన్‌రెడ్డిగారు చెప్పినట్లు, ఒకవేళ ఒక వ్యక్తి వీడియో లింకేజ్ నాకు అవసరంలేదు అంటే, స్ట్రేయిట్ అవే నార్మల్ కోర్ట్‌లో ఎప్పుడూ తీసుకువెళ్లేటట్లుగా, అంటే ఈ రోజు ఉన్న ఫెసిలిటీ ప్రకారంగా వెళ్లడానికి అవకాశం ఇస్తున్నాము. We are not barring it. As it is whatever facility is available in prison today, it wil continue. This is only an additional facility. I am repeating this. It is only an additional facility for the judiciary as well as the accused.

ఆ విధంగా ఒక అడిషినల్ ఫెసిలిటిని క్రియేట్ చేయడానికి మాత్రమే పెట్టడం జరిగిందని తమ ద్వారా వారికి తెలియ చేస్తున్నాను. టెక్నాలజీ మాకు అందుబాటులోకి వచ్చింది కాబట్టి, దానిని వాడుకునేలా చేస్తున్నాము. దీనిమూలంగా టైమ్ కూడా కలిసివస్తుంది. కాస్ట్ ఫ్యాక్టర్ కూడా చాలా తక్కువ. కాబట్టి పర్ పర్సన్ ఎంత అవుతుందనేది వర్కవుట్ చేస్తున్నాము. దీనికి లక్షల రూపాయలు కావడంలేదు? Even there are people who are coming forward in privater sector. ప్రైవేట్‌సెక్టార్ వారు ముందుకు వచ్చి మేము సిస్టంని మెయిన్‌టైన్ చేస్తాము, రెంట్ ఇవ్వండని అంటే అదే రెంటల్ బేసెస్‌లో మేము ఎరెక్ట్ చేయించాము. ఆ విధంగా ఇంకా తక్కువ ధరకు చేస్తే, పెద్ద ఎత్తున చేస్తే, చీపెస్ట్ చీప్ రు. 40,000 నుండి 70,000ల వరకూ అతి తక్కువ ధరకు ఈ సిస్టంని ఆపరేట్ చేస్తామని అంటున్నారు, వారే మెయిన్‌టైన్ చేయడానికి అవకాశం ఉంది. దీనిమూలంగా, పెద్ద ఎక్స్‌పెండిచర్ లేకుండా, చాలా తక్కువ ధరతో ఇది వన్ ఆఫ్ ది బెస్ట్ సిస్టం అనీ, మనం ఇంట్రడ్యూజ్ చేసిన వారమవుతామని తెలియచేస్తున్నాను. ఆసియాలోనే, ఈ దేశంలోనే పెట్టాము. Everybody is following it. We are getting lot of enquiries. We wanted to introduce that system.

ఆ విధంగా వస్తుంది. I am very proud to introduce this system for the first time in the entire country అని చెప్పి తమ ద్వారా గౌరవ శాసనసభ్యులకు తెలియచేస్తున్నాను. Kindly approve this one. దీని మూలంగా, మనందరికి మంచి పేరు వస్తుంది. జీవన్‌రెడ్డిగారు, ఓవైసీగారు వస్తామంటే రేపంటే రేపే కోర్ట్ కయినా, జైలుకయినా వెళ్లిచూద్దామంటే చూసొద్దాము. Whichever facility you want to see, wherever you want to go and whichever jail

is nearer, you please tell me. నేను తీసుకు వెళతాను, అక్కడ వారిని ఒకసారి చూడమనండి, చూసిన తరువాత, లేటరాన్ మాట్లాడుదాము.

అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు చాలా మంది మాట్లాడారు. అచ్చన్నాయుడుగారు, జీవన్ రెడ్డిగారు, బైరెడ్డి రాజశేఖరరెడ్డిగారు, కిష్టారెడ్డిగారూ మాట్లాడారు. ఇంచుమించుగా ఈ సిస్టమ్స్‌ను అర్థం చేసుకోగలిగిన వారి విషయంలో పరవాలేదు. బహుశ, సిస్టమ్ తెలియదు కనుక, సిస్టమ్ ఏ విధంగా ఫంక్షన్ అవుతుందో తెలియదు కనుక ఇక్కడ కొంత కన్‌ఫ్యూజ్ అవుతున్నారు. ఇక్కడ ఒకసారి ఆలోచనచేస్తే, అసలు సెక్షన్‌ను ఎందుకు ఇంట్రడ్యూస్ చేసారు, కాన్‌స్టిట్యూషన్ మేకర్స్ యొక్క ఉద్దేశ్యం ఏమిటి అనే దాంట్లోకి వెళ్లడం లేదు. This Section is a very good Section. ఆ సెక్షన్ ఉండాల్సిన సెక్షన్, ఉంటున్న సెక్షన్.

I am not disputing. At any cost, I am not interfering into the Section. నేను ఒకటే అంటున్నాను. మీకు అడిషనల్‌గా ఒక ఫెసిలిటీ ఇస్తున్నాను. ఈ ఫెసిలిటీస్‌ను వాడుకుంటే వాడుకోవచ్చు, వాడుకోకపోతే, వాడుకోకపోవచ్చు. వీడియోలింకేజ్ ఫెసిలిటీని వాడుకోవడానికి అవకాశం ఇస్తున్నాము. నువ్వు ట్రైన్‌లో వెళ్లడానికి, కారులో వెళ్లడానికి, బస్సులో వెళ్లడానికి, ఎడ్లబండిలో వెళ్లడానికి ఫెసిలిటీస్ ఉన్నాయి. మేము ప్లెయిన్ ఇస్తున్నాము. ప్లెయిన్‌లో కూడా పోవచ్చు. వాడుకుంటే వాడుకో, లేకపోతే లేదు. నాకు ఇదే పద్ధతిఉంది, 300 సంవత్సరాల క్రితం ఈ యాక్ట్ ఫ్రేమర్స్ బాగా ఆలోచన చేసారంటే, 300 సంవత్సరాల క్రితం వీడియో వస్తుందని ఊహించలేదు. ఈ ఎలక్ట్రానిక్ మీడియా కూడా ఊహించలేదు.

**సిస్టమ్ ఏ విధంగా ఫంక్షన్ అవుతుందో తెలియదు కనుక ఇక్కడ కొంత కన్‌ఫ్యూజ్ అవుతున్నారు. ఇక్కడ ఒకసారి ఆలోచనచేస్తే, అసలు సెక్షన్‌ను ఎందుకు ఇంట్రడ్యూస్ చేసారో తెలుసుకోవాలి.**

ఈనాడు కరెంట్ పోతే ఎలా చేస్తారని అంటే, అసెంబ్లీ నడుస్తోంది, వీడియో కెమోరాలు పెట్టారు, కరెంటుపోతే వీడియో కెమెరాలు పెట్టినందున మనందరం అసెంబ్లీ ప్రొసీడింగ్స్ ఏమయినా మానేస్తున్నామా? మనం ఎక్కడున్నా ఆలోచన చేయాలి. It is only a facility that we are creating. One more instrument we are giving to them. జ్యుడీషియరీని వాడుకుంటారు. అక్యూజ్డ్ నేను నీకే చెప్పదలచుకున్నానని అంటే, It is for the Judge ఆయన అతన్ని నా వద్దకు, కోర్టుకు తీసుకురండని అంటే immediately, they will order him to produce before him.. There is no necessity at all, we will be creating unnecessary confusion if we add that one.

ఒకవేళ వారు ఇటువంటి ప్రొవిజన్ ఉందని అంటే, జీవన్‌రెడ్డిగారు అన్నట్లుగా, ఆప్షనల్ ప్రొవిజన్స్ మనం ఇంట్రడ్యూజ్ చేయడం మొదలు పెడితే, ఒరిజినల్ సెక్షన్ లోపల మనం ఇంటర్‌ఫియిర్ అయినట్లు అవుతుంది. కాబట్టి we are not at all interfering in the section at all. నాకు అక్కర్లేదు. మీరు ఇన్ అడీషన్ ఇన్‌పర్సన్‌ని ప్రొడ్యూజ్ చేసుకోవడానికి ఈసెక్షన్ అలౌ చేస్తుంది. ఇన్‌పర్సన్‌తో బాటు ఒకవేళ తెలుపుకుంటే, వీడియోలో చేసుకోవడానికి అవకాశం

ఇస్తున్నాము. ఇదికూడా వాడుకుంటేనే అని అంటున్నాము. ఆక్ట్‌లో ప్రొవిజన్ లేనందువల్ల అడిషనల్ ఫెసిలిటి మేము పెడుతున్నాము తప్ప మరొకటికాదు. We are not at all interfering into the secion. మేముసెక్షన్‌ని క్వశ్చన్ చేయడం లేదు సెక్షన్‌ని ఆల్టర్ చేయడంలేదు. సెక్షన్‌ని ఏమాత్రమూ ముట్టుకోవడం లేదు. Video linkage వాడుకోవడానికి అవకాశం కల్పిస్తున్నాము తప్ప మరొకటికాదు. మేము ఎక్కడ సెక్షన్ చేంజ్ చేసామో చెప్పమనండి. I am putting a question to you మేము సెక్షన్‌ని ఎక్కడ ఆల్టర్ చేసాము? ఇప్పుడున్న ఫెసిలిటి దెబ్బతినడానికి ఎక్కడయినా అవకాశం ఉందా? Then I will agree. అది చెప్పండి.

అధ్యక్షా, నేను చెప్పాను. It is nothing but providing facilities to the accused. 1400 మంది ఈ ఫెసిలిటీస్‌ని వాడుకున్నారు. That information I have. నేను కూడా ఇంటరాక్ట్ అయిన తరువాత ఒక పది మందో, ఐదు మందో దీని మూలంగా యిబ్బందిగా ఉందనో, ఫెసిలిటీస్ బాగాలేవనో అన్నారు. మిగిలినవారు, They are so happy. ఎంత బాఉందంటున్నారంటే, మాకు టైము సేవ్ అవుతున్నది. వాళ్లకు రిమాండ్ ఎక్స్‌టెన్షన్‌కుగాను ఒక అరగంటో, 10 నిమిషాలో మాత్రమే సరిపోతున్నది. ఎక్కడా యిబ్బంది లేదు. That is a facility. అదనంగా యాడ్ చేశాము. గౌరవశాసన సభ్యులకు నేను చాలా స్పష్టంగా చెప్పదలచుకున్నది ఒకటే. మేము ఏసెక్షనును ఆల్టర్ చేయలేదు. ఎక్కడా దాని ఉద్దేశ్యాన్ని మార్చలేదు. ఎడిషినాలిటీస్‌ను తీసుకురాలేదు. ఉన్న దాంట్లో ఎలాటి మార్పులూ చేర్పులూ చేయకుండా, వీడియో లింకేజ్ ఫెసిలిటీని కూడాపెట్టడం జరిగింది. కావాలంటే ఒకసారి మళ్లీ రిపీట్ చేస్తాను. "either in person or through the medium of electronic video linkage" అన్న సింగిల్ సెంటెన్స్ తప్ప ఇంకోటి కాదని తెలియజేస్తున్నాను.

We are not going into depth at all. ఐ. పి. సి. లోగానీ యిందులో ఉన్న సెక్షన్‌లో గానీ ఎక్కడా మేము ఆల్టర్ చేయలేదు. రిగరస్ ఇంప్రిజన్‌మెంటా, సింపుల్ ఇంప్రిజన్‌మెంటా అన్నది, ఆ సెక్షనులోకి పోదలచుకోలేదు. ఒక ఫెసిలిటీ మాత్రం యిచ్చాము. If the judiciary wants, it can use that facility. లేదంటే, మాకు అక్కరలేదని, ఓన్లీ కంపల్సరీ ఇన్‌పర్సన్ చూడదలచుకున్నాను అనివారు అంటే, He will be produced before the Magistrate. There is no other option. Definitely he will be produced before the Magistrate. It is very clear.

అధ్యక్షా, మైసురారెడ్డిగారు డాక్టరో, లాయరో నాకు తెలియదు. చిన్న టెక్నికాలిటీని పట్టుకుని ఇది Adding itself is a small amendment. కాదా? I am not altering ఇన్‌టెన్షల్‌గా కాని మరోలాగానీ సెక్షన్‌లో ఎక్కడా మార్పులు తీసుకురాలేదని తెలుపుతున్నాను.

I will give one example. When I was the Revenue Minister రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌ను కంప్యూటరైజ్ చేశాము. కంప్యూటర్స్‌ను కొన్నాము. The system is now functioning very well. అప్పుడు మైసురారెడ్డిగారు ఇక్కడ లేరు. అయినా యిప్పుడు వారికి అనుమానం వచ్చినట్లుగా, ఆనాడు అక్కడ వ్యక్తికి అనుమానం వచ్చింది. ఆయన రిజిస్ట్రేషన్ అన్నది మాన్యుయల్‌గా రాయాలిగానీ, యిక్కడ ఎక్కడా కూడా కంప్యూటరనే పదంలేదు. కనుక we can-

not use the Computer అన్నారుట. అప్పుడెప్పుడో తయారు చేసిన రిజిష్ట్రేషన్ యాక్టుకు కంప్యూటర్ సంగతి, టైప్‌రైటర్ సంగతి, పెన్ సంగతి తెలియదు. అలాంటప్పుడు ఆ యాక్ట్ తయారు చేయబడింది. Then we had to bring amendment. "Using with Computer" అనే పదాలు వాడవలసి వచ్చింది. This video linkage is the latest technology. ఇది లేటెస్ట్‌గా వచ్చిన టెక్నాలజీ. ఏడెనిమిది సంవత్సరాల నుంచి వచ్చిన టెక్నాలజీ. దీనిని వాడుకోవడానికి పెట్టాముగానీ వేరొకటి కాదని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఒవైసీగారు, ఇంద్రసేనారెడ్డిగారూ, రఘువీరారెడ్డిగారు, అడిగినట్లు కోర్ట్‌లో పెట్టవచ్చు, పెడుతున్నాము. ఆల్‌రెడీ చెర్లపల్లిలో మేము ఒక జైలును ఏర్పాటు చేశాము. అక్కడే కోర్టుహాలును కూడాపెట్టాము. ఇవి పెట్టేందుకుగాను జైళ్లలో కొత్తరూము వసతి ఉండాలని అనుకుంటున్నాము. అందుకోసం ప్రత్యేకంగా కోర్ట్ హాలును ఔట్‌గేట్ ప్రక్కన పెడుతున్నాము. కాక పోతే జడ్జిగారక్కడికి రావాల్సి ఉంటుంది. అందుకు హైకోర్ట్ వారు ఒప్పుకోవాలి. అక్కడికి శనివారంగానీ, మరో రోజుగానీ వాళ్ల ఇష్టంవచ్చిన రోజు వెళ్లవచ్చు. అది కోర్ట్‌వారి, జైలువారి ఇష్టం. ఇందులో మాకెటువంటి హక్కులేదు. ఆవిధంగా వారు కేసు డిస్పోజ్ చేయడానికి అవకాశం ఉంది. అక్కడెక్కడా మన ఇంటర్ఫియరెన్సు లేదు.

రఘువీరారెడ్డిగారు ఈ డిస్క్రిమినేషన్ ఎవరికి ఉందని అడుగుతున్నారు. It is not a discrimination. దానిని నేను క్లియర్ చేస్తున్నాను. It is a facility for the Court. It is a facility for the accused. వారు వాడుకోవచ్చు. ఆ విధంగా వారు చేయడానికి, జడ్జిగారు జైలుకు వెళ్లి అక్కడే తయారు చేయడానికి, డిస్పోజ్ చేయడానికి, ట్రాప్ చేయడానికిగానీ యివేవీ అడ్డంరావు. ఈ ఫెసిలిటీఉంది. దానిని వారు వాడుకుంటే వాడుకుంటారు లేక పోతే లేదు. We are not going to insist. Who am I to insist the Court to use this facility? It is only the facility provided to the Court. It is for the Magistrate to utilise the facility.

అధ్యక్షా, ఇట్ ఈజ్ వెరీస్మాల్ ఎమెండుమెంటు, ఈ బోస్టన్ స్కూలు లోపల నార్మల్‌గా 16 నుంచి 21 సంవత్సరాల బాలనేరస్థులను పెడుతూ ఉంటారు. అది మనందరకి తెలుసు, 1925 యాక్ట్‌లో 2 ప్రొవిజన్సు కాంట్రడిక్టరీగా ఉన్నాయి. 21 సంవత్సరాల లోపల ఉన్న పిల్లలను ఇక్కడ పెట్టాలని యాక్ట్ చెబుతాఉన్నది. మినిమమ్ 2 సంవత్సరాలు మ్యాగ్జిమమ్ 5 సంవత్సరాలు ఇంప్రజన్‌మెంటు ఉన్న వాళ్లను తీసుకొనిరావాలి అని యాక్ట్‌లో పెట్టారు. కొన్ని కేసుల్లో మనకు ఎటువంటి సిట్యువేషన్ వచ్చింది అంటే 21 సంవత్సరాలు పూర్తి చేసుకొని సపోజ్ 20 సంవత్సరాల 11 మాసాల 15 రోజులకు అతను కన్‌విక్ట్ అయినట్టుగా జడ్జిమెంటు వస్తుంది. జడ్జిమెంటు రాగానే వెంటనే అతన్ని అక్కడకు మార్చాలి. ఆ యొక్క స్కూలుకి వెళ్లడానికి అతనికి ఎల్జిబులిటీ ఉంటుంది. కాని ప్రొసీజర్ ప్రకారం గవర్నమెంటు మస్ట్ ఆర్డర్ ఇట్. దానికి జైలర్ వాళ్లు అందరు కలసి జడ్జిమెంటు వచ్చింది కనుక ఇతన్ని అక్కడకు పంపడానికి నాకు ఆర్డరు ఇవ్వండని ప్రభుత్వం దగ్గరకు వస్తారు.

ఇది సెక్రటేరియట్‌కు వస్తుంది అక్కడ ఫైల్సు నడిచే విషయం అందరికి తెలుసు అక్కడ 2,3 నెలలు పడుతుంది. అప్పుడు ఇటు వంటి సిట్యుయేషన్‌లో ఈ యొక్క 21 సంవత్సరాలు ఎట్లా

మీరు ఓవర్‌కమ్ చేస్తారు అనేది ఒక సమస్య వచ్చినప్పుడు దెన్ కోర్టువారు అందరు అబ్జర్వేషన్ చేశారు. సెక్షన్ ఛేంజి చేసుకుంటే సరిపోతుందని అన్నారు. అప్పుడు మేము ఒక సెక్షన్‌లో 21 సంవత్సరాల రెండు నెలలు ఒక వేళ వచ్చివేస్తే ఆ రెండు నెలల కాలం అతడు ఉండడానికి తప్ప ఇంకొకటి ఉండకుండా, ఈ యొక్క ambiguity రెండు సెక్షన్సులో తొలగించడానికి చేసినటువంటి ఒక చిన్న ఎమెండుమెంటు తప్ప ఇంకొకటి కాదని చెప్పి తెలియచేస్తున్నాను. నరసింహయ్యగారు కరెక్ట్‌గా చెప్పారు. కాకపోతే చిన్న పిల్లలను, పెద్దవారిని ఒక పీరియడ్ దాటిన తరువాత క్లబ్ చేస్తారేమోనని వారికి అనుమానం.

న్యాయం అనేది సమానంగా ఉండాలి. మన డిలే వలన, మన ప్రొసీజురల్ ప్రాబ్లమ్స్ వల్ల వారికి అన్యాయం జరగకూడదు. ఈ విధంగా జరగడం చాలా అరుదు. ఎవరికో, ఎప్పుడో ఇది జరుగుతుంది. అందరికీ ఈ విధంగా జరగదు. 21-23 సంవత్సరాల్లో తప్పనిసరిగా శిక్ష పూర్తవ్వాలి. మనకుండే సమస్యల వల్ల 15 రోజులు డిలే అయితే ఆ 15 రోజులే ఎక్స్‌టెన్షన్ ఇస్తాము. ఒక నెల డిలే అయితే ఆ నెల మాత్రమే ఎక్స్‌టెన్షన్ ఇస్తాము. అంతే తప్ప మరొక్క రోజు కూడా వారిని అక్కడే అట్టిపెట్టము. డిలే పీరియడ్ ఎంత వరకు ఉంటే అంత వరకు మాత్రమే ఎక్స్‌టెన్షన్ ఇస్తాము. we have taken that care. ఆ విధంగానే చేస్తాము.

**22 మార్చి, 2001**

### అంశం: 2001, ఆంధ్రప్రదేశ్ జైళ్ల అభివృద్ధి మండలి బిల్లు<br>రాష్ట్ర హోంమంత్రి (టి. దేవేందర్‌గౌడ్) ప్రతిపాదన

అధ్యక్షా, "ఆంధ్రప్రదేశ్ జైళ్ల అభివృద్ధి మండలి బిల్లు, 2001ను పరిశీలనలోకి తీసుకొనవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను"

అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో జైళ్లలో మౌలికసదుపాయలు పెంచాలనే ఉద్దేశ్యంతో ఈయొక్క ప్రతిపాదన తీసుకురావడం జరుగుతున్నది. ఎప్పుడో బ్రిటీష్ కాలంలో, నిజాంకాలంలో కట్టినటు వంటి జైళ్ల కండిషన్సు ఒకసారి చూసినట్లయితే మౌలిక సదుపాయాలు లేకుండా వెల్తురు లేకుండా చాలా భయంకరమైనటువంటి పరిస్థితులు చాలామటుకు కంటిన్యూ అవుతాఉన్నాయి. రాష్ట్రం మొత్తంలో సబ్‌జైల్సు, సెంట్రల్‌జైల్సు అన్నీకలిపి 168 జైల్సు ఉన్నాయి. ఆయొక్క జైళ్ల పరిస్థితి చూస్తే కనీససౌకర్యాలు లేని కారణంగా సమాజంలో తప్పు దోవపట్టిన అభాగ్యులు శిక్షను అనుభవిస్తున్న వ్యక్తులు ఆ జైళ్లకు వెళుతున్నారు. వాళ్ల పరిస్థితి చాలా దారుణంగా ఉంటున్నది. వారిలో పరివర్తన రాకుండా చాలా మంది అనారొగ్యానికి గురికావడం అక్కడి పరిస్థితులు, వాతావరణం, వారిలో పరివర్తన కాదుకదా ఇంకా చాలా కఠినంగా నానారకాలైన ఇబ్బందులు కలుగచేసే పరిస్థితులు, వాతావరణం చాలా ప్రాంతాలలో ఉన్నది.

అయితే వీటన్నింటినీ ఒకేసారి మనం మార్చాలంటే చాలా డబ్బు ఖర్చవుతుంది. ఇప్పటికే

బడ్జెట్‌లో రూ.73 కోట్లు ప్రతిపాదన చేయటం జరిగింది. బడ్జెట్‌లో ఇచ్చిన డబ్బులు పూర్తిగా శాలరీస్‌కు, నేరస్తుల భోజనాలకు సరిపోతోంది. సుమారు 13,000 మంది నేరస్తులు ఉన్నారు. ఈ డబ్బంతా ఆ విధంగా సరిపోవటంవల్ల జైళ్లలో ఎమినిటీస్ పెంచుకోవటానికి ఏమాత్రం సరిపోవటం లేదు. సమస్య మనముందు చాలా పెద్దదిగా ఉన్నది. కనుక జైళ్లలో ఎమినిటీస్ ఇంప్రూవ్ చేసుకోవాలంటే ఒకబోర్డ్‌ను క్రియేట్ చేసి ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ నుండి కొంత డబ్బు, కొన్ని ఆస్తులను డిస్పోజ్ చేయటం ద్వారా ఆర్థిక వనరులను సమకూర్చుకుని మంచి ప్రిజన్స్ కొన్ని కట్టి, ఉన్న ప్రిజన్స్‌లో మౌలిక సదుపాయాలు కల్పింపచేయాలనే ఉద్దేశ్యంతో ఈ బిల్లును తీసుకురావడం జరిగింది. చాలా జైళ్లు ఈరోజు ఓవర్ క్రౌడెడ్‌గా ఉన్నాయి. చాలా జైళ్లలో ప్రిజనర్స్‌కు కావలసిన మౌలిక సదుపాయాలతోపాటు ఎకనమిక్ యాక్టివిటీ కూడా ఎవరికీ ఉండటం లేదు.

ఏవిధమైన ఎకనమిక్ యాక్టివివటీ లేని కారణంగా, ఎటువంటి పనీ లేని కారణంగా చేసిన నేరం గురించి మరియు వారి కుటుంబం గురించి ఆలోచిస్తూ ఎక్కువ సమయం గడుపుతున్నారు. కనుక ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోవటానికి ఎకనమిక్ యాక్టివిటీ ఏదైనా ప్రవేశ పెడితే బాగుంటుందని ప్రభుత్వం ఆలోచన చేసింది. మొదట్లో చాలా జైళ్లలో ఈవిధమైన కార్యక్రమం ప్రవేశపెట్టాము. సోప్‌మేకింగ్ వంటి చిన్న చిన్న పరిశ్రమలు, కాటేజ్ ఇండస్ట్రీస్ ప్రవేశపెట్టటం జరిగింది. కాని ప్రభుత్వంలో ఉన్న నియమనిబంధనలు చాలా ఇబ్బందికరంగా ఉండటంవల్ల వాటి నిర్వహణలో చాలా ఇబ్బందులు ఎదురయ్యాయి. అక్కడ తయారైన వస్తువు అమ్మిన తరువాత డబ్బు ట్రెజరీకిరావాలి, తరువాత మెటీరియల్ కొనుగోలు చేద్దామనుకుంటే మరలా గవర్నమెంట్ వద్దకు వచ్చి ఆర్డర్ తీసుకుని, డబ్బు తీసుకుని మెటీరియల్ కొనుగోలుచేయాలి.

ఈ ప్రొసీజర్ ఇబ్బందికరంగా ఉండటంవల్ల దరిదాపు ఈ యాక్టివిటీ ఆగిపోయిందనే చెప్పవచ్చు. ప్రిజనర్స్‌కు పనిచేసుకునే అవకాశం కల్పించినట్లయితే వారికి కొంత ఆర్థికబలం కూడా చేకూరుతుంది. వారికి పూర్తి స్థాయిలో నైపుణ్యం వచ్చినట్లయితే జైలు నుండి బయటకు వచ్చిన తరువాత సమాజంలో అటువంటి పని ఏదైనా చేసుకుని బ్రతకటానికి అవకాశం ఉంటుంది. ఈవిధంగా సమాజానికి లాభం చేకూరుతుంది. అయితే గతంలో ప్రారంభించబడిన ఈ ఎకనమిక్ యాక్టివిటీస్ కొన్ని ప్రొసీజురల్ ప్రాబ్లమ్స్ వలన ఈనాడు సరైన పద్ధతిలో నడవటంలేదు. కాని బోర్డులు ఏర్పడటం వలన ఈ ప్రొసీజర్ నుండి కొంత వరకు రిలీఫ్‌వస్తుంది. డెసిషన్ మేకింగ్ అంతా డీసెంట్రలైజ్ అవుతుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు దీనికి చైర్మన్, జైళ్ల శాఖామంత్రి వైస్ చైర్మన్ మరియు ముఖ్యమైన సెక్రటరీస్ అందరూ మెంబర్స్‌గా ఉన్నారు కాబట్టి అక్కడ వారు ఇమ్మీడియెట్‌గా నిర్ణయాలు తీసుకోవటానికి అవకాశం ఉంటుంది. జైళ్ల క్రింద చాలా ల్యాండ్స్ ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న జైళ్లు చాలావరకు 100 సంవత్సరాల క్రితం, 150 సంవత్సరాల క్రితం, 200 సంవత్సరాల క్రితం నిర్మించబడినవి.

ఆనాడు ఇప్పుడు ఉన్నన్ని హేబిటేషన్స్ ఉండేవికావు. జైళ్లు ఊరికి బయటకట్టారు. కాని అర్బనైజేషన్ మూలంగా ఈనాడు ఆజైళ్లన్నీ సిటీ మధ్యలోకి వచ్చాయి. ల్యాండ్ వేల్యూ పెరిగిపోయింది. కాని ఆజైళ్లలో సరైన ఎమినిటీస్ లేవు. ఆరోజుల్లో బ్రిటీష్‌వారు, నైజాం నవాబులు

ఇచ్చే శిక్షలు కఠినంగా ఉండేవి. నేరం చేసిన వారిని కక్షసాధింపు ధోరణిలో కఠిన శిక్షలకు గురిచేసేవారు, ఎటువంటి ఫెసిలిటీస్ కల్పించే వారుకాదు. కాని నేడు పరిస్థితులు మారిపోయాయి. ఆ ల్యాండ్స్ వేల్యూ పెరిగిపోయింది కాబట్టి వాటిని డిస్పోజ్ చేస్తే చాలా చక్కగా క్రొత్త జైళ్లు కట్టుకోవటానికి అవకాశం ఉన్నది.

ఇదే శాసనసభలో జైళ్లలో ఏర్పాటు చేసే వీడియో లింకేజ్ ఫెసిలిటీ గురించి చర్చించటం జరిగింది. సర్వేలెన్స్ కొరకు కూడా పరికరాలను తెచ్చుకోవటానికి అవకాశం ఉంటుంది. అటువంటివన్నీ సమకూర్చుకోవచ్చు. చిత్తూరు జిల్లాలోని జైలులో గోడ10 అడుగుల ఎత్తు కూడా లేదు కాబట్టి నేరస్థులు ఎక్కి పారిపోయారు. 18 అడుగుల నుండి 20 అడుగుల వరకు గోడల ఎత్తు ఉండాలి. జైళ్ల సంఖ్య ఎక్కువగా ఉండటంతో డబ్బు సరిగా ఇవ్వలేకపోతున్నాము. బోర్డ్‌ను క్రియేట్ చేసుకుని, ల్యాండ్స్‌ను డిస్పోజ్ చేసుకుని, ఎకనమిక్ యాక్టివిటీని పెంచుకుంటే ప్రిజన్స్‌ను ఇంప్రూవ్ చేసుకోవచ్చు, ప్రిజన్స్‌లోని కండిషన్స్ ఇంప్రూవ్ చేసుకోవచ్చు. నేరస్తులలో పరివర్తన తీసుకురావటానికి ప్రయత్నిస్తున్నాము.

**జైళ్ల సంఖ్య ఎక్కువగా ఉండటంతో డబ్బు సరిగా ఇవ్వలేకపోతున్నాము. బోర్డ్‌ను క్రియేట్ చేసుకుని, ల్యాండ్స్‌ను డిస్పోజ్ చేసుకుని, ఆర్థిక కార్యకాలాపాలు పెంచుకుని జైళ్లను మెరుగు చేస్తాం.**

జైళ్లలో ఎకనమిక్ యాక్టివిటీ చేసుకుంటూ యోగాలో, మెడిటేషన్‌లో శిక్షణ ఇప్పించినట్లయితే ఇది సాధ్యమౌతుంది. కొన్ని రెలిజియస్ ఇన్‌స్టిట్యూషన్స్ కూడా వస్తున్నాయి, వాటిని కూడా ఎలౌ చేస్తున్నాము. మంచి ఫలితాలు వస్తున్నాయి. ఎందుకంటే కావాలని నేరం చేసే వారి సంఖ్య చాలా తక్కువ. అనుకోకుండా ఆసమయంలో ఏదో పొరపాటు జరిగో, భావోద్వేగంలోనో, ఎమోషన్‌లోనో నేరం చేయటంవలన శిక్షపడుతుంది. అటువంటి వారు శిక్షను అనుభవిస్తూ చాలా బాధపడుతుంటారు. అటువంటి వారిలో చైతన్యం తీసుకు వచ్చి మార్చగలిగితే సమాజం ప్రశాంతంగా ఉంటుంది. బయటకు వెళ్లిన తరువాత వారు మరలా నేరం చేయకుండా చేయటానికి ఇందులో చాలా మార్పులు ప్రవేశపెట్టాము. ఆ మార్పులను తీసుకురావటానికి ఇది అనుకూలంగా ఉంటుంది. డెసిషన్ మేకింగ్ చాలా ఈజీగా ఉంటుంది.

ఆ విధంగా బోర్డ్ క్రియేట్ చేసినట్లయితే సౌలభ్యంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో, వారిని మామూలు వ్యక్తులుగా బయటకు తీసుకురావచ్చనే ఉద్దేశ్యంతో మేము ఈవిధంగా ప్రయత్నిస్తున్నాము. మన రాష్ట్రంలో రెండు ఓపెన్ ఎయిర్ జైళ్లు ఉన్నాయి. ప్రతి జిల్లాలో ఒక ఓపెన్ ఎయిర్ జైలు పెట్టాలని ఆలోచిస్తున్నాము. నేరస్తులలో వ్యవసాయం బ్యాక్‌గ్రౌండ్‌తో వస్తున్నవారు ఎంతోమంది ఉన్నారు. నేరస్థుల ప్రవర్తన బాగున్నట్లయితే వారిని ఓపెన్ ఎయిర్ జైళులో పెట్టినట్లయితే వారికి కూడా పని ద్వారా కొంత ఆదాయం వస్తుంది. వారు కూడా బిజీగా ఉంటారు. మంచి పరివర్తన తీసుకు వచ్చే విషయంలో రిలిజియస్ ఇనిస్టిట్యూషన్స్ సహాయం కూడా తీసుకుంటున్నాము. ఈ విషయంలో ఒక కమిటీని వేయాలని అనుకుంటున్నాము. వారిలో మంచి

పరివర్తన వచ్చినట్లయితే మన ఉద్దేశం నెరవేరినట్లే. సమాజంలో ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు కల్పించరనే నమ్మకం మనకు వచ్చినట్లయితే మనకు ఉన్న పవర్స్ ఉపయోగించి శిక్షా కాలానికి కొంత ముందుగానే వారిని రిలీజ్ చేయటానికి అవకాశం ఉంటుంది. కంపల్సరీగా వారిని ఎడ్యుకేషన్ ఇప్పించాలని అనుకుంటున్నాము. ఇటువంటి చిన్న చిన్న విషయాలలో, సౌకర్యాల కల్పనలో డెసిషన్ తీసుకోవటానికి ఈజీగా ఉంటుందనే ఉద్దేశ్యంతో ఈ బోర్డు ప్రతిపాదన మీముందు పెట్టడం జరిగింది. ఇదిమంచి బిల్లు, ప్రోగ్రెసివ్ బిల్లు. ఈ బిల్లు విషయమై గౌరవసభ్యులందరూ ఆలోచించవలసినదిగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు ఈ బిల్లును సమర్థిస్తూ కొన్నిసూచనలు చేశారు. గౌరవ సభ్యులు చాలామంది జైళ్ల పరిస్థితి చెప్పారు. కొంతమంది ఖైదీలతో మాట్లాడిన అనుభవాలు కాని, జైళ్లు సందర్శించినప్పటి అనుభవాలు కాని చెప్పారు. నేను 6 సార్లు జైల్స్ అన్నీ విజిట్ చేసి రావడం జరిగింది. కనుక అదికూడా ఒక అనుభవమే. ఇంటరాక్టింగ్ విత్ ది ప్రిజనర్స్, జైలుకుపోయి, జైలులోశిక్ష అనుభవించే వారిని చూడడానికి వెళ్లడం జరుగుతుంది. అదీ ఒక అనుభవమే. అదే కాకుండా అనేక సందర్భాలలో వెళుతుంటాము. ఆ విధంగా వారి అనుభవాలు దృష్టిలో ఉంచుకుని మంచి సూచనలు చేశారు. గౌరవ సభ్యులతో ఏకీభవిస్తున్నాను. పరిస్థితి చాలా బాగుంది. జైలులో ఎలాంటి ఇబ్బందీ లేదు, నేరస్తులు అంతా పరివర్తన చెందుతున్నారు – ఎలాంటి సమస్యలు లేవు అని నేను చెప్పడంలేదు. సమస్యలున్నాయి. ఇబ్బందులు ఉన్నాయి. వాటిని ఏవిధంగా అధిగమించాలనేది మన ముందుఉన్న ప్రధానమైన సమస్య.

అధ్యక్షా, ఈరోజు ఉన్న కెపాసిటి ఏమాత్రం కూడా సరిపోవడంలేదు. గౌరవ సభ్యులు నర్సింహయ్యగారు చెప్పినట్లు, చాలా జైళ్లలో కెపాసిటికి మించి 100–150 పర్సెంటు ఎక్సస్‌గా ఉన్నారు. అకామిడేషన్ సరిగా లేదు. ఫెసిలిటిస్ సరిగా లేవు. నిజంగా, ఆ చిన్న నిర్మాణంలో, ఆ వాతావరణంలో పోయి కొద్ది రోజులు ఉన్న తరువాత ఇంకా భయంకరంగా తయారవుతున్నారు. మనం చూస్తున్నాం. మౌలిక సదుపాయాలు కలుగచేయాలి. నేను 6 జైళ్లను చూసాను. తిరిగాను. లోపల వాతావరణం చాలా భయంకరంగా ఉంది. విజయవాడ జైలుకు వెళ్లాను. అక్కడ పరిస్థితులు ఏమాత్రం కూడా బాగా లేవు. కనీస సౌకర్యాలు లేకుండా ప్రిజనర్స్ ఇబ్బంది పడుతున్నారు. అది కళ్లకు కట్టినట్లు కనిపించింది. కనుక ఏమిచేయాలి? బేసిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏమిచేయాలి? తరువాత ఇంటర్నల్‌గా జైళ్లలో తీసుకోవలసిన సంస్కరణలు ఉన్నాయి. కనుక ఈనాడు కొన్ని ప్రపొజల్స్ పెట్టాము. ఆ ప్రపొజల్స్‌లో ఇబ్బందులను, అధిగమించాలనే ప్రయత్నంతో ఈ బిల్లును పెట్టడం జరిగింది. గౌరవసభ్యులు ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రిగారిని ఛైర్మన్‌గా పెట్టారన్నారు.

ముఖ్యమంత్రిగారు దీనికి సమయం కేటాయించడం సాధ్యం కాదు, వేరే ఆఫీసర్‌ను వేయమన్నారు. వీటిని ఆలోచించాలన్నారు. ఛైర్మన్‌గా సి.ఎం. గారిని పెట్టి, జైళ్ల మినిష్టరుగారిని వి.సి.గా పెట్టాము. మెంబర్సు చూస్తే, చాలా మంది ఇంపార్టెంటు మెంబర్సు ఉన్నారు. ఇన్ ఆబ్సెన్సు ఆఫ్ ఛైర్మన్ – వైస్ ఛైర్మన్‌గారు మీటింగు పెట్టుకోవచ్చునని క్లాజు పెట్టాము. సర్టెన్

డెసిషన్స్ సి.ఎం. గారికి పోతాయి. ఆయన దగ్గర ఒకటి రెండు రోజుల కంటె ఎక్కువ ఎక్కడ ఫైల్సు ఉండడం లేదు. ముఖ్యమంత్రిగారి స్థాయిలో ఛైర్మన్‌గా ఉన్నట్లయితే చాలా తొందరగా నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. మంచి డెసిషన్స్ తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. అందుకని పెట్టడం జరిగింది. నూతనంగా మంచి స్థాయిలో చేయాలనే ఉదేశ్యంతో పెట్టామని మీకు తెలియచేసుకుంటున్నాను. మీటింగ్సు ప్రతి మూడు నెలలకు ఒకసారి కావాలని పెట్టాము. ఎం.డి. గురించి చెప్పారు. అక్కడ ఉన్న సంబంధిత అధికారి గవర్నమెంటు కంట్రోలులో ఉంటారు.

ఏ ఆఫీసరు అయినా సరె, మిస్‌యూజ్ చేయవచ్చు. తప్పుడు పనులు చేసేవ్యక్తి ఈరోజు కూడా ఉన్నారు. చేస్తున్నారు. అధికారులు చాలా మంది నూటికి నూరు శాతం అనుకున్న విధంగా నడుస్తున్నారని అనుకోవడం లేదు. పొరపాట్లు చేస్తున్నారు. చేసిన వ్యక్తులు సరైన మార్గంలో నడపడానికి మనకు అధికారాలున్నాయి. అధికారాలు వినియోగిస్తున్నాము. సక్రమమైన మార్గంలో పెడతాము. అటువంటి పరిస్థితిఉంది. అవకాశం ఉండదు – తప్పు చేసే వ్యక్తులు ఏ రూపంలో అయినా, తప్పు చేసిని వారిని కంట్రోలు చేయడానికి ఆ రోజూ మెకానిజం ఉంది, ఈరోజు కూడా ఉంటుంది. ఇబ్బంది లేదు. స్థలాల మార్పు గురించి ప్రస్తావన చేశారు.

ఈరోజు గవర్నమెంటులో ఫెసిలిటి ఉంది. ఎక్స్ఛేంజి చేసుకోవచ్చు. ప్రైవేటు వ్యక్తులకు మార్చడానికి ప్రొవిజన్ లేదు. డిపార్టుమెంటుకు, డిపార్టుమెంటుకు మధ్య ఏదైనా వచ్చినప్పుడు మాత్రమే దట్ టూ ఇష్యూ టు ఇష్యూ బేసిస్ మీద ఛేంజ్ చేసుకోవడానికి అవకాశాలున్నాయి. ప్రతి దానిని పర్చేజ్ చేయాలని కాకుండా, గవర్నమెంటు యొక్క ఆస్తులుంటే, ఎక్స్ఛేంజ్ చేసుకోవడానికి అవకాశం ఉంది. ఒక ఫ్యూచర్ క్లాజు పెట్టుకోవడం జరిగింది. ముఖ్యంగా ఇది అంతా కూడా బోర్డు తయారు చేయడానికి ప్రధానమైన కారణం – మీరు ముషీరాబాద్ లాండ్‌ను సేల్ చేయానికి చేస్తున్నారని శ్రీ నర్సింహయ్యగారు అంటున్నారు. అమ్మడానికి అని అనుమానం వ్యక్తం చేశారు. అలాగే శ్రీ అసదుద్దిన్ ఓవైసిగారు కుడా అనుమానాన్ని వ్యక్తం చేశారు. ఇంద్రసేనారెడ్డిగారు కూడా టోటల్‌గా అనుమానాన్ని వ్యక్తం చేశారు. అందుకే ఈ బోర్డును తేవడం జరిగిందన్నారు. బిల్లు అంతా చదివారుగాని, లాస్టు పేరాగ్రాఫ్ చదువలేదు. ఇదే బిల్లులో ముషీరాబాదు లాండు, వైజాగ్ లాండ్ ఈ బోర్డు పరిధి నుంచి తప్పించి గవర్నమెంటు దగ్గర పెట్టాము. బోర్డులో పెట్టలేదు. ముషీరాబాదు జైలు గురించి ఒకసారి ఆలోచించారా? అక్కడ గాంధీ మెడికల్ కాలేజీ పరిస్థితి దారుణంగా ఉంది. చాలామంది అడుగుతున్నారు. అక్కడికి హాస్పిటల్‌ను మారిస్తే బాగుంటుందని అన్నారు. తొందరగా దీని గురించి ముఖ్యమంత్రిగారు సమావేశము ఏర్పాటు చేయబోతున్నారు. ఏది అయినాసరే దానిని హస్పిటల్‌కు, మెడికల్ కాలేజీకి ఇస్తే బాగుంటుందని ప్రభుత్వానికి ఉంది. తొందరగా నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

ఏది కావాలో, ఎలా చేయాలో, దానిపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. మాకు కూడా జనానికి సంబంధించినంత వరకు అవసరం ఉన్న స్థలాన్నిగాని, ఏవైనా అమ్మాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు, లేదు అని మీద్వారా తెలియచేసుకుంటున్నాను. స్థలాన్ని పబ్లిక్ యుటిలిటి కొరకు పెట్టుకోవాలి. కొన్ని లాండ్స్ విజయవాడలో ఉన్నవి. అది మొత్తం సిటి సెంటరులో ఉంది.

ఆ సెంటరులో లాండ్ పెట్టడం మీనింగ్ లెస్. అది అమ్మితే 6-7 కోట్లు ఆదాయం వస్తుంది. అదే డబ్బుతో పట్టణం వెలుపల మంచి జైలును కట్టడానికి అవకాశం ఉంటుంది. ఆ విధమైన పరిస్థితుల్లో ఎక్కడ అయితే వాల్యుయేబుల్ లాండ్స్ వున్నాయో, అదే వాల్యూతో ఇంకా ఎక్కువ ఫెసిలిటిస్‌ను పెంచవచ్చు.

ఇవాళ అవకాశం ఉంటే తీసుకోవాలని అనుకుంటున్నాము. ఆవిధంగా చేయాలని ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం. బ్లాంకుగా ఉన్న స్థలాలను అమ్మడానికి బోర్డు అవసరంలేదు. ప్రభుత్వానికి అధికారం ఉంది. ప్రొసీజరు ప్రకారం అమ్మవచ్చు. కాని, బోర్డు అనేది ఎందుకు క్రియేట్ చేశామంటే, డీసెంట్రలైజ్ చేసి, డెసిషన్ మేకింగ్‌కు ఈజీగా ఉంటుందనే ఉద్దేశ్యంతో క్రియేట్ చేయడం జరిగింది. కనుక ఏమాత్రం కూడా అనుమానం ఉండవలసిన అవసరంలేదు. బిల్డింగ్సు ఏమి కడుతున్నారని శ్రీ నర్సింహయ్యగారు అడిగారు. చాలా అవసరాలున్నాయి. ఇంకా జైళ్లను పెంచాలి. కొత్త బిల్డింగ్సును కొన్ని తీసుకోవాలి. కొన్ని డిస్ట్రిక్టు జైళ్లను ఏర్పాటు చేయాలి. 8 ప్రాంతాలలో అసలు డిస్ట్రిక్టు జైళ్లు లేవు.

**సమగ్రమైన మార్పులు తీసుకురావాలని అనుకుంటున్నాము. మౌలిక సదుపాయాలు కలుగచేయడం, ఎకమిక్ ఆక్టివిటిస్ కంపల్‌సరిగా పెట్టాలని అనుకుంటున్నాము.**

రంగారెడ్డి, ఖమ్మం, అదిలాబాదు, నిజామాబాదు, శ్రీకాకుళం, ఒంగోలు, ఏలూరు, విజయనగరంలో కట్టాలని ప్రపోజల్స్ ఉన్నాయి. అందుకు పెద్దఎత్తున డబ్బు కావాలి. సెంట్రల్ జైల్సు, విజయవాడ, నెల్లూరు, వైజాగ్‌లలో కొత్తగా కట్టాల్సిన అవసరం ఉంది. వాటిని ఇంప్రూవ్ చేయాలి. పెద్ద ఎత్తున డబ్బు కావాలి కాబట్టి చేయలేకపోతున్నాము. బడ్జెట్‌లో వాటి గురించి చర్చిస్తున్నారు. ఇబ్బందులున్నాయి. మనకున్న ఆస్థులను బాగా యుటిలిటి చేసుకోవడానికి, అవకాశం ఉంటుంది. ఆ విధంగా లాండ్ డిస్‌పోజ్ చేసి, అదే డబ్బుతో మళ్లీ ఈ కార్యక్రమానికి వాడుకోవడానికి గవర్నమెంటు నిర్ణయించింది కాని, గవర్నమెంటు ట్రెజరీకి, ఖజానాకు తరలించి ఇతర కార్యక్రమాలకు వాడుకోకుండా ఇందులోనే ఖర్చు చేయడానికి అవకాశం ఉంది. కొన్ని ఐడెంటిఫై చేయాలని అనుకుంటున్నాం. లాండ్ అమ్మడానికి బోర్డు ఏర్పాటు చేయలేదని మీకు తెలియచేసుకుంటున్నాను. శ్రీ స్వామిదాసు, శ్రీ బుచ్చయ్యచౌదరిగారు చాలా విషయాలు ప్రస్తావించారు. స్టాఫ్ గురించి, అక్కడ జరుగుతున్న కొన్ని సమస్యల గురించి చెప్పారు. సమస్యలున్నాయి.

కనుక అక్కడ కొన్ని విమర్శలు వస్తున్నాయి. కనుక వాటిని పరిగణనలోకి తీసుకోవడం జరుగుతున్నది. సమగ్రమైన మార్పులు తీసుకురావాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నది. మౌలిక సదుపాయాలు కలుగచేయడం, జైళ్లకు వెళ్లే వ్యక్తులలో ప్రవర్తన తీసుకువచ్చి మార్పులు తీసుకురావడానికి ప్రయత్నం చేయడం, ఎకమిక్ ఆక్టివిటిస్ కంపల్‌సరిగా పెట్టాలని అనుకుంటున్నాము. శ్రీ బుచ్చయ్యచౌదరిగారు రాజమండ్రి జైలు గురించి చెప్పారు. అక్కడ చాలా చక్కగా ఫర్నిచరు తయారు చేస్తున్నారు అని చెప్పారు. వారికి ఇంకో పనిలేదు. చక్కగా టైమ్ అంతా

కేటాయిస్తున్నారు. దాంతో వారికి ఆదాయం వస్తుంది కూడా. దానితో వారు ఎంగేజ్ అవుతున్నారు. మామూలుగా పని లేకుంటె ఏవేవో ఆలోచనలు వస్తాయి. మనిషి ఒక పనిలో పడితే చాల బాగుంటుంది. దానివల్ల నైపుణ్యత సాధించి, జైలు నుండి బయటకు వెళ్లిన తరువాత బ్రతకడానికి కూడ అవకాశం ఏర్పడుతుంది.

కాబట్టి ఎకనామిక్ యాక్టివిటీస్ మీద దృష్టిని కేంద్రీకరించాలను కొంటున్నాం. అదే విధంగా ఓపెన్ జైల్స్ పెట్టి అక్కడ డెయిరీ, పౌల్ట్రీవంటి యాక్టివిటీస్‌ను ప్రోత్సహిస్తున్నాం. దాని మూలంగా ఆదాయాన్ని పెంచుకోవడానికి అవకాశం ఉంటుంది. ఓవైసీగారు మాట్లాడుతూ, ఎవరైన మతపెద్దలు జైలుకు వచ్చి నేరస్తుల్లో పరివర్తన తీసుకొనివచ్చేందుకు ముందుకు వస్తే, వారిని అనుమతించాలని చెప్పారు. మాకు ఏలాంటి అభ్యంతరంలేదు. మతపెద్దలు ఏ మతంవారు అయినా వచ్చి ఖైదీల్లో మానసికంగా పరివర్తన తీసుకొనివస్తామని ముందుకు వస్తే మేము వారిని వెల్‌కమ్ చేస్తాం. ఆ విధంగా ఇప్పటికే చాల ఆర్గనైజేషన్స్ ముందుకు వచ్చి మెడిటేషన్, యోగ వంటి కార్యక్రమాల్ని తీసుకున్నాయి.

మా ఉద్దేశ్యమల్లా ఖైదీల్లో పరివర్తన తీసుకొనిరావటమే. వారు కూడ మన సోదరులలాంటివారే. వారుకూడ మనలాగే మంచి జీవనం కొనసాగించాలి. అటువంటి పరివర్తనను వారిలో తీసుకొని వచ్చేవారు ఎవరైనా సరే వారిని మేము వెల్‌కమ్ చేస్తాం. ఈవిధంగా మంచి ఉద్దేశ్యంతో రూపొందించబడిన బిల్లు ఇది. దీనిని మీరు సపోర్టు చేయండి. ఇది ఒక మంచి కార్యక్రమం. దీనివల్ల మంచి ఫలితాలు వస్తాయి. దీని పరిణామాలు మంచిగా ఉంటాయని నాకు పూర్తి నమ్మకం, విశ్వాసం ఉంది. ఈ బిల్‌ను పాస్ చేయవలసిందిగా నేను గౌరవ సభ్యులను కోరుతున్నాను.

అధ్యక్షా, ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ ఎకనామిక్ యాక్టివిటీస్‌ను డీసెంట్రలైజ్ చేయాలని కోరారు. దానిని తప్పకుండా చేయడం జరుగుతుంది. ఎందుకంటే, దానిని బిల్లులో పెట్టుకోనవసరంలేదు, రూల్స్ అండ్ ప్రొసీజర్‌లో పెట్టుకోవచ్చు. బోర్డు తీసుకున్న డెసీషన్‌ను ఏవిధంగా ఇంప్లిమెంట్ చేయాలి అనేది ఆయా జైళ్ల స్థాయిలను బట్టి ఉంటుంది. కాబట్టి ఈవిషయాల్ని మనం రూల్స్ ఫ్రేమ్ చేసుకొనేటప్పుడు పెట్టుకోవచ్చు. అదే విధంగా హెచ్.ఐ.వి. పాజిటివ్ గల ఖైదీలను ఏవిధంగా ట్రీట్ చేయాలన్న దానిని నేను మా అధికారులతో మాట్లాడుతాను. ముఖ్యంగా రెగ్యులర్ కన్‌విక్ట్స్ గురించి ఇంతకు ముందు నరసింహయ్యగారు చెప్పినట్లుగా, వారిని సెపరేట్ సెల్‌లో పెట్టడం జరుగుతుంది. కాకపోతే ఎప్పుడైనా అకామడేషన్ ప్రాబ్లమ్ వచ్చినపుడు వాళ్లను మిగతా ఖైదీలతో కలపడం జరుగుతున్నది. దానిని మినిమైజ్ చేస్తాం. ఆవిధంగా సెపరేట్ చేయడం జరుగుతుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియ చేసుకొంటున్నాను.

సూర్యనారాయణగారు కూడ అదే చెప్పారు. హ్యాబిట్యుయల్ అఫెండర్స్‌ను సెపరేట్‌గా పెట్టమన్నారు. ముఖ్యంగా వాళ్లల్లో పరివర్తనను తీసుకొని రావడమే ప్రధానమైన అంశం. అది తప్పనిసరిగా చేస్తాం. కరప్షన్ గురించి అడిగారు. ఎక్కడా కరప్షన్‌లేదని, ఎక్కడా పొరపాట్లు జరగడంలేదని నేను అనను. అవినీతికి పాల్పడే అధికారులను అప్పటి కప్పుడు సస్పెండ్ చేస్తున్నాం. సిస్టమ్‌లోనే మార్పులు తీసుకొని రావాలనుకొంటున్నాం. ప్రొసీజర్స్ మార్చాలనుకొంటున్నాం. దీని

గురించి ఒక మెథడాలజీని వర్కవుట్ చేస్తున్నాం. ఇండివిడ్యుయల్‌గా కరప్షన్‌కు పాల్పడితే, వారు పట్టుపడగానే దానిని కంట్రోలు చేస్తూ యాక్షన్ తీసుకోవడం జరుగుతున్నది. కాబట్టి ఒక సిస్టమ్‌ను బిల్డప్ చేస్తే బాగుంటుందని అనుకొంటున్నాం. అధికారులతో కూడ రెగ్యులర్ మీటింగ్ పెడుతున్నాం. ఈ హౌజ్ అయిన తరువాత అధికారులతో ఒక మీటింగ్ పెడతాను. తొందరలోనే ఒక నిర్ణయం తీసుకొంటామని చెపుతూ, ఈ బిల్ పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

**28 మార్చి, 2001**

**అంశం: 2001, ఆంధ్రప్రదేశ్ వ్యవస్థీకృత నేర నియంత్రణ బిల్లు (ఎల్.ఎ.బిల్లు 22/2001)**

Mr. Deputy Speaker Sir, I beg to move:

"That the Adnhra Pradesh Control of Organized Crime Bill, 2001 (L.A.Bill No. 22 of 2001) be taken into conideration".

అధ్యక్షా, మనం గత సెషన్‌లో రాత్రి 12.00 గంటల వరకు, 1.00 గంటవరకు కూడా హౌస్‌ను నడపడం జరిగింది. బిల్స్ వున్నాయని అంత టైము తీసుకోవడం జరిగింది. మనకు ఇక రెండు రోజులు మాత్రమే సమయముంది. గవర్నమెంట్ బిల్స్ ఉన్నాయి. గవర్నమెంట్ బిజినెస్ యిది.

**(అంతరాయం)**

ఈ ప్రొవిజన్స్‌పైన చూసినట్లయితే, ఒకసారి మనం ఆలోచన చేసినట్లయితే పోయినసారి అశోకగజపతిరాజుగారు ఈ హౌస్‌ను రాత్రి12.00 గంటలు, 1.00 గంట వరకు నడిపించడం జరిగింది. ఈ రోజు రాష్ట్రంలో నేర ప్రవృత్తి పైన వస్తున్న మార్పులను దృష్టిలో పెట్టుకుని ఈనాడు ఉన్నటువంటి కొన్ని చట్టాలు కొన్ని ప్రత్యేకమయిన నేరాలకు సరిపోవనే ఉద్దేశ్యంతో ఈ బిల్లును ప్రతిపాదించడం జరిగింది. ఒకసారి చూసినట్లయితే గతంలో ఉన్నటువంటి నేరాలు వాటికి ఉన్నటువంటి ప్రత్యేక చట్టాలు, వాటికి అనుగుణంగా చాలామటుకు మనం చూసినట్లయితే సరిపోతాయన్న ఉద్దేశ్యంతో ఆ బిల్లును ప్రతిపాదించాము. అయితే ఈరోజు ఈమధ్య కాలంలో కమ్యూనికేషన్స్‌గానీ, ఎకనమిక్ యాక్టివిటీ సమాజంలో అనేకరకాల మార్పులను ఒకసారి చూస్తే, వాటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ఆర్గనైజ్డ్ గ్యాంగ్స్ కొన్ని ఏర్పాటవుతున్నాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా ఈ ఆర్గనైజ్డ్ గ్యాంగ్స్ ప్రభావము చాలాదేశాలలో మొదలయింది.

మనదేశంలో చాలా ముఖ్యపట్టణాలలో ఈనాడు ఈ ఆర్గనైజ్డ్ క్రిమినల్స్ మూలంగా చాలా ప్రాంతాలలో ప్రజలు యిబ్బందులుపడుతున్నారు. మనదగ్గర పరిస్థితి చూసినట్లయితే ఇక్కడ కూడా మెల్లమెల్లగా ఆర్గనైస్డ్ రావడం, వాటివల్ల చాలా యిబ్బందులు ఏర్పడే పరిస్థితి ఏర్పడుతున్నది. కనుక నార్మల్ లాస్‌తో హ్యాండిల్ చేయడం సాధ్యం కాదన్న ఉద్దేశ్యంతో ఈనాడు ఈ ప్రభుత్వం ఈ ప్రతిపాదన చేయడం జరిగిందని తెలియజేసుకుంటున్నాను. బిల్లులో చూస్తే మనకు ముఖ్యంగా ఒక

స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దీనిలో అపాయింట్ చేయడం, స్పెషల్ కోర్టులను పెట్టడం స్పీడ్‌గా ట్రయల్స్‌ను నార్మల్ కోర్సులో యిలాంటి ట్రయల్స్ చేయాలంటే ఈ స్పెషల్ కేసులకు చాలా టైము పడుతుంది కనుక ఈ స్పెషల్ కోర్టులో వీటిని ట్రయల్స్ పెట్టించడమో, అదే విధంగా ఈ కమ్యూనికేషన్ సిస్టమ్ మనం వాడుకొనడానికి ఆ కేసులో వినియోగించుకోవడానికి విట్‌నెస్‌లకు కొంత ప్రొటెక్షన్ యిచ్చి చాలా మంది ఇలాంటి ఆర్గనైస్డ్ క్రిమినల్స్‌కు విట్‌నెస్ ఇవ్వడానికి చాలా మంది ముందుకురారు. వాళ్లకు ప్రొటెక్షను యివ్వడానికి యిందులో పెట్టడం జరిగింది. ప్రొవిజన్స్ చాలా స్ట్రింజెంట్‌గా పెట్టాము.

ఆవిధంగా ఈ క్రిమినల్స్ సంపాదించిన డబ్బులన్నీ, ఎక్స్‌ట్రాక్షన్ చేసి డబ్బులు సంపాదించిన కేసులు ఉన్నట్లయితే, వాటిని ఫోర్‌ఫీట్ చేయడానికి ఈ ప్రొవిజన్ పెట్టడం జరిగింది. అదేవిధంగా చాల ప్రొటెక్షన్స్ యిందులో పెట్టాము. ఎక్కడా కూడా యాక్ట్ మిస్‌యూస్ చేయకుండా చాలా ప్రొటెక్షన్స్ పెట్టాము. డిఐజి ర్యాంకు అధికారి మాత్రమే వారి పర్మిషనుతో మాత్రమే ఈకేసు నమోదు చేసుకోవాలని చెప్పారు. అదేవిధంగా కమ్యూనికేషన్ గురించి కూడా గవర్నమెంట్ ఒక ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయి అధికారులతో, వారి పర్మిషను తప్పనిసరిగా, కంపల్సరీగా కావాలని, వారు యిచ్చిన పర్మిషను ప్రతిదీ రెవ్యూ చేసుకుని, రెవ్యూ కమిటీ చీఫ్‌సెక్రటరీ ఆధ్వర్యంలో ఆ కమిటీ ఉంటుంది. అదే విధంగా వారు పర్మిషను ఎవరికి యిచ్చారో, అవన్నీ కూడా మళ్లీ శాసనసభ ముందు పెట్టాలనే నిబంధనను పెట్టడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఈవిధంగా అన్ని ప్రొటెక్టివ్ క్లాజులు పెట్టడం జరిగిందని మీద్వారా శాసనసభ్యులకు తెలియజేస్తున్నాను. ఈరోజు యిలాంటి బిల్లు మహారాష్ట్రలో పెట్టారు. మొన్న కర్ణాటకలో పెట్టారు.

ఆవిధంగా ఎక్కడ ఈ మెట్రోపాలిటన్‌సిటీలు పెరుగుతున్నాయో, ఎకనామిక్ యాక్టివిటీ పెరుగుతున్నదో, ఎక్కడయితే రియల్ ఎస్టేట్స్ చాలా పెద్ద ఎత్తున వస్తున్నాయో, ఈ ఆర్గనైజ్డ్ క్రిమినల్స్ అంతా మెల్లమెల్లగా ఇతర ప్రాంతాలకు విస్తరిస్తూ.. తమ యొక్క కార్యకాలాపాలను పెంచుతున్నారు. అలాంటి చోట్ల ముందు జాగ్రత్తలు కొన్ని ప్రవేశపెడుతున్నారు. ఆవిధంగా మన రాష్ట్రంలో కూడా ఈ విధానం అవసరాన్ని బట్టి ఈ బిల్లును ప్రతిపాదించడం జరిగిందని శాసనసభ్యులకు తెలియజేస్తున్నాను. దీనిని ఆమోదించవలసిందిగా మీద్వారా తెలియజేసుకుంటున్నాను. అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు, అన్ని రాజకీయ పార్టీలకు చెందిన అందరూ కూడా ఇంతకు ముందు వారివారి అభిప్రాయాలు తెలియజేశారు. చాలా అనుమానాలు వ్యక్తం చేశారు. వ్యతిరేకించారు. అదే విధంగా గట్టిగా సమర్థించారు. ఈ బిల్‌కు గౌరవ శాసనసభ్యులు వారివారి ఆలోచనా విధానాల ప్రకారం అర్థం చేసుకుని మాట్లాడడం జరిగింది.

అధ్యక్షా, ప్రభుత్వపరంగా ఒకసారి ఆలోచన చేస్తే, ఈ బిల్లును తీసుకొచ్చేటపుడు మేము ఎంతో సంతోషంగా, ఆనందంగా ఉన్నా చెప్పడం లేదు. Unfortunately the society is driving. సొసైటీలో వస్తున్న నేర ప్రవృతి, నేరస్థులు ఏ విధంగా ఆర్గనైజ్డ్‌గా తయారైపోయి, రేపు రాబోయే కాలంలో బేసిక్ ప్రిన్సిపుల్స్‌ను, మన ఫౌండేషన్ ఆఫ్ ది డెమాక్రసీని ఏవిధంగా దెబ్బతీస్తారు అనేది ఆలోచించి ప్రివెంటివ్‌గా కొన్ని జాగ్రత్తలు తీసుకోకపోయినట్లయితే దీని పరిణామాలు చాలా

భయంకరంగా ఉంటాయనే ఉద్దేశ్యంతో ఈ బిల్లును తీసుకురావడం జరుగుతోంది తప్ప, ఇది ఏదో ఆలోచన లేకుండానో లేక ఏదో తొందరపాటుతోనో చేసే చర్య కాదని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మీరు ఒకసారి ఆలోచనచేయండి. We are in a free society. ఫ్రీ సొసైటీలో నార్మల్‌గా మన కందరికీ ఫ్రీడమ్‌ఉంది. ఇండిపెండెన్స్ వచ్చిన తరువాత, we have made it very clear. We the sovereign people of India సార్వభౌమాధికారాన్ని గురించి మన ప్రీయాంబుల్‌లోనే వ్రాసుకున్నాము. రెండవ వ్యక్తికి ఇబ్బంది కలిగించనంత వరకు ఒకరి స్వేచ్ఛను హరించే హక్కు మనదేశంలో ఎవరికీ లేదు. చాలా స్వేచ్ఛను మన రాజ్యాంగం కలుగజేసింది. This is one of the best Constiitutions of the world. ఇంప్లిమెంటేషన్‌లో కొన్ని ప్రాబ్లమ్స్ ఉన్నాయి. ఈ అర్ధరాత్రి మీ సమయాన్ని నేను పాడు చేయదలచుకోలేదు. అయితే ఎటొచ్చీ మనకు ఏదైనా ఒకకొత్త చట్టం వచ్చినపుడు చాలా అనుమానాలు ఉంటాయి. This is an extraordinary thing. I am making it very clear. నార్మల్ సిట్యుయేషన్ ఉండి, అంతా ప్రశాంతంగా ఉన్నపుడు ఇటువంటి చట్టం అక్కరలేదు. కొంతమంది ఆర్గనైజ్డ్‌గా అవుతున్నారు, సమాజాన్ని ఛాలెంజ్ చేస్తున్నారు, ఇబ్బంది పెడుతున్నారు. మనకుఉన్న బౌండరీస్ వారికి లేవు. ఎక్కడో లండన్‌లో కూర్చుని హైదరాబాదులో ఆపరేట్ చేయవచ్చు, అమెరికాలో కూర్చుని ఇక్కడ ఆపరేట్ చేయవచ్చు, ముంబాయి, కలకత్తా, ఢిల్లీలో కూర్చుని ఇక్కడ ఉన్న వ్యక్తులను డిక్టేట్ చేయగలుగుతున్నారు. Things are there. I have certain examples with me. In the capital of Andhra Pradesh మన దగ్గర హైదరాబాదులో ఆ విధంగా జరిగిన సంఘటనలు చాలా ఉన్నాయి. కాబట్టి ఆవిధంగా స్లోగా వారు ఎక్స్‌టెండ్ అవుతున్నారు.

ఈ పరిణామాలను మనం ఇదే విధంగా చూస్తూ వూరుకున్నట్లయితే, భవిష్యత్తులో వచ్చే జనరేషన్ మనల్ని తప్పనిసరిగా తప్పుపడుతుంది. You have not taken proper precautions అని ఫ్రెండ్ ఓవైసీగారు చెప్పారు. ముంబాయ్‌లో ఎనాక్ట్‌మెంట్ తీసుకొచ్చారని చెప్పారు. The situation is totally different. I totally agree with him. అక్కడ ఉన్న సిట్యువేషన్ ఎంత భయంకరంగా తయారయ్యాయంటే they are dictating terms. ఏవ్యక్తి ఎట్లా చెయ్యాలనేది వారు డిక్టేట్ చేస్తున్నారు. కొన్ని రంగాలను క్యాప్చర్ చేస్తున్నారు. The film industry in Mombai is no more a free society there. ఏ యాక్టర్ ఎక్కడ పనిచేయాలి? ఏ ప్రొడ్యూసర్ ఎవరికి ఎంత డబ్బు ఇవ్వాలి? ఎవరికి రైట్స్ అమ్మాలి? ఎక్కడ అమ్మాలి? ఎంతకు అమ్మాలి అనేది? they are deciding. It is not a free society there. అలాగే బిజినెస్‌మెన్ కూడా ఎక్కడ వ్యాపారం చేసుకోవాలి అనేది కూడా certain businesses they are acquiring. ఇది అమ్మాలి అంటే అమ్మాల్సిందే. లేకపోతే నిన్ను చంపేస్తామని అంటున్నారు, అలాగే చంపుతూనే ఉన్నారు.

ఆ విధమైన వాతావరణం అక్కడ డవలప్ అయిపోయింది. ఇటువంటి యాక్ట్ వున్నా కూడా వారు అక్కడ అటువంటి సిట్యువేషన్స్‌ను ఫేస్ చేయలేకపోతున్నారు. ఆవిధంగా మెల్లగా అక్కడ ఫోర్సెస్ బిల్డ్ అప్ అయిపోయి, అక్కడ వారు మెల్లగా బయట ప్రాంతాలకు వెళ్లిపోతున్నారు. ఆవిధంగా మనకు ఉన్న సిట్యువేషన్స్‌లో కొంత మనం జాగ్రత్తపడవలసిన అవసరం ఉందనేది ప్రభుత్వం ఉద్దేశ్యం తప్ప

ఇండివిద్యువల్ ఫ్రీడమ్‌ను దెబ్బ తీయాలనికాని, కర్టెయిల్ చేయాలని కాని కాదు, మాకు ఆ అవసరం కూడా లేదు. What is the necessity for curtailing individual freedom? అని కూడా తెలియజేస్తున్నాను. పొలిటికల్ అపోనెంట్స్ కోసం తీసుకురావలసిన అవసరం మాకు లేదు. ఈరోజు ఈ పార్టీ కొత్తగావచ్చిన పార్టీ కాదు. ఈరోజు ఇది కొత్తగా వచ్చిన ప్రభుత్వం కాదు. We have got lot of experience in running the Government also. మనకు ఉన్న చరిత్రను చూసినట్లయితే, We are not new to the total politics. అపోనెంట్స్‌పై ఇన్‌టాలరెన్స్‌తో యాక్ట్ చేసే వ్యక్తులం కాదు.

We have our own history. మాకు హిస్టరీ ఉంది. కాంగ్రెస్ వారికి ఉన్నట్లుగా 100 సంవత్సరాల చరిత్ర, 40 సంవత్సరాల పరిపాలనలో ఉన్న ఒడిదుడుకులను మేము చూసి ఉండక పోవచ్చు కాని we have our own history and everybody is watching in this country and in this State. మేము ఎవరినైనా ప్రజాస్వామ్యయుతంగా ఎదుర్కొన్నామే తప్ప, ఏదో ఒక చట్టాన్ని తీసుకొచ్చి చట్టపరంగా ఎవరినో ఇబ్బంది పెట్టాలనే ఆలోచనేలేదు. అటువంటి ఆలోచన వచ్చిన నాడు మాకు మేమే రాజకీయంగా భూస్థాపితం అయిపోతాము తప్ప వేరే ఎవరి అవసరం కూడా లేదు కాబట్టి we ourselves will withdraw from the politics. ఆవిధంగా పొలిటికల్ అపోనెంట్స్‌ను చట్టాలను అడ్డం పెట్టుకుని ఏదో రకంగా ఇబ్బంది పెట్టవలసిన అవసరం ఏనాడూ కూడా మాకు లేదని తెలియజేస్తున్నాను. అవతలి వ్యక్తులను పొలిటికల్‌గా ఎదుర్కున్నామే తప్ప, హింసాత్మక పద్ధతులను ఉపయోగించి, లేక ఇంకొక పద్ధతులలో మేము అపోనెంట్స్‌ను ఇబ్బంది పెట్టాలనే ఆలోచన మాకు ఏనాడూ, ఎప్పుడూ లేదు.

అధ్యక్షా, చాలా ఎగ్జాంపుల్స్ ఉన్నాయి. ఇది ఏదో మైనారిటీలకు వ్యతిరేకమని నా గుడ్ ఫ్రెండ్స్ చాలా మంది చెబుతున్నారు. నాకు ఎక్కడా కూడా అలా అనిపించడం లేదు. మహారాష్ట్రలో బిల్లును పెట్టి 2 ఇయర్స్ అయిపోతోంది. They have only registered nineteen cases till today. They are notorious cases ఆ 19 కేసెస్ కూడా చాలా నోటోరియస్ కేసెస్, చాలా డ్రకోనియన్ కేసెస్‌కు, చాలా భయంకరమైన కేసెస్‌కు తప్ప, ఎక్కడా నార్మల్‌లా కూడా పర్మిట్ చేయదు. ఎవరిని పడితే వారిని తీసుకుపోయి, వారి మీద కేసులు పెడతారని చెబుతున్నారు. పవర్ యాజిటేషన్ వంటి వాటిలో పార్టిసి పేట్ చేసిన వారిమీద కేసులు పెడుతున్నారంటే అది సరికాదు. If you go through the definition itself the "continuing unlawful activity" means an activity prohibited by law for the time being in force which is a cognizable offence punishable with imprisonment of three years or more. It is clearly defined there. ఎవరిని పడితే వారిపై పెట్టడానికి అవకాశంలేదు.

ఒక నేరం చేసిన వ్యక్తి, నేర ప్రవృతి ఉన్న వ్యక్తి, కంటిన్యుయస్‌గా నేరాలు చేసే వ్యక్తులు, ఆర్గనైజ్డ్‌గా ఏర్పడి, సొసైటీను ఛాలెంజ్ చేసే పరిస్థితులు ఏర్పడినపుడు, అటువంటి వ్యక్తులపైన ఈ చట్టాన్ని ఉపయోగించడం జరుగుతుంది తప్ప, ఎవరి మీద పడితే వారి మీద దీనిని ఉపయోగించడానికి వీలు లేదు. ఆ విధంగా మీరు చాలా విషయాలను ప్రస్తావనకు తీసుకొచ్చారు. చాలా డిటెయిల్స్‌లోకి వెళ్లారు కూడా. కాకపోతే మీరు అనుమానాలతో ఉన్నారు. కొత్తచట్టం

వచ్చినపుడు నాచురల్‌గా అనుమానాలు వస్తాయి. ఒక ఎనాక్ట్‌మెంట్ తీసుకొస్తున్నారంటే చాలా అనుమానాలు వస్తాయి. ఇంప్లిమెంటేషన్‌లో ప్రాబ్లమ్స్ వస్తాయి.

నేను 100% ఇప్పుడున్న చట్టాలన్నీ కరెక్ట్‌గా జరుగుతున్నాయని చెప్పను. ఉన్న చట్టాలు మిస్ యూజ్ కావడం లేదని కూడా చెప్పడంలేదు. మెషినరీ మిస్ యూజ్ చేయదలచుకున్నపుడు, వారు ఏదో రకంగా మిస్‌యూజ్ చేస్తున్నారు. మిస్ యూజ్ చేసే వారికి చట్టమే అక్కరలేదు. వారి పద్ధతులలో వారు పోతునేఉన్నారు. మీరు పోలీసు అనే అథారిటీని, వారి పవర్స్ గురించి ఆలోచనచేస్తే, This is a creation of the State. అది మన వింగ్. కాబట్టి, ఒకవేళ మనం పొరపాటు చేస్తే, పనిష్ చేయడానికి నీదగ్గర అధికారం ఉంది. నువ్వు నిస్సహాయుడవు అయిపోతే దానికి ఎవరూ చెప్పలేరు కాని, Still we have the power. We can control them. We have sufficient provisions. సఫిషియంట్ ప్రొవిజన్స్ ఉన్నాయి. సి.సి.ఎ. రూల్స్ ఉన్నాయి, వారికి సర్వీస్ రూల్స్ ఉన్నాయి. వాటితో మనం కంట్రోల్ చేయ గలుగుతాము. But where is the power with you to control criminals who murdered 40 people? Still they are openly visible in the society now. ఆవిధంగా వారిని కంట్రోల్ చేసే పరిస్థితి లేనప్పుడు సామాన్య ప్రజలకు ఏ విధంగా విశ్వాసం ఉంటుంది. ఈ విషయం ఆలోచించాలి. I can give three or four examples. Mukhesh Yadav was in Uttar Pradesh. He settled in Hyderabad. For the last two years he was here. He started kidnapping. మీర్‌హుస్సేన్ అలీఖాన్ అనే వ్యక్తిని పట్టపగలు కిడ్నాప్ చేయడానికి ప్రయత్నం చేశారు. అమీర్‌పేట నివాసి. వాకింగ్‌కి వెళితే వారిని పట్టుకోవడానికి ఫైర్ ఆర్మ్స్ వాడారు. తీసుకువెళ్లడానికి ప్రయత్నాలు జరిగాయి. నిన్న కూడా అలా చేశారు.

ఒక అమ్మాయి వెళుతూ ఉంటే, ఆమెను తీసుకువెళ్లారు. ఒక స్టూడెంట్‌ని కిడ్నాప్ చేశారు. జహీరాబాద్‌లో పెట్టారు. వారు రు.5 కోట్లు డిమాండ్ చేశారు. ఆ పరిస్థితి చాలా భయంకరంగా ఉంది. ఆవిధంగా తీసుకువెళ్లి రాన్సమ్ ఇవ్వండి, ఇస్తామని చెప్పారు. రీసెంట్‌గా ఒక అమ్మాయిని ఉస్మానియా యూనివర్సిటి బెల్ట్‌లో కిడ్నాప్ చేశారు. అదేవిధంగా బిజినెస్ మ్యాన్‌ని కిడ్నాప్ చేశారు. ఒక కోటి రూపాయలు లండన్‌లో పేచేయమని ఫోన్ చేశారు. ఇది హైదరాబాద్‌లో జరిగిన సంఘటన ఎక్కడో జరిగింది కాదు. సుధాకర్ నాయుడు, సినీ యాక్టర్ అక్షయ కుమార్ గుప్తా కేస్ అందరూ చూశారు. ఈవిధంగా చూసినట్లయితే, చాలా కేసులు ఉన్నాయి. ఈ ఆర్గనైజ్డ్ క్రిమినల్స్ ఎక్కడ ఉంటారో తెలియదు. ఎక్కడో ఒక దగ్గర టెలిఫోన్ మీద ఒకరు ఆర్డర్ ఇస్తారు. రెండవ వ్యక్తి కలెక్ట్ చేసుకోవాలి. అతను బుక్ చేసుకోవడానికి ఐపిసిలో ఏమి ప్రొవిషన్స్ ఉన్నాయి? ఎక్కడకి తీసుకువెళ్లగలరు. ఎక్కడ బుక్ చేస్తాము. ఇటువంటి దుర్మార్గమయిన పనిచేసే వ్యక్తి ఎవిడెన్స్ ఆక్ట్ క్రిందకు వస్తాడా, ఏమిటి? ఎవిడెన్స్ ఆక్ట్‌లో చూపగలము. కాబట్టి కొన్ని ప్రత్యేకమయిన ప్రొవిషన్స్, ప్రత్యేకమయిన సిట్యుయేషన్‌లో కావలసిన అవసరం ఉంది. ఇక మిస్‌యూజ్ చేయడం మొదలు పెడితే, ప్రస్తుతం ఉన్న ఆక్ట్‌లు, పవర్స్ చాలు. దానిని ఏవిధంగా కంట్రోల్ చేయాలని ఆలోచన చేయాలి తప్ప మరొకటికాదు. ఆవిధంగా when we are in a free society we have to sacrifice certain things to curtail crime.

మనం ఒక భయంకరమయిన సమస్యను ఎదుర్కోవడానికి కొన్ని విధాలుగ, కొన్ని సమస్యల్లో కఠినంగా ఉండవలసిన సందర్భాలు ఏర్పడతాయి. మిస్‌యూజ్ అయితే తప్పకుండా వారిని సరిచేయవచ్చు. ఈరోజు ఎవరయినా బరితెగించి మిస్‌యూజ్ చేస్తే, ఏ చట్టమూ అక్కరలేదు. దొరికే వరకు పొరపాట్లు చేయడం మొదలు పెడతారు. దాని కోసం చట్టాలు వేచి ఉండవు. ఆవిధంగా చేస్తున్న వ్యక్తులను అక్కడక్కడ చూస్తున్నాము, వారు మాదృష్టికి వస్తే వారిని కఠినంగా శిక్షించడం, చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఆ విధంగా అన్నీ ఉన్నాయి. దయచేసి వారిని వినమనండి. పరిస్థితిని ఒక్కసారి విన్నవించుకుంటున్నాను. వెంకటేశ్వర్లుగారు చాలా విషయాలు చెప్పారు. ప్రాపర్టీ అఫెన్సెస్ మొదలయిన విషయాలు చెప్పారు. నేను ఒప్పుకుంటున్నాను. చాలా విషయాలలో ప్రజెంట్‌లాస్‌లో వారు ఉన్న కొన్ని ప్రొవిజన్స్ కోట్ చేశారు. నేను చెప్పిన ఎక్స్‌ట్రార్డినరి సిట్యుయెషన్‌లో ఎలా కూడా అక్కడ రావడంలేదు. ఆదుకోవడానికి లేదనేది నా ఆర్గ్యుమెంట్.

ఇంద్రసేనారెడ్డిగారు ఆక్ట్ విషయాలలో రెవ్యూ కమిటీ గురించి మాట్లాడడం జరిగింది. రెవ్యూకమిటిలో ప్రిన్సిపల్ సెక్రటరి, ట్యాపింగ్‌కి పర్మిషన్ ఇస్తారు. దానిని చీఫ్‌సెక్రటరి వారందరూ కూర్చొని వెంటనే ఇచ్చిన 10 రోజుల లోపల రెవ్యూ చేయడానికి పర్మిషన్ ఉంది. అయినా తరువాత మళ్లీ ఇదే శాసనసభకు ఎందుకు ఇవ్వవలసి వచ్చిందనేది క్లియర్‌గా రికార్డెడ్‌గా రికార్డ్ చేయాలి. ఈ రికార్డ్ చేసిన తరువాత ట్యాపింగ్ పర్మిషన్ ఇచ్చిన తరువాత నెట్ రిజల్ట్ ఏమిటనేది శాసనసభకు తెలపాలి. ప్రతి సంవత్సరం వారు రిపోర్ట్‌ను ప్రొడ్యూజ్ చేయాలి. ఆ ప్రొవిషన్ కూడా ఇందులో పెట్టడం జరిగింది. ఒక్కసారి ట్రైబల్ ఆక్ట్ 1/70 దానికీ, దీనికి ఎక్కడా పొంతన లేదు. అది డీటైల్‌గా చదివితే దానికి ఉన్న అనుమానాలు పోతాయి. ఒవైసీగారు చాలా విషయాలు చెప్పారు. మైనారిటీల గురించి మాట్లాడారు. దీనిమూలంగా మైనారిటీలకు ఎఫెక్ట్ అవుతుందని అన్నారు.

ఇక్కడ క్రిమినల్ అనే అతను మెజారిటీ కానీ మైనారిటి కాని అలా ఏమీ ఉండదు. రిలీజియన్ కానీ, కమ్యూనిటీ కాని ఏదీ ఉండదు. ఎవరయినా సరే, దాని ప్రకారంగానే ఒక వ్యక్తి అన్నదే ఇక్కడ. నేను ఒక్కమాట చెప్పదలచాను. ఇది మైనారిటీలకు అగైనెస్ట్‌గా పని చేస్తుందన్న పదం ఈ ఆక్ట్‌లో ఎక్కడ, ఏ ప్రొవిజన్ ద్వారా ఉన్నదో వారిని చెప్పమనండి. ఈ ఆక్ట్ అందరికీ యూనిఫార్మ్‌గా వర్తిస్తుంది. ఎవరు పొరపాటు చేసినా, వారిని శిక్షించడానికి ఉంది. ఇది ఏ ఒక్కరికో చెందినదని కాదు. ఆ అనుమానం ఉండవలసిన అవసరంలేదు. నర్సింహయ్యగారు ఇతరులు మాట్లాడారు. కామన్‌గా కొన్ని డౌట్స్ ఎక్స్‌ప్రెస్ చేశారు. ఇది కొత్త ఆక్ట్. కొన్ని అనుమానాలు వస్తాయి. అనుభవంలో ఏవిధంగా ఉంటుందో మాకు తెలియదు. మహారాష్ట్రలో కొంత వరకూ అనుభవంలో ఉంది. 19 కేసులు మాత్రమే చేశారు. మొన్ననే కర్ణాటకలో వారు ఈ బిల్లును పెట్టారు. అక్కడ వారు తీసుకువచ్చారు. మనం పెట్టాము. అనుభవం ఉంది. ఒక్కటి ఏమంటే, మెజారిటి మిత్రులంతా రకరకాల అభిప్రాయాలు తెలుపుతున్నారు. మనకు కావలసింది సన్‌సెట్‌లాగా తయారు చేద్దాము. Let this House discuss. Then same Bill... మనం కావాలంటే ఈ సమావేశాలు ముగిసేలోపు పెట్టుకోవడానికి మాకు ఎలాంటి అభ్యంతరాలులేవు. ఆవిధంగా అఫీషియల్ అమెండ్‌మెంట్ తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నాము. కావాలంటే మూడు

సంవత్సరాలో, నాలుగు సంవత్సరాలో పెట్టి చూద్దాము. చూసిన తరువాత ఇదే హౌస్ దీనిమీద చర్చించి, కావాలనుకుంటే ఏవిధంగా కావాలో ఆవిధంగా ఎక్స్‌టెండ్ చేసుకోవడానికి అవకాశం ఉంది. ఏవయినా ప్రొవిజన్స్ మిస్‌యూజ్ అయితే, చాలా ఇబ్బందులు ఏర్పడతాయి. లాప్స్ కావాలంటే ఆటోమెటిక్‌గా అలాంటి ప్రొవిజన్ పెట్టుకోవచ్చు. ఇందుకుగాను వారంతా సహకరించాలని తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

అధ్యక్షా, గౌరవ అపోజిషన్ లీడరుగారు పోలీసులు మిస్‌యూజ్ చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ వర్కర్సును టార్గెట్ చేశారని కొన్ని చెప్పారు. ఆ డిబేట్‌లోకి నేను వెళ్లదలచుకోలేదు. He knows it very well. చాలా సార్లు ఇక్కడ డిబేట్ చేశాము. ఒకరిని ఒకరు కొన్ని ప్రాంతాలలో చంపుకోవడం, ఏవో చేయడం, పొలిటికల్ థియరీస్ ఆవిధంగా కొన్ని ప్రాంతాలలో రాజకీయ కార్యకలాపాలు ఉన్నాయి. ఏవిధంగా ఎక్స్‌టార్షన్సు జరుగుతున్నాయి, కొందరు కాంట్రాక్టర్సును, ఆఫీసర్సును ఏవిధంగా బెదిరిస్తున్నారు? చాలా ఉన్నాయి ఎగ్జాంపుల్స్. It is no way concerned to it. పొలిటికల్ వర్కర్సు కోసం, మిస్యూజ్ ఆఫ్ పోలీస్ ఫోర్సు కోసం ఈ బిల్లుకాదు. It is no way concerned to it. అదే విధంగా ఇంద్రసేనారెడ్డిగారు సెలక్టు కమిటీకి పంపాలన్నారు. వీరూ అన్నారు. ఒవైసీగారు మాట్లాడుతూ పోలీసు డిపార్టుమెంటు గురించి చెప్పారు.

కరప్షన్ ఎకౌంటబిలిటీని కూడాచెప్పారు. మీరు చూస్తున్నారు. గత ఏడాది, ఏడాదిన్నర కాలంలో చాలా రిఫామ్స్ తీసుకురావడానికి ప్రభుత్వపరంగా చేస్తున్నాము. పోలీసు ఫోర్సునీట్‌గా ఉందని, ఇంతకంటే మంచి ఫోర్స్ లేదని చెప్పడం లేదు. Definitely, there are problems. ప్రజల వద్దకు తీసుకుపోవాలి. ప్రజలతో సన్నిహిత సంబంధాలు పెట్టాలి. ఆ విధంగా చాలా విషయాలు చేయడం జరుగుతోంది. ఆ విధంగా రిఫామ్స్ తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నాము. అందుకే మైత్రీ సంఘాలను, సన్నిహిత కార్యక్రమాలను పెట్టాము. ఈ సందర్భంగా చేయాల్సింది చాలా ఉంది. పోలీసులకు టోటల్‌గా ఎకౌంటబిలిటీ తీసుకురావాలన్న దానితో మీతో నేను ఏకీభవిస్తున్నాను. నెక్స్ట్ యాక్టులో కొన్ని అనుకుంటున్నాము, పోలీసు గ్రీవెన్సెస్ సెల్ అథారిటీ క్రియేట్ చేయాలని. అవుటాఫ్ డిపార్టుమెంటు ఇండిపెండెంట్ అథారిటీని పెట్టి, రెవ్యూ చేసి, ప్రపోజల్ తీసుకురావాలనుకుంటున్నాము. We want to make them accountable. కొన్ని ఇబ్బందులు, సమస్యలు, ఇన్‌డిసిప్లిన్ అక్కడక్కడ ఉంది. అయితే ఒక విషయం. పోలీసు ఫోర్స్ లేకుండా డిపార్టుమెంటు లేకుండా ఏ దేశమైనా ఎక్కడైనా ఉందా? Let me know one example. It is a reality. డిపార్టుమెంటులో సమస్యలున్నాయి. వాటిని పరిష్కారం చేసుకోవాలి, కాదు.

Only the police have to discharge specific duties. యంత్రాంగంలో పొరబాటు ఉంటే సరిదిద్దుకోవాలే తప్ప, ఏమాత్రం నమ్మకూడదని, అధికారం ఇవ్వకూడదని అంటే ఎట్లా? పనిచేసే వ్యక్తులకు మీరు సజెషన్సు ఇవ్వాలి. కనుక let us reform it. సమస్యలుంటే పరిష్కరించుకోడానికి ప్రయత్నం చేద్దాం. పనిష్మెంట్సు ఇచ్చాము. ఛేంజెస్ ఏ విధంగా చేయాలో వాటి గురించి ఆలోచన చేయాలి తప్ప, స్పెసిఫిక్‌గా ఒక పర్పస్ కోసం ఏర్పడ్డ వింగ్‌ను టోటల్‌గా ట్రస్ట్ చేయక పోవడం భావ్యం కాదు. కాబట్టి దయచేసి ఈ బిల్లును పాస్ చేయాలని మరొకసారి అందరినీ రిక్వెస్టు

చేసుకుంటూ, అవసరమైతే మళ్లీ ఈ హౌసులో డిస్కస్ చేద్దాము. కావాలంటే I will bring an official amendment to make this law for three years. After three years this House can discuss it. కావాలంటే ఎక్స్టెండ్ చేసుకుందాం. మిస్‌యూజ్ అయిందనుకుంటే we will forget about the Bill. ఆ విధంగా మీరు పెట్టండి 3 సంవత్సరాలని. తర్వాత రీ ఇంట్రడ్యూస్ చేయాలంటే చేద్దాము. అవసరం లేదని let us think about it. కాబట్టి పాస్ చేయాలని కోరుతున్నాను.

**18 జూలై, 2002**

**అంశం: 2002, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక సింగిల్‌విండో క్లియరెన్సు బిల్లు: రాష్ట్ర హోంమంత్రి (టి. దేవేందర్‌గౌడ్) ప్రతిపాదన**

Sir, I beg to move:

That in item (d) of sub-clause (i) of clause 2 for "actively" substitute "activity".

అధ్యక్షా! నక్సలైట్లు మరియు ప్రభుత్వం మధ్యన జరుగుతున్న చర్చల సారాంశమంతా బహిరంగంగా చెప్పడం జరిగింది. రాష్ట్రంలో ప్రశాంతమైన వాతావరణం రావాలనే ఉద్దేశంతోటే ప్రభుత్వం ఇప్పుడు కూడా చర్చలకు అంగీకరించింది. ఆ ప్రాతిపదికన కొంత వరకు చర్చలు కొనసాగించడం జరిగింది. గత సమావేశంలో వారి తరపున వచ్చిన ప్రతినిధులు చిట్టచివరిగా మాట్లాడిన తరువాత ఈసారి మేము డైరెక్టుగా మెయిన్ లీడర్స్‌తో చర్చించ గలుగుతామని ప్రభుత్వం తరఫున ప్రతినిధులుగా ఉన్న మా కేబినెట్ కొలీగ్స్ చెప్పిన తరువాత వాళ్లు కూడా అంగీకరించడం, నెక్స్ట్ ఈనెల 20వ తారీఖు లోపల కూర్చుందాం, మేము మళ్లీ తెలియజేస్తామని వారు చెప్పడం జరిగింది. ఈ డేట్ వారు పెట్టిందే తప్ప ప్రభుత్వం పెట్టింది కాదు. ప్రభుత్వం ఇప్పటికీ ఓపెన్‌గా ఉంది, వారు రావాలనే కోరుకొంటున్నాం. ఈ సమస్య చర్చల ద్వారానే పరిష్కారం కావాలి, ప్రశాంతమైన వాతావరణం రావాలని ప్రభుత్వం కోరుకుంటోంది. ఎవరూ పంతాలు, పట్టింపులకు పోవలసిన అవసరం లేదు. ఆనాడు అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయంతో ఉన్నాయి, ఈ రోజు కూడా అదే అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు.

రాష్ట్రంలో శాంతియుత వాతావరణం రావాలి. ఈ సమస్య మూలంగా మనం వందలాది కోట్లరూపాయలు ఖర్చు పెడుతున్నాం, గ్రామీణ ప్రాంతాలలో ప్రశాంత పరిస్థితులు ఏర్పడితే ఇప్పుడు ఈ సమస్య వల్ల ఖర్చు పెట్టే డబ్బును పేదరికం నిర్మూలన కొరకు చేపట్టే కార్యక్రమాలకు డైవర్ట్ చేసుకోవచ్చు, మన దృష్టిని అభివృద్ధి పైన కేంద్రీకరించవచ్చు, అభివృద్ధి వేగవంతమౌతుందని ప్రభుత్వ ఉద్దేశం. అందువల్ల ప్రభుత్వం క్లియర్ కట్‌గా, ఓపెన్‌గా ఉంది. ఈ చర్చలు తప్పనిసరిగా సమస్య పరిష్కారానికి దారితీయాలని ప్రభుత్వ కోరిక. అందరం దానికి కట్టుబడాలి. ప్రతి ఒక్క సందర్భంలో అన్ని పార్టీస్‌కు చర్చల డెవలప్‌మెంట్స్ తెలియజేస్తామని మీ ద్వారా వారికి మనవి చేస్తున్నాను.

# ప్రశ్నలు - సమాధానాలు

**25 మార్చి, 2000**

**ప్రశ్న: ఆంధ్రప్రదేశ్ అంతటా మట్కా పెద్ద ఎత్తున జరుగుతున్న విషయం వాస్తవమేనా? అయినచో, దానిని అదుపు చేయడానికి తీసుకున్న చర్యలేవి?**

**రాష్ట్ర హోంమంత్రి (టి. దేవేందర్‌గౌడ్) సమాధానం**

అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, రాష్ట్రమంతా మట్కా జూదం పెద్ద ఎత్తున జరుగుతున్న విషయం వాస్తవమా అని అడిగితే మంత్రిగారు లేదని చెప్పారని అన్నారు. కాని నేను ఆ విధంగా చెప్పలేదు, రాష్ట్రంలో అసలు మట్కా జూదమే లేదని నేను చెప్పలేదు, అది అవాస్తవం. రాష్ట్రంలో మట్కా జూదం నడుస్తోంది. అందుకే రెయిడ్స్ చేస్తున్నాము. గౌరవ సభ్యులు అన్నట్లు రాయలసీమలో చాలావరకు కేసులు నమోదు చేయడం జరిగింది. గతంలో అంటే మూడు, నాలుగు నెలల క్రితం జరిగిన విషయాలను బైండ్ ఓవర్స్ కూడా పెట్టడం జరిగింది. కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల్లో కేసులు నమోదు చేశారు, కర్నూలు జిల్లాలో 717 కేసులు, అదేవిధంగా కడప జిల్లాలో 703 కేసులను నమోదు చేయడం జరిగింది.

అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు ఈ సమస్య వల్ల చాలామంది పేదవారు ఇబ్బంది పడుతున్నారు. పేదవాళ్లు ఇందులో ఇన్వాల్వ్ అయి ఇబ్బంది పడుతున్నారు. ఇంతకుముందు గౌరవ సభ్యులు చెప్పినట్లు, పోలీసులు ఎక్కడైతే గట్టిగా పకడ్బందీగా యాక్ట్ చేస్తున్నారో, చేశారో అక్కడ ఆ సమయంలో కొంత కంట్రోలు అవుతోంది. ఇతర విధులలో వెళ్లినపుడు, లేక ఎలక్షన్ డ్యూటీలో వెళ్లినపుడు దీనిపై దృష్టి సారించకపోవడంవల్ల వ్యవహారం మళ్లీ మొదటికి వస్తోందని మాకు రిపోర్టు కూడా ఉంది. ఈ మధ్యకాలంలో రాయలసీమలో దీనికి సంబంధించి సెక్షన్ 110-ఐ.పి.సి.ను పెట్టమని చెప్పాం, బైండ్ ఓవర్ కూడా పెడుతున్నాం, ఇప్పుడు కొంత కంట్రోలులో ఉందని మనవి చేస్తున్నాను. అక్కడున్న అధికారులకు కూడా చాలా స్పష్టంగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఇంతకుముందు టెలికాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రిగారు స్పందించి చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ మట్కాపై ప్రత్యేకంగా రెగ్యులర్‌గా రివ్యూ చేయడం జరుగుతోంది. దీనికి రాష్ట్రంలోనే గాకుండా యితర రాష్ట్రాలలో కూడా కనెక్షన్స్ ఉన్నాయి.

దివాకర్‌రెడ్డిగారు చెప్పినట్లు కేసు నంబరింగ్ కోసం ఎవరో చిన్న వ్యక్తులను తీసుకొచ్చి కేసులు బుక్ చేయడం అక్కడక్కడ జరుగుతున్నదేమోగాని ఈ సమస్య పూర్తిగా తొలగిపోలేదు. ఈ మట్కాను అరికట్టడానికి ప్రభుత్వం తప్పనిసరిగా అన్ని చర్యలు తీసుకుంటుందని గౌరవ సభ్యులకు

తెలియజేస్తున్నాను. ఈ విషయంలో ప్రభుత్వంతో మీరందరూ సహకరించాలని కోరుతున్నాను. ఏ గ్రామంలో, ఏ ప్రాంతంలో ఈ వ్యవహారం నడుస్తుందో మీకు తెలుస్తుంది కాబట్టి సమాచారాన్ని ఎస్.పి., ఎ.ఎస్.పి. లేదా డి.ఎస్.పి.ల. ద్వారా యిస్తే ఇందులో క్రింది స్థాయిలో ఉండే అధికారుల కో ఆపరేషన్ ఏమన్నా ఉంటే బయటపడుతుంది. ఫర్మ్‌గా యాక్షన్ తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ సాంఘిక దురాచారాన్ని రూపుమాపాలంటే మీరందరూ సహకరించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఇంతకుముందు చెప్పినట్లు, యిది కేవలం అనంతపూర్, కడప, కర్నూలు జిల్లాల్లో మాత్రమే జరుగుతున్నటువంటి వ్యవహారం కాదు. ప్రక్కన ఉన్నటువంటి కర్నాటక రాష్ట్రంలో కూడా కనెక్షన్స్ ఉన్నాయి. మెయిన్ ఆర్గనైజర్స్ అక్కడ ఉండి వ్యవహారాన్ని నడిపిస్తున్నట్లు మాకు సమాచారం ఉంది. కనుక ఆ బార్డర్ డిస్ట్రిక్ట్ ఎస్.పి.లతో కోఅర్డినేషన్ పెట్టుకోమని మన వాళ్లతో చెప్పాం. ఆ విధంగా చేస్తున్నారు కూడా. అక్కడ ఎఫెక్టివ్‌గా ఉంటే తప్ప ఈ లింక్‌ను బ్రేక్ చెయడానికి అవకాశం లేదు. క్రింది స్థాయి అధికారులలో కొంతమందికి ఇందులో కో ఆపరేషన్ ఉందని గౌరవ సభ్యులు చెప్పారు. దీనికి సంబంధించే క్రైమ్ స్టాపర్స్‌ను పెట్టాం. లోకల్‌గా ఉండే అధికారుల ఇన్వాల్‌మెంట్ గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసికెళితే వారిమీద రెయిడ్ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నాం, ఆయా అధికారుల జూరిష్‌డిక్షన్స్‌లో ఇటువంటి వ్యవహారాలు జరిగితే వారిమీద కూడా చర్యలు తీసుకోవడం జరుగుతోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, హైదరాబాదు సిటీలో 57 కేసులు పెట్టడం జరిగింది. వారు చెప్పినట్లుగా లోకల్‌గా ఉన్న పోలీస్ ఆఫీసర్ల దృష్టికి తీసుకువచ్చామని, అయినా వారు కొంత టాస్క్‌ఫోర్స్, మిగతా ఆర్గనైజేషన్స్‌తో లింక్సు పెట్టుకొని ఈ విధంగా చేస్తున్నారని తెలిసింది. ఆ విషయమై ఉన్నతాధికారులతో చర్చిస్తాము. ఎమ్మెల్యేల దృష్టికి వస్తే ఆఫీసర్ల దృష్టికి తెచ్చినప్పటికీ, వారు సరిగా యాక్ట్ చేయకపోతే ఎలాంటి యాక్షన్ తీసుకోవాలనే దాని మీద కుడా రివ్యూ చేస్తాము.

అధ్యక్షా, దివాకర్‌రెడ్డిగారు తాడిపత్రిలో జరుగుతున్న దాని గురించి స్పెషల్‌గా మెన్షన్ చెశారు. మంచి అధికారులు ఉన్నప్పుడు కొంత కంట్రోల్ అవుతుంది. మరల అధికారులు మారుతున్నప్పుడు కంట్రోల్ కావడం లేదని వారు అంటున్నారు. అది కరక్టు. వారు స్పెసిఫిక్‌గా పేరు మెన్షన్ చేశారు. నర్సింగరావుగారనే డి.ఎస్.పి. ఉన్నప్పుడు బాగా కంట్రోల్ అయింది. ఆయనను ట్రాన్స్‌ఫర్ చేశారని చెప్పడం జరిగింది. కాని ట్రాన్స్‌ఫర్ గురించి ఇక్కడ చెప్పడం బాగుండదు. నేను అనంతపురం వెళ్లినపుడు, నర్సింగరావుగారు తనకు పర్సనల్ ప్రాబ్లమ్ ఉండటంవల్ల ట్రాన్స్‌ఫర్ చేయమని రిక్వెస్ట్ చేస్తే ఆయనను మా జిల్లాలో పోస్ట్ చేయించుకున్నాము. నర్సింగరావుగారి కోరిక మేరకు అక్కడినుంచి మార్చి, బాగా పనిచేసిన అధికారికి రివార్డ్‌గా, కన్వీన్‌యెంట్‌గా ఉంటుందని మా జిల్లాలో వేశామని చెబుతున్నాము. అదేవిధంగా గౌరవ శాసనసభ్యులు రాథోడ్‌గారు ఒక సందర్భంలో నాకు చెప్పారు. ఈ మధ్య కాలంలో క్రికెట్ ఆట విషయంలోనే కాక, ఎలక్షన్స్ పైన కూడా గ్యాంబిలింగ్ చేస్తున్నారు. ఎవరు ఓడిపోతారు. ఎవరు గెలుస్తారు, ఏ పార్టీ వస్తుంది, ఏ పార్టీ రాదు అని రకరకాలుగా గ్యాంబిలింగ్ చేస్తున్నారు.

అదే విధంగా హైదరాబాదులో ఏమి చేశారని అసదుద్దీన్‌గారు, మిగతా పెద్దలు అడిగారు. రీసెంట్ డేస్‌లో ఒక ఇంపార్టెంట్ పర్సన్ పప్పుసేట్ అని మహారాష్ట్రలోని లాతూర్‌కు చెందిన వ్యక్తిని అరెస్ట్ చేయడం జరిగింది. ఇతని ఏజెంట్స్ మలక్‌పేటలోని రాజీవ్‌రెడ్డి, రాజీవ్‌గౌడ్‌లు ఈ పనులు నిర్వహిస్తున్నారని తెలియడం వల్ల వారిని అరెస్ట్ చేయడం జరిగింది. అదేవిధంగా ఈ మధ్య కాలంలో దీపక్ చంద్ అగర్వాల్ అనే వ్యక్తిని కూడా అరెస్ట్ చేశారని మీ ద్వారా అసదుద్దీన్ ఓవైసీగారికి మరియు రాథోడ్‌గారికి తెలియచేస్తున్నాను. ఆ విధంగా హయ్యర్ లెవల్లో దొరికితే ఆ చైన్‌పై అంతా ఇమీడియెట్‌గా మా వాళ్లు చర్య తీసుకొంటున్నారని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. అదే విధంగా నాగేందర్‌గారు పర్సనల్‌గా వచ్చి నాకు చెప్పింది కూడా కరెక్ట్. నేను ఇమీడియేట్‌గా కన్‌సర్డ్స్ ఆఫీసర్‌ను పిలిపించి ఇన్‌ఫర్మేషన్ ఇచ్చిన ఎం.ఎల్.ఏ.గారి పేరు చెప్పకుండా రిక్రియేషన్ క్లబ్స్‌పై నాకు ఇన్‌ఫర్మేషన్ ఉందని చెప్పాను. నేను వారి పేరు చెప్పవద్దు అనుకొన్నాను కాని వారే ఇప్పుడు చెప్పుకొన్నారు. ఆఫీసర్స్‌కు ఇన్‌ఫర్మేషన్ పాస్ ఆన్ చేసాను. మా వాళ్లు చెక్ చేసామని కూడా చెప్పారు. స్పెసిఫిక్ ఇష్యూలో వాళ్లు ఏమి చర్య తీసుకొన్నారనేది నేను కనుక్కొని వారికి తెలియచేస్తాను.

ఇక దయాకర్‌రావుగారు, ఉన్నటువంటి సమస్య యొక్క ప్రాధాన్యతను తెలియజేసి ఈ విధంగా చేస్తే బాగుంటుందని సజెషన్ ఇచ్చారు. ఏమైనా గౌరవ సభ్యులు ఇచ్చిన సజెషన్స్‌ను దృష్టిలో పెట్టుకొని ఫర్మ్‌గా యాక్ట్ చేస్తున్నాం. అయితే ఇందులో ఇంటర్‌స్టేట్‌కు సంబంధించిన సమస్య కూడా ఇన్‌వాల్వ్ కావడంతో దీనిని టాకిల్ చేయడంలో బాగా ప్రెషర్ వచ్చినప్పుడు కొంత కంట్రోల్ అవుతున్నది. అయితే ప్రెషర్ తగ్గి నార్మలసీ రాగానే తిరిగి రకరకాలుగా గేంబ్లింగ్ ఆడుతున్నారు. అయితే వి ఆర్ వెరీ ఫర్మ్, గవర్నమెంట్ చాలా ఖచ్చితంగా ఉంది. ఏదైనా సమాచారం మీ దృష్టికి వచ్చినప్పుడు వెంటనే మాకు తెలియచేస్తే ఇమిడియట్‌గా చర్య తీసుకొంటాము.

**రాయలసీమలోని 3 జిల్లాలు కర్నాటక బార్డర్‌లో ఉండడం వల్ల మట్కా ఎక్కువగా ఉంది. అక్కడ ఉన్న సాంఘిక దురాచారాలలో అంతర్భాగంగా ఇది జరుగుతున్నది.**

అధ్యక్షా, గౌరవ సభ్యులు నాగేందర్‌గారు రిక్రియేషన్ క్లబ్స్ గురించి అడిగారు. వాటి గైడ్‌లైన్స్ గురించి అడిగారు. Right now, I do not have the information. మెంబర్స్‌కు సపరేట్‌గా ఇన్‌ఫర్మేషన్ కావాలంటే వారికి ఇవ్వమని చెపుతాను. అదేవిధంగా ప్రకాశ్‌రెడ్డిగారు గంజాయి గురించి అడిగారు. ఇటీజ్ టోటల్లీ ఎ డిఫరెంట్ క్వశ్చన్, వారు వేరే క్వశ్చన్ అడిగితే సమాధానం చెపుతాను. అదే విధంగా పెద్దలు పురుషోత్తమరెడ్డిగారు రాయలసీమలో క్రైమ్స్ ఎక్కువ జరుగుతున్నాయి. వాటి గురించి చర్యలు తీసుకొంటారా అని అడిగారు. నేను మరొకసారి రిపీట్ చేస్తున్నాను. ముఖ్యంగా రాయలసీమలోని 3 జిల్లాలు కర్నాటక బార్డర్‌లో ఉండడం వల్ల మట్కా ఎక్కువగా ఉంది. అక్కడ ఉన్న సాంఘిక దురాచారాలలో అంతర్భాగంగా ఇది జరుగుతున్నది. నేను చాలాసార్లు చెప్పాను. మళ్లీ రిపీట్ చేస్తున్నాను. వీటి గురించి అక్కడి ఐ.జి. గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. కన్‌సర్న్ ఆఫీసర్స్‌ను కూడా పిన్‌పాయింట్ చేసాం. అదేవిధంగా స్పెషల్

డ్రైవ్ కూడా చేస్తున్నాం. అక్కడ చాలా విధాలైన క్రైమ్స్ ఉన్నాయి. ఈ ప్రత్యేకమైన క్రైమ్ కూడా అక్కడ ఉంది. ఏమైనా ప్రభుత్వపరంగా చాలా పకడ్బందీగా, చాలా కఠినంగా వ్యవహరిస్తున్నామని మీకు తెలియచేస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి గారి స్థాయిలో దీనిపై ప్రత్యేకంగా టెలికాన్ఫరెన్స్ పెట్టడం జరిగిందని మీకు తెలియచేస్తున్నాను. ఈ సమస్య తీవ్రతనుబట్టి మేము ఖచ్చితంగా ఉంటున్నాం, కఠినంగా వ్యవహరిస్తున్నాం. గౌరవ శాసనసభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు ఇలాంటి విషయాలను గురించి ఫలానా చోట స్పెసిఫిక్‌గా జరుగుతోందని సీనియర్ ఆఫీసర్స్ దృష్టికి తీసుకువస్తే తగిన చర్య తీసుకొంటారు. అయితే క్రింద ఉన్నవాళ్లు ఏమీ చేయడం లేదు. వారికి చెప్పినా కంట్రోల్ కాకుంటే సీనియర్ ఆఫీసర్స్ దృష్టికి తీసుకువెళ్లండి. ప్రత్యేకంగా వారి దగ్గర టాస్క్‌ఫోర్స్‌ను పెట్టుకొమ్మని సీనియర్ ఆఫీసర్స్‌కు చెప్పాము.కంట్రోల్ చేయడానికి అన్ని విధాలా చర్యలు తీసుకొంటామని తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, వారు రిక్రియేషన్ క్లబ్స్ గురించి అడిగారు. ప్రస్తుతం వాటి గైడ్‌లైసెన్స్‌కు సంబంధించిన సమాచారం నా దగ్గర లేదు. ఇక సేల్స్‌టాక్స్ గురించి చెప్పారు. మట్కాకు సేల్స్ డిపార్ట్‌మెంట్‌తో సంబంధంలేదు. పోలీసులు చర్య తీసుకోవచ్చు. ఎందుకంటే ఇటీజ్ ఎ క్రైమ్, ఇటీజ్ నథింగ్ బట్ ఎ క్రైమ్.

**28 మార్చి, 2000**

**ప్రశ్న: ఎన్.డి.పి.ఎస్. (మాదక ఔషదాలు, మత్తు పదార్థాల నిరోధక చట్టం) క్రింద నేరాలకు జైళ్లల్లో మగ్గుతూ విచారణలో ఉన్న ఖైదీల కేసుల సమీక్షించుటకు ఒక న్యాయాధికారి, ప్రధానంగా ఒక మాజీ హైకోర్టు న్యాయమూర్తి నాయకత్వంలో ఒక సమీక్షా సంఘాన్ని ఏర్పాటు చేయమని రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం వాస్తవమేనా?**

**అయినచో, ఈ విషయమై ఇప్పటి వరకూ ప్రభుత్వం తీసుకున్న చర్యలేవి?**

**రాష్ట్ర హోంమంత్రి (టి. దేవేందర్‌గౌడ్) సమాధానం**

అధ్యక్షా, 1994లో సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇచ్చిన తరువాత వారి గైడ్‌లైన్స్ ప్రకారం దేశంలో ఉన్నటువంటి అన్ని రాష్ట్రాలలో చాలామంది జైళ్లలో ఉన్నారని భావించి ఒక కమిటీని కాన్స్‌స్టిట్యూట్ చేయమని చెప్పటం వాస్తవం. దాని ప్రకారమే రాష్ట్రంలో కమిటీని కాన్స్‌స్టిట్యూట్ చేశాము. ఈ చట్టం క్రింద రాష్ట్రంలో మొత్తం 227 మంది అండర్ ట్రయల్ ఖైదీలు ఉన్నారు. దీంట్లో ఆరు నెలల లోపువారు 213 మంది కాగా ఆరునెలలు పై బడినవారు 10 మంది ఉన్నారు. ఫారినర్స్ ఎవరూ ఇందులో లేరు. మన రాష్ట్రంలో చాలామటుకు ఎక్కడా కూడా అలార్మింగ్ సిట్యుయేషన్ లేదు. మీరు

చెప్పినట్లు సిటీలో గాని, ఇతర ప్రాంతాలలో గాని ఆ పరిస్థితులు లేవు. ప్రత్యేకంగా ఏ యాక్టివిటీ అయినా మా దృష్టికి రాగానే పోలీసులు దానిపై యాక్ట్ చేస్తున్నారు. ఆ విధంగా చాలా మందిని అరెస్టు చేశారు.

మేడమ్ స్పీకర్, నేను ఇష్యూ చాలా ఆలార్మింగ్‌గా లేదని అన్నాను. కాని మరొకటి కాదు. కొన్ని రాష్ట్రాలలో అండర్ ట్రయల్స్‌లో ఉన్నవారు చాలా సంవత్సరాలుగా జైళ్లలో మగ్గుతుండటంతో సుప్రీంకోర్టు ఆ విధంగా డైరెక్షన్ ఇవ్వటం జరిగింది. మన రాష్ట్రంలో ఆ విధమైన పరిస్థితి లేదని వారికి నేను చెప్పాను. సభ్యులకు పూర్తి సమాచారం కావాలంటే, ఎటువంటి చర్యలు తీసుకుంటున్నామో తెలుసుకోవాలంటే ఈ విషయంపై ఒక సపరేట్ క్వశ్చన్ వేస్తే బాగుంటుంది. ఎందుకంటే డ్రగ్స్‌పైన ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్, పోలీస్ డిపార్ట్‌మెంట్‌లు రెండూ పనిచేస్తున్నాయి. అవి కాకుండా మనకు కొన్ని కమిటీలు ఉన్నాయి కూడా. కొంతమంది ఆఫీసర్స్ కూడా ఇందులో ఇన్‌వాల్వ్ అయ్యారు. సపరేట్ క్వశ్చన్ వేస్తే వాటన్నింటికీ ఆన్సర్స్ ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నాము.

అధ్యక్షా, మరొకసారి రిపీట్ చేస్తున్నాను. అండర్ ట్రయల్ విషయంలో రాష్ట్రంలో పరిస్థితి

**(అంతరాయం)**

మేగ్నిట్యూడ్ ఆఫ్ ది ప్రాబ్లమ్ గురించి డిస్కస్ చేయాలంటే నా వద్ద ఇమ్మీడియేట్‌గా సమాధానం లేదు. మీకు అన్ని వివరాలు కావాలంటే ఒక సపరేట్ క్వశ్చన్ వేయండి. పోలీస్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌ల వారు దీనిపైన చర్యలు తీసుకుంటున్నారు. ఎఫెక్టివ్‌గానే పనిచేస్తున్నాము. నిన్న రివ్యూ చేసినప్పుడు గంజాయి కొన్ని జిల్లాల్లో సాగుబడి చేస్తున్నట్లు అధికారులు మా దృష్టికి తీసుకురావటం జరిగింది. ప్రాబ్లం అనేది లేదని చెప్పలేదు. ప్రాబ్లం ఉంది, అయితే ప్రాబ్లంని టాకిల్ చేయగలుగుతున్నాము.

**29 మార్చి, 2000**

**ప్రశ్న: రాష్ట్రంలో కొత్త అగ్నిమాపక కేంద్రాల మంజూరు చేయాలనే ప్రతిపాదన ఏదైనా కలదా?**

**సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలో ప్రస్తుతమున్న అగ్నిమాపక కేంద్రాలెన్ని?**

**హోం మరియు అగ్నిమాపక సేవాశాఖల మంత్రి శ్రీ టి. దేవేందర్ గౌడ్ (సమాధానం)**

గత సంవత్సరం కొత్తగా 28 స్టేషన్స్ ఇవ్వడం జరిగింది. దానిలో మూడు స్టేషన్స్ ఏజెన్సీ ఏరియాలో, అందులో ఒకటి ఆదిలాబాదు డిస్ట్రిక్ట్‌లోని ఉట్నూరు గ్రామంలో, ఇంకొకటి ఈస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్‌లోని రంపచోడవరంలో, మరొకటి విజయనగరంలోని గుమ్మలక్ష్మాపురంలో ఈ

విధంగా యివ్వడం జరిగింది. మాకున్న 230 గాకుండా అదనంగా ఇవన్నీ ఇచ్చామని తెలియజేస్తున్నాను. టెంపరరీగా పెట్టమని వారు అడుగుతున్నారు. ప్రయత్నిస్తాము. ఎంతవరకు సాధ్యం అవుతుందో చూస్తాము.

ఏజెన్సీ ప్రాంతానికి ప్రాధాన్యత ఇచ్చాము. అయితే కొన్ని కండీషన్స్ ఉన్నాయి. పబ్లిక్ కంట్రిబ్యూషన్స్, రెండు ఎకరాల స్థలం ఉండాలి. శాసనసభ్యులు తెలియచేసినట్లుగా ట్రైబల్ ఏరియా కనుక అక్కడ కంట్రిబ్యూషన్ ఏ విధంగా చేస్తే బాగుంటుందో ఆలోచన చేయాలి. అదర్‌వైజ్ కంట్రిబ్యూషన్ ఈజ్ మస్ట్ ఫర్ దిస్ న్యూ ఫైర్ స్టేషన్.

గౌరవ శాసనసభ్యులు ఉమా మహేశ్వరరావుగారు క్లీన్ అండ్ గ్రీన్‌లో వెహికిల్స్ వాడుతున్న మాట వాస్తవమా అన్నారు. క్లీన్ అండ్ గ్రీన్‌లో వాటరింగ్ కోసం ఫైర్ ఇంజన్స్ వాడుతున్నారు. అదే విధంగా వారికి వైర్‌లెస్ సెట్స్ ఇచ్చాము. ఎక్కడైనా ఫైర్ అయిందని మెసేజ్ వస్తే ఆ యొక్క మెసేజ్‌ని బట్టి వెళుతున్నారు. ఆ విధంగా కొన్ని ప్రాంతాలలో వాడుతున్నాము. అదే విధంగా వారి జిల్లా గురించి అడిగారు. సపరేట్‌గా లిస్ట్ ఇస్తాను అని వారికి తెలియజేస్తున్నాను. అదే విధంగా బాబూరావు గారు చీపురుపల్లి గురించి చెప్పారు. పొందూరుగా మార్చమని చెప్పారు. ఇమీడియట్‌గా జీ.ఓ.ని మార్చమని తప్పనిసరిగా చేయమని చెబుతాను. కొత్త వెహికిల్స్ కావాలని అడిగారు. గ్రాడ్యుయల్‌గా కొన్ని రీప్లేస్ చేస్తున్నాము. ఆ విధంగా మిగతా వాటిని అన్నిటిని రీప్లేస్ చేయడం జరుగుతుందని కూడా తెలియచేస్తున్నాను. విజయరామారావు గారు ట్రైబల్ ఏరియా కంట్రిబ్యూషన్ గురించి చెప్పారు. నేను ఇంతకు ముందే చెప్పాను. కామన్‌గా ఉన్న నార్మల్ ఏరియాస్‌లో రూ. 50 వేలు కంపల్సరీగా కట్టాలి. బికాజ్ ఇటీజ్ ట్రైబల్ ఏరియాలో కంట్రిబ్యూషన్ ఎలా ఉండాలో తప్పనిసరిగా ఆలోచన చేస్తాము.

**క్లీన్ అండ్ గ్రీన్‌లో వాటరింగ్ కోసం ఫైర్ ఇంజన్స్ వాడుతున్నారు. వారికి వైర్‌లెస్ సెట్స్ ఇచ్చాము. ఎక్కడైనా ఫైర్ అయిందని మెసేజ్ వస్తే ఆ యొక్క మెసేజ్‌ని బట్టి వెళుతున్నారు.**

మేడమ్, అచ్చన్నాయుడుగారు మాట్లాడుతూ నర్సన్నపేటలో ఉన్న ఫైర్ స్టేషన్ గురించి అడిగారు. నా వద్ద ఉన్న సమాచారం ప్రకారం కంట్రిబ్యూషన్ రాలేదని అన్నారు. బహుశా దాని కోసమే పెండింగ్‌లో ఉందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఒకవేళ కంట్రిబ్యూషన్ కట్టి ఉంటే వెరిఫై చేస్తాను. ఫార్మాలిటీస్ పూర్తి అయి ఉంటే ఇమీడియట్‌గా ఓపెన్ చేయమని చెబుతాను. అదే విధంగా రవీంద్రనాథ్‌రెడ్డిగారు అలంపూర్ గురించి అడిగారు. ఎట్ ప్రెజెంట్ శాంక్షన్ కాలేదు. కొత్త స్టేషన్స్ 50 కావాలని మా దగ్గర రిప్రజెంటేషన్స్ ఉన్నాయి. 14 వరకు ఎలిజిబిలిటీ ఉన్నాయి. వీటి విషయంలో డిపార్టుమెంట్ వారు అశ్రద్ధ చేశారు. అలంపూర్ విషయం కూడ కనుక్కొని చెబుతాను.

అదే విధంగా నర్సింహయ్యగారు నకిరేకల్‌లో ఓపెన్ చేయవలసి ఉందని, ఎందుకు ఓపెన్ చేయలేదని, మంజూరు అయింది ఫార్మాలిటీస్ పూర్తి అయ్యాయి అంటున్నారు. నా దగ్గర

సమాచారం ప్రకారం ల్యాండ్ అండ్ కంట్రిబ్యూషన్ రాలేదు. మరి ఆ విధంగా వచ్చి ఉంటే మాత్రం నేను తప్పనిసరిగా వెరిఫై చేస్తాను. వారి జిల్లాలో ఇంకో దానికి అక్కడ మాత్రం కంట్రిబ్యూషన్ రెడీగా ఉంది. అది ఓపెన్ చేయమని చెప్పాను. ప్రత్యేకంగా నకిరేకల్ గురించి కనుక్కుంటాను. ప్రకాశ్‌రెడ్డిగారు వాళ్ల దగ్గర అడిగారు. ఇంతకు ముందు చెప్పినట్లు కొన్ని పెండింగ్‌లో ఉన్నాయి. డిపార్ట్‌మెంట్ వారు వారి దగ్గర ఉన్న గైడ్‌లైన్స్ ప్రకారం యాక్చ్యుయల్‌గా అశ్రద్ధ చేస్తారు. ఆ విధంగా అశ్రద్ధ చేసినవి 14 ఉన్నాయి. 50 కొత్త స్టేషన్స్ గురించి రిక్వెస్ట్ పెండింగ్‌లో ఉంది. బహుశా అది కూడా ఇందులో ఉండి ఉండవచ్చు.

మేడమ్ స్పీకర్, గౌరవ సభ్యులు జగన్మోహనరావుగారు కొత్త వెహికిల్స్ గురించి అడిగారు. నేను ఇంతకుముందే చెప్పాను. న్యూ వెహికిల్స్‌ను ప్రొక్యూర్ చేస్తున్నాము. వెహికిల్ కండీషన్ బట్టి చేస్తున్నారు. అదే విధంగా నందవరం విలేజ్‌లో అగ్ని ప్రమాదం జరిగిందని చెప్పారు. ఆ ప్రమాదం జరిగినప్పుడు సరిగ్గా వెహికిల్స్ పోలేకపోయాయి. దానికి దగ్గరి ప్లేస్‌లో ఏ ఫైర్ స్టేషన్ ఉన్నదో దానిలో మరిన్ని సదుపాయాలు పెంచమని చెబుతాను. వెంకటేశ్వర్లుగారు కొత్త అగ్నిమాపక కేంద్రం గురించి అడిగారు. నేను ఇందాకనే చెప్పాను. 50 పెండింగ్‌లో ఉన్నాయి. వాటిలో 14 చోట్ల ఏర్పాటుకు అవకాశం ఉంది. గత సంవత్సరం 27 చోట్ల ఇచ్చాము. ఇంకా కొన్ని ఫార్మాలిటీస్ ఫిలప్ కాని మూలంగా ఆ 27 ఓపెన్ చేయలేకపోయాము. వాటి తరువాత వీటి గురించి పరిశీలిస్తాము.

**31 మార్చి, 2000**

## వరకట్న మరణాలపై

**ప్రశ్న: మహిళా రక్షణ విభాగానికి పెట్టుకున్న దరఖాస్తులను విచారణకై చేపట్టకుండా నెలల తరబడి జాప్యం చేస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?**

**అట్టి మరణాలను, వేధింపులను అరికట్టుటకై గైకొననున్న నిర్ధిష్ట చర్యలేవి?**

**రాష్ట్ర హోంమంత్రి (టి. దేవేందర్‌గౌడ్) సమాధానం**

మహిళల వరకట్న మరణాలు, మహిళలపై వేధింపులు, అత్యాచారాలపై అందిన అధిక సంఖ్యలోని పిటీషన్లపు విచారించడానికి సి.ఐ.డి.లో మహిళా సంరక్షణ విభాగాన్ని నెలకొల్పడం జరిగింది. శాంతి, సామరస్యంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి కూడా మహిళపై అత్యాచారాల సమస్యలను పరిష్కరించడానికి ప్రజల నుండి విలువైన సూచనలు అందుతున్నాయి.

అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు ఎన్. నరసింహయ్య స్పెసిఫిక్ క్వశ్చన్ అడిగామని చెప్పారు. మహిళల వరకట్న మరణాలు, వేధింపులు అత్యాచారాలను అరికట్టడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటని అడిగారు. దానికి సమాధానం చెప్పడం జరిగింది. వరకట్న మరణాలు ఒకసారి

చూసినట్లయితే 400 వరకు జరిగాయి. ఇవి కాకుండా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను నిరోధించడానికి సి.ఐ.డి. విభాగం లోపల ఒక ఎస్.పి., డి.ఎస్.పి., ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు, ఇద్దరు సబ్ ఇన్‌స్పెక్టర్లు, కానిస్టేబుళ్లతో సహా, సపరేట్‌గా ఒక విభాగాన్ని క్రియేట్ చేయడం జరిగింది. ఈ విభాగం వారి దృష్టికి వచ్చిన కేసులన్నిటిని కూడా వారే ఇన్వెస్టిగేషన్ చేస్తున్నారు. అదేవిధంగా అన్ని జిల్లాల్లో సపరేట్‌గా పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగింది. మహిళల కౌన్సిలింగ్ సెంటర్స్ పెట్టి తగు విధంగా చర్యలు తీసుకున్నామని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. వరకట్న మరణాల గురించి ఎస్. రాజయ్యగారు అడిగారు. చట్టం ఉన్నది. ఆ చట్ట పరిధిలో విభాగాన్ని అధికారుల దృష్టికి వచ్చిన వెంటనే తప్పనిసరిగా చర్య తీసుకోవడం జరుగుతూ ఉన్నది. ప్రివెంటివ్ యాక్షన్ అనేది సాధ్యం కాకపోవచ్చు. ఎందుకంటే వరకట్న చట్టం తెచ్చి చాలా సంవత్సరాలు అవుతున్నా దానిని అమలు జరుపుతున్న తీరు అందరికీ తెలుసు. ఇది సాంఘిక దురాచారం. దానికి సోషల్ అవేర్‌నెస్ కావాలి. అయితే పోలీసుల దృష్టికి వచ్చినప్పుడు మాత్రం యాక్ట్ చేస్తున్నారు.

గౌరవ శాసనసభ్యులు రాజయ్యగారు మాట్లాడుతూ ఎన్ని కేసులు రిజిస్టర్ అయ్యాయని అడగడం జరిగింది. 1997వ సంవత్సరంలో 108 కేసులు వచ్చాయి. వాటిని డిస్పోజ్ చేయమని చెప్పడం జరిగింది. 1998వ సంవత్సరంలో 551, 1999లో 599 వచ్చాయి. ఇవి గాకుండా సి.ఐ.డి. విభాగంలో 1997వ సంవత్సరంలో 267, 1998లో 193 మరియు 1999లో 300 కేసులు వచ్చాయి. సి.ఐ.డి. విభాగానికి ఆదేశాలు ఇచ్చి ఈ సంవత్సరం కూడా వాటిని కంటిన్యూ చేయడం జరిగింది. అదేవిధంగా చంద్రమోహన్‌రెడ్డి గారు అబ్బాయిల గురించి అడిగారు. ఇప్పుడు పురుషాధిపత్యం ఎక్కువగా ఉన్న సమాజం ఇది. మహిళలు చాలా వరకు ఇబ్బందులు పడుతున్నారు. గౌరవనీయులు జీవన్‌రెడ్డిగారు చాలా స్పష్టంగా వాస్తవాలు చెప్పారు. సోషల్‌గా ఉన్న సమస్య– అక్కడ చట్టం ఒక్కటే సరిపోదు. చట్టాలతో బాటుగా ఇంకా అవేర్‌నెస్ రావాలి. చట్టాలు ఇంకా చేయాలి. ఇప్పుడు ప్రభుత్వం ఏమి చేస్తున్నదని వారు అడగడం జరిగింది. నేను కూడా చాలాసార్లు అధికారులతో రివ్యూలు చేస్తూ ఈ విషయాన్ని ఆలోచన చేస్తున్నాము.

అక్కడ మారుమూల ప్రాంతాలలో ఉన్న అమాయక మహిళలపైన అత్యాచారాలు జరిగినప్పుడు బయటకు చెప్పుకోడానికి ఇబ్బందులు పడుతూ ఉంటారు. అటువంటి మహిళలు పోలీస్ స్టేషన్‌కు వచ్చి చెప్పడానికి, అదీ హైదరాబాద్ వరకూ వచ్చి చెప్పడం సాధ్యం కాదు. కనుక కొంత వెసులుబాటు ఉండాలి. రీజనల్ సెంటర్స్ ఏర్పాటు చేస్తే మంచిదని ప్రభుత్వ ఉద్దేశం. అన్ని జిల్లాలో కూడా వాటిని ఏర్పాటు చెయ్యడమే కాకుండా కౌన్సిలింగ్ సెంటర్స్ అన్ని మండలాలలో పెడితే బాగుంటుందని ఆలోచిస్తున్నాము. ఈ మధ్యన హైకోర్టు అబ్జర్వేషన్ వల్ల కౌన్సిలింగ్ సెంటర్స్ సరిగ్గా పని చేయని దానిపై వారు సజెషన్స్ ఇచ్చారు. అవి దృష్టిలో పెట్టుకొని కౌన్సిలింగ్ సెంటర్స్ ఏర్పాటు చేస్తూ, వాటికి స్టాట్యుటరీ పవర్స్ ఇస్తే బాగా పని చేస్తాయని ఉంది.

భార్యాభర్తలు ఎమోషనల్‌గా వచ్చినా, విడిపోయినా మళ్లీ వారిని కలపడానికి కౌన్సిలింగ్ సెంటర్స్ మంచివే. ఇది సోషల్ ప్రాబ్లమ్, కేవలం పోలీస్ ప్రాబ్లమే కాదు కనుక ఆ విధంగా పరిష్కరించడానికి స్టెప్స్ తీసుకుంటాము. విజయరామారావు గారు చెప్పారు. దానిపై కామెంట్

చెయ్యడం నాకు ఇష్టం లేదు. ప్రొవొకేటివ్‌గా ఉండరాదు. పొరపాట్లు ఉంటే సరిచేస్తాము. ఇది సున్నితమైన సమస్య. మనం బాధ్యత గల ప్రజలం. ఆ విధంగా జరగకుండా చూడాలి.

**(అంతరాయం)**

గద్దె బాబూరావుగారు మాట్లాడుతూ డౌరీ డెత్స్ కేసెస్ ఎన్ని సంవత్సరాల వ్యవధిలో తీసుకుంటారని అడిగారు. మ్యారేజ్ తరువాత 7 సంవత్సరాల లోపు చనిపోతే తీసుకోవడం జరుగుతుంది. ఉరిశిక్ష గురించి ముఖ్యమంత్రిగారు చెప్పింది వాస్తవమే. దానికి సెంట్రల్ ఎనాక్ట్‌మెంట్ కావాలి. ఆ విధంగా వస్తే కానీ అమలు చెయ్యడానికి వీలు కాదు.

**21 ఆగష్టు, 2000**

## సభా కార్యక్రమం

### ప్రశ్న: విద్యుత్ చార్జీల పెంపుదల అంశంపై రాష్ట్ర హోంమంత్రి (టి. దేవేందర్‌గౌడ్) సమాధానం

గౌరవ శాసనసభ్యులు, ఇంద్రసేనారెడ్డిగారు, ఒవైసీగారు ఏదైతే సూచన చేశారో, దాని గురించి తమకు కూడా తెలుసు. ఈ విషయంలో ఈ హౌస్‌లో ఏవిధంగా చర్చ జరిగిందో తమకు తెలుసు. ఈ హౌస్‌లో ప్రభుత్వం ఒక ప్రకటన చేసినప్పుడు, ఏదైనా ఒక సమస్యపైన ఒక నిర్ణయం తీసుకుంటే, దానిపై ప్రతివాళ్లకూ వేరే వేరే వ్యూస్ ఉంటాయి. ప్రజాస్వామ్యపద్ధతిలో ఆ విధంగా చాలా ఉద్యమాలు వచ్చాయి. గత రెండు నెలలుగా రకరకాలుగా వాళ్ల అభిప్రాయాలను చెప్పారు. తరువాత ఈ హౌస్‌లో ఈ విషయమై సుదీర్ఘమైన చర్చ జరిగింది, వారి అభిప్రాయాలను వారు చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రభుత్వం తరఫున ఉన్న ఇబ్బందులను గూర్చి తెలిపారు. ఎందువలన ధరలు పెంచవలసి వచ్చిందో తెలియజేశారు. చాలా స్పష్టంగా ముఖ్యమంత్రిగారు జవాబు చెప్పారు. వాటిని దృష్టిలో పెట్టుకుని ఈ శాసనసభలో నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు వారు స్ట్రైకు చేస్తున్నారు. సస్పెండ్ చేసిన వారందరి మీదా సస్పెన్షన్‌ను రివోక్ చేసి వారిని సభలోకి రావలసిందిగా, request చేయడం జరిగింది. ఇప్పుడు కుడా వారిని సభలో జరుగుతున్న చర్చలలో పాలుపంచుకోవలసిందిగా కోరుతున్నాము. తోటి శాసనసభ్యులు లేకుండా శాసనసభను నడుపుకోవడం మాకేమీ సంతోషంగా లేదు.

కాకపోతే నిర్ణయం వాళ్ల చేతుల్లో ఉంది. మేము ఇక్కడ చాలా స్పష్టంగా చెప్పాము. వారు హౌస్ కమిటీ అడిగారు. హౌస్ కమిటీ వేస్తామని చెప్పడం జరిగింది. ఆ కమిటీ ద్వారా సెక్టారును ఇంప్రూవ్ చేయాలంటే సూచనలు చేయమనీ, దాని ప్రకారం రెగ్యులేటరీ కమీషన్‌ను జనవరిలో అడగవచ్చుననీ చెప్పాము. వారు ఇచ్చిన సూచనలను గవర్నమెంట్ పరిగణనలోకి తీసుకుని, మనం ఏవిధంగా చేయగలుగుతామో, ఆ విధంగా చేస్తామని చెప్పాము. ఇందులో ఉన్న డిఫికల్టీస్‌ను వారు

అర్థం చేసుకోవాలి. ఇదివరలో ఏ ప్రభుత్వమూ పవర్ సెక్టారుకు ఇవ్వనంత ఎక్కువ ఈ బడ్జెటులో మేము కేటాయించాము. కనుక ఇబ్బందులను అర్థం చేసుకోండి, ఏ పరిస్థితులలో ధరలు పెంచవలసివచ్చిందో మొన్న డిబేట్‌లో గవర్నమెంట్ స్టాండ్ చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది.

దీనిమీద మరో అభిప్రాయం లేదు. కనుక అర్థం చేసుకుని, ఇంద్రసేనారెడ్డిగారు, ఎలాగూ కాంగ్రెసువారి దగ్గరకు వెళుతూనే ఉంటారు కాబట్టి, ప్రతిపక్ష నాయకులకు వారు చెప్పగలుగుతారు అన్న ఉద్దేశ్యంతో వారిని ప్రతిపక్ష నాయకులవద్దకు వెళ్లమని చెప్పడం జరిగింది. మేము పంతాలకు పట్టింపులకుపోము. మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. కనుక ప్రతి పక్షాలవారు వస్తామంటే మాకు అభ్యంతరం లేదు. దయచేసి వాళ్లను నిరాహార దీక్ష విరమించి, ఇక్కడ సభలో పాలు పంచుకొనడానికి రావలసిందిగా తమ ద్వారా రిక్వెస్టు చేస్తున్నాను. మార్నింగ్ కలుసుకున్నప్పుడు నేను స్పష్టంగా చెప్పాను. అయినా వాళ్లు రెయిజ్ చేశారు, దానికి జవాబు చెప్పాం. నిన్న, మొన్న చర్చ జరిగింది. ఇప్పుడు మళ్లీ తీసుకుని వచ్చి ఏవిధంగా అయినా సస్పెండ్ కావాలనే ఉద్దేశ్యంతో ప్రయత్నం చేస్తున్నారు తప్ప వేరేమి లేదు.

**23 ఆగష్టు, 2000**

ప్రశ్న: **2001 సంవత్సరం ముగిసే నాటికి ప్రస్తుతమున్న మహిళా పోలీసు సంఖ్యను ప్రస్తుతమున్న 186 నుండి 500కు పెంచే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా?**

**జంట నగరాలలో మహిళల కోసం మరో 10 పోలీస్ స్టేషన్ల అవసరం ఉన్న మాట వాస్తవమేనా?**

**అయితే, మహిళా మహిళా పోలీసుల నియామకాలను ఎప్పుడు చేపట్టి పూర్తి చేస్తారు?**

గౌరవ సభ్యురాలు చెప్పినట్లుగా, ఈనాడు ఉన్న మహిళా పోలీసు కానిస్టేబుల్స్ సంఖ్య సరిపోదు. ఆ విషయం ప్రభుత్వదృష్టిలో కూడా ఉంది విశాఖపట్నంలో, ఇంకో పోలీసుస్టేషన్ గురించి వారు ప్రతిపాదించారు. వారి ప్రతిపాదనను పరిశీలిస్తాము. వుమెన్ కానిస్టేబుల్స్‌ను ఎక్కువ తీసుకోవాలనేది వాస్తవం. ఎందుకంటె, ఈ మధ్యకాలంలో, డ్వాక్రాలాంటి కార్యక్రమాల ద్వారా మహిళలు చాలా చైతన్యవంతులు అవుతున్న మాట వాస్తవం. మహిళా కానిస్టేబుల్స్ కూడా అవసరం ఉ1ందని ప్రభుత్వ దృష్టిలో ఉంది. కనుక ఆ సంఖ్యను పెంచడానికి ప్రయత్నం చేస్తాము.

అధ్యక్షా, గౌరవ చంద్రమోహన్‌రెడ్డిగారు అన్నట్లు 1250 మంది స్ట్రెంత్ ఉంది. ఇపుడు రాష్ట్రంలో ఒక డిఎస్‌పి, ఒక ఇన్‌స్పెక్టరు, 5 మంది హెడ్‌కానిస్టెబుల్స్, 1157 మంది కానిస్టెబుల్స్ ఉన్నారు. 28 పోలీసుస్టేషన్స్ ఉన్నాయి. డివిజన్ స్థాయిలో, ఉంటే, బాగుంటుందని అన్నారు.

డివిజన్స్ అంటే చాలపెద్ద సంఖ్య కావాలి. కనుక ఇప్పుడు ఉన్న స్ట్రెంత్ ప్రభుత్వ దృష్టిలో ఉన్నది సరిపోదు. స్ట్రెంత్‌ను పెంచడానికి ి ప్రయత్నంచేస్తాము. మహిళా కానిస్టేబుల్స్, ఆఫీసర్స్ కొన్ని ఇబ్బంధులను ఎదుర్కొంటున్నారని అన్నారు. వీటకి సంబంధించిన కంప్లయింట్సు కూడా ఉన్నాయి. వాటిని కూడా సరిచేయడానికి ప్రయత్నం చేస్తాము.

అధ్యక్షా, శ్రీ బుచ్చయ్య చౌదరిగారు చెప్పినట్లు, హైదరాబాదు సిటిలో చాలా తక్కువ సంఖ్యలో అనగా 208 మంది మాత్రమే వుమెన్ పోలీసులు ఇఉన్నారు. 8 మంది ఎస్.ఐ.లు, 17 మంది హెడ్ కానిస్టేబుల్స్, 182 మంది కానిస్టేబుల్స్ ఉన్నారు. పోలీసు కమిషనరుగారు ఒక ప్రపోజల్ కూడా పంపించారు. వెస్టు, ఈస్టు జోన్‌లలో ఒక మహిళా పోలీసుస్టేషన్ ఎక్స్‌ట్రా ఇవ్వాలని ప్రపోజల్ పంపించారు. ఫైనాన్షియల్ పొజిషన్ వల్ల ఇవ్వలేకపోయాము. మళ్లీ ప్రపోజల్ తెప్పించుకుని, ఇంకా ఎక్కువ మంది కానిస్టేబుల్స్‌ను నియమించడం జరుగుతుంది. వాటిని పరిశీలించి వారికి తగిన విధంగా స్ట్రెంత్ పెంచడానికి చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

**వెస్టు, ఈస్టు జోన్‌లలో ఒక మహిళా పోలీసుస్టేషన్ ఎక్స్‌ట్రా ఇవ్వాలని ప్రపోజల్ పంపించారు. ఇంకా ఎక్కువ మంది కానిస్టేబుల్స్‌ను నియమించడం జరుగుతుంది.**

సంఖ్య చాలా తక్కువగా ఉంది. అవసరాలుచాలా ఉన్నాయి. ఏ ప్రాంతాలలో స్పెసిఫిక్‌గా అవసరం ఉందో ఎనలైజ్ చేస్తాము. ఎక్కడ అవసరమో, అక్కడ సంఖ్య పెంచి, అదనంగా పోలీస్‌స్టేషన్స్‌ను ఓపెన్ చేసే ఆలోచన ప్రభుత్వ దృష్టిలో ఉంది.

**28 ఆగష్టు, 2000**

# స్టేట్‌మెంటు

**ప్రశ్న: రాష్ట్రంలో వరద పరిస్థితి గురించి.. ప్రతిపక్షాల నిరసన సభకు అనుమతి విషయంపై రాష్ట్ర హోంమంత్రి (టి. దేవేందర్‌గౌడ్) ప్రకటన**

అధ్యక్షా, కాంగ్రెస్‌పార్టీ అదే విధంగా లెఫ్ట్ పార్టీలన్నీ కూడా 28వ తారీఖు నాడు జగజీవన్‌రామ్ విగ్రహం దగ్గర సమావేశం ఏర్పాటు చేసుకోవడానికి పర్మిషన్ కోరారు. ఆ సమావేశం ఒక పర్టిక్యులర్ ప్లేస్‌లో పెట్టుకుంటామని కోరిన తరువాత జగజీవన్‌రామ్ విగ్రహం దగ్గర పెట్టుకోవడానికి ఎప్పుడు పర్మిషన్ ఇవ్వలేదు గనుక సాధ్యపడదని సి.పి. గారు రిజక్ట్ చేశారు. అదే విధంగా అసెంబ్లీ వైపు ప్రొసెషన్‌గా వెడతామని అంటే అది కూడా సాధ్యం కాదని రిజక్ట్ చేయడమయింది. ఈ రోజు, నిన్న వాళ్ల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశాము. రోశయ్యగారు,

దివాకరరెడ్డిగారు అదే విధంగా సి.పి.ఐ., సి.పి.ఐ.ఎమ్.ల ప్రతినిధులు కూడా వచ్చారు. ఆ సమావేశంలో స్పష్టంగా మేము చర్చించుకున్నాము. దివాకరరెడ్డిగారు ఇక్కడే ఉన్నారు. మేము జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద మాత్రమే మీటింగు పెట్టుకుంటామని అన్నారు. నిజాం కాలేజీలో పెడితే బాగుంటుంది. వాల్ ఒక్కటే గదా అడ్డము. అందులో పెట్టుకోమని మేము కోరాము. ఇద్దరు సపరేట్‌గా పెట్టుకుంటారా? ఒకే దగ్గర పెట్టుకుంటారా? అని అడిగాము. ఒక గంట తరువాత చెబుతామని చెప్పి ఒకటిన్నర గంటకు వెళ్లిపోయారు. సాయంకాలం వరకు మాకు ఏమీ చెప్పలేదు. అరేంజ్‌మెంట్స్ చేయడం గురించి మరల నేనే ఇన్షియేట్ తీసుకున్నాను. ఆ విధంగా నేను రోశయ్యగారిని, సుధాకరరెడ్డిగారిని ఫోన్‌లో కాంటాక్ట్ చేసి మాట్లాడాను.

ఆ సమయంలో అక్కడ సత్యనారాయణరావుగారు కూడా వున్నారని అంటే వారితో కూడా మాట్లాడాను. రాఘవులుగారితో కూడా మాట్లాడాను. ఏమి చేయదలచుకున్నారని వారిని అడిగాను. పర్మిషన్ ఇస్తే జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద పెట్టుకుంటామని అంటే పర్మిషన్ ఇచ్చాము. సమావేశాన్ని ఏర్పాటు చేసుకుంటే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ మీరు ఎక్కువ మంది జనాన్ని తెస్తామని అంటున్నారు కాబట్టి ప్రశాంతంగా మీ మీ కార్యక్రమాలు నిర్వహించుకుని పంపించమని కోరాము. దానికి వారు ఒప్పుకున్నారు. మరల ప్రొసెషన్ స్టార్ట్ చేసుకుంటూ మేము ఖచ్చితంగా అసెంబ్లీకి పోవలసిందే అని గొడవ పెట్టుకున్నారు. ఇది మంచి పద్ధతి కాదని నేను సభ్యులకు రిక్వస్ట్ చేస్తున్నాను. దివాకరరెడ్డిగారు ఇక్కడే ఉన్నారు. వారు నిన్న జరిగిన సమావేశంలో కూడా ఉన్నారు. దయచేసి వారైనా వెళ్లి చెప్పవలసిందిగా కోరుతున్నాను.

మొన్న సి.పి. రిజక్ట్ చేస్తే అన్ డెమాక్రటిక్ అన్నారు. 26వ తారీఖు నాడు సాయంత్రం 7 గంటలకు పర్మిషన్ అడిగారు. ఖచ్చితంగా జగ్జీవన్‌రామ్ విగ్రహంవద్దే పెట్టుకుంటామని అంటే వారిని నమ్మి పర్మిషన్ ఇచ్చాము. మరల ఇప్పుడు అసెంబ్లీకి వెడతామని అంటే అది సాధ్యం కాదని వద్దని అన్నాము. నెక్స్‌డేనే నేను గౌరవ ముఖ్యమంత్రిగారితో మాట్లాడాను. మేజర్ అపోజిషన్ పార్టీ వాళ్ల సమావేశాన్ని ఏర్పాటు చేసుకుంటామన్నప్పుడు మనం రిజక్ట్ చేయడం బాగుండదు. గనుక వారితో మాట్లాడి సమస్యను పరిష్కరించుకుందామని పిలిపించి మాట్లాడాము. అప్పుడు అందరం పెద్ద మనిషి తరహాలో ఒక అంగీకారానికి వచ్చాము. జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద పెట్టవద్దని, ఇక్కడిదాకా వస్తే మాకు కంట్రోల్ చేయం కష్టం అవుతుంది కాబట్టి ఇందిరా పార్కు దగ్గరనో లేకపోతే సుందరయ్య విజ్ఞాన మందిరం దగ్గరనో పెట్టుకుంటే బాగుంటుందని పోలీసులు చెప్పినా వీరిని నమ్మి అలాంటిది ఏమీ ఉండదు. అరేంజ్‌మెంట్స్ చూడండి.

ఒక రెస్పాన్సిబుల్ ఆపోజిషన్ పార్టీ ఖచ్చితంగా ఆదే ప్లేస్‌లో పెట్టి తీరుతామని అంటున్నది కాబటి పెట్టుకోనియ్యండి, ఫరవాలేదు, వాళ్లు సహకరిస్తారని చెప్పడం జరిగింది. ఆ విధంగా సమావేశం ఏర్పాటు చేసుకుంటే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. మీరు జనానికి ఏమేమి సమస్యలు చెప్పుకుంటారో చెప్పండి, ఆ తరువాత డిస్‌బర్స్ అయి ఎవరి గ్రామాలకు వారు వెళ్లిపోతే బాగుంటుందని చెప్పిన తరువాత కూడా మేము అసెంబ్లీ వైపు దూసుకువస్తామని ఈ విధంగా అసెంబ్లీకి రావడానికి ప్రయత్నం చేసి ఏదో ఒకరకంగా వయలేషన్ క్రియేట్ చేయాలి. పోలీసులతో

తగాదా పడాలి. ప్రాపర్టీలను డిస్ట్రాయ్ చేయాలనే పద్ధతి మంచిది కాదు. దివాకరరెడ్డిగారు ఇక్కడే ఉన్నారు కాబట్టి నిన్నటి సమావేశంలో ఏమి మాట్లాడుకున్నది, వారు ఏమి అగ్రీ అయినది చెప్పవలసిన అవసరం ఉన్నది. పోలీసులు అరెస్టు చేస్తున్నారని చెప్పారు. నేను రాత్రి అంతా మాట్లాడాను. వారికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాను. ఎంత మంది వస్తారో రానియ్యండని చెప్పాము. మార్నింగు కూడా వారు ఎంత మంది వచ్చినా అలౌ చేశాము. ఈ రోజు అందరు ప్రశాంతంగా పోవాలి తప్ప ఈ విధంగా ప్రాబమ్స్ క్రియేట్ చేయడం బాగుండదు. నేను మొదటే చెప్పాను. ఒకవైపు రాష్ట్రం అంతటా వరదలు వచ్చి దారుణమైన పరిస్థితులలో ఉంటే మొత్తం పోలీసులుకానీ, అడ్మినిస్ట్రేషన్ అంతా రిలీఫ్ మెజర్స్ చూస్తూ ఉన్నారు. ఫాక్స్ సాగర్‌కు గండి పడినందు వలన అయిదు వందల మంది పోలీసులను పిలిపించి రెండు రోజుల నుంచీ మేమంతా అక్కడ ఇసుక బస్తాలు మోసుకుంటూ అక్కడే ఆ పనిలో వున్నాము. ఇలాంటి పరిస్థితుల్లో సమావేశం వద్దని అంటే 28వ తారీఖునాడు తప్పకుండా పెడతామన్నారు. మొండిగా ఉన్నారు కాబట్టి సరే పెట్టుకొమ్మని పర్మిషన్ నమ్మి ఇస్తే జనాలను పురికొల్పి, వాళ్లను రెచ్చగొట్టి అసెంబ్లీ వైపు పోదామని చెప్పడం ధర్మం కాదు. అప్పుడు వారు చెప్పిన దానికి విరుద్ధంగా ఈ రోజు ప్రవర్తించడం మంచిది కాదు. దయచేసి అర్థం చేసుకోవాలి. అనవసరంగా ప్రజానీకాన్ని రెచ్చగొట్టి ఇబ్బందులు మాత్రం పెట్టవద్దు. ముఖ్యంగా దివాకరరెడ్డిగారు ఉన్నారు కాబట్టి వారికి ఒకసారి రిమైండ్ చేస్తున్నాను.

అధ్యక్షా, ఇక్కడ వారు ఒకటి రెయిజ్ చేశారు. దివాకరరెడ్డిగారు నిన్న సమావేశంలో ఏమి జరిగిందో చెప్పారు. ఆ సమావేశంలో జరిగిన డిస్కషన్ అంతా చెప్పారు. వారన్నది కూడా కరెక్టే. వారి వర్కర్స్, సి.పి.యం. వర్కర్స్ హైదరాబాదుకు రాబోతున్నారని చెప్పారు. వారిని పోలీసులు అడ్డగించిన విషయం కూడా వారు చెప్పారు. ఆ సమయంలో డిజిపి గారు అక్కడే ఉన్నందున వారు క్లారిఫై చేశారు. హైదరాబాదులో అసెంబ్లీకి వెళతామని అంటే కమిషనర్ రెఫ్యూజ్ చేసినట్లు వారు చెప్పారు. వారు రెఫ్యూజ్ చేసినప్పటికీ జనం తెలీకుండా వస్తూఉంటే ఆ రకంగా చేసినట్లుగా వారు చెప్పారు.

**(ఇంటరప్షన్స్)**

వారందరిని ఎలౌ చేయవలసిందిగా నేను ఇమీడియేట్‌గా చెప్పాను. ఆ రకంగా ఎక్కడయినా ఎవరినయినా యిబ్బంది పెడితే డైరెక్టుగా నన్ను కాంటాక్ట్ చేయవలసిందిగా చెప్పాను. చెప్పిన తరువాత కూడా 'మీరు పర్మిషన్ ఇవ్వకపోయినా ఫరవాలేదు ఏమయినా చేసుకోండి' అనడం పద్ధతి కాదు. మేము ఒప్పుకున్న విధంగా మీటింగ్ కొరకు పర్మిషన్ ఇచ్చాము. ఆ రకంగా మీటింగ్ నిర్వహించుకొని వెళ్లవలసిన వ్యక్తులు, ఆ రకంగా కాకుండా ఇక్కడ అసెంబ్లీకి వెడతామని డిమాండ్ చేసి అసెంబ్లీకి రావడానికి ప్రయత్నం చేయడం ఎంత వరకు న్యాయమనేది ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. మీరు చెప్పిన రకంగా మాట మీద నిలబడుతున్నారా? మొదటి నుండి అనుకున్న కార్యక్రమం కాకుండా, సమస్యను క్రియేట్ చేసి తాము అనుకున్నది నెరవేర్చుకోవాలనుకోవడం న్యాయంకాదు. ఏదో ఒకరకంగా హైదరాబాదులో ఈ రోజు సమస్యను క్రియేట్ చేయవలసిందే, లేని పోని సమస్యలు సృష్టించవలసిందే అనే పద్ధతిలో వారు చేయడం ధర్మంకాదు, పద్ధతికాదు. దయచేసి మరొకసారి కోరుతున్నాను.

కావాలంటే ఇద్దరు ముగ్గురు డెలిగేట్స్‌ను పంపించండి. మాకు అభ్యంతరం లేదు. ఇంపార్టెంట్ లీడర్స్ కానీయండి, బాధ్యతగల వ్యక్తులు ఎవరయినా వచ్చి రిప్రజెంటేషన్‌లు ఇచ్చినట్లయితే తీసుకోవడానికి మేము సిద్ధంగా వున్నాము. మా ఆఫీసర్స్‌కు నేను చెబుతాను. వెహికల్స్ రానిస్తారు. సభను నిర్వహించుకోండి. డెలిగేషన్ తీసుకురాండి. స్పీకర్‌గారిని, ముఖ్యమంత్రిగారిని, నన్ను ఎవరిని కలవాలనుకున్నా డెలిగేషన్‌ను ఎలా చేస్తాము. అంతే తప్ప అమాయక జనాన్ని అసెంబ్లీ వద్దకు తీసుకురావడం ధర్మం కాదండీ. అది పద్ధతి కాదు. నిన్న చెప్పిన మాటమీద నిలబడాలని మిమ్ములను మరొకసారి రిక్వెస్ట్ చేస్తున్నాను. లారీలను ఆపినట్లుగా చెబుతున్నారు. జనం లేకపోతే ఏమి చేయాలి? ఈ రోజు మూడు వేలమంది కూడా మీ తరపున రాలేదు.

**(ఇంటరప్షన్స్)**

**అమాయక ప్రజల్ని తీసుకుని వచ్చి, అందులోకి యాంటి సోషల్ ఎలిమెంట్స్‌ను జొప్పించి, వాళ్లతో రాళ్లను కొట్టిస్తున్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ క్రియేట్ చేస్తున్నారు.**

జనాలు రాకపోతే మమ్మల్ని ఏమి చేయమంటారు? అది పద్ధతి కాదు. దయచేసి ఏమాట మీద పర్మిషన్ తీసుకున్నారో దానికి కట్టుబడి ఉండండి. ప్రశాంతంగా జనం మీటింగ్ నుండి తమ ప్రాంతాలకు వెళ్లేటట్లు సహకరించ వలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, గౌరవ సభ్యులు బయట జరిగిన సిట్యుయేషన్ గురించి చెపుతున్నారు. గౌరవ సభ్యుల హెల్త్ కండిషన్స్ గురించి వారు చెప్పారు. మేము వెరిఫై చేశాం. నిన్న రాత్రి 12 గంటలకు డి.ఎమ్.అండ్ హెచ్.ఓ., వెళ్లి....

**(అంతరాయం)**

నన్ను పూర్తిగా చెప్పనిస్తే, మీకే అర్థం అవుతుంది. మా డి.సి.పి. కూడ వెళ్లి మీరు హాస్పిటలైజ్‌కండి అని రిక్వెస్టు చేశారు. మిగతా వాళ్ల విషయంలో ఏమి జరిగిందో ఇప్పుడు నేనేమి చెప్పదలచుకోలేదు. నెక్స్‌డే మార్నింగ్ కూడ వెళ్లి రిక్వెస్టు చేసినా వెళ్లలేదు. నిన్నటికి నిన్న మేము ప్రశాంతంగా బాబు జగజ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద సమావేశం పెట్టుకుంటాం అని చెపితే, ఈ రోజు వారు ఫ్లై ఓవర్ దగ్గర నిలబడి, కొంత మంది జనాన్ని ప్రోత్సహించుకుంటూ, విపరీతంగా స్టోన్స్ పెల్టింగ్ చేస్తున్నారు.

అధ్యక్షా, అసలు వారు ఏమి చేయదలచుకున్నారు? అమాయక ప్రజల్ని తీసుకుని వచ్చి, అందులోకి యాంటి సోషల్ ఎలిమెంట్స్‌ను జొప్పించి, వాళ్లతో రాళ్లను కొట్టిస్తున్నారు. ఏ విధంగా అయినా రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ క్రియేట్ చేయాలనే దురుద్దేశ్యంతో ఆందోళన జరిపిస్తున్నారు. నేను ఎంతో స్పష్టంగా చెప్పాను. మీరు ప్రశాంతంగా మీటింగ్ పెట్టుకొంటామంటేనే పర్మిషన్ ఇస్తామని చెపితే, మేము చాల ప్రశాంతంగా పెట్టుకుంటాం, మిమ్మల్ని ఏమాత్రం ఇబ్బంది పెట్టం, మీరు పర్మిషన్ ఇవ్వండి అని అడిగితే ఇవ్వడం జరిగింది. అప్పటికీ మా సి.పి.గారు మిగతా ఆఫీసర్స్ అంతా చెపుతూనే ఉన్నారు, సార్ వాళ్ల మాటలు నమ్మవద్దు వారు ఖచ్చితంగా ఏదో ఒకటి

క్రియేట్ చేస్తారు అని చెప్పినా, వీరి మీద నమ్మకంతో పిలిపించి, వారి మాటల్ని పూర్తిగా నమ్మి, వాళ్లను అలౌ చేస్తే, ఈ రోజు ఈ రకంగా మొత్తం వయలెన్స్ క్రియేట్ చేస్తున్నారు. ఎంతో బీభత్సం కల్గిస్తున్నారు. ఎంతో మంది అమాయక ప్రజల్ని గ్రామాల నుండి తీసుకొనివచ్చి, వారిని ఇబ్బంది పెట్టి, వారిని ప్రొవకేట్ చేసి, వయలెన్స్ క్రియేట్ చేస్తున్నారు. పోలీసులతో దెబ్బలాడి, లాఠీ ఛార్జీ చేయించే విధంగా వాళ్లను ప్రొవకేట్ చేసే దురుద్దేశ్యంతో చేస్తున్నారని ఈ సందర్భంగా తెలియ చేసుకుంటున్నాను.

రాజశేఖర్‌రెడ్డి కోమాలోకి వెళ్లబోతున్నారని రూమర్స్ స్ప్రెడ్ చేస్తున్నారు. ఆ రకంగా ఇబ్బందులు పెట్టాలని చూస్తున్నారు. అదే మీ పొలిటికల్ ఇంటెన్షన్ అయితే, నిన్ననే మీరు చెప్పి ఉండవలసింది, మేము ఆర్డర్స్‌ను డిసైడ్ చేస్తాం, మేము సమావేశం పెట్టుకోదలచుకోలేదు, అసెంబ్లీకి వస్తాం, వయలెన్స్ క్రియేట్ చేస్తాం అని చెప్పి ఉండవలసింది. అప్పుడు దానికి తగ్గట్టుగా మీకే ఇబ్బంది లేకుండా అరెంజ్‌మెంట్స్ చేసి ఉండేవాళ్లం. చాల పెద్దమనుష్యుల్లాగా మాట్లాడారు. చాల ప్రశాంతంగా ఉంటామని చెప్పి, ఈ రోజు రాళ్లు కొట్టించుకుంటూ, ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించడం భావ్యం కాదు, ధర్మం కాదు. బాధ్యతగల అపోజిషన్ పార్టీకి ఇది పద్దతి కాదు. నేను చాల బాధతో నాయొక్క బాధను వ్యక్తం చేస్తున్నాను......

మేడమ్ స్పీకర్, మేము నిన్న, అంతకు ముందు కూడా స్పష్టంగా చెప్పాము. ప్రశాంతమైన వాతావరణంలో సమావేశం ఏర్పాటు చేసుకుంటామని, కాంగ్రెసు పార్టీ, కమ్యూనిస్టు పార్టీల వారు చెప్పారు. కాని తద్విరుద్ధంగా ఈరోజు మొత్తం ఒక పద్ధతి ప్రకారం వాళ్లు హింసను సృష్టించి, రాళ్లు తీసుకు వచ్చారు. జగ్జీవన్‌రామ్ విగ్రహం వరకూ వచ్చి, అక్కడ సమావేశం ఏర్పాటు చేసుకుంటామంటే, మేము పర్మిషను ఇచ్చాం. వాళ్లందరూ అక్కడి వరకూ రావడానికి మేము అనుమతి ఇచ్చాం. అంత వరకూ చేరక ముందే, బషీర్‌బాగ్ ఫ్లైఓవర్ వరకూ వచ్చి, రాళ్లు విపరీతంగా వెంటబెట్టుకు వచ్చారు. ఈ రోజు నలుగురు కానిస్టేబుల్స్, ఒక మహిళా కానిస్టేబుల్, ఇద్దరు ఎస్.ఐ.లు, ఇద్దరు హెడ్ కానిస్టేబుల్స్‌పై విపరీతంగా రాళ్లు విసిరి భీభత్సం సృష్టించారు. నిన్న మొత్తం నాయకులు ప్రశాంతంగా మాట్లాడతామని, ప్రశాంతంగా సమావేశం ఏర్పాటు చేసుకుంటామని అన్నారు. అవి వదలి పెట్టి, ఇక్కడకు వచ్చిన మొత్తం ప్రొసెషనిస్టులు ఈరోజు భీభత్సం సృష్టించారు. ఇంకా ఒక పోలీసు కానిస్టేబుల్ నుంచి 'వెపన్' కూడా లాక్కుని వెళ్లారని తెలియజేసుకుంటున్నాను. ఈరోజు గౌరవ శాసనసభ్యులు దివాకరరెడ్డిగారు ఇక్కడున్నారు. వాళ్లు నిన్న సమావేశంలో ఎంతో చక్కగా ప్రశాంతంగా చేసుకుంటామని చెప్పారు. మేము పర్మిషనిస్తే ఈరోజు వీరీ విధంగా, ఈ పద్ధతిలో బీభత్సం సృష్టించారు. మొత్తం హైదరాబాదులో 2 వెహికిల్సును తగలబెట్టారు. ఇంక జనాన్ని వెనక్కు పంపించాలని మేము ప్రయత్నం చేస్తూ ఉంటే వాళ్లను అక్కడ నుంచి వెళ్లనీయకుండా ఈ నాయకులందరూ రెచ్చగొడుతూ, ఆ జనాన్ని ముందుకు తోస్తూ, ఏదో రకంగా ఇక్కడ ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. వాళ్లు లేని పోని ఎలిగేషన్సు ఇక్కడ పెట్టి, లేని పోని రూమర్సు తీసుకు వచ్చి, మొత్తం ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు.

**30 ఆగష్టు, 2000**

# లఘు చర్చ

## ప్రశ్న: హైదరాబాద్ నగరంలో ఆగష్టు 28వ తేదీన జరిగిన పోలీసు కాల్పులకు దారి తీసిన పరిస్థితుల గురించి

అధ్యక్షా, గత రెండు రోజులుగా జరిగిన సంఘటనలపై అనేక మంది శాసనసభ్యులు, వారి వారి అభిప్రాయాలను తెలియచేయడం జరిగింది. నార్మల్‌గా ఏదైనా డిస్కషన్ జరిగే ముందు, వాస్తవాలు సభ ముందు పెడితే, వారి డిస్కషన్‌లో అనేక విషయాలు బయటకు వస్తాయి. మా పొరపాట్లుంటే మేము సరిచేసుకునే అవకాశం ఉంటుంది. వారికి ఏదైనా సమాచారం ఉంటే, వారు సరి చేసుకునే అవకాశం ఉంటుంది. కాని సమయం లేని కారణముగా, మేము ఇచ్చిన నోట్ ఆధారముగా చేసుకొని గౌరవ శాసనసభ్యులు చర్చ మొదలు పెట్టారు. గత రెండున్నర నెలలుగా ఈ రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీ వారు మరియు లెఫ్ట్ పార్టీల వారు విద్యుత్ చార్జీలపైన ఒక ఉద్యమం నడుపుతున్నారు. అధ్యక్షా, ఏదైనా ఒక నిర్ణయం తీసుకున్న తరువాత ప్రభుత్వంలో ఆ నిర్ణయం పైన అటు ప్రతిపక్షాల వారికి ఏదైనా అభిప్రాయం ఉన్నట్లయితే డెమోక్రసీలో వారికి కొన్ని పద్ధతులున్నాయి. వారి అభిప్రాయాన్ని ప్రభుత్వానికి తెలియచేస్తారు. ఉద్యమం ఉంటే ఉద్యమం చేస్తారు.

ఆ విధంగా చాలా ట్రెడిషన్సు ఉన్నాయి. మనకు నిన్న, మొన్న స్వాతంత్ర్యం రాలేదు. చాలా మెచ్యూర్డ్ డెమోక్రసీ మన కంట్రీలో ఉంది. అనేక సందర్భాలలో అనేక ప్రభుత్వాలు చాలా నిర్ణయాలు తీసుకున్నారు. వాటితో చాలా మంది విబేధించారు. ఆ విధంగా సమస్యలపై ఒక పద్ధతి ప్రకారం పరిష్కారం చేసుకుంటూ మనం ముందుకు పోతున్నాము. విద్యుత్ ఛార్జీలపై ఒక ప్రధానమైన నిర్ణయం తీసుకున్నప్పుడు, చాలా భారంగా ఉందని ప్రతిపక్ష పార్టీలు ఒక సమస్యను లేవనెత్తాయి. దాని మీద సుదీర్ఘమైన చర్చలు, ఉద్యమాలు చాలా రకాలుగా జరిగాయి. ప్రభుత్వపరంగా గౌరవ ముఖ్యమంత్రిగారు అనేక సందర్భాలలో చాలా స్పష్టంగా చెప్పారు. ఏ సందర్భంలో పెంచిందీ, దీనిలో ఉన్న సమస్యలేమిటని చెప్పడం జరిగింది. వాటి గురించి శాసనసభలో, బయట కూడా చర్చ జరిగింది. చాలా సందర్భాలలో ప్రభుత్వం తన అభిప్రాయాన్ని తెలియచేయడం జరిగింది. చాలా బాధతో పెంచామని చెప్పడం కూడా జరిగింది. ఇది చాలా సంతోషంగా, ఇంత మంది ఉద్యమకారులతో వ్యతిరేక నినాదాలు ఇప్పించుకొని చేశామని అనుకోవటం పొరపాటు.

మేము ఒక పాలసీ తీసుకున్నాము. రాష్ట్రంలో విద్యుత్ రంగం చాలా ప్రధానమైనది. విద్యుత్ లేకపోతే అభివృద్ధి సాధ్యం కాదు. కొన్ని పొరపాట్లు జరిగాయి. దానిని సరిదిద్దుకుందాము. భవిష్యత్ అంతా విద్యుత్‌పై ఆధారపడి ఉంది. అందువల్ల కఠినమైన నిర్ణయాలు తప్పవని, మేము ముందుకు పోతున్న సందర్భంలో మీ అభిప్రాయం మీరు చెప్పారు. ఇది సరిగా లేదు. ఈ విధంగా ఉండడానికి వీలులేదని చెప్పారు. మేము కాదని అనలేదు. There is a limitation for every thing. It is

an economic issue. It is not a political issue దేశ స్వాతంత్ర్యం కోసం లేకపోతే కొత్త రాష్ట్రాలు రాబట్టడం కోసమో, ఇంకేదైనా విప్లవాలకు సంబంధించిన విషయం కాదు. ఇది ఎకనమిక్ ఇష్యూ డెమాక్రసిలో, ఆ ప్రభుత్వం యొక్క ఇష్యూను తీసుకుని డిఫర్ అయినపుడు మాస్ ను ఎడ్యుకేట్ చేస్తాము. చాలా స్పష్టంగా చెప్పారు.

It is finally the people who will decide it. ప్రభుత్వానికి బాధ్యత ఉంది. అపొజిషన్ లీడర్స్‌కు కూడా ఉంటుంది. ప్రజలకు – ప్రతిపక్షానికి ఉంటుంది. ప్రజలలో చైతన్యం తీసుకు వచ్చినపుడు, అపొజిషన్ లీడర్సు ఉన్నప్పుడు ఆనాడు ఆ డెమోక్రసీకి పరిపూర్ణత వస్తుందని స్పష్టంగా చెప్పారు అంబేద్కర్‌గారు. అపొజిషన్ ఇంపార్టెన్సు గురించి ఆయన చాలా స్పష్టంగా చెప్పారు. ఆ విధంగా ఇంపార్టెన్సును గురించి ఎడ్యుకేట్ చేశారు. ప్రజలకు, దీనికి ఉన్న వ్యత్యాసం ఏమిటో చాలా సందర్భాలలో చెప్పారు. అయినా సరే, కఠినంగా ఉంది, ఈ నిర్ణయం అని చెప్పి మేము ఈ రంగాన్ని ముందుకు తీసుకు పోతున్నామని, గత్యంతరం లేదనే మాటను, అపొజిషన్ ముందు, ప్రజల ముందు పెట్టాము. Finally it is the people who will decide it. డెమాక్రటిక్ పద్ధతిలో ఉంది. ప్రజలు నిర్ణయిస్తారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం, ఈ రాష్ట్రం యొక్క బాగోగుల కోసం తీసుకోవలసిన కఠిన నిర్ణయం తీసుకుంటే అది తప్పు అయితే ప్రజలు తప్పకుండా శిక్షిస్తారు. ప్రజలు ఎవరినీ వదిలిపెట్టరు – మిమ్మల్ని వదలలేదు – మమ్మల్ని కూడా వదిలి పెట్టరు.

ఆ విధంగా దీనిని ఒక స్టేజికి తీసుకుపోయిన తరువాత ఇంకా వదిలి పెట్టకుండా, దీనిని పూర్తిగా తగ్గిస్తారా? లేదా అని తెగేవరకు లాగుతూ, దీనికి అంతం లేకుండా ఉద్యమాలు తీసుకు వచ్చి, చిట్టచివరకు ఈ రకమైన పరిస్థితి తీసుకు వచ్చారు. దాని గురించి ఆలోచన చేయాలని మిమ్మల్ని కోరుచున్నాను. There must be limitation for everything. It is an economic issue. అనేక సార్లు, బిజెపి కేంద్రంలో తీసుకున్న నిర్ణయంపై మేము కూడా వ్యతిరేకించాము. ఒక స్టేజిలో, పార్లమెంటులో డిబేట్ పెట్టాలని కోరాము. పార్లమెంటు సభ్యులకు చెప్పాము. ఈ విధంగా చేయడం బాగా లేదు. పేదప్రజలపై భారం పడుతుందని అన్నాము. ఏదో ఒక స్టేజిలో ఆగాలి. లేదు మేము అసలు సభలోకి రాము. ఆత్మాహుతి చేసుకుంటామని, పస్తులు ఉంటామని, కలిసి పోదామని, ఈ విధంగా చేయడం, రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్యగా దీనిని మార్చడానికి ప్రయత్నం చేస్తున్నారు, చేశారు, దాని మీద కొద్దిగ ఆలోచన చేయాలని మిమ్మల్ని కోరుతున్నాను. It is left to them నిజంగా, పెంచిన ఛార్జీలు, ప్రజలకు మేలు జరిగితే, సౌకర్యాలు పెంచగలిగితే, వారు సంతోషిస్తారు అధ్యక్షా, లేదు అంటే తప్పని సరిగా పనిష్ చేస్తారు.

ఎవరు కుడా అతీతులు కాదని తెలియ చేస్తున్నాను. దానిమీద సీరియస్‌గా ఆలోచన చేయాలని కోరుచున్నాను. There must be limitation for anything. ఈ సందర్భంలో తెలియ చేసుకుంటున్నాను. నిరాహార దీక్షలు చేశారు. జన్మభూమి కార్యక్రమాలు చేయకూడదు అన్నారు. ఎవరు అయినా పోతే, మినిష్టర్లను కూడా అటకాయిస్తామన్నారు. శాసనసభ్యులు ఎవరు కూడా ఎటువంటి ఇబ్బందులు వచ్చినా, ప్రజల దగ్గరికి పోకూడదని అన్నారు. దీనిని చేస్తూ, చేస్తూ చివరకు సత్యాగ్రహాలు, నిరాహారదీక్షలు చేస్తామని, మొత్తం 90 మంది నిర్ణయం తీసుకున్నారు. గాంధేయ

మార్గంలో నడిపిస్తామన్నారు. గాంధేయ మార్గం గురించి నేను ఇప్పుడు చెప్పదలచుకోలేదు. వారికే వదిలిపెడుతున్నాను. నిరాహారదీక్ష గురించి వారి మనస్సుకు తెలుసు. నాకు తెలుసు. నాకు సమాచారం వస్తుంది కనుక. గాంధేయ మార్గం గురించి నేను చెప్ప దలచుకోలేదు. గాంధేయ మర్గాన్ని మొదటి నుండి వాడుకుంటూ, ఏ విధంగా పార్టీ వచ్చింది, ఏవిధంగా వాడుకున్నారు? నేను అందులోకి వెళ్లదలచుకోలేదు. మొట్టమొదట ఎన్నో మార్గాలు చెప్పారు. సత్యాగ్రహం, నిరాహారదీక్ష అనేవి చాలా పవిత్రమైనవి. ఇది మనం స్వాతంత్ర్య ఉద్యమంలో చేశాము. ఎప్పుడూ లేని విధంగా మొట్ట మొదట ఉద్యమానికి అనేక రూపాలు కలుగచేసి, ప్రజలను చైతన్యవంతులను చేసి మహోద్యమం అది. అంత పవిత్రమైన ఉధ్యమం అది. ఈ విధంగా ఎన్నో రకాలుగా అపవిత్రం చేయబడిందో ఈసందర్భంగా నేను చెప్పదలచుకోలేదు. నేను కూడా ఎక్స్‌పెక్ట్ చేయలేదు. పస్తులతో ఉండి, వారు తిండి తినకుండా ఉండాలని, బాధపడాలని మేము ఎప్పుడూ కోరలేదు. హంగర్ స్ట్రయిక్ అంటే ఒక సబ్జెక్టును, దానికున్న గ్రావిటి ఆఫ్‌ది ప్రాబ్లమ్ తెలియచేయడానికి ప్రయత్నం చేస్తారని ఊహించుకున్నాను తప్ప అంతకు మించి ఎక్స్‌పెక్ట్ చేయలేదు. ఏవిధంగా జరిగింది. అక్కడ జరిగినా ఎట్లా అడ్డగించాలని ప్రయత్నం చేయలేదని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, ఆ తరువాత, 28వ తేదీన అసెంబ్లికి రాదలచుకున్నారు. రాష్ట్రంలో మొత్తం లక్షలాది మంది ప్రజానీకాన్ని హైదరాబాదుకు తేదలచుకున్నామని, మొట్టమొదట 9 లెఫ్ట పార్టీలు కాల్ ఇచ్చారు. ఆ తరువాత కాంగ్రెసు పార్టీ వారు కూడా మేము 28న సమావేశము ఏర్పాటు చేయబోతున్నాము అని కాల్ ఇచ్చారు. ఆ విధంగా పేపర్లో చదివాము. మాకు మాత్రం ఎలాంటి కమ్యూనికేషన్ లేదు. అందుకు పర్మిషన్ అవసరం ఉంటుంది.

సమావేశము ఏర్పాటు చేసుకోవడానికి సంబంధిత అధికారుల నుండి అన్ని రాజకీయ పార్టీలు పర్మిషన్ తీసుకోవలసిఉంది. 25 తారీఖున మాత్రము 9 లెఫ్ట పార్టీలు ఒక లెటర్‌ను పంపించారు. ఈ విధంగా బాబుజగ్జీవన్ రామ్ విగ్రహంవద్ద సమావేశం ఏర్పాటు చేయదలచుకున్నాము, పర్మిషన్ ఇవ్వాలని ఒక లెటర్ కమీషనర్ గారికి వచ్చింది. వారు చూశారు. అందులో ట్రాఫిక్ సమస్యలు వున్నాయని, పీక్ అవర్స్ అని, ఆ ప్రాబ్లమ్స్ వల్ల రిజెక్టు చేయడం జరిగింది. 26వ తారీఖున కాంగ్రెసు వారు చేరారు. 28న జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద సమావేశమై, అసెంబ్లీ వరకు ముందుకు పోవడానికి మాకు పర్మిషన్ ఇవ్వవలసిందిగా లెటర్ పెట్టారు. because the permission is required. నిషేదాజ్ఞలు ఉండడంవల్ల ఆ విధంగా పర్మిషన్ ఇవ్వలేదు, ఇవ్వడం సాధ్యం కాదని వారికి కూడా తెలియచేశారు. తరువాతి రోజు 26న వరదలు విపరీతంగా వచ్చాయి. ఫాక్సు సాగర్ పోతున్నదని, నేను రాత్రి అంతా అక్కడే పడుకున్నాను. మునిసిపల్ ఆఫీసులో పడుకుని, మార్నింగు 7గంటలకు వచ్చాను. గౌరవ ముఖ్యమంత్రిగారు, కూర్చుని మాట్లాడదాము, ఉ. 8.30 గంటలకు రావాలని నాతో అన్నారు. నేను వెళ్లి ఇంట్లో కూర్చున్నాము. తరువాత ఎసెస్‌మెంటు అధికారులు మేము చేశాము.

వారు ఈ విధంగా అడుగుతున్నారు. కమీషనరు రిజెక్టు చేశారు. అయితే బాధ్యతగల పార్టీలు, ఎప్పుడు అయితే సమావేశం ఏర్పాటు చేసుకుంటామంటున్నారో, వారిని ఎలా చేయాలి. తప్పని

సరిగా అనుకున్నాం. ఖచ్చితంగా ఎలా చేయాలనే ఉద్దేశ్యంతో, ఒకసారి మాట్లాడండి. కాకపోతే, డిఫికల్టీస్ చెప్పండి అనే విధంగా ముఖ్యమంత్రిగారు నాకు చెప్పడం జరిగింది. దానితో సమావేశానికి వారిని ఆహ్వానించాను. పర్సనల్‌గా శ్రీ సత్యనారాయణరావుగారితో మట్లాడాను. మీ పార్టీ తరఫున సాయంకాలం లెటర్ వచ్చింది. కమిషనర్‌గారు రిజెక్టు చేశారు. కనుక ఇప్పుడే మాకు తెలియగానే, మా నోటీసుకురాగానే అడుగుతున్నాను. కొద్దిగా ప్రాబ్లమ్ ఉంది. మీరు ఒక్కసారి రాకూడదా? ఉదయం సెక్రటేరియట్‌లో మా ఛాంబర్‌లో సమావేశానికి వస్తే బాగా ఉంటుందని కోరాను. అప్పుడు వారు నేను అయినా వస్తాను లేదా, ఎవరినైనా పంపిస్తాను అని, ఆ విధంగా శ్రీ రోశయ్యగారిని, శ్రీ సుధాకరరెడ్డిగారిని పంపించారు. సుధాకరరెడ్డిగారితో మాట్లాడి చెప్పాను. సమావేశానికి పర్మిషన్ అడుగుచున్నారు. ఆ పర్మిషన్‌ను, కమీషనర్‌గారు రెజెక్టు చేశారు. కనుక మళ్లీ మేము ఒకసారి డిఫికల్టీ ఏమిటో చెప్పదలచుకున్నాము.

మీరు ఏమి చేయదల్చుకున్నారో చెప్పండి అని అడిగితేవారు ఎగ్రీ అయ్యారు. తరువాత శ్రీ రాఘవులుతో మాట్లాడాను. మేము వస్తున్నాం తప్పకుండా సమావేశాలకు అని చెప్పారు. వారితో బాటు శ్రీ నర్సింహయ్యగారు రావడం జరిగింది. మొత్తం ఐదుగురు వచ్చారు. కూర్చోని మాట్లాడాము. ఈ రోజు ఫ్లడ్స్ ఉన్నాయి. చాలా తీవ్రమైన పరిస్థితి ఉంది రాష్ట్రంలో. ఈ రోజు పోలీసు యంత్రాంగం సహాయ కార్యక్రమాలలో ఉంది. లక్షలాది మంది వస్తున్నారంటున్నారు. హైదరాబాదుకు ఇంత పెద్ద మొత్తంలో జనం వచ్చే సందర్భంలో బందోబస్తు కావాలి. చరిత్రలో లేని విధంగా, 24 సెంటి మీటర్లు వర్షం పడింది అన్ని కొట్టుకుపోయాయి. లక్షలాది మంది నిరాశ్రయులు అయ్యారు. అక్కడ అనేక రకాలుగా పోలీసులు సహాయ సహకారాలు అందిస్తున్నారు. రెండవ వైపు రంగారెడ్డిజిల్లాలో ట్యాంక్సు అన్ని నిండిపోయి, కొట్టుకొనిపోయాయి.

**హైదరాబాదుకు ఇంత పెద్ద మొత్తంలో జనం వచ్చే సందర్భంలో బందోబస్తు కావాలి. చరిత్రలో లేని విధంగా, 24 సెంటి మీటర్లు వర్షం పడింది అన్ని కొట్టుకుపోయాయి.**

అందువల్ల కొన్ని సమస్యలున్నాయి రాష్ట్రంలో. దయచేసి పోస్టుపోన్ చేయకూడదా అని రెక్వెస్టు చేస్తే, ఇంతకు ముందే ఎనౌన్సు చేశామని, మేము మాత్రం ఒక నిర్ణయం తీసుకున్నామని, కనుక దయచేసి పర్మిషన్ ఇవ్వాలని, సమావేశం బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద పెడతామని చెప్పారు. జగ్జీవన్‌రామ్ విగ్రహం అసెంబ్లీకి చాలా దగ్గర అవుతుందని, మాస్ ఎక్కువగా వస్తుందని, సమస్యలు వస్తాయని, చాలా రోజులుగా ఉద్యమం సాగుతున్నదని, 9 లెఫ్టు పార్టీలున్నాయని ఇబ్బందులు వస్తాయని, ఆలోచన చేయాలని, ఇందిరాపార్కు దగ్గర పెట్టుకోవాలని కోరడం జరిగింది.

అక్కడ సరిపోకుండా ఉంటే, ప్రక్కన వున స్థలాలన్ని క్లీన్ చేసి ఇస్తామన్నాము. లైట్లు అంతా పెట్టేసి, బాగు చేసి గ్రౌండును రెడీ గా పెడతామని రెక్వెస్టు చేశాము. అది కుదరదు అన్నారు. ఖచ్చితంగా అక్కడే కావాలంటే, నిజాం కాలేజి గ్రౌండ్స్‌లో పెట్టుకుంటే, కాంపాక్ట్‌గా ఉంటుంది, ట్రాఫిక్‌కు ప్రాబ్లమ్ ఉండదని, జగ్‌జ్జీవన్‌రామ్ విగ్రహంవద్దకూ, అక్కడికీ గోడే అడ్డంకదా అనీ

రిక్వెస్ట్ చేశాము. అయితే అది సాధ్యం కాదని, అక్కడే కావాలని అన్నారు. సరే ఆలోచించండని అన్నాను. అదే విధంగా అప్లయ్ చేసుకున్నారు, కాంగ్రెస్ పార్టీ వారు, వామపక్షాల వారు సెపరేట్ అప్లికేషన్స్‌తో వచ్చారు. ఇద్దరూ కలసి, సమావేశం పెట్టుకుంటారా, విడిగానా అంటే ఇద్దరం ఇక్కడే ఇప్పుడే కలిశాము అన్నారు.

**(అంతరాయం)**

రెండు రోజుల డిబేట్‌లో నేను ఒక్కసారి కూడా లేవలేదు. ఎప్పుడూ ఏదీ చెడగొట్టలేదు. నన్ను రిజైన్‌చెయ్యమని అన్నా, నేను లేవ లేదు. ఇప్పుడు నేను వాస్తవాలు చెబుతున్నాను. తరువాత ఏదైనా ఉంటే చెప్పమనండి. ఆ విధంగా వారు పర్మిషన్ కోసం రిక్వెస్ట్ చేశారు. 12 గంటల నుంచీ 1.30 గంటల వరకు నా రూమ్‌లో సుహృద్భావ వాతావరణంలో, చక్కటి వాతావరణంలో సమావేశం జరిగింది. దివాకరరెడ్డిగారు కూడా ఉన్నారు. అందరం మాట్లాడుకున్నాము. ఎలక్ట్రిసిటీ ఉద్యమం ఎట్లా జరుగుతున్నదీ చెప్పారు. మా ప్రాబ్లమ్స్ చెప్పాను. దాని మీద వారూచెప్పారు. ఈ పద్ధతిలో చేస్తే, మంచిది, ఆలోచించండి అన్నారు. మేమూ సంతోషించాము. పాజిటివ్ సజెషన్స్ వస్తున్నాయి, రోశయ్యగారు అనుభవంతో చెప్పారు, బాగానే ఉందని అనుకున్నాము. మంచి సమావేశం, పీస్‌ఫుల్‌గా జరిగింది. పొరపాట్లు ఉంటే సర్దకుంటామని అన్నాము. వారు కూడా తమ కార్యక్రమాన్ని ప్రశాంతంగా చేసుకుంటామని, తమ పార్టీ ఏనాడూ ఎటువంటి పొరపాటు చెయ్యలేదని, ఖచ్చితంగా ప్రశాంతంగా ఉంటుందని అన్నారు.

తరువాత ఇద్దరూ కలిసి పెట్టుకుంటారా, విడిగానా అంటే గంట తరువాత మాట్లాడుకుని వచ్చి చెబుతామని అని వెళ్లిపోయారు. అప్పుడన్నారు. 'మీరు ఈ విధంగా పిలిచి మాట్లాడుతున్నారు కానీ ఈ లోగానే చాలా మందిని అరెస్టులు చేస్తున్నారు' అని చెప్పారు. ఎక్కడెక్కడ అరెస్టులు చేశారనేది అడిగాను. ఏవయినా అబ్‌స్ట్రక్షన్స్ వస్తే, నేను పర్సనల్‌గా మాట్లాడతాను రేపటి వరకు ఎప్పుడయినా సరే టెలిఫోన్‌లో అందుబాటులో ఉంటాను, సాధ్యమయినంత వరకు ఇంటర్‌ఫియర్ అవుతాను, పర్మిషన్ ఇచ్చిన తరువాత ఎవరూ ఆపరు' అని వారికి నేను హామీ ఇవ్వడం జరిగింది. వెళ్లిపోయారు. గంటయింది. 2.30 అయింది, 5.00 గంటలయింది, 6 గంటలయినా కూడా వారు రాలేదు. ఒకవైపున పోలీసులు అడగడం మొదలు పెట్టారు. సమావేశం ఉంది, అంత పెద్దయెత్తున వస్తున్నారని అంటున్నారు, కావలసిన ఏర్పాట్లు చెయ్యాలి, పర్మిషన్ ఇచ్చారా, లేదా, ఏం చెయ్యాలి అనివారు అడుగుతారా లేదా? అడిగారు. వారి టెన్షన్స్ వారికి ఉంటాయి. మేము ఇనీషియేట్ తీసుకున్నాము అని, ముఖ్యమంత్రిగారు కూడా మళ్లీ ఒకసారి ట్రై చెయ్యండి అన్నారు. పవర్‌లో ఉన్నాం కనుక బాధ్యత ఉంటుంది మనకు అని చెప్పి అంటే, ఫోన్ చేశాము. రోశయ్యగారితో మాట్లాడండి అంటే ఫోన్ చేస్తే, సుధాకరరెడ్డిగారు కూడా ఉన్నారు.

సత్యనారాయణరావుగారు కూడా ఉన్నారు. ముగ్గురూ మాట్లాడారు. జగ్‌జీవన్‌రామ్ విగ్రహం వద్ద పర్మిషన్ ఇస్తున్నాము, పెట్టుకోండి, కో ఆపరేట్ చెయ్యండి, శాంతియుతంగా చేసుకుంటామని అగ్రిమెంట్ అయినారు, ప్రశాంతంగా చేయండి సహకరించండి అని చెప్పి, సెపరేట్‌గా పర్మిషన్ కావాలి అంటే అదే విధంగా ఇచ్చాము. పోలీసు కమీషనర్‌కు చెప్పాము. పర్మిషన్ ఇవ్వమన్నాము.

ఉభయులకూ ఇవ్వడం జరిగింది. తరువాతి రోజు సంగతి మీకు తెలియనిది కాదు, వేలాదిగా జనం వచ్చారు. లెఫ్ట్ పార్టీల వారు ఇందిరాపార్క్ వద్ద గ్యాదర్ అయినారు. 15 వేల వరకూ గ్యాదర్ అయినారు. వీరు 3వేల మంది వరకూ గ్యాదర్ అయినారు. ఎం. ఎల్.ఎ. క్వార్టర్స్ వద్ద కానీ, గాంధీభవన్ వద్ద కానీ 3వేల మంది వరకూ కాంగ్రెస్ వారు గ్యాదర్ అయినారు. ప్రశాంతంగానే వస్తారని అనుకున్నాము. నాకు గం.11.00లకు డౌట్ వచ్చింది అప్పటికే పోలీసులు చెబుతున్నారు. స్టేజి లేదు అన్నారు. సమావేశం పెట్టుకోవాలంటే స్టేజి ఉండాలి, మైక్ ఉండాలి, రెండూ లేవు ఏమిటని డౌట్ వచ్చింది. మీటింగ్ కోసం కాదు, గొడవ పెట్టుకుంటారా అని అనుమానపడ్డాము. ప్రికాషనరీ మెజర్స్ తీసుకున్నారు. అయినా పెద్ద యెత్తున వచ్చిన వ్యక్తులను, బ్రిడ్జిపైన ఎలవ్‌చేస్తే, క్రింది నుంచి జనం వెళ్లడానికి ప్రెషర్ తగ్గుతుందని, క్రింద నుంచి ఎలవ్ చేస్తే, డైరెక్టుగా ఇటే వస్తారని చెప్పి, పోలీసులు బ్రిడ్జి మీద నుంచి వెళ్లడానికి పర్మిషన్ ఇచ్చారు. అక్కడకు వచ్చిన తరువాత, వారు ఏ విధంగా చేశారో, ఏ విధంగా అసెంబ్లీ వద్దకు వచ్చే ప్రయత్నం చేశారో అందరికీ తెలిసిందే. వారంతా అసెంబ్లీకి వచ్చినట్లయితే, ఇక్కడి పరిస్థితి ఏమిటి? సూర్యప్రతాపరెడ్డిగారు పూల కుండీని ప్రదేశారు. మైక్ విరిచారు, అక్కడ ఎవరూ లేరు కనుక సరిపోయింది, లేకపోతే తల పగిలిపోయేది. ఒక సభ్యుడే ఈ రకంగా ప్రవర్తిస్తే, అన్నివేల మంది అసెంబ్లీకి వస్తే పరిస్థితి ఏరకంగా ఉంటుంది?

**(అంతరాయం)**

ఈనాడు లెఫ్ట్ పార్టీలు కూడా అసెంబ్లీకి వస్తామని ముందే చెప్పామని అంటున్నారు. ఈదేశంలో కొన్ని ట్రెడిషన్స్ ఉన్నాయి. శాసనసభ కానీ, సెక్రెటేరియెట్ కానీ, హైకోర్టు కానీ ఇవన్నీ చాలా ముఖ్యమైనవి. కాన్‌స్టిట్యూషనల్‌గా గల బాడీస్. రెస్పాన్సిబుల్ గవర్నమెంట్ ఎవరైనా సరే వాటిని ఎట్లాగయినా రక్షిస్తారు. ప్రొహిబిటరీ ఆర్డర్స్ ఉంటాయి. కొంత ఏరియా అని స్పెసిఫై చేస్తారు. దాని వరకే పరిమితం కావాలి. ఎవరు ప్రభుత్వంలో ఉన్నా సరే అదే ఉంటుంది. 1993లో జ్యోతిబసుగారు పశ్చిమ బెంగాల్‌లో ప్రభుత్వంలో ఉన్నారు. ఆయన ఎంతో అపారమైన అనుభవంగలవారు. రాజకీయంగా ఎంతో అనుభవంగల వ్యక్తిగా వారంటే మాకు చాలా గౌరవం ఉంది. ఒకనాడు ఆయనను ఆదర్శంగా తీసుకున్నవారు ఉన్నారు. 1993లో వారూ, మేము మిత్రపక్షాలుగా ఉద్యమాలు చేశాము. ఒక ఎలక్షన్‌లో కలసి పనిచేశాము. తప్పని సరి పరిస్థితులలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడానికి ఇష్టంలేక, రాజకీయ కారణాల వల్ల మేము ఈ నాడు బి.జె.పి.తో ఎలక్షన్స్‌లో ఉంటే, ఆ ఒక్క పాయింట్‌ను పట్టుకుని విడిపోయారు. ఫలితం ఏమంటే 34 మందికి ఇద్దరే ఉన్నారు.

ఫైనల్‌గా ఆ బాధ వారికి ఉండవచ్చును. 1993లో రైటర్స్ బిల్డింగ్‌ను ముట్టడించాలని కాంగ్రెస్ పార్టీ ర్యాలీ తీస్తే, ఆనాడు వారు ఊరుకున్నారా? 13 మంది చనిపోయారు. ఎట్లా ఎలౌ చేస్తామని, ఏ బాధ్యతగల ప్రభుత్వమయినా ఎలౌ చెయ్యదు అని జ్యోతిబసు అన్నారు. అసెంబ్లీని, రైటర్స్ బిల్డింగ్‌ను ముట్టడి చేస్తామంటే ఎలవ్ చెయ్యము అన్నారు. చివరిగా ప్రొటెస్ట్ చేశారు. ఫైరింగ్ జరిగింది. 13 మంది కాంగ్రెస్ పార్టీ వారు ఆ రోజు చనిపోయారని మీకు ఒకసారి రిమైండ్

చేస్తున్నాను. How can we expect? మరి ఈ విధంగా వేలాది మంది అసెంబ్లీ ముందుకు వచ్చి పడతాము అంటే ఏ రెస్పాన్సిబుల్ గవర్నమెంట్ అయినా ఎలా చేస్తుందా? ఎక్కడైనా ఉందా? ఈ సందర్భంలో ఒకసారి ఆలోచన చేయాలని మీకు తెలియ జేస్తున్నాను. బ్యారికేడ్స్ తెంపుకుని ముందుకు వచ్చారు. పోలీసుల దగ్గర ఉన్న అన్నీ కూడా చూశారు. వాటర్ క్యానన్స్ వదిలారు. వాటర్ క్యానన్స్‌లో కెమికల్స్ కలిపేశారు అంటే – ఏదైనా శత్రువులపైన యుద్ధమా? పాకిస్థాన్ ఇండియా వారా? వాటర్ క్యానన్స్‌లో కెమికల్స్ కలిపి కొడతారా? Can you expect? గవర్నమెంట్ ఆఫీసర్సా లేక మరేమైనానా? వాటర్ క్యానన్స్‌లో ఒక్కొక్కప్పుడు బ్లూ కలర్ కలిపి కొడతారు. వాటర్ క్యానన్ ఉపయోగించిన తరువాత అతను పారిపోతే ఇటు నుంచి వచ్చాడు అని గుర్తించే ఒక మెథడాలజీ కోసం కలర్ కలుపుతారు.

ఆవిధంగా కొట్టారు. తరువాతది రబ్బర్ బుల్లెట్స్. ఉన్నాయని చెప్పి ప్రతిపక్షనాయకులు అన్నారు. రబ్బర్ బులెట్స్ వాడలేదని అన్నారు. ఇంకో వైపు సుధాకరరెడ్డికి రబ్బర్ బులెట్స్ తగిలాయని అన్నారు. ఆ విధంగా వారి దగ్గర ఉన్న రబ్బర్ బులెట్స్ అయిపోయాయి. టియర్ గ్యాస్‌షెల్స్ వదిలారు. మీరు కూడా టి.వి.లో చూసే ఉంటారు. ఎంటైర్ టియర్ గ్యాస్‌షెల్స్ ఎక్జాస్ట్ అయిన తరువాత ఫైరింగ్ ఓపెన్ చేశారు. డిటర్మినేషన్‌తో రాళ్లు తీసుకు వచ్చి వర్షంలాగా రాళ్లతో కొడుతూ ఉంటే చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఎంతో మంది పోలీసులు ఏవిధంగా దెబ్బ తిన్నారో చూశారు. 6, 7 మందికి హెడ్ ఇంజురీస్ అయ్యాయి. ఒకవ్యక్తి ఇప్పటికి కూడా క్రిటికల్ పొజిషన్‌లో ఉన్నారు. ఆవిధంగా ఎంతో మంది దెబ్బలు తిన్నారు. మైసూరారెడ్డిగారు ఒకప్పుడు హోంమినిస్టర్‌గా ఉన్నారు. నేను ఎంతో ఎక్స్‌పెక్ట్ చేశాను. మొన్న జరిగిన ఎలక్ట్రిసిటీ డిబేట్‌లో అతనిని అప్రీషియేట్ చేశాను.

> **వాటర్ క్యానన్స్‌లో కెమికల్స్ కలిపేశారు అంటే – ఏదైనా శత్రువులపైన యుద్ధమా? పాకిస్థాన్ ఇండియా వారా? వాటర్ క్యానన్స్‌లో కెమికల్స్ కలిపి కొడతారా?**

అతను కొద్దిగా ఎక్సర్‌సైజ్ చేసినట్లుగా ఉందీ అతను చాలా చక్కగా ఎలక్ట్రిసిటీ పైన మాట్లాడారు ఐ మస్ట్ కాంప్లిమెంట్‌హిమ్ అని చెప్పాను. ఈ రోజు కూడా మాట్లాడితే మంచి సూచనలు ఇస్తారేమో అనుకుంటే ఒకవైపు వారు అసలు ఏమి మాట్లాడుతున్నారో నాకు అర్థం కావడంలేదు. ఒకవైపు పోలీసులు ఆవిధంగా బిహేవ్ చేశారు అంటున్నారు. రెండో వైపు పోలీసుల మీద రాళ్లు కొడుతుంటే ఎందుకు రక్షణ ఇవ్వలేదు అంటున్నారు. వారు ఏమి మాట్లాడుతున్నారో నాకు అర్థంకాలేదు.

ఆ విధంగా వారు ఇష్టం వచ్చినట్లు ప్రవర్తన చేయడంతో అన్‌ఫార్చ్యునేట్లీ అక్కడ ఉన్న డి.సి.పి ఫైర్ ఓపెన్ చేయమన్నారు. ఆయన ఎక్కడ నుంచి కోట్ చేశారో నాకు తెలియదు. I am also having F.I.R. F.I.R copy నేను తెప్పించుకున్నాను. నేను మీకు కూడా పంపిస్తాను. ఆవిధంగా ఫైర్ ఓపెన్ చేయడం జరిగింది. అక్కడ ఇద్దరు చనిపోవడం జరిగిందని చెప్పి మీ అందరికీ తెలియ

జేస్తున్నాను. మీరు అందరూ కూడా ఆలోచన చేయండి. నిజంగా టి.వి.లు లేకపోయినట్లయితే చాలామంది అనుమాన పడేవారు. నిజంగా పోలీసులు దౌర్జన్యం చేశారు అనుకునేవారు. టి.వి.లు చాలా స్పష్టంగా చూపాయి. మొత్తం ప్రొసెషన్ అంతా జగజీవన్‌రామ్ స్టాట్యూ వైపుకి వెళ్లాలి. సడెన్‌గా ఎందుకు రూటు మార్చారో మీరు ఒకసారి ఆలోచన చేయండి. ఇంత పెద్ద సంఖ్యలో పోలీసులపైన పడిపోవడంతో వారు ఏమి చేస్తారు? వ్యాన్స్ తగులబెడుతున్నారు. అక్కడ సెంటర్‌లో పెట్రోల్ బంక్ ఉంది. పెట్రోలు బంక్ పేలిపోయినట్లయితే ఉద్యమకారులకు ఎంత ఇబ్బంది అయ్యేదో ఒకసారి ఆలోచన చేయండి. అక్కడి వారికి ఎంత ప్రమాదం అయ్యేదో ఒక్కసారి మీరు ఆలోచన చేయండి. కనుక వాటిని అన్నిటినీ ఒకసారి అర్థం చేసుకుని, ఏ విధంగా, ఏ పరిస్థితుల్లో ఇటువంటి సిట్యుయేషన్ వచ్చిందో మీరంతా అర్థం చేసుకోవాలని తెలియజేస్తున్నాను.

ప్రతిపక్షాలవారు చాలా మాట్లాడారు. చాలా మంది విమర్శించే విషయం పైన వెళ్లారు. నేను ఇంతకు ముందే చెప్పాను. ప్రభుత్వ పరంగా చేయవలసిన కార్యక్రమాలు మావంతు మేము చేశాము. మంచో, చెడో ప్రజలు నిర్ణయస్తారు. కాబట్టి ఇంకా దానిని పొడిగించవద్దని కోరుతున్నాను. చాలా విషయాలు చెప్పారు. ఒవైసీగారైతే తెలుగుసేనను చూశారంట. ఏమి సేన చూశాడో నాకు అర్థం కాలేదు. అతను ఏదో రెస్పాన్సిబుల్ పర్సన్. అంతో ఇంతో ఇంగ్లీషులో నాలుగు ముక్కలు మాట్లాడతాడు అనుకుంటే – నేను తెలుగుసేన చూశాను అంటాడు. లేకపోతే మీకు ఏమీ రెస్పాన్సిబిలిటీ ఉండదా అంటాడు. తమ నలుగురి ప్రాణాలు త్యాగం చేస్తాను అంటాడు. మాకు మీ ప్రాణాలు అవసరం లేదు కానీ మీ కాన్‌స్టిట్యుయన్సీలో బిల్లులు కట్టించండి సరిపోతుంది అని తెలియజేస్తున్నాను.

మీ దగ్గర ఎంతమంది బిల్లులు కడుతున్నారో, ఎంత మంది బిల్లులు కట్టడం లేదో మీరు చూడండి. మాకు ఉన్న సమస్య అంతా రెవెన్యూ. రెవెన్యూ కలక్షన్ సమస్య ఉంది. విద్యుత్‌రంగాన్ని బాగు చేయడానికి చేసే ప్రయత్నంలో మీరంతా చెప్పండి కానీ మేము ఏదో ఊగిపోతాము, ఊగిపోతే సరిపోతుంది అనుకుంటే సరిపోదు. మాకు బాధ్యత ఉంది. ఆ బాధ్యత నిర్వర్తించవలసిన కర్తవ్యం మా చేతులలో ఉంది. తప్పకుండా దానికి ఏ అడ్డంకులూ లేకుండా నిర్వహిస్తాము. డెమక్రసీపైన, డమోక్రటిక్ ప్రిన్సిపుల్స్ పైన పూర్తి విశ్వాసం ఉన్న ప్రభుత్వం మా ప్రభుత్వం అనిచెప్పి మీ అందరికీ తెలియజేసుకుంటున్నాను. కాక పోహ్రెల్ప్‌లెస్ సిట్యుయేషన్‌కి మాత్రం తీసుకురాకండి. ఆ విధంగా తీసుకురావడం భావ్యం కాదని మీ అందరికీ తెలియ జేసుకుంటున్నాను. చాలా మంది సభ్యులు చాలా విషయాలు చెప్పారు. నాగేందర్‌గారు వారి విషయాలు చెప్పారు. ఆ విషయాల జోలికి నేను పోదలచుకోలేదు. ఏదో తంటాలుపడ్డారు. ఆ సబ్జెక్టులోకి వెళ్లదలచుకోలేదు.

అతను రాగానే నాకు చూపెడితే నాకు బాధ అయింది. ఇతను ఎందుకు పోయాడు అక్కడికి అనుకున్నాను. నాకు ఎంతో బాధ అయింది. మరి ఆ రోజు బాధ్యతగల వ్యక్తి దివాకరరెడ్డిగారు ఇక్కడ ఉన్నారు. చాలా చక్కగా ఆయన చెప్పవలసింది చెబుతున్నారు. ఉద్యమం అక్కడ నుంచి నడుస్తూ వస్తుంటే ప్రతి 5 నిముషాలకు రాజయ్యగారు కోమాలోకి వెళ్లిపోయారు, కోమాలోకి

వెళ్లిపోయారు అంటారు. రాజశేఖరరెడ్డి చల్లగా అయిపోయాడు అని ఒకసారి, ఇంకోసారి కోమాలోకి వెళ్లిపోయాడనీ అంటారు. ఇది ఎవరైనా నిజంగా చేయవలసినపనేనా? ఒక వైపు 15, 20 వేల మంది క్రౌడ్ వస్తున్నది. మొత్తం ఉద్యమం ఒక దగ్గర గ్యాదర్ అవుతున్నది. 10 మంది ఒకదగ్గర చేరితేనే ఎన్నో సమస్యలు వస్తాయని తెలిసిన వ్యక్తులు మాట్లాడవలసిన మాటలేనా? వుయ్‌హేవ్‌టు వెరిఫై.

ఇమీడియట్లీ ఈ విధంగా రాజయ్యగారికి ఏమీ జరగలేదు. బాగానే ఉన్నారు అని చెబుతున్నారు. అక్కడ పోలీసులకు మా ఆఫీసర్స్ చెబుతున్నారు. వారు ముందుకు వస్తున్నారు. తోసుకువస్తున్నారు. మా పోలీసులు చాలా సేపటి నుంచి ఆపుతున్నారు. అయినా ఒక బ్యారికేడ్ దాటేశారు. రెండవ బ్యారికేడ్ దాకా వస్తారని ముందుకు పోతుంటే – ఇంతలోపల రాజయ్యగారు చనిపోయారు అని పెద్ద లొల్లి పెడుతున్నారంట. ఏమిటి అధ్యక్షా ఇది? ఈ విధంగా కొంత మంది పుకారులు లేపుతూ, ఇంకా ఈ ఉద్యమాన్ని ఉద్రిక్తతకు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తూ, ఇంకా ఏదో ఒక రకంగా హింస జరగాలి, ఫైరింగ్ జరిగితే తప్ప మేము నిరాహారదీక్ష విడిచేటట్లులేదు అనుకుంటే దానికి మేము ఏమి చేసేది? ప్రీ ప్లాన్డ్‌గా ఏదో హింస జరగాలనే ఉద్దేశ్యంతో మీరు ఇక్కడికి వచ్చారు తప్ప ఇంకొకటి కాదని తెలియ జేస్తున్నాను. ఎక్కడికి పోయారు మీరంతా? మేము ఎంతో ప్రశాంతంగా నిర్వహిస్తాము, పర్మిషన్ ఇవ్వండి అని చెప్పిన ఒక్క కాంగ్రెస్ నాయకులు ఎవరూ కూడా కనపడలేదే? కమ్యూనిస్టులే తంటాలు పడుతున్నారు. క్రిందా, మీదా పడుతున్నారు. కాంగ్రెస్ నాయకులు మాత్రం ఎవరూ కనపడలేదు.

ఆ విధంగా పర్మిషన్ తీసుకున్నారు. గొడవలు చేయించారు. 4, 5 గంటలకు నిరాహార దీక్ష విరమిస్తాము అన్నారు. మాకూ సంతోషమే. మిమ్ములను నిరాహారదీక్షలో ఉండమని కోరలేదు. కానీ ఇంత జరిగితేనే మేము నిరాహారదీక్ష విరమిస్తాము అని మీరు అట్లాముందే అనుకుంటే మేము ఇంకా కొంచెం జాగ్రత్తలు తీసుకునే వాళ్లం. మేము కూడా ఇంకా ఎక్స్‌ట్రా ప్రికాషన్స్ తీసుకునేవారం. మనుషులు ఒకరకంగా చచ్చిన తరువాతే మేము అందరమూ కూడా నిరాహారదీక్షలో నుంచి లేస్తాము, మాకు ఇంత కంటే మంచి అవకాశం దొరకదు అని ముందే డిటర్ మైండెడ్‌గా ఉంటే మమ్ములను ఏమి చేయమంటారో ఒకసారి ఆలోచన చేయమని కోరుతున్నాను. నేను దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈ పద్ధతి మంచిది కాదు అని చెప్పి నేను ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. ఎవరైతే పోలీసు ఆఫీసర్స్ ఉన్నారో వారిని అందరినీ కూడా చాలా మందిని పరామర్శ చేశాము.

గౌరవ ముఖ్యమంత్రిగారు వచ్చారు. ఆరోజు చూడడం జరిగింది. దురదృష్టవశాత్తు ఇద్దరు చనిపోవడం జరిగింది. ఒకరి కండిషన్ చాలా సీరియస్‌గా ఉంది. అట్‌మోస్ట్ మెడికల్‌కేర్ తీసుకుంటున్నారు అని తెలియ జేసుకుంటున్నాను. మరొకసారి కోరుతున్నాను. ఈ ఉద్యమం ఎకనామిక్ ఇష్యూపైన జరుగుతున్నది. కనుక దీనిపైన మీరు తీసుకున్న నిర్ణయం మీరు తీసుకున్నారు. మేము తీసుకున్న నిర్ణయం మేము తీసుకున్నాము. మాలైన్ ఆఫ్ థింకింగ్‌లో ఇంత కంటే వేరే గత్యంతరం లేదు. అన్ని ఆప్షన్స్ క్లోజ్ అయ్యాయి. ఇది చాలా ఇంపార్టెంట్ రంగం. ఇది

బాగుపడితేనే పరిశ్రమలు బాగుపడతాయి. ఇది బాగుపడితేనే నిరుద్యోగం బాగుపడుతుంది. ఇది బాగుపడక పోతే అంధకారం అవుతుంది వ్యవసాయం సరిగా నడవదు. అన్ని విధాల సమస్యలు వస్తాయి. బాధాకరమైన విషయం అయినా సరే ఈ రంగాన్ని బాగుచేయాలి. ఇది బాగు చేస్తేనే ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టగలుగుతాము అనే ఉద్దేశ్యంతోనే ఆ థింకింగ్‌లోనే ముందుకుపోతున్నాము.

అదే విధంగా ఇది సాధ్యం కాదు. ఎట్టి పరిస్థితుల్లో దించవలసిందే అని మీరు చెప్పారు. దీనికి ఒక ఎండింగ్ పెడదాము. ప్రజలు నిర్ణయిస్తారు. మంచి చేస్తే దీని మూలంగా మనకు మంచి ఫలితాలు వస్తాయి. ప్రజలు మనకు సపోర్టు చేస్తారు. లేదు, మేము పెంచిన తరువాత కూడా ఫలితాలు ఇవ్వక పోతే తప్పని సరిగా శిక్షిస్తారు. ఆందుకు మేము సిద్ధమే అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. దానికి మేము అన్ని రంగాలలో ముందుకు పోతున్నాము. ఎంత ఎడ్యుకేట్ చేయవలెనో అంత చేశారు. ఎంత ముందుకు వెళ్లవలెనో అంత వెళ్లి చేస్తున్నారు. నేను మరొక సారివారికి అప్పీల్ చేస్తున్నాను. శాసనసభ సమావేశాలు ప్రారంభమై ఇప్పటికి 15 రోజులు అయిపోయింది. ఇంత వరకు బడ్జెట్ మీద కానీ, డిమాండ్స్ మీద కానీ చర్చ జరగలేదు. అనేక బిల్స్ సభ ముందుకు వచ్చేవి ఉన్నాయి. అవి ఇంతవరకు రాలేదు. క్వశ్చన్ అవర్ లేదు. రోజూ ఇదే జరుగుతున్నది. ఇప్పటికైనా ప్రశాంతంగా దీనిని ముగించుకుని మనందరం హుందాతనంగా ఇంకా వేరే కార్యక్రమాల మీద దృష్టి సారిద్దామని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు కొన్ని క్లారిఫికేషన్సు అడిగేరు. సరే, ఉద్యమం పైన రకరకాల అభిప్రాయాలు చెప్పారు. ఇంతకు ముందు నా జవాబులో చెప్పాను. చాలా ఇ మెయిల్సు వస్తున్నాయి, మనకూ వస్తున్నాయి. ఇవన్నీ కోట్ చేయాలంటే it will take a lot of time. I don't want to take time of the House.

అధ్యక్షా, ఈ రోజు గౌరవ ప్రతిపక్షనాయకులు రాజశేఖరరెడ్డిగారు కొన్ని విషయాలు అడిగారు. రవీంద్రనాథ్‌రెడ్డిగారు అడిగారు. సారీ, వారు మొదట అడిగేరు, చెప్పడం మరచిపోయాను. ఒక లైనులో పోతూఉంటే మధ్యలో ఇంకో సబ్జెక్టు అడిగేరు. టర్న్ తీసుకోవడంలో ఇబ్బంది అయింది. ఈ రోజు వారు ఒక యాక్టు గురించి చెప్పారు. ఆ సెటప్‌లో ఉన్నాం. ఉద్యమాలు జరుగుతాయి. కాకపోతే ఒక పరిమితి దాటిపోతే కష్టం. ఒక లిమిటేషను ఉంటుంది. ఆ లిమిటేషను దాటి, చివరకు ఎంటైర్ యాక్టివిటీ, పబ్లిక్ లైఫ్ డిస్టర్బ్ అయ్యేలా, బందులు, రాస్తారోకోలు చేస్తే, ఇన్నొసెంట్ పీపుల్ సఫర్ అవుతారు. They are not even part of it. They are not even part of the decision. decision to give a call for Bandh. బంద్‌కాల్‌కు వారు పార్టీ కారు. వారికి సంబంధం ఉండదు. కానివారు సఫర్ అవుతారు. గౌరవసభ్యులు చెప్పినట్లు, భయ భక్తులుంటాయి. మనకు అనుభవాలున్నాయి. బందులు, లూటీలు చూశాము.

అవి జరిగినపుడు సహజంగానే వారు భయపడి, బంద్ చేసుకుంటారు. ఒక రోజు బంద్ చేస్తే రాష్ట్రం మొత్తం మీద ఎంతో నష్టం కలుగుతుంది. ముఖ్యంగా ఆర్టీసీ విషయంలో మన మోహనరెడ్డిగారు చాలా బాధతో ఉన్నారు. ఎక్కువగా నష్టపోయింది తమ ఆర్టీసీయేననీ, ఏడున్నర

కోట్ల రూపాయలు నష్టం వచ్చిందని చెబుతున్నారు. ఆర్టీసీ మేజర్ సఫరర్. కొన్ని వందల బస్సులు. లాసెస్ అవుతూ ఉంటాయి. We are in a Democracy. ఏరకంగా ఉంటే బాగుంటుందో దానిపైన డిబేట్ చేస్తే మాకు అభ్యంతరం లేదు. డిబేట్ లేకపోతే బందులు, డెమోక్రసీ, యాక్టివిటీలు ఆంధ్రప్రదేశ్‌లో ఆపుతున్నారనే అభిప్రాయం వస్తుంది కనుక, Let us have a debate on it. ఉద్యమాలు ఏ టైపులో నిర్వహించుకోవాలో, ప్రభుత్వం ఏ టైములో ఎలా బిహేవ్ చేయాలో, ఎవరికి ఎప్పుడు పర్మిషను ఇవ్వాలో అనేవి చర్చిస్తే మాకు అభ్యంతరం లేదు. దానిపైన డిబేట్ చేసి, కావాలంటే యాక్టు తీసుకురావచ్చు. రాజశేఖరరెడ్డిగారు రెండు మూడు విషయాలడిగేరు.

ముఖ్యంగా ఎంక్వయిరీ గురించి అడిగేరు. సుధాకరరెడ్డిగారిపైన కేసుల గురించి అడిగేరు. ఎలక్ట్రిసిటీ రోల్‌బ్యాక్ గురించి అడిగేరు. సుధాకరరెడ్డిగారు, గుమ్మడి నర్సయ్యగార్లపై కేసులు నేను తప్పకుండా పరిశీలిస్తాను. ఏ ఏ సెక్షన్సు క్రింద పెట్టారో చూస్తాను. అవసరమైన చర్యలు తప్పని సరిగా తీసుకుంటాను. అదే విధంగా జుడిషియల్ ఎంక్వయిరీ ఉంటే బాగుంటుందని చెప్పారు. ఓవైసీగారు కొన్ని చెప్పారు. It is an open thing. మొత్తం మినిట్ – టు – మినిట్ లైవ్ టెలికాస్ట్ జరిగింది. ఏ విధంగా జరిగిందో, దీనికి ఎవరు కారకులో మొత్తం కేసెట్సు ఇస్తాను, చూడండి. మీరు చూడండి. గౌరవసభ్యులకు ఇస్తాను చూడండి. ఏవిధంగా లైవ్ ప్రొసెషన్ స్టార్టు అయింది, ఎక్కడ బ్యారికేడ్స్ పోయాయి, ఎవరు ముందు స్టోన్‌పెల్టింగ్ చేశారు. జెండాకర్రలు, పెద్దకట్టెలు తీసుకుని ఎవరు ముందు స్టార్టు చేశారు. ఎక్కడకు వెళ్లాల్సి ఉంటే ఎటువైపు మళ్లేరో, యాక్చ్యువల్‌గా పర్మిషను ఎక్కడ ఉందో, ఏవైపు క్రాస్ చేశారో. These are all facts.

ఎలక్ట్రానిక్ మీడియా పుణ్యమా అని, ఎవరూ తప్పించుకునే పరిస్థితిలేదు. ఇన్‌క్లూడింగ్ ఫైరింగ్, టియర్ గ్యాసింగ్. Whatever reaction taken by the police. ఆవిధంగా ఉన్న సందర్భంలో ఎంక్వయిరీ వేయడం వల్ల‘ అవుట్‌కం’ ఏదో వస్తుందని అనుకోవడం లేదు. There is all live-telecast. Let us see it and let us find out. దీనిలో చెప్పండి. మళ్లీ ఎంక్వయిరీ అవసరం లేదన్నది మీకు కూడా తెలిసిన విషయమే. ఎవరికి క్యాసెట్సు కావాలన్నా పంపిస్తాను. చూడండి. పొరబాటు ఆఫీసర్స్‌ది ఉంటే చెప్పండి, తప్పనిసరిగా ఏవిధంగా ముందుకు నడవాలో ఆ విధంగా చేద్దాము. రోల్ బ్యాక్ మీద 7 రోజులు వేస్టు అయింది. దానిపైన సస్పెండయ్యారు. దాని మీదనే నిరాహారదీక్షకు కూర్చున్నారు. దాని పైనే నేను రిక్వెస్టు చేశాను. It is an economic activity. ఇదే పర్టిక్యులర్ ఇష్యూ మీద ప్రొలాంగ్డ్ యాజిటేషను వచ్చింది. ప్రజాస్వామ్యంలో మనం ఉన్నాం. దానిపైన ప్రజలే తీర్పు ఇస్తారు. మంచి జరిగితే మంచి అంటారు, చెడు జరిగితే చెడు అంటారు.

ముఖ్యమంత్రిగారు ఒక ఆఫర్ ఇచ్చారు. కావాలంటే సభా కమిటీ ఏర్పాటు చేసుకోమన్నారు. కమిటీ ఫాం చేసి, ఇతర రాష్ట్రాలకు వెళ్లమన్నారు. సెక్టారు గురించి ఆలోచించమన్నారు. సెక్టారును ఇంప్రూవ్ చేసుకోవాలని సజెషన్సు ఇవ్వాలని చెప్పారు. మళ్లీ జనవరిలో రెగ్యులేటరీ కమిటీ కూర్చుంటే, జెన్‌కో, ట్రాన్స్‌కో తరపున ప్రభుత్వం తప్పని సరిగా కమిషన్ ముందుకు వెడతామని చెప్పారు. ప్రభుత్వమే ఇనీషియేటివ్ తీసుకుంటుంది. ఆవిధంగా ఎలాంటి అవకాశాలు ఉన్నప్పటికీ ప్రజలకు

ఇబ్బందులు లేకుండా ఆ చర్యలు తీసుకుంటామని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. కనుక దానిని పరిశీలించండి. సజెషన్సు ఇవ్వండి. అదే విధంగా ఎం.ఐ.ఎం.వారు కూడా అడిగేరు. ఇంతకు ముందు చెప్పాను. అదే విధంగా నర్సింహయ్యగారు అడిగారు. వెస్టు బెంగాల్ గురించి మాట్లాడితే, ఎందుకన్నారు. అది కూడా ఒక రాష్ట్రమే. ముఖ్యంగా, ఆ రోజు రైటర్ బిల్డింగులో పర్మిషన్ విషయంలో సేమ్ సిట్యుయేషను.

They wanted to gherao. ఆ విధంగా ముందుకు వచ్చారు. "ఆపరిస్థితులలో ఒక రెస్పాన్సిబుల్ గవర్నమెంటుగా నేను ఆపాను" అని జ్యోతి బసుగారు చెప్పారు. He is a matured politician. బాగా అనుభవం ఉన్న వ్యక్తి. No responsible Government will permit people to enter into the Assembly. ఆ విధంగా వారు చెప్పారు. ఫర్మ్‌గా ఉన్నారు. అయినప్పటికీ దురదృష్టకరంగా 13 మంది చనిపోయారు. అక్కడ కూడా చాలా పెద్ద ఎత్తున జరిగింది. నిన్న జరిగిన ఫైరింగును డిఫెండు చేసుకోవడం కోసం నేను చెప్పడంలేదు. అసెంబ్లీ మీదకు ఉద్యమకారులు వస్తే, ఈ అసెంబ్లీ పరిస్థితి ఏ విధంగా ఉండేదో చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను. చంద్రమోహన్‌రెడ్డిగారు కాంపెన్సేషను గురించి అడిగేరు. ఓల్డ్ ఎం.ఎల్.ఏ. క్వార్టర్సు గురించి అరుణగారు అడిగారు. ఓల్డ్ ఎంఎల్ఏ క్వార్టర్సులో గం.3.15ని.ల ప్రాంతంలో నిరాహారదీక్ష విరమించడానికి ముందు చాలా మంది జనాలు గుమిగూడేరు. ఒక టియర్‌గ్యాస్‌షెల్ రావడం, దాన్ని అవతలకుతోసి వేయడం, దాంతో ఒక్కసారిగా జనం ముందుకు వచ్చి రోడ్డు మీద ఒక బస్సును, ట్రాన్స్‌కో వ్యాన్‌ను ధ్వంసం చేసి, ముందు ఉన్న సబ్‌స్టేషను మీద పడటం జరిగాయి. బ్యాంకు గ్లాసు ప్లాంక్స్ ఇప్పటికీ ఉన్నాయి. స్టేట్ బ్యాంక్‌ను మొత్తం రాళ్లతో పగలగొట్టేశారు.డోర్సు ఓపెన్ చేయడానికి ప్రయత్నం చేశారు. అప్పుడు లాఠీచార్జ్ చేయడానికి ప్రయత్నించారు. అది మీరు కాకపోవచ్చు. అక్కడ ఉన్న జనం సంగతి చెబుతున్నాను. ఆవిధంగా రాళ్లతో పగల గొట్టేరు. మీరున్న ఎంఎల్ఏ క్వార్టర్సులో ఉన్న పోలీసులను కూడా కొట్టి, బైట గేటు వేసేశారు. మీకు రక్షణగా ఉన్నవారిని కూడా తోసి, గేటు వేసేశారు. ఇప్పుడు చెబుతున్నారు. ఈ విధంగా పరిస్థితులు పెట్టుకుని, పోలీసులను బ్లేమ్ చేస్తూ ఉండటం దురదృష్టం. కనుక ఈవిధంగా మరొకసారి అపీల్ చేస్తున్నాను.

**ఫైరింగును డిఫెండు చేసుకోవడం కోసం నేను చెప్పడంలేదు. అసెంబ్లీ మీదకు ఉద్యమకారులు వస్తే, ఈ అసెంబ్లీ పరిస్థితి ఏ విధంగా ఉండేదో చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను.**

అధ్యక్షా, ఈరోజు ప్రభుత్వం యొక్క స్టాండ్ చెప్పిన తరువాత, ప్రభుత్వం యొక్క డిఫికల్టీస్ చెప్పిన తరువాత, అపోజిషన్ వారు అండర్‌స్టాండ్ చేసుకుంటారని అనుకున్నాను. కాని దురదృష్టవశాత్తు వారు వాకౌట్ చేసారు. వారికికాని, ఈ రాష్ట్ర ప్రజానీకానికి కాని ఈ సభద్వారా తెలియజేస్తున్నాను, మనకు ఫ్లడ్ సిట్యువేషన్ కాని, ఇంకా అనేక సమస్యలున్నాయి. ఇంకా చాలా కార్యక్రమాలు తీసుకోవలసినవి ఉన్నాయి. ఇప్పుడు జరుగుతున్న వయొలెన్స్‌ను, హింసాత్మక సంఘటనలను చూస్తున్నారు. ఈ ఉద్యమాలను రకరకాలైన రూపాలలో తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారు. వాటిని మానుకోవాలని, ప్రభుత్వానికి సహకరించాలని వారికి విజ్ఞప్తి

చేస్తున్నాను. మీరు సహకరించండి, రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోదాము, అనేక రంగాలలో అనేక సమస్యలున్నాయి, వాటి మీద దృష్టిసారిద్దామని కోరుతున్నాను.

సి.ఎం.గారి పేషీకి రోజూ ఇతర దేశాల నుంచి ఇ మెయిల్స్ వస్తున్నాయి. ఏవిధంగా ఇక్కడ జరుగుతున్నది, పోలీసులను కొట్టడం ఏమిటని వారు అడుగుతున్నారు. It is a Law Enforcing Agency and it is one of the State Government's main wings. మనం వారికి అధికారాలను ఇచ్చాము, డ్యూటీలను చెప్పాము. అటువంటి వారిని ఈ విధంగా తరిమికొడుతున్నారేమిటని ఇ – మెయిల్స్ వస్తున్నాయి. పబ్లిక్ ఒపీనియన్ కూడా చాలా స్పష్టంగా ఇవన్నీ తెలియజేస్తోంది. నేను వారికి మరొకసారి అపీల్ చేస్తున్నాను. ప్రశాంతమైన వాతావరణం కలుగచేయడానికి సహకరించాలని కోరుతున్నాను.

**7 సెప్టెంబర్, 2000**

ప్రశ్న: **జంటనగరాలలో మహిళలపై వేధింపులు నగరంలో ఈవ్ టీజింగ్ జరుగుతున్నట్లు గుర్తించిన ప్రదేశాలు ఎన్ని?**

**ఈవ్ టీజింగ్‌ను అరికట్టేందుకు ఏదైనా స్పెషల్ స్క్వాడ్ పని చేస్తున్నదా? లేనట్లయితే, ప్రభుత్వం స్పెషల్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేస్తుందా? ఈవ్ టీజింగ్ పైన ఎన్ని కేసులు పెట్టారు? ఎంతమందిని శిక్షించారు?**

జంటనగరాలలో ఈవ్‌టీజింగ్ జరుగుతున్నదని దృష్టికి వచ్చిన వెంటనే 144 ప్రదేశాలను గుర్తించడం జరిగింది. గుర్తించిన రద్దీ ప్రదేశాలన్నింటిలో మఫ్టీలో ఉండే స్థానిక పోలీసులను నియమించడమయినది. ఈవ్ టీజీంగ్ బెడదను అరికట్టేందుకు తరచుగా ప్రత్యేకదాడులను నిర్వహించడం జరుగుతున్నది. 1999 సంవత్సరంలో ఈవ్‌టీజింగ్‌పై 4596 కేసులను నమోదు చేయడం జరిగింది. కోర్టులలో 4212 మందికి రూ.20/– నుండి రూ.50/– వరకు గల జరిమానాతో శిక్షించడమయింది. అదే విధంగా ఈ సంవత్సరంలో అంటే 2000లో ఈనాటి వరకు 3346 కేసులను పెట్టి 3058 మందిని శిక్షించడం జరిగింది.

అధ్యక్షా, డాక్టర్ లక్ష్మణ్‌గారు చెప్పినది, ముఖ్యంగా హైదరాబాదులో ఉన్న ప్రధానమైన సమస్య. ఈ సంవత్సరం కేసులు రాష్ట్ర వ్యాప్తంగా వస్తే, అందులో 2,249 కేసులు హైదరాబాదుకు చెందినవే ఉన్నాయి. ఈ కేసులను సిటీ పోలీసు యాక్టు 70 క్రింద నమోదు చేస్తున్నారు. అందువల్ల వారు వెంటనే కొంత జరిమానా చెల్లించవలసి వస్తున్నది. తరువాత వదలివేయబడతారు. Depending upon the gravity of the case, ఐ.పి.సి. సెక్షన్ 509 క్రింది కేసు బుక్ చేయాలని నేను చెప్పడం జరిగింది. దానివల్ల చెల్లించవలసిన జరిమానా ఎక్కువగా ఉంటుంది. శిక్ష కూడా ఎక్కువే ఉంటుంది. కనుక ఆవిధంగా చేయాలని చెప్పడం జరిగింది. అదే విధంగా వారు

చెప్పినట్లు, స్పెషల్ పోలీసు ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని చెప్పాము. మఫ్టీలో లేడీ కానిస్టేబుల్స్‌ని ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఈ సమస్య చాలా ఎక్కువగా ఉంది. ఈనాటి సినిమాలు, టి.వీ.ల ప్రభావం ఈ సంఘటనలకు కారణం అవుతోంది. కనుక చాలా ఫర్మ్‌గా ఉండి, తగు విధంగా ఇంట్రెస్ట్ తీసుకుని కేసులను డీల్ చేయవలసిందిగా సి.పి.గారికి చెప్పాము. టీజింగ్ కార్నర్స్‌ను గుర్తించమని కూడా తెలిపాము. తగు విధమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ సభ్యులు రాథోడ్‌గారు మాట్లాడుతూ ర్యాగింగ్ గురించి అడిగారు. దీనిపై ప్రభుత్వం చాలా ఫర్మ్‌గా ఉంది. రవీంద్రనాథ్‌రెడ్డిగారు ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన స్పెసిఫిక్ కేసు గురించి చెప్పారు. దానిపై ఇప్పుడు నా వద్ద సమాచారంలేదు. తప్పని సరిగా ఆ సమాచారం తెప్పిస్తాను. వారు చెప్పినట్లు చదువుకున్న వారికి ఒకరకంగా చదువురాని వారికి ఒకరకంగా జరగదు. చట్టం దృష్టిలో అందరూ సమానులే. ఎవరికైనా సమానంగానే ఉంటుంది తప్ప ఒక్కొక్కరికి ఒక్కొక్క విధంగా ఉండదు. మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ పోలీసుల గురించి అడిగారు. వారడిగిన సమాచారం ప్రస్తుతం నావద్ద లేదు. రఘువీరారెడ్డిగారు మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్లలోజరుగుతున్న అత్యాచారాల గురించి చెప్పారు. వీటిపైనే కాకుండా లాకప్ డెత్స్ విషయంపై కూడా మొన్ననే ఒక మీటింగ్ పెట్టాను. భవిష్యత్తులో చాలా ఫర్మ్‌గా ఉండమని చెప్పాను. ఎక్కడైనా ఇలాంటి కేసులు దృష్టిలోకి వస్తే, వారెవరైనా వారిపై ఫర్మ్‌గా యాక్షన్ తీసుకొమని చెప్పాను.

ఆ విధంగా యాక్షన్ తీసుకోవటం జరుగుతుంది. గౌరవ శాసనసభ్యులు చాలామంది ఈ మధ్య వరంగల్‌లో జరిగిన కేసు గురించి ప్రస్తావించారు. ధర్మారావుగారు, దయాకరరావుగారు, శోభానాగిరెడ్డిగారు దీని గురించి మెన్షన్ చేశారు. ప్రొద్దున్నే ఈ వార్త చూడగానే నేను జిల్లా ఎస్.పి.తో మాట్లాడాను. ఎస్.పి. గారిని దీన్ని ప్రత్యేకంగా విచారణ చేసి మధ్యాహ్నానికల్లా రిపోర్ట్ పంపమని చెప్పాను. వారు ఫ్యాక్స్‌లో రిపోర్ట్ పంపిస్తామని చెప్పారు. ఎవరు తప్పు చేసినప్పటికీ వారిపై తప్పనిసరిగా కఠినచర్య తీసుకుంటాము. దీంట్లో ఎవరు ఇన్‌వాల్వ్ అయినా, ఏ అధికారి ఉన్నా దీనిపై చాలా గట్టి యాక్షన్ తీసుకుంటామని తెలియచేస్తున్నాను. శోభానాగిరెడ్డిగారు మాట్లాడుతూ హైదరాబాదులో ఉమెన్ కొరకు ఎన్ని పోలీస్‌స్టేషన్లు ఉన్నాయన్నారు, హైదరాబాదు సిటీలో మూడు అటు వంటి పోలీస్‌స్టేషన్లు ఉన్నాయి. నరసింహయ్యగారు మాట్లాడుతూ ఇటువంటి నేరాలు పెరుగుతున్నాయని, ఇంకాస్త ఫర్మ్‌గా ఉండాలన్నారు.

జనార్ధన్‌గారు, శోభానాగిరెడ్డిగారు చెప్పినట్లు ఉమెన్ పోలీసుల సంఖ్య చాలా తక్కువగా ఉంది. వీరి రిక్రూట్‌మెంట్‌ను నేను కూడా పరిశీలించాను. నేడు డ్వాక్రా గ్రూపుల వల్లనైతే ఏమి, మిగిలినవాటివల్లనైతే ఏమి గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల్లో కూడా చైతన్యం వచ్చింది. వారు చాలా స్వేచ్ఛగా బయటకురావటం, సాంఘిక, ఆర్థిక కార్యక్రమాల్లో పాలుపంచుకోవటం జరుగుతోంది. వీరిలో ఓవరాల్ ఎవేర్‌నెస్ వచ్చింది, అయితే ఇంకా రావలసిన అవసరం ఉన్నది. దీనిమూలంగా వీరిపై కేసుల సంఖ్య కూడా పెరుగుతుంది. ఉమెన్‌పై ఎట్రాసిటీస్ సంఖ్య పెరుగుతోంది. నేను ఒక

మీటింగ్ ఏర్పాటు చేశాను. పోలీస్ కానిస్టేబుల్స్ స్థాయిలో, ఎస్.ఐ. మరియు సి.ఐ. వంటి ఆఫీసర్ స్థాయిలలో వీరిసంఖ్య చాలా తక్కువగా ఉంది వీరి సంఖ్యను పెంచవలసిన అవసరం ఉంది. ఆయా కేడర్లలో వీరిని రిక్రూట్ చేసుకుంటామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

ధర్మారావుగారు వరంగల్ కేసు గురించి ప్రస్తావించారు. ఎస్.పి. గారితో ఉదయం మాట్లాడానని ఇంతకు మునుపే చెప్పాను. వారు మెడికల్ ఎగ్జామినేషన్‌కు పంపామని చెప్పారు, మీరు పంపలేదని అంటున్నారు. నేను ఏ విషయం కనుక్కుంటాను. వారు కూడా ఒక సీనియర్ ఆఫీసర్, వారు తప్పకుండా మెడికల్ టెస్ట్‌కు పంపించి ఉంటారు, నేను కనుక్కుంటాను. విచారణ చేసి మధ్యాహ్నానికి ఫ్యాక్స్ చేస్తామన్నారు. అది రాగానే తప్పని సరిగా చర్య తీసుకుంటాము.

నాగేందర్‌గారు మాట్లాడుతూ మెహిదీపట్నం సెయింటాన్స్ కాలేజ్ వద్ద జరుగుతున్న సంఘటనలు గురించి చెప్పారు. ప్రత్యేకంగా దీనిపై ఎటువంటి చర్యలు తీసుకున్నదీ కనుక్కుంటాను. వారి నోటీస్‌కు వచ్చిన తరువాత ఎటువంటి చర్యలు తీసుకున్నారో వెరిఫై చేస్తాను. ఏమైనా ఉంటే తప్పని సరిగా చర్య తీసుకుంటాను. ఇటువంటి సంఘటనలు జరుగుతున్న ప్రాంతాలు 141 గుర్తించామని చెప్పారు. ఈ ప్రాంతాల్లో మఫ్టీలో పోలీసులను పెడుతున్నామని చెప్పారు. దానికనుగుణంగా 2200 కేసులు డిటెక్ట్ అయ్యాయి.

> **ఉమెన్‌పై ఎట్రాసిటీస్ సంఖ్య పెరుగుతోంది. పోలీస్ కానిస్టేబుల్స్, ఎస్.ఐ., సి.ఐ. వంటి ఆఫీసర్ స్థాయిలలో వీరిసంఖ్య చాలా తక్కువగా ఉంది వీరి సంఖ్యను పెంచవలసిన అవసరం ఉంది.**

మేడమ్, నిన్న తమరు అడిగారు దానిపై వెరిఫై చేశాను బుల్లెట్లు ఎస్.పి.దగ్గర ఉన్నాయి. ఇమ్మీడియట్‌గా పంపమని చెబుతాను బుల్లెట్లపై స్పెసిఫిక్‌గా డైరెక్షన్ ఇవ్వలేదు సంబంధింత శాఖకు పంపాను వారు ఎస్.పి.కి పంపారు తమరు చెప్పారు కనుక మేము తప్పకుండా పాసాన్ చేస్తాము. సి.ఐ.మీద గౌరవ ప్రతిపక్షనాయకులు చెప్పినట్లుగా కనుక్కొంటాను.

**10 సెప్టెంబర్, 2000**

## ప్రశ్న: సభా సమక్షంలో ఉంచిన పత్రములు సభాకార్యక్రమం కొనసాగింపు శాసన సభ్యులు ముఖ్యమంత్రి కలవడంపై

స్పీకర్ మేడమ్, గౌరవసభ్యులు ముఖ్యమంత్రిగారిని కలుస్తున్నారని చెప్పి, అలా చేయడం తప్పని మంచి పద్ధతికాదని వారంటున్నారు. ఇదేమీ కొత్త విషయం కాదు. ముఖ్యమంత్రిగారిని గౌరవ సభ్యులు తమ నియోజక వర్గాల సమస్యలకు సంబంధించి పరిష్కారం కావాలనుకున్నప్పుడు, ఈ విధంగా వారి ఇంటర్వ్యూను పొంది మాట్లాడటం ఎప్పుడూ ఉన్న పద్ధతే. అలాంటప్పుడు ముఖ్యమంత్రిగారు సభ్యులకు వారివారి సమస్యలను చెప్పుకునేందుకు అవకాశం

యివ్వడం జరుగుతూ ఉంటుంది. ఇప్పుడు కూడా అలాగే జరిగింది. అంతే తప్ప ప్రత్యేకంగా, కొత్తగా మొదలు పెట్టిన సంప్రదాయంకాదు. సభ్యులు తమ సమస్యలను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుపోవడంతో, అక్కడికక్కడే ముఖ్యమంత్రిగారు సంబంధిత అధికారులకు ఆదేశాలను యివ్వడం, సమస్యల పరిష్కారం జరగడం పరిపాటి వ్యవహారం. అసలు సమస్యలను గురించి మనం ఆలోచన చేయవలసిఉంది. కావాలంటే మీరు కూడా మీ సమస్యలను చెప్పుకోండి. అంతే తప్ప ఈ విషయాన్ని ఒక సమస్యగా చేసి ముఖ్యమంత్రిగారిని సమాధానం చెప్పమని అడగడం పద్ధతి కాదు. మీకు సమస్యలున్నాయేమో మాకు చెప్పండి తప్పనిసరిగా మీకు కూడా ముఖ్యమంత్రిగారితో ఇంటర్వ్యూ యిప్పిస్తాము. ఒకసారి మీరు ఆలోచనచేయాలి. దీనిని పెద్ద సమస్యగా చేయవద్దని వారికి చెప్పండి. వారిని కూర్చోమని మీరు చాలా గట్టిగా చెప్పాలి. మీరు ఏది చెప్పినా పాటించడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను.

## 14 సెప్టెంబర్, 2000

**ప్రశ్న: పోలీసుశాఖలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల వారి బ్యాక్‌లాగ్ ఖాళీలు ఎన్ని ఉన్నాయి? ఈ ఖాళీలను భర్తీ చేయడానికి తీసుకున్న చర్యలేమిటి?**

అధ్యక్షా, ఇవి రెగ్యులర్‌గా వస్తున్న పోస్టులే ఖాళీలు ఏర్పడ్డాయి. అదే విధంగా వారు చెప్పినట్లుగా సెలెక్షన్స్‌కు సంబంధించి కొన్ని ప్రొసీజర్స్ ఉన్నాయి. డి.ఎస్.పి.లకుగాని, మిగతా వాటికి పోలీస్ సెలెక్షన్ కమిటీలున్నాయి. మినిస్టీరియల్ పోస్టులకు సంబంధించి జిల్లాల్లోని డి.ఎస్.సి.లు గాని, డిఫరెంట్ ఏజన్సీస్ వాళ్లు రిక్రూట్ చేస్తారు. It is a laid down procedure. ఇంతకు ముందున్న ప్రొసిజరే, కొత్తగా ఏ ప్రొసీజర్‌లేదు. ప్రొసీజర్ ప్రకారమే ఫాలో అవుతున్నారు, వాటి ప్రకారమే నియామకాలు జరుగుతున్నాయి.

అధ్యక్షా, వివేకానందరెడ్డిగారు మాట్లాడుతూ, పోలీసు అధికారుల ఇళ్లల్లో పని చేస్తున్న పి.సి.లకు బదులు అటెండర్లను ఇస్తారా? అని అడిగారు. ఏ అధికారి అయినా ఎలిజిబిలిటీ ఉంటేనే ఆ విధంగా పెట్టుకుంటారు, అర్హత లేకపోతే పెట్టుకోవడానికి వీలులేదు. అన్ అఫీషియల్‌గా పెట్టుకుంటే వెరిఫై చేస్తాము. మీరు అన్నట్లుగా కొన్ని ఆరోపణలు వస్తున్నాయి, అది వాస్తవం కాదని అనను. చాలా వరకు ఇవి మా నోటీసుకు వస్తున్నాయి, కంట్రోలు చేయడానికి ఆలోచిస్తున్నాము. రఘువీరారెడ్డిగారు మాట్లాడుతూ, రిజర్వేషన్ గురించిచెప్పారు. ఆయనతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను, ఆవిధంగా జరుగుతున్న విషయాన్ని నేను చూశాను. నేను జిల్లాపరిషత్ ఛైర్మన్‌గా ఉన్నపుడు డి.ఎస్.సి.కి అధ్యక్షులుగా ఉండేవాన్ని, ఆ టైములో ఈ విధానం లోపభూయిష్టంగా ఉందని చెప్పిన వ్యక్తుల్లో నేను ఒకణ్ణి. దాన్ని నేను అంగీకరించకపోతే కొంతమంది అధికారులు ఆర్గ్యుమెంట్ కూడా చేశారు.

Reservation is only for reservation, మిగతా అన్నీ కూడా ఓ.సి.కిందకు వస్తాయని

చెప్పారు. కాని అదితప్పు, ఎపిపిఎస్సి నుంచి కూడా క్లారిఫికేషన్ ఇప్పించాం ఆ టైములో. కొన్ని డిపార్టుమెంట్లలో జరుగుతోంది, మాకు రెప్రజెంటేషన్స్ కూడా ఇస్తున్నారు.

ఈ మధ్యలో ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటులో జరిగినపుడు కూడా వారిని పిలిపించి చెప్పాను. ప్రొసిజర్ ఏదైతే ఉందో దాని ప్రకారం చేయమన్నాను. ఓ. సి. కింద అందరూ అర్హులే, ఓ.సి.లో ఫిలప్ అయిన తర్వాత రిజర్వేషన్ మొదలు కావాలి, అది నార్మల్ ప్రొసీజర్. అనంతపూర్‌లో జరిగిన దాన్ని వెరిఫై చేసి రెక్టిఫై చేస్తాం. భవిష్యత్తులో ఈ విధంగా జరగకుండా చూస్తాం. పి.సి.లుగాని, మిగతా కేటగిరీలలో ఏమైనా వేకన్సీలున్నాయా అని అడిగారు రెగ్యులర్‌గా రిక్రూట్‌మెంట్ జరుగుతోంది, ఆ సంవత్సరంలో వేకన్సీలు వస్తే, ఆ సంవత్సరం రిక్రూట్‌మెంట్ చేయడం జరుగుతోంది, కాబట్టి బ్యాక్ లాగ్ లేదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ సభ్యులు రఘువీరారెడ్డిగారు మాట్లాడుతూ, రిజర్వేషన్ గురించి చెప్పారు. రోస్టర్ ఫాలో అయ్యారా లేదా, ఫాలో కాకపోతే గత అయిదు, పది సంవత్సరాలను తీసుకుని రెవ్యూ చేయమన్నారు. తప్పని సరిగా చేస్తాం, అన్ని డిపార్ట్‌మెంట్లలో వెరిఫై చేస్తాం, డిపార్టుమెంటులో ఈ విధంగా జరిగినపుడు దాన్ని సి.ఎం. గారి దృష్టికి కూడా తీసుకెళ్లాం. జనరల్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వమని చెప్పాము. కొంత మంది డెలిబరేట్‌గా చేస్తున్నారని అనుకుని, రూల్స్ తెలియక చేసిఉండవచ్చు. బి.సి.లకు 25శాతం, అదే విధంగా ఎస్. సి, ఎస్.టి.లకు రిజర్వేషన్ ప్రకారం ఇచ్చిన తర్వాత మిగతా అంతా కూడా ఓ.సి. అని అంటున్నారు, నిజానికి అది రిజర్వేషన్ కాదు. దీనికి సంబంధించి హైకోర్టు, సుప్రీంకోర్టు రూలింగ్స్ కూడా ఉన్నాయి. రూల్ ఆఫ్ రిజర్వేషన్ మీద చాలా స్పష్టతవున్నా, చాలా మందికి ఈ విషయంలో క్లారిటీ లేకపోవచ్చు. జి.ఎ.డి. వాళ్లు అందరికీ ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వాలి, ఆవిధంగా ఇచ్చారని అనుకున్నాను.

ఈ రోస్టర్స్ ఫాలో అయ్యే విషయం గురించి ప్రత్యేకంగా ఒక సమావేశం ఏర్పాటు చేసి రెవ్యూ చేస్తాను. జనార్ధన్‌గారు మాట్లాడుతూ, ఏ ఏ కేటగిరీల్లో ఖాళీలున్నాయని అడిగారు. 10 జూనియర్ అసిస్టెంట్స్, 8 టైపిస్టులు, 3 అటెండర్స్, 2 స్టెనోలు, ఒక సీనియర్‌స్టెనో గ్రాఫర్, ఒక కుక్ పోస్టు, ఈ విధంగా 15 ఎస్.సి., 13 ఎస్.టి. పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కానిస్టేబుల్ పోస్టులకు రెగ్యులర్‌గా రిక్రూట్‌మెంటు జరుగుతోంది కాబట్టి బ్యాక్‌లాగ్ లేదు. అదేవిధంగా రాములుగారు మాట్లాడుతూ, ప్రమోషన్లలో రిజర్వేషన్లు కావాలని అడిగారు. నాకు తెలిసినంత వరకు ప్రమోషన్ల విషయంలో ఎస్.సి., ఎస్.టి.లు డిప్రైవ్ అయినట్లు లేదు. ప్రత్యేకంగా వారిదృష్టికి వచ్చిన విషయాలు ఏవైనా ఉంటే, వాటిని నాకు తెలియజేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుంది. నగేష్‌గారు మాట్లాడుతూ, ఏజన్సీ ఏరియాలో నోటిఫికేషన్‌లో స్పష్టంగా మెన్షన్ చేసినప్పటికీ 75 శాతం ట్రైబ్స్‌ను రిక్రూట్ చేయలేదని చెప్పారు. ఆ విషయం గురించి కచ్చితంగా కనుక్కుంటాను, ఆ జీ.ఓ.ను వాయిలేట్ చేయడానికి వీలులేదు. జరిగిన దాన్ని రెక్టిఫై చేస్తాను.

అదే విధంగా నర్సింహులుగారు కూడా ప్రమోషన్లలో రిజర్వేషన్స్ గురించి అడిగారు, ఇంతకు ముందే ఈ విషయం గురించి చెప్పాను. మనం ఏ పాలసీని ఎడాప్ట్ చేసుకున్నామో అది క్లియర్‌కట్‌గా ఉంది. పొరపాటు జరిగిన వాటిని రెక్టిఫై చేస్తున్నాం. ధర్మానప్రసాద్‌గారు ఒక

విషయం గురించి చెప్పారు. ఈ విషయం గురించి సొసైటీ డిస్కస్ చేయాలి, ప్రైవేటైజేషన్ వల్ల రిజర్వేషన్స్ పోతాయని బలహీనవర్గాల వారు ఆందోళన చెందుతున్నారు. కేవలం గవర్నమెంటులోనే రిజర్వేషన్ ఉంది, ప్రైవేటు సెక్టారులో లేదని అంటున్నారు. ఎలాచేస్తే బాగుంటుందో అందరూ కూర్చొని చర్చించాలి, పొలిటికల్ పార్టీలు కూడా చర్చించాలి. మారుతున్న సామాజిక పరిస్థితుల్లో వారి రైట్స్ కాపాడవలసిన అవసరం ఉంది. దీనిపై అందరూ ఆలోచించాలి. దీనికి సంబంధించి ప్రస్తుతానికి ప్రభుత్వం దగ్గర ఎటువంటి పాలసీలేదు. వేమగారు కూడా సిమిలర్ విషయం అడిగారు. రిజర్వేషన్స్ విషయంలో ఎక్కడైనా అన్యాయం జరిగినా, పొరపాట్లువున్నా, డీవియేషన్స్ వున్నా, గౌరవ సభ్యులు నా దృష్టికి తీసుకొస్తే తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.అది ఎక్కడా పొరపాటు జరుగకుండా జాగ్రత్త తీసుకుంటామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

నాగేందర్ వేసినది సెపరేట్ క్వశ్చన్. ఆయనకు ఎవరు చెప్పారో, ఏమో తెలియదు. నర్సింహులుగారు బాక్‌లాగ్ పోస్టుల గురించి అడిగారు. పోలీస్‌డిపార్ట్‌మెంట్‌కు సంబందించినంత వరకు, ఇంతకు ముందే చెప్పాను. ఇతర డిపార్ట్‌మెంట్స్ గురించి అడిగారు. అది నా దగ్గర సమాధానం లేదు. డిమాండ్సులో డిస్కషన్ చేసినప్పుడు, దాని ప్రసావన తీసుకోవచ్చు.

ఈ అడ్వయిజ్ వి విల్ వెల్ టేకెన్. ఆ విధంగా చేసేలా చూస్తాను.

## 14 సెప్టెంబర్, 2000

**ప్రశ్న: రాష్ట్రంలో కొన్ని జైళ్లు కిక్కిరిసిపోయిన మాట వాస్తవమేనా? అయితే, రాష్ట్రంలోని జైళ్ల పరిస్థితులను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్య ఏమిటి?**

అవునండీ, రాష్ట్రంలోని కొన్ని జైళ్లు కిక్కిరిసి పోయిన మాట వాస్తవమే. 1996-97 నుండి 1999-2000 వరకు గల మధ్యకాలంలో జైళ్ల మరమ్మత్తులు నవీకరణ, వాటిలోని పారిశుధ్య పరిస్థితులను మెరుగుపరచడం కోసం 10వ ఆర్థిక సంఘం క్రింద రూ. 411 లక్షల మొత్తాన్ని జైళ్లశాఖకు కేటాయించడం జరిగింది.

అధ్యక్షా, మొత్తం అన్ని జైళ్లల్లో 13594 మంది ప్రిజనర్స్ ఉన్నారు. డెట్యూన్స్ కానివ్వండి, రిమాండ్ ప్రీజనర్స్ కానివ్వండి దీంట్లో 12, 878 మంది పురుషులు కాగా, 716 మంది మహిళా ఖైదీలున్నారు. ప్రస్తుతం రెండు ఓపెన్ జైళ్లు ఉన్నాయి. అంబేద్కర్ యూనివర్సిటీ క్లాసెస్ గురించివారు అడిగారు. మూడు జైళ్లల్లో ఉన్నాయి. ఇంకా ఫర్దర్‌గా ఆ ఫెసిలిటీస్ కల్పించాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. అదే విధంగా ప్రిజనర్స్ డెవలప్‌మెంట్ బోర్డును తీసుకొనిరావాలనే ఆలోచన ఉంది, అది ప్రస్తుతం ప్రభుత్వ కన్సిడరేషన్‌లో ఉంది. దానికి సంబంధించి బిల్లును ఈ

సెషన్‌లోనే తీసుకొని రావాలని ప్రయత్నం చేశాం. అయితే కొన్ని కారణాలవల్ల తేలేకపోయాం. తొందరలోనే ఒక చట్టాన్ని చేయాలనుకొంటున్నాం. ఈ బోర్డు ఏర్పాటు అయ్యాక జైళ్లకు సంబంధించి అనేక సంస్కరణలు ముఖ్యంగా ప్రిజన్స్‌ను రిఫర్‌మేటివ్ సెంటర్స్‌గా తీర్చిదిద్దాలని చాల ప్రయత్నం చేస్తున్నాం. కాబట్టి బోర్డు ఏర్పాటుకాగానే చాల మార్పులు తీసుకొనివస్తాం.

రాష్ట్రంలోని కొన్ని జైళ్లు కిక్కిరిసిపోయినమాట వాస్తవమే. 1996-97నుండి 1999-2000 వరకు గల మధ్య కాలంలో జైళ్ల మరమ్మతులు నవీకరణ, వాటిలోని పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరచడం కోసం10వ ఆర్థిక సంఘం క్రింద రూ. 411 లక్షల మొత్తాన్ని జైళ్లశాఖకు కేటాయించడం జరిగింది.

**16 సెప్టెంబర్, 2000**

ప్రశ్న: **1998, "ఎంసెట్"లో మొదటి ర్యాంకు పొందిన శ్రీ సంతోష్ మర్‌దా, 1999, జూన్ నుండి కనిపించకుండా పోయిన విషయం సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్ ఎఫ్.ఐ.ఆర్. 156/99 క్రింద కేసు బుక్ చేసిన విషయం వాస్తవమేనా?**

**అయితే, సదరు విద్యార్థిని కనుగొనేందుకు తీసుకున్న చర్యలేమిటి ?**

1998, ఎంసెట్ ప్రథమ ర్యాంకరు అయిన శ్రీ సంతోష్‌మర్‌దా, 1999 జూన్ నుండి కనిపించకుండా పోయిన విషయం సుల్తాన్‌బజార్ పోలీసు స్టేషన్‌లో ఎఫ్.ఐ.ఆర్.156/99 క్రింద ఒక కేసు బుక్ చేసినారు.

అధ్యక్షా, గౌరవ సభ్యులు రాథోడ్‌గారు చెప్పారు. ఈ కేసులకు సంబంధించి విషయమే కాకుండా, ఇతర విషయాలు కూడ వారు చెప్పారు. వాటిలో ఒకటి, రెండింటికి సంబంధించిన వివరాలు మాత్రమే నాదగ్గర ఉన్నాయి. ఎంసెట్ ఫస్ట్ ర్యాంకర్ ఈవిధంగా మిస్ కావడం చాల దురదృష్టకరం. ఆ అబ్బాయి కాలేజ్‌కి వెళ్లిన నెక్స్ట్‌డేనే తన ఆరోగ్యం బాగాలేదని చెప్పి ఇంటికి ఫోన్ చేసి నేను ఇంటికి వచ్చేస్తున్నాను అని చెప్పాడు. అయితే ఆ రోజంతా ఆ అబ్బాయి ఇంటికి రాలేదు. తెల్లారి అతని స్నేహితులు ఆ అబ్బాయి మిస్ అయినట్లుగా సుల్తాన్‌బజారు పోలీస్ స్టేషన్‌లో కంప్లయింట్ ఇస్తే, కేసు రిజిస్టర్ చేసుకోవడం జరిగింది. వెంటనే అన్ని పోలీస్ స్టేషన్స్‌ను అలర్ట్ చేశాం. ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా, వార్తాపత్రికల ద్వారా ప్రకటనలు ఇప్పించాం. ఆ అబ్బాయి ఆచూకీ తెలిపినవారికీ 2 లక్షల రూ.లు బహుమతి కూడ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

కాని దురదృష్టం, ఇంతవరకు ట్రేస్ అవుట్ కాలేదు. ఈవిధంగా ఒక్క హైదరాబాద్ నగరంలోనే మిస్సింగ్ కేసుల్ని ఒకసారి చూసినట్లయితే, 1998లో 702 మిస్సింగ్ కేసులు రిపోర్టుకాగా, అందులో 691 ట్రేస్ అవుట్ అయ్యాయి, 1999లో 760 కేసులు రిపోర్టుకాగా, అందులో 746 కేసులు ట్రేస్

అవుట్ అయ్యాయి. అదే విధంగా 2000 సం.లో ఇప్పటి వరకు 480 కేసులు నమోదుకాగా, అందులో 465 కేసులు ట్రేస్ అవుట్ అయ్యాయి అని మీకు తెలియ చేసుకొంటున్నాను. కొన్ని కేసులు మాత్రం ఈ విధంగా ట్రేస్ అవుట్ కాలేకపోతున్నాయి. డిపార్టుమెంట్ పరంగా అన్ని ఎఫెర్ట్స్ చేస్తున్నామని ఈ సందర్భంగా గౌరవసభ్యులకు తెలియచేసుకొంటున్నాను.

ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడమయింది. ఫోటోలు, ఇతర వివరాలను వార్తాపత్రికలు, టివీల ద్వారా విస్తృతంగా సర్క్యులేట్ చేయడమయింది. నగరంలోని ఇతర ప్రాంతాలలోని అన్ని పోలీసు స్టేషన్లను అప్రమత్తం చేయడమయింది. కనిపించకుండా పోయిన అబ్బాయి గురించి ఉపయోగకరమైన సమాచారాన్ని తెలియచేసిన వారికి రూ.2 లక్షల రివార్డును కూడ ప్రకటించడమయినది ఆయనను కనుగొనడానికి ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయి.

**17 ఫిబ్రవరి, 2001**

**ప్రశ్న: రాష్ట్రంలో బాలల కోసం చలనచిత్రాల నిర్మాణం తగ్గిన విషయం వాస్తవమేనా? బాలల చలనచిత్రాల నిర్మాణంలో ప్రభుత్వం అందజేస్తున్న సహకారమేమిటి? బాలల చలనచిత్రాలలను చూసేందుకు బాలలకు ఇస్తున్న రాయితి ఏమిటి?**

ప్రభుత్వం, ఫిలిం ప్రింట్ల తయారీ కోసం చిత్ర నిర్మాతలకు రూ.5 లక్షల నగదు సబ్సిడీని లాబొరేటరీకి రూ. 5 లక్షల వరకూ పైకాన్ని నేరుగా అందచేస్తున్నది. ఉత్తమ చిత్రంగా ఎంపికయిన చిత్ర నిర్మాతకు రూ.10 లక్షలను అందచేస్తున్నది. సి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలన చిత్ర, టి.వి, థియేటరు అభివృద్ధి సంస్థ, ముంబాయిలోని చిల్డ్రన్ ఫిల్మ్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ చిల్డ్రన్ ఫిల్మ్ సొసైటీ సహకారంతో పిల్లలు ఒక్కొక్కరి నుండి రూ. 2 నామమాత్ర పైకం వసూలు చేస్తూ బాలల చలనచిత్రోత్సవాలను నిర్వహిస్తున్నది.

అధ్యక్షా, బాలల చలన చిత్రాల ప్రొడక్షన్‌ని ఎంకరేజ్ చేయాలనే ఉద్దేశ్యముతో ప్రభుత్వము ఎప్పుడూ లేని విధంగా రూ.10 లక్షల వరకు సబ్సిడీ ఇస్తోంది. ఉత్తమ చిత్రంగా ఎంపికైన చిత్ర నిర్మాతకు రూ.10 లక్షలు అదనంగా ఇవ్వడం జరుగుతోంది. హైదరాబాద్‌లో ప్రతి రెండు సంవత్సరాలకు చిల్డ్రన్ ఫిలింసొసైటీ ఆఫ్ ఇండియా, ఎఫ్.డి.సి. వారితో కలిపి ఎ.పి.చిల్డ్రన్ సొసైటీవారి ఆధ్వర్యములో ఈనాడు చిల్డ్రన్ ఫిలిమ్ ఫెస్టివల్‌ని నిర్వహించడం జరుగుతోంది. వారు చెప్పినట్లుగా పిల్లలకు సపరేట్‌గా థియేటర్ కాంప్లెక్స్‌ని కట్టాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి మొదటినుండి ఉన్నా, ల్యాండ్‌సెటిల్ కాక పెండింగ్ ఉంది. జూబ్లీహిల్స్‌లో థియేటర్స్ నిర్మాణం జరుపుటకు జి.ఓ.జారీ చేశాము. థియేటర్ యాజమాన్యానికి సౌకర్యాల గురించి అడిగారు. వారికి ప్రత్యేకముగా ఎంటర్‌టేన్‌మెంట్ ట్యాక్స్‌లో కొన్ని రాయితీలు ఉన్నాయి. వారికి సౌకర్యాలు కల్పిస్తూనే ఉన్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**20 ఫిబ్రవరి, 2001**

**ప్రశ్న: వరంగల్‌లో పోలీసు కమీషనరేట్‌ను ఏర్పాటు చేసేందుకు ఏదైనా ప్రతిపాదన ఉందా? అయితే, ప్రస్తుతం అది ఏ దశలో ఉంది?**

మేడమ్ స్పీకర్, 1995లో ప్రభుత్వానికి ఈ ప్రతిపాదన వచ్చింది, అది సాధ్యంకాదని చెప్పడం జరిగింది. మళ్లీ ఫ్రెష్ ప్రపోజల్ పంపించమని చెప్పడం జరిగింది. ఆ విధంగా తరువాత గవర్నమెంట్‌కు ప్రపోజల్ వచ్చింది. It is under consideration of the Government.

మేడమ్ స్పీకర్, గౌరవ శాసనసభ్యులు తెలియజేసినట్లుగా, గతంలో కూడా ఈ ప్రపోజల్ వచ్చింది. అయితే, కమిషనరేట్‌ను ఏర్పాటు చేయడానికి కొన్ని మినిమమ్ రిక్వైర్‌మెంట్స్ అక్కడ ఉండాలి. అదే విధంగా అక్కడ 10 లక్షల మంది జనాభా ఉండాలి. ఆ విధంగా లేని కారణంగా వరంగల్ నగరంలో కమీషనరేట్‌ను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను రిజక్ట్ చేయడం జరిగింది. ఇంతకు ముందు గౌరవ శాసనసభ్యులు చెప్పినట్లుగా, నేను మొన్న వరంగల్‌కు వెళ్లినపుడు పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, అందరూ యునానిమస్‌గా కమీషనరేట్ కావాలని అడిగినపుడు నేను ఆ చుట్టుప్రక్కల ఉండే పోలీసుస్టేషన్ల పరిధిలోని జనాభాను కలుపుకుంటే, 10 లక్షల పాపులేషన్ క్రైటీరియాను పూర్తి చేయవచ్చుననే ఉద్దేశ్యంతో వారి నుంచి ఫ్రెష్ ప్రపోజల్ తీసుకోవడం జరిగింది. మడికొండ, ధర్మసాగరం, గీసుకొండ, హసన్‌పర్తి, వర్ధన్నపేట వగైరా పోలీసుస్టేషన్ల పరిధిలోని పాపులేషన్‌ను మనం కలుపుకోవచ్చు. ఆ కార్యక్రమం కంప్లీట్‌కాగానే గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రామిస్ చేసిన విధంగా అక్కడ కమీషనరేట్‌ను స్టార్ట్ చేస్తాము. గౌరవ శాసనసభ్యులకు ఎటువంటి అనుమానం అక్కరలేదు. We will keep up that promise.

> **గతంలో కూడా ఈ ప్రపోజల్ వచ్చింది. అయితే, కమిషనరేట్‌ను ఏర్పాటు చేయడానికి కొన్ని మినిమమ్ రిక్వైర్‌మెంట్స్ అక్కడ ఉండాలి. అదే విధంగా అక్కడ 10 లక్షల మంది జనాభా ఉండాలి.**

※ ※ ※

**23 ఫిబ్రవరి, 2001**

**ప్రశ్న: రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం శాంతిని నెలకొల్పడానికి శాంతిభద్రతలను నిర్వహించడానికి "ప్రజలతో స్నేహం", సమర్థవంతమైన పోలీసు వ్యవస్థను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా?**

**ప్రజల భాగస్వామ్యంతో మైత్రి సంఘాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం యోచిస్తున్న మాట వాస్తవమేనా? అయితే, దానిని ఎప్పుడు అమలు చేస్తారు?**

అధ్యక్షా, గౌరవసభ్యులు రఘునాథరెడ్డి మాట్లాడుతూ, ఈ మైత్రీ సంఘాల్లో బాగా పనిచేసే వారికి ఏదైనా గురింపు ఇస్తారా అని అడిగారు. అధ్యక్షా, ఈ కార్యక్రమం ఒక సంవత్సరంకాలంగా మన రాష్ట్రంలో జరుగుతోంది. పోలీసు వ్యవస్థకు, ప్రజలకు మధ్య సన్నిహిత సంబంధాలు ఉండే విధంగా, ప్రజలు సూచించిన విధంగా వారికి ఉపయోగపడే విధంగా పోలీసు వ్యవస్థను మార్చుకోవాలనే ఉద్దేశ్యంతో, ప్రజల సహకారం తీసుకోవాలనే ఉద్దేశ్యంతో మైత్రీ సంఘాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మైత్రీ సంఘాల్లో బాగా పనిచేసే వారికి సహజంగానే గుర్తింపు ఉంటుంది. బాగాపనిచేసిన వారికి అగస్టు 15 లేదా జనవరి 26 తేదీ నాడు షీల్డ్స్ లేదా ఇతర వాటిని ప్రదానం చేసే విషయాన్ని పరిశీలించడం జరుగుతుంది.

అదేవిధంగా ఈ మైత్రీసంఘాల్లో అక్కడక్కడ యాంటీ సోషల్ ఎలిమెంట్స్ సభ్యులుగా ఉన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చింది. కొన్నివేల సంఖ్యలో సభ్యులు చేరడం వల్ల వారితో బాటు కొన్ని అసాంఘికశక్తులు కూడా చేరడానికి అవకాశం ఉంటుంది. కనుక ఈ విషయంలో కేర్ తీసుకొమ్మని ఇన్‌స్ట్రక్షన్స్ ఉన్నాయి. ఎక్కడైనా ఆ విధంగా అసాంఘిక శక్తులు సభ్యులుగా ఉన్నట్లు తెలిసిన వెంటనే అధికారులు వారిని సభ్యత్వం నుంచి తొలగించడం జరుగుతుంది. అదే విధంగా కంప్లెయింట్ సెల్స్ ఓపెన్ చేశాం, కౌంటర్స్ కూడా ఓపెన్ చేయడం జరుగుతోంది. రీట్రీట్ అన్నది పోలీసు అధికారులు, వారి డిపార్టుమెంటు వారు కూర్చుని, వారి పనితీరును ఇంకా మెరుగు పరుచుకోవడానికి ఏవిధంగా యాక్ట్ చేయాలనే దానిపై చర్చించడానికి ఏర్పాటు చేసుకున్న సమావేశం తప్ప మరొకటి కాదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను

అధ్యక్షా, సభ్యులు వెలిబుచ్చిన దానిని నోటు చేసుకున్నాను. తప్పని సరిగా చర్య తీసుకోవడం జరుగుతుంది.

※ ※ ※

**24 ఫిబ్రవరి, 2001**

**ప్రశ్న: అనంతపురం జిల్లాలో పోలీస్ స్టేషన్ల సంఖ్యను, ప్రస్తుతమున్న పోలీస్ స్టేషన్లలోని పోలీసు సిబ్బంది సంఖ్యను పెంచాలను ప్రతిపాదన ఏదైనా కలదా? అయినచో, ఆ పనిని ఎప్పటిలోగా చేస్తారు?**

అ్యధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు అనంతపురం జిల్లాలో పోలీసుల యొక్క స్ట్రెంథ్ పెంచే దానికి అవకాశం ఉన్నదా అని అడిగారు. జిల్లా అడ్మినిస్ట్రేషన్, కదిరి, ధర్మవరం, గుంతకల్, అనంతపురంలలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్సు కావాలని తాడిపత్రిలో మహిళా పోలీస్ స్టేషన్ కావాలని, అనంతపురం, కదిరి, ధర్మవరంలోపల పోలీస్ కంట్రోల్ రూమ్‌లు స్ట్రెంథన్ కావాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. అక్కడ ఉన్న మాన్‌పవర్‌ను ఏవిధంగా వాడుతున్నారు? రాష్ట్రంలో ఉన్నటువంటి పోలీస్ సంఖ్యను వారు అడగడం జరిగింది. ఎపిఎస్‌పి వారి యొక్క బెటాలియన్ మాకు కావాలని అడిగారు. అది ఇప్పుడు ప్రభుత్వ పరిశీలనలో లేదు. పుట్టపర్తి లోపల వాహనం కావాలని అడిగారు. వాహనాలు మోడరైజేషన్‌లో అక్కడ ఇవ్వడం జరుగుతుందని చెప్పి మీద్వారా తెలియచేస్తున్నాను. రాష్ట్రంలో ఉన్న మ్యాన్‌పవర్‌ను ఆడిట్ చేయమని చెప్పాము. మొత్తం 85 వేల పోలీస్ ఫోర్సును ఎంత ఎఫెక్ట్విగా వీళ్లు వాడుతున్నారు, ఏవిధంగా ఉన్నారు అనేది ఒకటి.

మాన్‌పవర్ ఆడిట్ జరుతాఉన్నది అదే విధంగా వర్కులోడ్ కూడా ఒకసారి రిడిస్ట్రిబ్యూషన్ ఏదైనా సాధ్యమవుతుందా అది కూడా చేయమని చెప్పాము. కొన్ని పట్టణాలు విపరీతంగా పెరిగిపోయాయి ఎప్పుడో ఏర్పాటు చేసినటువంటి పోలీసు స్టేషన్సు. కనుక ఉన్నటు వంటి ఫోర్సును మొత్తం కూడా రీడిస్ట్రిబ్యూషన్ చేసుకోడానికి ఉన్న అవకాశాలను పరిశీలించమని చెప్పాము. ఆ విధంగా రిలొకేషన్ ఆఫ్ ది పోలీస్ స్టేషన్ ఏదన్నా అయితే అది కూడా చూడమని చెప్పాము. కనుక ఉన్నటు వంటి స్ట్రెంథ్‌లో ఎఫెక్టివ్‌గా మ్యాగ్జిమమ్ వాడుకొని పని చేయించడానికి ప్రయత్నం చేస్తున్నామని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవసభ్యులు ఉన్నటు వంటి పోలీసుల సంఖ్య సరిపోవటం లేదని చెప్పారు. వాస్తవమే, కొన్ని పోలీస్‌స్టేషన్లలో పోలీసుల సంఖ్య తక్కువగా ఉన్నది. ఇంతకుముందు నేను చెప్పినట్లు ఉన్నవారిని రీఎడ్జస్ట్‌మెంట్ చేయటం, రీలొకేషన్ చేయటం చేస్తున్నాము. అవసరాన్ని బట్టి ఉన్నటు వంటి వారిని మార్చటం జరుగుతోంది. గౌరవ సభ్యులు కోరినట్లు రాయదుర్గం, కళ్యాణదుర్గంలలో రూరల్ పోలీస్‌స్టేషన్స్ ఏర్పాటు చేసే అంశాన్ని మిగిలిన పోలీస్‌స్టేషన్లు ఏర్పాటు చేసేప్పుడు పరిశీలిస్తాము. ప్రస్తుతం ప్రభుత్వ దృష్టిలో ఏ పోలీస్‌స్టేషన్ పరిధినైనా ఎక్స్‌టెండ్ చేయటం గాని, క్రొత్త పోలీస్‌స్టేషన్లు నెలకొల్పడంగాని లేదని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

※ ※ ※

**27 ఫిబ్రవరి, 2001**

# లఘు చర్చలు

## ప్రశ్న: రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ కలెక్షన్ ఏజంటుగా గ్లోబల్ ట్రస్ట్ బ్యాంకు మరియు యు.టి.ఐ బ్యాంకులను నియమించుట గురించి

I want one clarification. I have every right as a Member. I want one clarification from the Speaker. I am not asking clarification from Rajasekhara Reddy Garu.

**(కాంగ్రెస్‌సభ్యులనుండి అంతరాయం)**

మేడమ్‌స్పీకర్, మార్నింగ్ మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ డిజలౌ చేసినప్పటికీ వాళ్లు పట్టుపట్టడంతో వేరే ఫార్మ్‌లో డిస్కస్ చేయడానికి అంగీకరించారు. దానికి మేము కూడా సమ్మతించాము. Later on, because the Hon'ble Chief Minster was present in the House సమాధానం చెప్పడానికి మేమూ సిద్ధంగా ఉన్నామని మిమ్మల్ని రిక్వెస్ట్ చేయడం జరిగింది. After that you agreed. ఇంకా ఎంతో బిజినెస్ ఈరోజు చేపట్టవలసి ఉన్నప్పటికీ వాళ్లేదో ఇంపార్టెంట్ ఇష్యూ అన్నారని పట్టుపడితే డిస్కషన్‌కు అలౌ చేయడం జరిగింది. ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకోకుండా సబ్జెక్ట్‌కు సంబంధంలేని విషయాలను మాట్లాడుతున్నారు. ఈ రోజున ముఖ్యమంత్రిగారిపై ఏదో రకంగా వ్యక్తిగత ఆరోపణలు చేయడానికి ఈ శాసనసభను వేదికగా చేసుకున్నారు. నిత్య అసమ్మతివాదిగా ముద్రపడ్డ వ్యక్తి తన ఇమేజి, పార్టీ ఇమేజిని పెంచుకోవాలని ప్రతిరోజూ సభాసమయాన్ని వృధా చేస్తూ అనవసర ఆరోపణలు లేవనెత్తుతూ ఏదో విధంగా తన పబ్బాన్ని గడుపుకోవాలని చూస్తూ ఈ రాష్ట్రాన్నీ, ప్రజలను భ్రష్టు పట్టిస్తున్నారు. మీరు ప్రతిపక్షనాయకుడుగా ఆయనకు మాట్లాడడానికి అవకాశమిచ్చారు.

But what type of Debate is going on? అన్నీ వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారు. If you are allowing him to speak, మాకు కూడా మాట్లాడడానికి అవకాశమివ్వాలి మేడమ్. If you are allowing him to speak like that, you must also allow us to speak about his personal issues. ఆయన చేసే రౌడీయిజమ్, గుండాయిజమ్ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. ఆయనకు ఎటువంటి చరిత్ర ఉందో ఆ విషయాలన్నీ మమ్మల్ని కూడా చెప్పనివ్వండి. ఆయన మాట్లాడిన ప్రతి విషయానికీ మమ్మల్ని సమాధానం చెప్పనివ్వండి. Then only you can conclude

※ ※ ※

**31 మార్చి, 2001**

## గుంటూరు జిల్లాలో జూదం

**ప్రశ్న: గుంటూరు జిల్లాలోని పట్టణాలలో పందాలు వేయడం, జూదాలు ఆడటం వంటివి విశృంఖలంగా జరుగుతున్న మాట వాస్తవమేనా?**

**అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?**

మేడమ్ స్పీకర్‌గారు, గౌరవ శాసనసభ్యులు గ్యాంబ్లింగ్, దాని యొక్క తీవ్రత గురించి చెప్పారు. గ్యాంబిల్గ్ జరుగుతున్నట్లుగా ఇన్‌ఫర్మేషన్ రాగానే పోలీసులు అక్కడకు వెళ్లుతూ ఉంటారు. They are booking the cases. ఒకసారి చూసినట్లయితే, గ్యాంబ్లింగ్, బెట్టింగ్ ఆడుతున్నవారి మీద గత సంవత్సరం 35,748 కేసుల్ని పోలీసులు నమోదు చేయగా, అంతకు ముందు సంవత్సరం సుమారు 25 వేల కేసుల్ని బుక్ చేయడమయింది. రోజురోజుకు పెరుగుతున్న ఈ నేరాల్ని ఖచ్చితంగా నిలుపుదల చేయడానికి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నాం. అయితే ఈచట్టాన్ని అమలు చేయడంలో కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. కోర్టు జడ్జిమెంట్స్ కూడ ఉన్నాయి. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ కూడ ఉంది. మీరు చెప్పినట్లుగా కార్డ్సు మొదలైన విషయాలలో 'Running a game is a skill as per the judgment of the Supreme Court'. ఆ విధంగా కొన్ని సమస్యలు ఉన్నాయి.

ఈ విధంగా చట్టంలోని లొసుగుల్ని ఆధారంగా చేసుకొని కొంతమంది అక్కడక్కడ ఈవిధంగా మీరు చెప్పినట్లుగా గ్యాంబ్లింగ్, బెట్టింగ్ ఆడేవారిని పట్టుకొనే విషయంలో డిస్‌క్రీషనరీ పవర్స్‌ను పోలీసులు మిస్‌యూజ్ చేస్తూ ఉండవచ్చు. మిస్‌యూజ్ ఆఫ్ పవర్ గురించి వెంటనే మనం తెలియచేస్తే, లోకల్‌గా ఉండేటటువంటి సీనియర్ ఆఫీసర్స్ దానిని సరిచేయడం జరుగుతుంది. ఏదయినాసరే, గ్యాంబ్లింగ్ మాత్రం ఎక్కడ కూడ ఆడకుండా పోలీసులకు క్లియర్‌కట్‌గా ఆదేశాలున్నాయి. ఆవిధంగా చట్టపరంగా నేరస్థుల్ని ఎవరైనా సరే, వారి మీద కేసులుపెట్టి ఆ నేరాన్ని అదుపు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం.

అధ్యక్షా, ఈ బడ్జెట్ సెషన్‌లోనే అతి ప్రధానమైనటువంటి అంశంగా ఈ ముఠాకక్షల గురించి 3 సార్లు చర్చించడానికి తమరు అనుమతి ఇచ్చారు. దురదృష్టవశాత్తు నిన్న ఒక సంఘటన జరిగింది. ఆ సంఘటనలో 6 గురు వ్యక్తులు చనిపోయి ఆ సంఘటన ఏవిధంగా జరిగిందో ఆ వివరాలు అన్నీ సభకు తెలియచేశాను. చర్చ సందర్భంలో ఈ సంఘటనలో పాలుపంచుకొన్న వ్యక్తులు వారు రాజకీయ బ్యాక్‌గ్రౌండ్ అన్నీ వచ్చాయి. ముఠాకక్షలు రాష్ట్రంలో ఏవిధంగా అదుపు చేయాలనే దానిపైన గౌరవ సభ్యులు సూచనలు చేశారు. తమ ఆవేదనను వ్యక్తంచేశారు. ఏమిచేస్తే బాగుంటుంది? ప్రభుత్వం ఏవిధంగా నడుచుకోవాలన్న విషయంలో వారు కొన్ని సూచనలు చేసారు. వారికి ధన్యవాదాలు. ఒకసారి ఆలోచన చేసినట్లయితే ఈసమస్య ప్రభుత్వానికి వారసత్వంగా వచ్చింది. ఈ రాష్ట్రంలో ఎన్నో సంవత్సరాలుగా ప్రధానమైనటువంటి సమస్యలలో

అతి ప్రధానమైనది. ఈ సమస్య కారణంగా రాష్ట్రంలో ప్రధానంగా 3,4 జిల్లాలు అభివృద్ధికి నోచుకోవడం లేదు. ప్రజలు ఎంతో బాధపడుతున్నారు. ప్రజల మౌలిక హక్కులు కాలరాయబడ్డాయి. ఈ విషయాలన్నీ చాలా సందర్భాలలో మనం చర్చించుకొన్నాము. ఎన్నికల టైములో మా నాయకుడు, మేమందరం కూర్చొని మాట్లాడుకొన్నాము. రాయలసీమలో ఎట్టి పరిస్థితులలో మా టర్మ్‌లో ఖచ్చితంగా దీనిని పరిష్కారం చేయాలని ఈ యొక్క ప్రాంతాలలో అభివృద్ధి సాగడంలేదని మాపార్టీ మానిఫెస్టోలో ఈ అంశాన్ని ప్రస్తావన తీసుకొచ్చాము.

దీనిని అదుపుచేస్తే ఖచ్చితంగా ఈప్రాంతాలలో ఈ సమస్య లేకుండా చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తామని చెప్పాము. ఎన్నికలు అయిపోయి మళ్లీ ప్రజలు మాకు అధికారం ఇచ్చారు. ముఖ్యమంత్రిగారు హోంశాఖను నాకు అప్పగించారు. The moment I took charge as a Home Minister, immediately నేను వెంటనే రాయలసీమ జిల్లాలు అన్నీ తిరిగాను. ఆ జిల్లాలకు పోవడమే కాకుండా First time, I do not know, ఇంతకు ముందు చేశారా? చేయలేదా? నాకు తెలియదు. మా అధికారులు ఎవరూ చేయలేదని అన్నారు. ఇన్‌క్లూడింగ్ సి.ఐ. లెవెల్ వ్యక్తులను నేను పిలిపించాను. ఈ 4 జిల్లాలలో ఒక్కొక జిల్లాలో ఒక్కొక రోజు కూర్చొన్నాము. ఆవిధంగా వాళ్లతో కూర్చొని నేను ఎవర్నీ ఎలౌచేయలేదు. Except myself and all the police officers ప్రభుత్వం ఖచ్చితంగా ఈ యొక్క ముఠాతత్వాన్ని ఇక్కడ నుంచి తీసివేయాలని మేము దృఢనిశ్చయంతో ఉన్నామని చెప్పాను.

**ముఠా కక్షల సమస్య కారణంగా రాష్ట్రంలో ప్రధానంగా 3,4 జిల్లాలు అభివృద్ధికి నోచుకోవడం లేదు. ప్రజలు ఎంతో బాధపడుతున్నారు. ప్రజల మౌలిక హక్కులు కాలరాయబడ్డాయి.**

మీకు ఏమైనా సమస్యలు ఉంటే చెప్పండి అని చెప్పాము. From our side, we are very clear. మాప్రభుత్వం యొక్క ఇంటేన్షన్ ఏవిధంగా ఉన్నదో క్లియర్‌గా చెప్పాము. మిమ్ములను రాజకీయంగా వాడుకొంటున్నారు ఈ విషయలలో మీపాత్ర కూడా ఉన్నదని జనం అనుకొంటున్నారు, అనుమానిస్తున్నారు. ఎవరు అధికారంలో ఉంటే వాళ్ల మాటలు వింటారనే అపవాదు మీమీద ఉన్నది. ఆ విధంగా ముఠాతత్వం ఉంటే ముఠానాయకులు, అక్కడ ఉండేటటువంటి మహానుభావులు రాజకీయాలలో ప్రవేశించారు. మీకు డబ్బులు ఇస్తున్నారని చెప్పి జనం అనుకొంటున్నారు. ఇంతకు ముందు రాజశేఖరరెడ్డిగారు ప్రస్తావన తీసుకొచ్చారు. నాయకులకు కొంతమందికి కొమ్ముకాస్తుంటారని జనం అంటున్నారు. ఈ విషయాల మీద మీరు మనస్సు విప్పి మాకు చెప్పండి ఏమిచేస్తే బాగుంటుందో మాకు చెప్పండి. ప్రభుత్వం యొక్క ఇంటేన్షెన్ మాత్రం ఖచ్చితంగా ఈ రాష్ట్రంలో ఈ సమస్యలకు పరిష్కారమార్గం కనుక్కొవాలని చెప్పాము. ఆవిధంగా 4 జిల్లాలు తిరిగాము, అధికారులతో మాట్లాడాము కొన్ని విషయాలు చెప్పారు. కొన్ని విషయాలు నేను ఇక్కడ ప్రస్తావన చేయజాలను. కనుక వాళ్లు చాలా విషయాలు తీసుకురావడం జరిగింది. డిపార్టుమెంటులో ఇంపార్షియల్‌గా ఉన్నటు వంటి వ్యక్తులను, వాళ్ల అందరికి ముఖ్యమంత్రిగారు అక్కడ పోస్టింగ్‌లు ఇచ్చారు.

ఆ తరువాత మేము అన్నీ వర్కౌట్ చేస్తున్నాము. ఇతర ప్రాంతాలనుండి ఎస్పి స్థాయి అధికారులను ఆ ప్రాంతంలో పెద్ద ఎక్విటెన్సీ లేనివాళ్లను కొంతమందిని మార్చాము. కొన్నిమాత్రం ఉన్నాయి, దానిని ఏమి చేయాలని ఆలోచన చేస్తున్నాను. అది కూడా క్రింది స్థాయి అధికారులను ఏమిచేస్తే బాగుంటుంది ఒకేదగ్గర కూరుకుపోయినటువంటి వ్యక్తులను ఇంకా ఎలాంటి మార్పులు తీసుకొని రావాలి, కొన్ని జోనలైజేషన్ ప్రాబ్లమ్స్ ఉన్నాయి అవి అన్నీ దృష్టిలో పెట్టుకొని ఏవిధంగా చేయాలని ఆలోచన చేస్తున్నాము. నేను ఈ సభద్వారా ఒకటి చెప్పదల్చుకొన్నాను. రాజకీయలబ్ధి మాకు అవసరంలేదు. ఎందుకంటే పీస్ అండ్ హార్మనీ కమిటీస్ వేసిన తరువాత, కంప్లీట్ సర్వే చేయిస్తే 99 శాతం ప్రజలు మేము ముఠాలతో చస్తున్నాము. వీటితో మాకు విముక్తి కలుగచేయండి అని చెప్పారు. రాయలసీమలో ఖనిజసంపద, సహజసంపద అంతటా ఉన్నాయి. కాని పరిశ్రమలు రావు. అక్కడ పునాదివేయగానే వాళ్లకి బెదిరింపులు మొదలుపెడతారు.

మంచి కాంట్రాక్టరు వచ్చారంటే నా ఏరియాలో పరిశ్రమ పెట్టావు కనుక నాకు ఇంత పర్సంటేజి ఇవ్వమని వెంటనే ఫోన్‌కాల్ వస్తుంది. అభివృద్ధి కార్యక్రమాలు జరగడానికి అవకాశంలేని పరిస్థితి, వాతావరణం వీళ్ల మూలంగా కల్గుతుందని మీకు తెలియచేస్తున్నాను. కనుకనే దాని తరువాత వెంటనే కాంట్రాక్టర్స్ మీటింగ్ ఒకటి ఏర్పాటు చేశాము డిజిపి ఆఫీస్‌లో. అందరి కాంట్రాక్టర్స్‌ను రమ్మన్నాము. అక్కడవాళ్ల సమస్యలు చెప్పమన్నాము. We will protect you. మీరు ఖచ్చితంగా నిర్మొహమాటంగా, నిర్భయంగా మీ పనులు చేసుకోండి. ప్రజాసొమ్ము దుర్వినియోగం చేసి మీరు ప్రజల సొమ్మును కొల్లగొట్టి ముఠానాయకులకు ఇస్తామంటే మాత్రం ఈ ప్రభుత్వం ఒప్పుకోదు. మీరు నిర్భయంగా కాంపిటీటివ్‌గా తయారు అయి రాష్ట్రం, దేశం, ప్రపంచం అంతా ఏపద్ధతిలో పోతుందో ఆపద్ధతిలో కాంపిటీటివ్ స్పిరిట్‌తో పనిచేసుకొంటు ఉండమని, నిర్మొహమాటంగా, నిర్భయంగా చేసుకొమ్మని వారికి ఆదేశాలు ఇచ్చాము. ఎవరైన కాంట్రాక్టర్స్ ప్రొటక్షన్ కోరితే ప్రొటక్షన్ ఇవ్వమని ఎస్.పి.కి చెప్పాము. కాస్టు అయిన ఫర్వాలేదు ఖచ్చితంగా మీరుండండి అని చెప్పాము. Let us bear ourselves because they are eating away crores of rupees. అధ్యక్షా, let us attend to this problem ఈ ప్రాబ్లంను ఏవిధంగా సాల్వ్ చేయాలన్నది ఆలోచన చేయాలి. నడవడిని ఇప్పుడైనా సరే మార్చుకోవాలి. from the government we are very firm, we will be very firm in this అని చెప్పి మీద్వారా తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

అధ్యక్షా, మేడమ్ స్పీకర్, గౌరవ సభ్యులు రాజశేఖర్‌రెడ్డిగారు, మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ కొన్ని సూచనలు చేశారు. గన్‌మెన్ గురించి చెప్పారు. గతంలో కూడా మేము ఈ గన్‌మెన్ల విషయంపై రెవ్యూ చేశాం. సెక్యూరిటీ ప్రొవైడ్ చేసే విషయానికి సంబంధించి ప్రత్యేకంగా ఒక రెవ్యూ కమిటీ ఉంది, ఎవరెవరికి సెక్యూరిటీ అవసరంఉందో ఆ కమిటీ చూస్తుంది. ఆ కమిటీకి క్లియర్‌కట్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాం. ఈవెన్ మేము ఎంతవరకు చెప్పామంటే, ఎవరికైనా కంపల్సరీగా సెక్యూరిటీ ప్రొవైడ్ చేస్తుంటే, రీజన్స్ రికార్డు చేసి మాకు పంపమని చెప్పాం, you must justify why you are providing gunman for a particular person అని చెప్పాం.

ఒక వ్యక్తికి ఒక గన్‌మెన్‌ను ప్రొవైడ్ చేయాలంటే రూ. 1.20 లక్షల ఖర్చు అవుతుంది, సాలరీ, టి.ఏ. మొదలైన వాటిని వర్కవుట్ చేస్తే ఒక్క గన్‌మెన్‌కు రూ. 1.20 లక్షల ఖర్చు అవుతుంది. ఎంతమందికని గన్‌మెన్లను ప్రొవైడ్ చేయాలి? కాబట్టి దాన్ని రెవ్యూ చేయాలనుకున్నాం. ఈవిధంగా గన్‌మెన్లను ప్రొవైడ్ చేసే విషయానికి సంబంధించి చేస్తున్న ఖర్చుతో స్కూల్ బిల్డింగులు కట్టుకోవచ్చు, రోడ్లు వేసుకోవచ్చు, మంచి నీళ్లను ఇవ్వవచ్చు, రాష్ట్రంలో ఎన్నో సమస్యలున్నాయి, వాటి పరిష్కారం కోసం వినియోగించుకోవచ్చు. ఎంతమందికి ఈ విధంగాసెక్యూరిటీ ప్రొవైడ్ చేయాలో అవసరాన్ని బట్టి రెవ్యూ చేయమని కమిటీకి స్పష్టంగా చెప్పాం. ఆ పార్టీ, ఈ పార్టీ అనకుండా చేయమన్నాం. ఆ తర్వాత కూడా సెక్యూరిటీ అవసరం వున్నా కొంతమందికి ఇవ్వడం లేదు, కొంత మందికి ఇస్తున్నారని అని అంటున్నారు.

I am promissing you, మళ్లీ ఒకసారి పూర్తిగా రెవ్యూ చేస్తాం, గన్‌మెన్స్‌ను ఎవరికి ఇవ్వాలి, ఎవరికి ఇవ్వకూడదనే విషయాన్ని రెవ్యూ చేస్తాం. గన్‌మెన్లను ప్రొవైడ్ చేసే దాన్ని తగ్గించాలన్నదే ప్రభుత్వ ప్రయత్నం. మనదగ్గర మ్యాన్ పవర్ తక్కువగా ఉంది. ప్రభుత్వం వద్దఉన్న పోలీసుల సంఖ్య సరిపోవడంలేదు, ప్రతి ఒక్కరు మా దగ్గర పోలీసుస్టేషన్ లేదని చెబుతున్నారు. కాబట్టి సెక్యూరిటీ విషయానికి సంబంధించి మ్యాన్ పవర్‌ను తగ్గించడానికి చేసిన ఎక్సర్‌సైజ్ ఇది. ఆవిధంగా ఎక్సర్‌సైజ్ చేశాం, చాలా వరకు తగ్గించాం. ఇంకా ఎవరైనా సెక్యూరిటీని మిస్‌యూజ్ చేస్తున్నట్లుంటే, అనవసరంగా ఉంటే రెవ్యూ చేసి అక్కడ తప్పకుండా తగ్గిస్తాం. జరిగినటు వంటి ఇన్సిడెంట్‌కు సంబంధించి స్పెషల్‌గా ఇన్వెస్టిగేషన్ చేయడానికి ఒక ఆఫీసర్‌ను వేయమన్నారు. దీనికోసం, అదే విధంగా ఇంతకు ముందు జరిగిన కేసులకు సంబంధించి కూడా తప్పనిసరిగా ఒక ఆఫీసర్‌ను వేస్తాం. ఒక మంచి ఆఫీసర్‌తో, అనుభవం ఉన్న వ్యక్తులతో ఇంపార్షియల్‌గా, టోటల్‌గా ఇన్వెస్టిగేషన్ చేయిస్తామని తెలియజేస్తున్నాను. రీ ఆర్గనైజేషన్ గురించి చెప్పారు. దాని గురించి ఎక్సర్‌సైజ్ చేశాం. పోలీసు డిపార్టుమెంటులో ప్రతి ఉద్యోగికి సంబంధించి జాయిన్ అయినప్పటి నుంచి మొత్తం సర్వీస్ రికార్డ్స్‌ను తెప్పించి పూర్తిగా వాటిని కంప్యూటరైజ్ చేస్తున్నాం, ఆ ఎక్సర్‌సైజ్ కూడా టోటల్‌గా అయిపోయింది.

ఒకవ్యక్తి ఉద్యోగంలో చేరినప్పటి నుంచి ఎక్కడెక్కడ పని చేశాడు, అతనిపై ఏవిధమైన ఎలిగేషన్స్ ఉన్నాయి, ఏ కేసుల్లో వున్నాడు, ఏ రివార్డ్స్ వచ్చాయి, ఇలాంటి కేసులను డీల్ చేయడంలో అనుభవం ఉందా, మొదలైన సమాచారాన్ని కంప్యూటరైజ్ చేస్తున్నాం. ఇంతకుముందే కొంత సమాచారంఉంది, అయితే అది అప్‌డేట్‌గా లేదని ఇప్పుడు అప్‌డేట్ చేస్తున్నాం. డిఎస్‌పిలకు సంబంధించి అయిపోయింది, క్రింది స్థాయి అధికారులకు సంబంధించి ప్రస్తుతం చేస్తున్నాం. పోస్టింగ్ ఇచ్చేటపుడు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం. ఆవిధంగా చేస్తాం. అదే విధంగా ఎఎస్‌పిలకు సంబంధించి కూడా చేశారు. ఈ రోజు డైరెక్ట్ ఐపిఎస్‌లు చాలా తగ్గిపోయారు, వాళ్ల ఇండక్షన్ తగ్గిపోయింది. తీవ్రవాదం, ముఠా కక్షలు వంటి ప్రధాన సమస్యలున్నటువంటి ఏరియాలో డైరెక్ట్ రిక్రూటీస్ తక్కువగా ఉన్నారు, లిస్ట్ కూడా మీరు తెప్పించుకుని చూడండి.

అయినప్పటికీ మాగ్జిమమ్ డెరెక్ట్ రిక్రూటీస్‌నే ఆప్రాంతాల్లో వేస్తున్నాం. డైరెక్ట్ రిక్రూటీస్ అవైలబిలిటీని బట్టి ఆప్రాంతాల్లో వేయాలని ప్రభుత్వానికి ఉందని తెలియజేస్తున్నాను. సూర్యప్రతాప్‌రెడ్డి మరియు వారి తమ్మునికి గన్‌మెన్స్ ప్రొవైడ్ చేసే విషయం గురించి చెప్పారు. వారికి అల్‌రెడీ గన్‌మెన్లు ఉన్నారు, అయితే సరిపోవడంలేదని అంటున్నారు. ఆ విషయాన్ని రెవ్యూ చేయమని చెబుతాను. ఎవరెవరికి ఏమేరకు సెక్యూరిటీ అవసరమనే విషయాన్ని చూసుకోవడానికి రెవ్యూ కమిటి ఉంది. అవసరాన్ని బట్టి వాళ్లు డెసిషన్ తీసుకుంటారు. మైసూరారెడ్డిగారు హౌస్ కమిటీ గురించి అడిగారు. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో హౌస్ కమిటీయా, జుడీషియల్ ఎంక్వైరీయా, ఏవిధంగా ఈసమస్యను పరిష్కరించాలో పరిశీలనచేస్తాం.

**ఇంతకు ముందు ఇంచుమించు కుటుంబాల మధ్యన ఉన్న తగాదాలు పరిధి దాటి పోయాయి, కుటుంబాలు పోయాయి, రాజకీయాలు వచ్చాయి, డబ్బులకు కాంట్రాక్టులు పట్టుకుంటున్నారు.**

ఈ ఫ్యాక్షనిజం గురించి Peace and Harmony Committee లో రెవ్యూ చేశాం. టోటల్ ఫీడ్ బ్యాక్ తెప్పించాం, ఫార్మ్స్ పంపించి ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తెప్పించాం, దానిమీద ఒక ఎక్సర్‌సైజ్ చేశాం. ఒకపద్ధతిలో వెళుతున్నాం. మీరు అన్నది కావాలంటే దానిగురించి సి.ఎం.గారు మాట్లాడతారు. ఎటువంటి పరిస్థితుల్లో దీనికి పరిష్కారం జరగాలి, ఏమి చేస్తే బాగుంటుందనే ఆలోచన మాకుంది, ఇది చాలా జఠిలమైన సమస్య. ఇంతకు ముందు ఇంచుమించు కుటుంబాల మధ్యన ఉన్న తగాదాలు, ఇప్పుడు అవి వాటి పరిధి దాటి పోయాయి, కుటుంబాలు పోయాయి, రాజకీయాలు వచ్చాయి, డబ్బులకు కాంట్రాక్టులు పట్టుకుంటున్నారు. జరుగుతున్న ఇల్లీగల్ యాక్టివిటీస్‌లో వీళ్లదే ప్రధాన భూమికగా ఉంది. వీళ్లు గ్యాంబ్లింగ్ నడపడం, వీళ్లే సారాబట్టీలు నడపడం తదితర చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు కొనసాగిస్తూ, ఏవిధంగానైనా డబ్బును సంపాదించాలనే ప్రయత్నం చేస్తున్నారే తప్ప మరొకటికాదు. ఈపరిధి చాలా వరకు విస్తరించింది, చాలా డీప్‌గా వెళ్లిపోయింది. దీన్ని నివారించడానికి సూచనలు ఇవ్వడానికి ఎవరు ముందుకు వచ్చినా మాకెటు వంటి అభ్యంతరంలేదు. ఆవిధంగా చేయాలని మిమ్ములను కోరుకుంటూసెలవు తీసుకుంటున్నాను.

ఆ కేసుకు సంబంధించి సెపరేట్‌గా ఒక టీమును ఫార్మ్ చేస్తున్నారు. ఆల్‌రెడీ కొంత మందిని అరెస్ట్ చేశారు. We are investigating this from all angles. రాజశేఖర్‌రెడ్డిగారు చెప్పిన యాంగిల్‌లో కూడా చేయమనిచెప్పాం. ఇంపార్షియల్‌గా ఇన్వెస్టిగేషన్ చేయిస్తాం.

అధ్యక్షా, పెద్దలు పురుషోత్తమరెడ్డిగారు అన్ని విషయాలు చెప్పారు. ఈ సమస్య అంతా భ్రష్టుపట్టిపోయి దీనిని ఏవిధంగా పరిష్కరించాలనేది ఆలోచిస్తూ తలపట్టుకు కూర్చున్నాము. మీకు, నాకు సగం వెంట్రుకలు లేవు. నాకు ఈ ఉన్న వెంట్రుకలు కూడా ఈసమస్య మూలాన ఊడేట్లు ఉన్నాయి. దీనిని పరిష్కరించటానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాము, కొన్ని అధికారాలు ఇచ్చాము.

తప్పు చేసిన ఒక డి.ఎస్.పి.ని సస్పెండ్ చేశాము. We suspended a D.S.P. We are very clear, we are very firm on this issue. ఈ సమస్య భ్రష్టు పట్టటం వలననే ఈవిధంగా తయారైనది. జరిగిన ఇన్సిడెంట్‌లో 18 మందిని పట్టుకోవటం జరిగింది. వారిపైన కేసెస్ కూడా రిజిష్టర్ చేస్తున్నాము. మిగతా ఇన్‌వెస్టిగేషన్ ఇంకా జరగలేదు. మీరు చెబుతున్న యాంగిల్‌లో కూడా వారు పరిశీలిస్తారు. ఎవరు దీనికి బాధ్యులు, ఏమిటనేది స్పష్టంగా ఇన్‌వెస్టిగేషన్‌లో పెట్టాము. ఐ.జి., రాయలసీమను అక్కడే ఉండమన్నాము. దోషులెవరైనా ఖచ్చితంగా కేసులుపెట్టి శిక్షించటం జరుగుతుంది.

ఈ కేసు గురించి చాలా క్లియర్‌గా చెప్పాము. ఇంపార్షియల్‌గా చేయండని చెబుతాము. డిఫరెంట్ యాంగిల్స్‌లో ఆల్‌రెడీ స్టార్ట్ చేశాము. రకరకాల యాంగిల్స్‌లో జాగ్రత్తగా చేయండని చెప్పాము. I am not an investigating agency here. అదే రకంగా సెక్యూరిటీకి సంబంధించి చెప్పాను. స్టేట్ లెవెల్ రెవ్యూ కమిటీలో సీనియర్ ఆఫీసర్స్ కూర్చుంటారు. ఈరోజే పాస్ ఆన్ చేస్తాను. తరువాత వారు నెససరీ యాక్షన్ తీసుకుంటారు.

రాజశేఖరరెడ్డిగారూ, ఆనరబుల్ మెంబర్‌కు ఆల్‌రెడీ సెక్యూరిటీ ఉంది. అది సరిపోదని చెబుతున్నారు. I am not the person to decide the things here. There is a Committee which looks after it. I.G., Security, I.G. Law and Order and I.G. Intelligence are there in that Committee. వారి దగ్గర ఇన్‌ఫర్మేషన్ ఉంటుంది. దాన్ని బేస్ చేసుకొని ఇస్తాము. స్ట్రెయిట్ ఎవే నేను ఇస్తానని చెప్పలేను.

అధ్యక్షా, సురేష్‌రెడ్డిగారు వాచీల గురించి చెప్పారు. మీరు కనుక పైన జరిగే సభకు వెళ్లితే అసలు వాళ్ల వాచీలను మీరు గుర్తు పట్టలేరు. ఎందుకంటే సంవత్సరానికి ఒకసారి వాచ్ మారుస్తూ ఉంటారు. వాళ్లకు సంవత్సరానికి ఒకరు లీడరు. కాబట్టి వాళ్లఫ్యాన్స్ ఏవో తెలుసుకోవడం కష్టం. ఫ్యాన్ ఏదో, క్లాక్ ఏదో తెలుసుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది మనచరిత్ర అంతగొప్పది. అక్కడ ఒక్క ఫ్యాన్ సరిపోదు. చాల ఫ్యాన్స్ కావాలి.

నా అప్పీలు ఏమిటంటె, కొంత డిఫరెన్సు ఆఫ్ ఒపీనియన్ వచ్చింది. రేపు ఎప్పుడు అయినా 5 నిముషాలు కూర్చుని సమస్యను రిసాల్వు చేసుకోవచ్చు. మీ చాంబరులో కూర్చుని రెండు నిముషాలలో రిసాల్వు చేయండి? This House is no way concerned with it.

※ ※ ※

**14 సెప్టెంబర్, 2001**

## పోలీసు స్టేషన్లకు పక్కా భవనాలు

**ప్రశ్న: రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్స్‌కు పక్కా భవనాలను సమకూర్చేందుకు ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదన ఉన్నదా?**

**రాష్ట్రంలో పోలీసు బలగాలు తక్కువగా ఉన్న విషయం వాస్తవమేనా?**

**అయితే, శాంతి భద్రతలను పరిరక్షించే నిమిత్తం తగినంత మంది పోలీసు బలగాలను, మౌలిక సదుపాయాలను మరియు పక్కా భవనాలను సమకూర్చడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?**

రాష్ట్రంలో మొత్తం1573 పోలీసుస్టేషన్లు ఉన్నాయి. 780 స్టేషన్లకు ఆల్‌రెడీ భవనాలు నిర్మించడం జరిగింది. 48 భవనాలు నిర్మాణంలో ఉన్నాయి. 105 భవనాలను తొందరలోనే తీసుకోవాలని అనుకుంటున్నాము. అదే విధంగా 188 పోలీసుస్టేషన్లు ప్రైవేట్ భవనాలలో ఉన్నాయి. అవి కూడా తీసుకోవాలనే ఆలోచన ఉంది. మిగతా 452 స్టేషన్ల పాత భవనాలలో ఉన్నాయి. ఫేజ్‌డ్ మేనర్‌లో నిర్మాణాలు మొదలు పెట్టడం జరుగుతుంది. సిబ్బంది క్వార్టర్స్ విషయం తీసుకుంటే, 3427 క్వార్టర్స్ ఇంతవరకూ నిర్మించడం జరిగింది. 3,053 క్వార్టర్స్ నిర్మాణం ఇప్పుడు జరుగుతోంది. ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. ప్రతి సంవత్సరం 1000 క్వార్టర్స్ నిర్మించాలనే ప్రతిపాదనతో ముందుకు పోతున్నాము. రూ. 165 కోట్లను గత 3 సంవత్సరాల నుంచీ క్వార్టర్స్, బిల్డింగ్స్ నిర్మాణం కోసం తీసుకున్నాము. ఒకే సంవత్సరంలో రూ. 60 కోట్లను మౌలిక సదుపాయాలకోసం కేటాయించడం జరుగుతోంది.

కోడెల శివప్రసాదరావుగారు అడిగారు. సెక్యూరిటీ ఆఫ్ ది పోలీస్‌స్టేషన్స్ గురించి చెప్పారు. ఫెన్సింగ్ చేయడంవంటివి కొని సేఫ్టీమెజర్స్ తీసుకోవడం జరుగుతుంది. క్వార్టర్స్ సైజ్ గురించి చెప్పారు. నేనూ చూశాను. ఆ సైజ్ కొంత పెంచాలి. క్రొత్తవాటికి సైజుపెంచడం జరుగుతుంది. రామనారాయణరెడ్డిగారు అడిగారు. వెంకటాచలంలో స్పెసిఫిక్ ఇష్యూ గురించి చెప్పారు. కూలిపోయిన పోలీస్‌స్టేషన్ల నిర్మాణం కోసం నేను వెరిఫై చేయిస్తాను. వెంటనే చర్యలు తీసుకుంటాను. రాజయ్యగారు అడిగారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఎక్కువ నిధులు కావాలని అడిగారు. అటువంటి చోట ఎక్కువ నిధులు ఇచ్చి, నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది. ముందు శాంక్షన్ చేసినా, ఎక్స్‌ట్రా ఏరియాస్ తీసుకున్నప్పుడు ఇటువంటి సమస్యలు వచ్చి, ఉండచ్చు. నేను వెరిఫై చేయించి, సరిచేస్తాను. అప్పల సూర్యనారాయణగారు అడిగారు. హడ్కో నుంచి లోన్ తీసుకుని అభివృద్ధి చెయ్యాలని అనుకున్నారని చెప్పారు. ఆ రకంగానే చేస్తున్నాము. మోడర్నైజేషన్ క్రింద గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, స్టేట్ గవర్నమెంట్ గ్రాంట్స్ అన్నిటిని కలిపి ఈ కార్యక్రమం చేపడుతున్నాము. నాగేందర్‌గారు గోషామహల్, లక్షీకాపూల్‌లో క్వార్టర్స్‌లో సదుపాయాల గురించి

అడిగారు. చాలావరకూ డబ్బు ఇచ్చాము. గతంలో చాలా క్వార్టర్స్‌లో మెయిన్‌టెనెన్స్ ఉండేది కాదు. ఈ మధ్యకాలంలో చేస్తున్నాము. స్పెసిఫిక్‌గా అడిగారు. టేకప్ చెయ్యాలని చెబుతాను. బాబూరావుగారు అడిగారు. స్టేషన్ ప్రక్కనే క్వార్టర్స్ ఉండాలని అన్నారు. సైట్ లేకపోతేనే ఇబ్బంది వస్తుంది. తెలుసుకుంటాను. మహబూబ్‌నగర్‌లో అదనంగా కావాలా? ఎట్లా?

ఆ ఆలోచన ఇప్పుడు లేదు. డిమాండ్‌ను బట్టి ఆలోచిస్తాము. వేమాగారు అడిగారు. పక్కా భవనాలకు సంబంధించి నేను స్టాటస్టిక్స్ ఇవ్వడం జరిగింది.

**18 సెప్టెంబర్, 2001**

## రక్షక సెల్స్‌ను ప్రవేశపెట్టుట

**ప్రశ్న: రక్షక సెల్స్ హైదరాబాద్‌లో మంచి ఫలితాలను ఇస్తున్నందున, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి పట్టణాలలో మొదటి దశలో ప్రవేశపెడుతున్న విషయం వాస్తవమేనా?**
**అయితే, వాటిని ఇతర ప్రాంతాలలో ప్రవేశపెట్టడానికి ఎంతకాలం పడుతుంది?**

అధ్యక్షా, ఈ సిస్టం హైదరాబాదులో మొట్టమొదటిసారిగా పెట్టాము. 32 వెహికిల్స్, 64మంది ఎస్‌ఐలు, 64 మంది హెడ్‌కానిస్టేబుల్స్, 124 మంది పీసీలతో స్పెషల్‌గా ట్రెయినింగ్ ఇచ్చి ఫస్ట్ ఎయిడ్, రెస్క్యూ ఆపరేషన్సు వంటి వాటిల్లో కూడా ప్రత్యేకమైన ట్రెనింగు ఇచ్చి ఒక సిస్టం ఇంట్రడ్యూస్ చేశాము. దీని మెయిన్ పర్పస్ పోలీస్ విజిబిలిటీ ఉండాలని ప్రవేశపెట్టడం జరిగింది. గౌరవ సభ్యురాలు అడిగినట్లు, ఇతర సిటీస్‌లో కూడా ఈ సిస్టంను ఇంట్రడ్యూస్ చేయాలని ప్రభుత్వానికి ఉంది. హైదరాబాదుతోబాటు విజయవాడ, విశాఖపట్నంలలో వెహికిల్స్ ఇచ్చాము. స్పెషల్ ట్రెనింగ్ ఇచ్చి, విజిబిలిటీ ఉండాలనే పర్పస్‌తో పెట్టాము. ఎమర్జెన్సీలో సిటీలో సీజ్‌చేసుకుని, నేరస్తులను పట్టుకోడానికి స్పెషల్ ట్రెనింగ్ ఇచ్చి, ఇమీడియెట్‌గా స్పాట్‌కు 5–10 నిమిషాలలో చేరడానికి పెట్టాము. ఇతర సిటీస్‌లో కూడా ఈ సిస్టం పెట్టాలనే ఉద్దేశం ఉంది.

మేడమ్ స్పీకర్, అసదుద్దీన్ ఓవైసీగారు, వారు మేయర్‌గా వస్తే వాటర్ తెస్తామని చెబుతున్నారు. He is totally incorrect. వారు వచ్చే ప్రసక్తేలేదు, తెచ్చే ప్రసక్తే లేదు. మేము, బి.జె.పి. వారు ఎట్లా అయినా సరే సాధిస్తాము. వారు ఖచ్చితంగా మాకు సపోర్ట్ చేస్తారు కాబట్టి కాంగ్రెస్ వచ్చే ప్రసక్తేలేదు. This Government is the only Government which can bring Krishna water to Hyderabad. మీరే చూస్తారు, ఎట్టి పరిస్థితులలోనూ మా మేయర్ వస్తారు. we will definitely bring Krishna Water to Hyderabad.

**19 సెప్టెంబర్, 2001**

## కోర్టు సమన్లను ప్రైవేటు పార్టీల ద్వారా అందచేయుట

**ప్రశ్న: పోలీసు కానిస్టేబుళ్లపై పెరిగిన పనిభారాన్ని తగ్గించి శాంతి భద్రతల నిర్వహణలో వారిసేవలను మరింత సమర్థవంతంగా వినియోగించుకోవడానికి వీలుగా ఇకముందు కోర్టు సమన్లపై, వారెంట్లను అందచేసే పనిని ప్రైవేటు పార్టీలకు అప్పగించేందుకు ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదన ఉన్నదా?**

**సమన్లను అందచేసేటప్పుడు పోలీసు సిబ్బంది అవినీతి చర్యలకు పాల్పడుతున్న విషయం వాస్తవమేనా?**

**అయితే, ప్రస్తుతం ఈ ప్రతిపాదన ఏ దశలో ఉన్నది?**

అధ్యక్షా, డిపార్ట్‌మెంట్‌లో ఈ ఇంపార్టెంట్ ఎక్సర్‌సైజ్‌ను చేయటం జరిగింది. ఇప్పుడు ఉన్న టోటల్‌మేన్ పవర్‌ను ఏవిధంగా ఉపయోగించటం జరుగుతుందనే విషయంలో డీటెయిల్డ్ ఎక్సర్‌సైజ్ చేయగా ఆసందర్భంలో ఇది బయటకు రావటం జరిగింది. సమన్లు జారీచేయటానికి సుమారు 2,500 నుండి 3,000 మంది పోలీసులను రాష్ట్రం మొత్తంలో గల 1, 573 పోలీసుస్టేషన్లలో ఉపయోగించటం జరుగుతోంది. రిజిష్టర్ పోస్ట్ వంటి పోస్టల్ డిపార్ట్‌మెంట్ సేవల ద్వారా, ప్రైవేటు వ్యక్తుల సర్వీస్ తీసుకోవటం ద్వారా, లేదా రాబోయే కాలంలో కంప్యూటర్స్ విరివిగా వాడకంలోకి వస్తున్నాయి కాబట్టి ఇమెయిల్ ఉన్నవారికి ఆ ఇమెయిల్ ద్వారా ఆయా పనులను నిర్వర్తించేట్లు చేసి కానిస్టేబుళ్లను తగ్గించి వారిని శాంతిభద్రతల పరిరక్షణలో పాలుపంచుకునే విధంగా చేసే విషయాన్ని పరిశీలిస్తున్నాము. ఇందుకు హైకోర్ట్ పర్మిషన్ కావాలి. వారి అనుమతి తీసుకుని రూల్స్ ఛేంజ్ చేసి ఈ ప్రకారం చేసినట్లయితే ఎగ్జిస్టింగ్‌సిస్టమ్‌కు అదనంగా ఇది ఉంటుంది కాబట్టి మిగిలిన మేన్‌పవర్‌ను ఇతర కార్యక్రమాలకు వాడుకోవటానికి వీలుంటుంది. ఈ ఎక్సర్‌సైజ్ చేస్తున్నాము. ఇది పరిశీలనలో ఉన్నది.

※ ※ ※

**21 సెప్టెంబర్, 2001**

## రాష్ట్రంలో ఎన్.సి.సి.ని పటిష్టమొనర్చుట

**ప్రశ్న: రాష్ట్రంలో ఎన్.సి.సి కేడెట్ల సంఖ్య సరిపడినంతగా లేదన్న విషయం నిజమేనా?అయితే, యువజనులకు ప్రోత్సాహాన్ని ఇచ్చే ఎన్.సి.సిని పటిష్టపర్చుడానికి తీసుకున్న చర్యలేమిటి?**

విద్యార్థులలో ఈ ఎన్.సి.సి చాలా కీలకంగా బాగా ఉపయోగపడుతుంది. రాష్ట్రంలో ఒక లక్ష వరకూ ఈ ఎన్.సి.సి విద్యార్థులు ఉన్నారు. గతంలో 70,000 ఉండేవారు. గత సంవత్సరం నుండి ఒక లక్ష వరకూ వీరిని పెంచగలిగాము. కేంద్రప్రభుత్వ అనుమతి కూడా తీసుకోవడం జరిగింది. దీనికి సంబంధించి చాలా కాలేజీలలో డిమాండ్ ఉంది. ఇంకా 40,000 కావాలని, మొత్తం దేశంలోనే ఎక్కువ సంఖ్యను తీసుకురాగలుగుతున్నాము. ఇంకో 40,000 కావాలని కేంద్రప్రభుత్వానికి చెప్పడం జరిగింది. అక్కడి నుండి అనుమతి రాగానే మిగతా కాలేజీలలో పెద్దసంఖ్యలో పెంచడానికి అవకాశం ఉంటుంది.

> **ఆర్మీ రిక్రూట్‌మెంట్‌లో చూస్తే, మనరాష్ట్రం నుంచి సరైన కోటా భర్తీ కావడంలేదు. మనరాష్ట్ర వాసులు లేరని వారి స్థానే పంజాబు, కేరళ రాష్ట్రాల వారిని తీసుకొంటున్నారు.**

అధ్యక్షా, చాలా మంది సభ్యులు మాట్లాడారు. సభ్యురాలు శ్రీమతి రాజ్యలక్ష్మిగారు మాట్లాడుతూ వారి నియోజకవర్గంలో ఎన్.సి.సి. సర్టిఫికెట్స్ గురించి చెప్పారు. అది ఇవాల్వ్ చేసి ఇస్తారు. ఇంకేమైనా ఇబ్బందులు ఉంటే ఆ విషయాలు కనుక్కొంటాను. అప్పల సూర్యనారాయణగారు మాట్లాడుతూ ఎన్.సి.సి.ని గతంలో మాదిరిగా కంపల్‌సరీ చేస్తే బాగుంటుందని అన్నారు. గతంలో కంపల్సరి ఉండేది. యూ.జి.సి. వారు కాస్త రిలాక్స్ చేశారు. అయినప్పటికీ, దీనికి మంచి డిమాండ్ ఉంది. అడిగిన వారందరికీ మనం ఇవ్వలేకపోతున్నాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, మనము కాస్ట్‌ని షేర్ చేసుకోవాల్సి ఉంది. నేను పర్సనల్‌గా, శ్రీ రావ్ గార్ని రిక్వెస్ట్ చేయగా, గతంలో 70 వేల క్యాడెట్స్ ఉంటే, దానికి అదనంగా మరో 30 వేల క్యేడెట్స్ ఇచ్చారు. ఇప్పుడు లక్ష ఉంది. రాష్ట్రములో ఇంకా యాక్టివిటీ ఎక్కువగా తీసుకోవాలని అనుకొంటున్నాము.

అందువల్ల మరో 40 వేల క్యేడెట్స్‌కి అవకాశం ఇవ్వమని అడగాలని అనుకొంటున్నాము. ఇది అవసరము. కావాలి. పోలీసు రిక్రూట్‌మెంట్‌లో, ఆర్మీ రిక్రూట్‌మెంట్‌లో ఎన్.సి.సి చేసిన పిల్లలకు అవకాశాలు ఉంటాయని తెలియజేస్తున్నాను. ఆర్మీలో చూస్తే, మనరాష్ట్రం నుంచి సరైన కోటా భర్తీ కావడంలేదు. మనరాష్ట్ర వాసులు లేరని వారి స్థానే పంజాబు, కేరళ రాష్ట్రాల వారిని తీసుకొంటున్నారు. ఆర్మీలో మూడువేల నుంచి 5 వేల వరకు రిక్రూట్‌మెంట్ జరిగే అవకాశం ఉంది. సి. ఆర్.పి.ఎఫ్. లో ఆంధ్రప్రదేశ్ కోటా ఫిలప్ కావడంలేదు. ఎన్.సి. సి. యాక్టివిటిస్

మిగతావి స్పెషల్‌గా ట్రెయినింగ్ చేస్తే మన రాష్ట్రంలోని పిల్లలకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయని, దీని విషయంలో ప్రయత్నాలు చేస్తున్నాము. శ్రీ బాబూరావుగారు మాట్లాడుతూ ఎన్.సి.సి.లో క్యాడెట్ పర్టిక్యులర్స్ అడిగారు. 'నేవీ'లో 7500, 'ఎయిర్ ఫోర్స్‌లో '9200, 'ఆర్మీ'లో 83300 మంది ఉన్నారు. నేవీ లో8 యూనిట్స్, ఎయిర్ ఫోర్సులో 8 యూనిట్స్, ఆర్మీలో 60 యూనిట్స్ ఉన్నాయి. మొత్తం 76 యూనిట్స్ ఇప్పుడున్నాయని తెలియజేస్తున్నాను. కాలేజీల్లో రిజర్వేషన్ గురించి అడిగారు. ఇప్పుడు 2.5 పర్సంటేజీ రిజర్వేషన్ వీరి కోసం ఉంది.

రెసిడెన్షియల్ స్కూల్స్ వచ్చిన తరువాత, ఎన్.సి.సి., స్పోర్ట్స్ తగ్గుతున్నాయని లక్ష్మీనారాయణగారు చెప్పారు. రెసిడెన్షియల్ స్కూల్స్‌లోనేకాక, చాలా కాలేజీల్లో కూడా ప్లేగ్రౌన్డ్స్ లేక ఫిజికల్ ఎడ్యుకేషన్ లేక ఇబ్బందికరంగా ఉంది. వీటి విషయంలో ఇన్‌సిస్ట్ చేయాల్సిన అవసరం ఉంది. There is no second opinion about it. క్లాసురూమ్స్‌లో చదివేది మాత్రమే ఎడ్యుకేషన్ కాదు. అవుట్ సైడ్ క్లాస్‌రూమ్, ఫిజికల్ ఎడ్యుకేషన్ పిల్లలకి ఉండడం వల్ల మానసికంగా వారు ఎదగడానికి అవకాశం ఉంటుంది. ఈమధ్యకాలంలో వీటిని విపరీతంగా నెగ్లెక్ట్ చేస్తున్నారు. విపరీతంగా కోచింగ్, కోచింగ్స్ అంటున్నారు. వీటి విషయంలో కాన్‌సెన్‌ట్రేషన్ పెట్టడం లేదు. ఏవిధంగా చేస్తే బాగుంటుందా అని మేము స్కూల్ మరియు హయ్యర్ ఎడ్యుకేషన్ మంత్రి గారితో మీటింగ్ పెట్టుకొని డిసైడ్ చేస్తాము. కంపల్‌సరీగా యాక్టివిటీని చేయడానికి కృషి చేస్తాము. ఎన్.సి.సి.కి సంబంధించి రిజర్వేషన్ ఉంది. రిటెన్‌టెస్ట్‌లో ఎగ్జంప్షన్ అంటే బాగుండదేమోనని చెపుతున్నాను.

**(అంతరాయం)**

నన్ను పూర్తి చేయనివ్వండి. హైస్కూల్‌లో ఎన్.సి.సి.కి ఉన్న డిమాండ్‌ని పూర్తిగా మీట్ కాలేకపోతున్నాము. మరో 40 వేల మంది క్యేడెట్స్‌కి అనుమతివస్తే చాలా వరకు మీట్ కాగలుగుతాము. రాజయ్యగారు మాట్లాడుతూ, స్కౌట్ స్కూల్ ఎడ్యుకేషన్ క్రింద వస్తుంది. ఆ యాక్టివిటిని పెంపొందించాల్సి ఉంది. ఎన్.సి.సి. లో రిజర్వేషన్ గురించి అడిగారు. అందులో 2.5 పర్సంటేజీ మాత్రమే రిజర్వేషన్ ఉంది. సారయ్యగారు ఇప్పుడున్న ప్రైమరీ స్కూల్స్‌లో కోటా గురించి అడిగారు. ఆ కోటా ఇంకా పెంచాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. రాములుగారు, రెడ్యానాయక్‌గారు మాట్లాడుతూ, గతంలో స్కూల్స్‌లో, కాలేజీల్లో ఎన్.సి.సి. కంపల్‌సరిగా ఉండేదని అన్నారు.

అప్పటి రోజుల్లో స్కూల్స్ తక్కువగా ఉన్నాయి. నేడు ఈ ఎన్.సి.సి.యాక్టివిటీ స్కూల్స్‌లో బాగానే పెరిగింది. బాగా స్ప్రెడ్ అయిపోయింది. లక్ష మంది కేడెట్స్ అంటే you can understand. ఒక లక్ష మంది ఉన్నారు. ఇంకా 40 వేల అవసరం ఉంది ఆ 40 వేలను మేము డిమాండు చేశాము. అందులో యింకా వెనుకబడిన జిల్లాలలో ఇది ఎక్కువ పెట్టాలని, అక్కడ ఉన్నటువంటి స్టూడెంట్స్‌లో చాలా డిసిప్లిన్ వస్తుంది. ముఖ్యంగా అవకాశం వస్తుంది.

భవిష్యత్తులో అవకాశాలు వస్తాయన్న ఉద్దేశ్యంతో వీటి మీద కాన్సన్‌ట్రేట్ చేస్తున్నాము. దానికి

బడ్జెటు పెంచాము. కేంద్రప్రభుత్వాన్ని మేము రిక్వెస్టు చేశాము. వారు బాగానే యిచ్చారు. రెండున్నర కోట్లకుపైగా అక్కడ నుంచి వచ్చింది.. క్యాంప్స్‌లో రూ.11 వేలు ఖర్చు పెట్టవలసి ఉంటుంది. అది వారి డ్రెస్‌లు, తదితర మెటీరియల్స్‌కుగానీ అవసరం అవుతాయి. ఇవన్నీ కేంద్రప్రభుత్వం యిస్తుంది. మనం క్యాంప్‌ని, ఇన్‌స్ట్రక్టర్స్‌ని మెయింటైన్ చేస్తాము. ఆవిధంగా యింకా యాక్టివిటీస్ ఎక్కువ చేయవలసిన అవసరంఉంది. దానిమీద మాకు రెండవ ఒపీనియన్ లేదు. కాకపోతే కేంద్రప్రభుత్వంతో అది ముడి పడి ఉంది. వాళ్లవి ఓవరాల్‌గా కంట్రీలో అన్ని రాష్ట్రాలకన్నా మీకు ఎక్కువ యిస్తున్నాము అంటున్నారు. ఈ ప్రాబ్లం వల్ల ఇంకా ఎక్స్‌పాండ్ చేయలేకపోతున్నాం తప్ప మరొకటి కాదని తెలియజేస్తున్నాము.

అధ్యక్షా, పోలీసు రిక్రూట్‌మెంట్‌లో రిటెన్ టెస్టులో ఎన్‌సిసి, ఎసిసి, స్కౌట్స్‌వారికి మినహాయింపుయివ్వాలని సభ్యులు రిక్వెస్ట్ చేశారు. (అంతరాయం) అదర్ డిపార్ట్‌మెంట్స్ రిక్రూట్‌మెంట్స్‌లో అయితే ఈ రిజర్వేషన్స్0.25 శాతంవున్నా, పోలీసు డిపార్ట్‌మెంట్‌లో 2 శాతం రిక్రూట్‌మెంట్ రిజర్వేషను వీరికి ఉంది. అందులోవారు వెల్‌డిసిప్లిన్డ్ క్యాడర్ కనుక వారికి యివ్వడం జరుగుతోంది. ఇక సభ్యులు చెప్పిన విషయాన్ని నేను పరిశీలిస్తాను. నా ఒపీనియన్ ఏమంటే రిటెన్‌టెస్ట్‌లో వారికి ఎగ్జంప్షన్ ఇచ్చే కంటే, ఎన్.సి.సి. వారికి యింకా రెండు శాతం రిజర్వేషనును పెంచినట్లయితే బాగుంటుందని...

అధ్యక్షా, కరెక్టు ఇన్ఫర్మేషన్ నా దగ్గరలేదు. There is lot of competition even for the police selection. కాంపిటీషనులో వచ్చిన కేటగిరీలకు పర్సంటేజి ఎక్కువ ఇస్తే బాగుంటుంది. రిటెన్ టెస్టులో ఎగ్జంప్షను ఇస్తే పెద్దగా ఫలితం ఉంటుందని నేననుకోను. ఈ కేటగిరీలో ఎంతమంది సెలక్టు అవుతున్నారని చూస్తాము. కంపల్సరీగా పరిశీలించి, తప్పనిసరిగా, ఒకవేళ రిజర్వేషను పర్సంటేజికి తక్కువమంది వస్తే ఆవిధంగా చేయడానికి ప్రయత్నం చేస్తాము. జీవన్‌రెడ్డిగారు ప్రైవేటు స్కూల్సులో, కాలేజీలలో కంపల్సరీ చేయాలనివారి అభిప్రాయం. కంపల్సరీ చేయాలని నేనింతకు ముందు కూడా చెప్పాను. కంపల్సరీ అన్నది మనం పెట్టలేకపోతున్నాం. Because ఇప్పుడున్న డిమాండు ఇంతకు ముందు నేను చెప్పినట్లు ఒక లక్ష మందికి కేడిట్స్ ట్రైనింగ్ మేమిచ్చాం. ఇంకా 40 వేల డిమాండు ఉంది. ప్రైవేటువారిని కంపల్సరీగా పెట్టాలని చెప్పినా ఆ ట్రైనింగువారు ఇవ్వడం లేదు. కేంద్రప్రభుత్వం కూడా కాస్ట్ బేర్ చేసుకోవాలి. It is not only a State Government activity. కేంద్రప్రభుత్వం కూడా ఓవరాల్‌గా ఆర్మీ ఫోర్సుతో లింక్ అయిఉంది. వాళ్లు ఈ ట్రైనింగ్ కెపాసిటీ, క్వాలిటీలలో కాంప్రమైజు కారు. కనుక ఇంతవరకూ మనం చేయలేకపోయాం. దానిని మేము పరిశీలిస్తాము.

Sir, there is absolutely no confusion in this regard. ఓటర్సు లిస్టు అప్‌డేట్‌గా ఉంది. మల్టీ పర్పస్ ఐడెంటిటీ కార్డ్స్ సర్వే జరుగుతోంది. దానిని ఓటర్సు లిస్టుతో అప్‌డేట్ చేసుకుని బిసి రిజర్వేషను జరుగుతుంది. These are two separate issues. దీబ్,రెండింటిలో క్లారిటీ ఉంది.

Sir, the Election Comission has taken a clear stand. సంవత్సరానికి ఒకసారి జనవరిలో రివిజన్ జరగాలి. ఇదివరకు సంవత్సరానికి రెండు సార్లు జరిగేది. ఈసారి నుంచి

ఒకసారే జరపాలని స్టాండు తీసుకున్నారు. జనవరి వరకూ ఉన్న ఓటర్లు లిస్టునే అప్‌డేట్ చేయాలి. ఎవరైనా మిస్ అయితే.... at the time of election they can try for inclusion. ఆవిధంగా వారు చేసుకోవడానికి అవకాశం వస్తుంది. Only one రివిజన్ జరుగుతుంది.

**24 డిసెంబర్, 2001**

ప్రశ్న: **నేర నిరోధానికి నగరంలో హై రిజల్యూషన్ కెమేరాల ఏర్పాటు**

**నేరాలను తనిఖీ చేయడానికి నగరంలోని వివిధ ముఖ్యమైన, సున్నితమైన ప్రదేశాలలో హైరిజల్యూషన్ కెమేరాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్న విషయం నిజమేనా?**

**నగర పోలీసును ఆధునీకరించడానికి, దేశంలోనే ఉత్తమ సమాచార పరికరాలను సేకరించేందుకు ప్రభుత్వం రూ. 7 కోట్లు సమకూర్చిన విషయం నిజమేనా?**

**హైదరాబాదు సిటీలో హై రెజల్యూషన్ కెమేరాలు పెట్టాలని నిర్ణయించడమైనది. వీటికి కావలసిన స్టడీ కూడా చేయడం జరిగింది. మొత్తం 76 సెంటర్లను ఐడెంటిఫై చేయడం జరుగుతుంది.**

అవునండీ.. పోలీసు కమీషనర్ కార్యాలయ భవనం, పోలీసు స్టేషన్ భవనాలలో సమాచార సౌకర్యాలు, ఆధునీకీకరణ కోసం సమకూర్చడమయింది.

మేడమ్ స్పీకర్, హైదరాబాదు సిటీలో హై రెజల్యూషన్ కెమేరాలు పెట్టాలని నిర్ణయించడమైనది. వీటికి కావలసిన స్టడీ కూడా చేయడం జరిగింది. మొత్తం 76 సెంటర్లను ఐడెంటిఫై చేయడం జరుగుతుందని మీ ద్వారా తెలియచేస్తున్నాను. 76 సెంటర్సులో ఈ కెమేరాస్ పెట్టడం వల్ల ట్రాఫిక్ రెగ్యులేషన్ చేయడానికి, అదే విధంగా ప్రొసెషన్‌గాని, ఇతర నిర్ణయాలకు సంబంధించిన విషయాలు అన్నిటిని కూడా మానిటరింగు చేయడానికి ఉపయోగపడుతుంది. ఇది ఒక కంట్రోలు రూములో ఉంటుంది. చాలా అత్యాధునిక పద్ధతిలో మానిటరింగు చేయడానికి అవకాశం ఉంటుందని వీటిని ఐడెంటిఫై చేయడం జరిగింది. అది హైదరాబాదు సిటీలో మొదట్లో ఇమ్మిడియేట్‌గా చేయాలని అనుకుంటున్నాము. దాని సక్సెస్‌ను బట్టి, ఇతర చోట్ల పెడతాము. దాని కాస్టు బాగా అవుతుంది. 3-4 కోట్లు అవుతుంది. ఇనిషియల్‌గా మోడర్నైజేషన్ గ్రాంటు నుంచి ఇవ్వాలి అనుకుంటున్నాము. వీటి వల్ల కమ్యూనికేషన్ సిస్టమ్‌ను ఇంప్రూవ్ చేస్తున్నాము. హైదరాబాదు సిటి మరియు మిగతా స్టేట్ అంతా కమ్యూనికేషన్ ఇంప్రూవ్ చేయడం జరుగుతోంది. కొంత మొబిలిటి ఇచ్చాము.

హైదరాబాద్ సిటీలో ట్రాఫిక్ కన్‌జెషన్ రోజురోజుకూ పెరుగుతోంది. వాస్తవమే. సుమారు 13 లక్షల వెహికిల్స్ సిటీలో తిరుగుతున్నాయి. ప్రతి సంవత్సరం అదనంగా 1 లక్ష వెహికిల్స్ యాడ్ అవుతున్నాయి. చాలా ఫాస్ట్‌గా వెహికిల్స్ సిటిలో వస్తున్నాయి. రోడ్స్ వెడల్పు కూడా తక్కువగా ఉండడంవల్ల కూడా ట్రాఫిక్ సమస్య వస్తోంది. సురేష్‌రెడ్డిగారు చెప్పారు. కెమేరాలు పెట్టడం, వారు చెప్పినట్లు మానిటరింగ్ చెయ్యడం మాత్రమే కాకుండా రెగ్యులర్‌గా ఏవిధంగా చూడాలి అనేదానికి మా సిబ్బంది స్టడీ చేస్తున్నారు. It requires all these things రిలయన్స్ వారు fiber optic కేబుల్స్‌వేశారు. జూన్, జులై నాటికి సిటీ మొత్తంలో అవుతుందని అంటున్నారు. దీనికి కాస్ట్ కూడా ఎక్కువగానే ఉంటుంది.

We ourselves have requested them to lay such fiber optic cables at free of cost, because they have got a lot of band-width with them. Apart from being in touch with M/s. Reliance Company, we are also negotiating with other parties in this connection. అది వచ్చిన తరువాత తప్పకుండా చేస్తాము. The average vehicular speed in the City of Hyderabad is approximately 22 k.m. p.h.

We have already introduced this system in Nizamabad district and the same facility would also be provided in all the police stations through out the state. But as it has been involved some money, it may take some time. Further, regarding installation of cameras at religious places, we are not particular about it to instal only at one particular place. Already 76 camers at different places are already installed and a note containing the details will be supplied to you, if you require. These camers are also installed at important junctions to monitor various demonstrations and other developments that are being taken-up from time to time.

మేడమ్ స్పీకర్, ఈ విషయంలో ఏం జరిగిందో సభ్యులందరికీ తెలిస్తే మంచిది. జీరో అవర్లో వారు ప్రస్తావించారు. లీడర్సును అడగండి. మీరు డిబేట్‌కి టైము ఇవ్వండి. గవర్నమెంటు వెర్షన్ కూడా రావాలి. ఎందుకు ఈ విధంగా కేసుపెట్టింది మొదలైన వాస్తవాలు ప్రజలకు తెలియాలి. లేకపోతే, ఆమె ఏడవటం, మేమేదో ఇబ్బంది పెడుతున్న ఇంప్రెషన్ ఇవ్వడం మంచిది కాదు. My request to the Hon'ble Speaker is మీరు టైము ఎలాట్ చేయండి. చేస్తే ఫ్యాక్ట్సు మీ ముందు పెడతాము. Let the Government be allowed. మీరు ఒప్పుకుని డిబేట్‌కు అవకాశం ఇస్తే, I prefer a Debate on this specific issue. ఏవిధంగా వారి బ్యాక్‌గ్రౌండు ఉందో, ఎన్ని మర్డర్లు చేశారో, ఎన్ని ఖూనీలు చేశారో, ఎన్ని కిడ్నాప్ కేసులున్నాయో, అన్నీ చెబుతాము డిబేట్ పెట్టండి. గవర్నమెంటు సైడు నుంచి, we are welcoming any Debate on this specific issue.

మేడమ్ స్పీకర్ గారూ, నేను మళ్లీ మిమ్ములను రిక్వెస్ట్ చేస్తున్నాను. మీరు రేపు చర్చకు పెడితే ఫరవాలేదు. ఇప్పుడే అంటేకొంత సమాచారం తెప్పించుకోవాలి. కొంత టైం ఇచ్చి చర్చ పెట్టండి. వారికి కూడా టైం ఇవ్వండి. Otherwise, it will go as a Debate. మా వెర్షన్ వినాలి. అందులోపొరబాటు ఉంటే సరిచేయడానికి అవకాశం ఉంది. దీనిపైన డిబేట్ ఇవ్వండి. ప్రాపర్‌టైం

ఇవ్వండి. టైం ఇస్తే గవర్నమెంట్‌కు కూడా జవాబు చెప్పడానికి అవకాశం ఉంటుంది. But facts must come out.

మేడమ్ స్పీకర్‌గారు, ఇది జీరో అవర్‌లో వచ్చింది. మీరు కూడా చూసారు. సభ్యురాలు కొన్ని విషయాలపైన తమ ఆ వేదనను గురించి చెప్పారు, దయాకరరావుగారి పేరు చెప్పారు. ఆయన ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకోవాలి కాబట్టి ఆ ప్రయత్నంలో వారు ఉన్నారు. ఓవరాల్ డిబేట్ లోకి వెళదామనుకుంటే, My request to the Hon'ble Speaker is thattomorrow we can have a discussion because first-hand information has to be obtained. నేను ఫస్ట్‌హాండ్ ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకోవాలి. నా రిక్వస్ట్ కూడా దయాకరరావు గారికి కూడా రేపు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. డిబేట్‌లోకి వెళ్లే అవకాశం లేకపోతే మాత్రం ఆ సభ్యుడికి తప్పనసరిగా ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకునే అవకాశం ఇవ్వండి. అదర్‌వైజ్ డిబేట్‌లోకి వెళ్లదలచుకుంటే మీరు టైమ్ ఇవ్వండి. ఆ టైమ్‌లో ఇవన్నీ మాట్లాడుకోడానికి అవకాశం ఇవ్వండి. So that, we can resolve this problem. That is my request.

మేడమ్ స్పీకర్, గవర్నమెంట్ స్టాండ్ చెప్పాను. సభ్యుడికి మీరు పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్‌కు అవకాశం ఇస్తే చెబుతారు. మీరు ఒకవేళ పర్మిషన్ ఇస్తే Let us limit to that extent. తరువాత మీరు డిసైడ్ చేయండి. Government's stand is very clear on this. మాకు వ్యక్తిగతంగా ఎవరి మీద కక్ష తీసుకోవలసిన అవసరం లేదు. వ్యక్తిగతంగా ఎవరి మీద కక్ష కోసం ప్రయత్నం చేయడంలేదు. ఆ మేరకు జరిగిన ఇన్సిడెంట్‌ను ప్రజలకు తెలియ జేయాల్సిన అవసరం ఉంది. అవసరం ఉందని మీరు భావిస్తే తప్పనిసరిగా ప్రభుత్వం ప్రిపేరు ఐ ఫ్యాక్ట్స్ మీ ముందు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాము. ఇద్దరి మధ్య ఉన్న కక్షలలో దూరాలని లేక ఇంకేదో చేయాలనే ఇంటెన్షన్ ప్రభుత్వానికి లేదు.

If it is purely a crime we will deal with it అదే విధంగా హ్యాండిల్ చేస్తాము తప్ప ఇంకొక విధంగా కానేకాదు. ఫర్‌దర్ డీటియిల్స్ కావాలని కోరుకుంటే ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దానికి మినిమమ్ ఒక గంట సమయం ఇవ్వండి. At least you give minimum one hour time to me so that I can collect details and information from our Officers and come back to the House.

※ ※ ※

**27 డిసెంబర్, 2001**

## పిల్లలకు వారం వారం ట్రాఫిక్ శిక్షణా తరగతులను ప్రవేశ పెట్టుట

**ప్రశ్న: పిల్లలకు ట్రాఫిక్ ఎడ్యుకేషన్‌ను బోధించడానికి పాఠశాలల్లో వీక్లీ ట్రాఫిక్ శిక్షణ తరగతులను ప్రవేశపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికను సిద్ధం చేసిన విషయం వాస్తవమేనా?**

**రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వ్యక్తులకు అత్యవసర వైద్య సహాయాన్ని అందించడానికి, వారిని తరలించడానికి హైవే పెట్రోలింగ్‌ను ప్రవేశనోట్టబోతున్న విషయం కూడా వాస్తవమేనా?**

**అయితే, పాఠశాలలో దీనిని ఎపుడు ప్రవేశపెట్టడం జరుగుతుంది ?**

మేడమ్ స్పీకర్, శ్రీ గద్దెబాబూరావు మాట్లాడుతూ స్కూల్ చిల్డ్రన్ పట్టణ ప్రాంతంలో ఉన్న వారిని మాత్రమే ఎడ్యుకేట్ చేయడం జరుగుతుందా అని అడిగారు. గ్రామీణ ప్రాంతం విద్యార్థులకు కూడా ఈ సౌకర్యాన్ని కల్పించాలని అన్నారు. ఈవెన్ పట్టణ ప్రాంతాలలో ఉన్న అన్ని స్కూల్స్‌ను కవర్ చేయడానికి సాధ్యం కావడంలేదు. ఎందుకంటే, ఇక్కడ ట్రాఫిక్ అనే చాలా ముఖ్యమైన సమస్యగా తయారైంది. మేము సర్వే చేయించాము. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమైన పట్టణాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వాటిని ఏవిధంగా పోలీసు యంత్రాంగం సహకరించాలి, ఏవిధంగా ఇప్పుడు చేస్తున్న సేవలు సరిపోతాయి, ఇంకా ఏదైనా రంగంలో సేవలు తక్కువ ఉన్నాయని భావిస్తున్నారా? అవి సర్వే చేస్తే మెత్తం అన్ని సిటిస్‌లలో ఇంచుమించుగా ఫస్ట్ ప్రయారిటిగా ట్రాఫిక్ అని వ్రాశారు. ట్రాఫిక్ సమస్య వల్ల చాలా ఇబ్బంది పడుతున్నాము – ట్రాఫిక్ నిబంధనలను ఇంప్లిమెంటు చేయాలని ఇన్‌ఫర్‌మేషన్ అ వచ్చింది. అందువల్ల ట్రాఫిక్ ఎడ్యుకేషన్ అనేది స్టార్టు చేస్తే బాగుంటుందని స్కూలు చిల్డ్రన్‌కు ఎడ్యుకేట్ చేయాలని అనుకున్నాము.

ప్రతి స్కూలులో ఈ విధంగావెళ్లి చెప్పాలంటే, స్టాఫ్ సరిపోదు. కనుక అక్కడ ఉన్న ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్కు ఈ ట్రాఫిక్‌పై సెన్స్‌టైజ్ చేస్తూ ట్రయినింగ్ ఇవ్వాలి అనుకున్నాము. So that they can in their turn train their students. లేకపోతే, టీచరును డెప్యూటేషన్ ఇవ్వండి, వారంలో ట్రాఫిక్ గురించి ట్రయినింగ్ ఇస్తాము. ఇది, సిటిలో మొదట స్టార్ట్ చేస్తున్నాము. మళీ గ్రామీణ ప్రాంతాలలో చేస్తాము. రూరల్ ఏరియాస్‌లో ట్రాఫిక్ పోలీసు స్టేషన్స్ లేవు. తరువాత, నెమ్మదిగా ఎక్స్‌టెండ్ చేయడానికి ప్రయత్నం చేస్తాము అని మీ ద్వారా తెలియ చేస్తున్నాను. హైవేస్‌కు సంబంధించి శ్రీ గద్దెబాబూరావుగారు అన్నట్లుగా యాక్సిడెంట్సు చాలా జరుగుతున్నాయి. It is really a serious problem. మన రాష్ట్రంలో యాక్సిడెంట్స్ వల్ల 8 వేల మంది ప్రతి సంవత్సరం చనిపోతున్నారు. 20 వేల మంది వరకూ అంగ వైకల్యం పొందుతున్నారు. వాస్తవంగా ఇది చాలా సీరియెస్ ప్రాబ్లం. ఈ సంవత్సరం కొంత తగ్గింది కానీ ఇంకా తగ్గించవలసిన అవసరం ఉంది. హైవే అథారిటీని క్రియేట్‌చేసి, పెట్రోలింగ్ వెహికిల్స్‌ను ప్రవేశపెట్టడానికి ప్రోగ్రాంను

తయారు చేశాము. దాంతో పాటు బేసిక్‌గా ట్రెయినింగ్ ప్రోగ్రాం ఇస్తే పెట్రోలింగ్‌తో పాటు, రెగ్యులేటరీ పవర్స్ కూడా ఇవ్వాలనే ఆలోచన ఉంది. హైవేస్ మీద ఇటువంటి సంఘటనలు జరగకుండా, ఎఫెక్టివ్‌గా పనిచేసేట్లు ట్రెయినింగ్‌ను, కొన్ని పవర్స్‌ను ఇవ్వాలని అనుకుంటున్నాము.

అధ్యక్షా, శోభగారు బడ్జెట్ గురించి, స్టాఫ్ గురించి అడిగారు. అవైలబుల్ స్టాఫ్‌లో నేరీ అడ్జస్ట్ చేసి చెయ్యాలని ఉంది. వెహికిల్స్‌కు రూ. 5 కోట్లు మినిమం అవసరం. 60 వెహికిల్స్ కావాలని ఐడింటిఫై చేశాము. దశల వారీగా చెయ్యాలనే ఆలోచన ఉంది. ఆ విధంగా కొన్ని ప్రాంతాలలో ప్రారంభించాము. మిగతా చోట్ల ఎక్స్‌టెండ్ చేస్తాము. కన్నా లక్ష్మీనారాయణగారు చెప్పారు. డెత్స్ బాగా జరుగుతున్నాయి కనుక పెట్రోలింగ్‌కు వెహికిల్స్ ఎప్పటి లోగా ఇస్తారన్నారు. గతంలో చెప్పాను. హైవే అథారిటీ గురించి చెప్పాము. పోలీసు డిపార్ట్‌మెంట్ మాత్రమే కాకుండా ఇతర శాఖలు కూడా ఇన్‌వాల్వ్ అయి ఉన్నాయి. ఆర్ అండ్ బి వారు రోడ్స్ వేస్తారు. యాక్సిడెంట్ జోన్స్‌లో ఇంజనీరింగ్ విభాగం వారు చాలా మార్పులు చెయ్యాలి. దానిని పాయింట్ అవుట్ చేశాము. మెడికల్ డిపార్ట్‌మెంట్‌ని కూడా ఇన్‌వాల్వ్ చేస్తున్నాము. స్పెసిఫిక్‌గా కొన్ని హాస్పటల్స్‌ను ఐడింటిఫై చేసి, నియర్‌బై హాస్పటల్‌కు రషప్ చేసేలా చూడాలి. శివరాంగారు చెప్పారు. వెంటనే గంటలోగా హాస్పటల్‌కు తీసుకువెడితే 50శాతం మరణాలు తగ్గుతాయి అన్నారు. ఆరకంగా ఏర్పాటు చెయ్యాలని ప్రయత్నం ఉంది.

వారు చెప్పింది వాస్తవమే. చాలా మంది కేసులలో ఇన్‌వాల్వ్ చేస్తారని, చూస్తూ ఊరుకుంటారు. వారు చెప్పింది తప్పకుండా పరిశీలిస్తాను.

డెఫినిట్‌గా ఆలోచిస్తాము. హైవే ఫెసిలిటీస్ గురించి శివరాంగారు చెప్పారు. నిజమే. ఫెసిలిటీస్ ఇంప్రూవ్ కావాలి. ఒకేసారి అంతటా చెయ్యలేము. గ్రాడ్యువల్‌గా ఇంప్రూవ్ చేస్తాము. రత్నాకరరావుగారు చెప్పారు. లైసెన్స్ విషయంలో వారు చెప్పింది వాస్తవమే. ఇంటర్‌స్టేట్ వెహికిల్స్ కూడా వస్తూ ఉంటాయి. వెంటనే చర్య తీసుకునే ప్రపోజల్ ఉంది.

**27 డిసెంబర్, 2001**

## అన్ని నగరాలలోను, ఆస్తులను కలిగిఉన్న వారిపై ఫైర్‌టాక్స్

**ప్రశ్న: అగ్నిమాపకశాఖ అన్ని నగరాలలో ఆస్తి యజమానులపై 'ఫైర్ టాక్స్' ను విధించాలని ప్రతిపాదించిన మాట వాస్తవమేనా? అయితే, ఆ పన్నును ఎప్పటి నుండి విధిస్తారు?**

మేడమ్ స్పీకర్, డాక్టర్ శివరాంగారు చెప్పినట్లు ఈ డిపార్టుమెంటును మోడర్నయిజు చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం ఇందుకు రూ. 35 కోట్లు ఖర్చు చేసినా సరిపోవడం లేదు.

కనుక వీటి అవసరాలు గుర్తించి, 1999 ఫైర్ టాక్సెస్‌లో ప్రొవిజన్ పెట్టడం జరిగింది. ఇతర రాష్ట్రాలలో ఈ ప్రొవిజన్ ఉంది. ఇతర రాష్ట్రాలలో ఈ టాక్స్ సర్ ఛార్జిగా వేస్తున్నారు. అక్కడ ఇది 10 శాతం ఉంది. మనం 5 శాతం మించకుండా సర్‌ఛార్జి వేసి, ఆ డబ్బును మోడర్నయిజు చేయడానికి, ఎక్విప్‌మెంటు తీసుకోడానికి, మెయింటెనెన్సు కొరకు పెట్టుకోడానికి వీలవుతుందని అనుకుంటున్నాము. త్వరలోనే నిర్ణయం తీసుకుని ఆ విధంగా టాక్స్ కలెక్ట్ చేయడం జరుగుతుంది. అలాగే బిల్డింగు పర్మిషన్సు టైములో సరౌండింగ్ బిల్డింగ్సు గురించి ఆలోచించాలని అన్నారు. ఇది క్లియర్ కట్‌గా యాక్ట్‌లో ఉంది. అన్ని ప్రికాషన్స్ తీసుకున్నాకనే పర్మిషన్ ఇవ్వడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

**27 డిసెంబర్, 2001**

## గుంటూరుజిల్లా తెనాలి పట్టణంలో ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఏర్పాటు

**ప్రశ్న: గుంటూరు జిల్లా, తెనాలి పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?**
**అయినచో, ప్రస్తుతం అది ఏ దశలో ఉన్నది?**

**ఎప్పటిలోగా అది పూర్తగును?**

మేడమ్ స్పీకర్, గౌరవ శాసన సభ్యురాలు కోరినట్లుగా అక్కడ అవసరమైతేఉంది. రాష్ట్రంలో చాలా పట్టణాలలో ఈ సమస్య ఏర్పడుతోంది. స్థానికంగా ఉండే పోలీసు స్టేషన్స్‌లో ఉండే సిబ్బందితో మేనేజ్ చేయమని చెబుతున్నాము. ప్రత్యేకంగా ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌ను ఏర్పాటు చేయడానికి ఎక్స్‌పెండిచర్ అవుతుంది, అయినా కూడా ఆ విషయాన్ని పరిశీలిస్తాము. ఈ విధంగా ఇంకా ఇతర ప్రాంతాలలో కూడా అవసరమున్నాయి, ఏ రకంగా సమస్యను తీర్చాలి అనేది ప్రభుత్వం తప్పనిసరిగా పరిశీలిస్తుంది.

**28 డిసెంబర్, 2001**

**ప్రశ్న: ప్రభుత్వ దృష్టికి తీసుకురాబడిన అత్యవసర ప్రజాప్రాముఖ్యంగల విషయం అంతర్జాతీయ టెలిఫోన్స్ కుంభకోణం విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి**

వి.ఎస్.ఎన్.ఎల్. గేట్‌వే, బి.ఎస్.ఎన్.ఎల్. నెట్‌వర్క్‌కు చెందిన అధీకృత మార్గాలను పక్కదారి పట్టించడం ద్వారా ఇన్‌కమింగ్ ఇంటర్నేషనల్ వాయిస్ కాల్స్‌ను అక్రమంగా

టెర్మినేట్ చేయడం కోసం టాటా టెలిసర్వీసులను దుర్వినియోగం చేస్తున్నారని అందువల్ల టెలికాం శాఖకు భారీగా నష్టం కలుగుతుందని తెలియచేస్తూ, హైదరాబాదులోని భారత ప్రభుత్వం టెలికాం శాఖ నిఘా విభాగం డి.ఇ. 21-11-2001 తేదిన హైదరాబాదులోని సిసిఎస్‌కు పిర్యాదు చేశారు. ఫిర్యాదు అందిన మీదట, 1963లో సవరించినట్లుగా, 1855 భారత టెలిగ్రాఫిక్ చట్టంలోని 4,5,20(1)విభాగాలు, సిఆర్‌పిసిలోని 420 సెక్షన్ క్రింద నేరం నెం. 534/2001గా ఒక కేసును సిసిఎస్ హైదరాబాదు వారు రిజిస్టరు చేశారు. దేశంలో వారి గేట్‌వే ద్వారా ఇంటర్నేషనల్ కాల్స్ (ఐఎస్‌డి)ను టర్మినేటు చేయడానికి అధికారం కలిగి ఉన్న సంస్థ విదేశ్ సంచార్ నిగమ్ లిమిటెడ్ మాత్రమే. కాని అక్రమ ఆపరేటర్లు, వి.ఎస్.ఎన్.ఎల్. గేట్‌వేను పక్కదారి పట్టిస్తూ, అధునాతన యంత్ర సామాగ్రిని ఉపయోగించి ఇంటర్‌నెట్ ద్వారా ఐ.ఎస్.డి. కాల్స్‌ను టెర్మినేట్ చేస్తున్నారు.

దర్యాప్తు సందర్భంగా బి.వి.సతీష్‌కుమార్, కె.శ్రీరంగప్రసాద్, కుసుమాంబ, శ్రీధర్, ఎం. అనిల్ కుమార్ అనే వారు ఐఎస్‌డి కాల్స్‌ను టెర్మినేట్ చేయడం కోసం టాటా టెలిఫోన్సును మోసంగా ఉపయోగించడానికై ఒక క్రిమినల్ కుట్రకు పథకం వేశారు. దానిని అమలు పరచడం కోసంవారు ఒక ఆవరణను అద్దెకు తీసుకొని డమ్మీ కంపెనీలను ఏర్పాటు చేసి వాటిలో అధునాతన పరికరాలను అమర్చారు. 23-11-2001 తేదిన నిందితులైన శ్రీరంగప్రసాద్, సతీష్‌కుమార్‌ను అరెస్టు చేసి జ్యుడిషియల్ కస్టడీకి పంపడమైంది. కుసుమాంబశ్రీధర్, ఎం.అనిల్‌కుమార్ నిందితులు హైదరాబాదు నాంపల్లిలోని 21 యం.యం. కోర్టులో లొంగిపోయి, 7-12-2001, 12-12-2001 తేదీలలో వరుసగా బెయిల్ పొందారు.

ఇతర నిందితులు శ్రీనివాసరాజు, సత్యనారాయణలను 25-12-2001 తేదీన అరెస్టు చేయడం జరిగింది. అంతే కాకుండా షినాయ్ ట్రేడ్ సెంటర్‌లో కొంత ఆవరణను అద్దెకు తీసుకొని ఇదే విధమైన నేరరీతితో ఇదే రకమైన అక్రమ వ్యవహారాలకు పాల్పడుతున్న అశోక్‌పాటిల్, నిమేష్‌పాటిల్ అనే నేరస్థులు కూడా ఉన్నట్లు తెలిసింది. కౌశల్‌పాటిల్, ప్రసాద్ నంబియార్ అనే శ్రీకుమార్ నాయక్‌లతో పాటు ప్రధాన నేరస్తులలో ఒకరైన నిమేష్‌పాటిల్‌ను 25-12-2001 తేదిన అరెస్టు చేయడం జరిగింది. ఇప్పటి వరకు జరిపిన దర్యాప్తులో నేరస్తులు ఐపిసిలోని 109, 120-బి సెక్షన్లతో పాటు 418, 419, 420, 464, 466, 468, 471 సెక్షన్ల క్రింద నేరాలు చేసినట్లుగా తెలిసింది. మిగిలిన నేరస్థులను అరెస్టుచేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఈ కేసు దర్యాప్తులో ఉంది.

అధ్యక్షా, ఈ రోజు ఒక ఇంపార్టెంటు ఇష్యూ పై రూల్ 74 క్రింద నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ ఇష్యూకు సంబంధించినటువంటి సమాచారాన్ని అంతా కూడా నేను నా స్టేట్‌మెంటులో చదివి వినిపించడం జరిగింది. నోటీసు ఇచ్చిన గౌరవసభ్యులకు కూడా మీరు మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు. వారు చాలా విషయాలు మాట్లాడారు. అదే విధంగా ప్రతిపక్ష సభ్యులు కూడా మాట్లాడారు. ఈ కేసుకు సంబంధించి ఈ కేసు చిన్న కేసు, ఇది

పూర్తిగా పనికి మాలిన కేసు అని ఇరుపక్షాల వైపు నుంచి ఎవ్వరూ కూడా అనలేదు. ఇది ఇంపార్టెంట్ కేసని చెప్పారు. ఈ కేసును చాలా చక్కగా పట్టుకున్నారని మా పోలీసు యంత్రాంగాన్ని గౌరవ సభ్యులందరూ మెచ్చుకున్నారు, అందుకు వారికి నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ కేసు చాలా ప్రధానమైనదని గౌరవసభ్యులు అర్థం చేసుకున్నందుకు ముందుగా వారందరికీ నా ధన్యవాదాలు తెలియ జేసుకుంటున్నాను.

ఇక్కడ రెండు కేసుల గురించి మెన్షన్ చేయడం జరిగింది. It is totally a technical subject. చాలా మందికి ఈ టెక్నికాలిటీస్ సరిగా అర్థం కాకపోవచ్చు. అసలు ఏమి జరుగుతోంది, ఈ టెక్నికాలిటీస్‌ను ఉపయోగించుకుని ఏ విధంగా డబ్బు చేసుకుంటున్నారు, సైబర్ క్రైమ్స్ ఏ విధంగా జరుగుతాయి అనే విషయాల గురించి చాలా మందికి అవగాహన లేకపోవచ్చు. రోజు రోజుకి నేర ప్రవృత్తి మారుతోంది. ఈ మధ్య కాలంలో నేను టూర్ మీద కొన్ని జైళ్లకు వెళ్లడం జరిగింది. జైళ్లలో ఖైదీలు నానా రకాల ఇబ్బందులు పడుతున్నారని చెప్పి అనేక కాంప్లెయింట్స్ వస్తే విజయవాడ, గుంటూరు, హైదరాబాదు జైళ్లను సందర్శించడం జరిగింది. చాలామంది ఎలాంటి కేసుల్లో వున్నారంటే, ఒకతను అయ్యా, నేను రైల్వే టికెట్ తీసుకోలేదని చెప్పి అరెస్ట్ చేస్తే నేను పదిహేను రోజుల నుంచి ఇక్కడ వున్నానని చెప్పాడు. మరొకరు ఏమి చెప్పారంటే, నేను ఒక చిన్న సైకిలును దొంగతనం చేసి అమ్ముకుంటే నాకు రూ. 200 లు వచ్చాయి, నన్ను అరెస్ట్ చేసి ఇక్కడ పెట్టారు, గత రెండు నెలల నుంచి ఇక్కడ ఉంటున్నాను, కోర్టుకు తీసుకెళ్లడానికి ఎస్కార్ట్ లేదంటున్నారని చెప్పడం జరిగింది. చిన్న చిన్న నేరాలు చేసి దొరికినపుడు తప్పనిసరిగా శిక్షిస్తున్నాం.

**సైబర్ క్రైమ్స్ ఏ విధంగా జరుగుతాయి అనే విషయాల గురించి చాలా మందికి అవగాహన లేకపోవచ్చు. రోజు రోజుకి నేర ప్రవృత్తి మారుతోంది. నేను కొన్ని జైళ్లను సందర్శించాను.**

అధ్యక్షా, ఈ పర్టిక్యులర్ ఇష్యూకు సంబంధించిన వారందరూ బెంజి కార్లలో తిరిగే వ్యక్తులు, సమాజంలో చాలా పలుకుబడిగల వ్యక్తులు, సామాన్య వ్యక్తులు కాదు వీళ్లందరూ. వీళ్లందరూ చదువుకున్నవాళ్లు, తెలివితేటలు గల వ్యక్తులు. చట్టాలలోని లొసుగు లేమిటి, వాటిని తమకు అనుకూలంగా ఏ విధంగా మలుచుకోవాలి, తాము చేస్తున్న వ్యవహారాలు పోలీసుల దృష్టికి వస్తే దాన్ని ఏ కోణంలో ఇన్వెస్టిగేషన్ చేస్తారు, పట్టుబడితే ఏ విధంగా ఛార్జ్‌షీట్ ఫైల్ చేస్తారు, ఎలా తప్పించుకోవాలనే విషయాలు వీరికి క్షుణ్ణంగా తెలుసు. చాలా తెలివిగా ఇటువంటి పనులు చేస్తుంటారు వీళ్లు. అదే విధంగా సమాజంలో చాలా పెద్ద మనుషుల్లా చెలామణి అవుతూ, ఎవ్వరికీ అనుమానాలు రాకుండా చాలా తెలివిగా, పకడ్బందీగా చేస్తూ ఇటువంటి సమస్యలను మన ముందుకు తీసుకొస్తుంటారు. ఈ మధ్య కాలంలో నార్మల్ క్రైమ్స్ తగ్గి ఇటువంటి కేసులే ఎక్కువ రావడం మనం చూస్తున్నాం. Because of technology ఈ విధమైన కేసులు ఎక్కువగా వస్తున్నాయి. రకరకాల ఎవెన్యూస్ పెరుగుతున్నాయి, ఇన్వెస్ట్‌మెంట్సు వస్తున్నాయి, ప్రైవేటైజేషన్ పెరుగుతోంది, తెలివైన వ్యక్తులు కొత్త పద్ధతుల్లో వ్యవహారాలు నడిపిస్తున్నారు.

ఈ రెండు కేసుల మూలంగా రూ. 50,60 కోట్లు బి.ఎస్.ఎన్.ఎల్.కు నష్టం వాటిల్లినట్లు సమస్యను బట్టి మనకు తెలుస్తోంది. ఎంత పెద్ద ఎత్తున ఎన్ని కోట్లు సంపాదిస్తున్నారో, ఎన్ని కోట్లు చేతులు మారుతున్నాయో, ఎన్నికోట్లు బి.ఎస్.ఎన్.ఎల్.కు, బి.ఎస్.ఎన్.ఎల్‌కు నష్టం వస్తోందనే విషయానికి ఈ కేసు ఒక నిదర్శనమని తెలియజేస్తున్నాను. కేసు సీరియస్‌నెస్‌ను అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ఇటువంటి వ్యవహారాలు దేశభద్రతకు కూడా తప్పనిసరిగా విఘాతం కలిగించేవిగా ఉన్నాయి. ఆర్గనైజ్డ్ క్రిమినల్స్ చాలా ఎక్కువ అయ్యారు. ఎక్కడో కూర్చున్న వ్యక్తులు ఇక్కడకు టెలిఫోన్ చేసి, బెదిరించి డబ్బులు వసూలు చేసి హవాలా ట్రాన్‌జాక్షన్స్ ద్వారా డబ్బులు పంపించడం, ఇంటర్నేషనల్ కనెక్టివిటీ కలిగి ఉండడం మొదలైనవన్నీ చేస్తున్నారు. These are all the challenges before the police and the society itself.

ఈ విధంగా చేస్తూ తమ బ్యాంక్‌గ్రౌండ్‌ను స్ట్రెంతెన్ చేసుకుని ఆపరేట్ చేస్తుంటారు. ఏ కాల్ ఎక్కడనుంచి వచ్చింది, ఎవ్వరు చేశారు, ఎప్పుడు చేశారు, ఏ పోలీసు ఆఫీసర్ చేశాడు, ఏ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ నుంచి ఫోను వచ్చింది తదితర వాటికి సంబంధించి వి.ఎస్.ఎన్.ఎల్.లో రికార్డు ఉంటుంది. ఈ కేసుకు సంబంధించిన వారు ఏకంగా బి.ఎస్.ఎన్.ఎల్.లో ఉండేటటువంటి ఎక్విప్‌మెంటు లాంటిదానే తీసుకొచ్చి ఆపరేట్ చేశారు. ప్రతి ఇంటర్నేషనల్ కాల్‌కు పర్ మినిట్‌కు రూ.10 బి.ఎస్.ఎల్.ఎల్.కు, రూ.60 బి.ఎస్.ఎన్.ఎల్.కు పోతుంది. understand as to how many lakhs and lakhs of calls are coming to the country as well as to the city. Magnitude of the problemను అర్థం చేసుకోవాలి. ఈ విధంగా ఎన్నో కాల్స్ చేస్తుంటారు. రెండవ విషయం ఏమంటే సెక్యూరిటీకి సంబంధించినది. ఎవరైతే అండర్ వరల్డ్ క్రిమినల్స్ వున్నారో వాళ్లు ఎప్పుడూ కూడా నార్మల్ లైన్స్‌లో సంభాషణలు చేసుకోరు. Only through these lines,conversation చేసుకుంటుంటారు పోలీసులకు దొరకకుండా ఉండేందుకు. ఇది మనకు ఒక ఛాలెంజ్‌గా మారింది. అధ్యక్షా, ఈ స్పెసిఫిక్ ఇష్యూకు సంబంధించినంతవరకు చాలా క్లియర్‌గా నేను చెప్పాను. ఇక్కడ రెండు కేసులు మెన్షన్ చేశారు. ఎవరెవరు ఇన్వాల్వ్ అయ్యారు, ఏ సమస్యలున్నాయి అనే విషయాల గురించి స్పెషిఫిక్‌గా మెన్షన్ చేశాను.

గౌరవసభ్యులు చెప్పినట్లుగా ఇన్‌వెస్టిగేషన్ జరుగుతూ ఉంది. ఇన్‌వెస్టిగేషన్‌లో రావలసిన విషయాలున్నాయి. బ్యాంక్ అకౌంట్సు చూస్తున్నారు. ఫారెన్ రెమిటెన్సెస్ కొన్ని వచ్చాయంటున్నారు. అవెలా వచ్చాయి? హవాలాలో ఎంత డబ్బు వచ్చింది? ఏ విధంగా తీసుకొన్నారు? ఇవన్నీ ఇన్‌వెస్టిగేషన్ జరుగుతున్నాయి. ఇన్‌వెస్టిగేషన్ ఇంకా పూర్తి కాలేదని సభ ద్వారా తెలియ చేస్తున్నాను. కనుక దీనికి అందరూ సహకరించాలని కోరుతున్నాను. ఇటువంటి విషయాలపై జాగ్రత్తగా ఉండాలని, చర్య తీసుకోవాలని మా సభ్యులు రెక్వెస్ట్ చేశారు. అంతేకాకుండా గవర్నమెంట్ ఇతర వ్యవహారాలలో గట్టిగా ఉండాలని కోరారు. ప్రతిపక్ష నాయకులకు సంబంధించినంతవరకు, వారి యొక్క అల్లుడు ఇందులో ఇన్‌వాల్వ్ అయ్యాడని, ఎంతవరకు నిజమో క్లారిఫై చేయాలన్నారు తప్ప వేరొకటి కాదు. మా సభ్యులు

మాట్లాడిన దానిలో తప్పు కనపడలేదు నాకు. You have got a duty to clarify because you are in public life. వారు అఫిషియల్ కారులో వెళ్లి సరండర్ అయ్యారని అన్నారు. పది కార్లున్నాయి, పది జెండాలు పెట్టుకొని, పది బల్బులు పెట్టుకొని వెళ్లారని అన్నారు. మంత్రి గారి కారో, ఇంకొకరి కారో గ్రేట్ మాల్‌కో వెళుతున్నాయనడం వేరు, పోలీస్ స్టేషన్‌కో, కోర్టుకో ముద్దాయి వెళ్లి సరండర్ కావడం వేరు. దీసీజ్ డిఫరెంట్. You must understand this one. There is a difference between these two issues. మీరు తీసుకెళ్లే వ్యక్తి, పోలీసులు అరెస్టు చేయడానికి సిద్ధంగా ఉన్న సందర్భంలో ఈ కారులో వెళ్లి అతను సరండర్ అయ్యారని మా వాళ్లు ప్రస్తావన తెచ్చారు.

దానికి సంబంధించి మీరు క్లారిఫికేషన్ ఇచ్చారు. అదెంత వరకు కరెక్ట్‌గా ఉన్నదో మీరు ఆలోచన చేసుకోవాలి. ప్రజలు ఆలోచన చేసుకుంటారని సభ ద్వారా క్లారిఫై చేయవలసిన అవసరం ఉందని తెలియచేస్తున్నాను. ఈ విషయానికి సంబంధించి సురేష్‌రెడ్డిగారు, రాజశేఖర్‌రెడ్డిగారు మాట్లాడారు. సురేష్‌రెడ్డిగారు డెఫినెట్‌గా చాలా విషయాలు చెబుతారని, కొన్ని సజెషన్సు ఇస్తారని నేను అనుకున్నాను. కాని ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగారు శాటిలైట్ ఫోన్ వాడుతున్నారు, బిన్‌లాడెన్ శాటిలైట్ ఫోన్ వాడుతున్నారని అంటుంటే, నిజంగా ఏమనాలో నాకు అర్థం కావడం లేదు. దీసీజ్ ఎ గవర్నమెంట్ ఫోన్. పర్మిషన్ ఉన్న ఫోన్. పబ్లిక్ పర్పస్ కోసం వాడే ఫోను. దానికి దీనికి లింకు పెట్టి మాట్లాడే పరిస్థితి వచ్చిందంటే, ఎంతవరకు ఏ లెవెల్‌లో ఉందో తెలుస్తుందనేది మీ ద్వారా తెలియ చేస్తున్నాను. It indicates your level of thinking.

**(అంతరాయం)**

అధ్యక్షా, డి. శ్రీనివాస్‌గారు చాలా ఉద్రేకంగా ఇంపార్టెంట్ పాయింట్‌గా డిస్కషన్‌కు లేచారు. వారు కార్లకు లైట్లు పెట్టుకోవడం గురించి కాదు. He is entitled because he has Cabinet rank. వారికి క్యాబినెట్‌మంత్రి హోదా ఉంది. రెడ్‌లైట్ పెట్టుకున్నారు. పెట్టుకోమనండి. పది లైట్లు పెట్టుకున్నారు. సరే వారేదో సమస్య ఉందంటున్నారు. పెట్టుకోమనండి. My point here is, one accused అదే రెడ్‌లైట్ పెట్టుకొని సరండర్ అవడానికి వెళ్లాడన్న దాని మీద వచ్చింది. దీసీజ్ మై పాయింట్. That is my objection. అంతకు మించి వేరేది చెప్పదలచుకోలేదు. We are leaving it to you.

**(అంతరాయం)**

Sir, ఈ కేసు యొక్క ఇంపార్టెన్సు, వివరాలు అన్నీ చెప్పలేము. సురేష్‌రెడ్డిగారు మాట్లాడుతూ నా ఇంటెన్షన్ అది కాదన్నారు. I do not want to go into that. దానికి వారు క్లారిఫికేషన్ ఇచ్చారు. గౌరవ ప్రతిపక్షనాయకులు మాట్లాడుతూ చాలా విషయాలు చెప్పారు. నేను ఊహించాను. ఈ కేసులు వారికి సంబంధించిన బంధువులు దీనిలో ఇన్‌వాల్వ్ అయి ఉన్నారని, ఇన్‌వాల్వ్ అయి ఉన్నప్పుడు ఒక పెద్ద మనసుతో ఏదైనా ఉంటే దానిని తప్పని

సరిగా ఇన్‌వెస్టిగేషన్‌కు కోపరేట్ చేస్తానని తెలియచేస్తున్నాను. లేకపోతే ఏదైనా పొరపాట్లుంటే సరి చేసుకోగలుగుతాము. వారి కుటుంబ సభ్యులుంటే వారికి గట్టిగా చెబుతారు. ఇవన్నీ వదిలి పెట్టి ఇంటెన్షనల్‌గా ప్రభుత్వం నా మీద కేసులు పెడుతుందని, పెద్ద చరిత్ర ఏదో చెబుతూ వచ్చారు.

**(అంతరాయం)**

ఆయన ఒక నిమిషం మాట్లాడుతానంటే కూర్చునేవాళ్లం. నేను కూడా కూర్చోమంటే కూర్చుంటాను. ఉన్నదానికి తప్పించుకొని ఏదో గొడవచేసి, చర్చను తప్పుదోవ పట్టించి, బయట పడతామంటే అది వేరే విషయం. You can give sufficient time to them.

**(అంతరాయం)**

**తప్పని సరిగా ఇక్కడ సి.బి.సి.ఐ.డి. వారి యొక్క అసిస్టెన్సు తీసుకుంటాము. ఇంటర్‌పోల్ యొక్క అసిస్టెన్సు తీసుకుంటాము. వియ్ విల్ టేక్ ఆల్ ది ఎసిస్టెన్సు.**

స్పీకర్ సర్, వారు ఎట్టి పరిస్థితులలో ఈ చర్చను తప్పు దోవతో మాట్లాడే ధోరణి, జవాబు ఇస్తున్నప్పుడు ఏదో రకంగా ఇందులో మాకు సంబంధం లేదని, వారు ప్రయత్నం చేయమనండి వద్దనను. The way they are handling and the way they are giving answers to these particular issues raised by our Members దాని మీద కేసులు ఆలోచన చేయాలని కోరుతున్నాను. వారి కేసుల గురించి ఎన్ని కేసులున్నాయి? ఏ విధంగా జరిగాయి? ఎవరు కేసులు పెట్టారు? మా ప్రభుత్వాలు ఉన్నప్పుడు ఎన్ని కేసులు పెట్టింది? వారి ప్రభుత్వాలు ఉన్నప్పుడు ఎన్ని కేసులు పెట్టారు? What is the matter in those cases? దీనిమీద చాలా సార్లు చర్చ జరిగింది.

ఆంధ్రరాష్ట్రంలో ప్రతి ఒక్కరికి వారి కేసుల సంగతి, చరిత్ర సంగతి, వారి కుటుంబం సంగతి తెలుసు. నేను ఇప్పుడు అందులోకి పోదల్చుకోలేదు. అధ్యక్షా, ఇప్పుడు స్పెసిఫిక్‌గా అలిగేషన్స్ పెట్టారు. నన్ను, నా కుటుంబాన్ని, మాత్రం ప్రతి సెషన్‌లో ఇబ్బంది పెడుతున్నారు. వ్యక్తిగతంగా కక్షలు తీసుకుంటున్నారు అనే విధంగా మాట్లాడారు. ఇందులో క్లియర్ కట్‌గా ఇన్‌వాల్వ్ అయిన వ్యక్తులు నాకు సంబంధంలేదు అని చెప్పుకుంటే అభ్యంతరం లేదు.

Investigation is going on. క్లియర్ కట్‌గా మీకు సంబంధించిన వ్యక్తులు గురించి, ఆ విధంగా ఇన్‌వెస్టిగేషన్‌లో చాలా విషయాలు వస్తున్నాయి. నేను ఇక్కడ కొన్ని విషయాలు చెప్పడానికి వీలులేనివి వస్తున్నాయి. తప్పనిసరిగా చర్య తీసుకోవడం జరుగుతుంది. తప్పని సరిగా ఇక్కడ సి.బి.సి.ఐ.డి. వారి యొక్క అసిస్టెన్సు తీసుకుంటాము. ఇంటర్‌పోల్ యొక్క అసిస్టెన్సు తీసుకుంటాము. వియ్ విల్ టేక్ ఆల్ ది ఎసిస్టెన్సు. తప్పనిసరిగా పొరపాటు

చేశారు. దానిపై చర్య తీసుకోవడం జరుగుతుంది. My only advice and request to Rajasekhara Reddy garu is that మీ కుటుంబం మీద వ్యక్తిగతంగా కక్ష తీసుకునే అవసరంలేదు. ఇంతకు ముందు శ్రీ జనార్దన్‌రెడ్డిగారు లీడర్‌గా ఉండేవారు. చాలామంది లీడర్లు, మినిస్టర్సుగా చేసిన వారు ఉన్నారు. ఎవరి మీద కేసులు రావడంలేదే, ఎందుకు వారి మీదలేదు. మీ మీద ఎందుకు వస్తున్నాయి. ఎందుకు ఇన్‌వాల్వ్ అవుతున్నారు. కనుక చాలా మందికి, రాజకీయాలలో అవకాశం దొరికితే, భగవంతుడు వారికి.. అదే రకంగా, వారి పార్టీ ఖర్మనో, వారి ఖర్మనో.. వారికి ఉన్న లీడర్‌షిప్ ఉందో లేదో గాని, వారిని చెప్తుతున్నారు. కనీసం ఇప్పుడు అయినా మారండి.

రాష్ట్రం కోసం మంచిపనులు చేయండి. క్రిమినల్ యాక్టివిటిస్ చేయకండి. ఈ రాష్ట్రానికి ఇటువంటి రాజకీయ నాయకత్వాన్ని ఇవ్వకండి. ఇటువంటి దొంగలు తప్పుడు పనులు చేస్తున్నారు. క్రిమినల్ ఆక్ట్సు చేస్తున్నారు అనే ధోరణిలో దయచేసి, ప్రవర్తించకుండా ఉండాలి. మీ పార్టీ పరువు – రాజకీయ నాయకత్వానికి చెడ్డపేరు వస్తుంది. ఇప్పుడు అయినా మారండి? You do good thing. ఇంతకుముందు మీ రెండు తరాలతో బాధపడింది ఈ రాష్ట్రం. మూడవతరం కుడా బాధపడాలో ఏమో నాకు అర్థం కావడం లేదు. We advise them. We guide them. ఇప్పుడు అయినా సరే, తప్పుడు పనులు చేయకుండా, ఒక మంచి వ్యక్తిగా ఉండాలి. తిండికిలేని వారు కాదు–వృత్తిలేని వారిగా చేయకూడదు. మంచిగా బ్రతకాలని నేను వారికి అడ్వయిజ్ ఇస్తున్నాను అధ్యక్షా...

**29 డిసెంబర్, 2001**

## అగ్నిమాపక కేంద్రాల మంజూరు

**ప్రశ్న: రాష్ట్రంలో ఉన్న అగ్నిమాపక కేంద్రాల సంఖ్య ఎంత? అగ్నిమాపక కేంద్రాలను మంజూరు చేయడానికి అవలంభిస్తున్న ప్రమాణాలు ఏమిటి? పెరుగుతున్న ప్రకృతి విపత్తులకు అనుగుణంగా అగ్నిమాపక విధానాన్ని మెరుగుపరచడానికి ఏవైనా ప్రతిపాదనలు ఉన్నాయా?**

అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఫైర్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్ బడ్జెట్ గురించి అడిగారు. మొత్తం ఫైర్ స్టేషన్స్ మన రాష్ట్రంలో 253 ఉన్నాయి. అందులో 232 ఫైర్ స్టేషన్స్ ఫంక్షన్ చేస్తున్నాయి. 21 ఫైర్ స్టేషన్స్ వేరియస్ రీజన్స్ వల్ల ఫంక్షన్ చేయడం లేదు. అదే విధంగా 4816 మంది శాంక్షన్డ్ స్ట్రెంత్ ఉండగా, 1284 ఖాళీలు ఉన్నాయి. ఈ డిపార్ట్‌మెంట్ పైన గవర్నమెంట్ రూ. 38 కోట్లు సంవత్సరానికి ఖర్చు చేస్తోంది. ఒక ఫైర్ స్టేషన్ రన్ కావాలంటే గవర్నమెంట్‌కు ప్రతి సంవత్సరం రూ. 25 లక్షలు ఖర్చవుతుంది. చిన్న ఫైర్ స్టేషన్స్

అయితే 16 మంది సిబ్బంది, పెద్ద ఫైర్ స్టేషన్స్ అయితే 28 మంది సిబ్బంది కావలసి ఉంటుంది. అదేవిధంగా బాబూరావుగారు 80% గుడిసెలు ఉన్న ప్రాంతాలలో 20 కిలోమీటర్ల దూరం అనే నిబంధనను రిలాక్స్ చేయాలని కోరారు. గైడ్‌లైన్స్ ఉన్నాయి. ఎక్కడయినా స్పెసిఫిక్ నెససిటీ ఉంటే గవర్నమెంట్ రిలాక్స్ చేస్తుందని తెలియజేస్తున్నాను. చీపురుపల్లి నియోజకవర్గంలోని పొందూరులో ఫైర్‌స్టేషన్ ఏర్పాటుకు సంబంధించిన జీవో గురించి అడిగారు.

ఇమీడియేట్‌గా కనుక్కొని యాక్షన్ తీసుకుంటాము. అర్బన్ ఏరియాలో వాటర్ ట్యాంకర్స్ గురించి అడిగారు. అర్బన్ ఏరియాస్‌లో కొన్ని ప్రాంతాలలో యిబ్బంది ఉంది. ఎక్కడ వాటర్ ఎవైలబిలిటి లేదో ఐడెంటిఫై చేసి ఆ విధంగా లేని చోట్ల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. రామకృష్ణారెడ్డిగారు తమ ప్రాంతంలో ఒక ఫైర్ స్టేషన్ కావాలని అడిగారు. సున్నంరాజయ్యగారు అడిగిన దానికి సంబంధించి, గౌరవ శాసనసభ్యుల రిక్వెస్ట్స్ 19 పెండింగ్‌లో ఉన్నాయి, ఫైర్ స్టేషన్స్‌కు సంబంధించి. మరొక 27 ఫైర్ స్టేషన్స్ రీసెంట్‌గా మంజూరు చేశాము. అందులో ఆరు స్టార్ట్ చేశారు. ఇంకా 21 స్టార్ట్ కావాలి. ఆ విధంగా 40 స్టేషన్స్‌కు పెండెన్సీ ఉంది. ఫైర్ ఇంజన్స్‌కు సంబంధించిన ఎక్విప్‌మెంట్ సరిగా లేని కారణంగా అప్‌గ్రేడ్ చేయడానికి, రూ.17 కోట్లు, రెండు, మూడు సంవత్సరాల్లో ఖర్చు చేయాలని అనుకుంటున్నాము. చాలా వాహనాలు పాతబడి పోయాయి. వాటిని రిప్లేస్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని మనవి చేస్తున్నాను.

**31 డిసెంబర్, 2001**

## అగ్ని ప్రమాదాల నుండి భద్రతకు సినిమా హాళ్లకు మార్గదర్శక సూత్రాలు

ప్రశ్న: **ఆంధ్రప్రదేశ్‌లోని పెక్కు సినిమా హాళ్లు అగ్నిమాపక సర్వీసు, విద్యుత్ శాఖలు జారీ చేసిన అగ్ని ప్రమాద భద్రత మార్గదర్శక సూత్రాలను పాటించడం లేని మాట వాస్తవమేనా?**

**ప్రతి సినిమా హాలులోను 50,000 లీటర్ల సామర్థ్యం గల వాటర్ స్టోరేజీ ట్యాంకు ఉండాలి. అయితే, అట్టి నీటి సామర్థ్యంలో కనీసం ఐదవ వంతు కూడా లేని నీటి ట్యాంకులు ఉంటున్న మాట కూడా వాస్తవమేనా?**

**మార్గదర్శక సూత్రాలను పాటించని సినిమాహాళ్లపై ప్రభుత్వం తీసుకోబోయే చర్య ఏమిటి?**

మేడమ్ స్పీకర్, ప్రతి సినిమాహాల్‌లో ఎ. పి. సినిమా రెగ్యులేషన్ యాక్ట్, 1970 ప్రకారం వేయి లీటర్ల నీరు అందుబాటులో ఉండే విధంగా ఒక ట్యాంక్ ఉండాలి. సఫిషియంట్ వాటర్ సప్లయ్ ఉండాలి. ఒక లీటర్ నీటి సామర్థ్యం గల 218 వాటర్ ఫైర్ బకెట్స్ ఉండాలి. అదే విధంగా

2500 నుండి 5000 లీటర్ల నీటి సామర్థ్యం గల ఫ్లోర్ ఏరియాను బట్టి, వాటర్ ఫెసిలిటీస్ కల్పించాలి. అదేవిధంగా సఫిషియంట్ స్పేస్, సఫిషియంట్ బకెట్స్ కాని, పంప్స్ కాని, extin-guishers గాని ఉండాలి. అదేవిధంగా ఒక ఎంప్లాయికి కంపల్సరీగా ఫైర్ ఫైటింగ్‌లో ట్రైనింగ్ ఇవ్వాలని కూడ యాక్ట్‌లో ఉంది. ఇవన్నీ ఉన్నవాటికే పర్మిషన్ ఇవ్వడం జరుగుతుంది. వీటన్నింటిని చూసేందుకు రెగ్యులర్‌గా ఇన్‌స్పెక్షన్స్ జరుగుతాయని మీ ద్వారా తెలియ చేసుకొంటున్నాను.

**31 డిసెంబర్, 2001**

## న్యాయస్థానాలు, కారాగారాల మధ్య వీడియో అనుసంధానం

**ప్రశ్న: కోర్టులు, జైళ్ల మధ్య వీడియో లింకేజీని ఏర్పాటు చేసిన విషయం వాస్తవమేనా?**
**అయితే, ఇప్పటి వరకూ వీడియో లింకేజి సహాయంతో పరిష్కరించిన కేసుల సంఖ్య ఎంత?**
**సదరు విధానం ఏవిధంగా పని చేస్తుంది? దాని ప్రయోజనాలేమిటి?**

మేడమ్ స్పీకర్‌గారూ, వీడియో లింకేజ్‌ను మొట్టమొదటి సారిగా హైదరాబాద్‌లో ఇంటర్ డ్యూస్ చేశాం. అదే విధంగా రంగారెడ్డిజిల్లాలో 13-11-2001 న ప్రారంభించడం జరిగింది. వీడియో లింకేజ్ ద్వారా ఇంతవరకు రాష్ట్రంలో 10,308 మంది ప్రిజనర్స్‌ను ప్రొడ్యూస్ చేయడం జరిగింది. యావరేజ్‌గా 45 మంది వీడియో లింకేజ్ ఫెసిలిటీ ద్వారా ప్రొడ్యూస్ చేయడం జరుగుతున్నది. దీనివల్ల మంచి ఫలితాలు వచ్చాయి. రాష్ట్రమంతటా దీనిని ప్రవేశపెట్టమని సభ్యులడిగారు. బడ్జెట్‌నుబట్టి ఫేజ్డ్ మ్యానర్‌గా రాష్ట్రమంతటా ఇంటర్‌డ్యూస్ చేసే ఆలోచన ఉంది. గౌరవ సభ్యులడిగినట్లుగా, ఏ ఖైదీ అయినా మాకు వీడియో లింకేజ్ ఫెసిలిటీ అవసరంలేదు, నేను పర్సనల్‌గానే వెళ్లదలచుకున్నాను అంటే, ఆ ఫెసిలిటీ కూడ ఆ ఖైదీకి ఇవ్వబడుతుంది.

ఒక్కొక్క వైపున 3 ఐ.ఎస్.డి.ఎస్. లైన్లు, ఒక వీ.సి.తో వీడియో కాన్ఫరెన్సింగ్ యూనిట్ ద్వారా జైలు, కోర్టుకు మధ్య అనుసంధాన్ని ఏర్పాటు చేయడంపై ఈ విధానం పనిచేస్తుంది. ఈ విధానం వల్ల ఖైదీలను వ్యక్తిగతంగా కోర్టులకు తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. తద్వారా ఖైదీలు పారిపాయే ప్రమాదం, రవాణా ఛార్జీలు తగ్గుతాయి. దీనివల్ల ఎస్కార్టు ఫోర్సును ఈ పని నుండి తప్పించి వారి సేవలను ఇతర విధంగా ఉపయోగించుకోవచ్చును. మేజిస్ట్రేట్‌తో పరస్పరం సంభాషించిన తృప్తిని ఖైదీ పొందుతారు.

※ ※ ※

**19 ఫిబ్రవరి, 2002**

## భారతదేశపు 50వ గణతంత్ర వార్షికోత్సవ సందర్భంగా ఖైదీల విడుదల

**ప్రశ్న: భారతదేశపు 50వ గణతంత్ర వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అనంతపురం జిల్లాలోని ఓపెన్ ఎయిర్ జైలులో 7 సంవత్సరాల కఠిన జైలు శిక్షను పూర్తి చేసిన ఖైదీలను విడుదల చేసేందుకు ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?**

**అయితే, ప్రస్తుతం ఈ విషయం ఏ దశలో ఉంది? అట్టి ఖైదీలను ఎప్పుడు విడుదల చేస్తారు?**

లేదండి.. ప్రస్తుతం అట్టి ప్రతిపాదన ఏదీ ప్రభుత్వ పరిశీలనలో లేదు. అయినప్పటికీ.. భారతదేశం 50వ గణతంత్ర వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అనంతపురంలోని ప్రిజనర్స్ అగ్రికల్చరల్ కాలనీలోని 63 మంది ఖైదీలతోపాటు వివిధ జైళ్ల నుండి 338 మంది ఖైదీలను విడుదల చేస్తూ 25-1-2000 తేదీ గల హోం (జైళ్ల.సి) శాఖ ఎం.ఎస్.నెం.18 జీవోలో ప్రభుత్వం ఇదివరకే ఉత్తర్వులు జారీ చేసింది.

గౌరవ సభ్యులు చాలా ప్రశ్నలు వేశారు. 7 సంవత్సరాల శిక్షాకాలం పూర్తిచేసిన ప్రిజనర్స్‌ను, అదే విధంగా10 సంవత్సరాల రెమిషన్ ఉన్న ప్రిజనర్స్‌ను ఏదైనా ఒక అకేషన్ వచ్చినప్పుడు రిలీజ్‌చేయటం జరుగుతుంది. ఎప్పుడో ఒక అకేషన్‌లో కాకుండా రెగ్యులర్‌గా రెవ్యూ చేసేందుకు హైలెవెల్ కమిటి ఒకటి వేసే విషయం గవర్నమెంట్ కన్సిడరేషన్‌లో ఉన్నది. త్వరలో ఈ విషయమై ఒక నిర్ణయం తీసుకుంటాము. సత్ప్రవర్తన కలిగిన ఖైదీలు 7సంవత్సరాల శిక్షాకాలం పూర్తి చేసిన పిదప రెవ్యూ చేసి గవర్నమెంట్‌కు రికమెండ్ చేస్తే వారిని రిలీజ్ చేయటానికి గాను దానిపైన ఎలాంటి ఇబ్బంది లేకుండా కొన్ని కండిషన్స్ పెట్టాము. అవి ఫుల్‌ఫిల్ చేసిన వారిని రిలీజ్ చేయటానికి అవకాశం ఉంది. కమిటీలో అధికారులను వేయబోతున్నాము. అనంతపురంలోని ఆఫీసు గురించి అడిగారు, కనుక్కుంటాను. అవసరమైతే టేకప్ చేస్తాము. పెరోల్ విషయమై మాట్లాడుతూ పోలీస్ రిపోర్ట్ రెండవసారి అడుగుతున్నారని అన్నారు. ఫస్ట్‌టైమ్ పెరోల్‌కు పోలీస్ రిపోర్ట్ తప్పనిసరిగా కావాలి. రెండవ సారి రిలీజ్ చేసేప్పుడు మరలా పోలీస్ రిపోర్ట్ అడగకుండా తీసి వేయటానికి అవకాశం ఉందేమో పరిశీలన చేసి తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాము. ప్రిజన్ డెవలప్‌మెంట్ బోర్డ్స్ కాన్స్‌స్టిట్యూట్ అయ్యాయి. ఇదే శాసనసభలో చట్టం తీసుకువచ్చాము. రూల్స్ ఫ్రేమ్ చేస్తున్నాము. తొందరలో రూల్స్ ఫ్రేమ్ చేయటం పూర్తవుతుంది.

※ ※ ※

**26 ఫిబ్రవరి, 2002**

## రాష్ట్రంలోని ఓపెన్ ఎయిర్ జైళ్లు ఎన్ని ఉన్నాయి?

**ప్రశ్న: ఓపెన్ ఎయిర్ జైళ్లలో నేరస్తుల కుటుంబీకులను అనుమతించే ఏవేని ప్రతిపాదనలున్నాయా?**

**అయితే, ఆ ప్రతిపాదన ఎప్పటికి ఖరారవుతుంది?**

ఆంధ్రప్రదేశ్‌లో రెండు ఓపెన్ ఎయిర్ జైళ్లున్నాయి. అవి అనంతపురం, రంగారెడ్డి జిల్లా చర్లపల్లి వద్ద ఉన్నాయి.

మేడమ్ స్పీకర్, గౌరవసభ్యులు అడిగినట్లుగా రెండు జైళ్లే గాకుండా ఇంకా కొన్ని ప్లేసెస్‌ను ఐడెంటిఫై చేస్తున్నాం. వంద ఎకరాలకు పైన మినిమమ్ ల్యాండ్ ఉండాలని అనుకుంటున్నాం, ఆ విధంగా ల్యాండ్ అవైలబిలిటీని బట్టి ఓపెన్ ఎయిర్ జైళ్లను ప్రవేశపెట్టాలని అనుకుంటున్నాం. ఇప్పుడు అనంతపురం జైలులో 151 మంది, చర్లపల్లి జైలులో 67 మంది ఖైదీలున్నారు. రాజమండ్రిలో ఒక మినీ ఓపెన్ ఎయిర్ జైలు ఉంది. అక్కడ అరౌండ్ 45 ఎకరాలు అందుబాటులో ఉన్నందున అక్కడ కూడా ఒకటి ఓపెన్ చేశాం, అందులో 75 మంది ఉన్నారు. ఈ జైలులో ఏ విధంగా సంస్కరణలు తీసుకొస్తారని వారు అడిగారు. ఈ మధ్య కాలంలో ఇదే హౌస్‌లో యాక్ట్ ద్వారా ఒక బోర్డును క్రియేట్ చేశాం. ఆ బోర్డుకూడా ఇప్పుడు ఫంక్షనింగ్‌లోకి వస్తోంది. టోటల్‌గా వాళ్లకు అటానమీ ఇచ్చుకుంటూ, ప్రిజనర్స్‌లో పరివర్తన తీసుకరావాలనే ఉద్దేశ్యంతో, ఎన్‌జీఓల సహాయంతో యోగా, మెడిటేషన్ కార్యక్రమాలు ప్రవేశపెట్టాం. మంచి ఫలితాలు కూడా వస్తున్నాయి. జైళ్లలో ఇంకా కొన్ని ఇండస్ట్రియల్ యాక్టివిటీస్ కూడా చేయాలని అనుకుంటున్నాం. అక్కడవాళ్లు పని చేసుకుని ఆ తర్వాత వెళ్లిపోతారు. అదే పనిని వారు గ్రామాలలో చేసుకోవడానికి, వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఇదేదో వాళ్లను శిక్షించడం కాకుండా పరివర్తన తీసుకు వచ్చే కార్యక్రమాలను పెద్ద ఎత్తున ప్రవేశపెట్టాం

> **ఇదే హౌస్‌లో యాక్ట్ ద్వారా ఒక బోర్డును క్రియేట్ చేశాం. టోటల్‌గా వాళ్లకు అటానమీ ఇచ్చుకుంటూ, ప్రిజనర్స్‌లో పరివర్తనకై ఎన్‌జీఓల సహాయంతో యోగా, మెడిటేషన్ కార్యక్రమాలు ప్రవేశపెట్టాం.**

※ ※ ※

**27 ఫిబ్రవరి, 2002**

## ప్రశ్న: హైదరాబాద్ - సికింద్రాబాద్ జంటనగరాలలోని మసీదులను పోలీసు సిబ్బంది తనిఖీ చేయడం గురించి

ఆంధ్రప్రదేశ్, ఇతర రాష్ట్రాలలోని వివిధ ప్రార్థనా స్థలాలలో మే, జూన్ 2000లో దీన్‌దార్ అంజుమన్ సంస్థ జాతివ్యతిరేక కార్యకలాపాలను పాల్పడుతున్నందుకు ఈ సంస్థను నిషేధించడమైనది. బాంబు పేలుళ్లకు పాల్పడినందున గణేష్, బోనాలు, మొహర్రంవంటి పండుగల సందర్భంగా అనేక మంది ప్రజలు గుమిగూడే మార్గాలు, ప్రార్థనా స్థలాలలో ముందు జాగ్రత్త చర్యగా కుట్రను భగ్నం చేసేందుకు పోలీసులు తనిఖీలను నిర్వహిస్తున్నారు. అట్టి చర్యలలో భాగంగా, బక్రీద్ పండుగను పురస్కరించుకొని భద్రతాపరంగా ఆ ప్రాంతాన్ని పటిష్టంగా ఉంచేందుకు, అట్టి సందర్భాలలో పెద్ద సంఖ్యలో గుమిగూడే ప్రజలకు భద్రత కల్పించేందుకు 22-2-2002, 23-2-2002 తేదీలలో కొన్ని ముఖ్యమైన ప్రార్థనా స్థలాలు, మార్గాలలో కుట్రను భగ్నం చేసేందుకు హైదరాబాద్ నగర భద్రతా విభాగం తనిఖీలను నిర్వహించింది. అట్టి పరిపాటి చర్యలో భాగంగా వారు మసీదు కమిటి సభ్యుల సహకారంతో వారి సమక్షంలోనే చౌక్ మసీదు, ఇతర ప్రార్థనా స్థలాలను తనిఖీ చేశారు. అయినప్పటికీ, తనిఖీ బృందాలు ప్రజల నమ్మకాలను గౌరవిస్తూ ప్రార్థనా స్థలాలలోకి ప్రవేశించేటపుడు కుక్కలను తీసుకువెళ్లలేదు. చెప్పులు వేసుకొని వెళ్లలేదు. గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని, అట్టి సంఘటనలు పునరావృతం కాకుండా గణేష్, బోనాలు, మొహరం వంటి భారీ ఊరేగింపుల సందర్భంగా, దేవాలయాలు, చర్చిలు, మసీదులు, గణేష్ మండపాలు, విగ్రహాలు, తరిలించే వాహనాలు వంటి వాటిని తనిఖీచేయడం జరుగుతుంది.

అధ్యక్షా, ఒక సమస్య లేకుండా సమస్యను ఎట్లా చేయాలనే దానికి ఇదొక క్లాసికల్ ఎగ్జాంపుల్. తమ ప్రాంతంలో ఉన్న మసీదుల్లో, ప్రార్థనా స్థలాల్లోకి వచ్చి చెక్ చేస్తున్నారనే దానిపై రూల్. 74లో సమస్యను లేవనెత్తారు. అవును, చెక్ చేశారని ఒప్పుకోవటం జరిగింది. పండుగలప్పుడు జనం ఎక్కువగా గుమిగూడే స్థలాల్లో యాంటీసోషల్ ఎలిమెంట్స్ బాంబ్స్ పెట్టటం చేస్తారు. గణేష్ ఉత్సవాలు, క్రిస్‌మస్, బక్రీద్, మొహర్రం మొదలైన పండుగలప్పుడు చర్చిలలో కానీయండి, గురుద్వారాలలో కానీయండి మరెక్కడైనా పోలీసులు చెక్ చేస్తారు. లాస్ట్ 2 ఇయర్స్‌లో గుంటూరులో దీన్‌దార్ అంజుమాన్ అనే సంస్థ ఎన్నో బాంబులను పేల్చారు. ఒక మసీదు వద్ద బాంబు పెడితే అక్కడ బాంబుపేలి బస్సులు పాడైన సందర్భంగా టెన్షన్స్ క్రియేట్ అయ్యాయి. యాంటీ సోషల్ ఎలిమెంట్స్ ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడతాయనే ఉద్దేశ్యంతో ప్రికాషనరీ మెజర్‌గా పోలీసులు రొటీన్‌గా చెక్ చేస్తుంటారు. ఈ రొటీన్ చెక్‌కు వీరు ఇంత పెద్ద ఉపన్యాసం ఇస్తున్నారు. I am leaving it to their wisdom. అసలు వారు ఏ ఉద్దేశ్యంతో మాట్లాడుతున్నారో నాకు తెలియదు. పోలీసులకు వేరొక ఇంటెన్షన్ లేదు. They are doing routine check-up in the best interest of the people. ఈ చెకింగ్‌కు కూడా రకరకాల కథలు అల్లి ప్రపంచ యుద్ధంలాగా సృష్టిస్తున్నారు.

ముస్లింలు అందరికీ అన్యాయం జరుగుతుందని, ముస్లిమ్‌లు అందరికీ ఏదో చేశామని అంటున్నారు. ఇక్కడున్న ప్రతి ఒక్కరు మాత్రమే కాదు భారతదేశంలోని వారందరూ నూటికి నూరుపాళ్లు సెక్యులరిజాన్ని నమ్ముకుంటారు. All people are secular. అయితే ప్రతిచోట ఒకరో, ఇద్దరో కాంప్లికేట్ చేసేవారు ఉంటారు.

Who is secular and who is not secular? Nobody can carry a certificate with them. Nobody is there to give a secular certificate. It depends upon the people. The people will give certificate who is secular and who is not secular. Everybody knows it. We very well act in the interest of the people. For the safety of the people we are doing it and in their interest. Nobody will have objection about it except one or two Hon'ble Members. I do not know what type of information they are having. Majority of the people are happy. They take the co-operation of the people. The people call the Police every time when there are festivals. The police call all the people. They take their co-operation. You have this type of mike and that - the Police tell. It is the normal duty of the Police. At the same time, during Bakrid or any other festival they seek the cooperation of the people. It is a routine thing. This is nothing extraordinary.

We all represent Muslims also. I do not like to go into deviation. Do not create confusion among the people. We are all secular. If you have any specific objection or specific incident you kindly tell me and I will take care of it జనరలైజ్ చేసి ఈవిధంగా చెప్పటం మంచిది కాదు.

I told very clearly. పోలీసులు కూడా మనుష్యులే కదా. దైవభక్తి, దైవప్రీతి వారికి కూడా ఉంటుంది కదా. ప్రార్థనా స్థలాల్లోకి వెళ్లేప్పుడు వారికి కూడా ఏవేవి పాటించాలో తెలుసుకదా. హైదరాబాదు సరౌండింగ్స్‌లో, ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో హిందువులు, ముస్లింలు కలసి దర్గాలకు వెళుతుంటారు. ఎన్నింటిలోనో వారే ముందుంటారు. హిందువులకు కూడా నమ్మకం ఉంటుంది. అటువంటి వారికి కూడా ఆ స్థలాల పవిత్రత గురించి ఆర్డర్ ఇవ్వాలా? అవసరంలేదు. మక్కా మసీదులో మొన్న ఒక ఇన్సిడెంట్ జరిగింది. ఎలా జరిగింది. How can you expect ? వారు లోపల నుండి రాళ్లు రువ్వుతూ లోపలకు ఎంటర్ అయ్యారు. We are thankful to Owaisi. He, himself, took a lot of initiative.He took a lot of pains. They have taken a lot of pains. He averted so much incident. He has done very well. We are appreciating him. The samething you kindly co-operate. In future, you kindly co-operate in this House and outside the House also.

అధ్యక్షా, ప్రభుత్వానికి కొంత బాధ్యత ఉంటుంది. ఎక్కడైనా మతకల్లోల సంఘటనలు జరగకుండా యాంటీ సోషల్ ఎలిమెంట్స్ ఎటువంటి ప్రాబ్లమ్స్ క్రియేట్ చేయకుండా

ఎప్పటికప్పుడు గమనిస్తూ అప్రమత్తతో వ్యవహరించి సమాజంలో అన్ని వర్గాల ప్రజలు సామరస్య భావంతో జీవనం కొనసాగించేలా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంటుంది. అటువంటి బాధ్యతలో భాగంగానే పోలీసులు తమ విధి నిర్వహణలో ఎవరినైనా అనుమానం వస్తే తనిఖీ చేస్తారు విచారిస్తారు. ఇటువంటివన్నీ సామాన్యమైన విషయాలు. ఇలాంటి వాటికి మతపరమైన రంగుపులిమి ప్రతి దానిని అదే దృష్టితో చూస్తే అది మంచిపద్ధతి కాదు. అందులోనూ ఒకప్రక్క ఐ.ఎస్.ఐ. ఏజెంట్లు, కాశ్మీర్ మిలిటెంట్లు మరో ప్రక్క అంతర్జాతీయ టెర్రరిస్టులు ఇలా మన దేశంలో అల్లకల్లోలం సృష్టించి అస్థిరతపాలు చేయాలని చూస్తున్న నేపథ్యంలో దేశంలోని ప్రతి రాష్ట్రంలోను నిఘా పెంచి ఇలాంటి కార్యక్రమాలను కఠినంగా అణచి మత సామరస్యాన్ని కాపాడడంలో అందరికీ బాధ్యత ఉంది. దురదృష్టం ఇప్పుడే ఒక వార్త వచ్చింది. ట్రెయిన్‌లో పోతుంటే గుజరాత్‌లో 25 మంది ట్రెయిన్ కాలి చనిపోయారని వచ్చింది.

When they were coming back from Ayodhya in Gujarat the train in which they were travelling was burnt and twenty five people died. దేశంలోనే మత కలహాల ఇష్యూస్ వస్తున్నాయి. ఇంకా వాటిని లేవనెత్తకుండా చూడాలి. కొన్ని ఆర్గనైజేషన్స్ ఉన్నాయి. సెన్సిటివ్ ఇష్యూస్ ఉన్నాయి. ఆ సంస్థలకు దేశం గురించి పట్టదు. ఏదో ఒక సమస్య తేవాలి అనుకుంటాయి. అటువంటి సంస్థలతో, వ్యక్తులతో అందరం జాగ్రత్తగా ఉండాలి. అటువంటి వ్యక్తులు వస్తే వారిని కఠినంగా ఆపాలి. దానికి యాడ్ చెయ్యకూడదు. స్మాల్ పొలిటికల్ గెయిన్ కోసం పెద్ద పెద్ద ఉపన్యాసాల ఇచ్చి, అనవసరమైన వాతావరణం, అనవసరమైన సందేశాలు బయటకు పోతే లేనిపోని సమస్యలు వస్తాయి. ఆ రకంగా కంట్రిబ్యూట్ చెయ్యరాదు. వాటిని తగ్గించే ప్రయత్నం చెయ్యాలి. వి.హెచ్.పి వారు కొన్ని కార్యక్రమాలు పెట్టుకుంటామంటే, మేము చెప్పాము, చెయ్యడానికి వీలు లేదని అన్నాము. కటౌట్స్ తీసివేయాలని బ్యానర్స్ పెడతామంటే వద్దనీ చెప్పాము. We never allowed it. పెద్దయెత్తున పోతున్నారంటే we said “Nothing doing.”

**కొన్ని ఆర్గనైజేషన్స్ ఉన్నాయి. సెన్సిటివ్ ఇష్యూస్ ఉన్నాయి. ఆ సంస్థలకు దేశం గురించి పట్టదు. ఏదో ఒక సమస్య తెస్తాయి. ఆ సంస్థలతో అందరం జాగ్రత్తగా ఉండాలి.**

**(అంతరాయం)**

లేదు లేదు. ఎవరు చేసినా ఏ పార్టీ అయినా వదిలి పెట్టము. మత సామరస్యాన్ని కాపాడవలసిన బాధ్యత మన మీద ఉంది. కేవలం ప్రభుత్వానిదే కాదు, ప్రజలందరికీ ఉంది. బాధ్యత కలిగన పొలిటికల్ పార్టీస్‌కు ఉంది. ఇది మా అప్పీల్. అనవసరంగా లేనివి ఉన్నట్లు చూపి, రెచ్చగొట్టే ప్రసంగాలు చేయరాదు. ముస్లింలు, క్రిస్టియన్లు, హిందువులు అని మతపరమైన అంశాలమీద అనుమానాలు క్రియేట్ చేసి, లేనిపోని సమస్యలు తెస్తే, ఇబ్బందులు వస్తాయి. ప్రశాంతంగా ఉందాము. మనకు డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్

ఉన్నాయి. వాటిమీద కాన్‌సెంట్రేట్ చేద్దాము. లేనిపోని అంశాలను ఇక్కడ తెచ్చి, చర్చిస్తే, బయటకు పోయి, ముస్లింలు దేశద్రోహులు అనే రకంగా వస్తాయి. అటువంటిదేం కాదు. ముస్లింలు తమ ప్రాణాలు త్యాగం చేసి దేశంకోసం అనేకమంది పోరాడుతున్నారు. ఇప్పుడు కూడా ఆ రకంగా త్యాగాలు చేస్తున్న వారున్నారు. They are still fighting. They are contributing every blood of thier body for the sake of nation building. ఇది చర్చించే అంశం కాదు. దీని గురించి ప్రత్యేకంగా చర్చించక్కరలేదు. దీనిని దృష్టిలో పెట్టుకోవాలి. We are not representing here just a particular political party or a particular group of individuals or a particular religion. అందరినీ రిప్రజెంట్ చేస్తున్నాము. అదే విధంగా ఉండాలి. ఇటువంటి సిట్యుయేషన్‌లో వేరే కథనానికి పోకుండా, బయట వాతావరణం వేడెక్కకుండా చూడాలి. దానికి కంట్రిబ్యూట్ చెయ్యరాదు. పీస్ కోసం ఎవరి స్థాయిలో వారు ప్రయత్నం చెయ్యాలి. సిట్యుయేషన్‌ను అర్థం చేసుకోవాలని, సహకరించాలని కోరుతున్నాను.

**(అంతరాయం)**

అధ్యక్షా, ఉండచ్చు. మాకు అనుమానం వస్తే తీసుకుపోయి ఉండవచ్చు. అడిగి ఉండవచ్చు. తరువాత కాదని తెలిసి వదిలారుకదా? ఏదయినా అనుమానం వస్తే అడుగుతారు. అదికూడా చెయ్యరాదంటే ఎట్లా? కలలు వస్తాయా?

అధ్యక్షా, దీనికి సంబంధించినంతవరకు లీడర్ ఆఫ్ అపోజిషన్ ఎలా అర్థం చేసుకున్నారో నాకు తెలియదు కాని, ఏదైనా మీరు చెకింగ్ చేయడానికి వెళ్లినప్పుడు తగిన ఇన్‌ఫర్మేషన్ ఉండాలి. వారెంటు ఉండాలి అని చెప్పారు. నేను ఇక్కడ చాలా స్పెసిఫిక్‌గా చెబుతున్నాను. ఇందులో ఎవరికీ ఎలాంటి అబ్జెక్షన్ ఉండడానికి వీలులేదు. ఎందుకంటే అక్కడున్న జనం పెద్ద సంఖ్యలో గుమిగూడతారు. వారి క్షేమం కోసం చేస్తున్న కార్యక్రమం. దానిని ఎవరూ కాదనడంలేదు. ఎవరిదో ఏదో వ్యక్తిగత ఇష్యూ కాదు. ఏ రకమైన ఇష్యూ లేక ఇది అడ్డుపెట్టుకుని అడగదలచుకున్నారు. ఏదో ఒకటి చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు తప్ప వారు ఎక్కడ ఏమి మాట్లాడుతున్నారో వారికే అర్థం కావడంలేదు. With best interest of the people అక్కడ వేల మంది ప్రజలు మీటింగ్ పెడతారు. లేకపోతే మేము పెడతాము. లేకపోతే రెలిజియస్ గ్యాదరింగ్స్ జరుగుతాయి. అక్కడ ఎవరైనా ఏదైనా చిన్నబాంబు పెడతారు. సెక్యూరిటీ రొటీన్ చెక్ చేయడానికి అభ్యంతరం తెలియజేస్తే ఎలా? కుక్కలతో పోతున్నారు. కాళ్లకు చెప్పులతో పోతున్నారు. అంటే లోపలకు చెప్పులతో పోకుండా చూస్తాము. అటువంటివి జరగలేదని వారు చెబుతున్నారు.

అటువంటివి జరగకుండా ఖచ్చితంగా చర్య తీసుకుంటాము. ఇది ఒక్కటే ఇష్యూ. మిగతా సమస్యలే లేవు. ఎవరో ఏదో ఒక మతానికి రిప్రజెంట్ చేస్తున్నట్లు, ఇంకొకరు ఇంకో మతానికి రిప్రజెంట్ చేస్తున్నట్లు చెప్పడం మాత్రం మంచి పద్ధతి కాదు. చాలా స్పష్టంగా చెప్పాలి. ఇంతకు ముందు ఓవైసీగారు ఉన్నప్పుడు చెబుదామనుకున్నాను. అప్పుడు మర్చిపోయాను.

వారు వచ్చిన తరువాత మళ్లీ చెబుతాను. హోంమినిస్టర్ గారికి పోలీసులు చెప్పరా అంటే ప్రతి విషయం నాకు చెప్పరు. పోలీసు ఎక్కడకు చెకింగ్ పోతున్నారో ఎవ్రీటైమ్ హోంమినిస్టర్‌కి చెప్పరు. నాకే కాదు ఏదీ ఏ మంత్రితో అన్నీ చెప్పరు. ప్రతిసారి వారు అంటుంటారు. మీ కన్సల్టింగ్ లేదని, మీ కంట్రోలు లేదని అనడం భావ్యం కాదు. ఆయన వచ్చి మళ్లీ మాట్లాడినప్పుడు చెబుతాను. అప్పుడే చెబుదామనుకుని మర్చిపోయాను.

ఇది మళ్లీ ఒకసారి చెబుతున్నాను. దీనిలో ఎటువంటి సమస్యలు లేవు. ఎవరో సంఘ వ్యతిరేక శక్తులు కొంతమంది ఏదో రకమైన సమస్యలు సృష్టించడానికి ప్రయత్నం చేస్తుంటే అలాంటి సంఘ వ్యతిరేక శక్తులను ఏ మతంలో ఉన్నా వారిపైన కఠినచర్యలు తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. ఆ బాధ్యత అందరిదీ. అ విధంగా సెక్యులరిజానికి కాని అన్ని విధాలుగా ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ ప్రభుత్వం అనేక మసీదులు రిపేర్ చేయించింది. అనేక మసీదులు కట్టించింది. ముస్లిమ్ సోదరులకు, మైనారిటీలకు మేము చేసినంత ఎవరూ చేయలేదు. ఫిగర్స్‌లో ఉన్నాయి. చూడండి. చాలా స్పష్టంగా కనపడుతుంది. ఏదీ చేయక వట్టి ఉపన్యాసాలు ఇవ్వడం మంచిది కాదు. దయచేసి దానిని తప్పు అర్థం చేసుకోకుండా ఇది మంచి కార్యక్రమం. ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయాలని అందరూ సహాయపడాలని కోరుతున్నాను.

**7 మార్చి, 2002**

## మహిళలపై నేరాల రేటు

**ప్రశ్న: ఆంధ్రప్రదేశ్‌లో మహిళలపై నేరాల రేటు పెరిగిన మాట వాస్తవమేనా? అయితే, 2001 నవంబర్ , డిసెంబర్, 2002 జనవరి మాసాలలో నమోదైన వరకట్న మరణాలు, ఆత్మహత్యలు, మహిళలపై లైంగిక వేధింపులకు సంబంధించి నమోదైన నేరాల సంఖ్య ఎంత?**

**అయితే, అట్టి దురాచాలను అరికట్టడానికి తీసుకున్న చర్య ఏమిటి?**

అవునండీ.. మహిళలపై 10 వివిధ రకాల నేరాలకు గాను 3 రకాల నేరాలు స్వల్పంగా పెరిగాయి. ఆ వివరాలు క్రింద నమోదు చేయడమైంది.

| | నవంబర్-2001 | డిసెంబర్-2001 | జనవరి-2002 |
|---|---|---|---|
| వరకట్న మరణాలు | 30 | 35 | 32 |
| ఆత్మహత్యలు | 74 | 86 | 69 |
| లైంగిక వేధింపులు | 269 | 276 | 254 |

నిందితులను అరెస్ట్ చేసి కేసులను ఛార్జ్ చేయడం ద్వారా వారిపై కఠిన చర్యలను తీసుకోవడం జరుగుతుంది.

మేడమ్ స్పీకర్, పోలీసులు తీసుకుంటున్న చర్యల ఫలితంగా ఇంపార్టెంట్ కేసులు చాలా వరకు తగ్గుముఖం పడుతున్నాయి. ఇంకా జనరల్‌గా ఇచ్చే కంప్లయింట్స్ విషయాలలో మాత్రం ఆ పర్టిక్యులర్ ఏరియాలలో వచ్చిన డౌరీడెత్స్‌లో కానీ, ఆత్మహత్యలు కానీ ఒకసారి చూసినట్లయితే.... అందులో చాలావరకు తగ్గుముఖం పట్టాయి. గత రెండు సంవత్సరాల నుండి స్పెషల్‌గా తీసుకుంటున్న ఎఫర్ట్ మూలంగా చాలా తగ్గుముఖం పట్టాయని తెలియజేస్తున్నాను. అయితే, కేసులకు సంబంధించినంతవరకు ఏడు మహిళా కోర్టులు ఉన్నాయి. వీటిపైన త్వరగా విచారణ జరిపించి చర్యలు తీసుకోవడం జరుగుతూ ఉంది. ప్రస్తుతం చాలా వరకు చట్టాలు ఉన్నాయి. ఆ చట్టాల ద్వారా వీటన్నింటిని కంట్రోల్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

అధ్యక్షా, ఇప్పుడు మాట్లాడిన గౌరవ సభ్యులు మహిళా పోలీసు స్టేషన్స్ గురించి అడిగారు. ప్రత్యేకించి మహిళలకే ఈ రోజు రాష్ట్రంలో 27 పోలీసు స్టేషన్స్ ఉన్నాయి. ఒక్క వరంగల్‌లో తప్ప ఇంచు మించు మిగతా అన్ని జిల్లాల్లో ఉన్నాయి. మిగతా టౌన్స్‌లో కూడా వీటిని పెట్టాలని అనుకుంటున్నాము. అదే విధంగా మహిళా పోలీసుల సంఖ్య 1250 మాత్రమే రాష్ట్రంలోఉన్నది. ఆ సంఖ్యను పెంచడానికి వచ్చే రిక్రూట్‌మెంట్‌లో చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. ఇప్పుడున్న కేసుల విషయంలో యాక్ట్ గురించి మరీ ముఖ్యంగా డా. ఉమ అదే విధంగా శోభానాగిరెడ్డిగారు, రాజశేఖరరెడ్డిగారు, సునీతా లక్ష్మారెడ్డిగారు కూడా మాట్లాడారు. ఇప్పుడున్న యాక్ట్ మనకు వివిధ క్రైమ్‌లలో సుప్రీంకోర్టు డైరక్షన్స్ ఇవన్నీ పగడ్బందీగా చాలా వరకు ఉన్నాయి. అయినా అవసరం అనుకుంటే యాక్ట్‌లో ఇంకా ఏదైనా మార్పు చేయాలన్న అది కూడా పరిశీలిస్తాము.

అయితే చాలా వరకు వేరియస్ రీజన్స్ కూడా దీనికి యాడ్ అవుతున్నాయి. ముఖ్యంగా కుటుంబ వ్యవస్థ బాగా దెబ్బతిని పోవడం, అదే విధంగా గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా ఉమ్మడి కుటుంబాలలో చాలా వరకు సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం అయ్యే పరిస్థితి ఇంతకు ముందు ఉండేది. ఇప్పుడు ప్రతి చిన్నదానికి కూడా ఇమీడియట్‌గా పోలీసు స్టేషన్‌కు రావడం జరుగుతున్నది. ముఖ్యంగా పోలీసులే దీనిని డీల్ చేయడంకంటే కౌన్సిలింగ్ సెంటర్స్ పెడితే బాగుంటుందనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అన్ని రెవిన్యూ డివిజన్స్‌లో కౌన్సిలింగ్ సెంటర్స్ ఎన్.జి.ఓ. లతో పెడితే డైరెక్ట్‌గా ఇమీడియట్‌గా ముందు అక్కడనే పరిష్కారం అవుతాయి కానీ పోలీసు స్టేషన్‌కు రావడం, పోలీసులు కేసు బుక్ చేయడంతో రకరకాలైన కంప్లెయింట్స్ వస్తున్నాయి. ఇంతకు ముందు డా॥ రాజశేఖరరెడ్డిగారు చెప్పినది నేను కాదని అనను. ఇలాంటివి వస్తూ ఉంటాయి. ముందు కౌన్సిలింగ్ సెంటర్స్ ఉంటే కౌన్సిలింగ్ సెంటర్స్‌లో చాలా వరకు పరిష్కారం అయ్యే అవకాశం ఉంటుంది.

విశాఖపట్టణంలోని కౌన్సిలింగ్ సెంటర్‌లో ఒక ప్రొఫెసర్, ఒక అమ్మాయి వాళ్లందరు కూర్చుని సమస్యలు విని పరిష్కారం చేస్తున్నారు. వచ్చిన వాళ్లలో చాలా కుటుంబాలు మొదట్లో విడిపోతామనకున్న వాళ్లు కూడా మరల కలిసి ఉంటున్నారు. మధ్య, మధ్యలో వస్తూఉంటారు.

మనం కూడా ఎప్పుడైనా ఆ ప్రాంతానికి వెళ్లినప్పుడు పలకరిస్తూ ఉంటాము. ఆ విధంగా కౌన్సిలింగ్ సెంటర్స్‌లో చాలా కేసులను విజయవంతంగా చేయగలుగుతున్నారు. ఈ విధంగా అన్ని రెవిన్యూ డివిజన్స్‌లో కౌన్సిలింగ్ సెంటర్స్ పెట్టినట్లయితే చాలా వరకు కేసులు పరిష్కారం అవుతాయి. వాళ్లకు ఇంటరెస్ట్ ఉంటుంది. ఇటు పోలీసులకు కూడా భయం ఉంటుంది. ఇమీడియట్‌గా కౌన్సిలింగ్ సెంటర్ నుంచి వాళ్లు రిఫర్ చేస్తూఉంటారు. ఇమీడియట్‌గా వాళ్లు కేసు రిజిస్ట్రేషన్ చేయడం, ఏమి జరుగుతూ ఉన్నదనేది కూడా కొంతవాచ్ ఉంటుంది. ఈ విధంగా కౌన్సిలింగ్ సెంటర్స్‌లో క్రూషియల్ రోల్స్ ప్లే చేయడానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా కౌన్సిలింగ్ సెంటర్స్ అన్ని రెవెన్యూ డివిజన్స్‌లో పెట్టమని మేము మొన్న జరిగిన రివ్యూ మీటింగ్‌లో చెప్పాము.

ఎందుకంటే గ్రాడ్యువల్‌గా ఒక్కొక్క పోలీసుస్టేషన్ లిమిట్స్‌లో పోలీసుస్టేషన్ ప్రెమిసెస్‌లో గాకుండా ఇంకో ప్రదేశంలో పెట్టినట్లయితే మంచి ఫలితాలు వస్తాయని అనుకుంటున్నాము. ఆ విధంగాపెట్టాలని అనుకోవడం జరుగుతున్నది. ఇది మొత్తం ఓవరాల్‌గా ట్రెండ్ అనేది మాత్రమే. ఎందుకంటే ఇప్పుడు చాలామందిలో ఇంతకుముందులాగా గాకుండా వివిధ రకాలైన యాక్టివిటీస్ పెరిగిపోయాయి. చాలామంది మహిళలు బైటకు వస్తున్నారు. దానితో మనకు ఈ సమస్యలతో బాటు సమాజంలో ఉన్న ఇతర సమస్యలు యాడ్ అవుతున్నాయి కనుక దానిపైన ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలి అనుకుంటున్నాము. తప్పనిసరిగా యాక్ట్‌కు సంబంధించి ప్రస్తుతం ఉన్న యాక్ట్ సరిపోతుందా లేక ఇంకా దానిలో ఏమైనా కొన్ని మార్పులు, చేర్పులు తీసుకు రావలసిన అవసరం ఉన్నదా అనేది తప్పనిసరిగా పరిశీలిస్తామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

**9 మార్చి, 2002**

## ఏకీకృత పోలీసు చట్టాన్ని ప్రవేశపెట్టుట

**ప్రశ్న: రాష్ట్రంలోని అతి పెద్ద, చిన్న చట్టాలను సవరించడానికి ఏకీకృత పోలీసు చట్టాన్ని ప్రవేశపెట్టే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?**

**అయితే, అందుకు గల కారణాలేమిటి? ఇది ఎప్పటికి పూర్తవుతుంది?**

మేడమ్ స్పీకర్‌గారూ, గౌరవసభ్యులు వివేకానందరెడ్డిగారు మాట్లాడుతూ యాక్టులు చేస్తుంటారు గాని వాటి అమలులో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనే విషయం చెప్పారు. ఇక్కడ ఇండియన్ పోలీసుయాక్ట్, తదితర చట్టాలన్నీ కూడా మనకు స్వాతంత్ర్యం రాక ముందున్నవి, ఆరోజు బ్రిటిష్‌వారు చేసిన చట్టాలను మనం అమలు చేస్తున్నాం. నిజాం పరిపాలనలో అమలు చేసిన చట్టాలు కూడా అమలులో ఉన్నాయి. ఆనాడున్న పరిస్థితులు, అప్పటి పోలీసుల పాత్రవేరు. ఈనాడున్న మోడ్రన్ సొసైటీలో పోలీసుల పాత్రవేరు. దానికి అనుగుణంగా వారు దీనిలో కనీస ప్రయత్నం కూడా చేయలేదు. మన రాష్ట్రంలోని ఆంధ్ర ఏరియా పోలీసుయాక్ట్ 1859

సంవత్సరంలో ఉన్న యాక్ట్ అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ – తెలంగాణా పోలీసుయాక్ట్ 1919 సంవత్సరంలో ఉన్నది, సిటీ పోలీసుయాక్ట్ 1938లో ఉన్నది. ఇవే గాకుండా మైనర్ యాక్టులు, 1888వ సంవత్సరంలో చేసిన మద్రాసు పోలీసు యాక్ట్ ఇప్పుడు అమలులో ఉన్నది. ఏ.పి.టౌన్ న్యూసెన్స్ యాక్ట్ 1909లో చేసినది ఇప్పుడు అమలులో ఉన్నది.

వంద సంవత్సరాల క్రితం చేసిన చట్టాలు గనుక వీటికి కాంప్రెహెన్సివ్‌గా, ఈనాడు ఉన్న సొసైటీ యొక్క రిక్వైర్‌మెంట్సుకు అనుగుణంగా ఉన్న కాంప్రెహెన్సివ్‌యాక్ట్‌ను తీసుకురావాలనే ప్రయత్నంతో మొదలుపెట్టాము ఆల్‌రెడీ దీనికి ఒక స్వరూపం కూడా తీసుకొచ్చాం. కేబినెట్‌లో కొంత చర్చ చేశాం. ఎందుకంటే చాలా మార్పులు ఉంటాయి. ముఖ్యమైన యాక్ట్ గనుక ఒకసారి ప్రతిపక్షనాయకులతో చర్చించి, వారి అభిప్రాయాలను తీసుకున్న తర్వాతనే యాక్టు తీసుకరావాలనే అభిప్రాయంతో వున్నా. ఇది ఆ స్టేజ్‌లో ఉందని తెలియజేస్తున్నాను. ఇందులో అన్ని మైనర్, మేజర్ యాక్టులు మెర్జ్ చేసి కాంప్రెహెన్సివ్‌గా ఒక సింగిల్‌యాక్ట్‌ను తీసుకురావాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది.

**నేషనల్ పోలీస్ కమిషన్ ఇచ్చిన రెకమెండేషన్స్‌ను దృష్టిలో పెట్టుకుని వాటిని కూడా పరిగణనలోకి తీసుకుంటున్నాము. పోలీసు ఎకౌంటబిలిటీని పెంచాలని అనుకుంటున్నాం.**

One relating to rural areas and another relating to urban areas. ఆ విధంగా చేయాలి. అదేవిధంగా అనవసరమైన అధికారాలు కొన్ని ఉన్నాయి. వాటిని ఏ విధంగా తీసేయాలి? అదేవిధంగా అవసరం ఉన్న అధికారాలు కొన్ని పెట్టాము. ఈనాడున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈ సొసైటీకి ఇంకా ఏమైన అధికారాలు ఇవ్వడమా? అనవసరమైన అధికారాలను తొలగించడమా అనే దిశలో ఆలోచన చేస్తున్నాం. అదే విధంగా నేషనల్ పోలీస్ కమిషన్ ఇచ్చిన రెకమెండేషన్స్‌ను దృష్టిలో పెట్టుకుని వాటిని కూడా పరిగణనలోకి తీసుకుంటున్నాము. ముఖ్యంగా పోలీసు ఎకౌంటబిలిటీని పెంచాలని అనుకుంటున్నాం. దానికి కావలసిన పబ్లిక్ గ్రీవెన్స్ అథారిటి సెల్‌ను పెట్టాలని అనుకుంటున్నాం. ఎందుకంటే పోలీసుల పైన కంప్లైయింట్లు వచ్చినపుడు వాటిని పోలీసులే విచారణ చేయడం అన్నది అనేక విమర్శలకు దారి తీస్తున్నది. కాని రిటైర్డ్ జడ్జి అధ్యక్షతన కొద్ది మెంబర్స్ ముఖ్యంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, అదేవిధంగా అడిషనల్ డి.జి.పి. ర్యాంకు అధికార్లతో ఒక కమిటీని ఏర్పాటు చేసి పోలీసులు ఎక్సెస్‌గా ప్రవర్తించినా, వారిపై ఫిర్యాదులు వచ్చినా అవన్నీ కూడా అథారిటీకి వెళ్లి సాల్వ్ చేసుకునే విధంగా, అథారిటీ ద్వారా రికమెండేషన్స్‌ను గవర్నమెంటుకు పంపేలా ఇన్‌కార్పోరేట్ చేస్తున్నాం.

అదేవిధంగా ఇప్పుడు సైబర్ క్రైమ్స్ వస్తున్నాయి. ఆనాడు వీటిని ఊహించలేదు. ఈ విధమైన నేరాలు వస్తున్నాయని వీటినంతా కూడా ఇందులో పొందుపరచడం జరుగుతోంది. వివేకానందరెడ్డిగారు మాట్లాడుతూ, కోఆపరేటివ్ యాక్టులో ఏమి చేశారని అంటున్నారు. ఈ రోజు మనం పోలీసుల నుంచి చాలా ఎక్స్‌పెక్టు చేస్తున్నాం గాని వారికి ఉన్న సమస్యలు, పరిమితులు

మనం అర్థం చేసుకోం. ఏదైనా సమస్య వచ్చినపుడు దాన్ని ఏదో విధంగా పరిష్కారం చేయమని ఒత్తిడి తీసుకురావడం జరుగుతోంది, ఫలితంగా చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తోంది. విమర్శలకు గురవుతున్నారు. కాని వారికున్న పరిమిత అవసరాలు తీర్చకుండా, పరిమిత అధికారాలు కూడా ఇవ్వడం లేదు. ఏదైనా పవర్స్ ఇస్తే తప్పనిసరిగా వారికి ఎకౌంటబిలిటీ ఉంటుంది. ఉదాహరణకు ఒకటి చెబుతున్నాను. ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ యాక్ట్ ఎక్కడా లేదు. ఫైనాన్స్ కంపెనీలు మోసాలు చేస్తుంటే అర్థం కాని పరిస్థితి ఉన్నది. ఆ విధంగా ప్రతిరోజూ ఎన్నో వస్తుంటాయి. వాళ్ల ప్రాపర్టీస్ సీజ్ చేయడం కాని ఏమి చేయాలో అనేదాని మీద సరిగా పట్టించుకోక ఇష్టానుసారంగా ఫైనాన్స్ కంపెనీలు పుట్టగొడుగుల్లాగా రాష్ట్రంలో వచ్చిన సంగతి అందరికీ తెలుసు. అప్పుడు నేను రెవెన్యూ మంత్రిగా వున్నాను.

ఏ డిపార్టుమెంటు చేయాలనేది కూడా నాకు తెలియదు, అయినా నేను ఇనీషియేషన్ తీసుకుని మేము చేస్తామని ఈ యాక్టుని తీసుకొచ్చాం. Today, what is the situation? ఈ రోజు70 నుంచి 80 శాతం బోగస్ ఫైనాన్స్ కంపెనీల మీద చెక్ వచ్చింది. దాని మూలంగా చాలా బోగస్ కంపెనీలు తగ్గిపోయాయి. అదేవిధంగా ఏవైనా ఫైనాన్స్ కంపెనీలు, లేదా కో ఆపరేటివ్ బ్యాంకుల్లో జరుగుతున్న ఫ్రాడ్స్ కూడా under this Act, we are able to seize the properties. దాని ప్రకారం కాస్త భయం ఏర్పడింది. ఉన్న ప్రాపర్టీలను తీసుకోవడానికి అధికారం వచ్చింది. ఈ విధంగా చట్టం చేయకపోతే ఏ అధికారంతో, ఏ ప్రొవిజను క్రింద మనం చర్యలు తీసుకోవాలో తెలియదు. సమాజంలో చోటు చేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా మనం చట్టంలో మార్పులు తీసుకురాకపోతే అనార్కీ వస్తుంది. ఎవరికి తోచినట్లు వారు చేసుకుంటూ పోతారు. అందుకే ఈ ప్రయత్నం చేస్తున్నాం. ఇది చాలా ముఖ్యమైన యాక్ట్ గనుక అందరితో ఒకసారి చర్చించి, ఫైనల్‌గా ఈ హౌస్ ముందుకు వస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాం.

మేడమ్ స్పీకర్‌గారు, మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ 7 సంవత్సరాల క్రితం వారు హోమ్ మినిష్టర్‌గా ఉన్నప్పుడు ఈ ప్రయత్నం చేశానని చెప్పారు. దానికి నేను అభినందిస్తున్నాను. అయితే పూర్తిగా యాక్ట్ తీసుకురాలేక పోయారు. కాకపోతే దీనిలో ఇప్పటికే చాలా మార్పులు వచ్చాయి. ఈనాడు ఉన్న యాక్ట్‌లో ఇంకా చాలా ఇన్‌కార్పొరేట్ చేయవలసిన అవసరాలు ఏర్పడ్డాయి. ముఖ్యంగా ఆ సైబర్ క్రైమ్స్ కానీ, అదేవిధంగా ఫైనాన్స్ కంపెనీలకు సంబంధించిన వ్యవహారాలుకానీ, అదేవిధంగా ఫిర్యాదులు వస్తూ ఉంటే ఏ విధంగా వాటిని హాండిల్ చేయాలి, అదేవిధంగా సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్‌కు అనుగుణంగా ఏ విధంగా మార్పులు తీసుకు రావాలి అనేది ఆలోచించి టోటల్‌గా చాలా మార్పులు ప్రవేశపెట్టి ఒక డ్రాఫ్ట్ ప్రిపేర్ చేశాము. దీని విషయంగా త్వరలో అందరితో చర్చ చేస్తామని చెప్పడం జరిగింది. ఓవైసీగారు మాట్లాడుతూ what are the salient features of the Act అని అడిగారు. నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా అపోజిషన్ లీడర్స్‌తో చర్చ చేసిన తరువాతనే దీనిలో ప్రవేశపెడతాము.

ఆ టైమ్‌లో తప్పనిసరిగా అందరికి డ్రాఫ్ట్ బిల్లు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. విజయరామారావుగారి యాక్ట్ అని అన్నారు. అది యాక్ట్‌కాదు. పోలీసు

మాన్యువల్ తయారు చేయడానికి వారి ఆధ్వర్యంలోవారు ఇచ్చిన దానిని కూడా అప్‌గ్రేడ్ చేశాము. అప్‌డేషన్ ఆఫ్ మాన్యువల్ అందరికి రిలీజ్ చేయడం జరిగింది. పోలీసు అకౌంటబులిటీని పెంచడానికి పబ్లిక్ గ్రీవెన్స్ సెల్ ఒకటి ఏర్పాటు చేస్తున్నాము. ఆ విధంగా యాక్ట్‌లో ఒక ప్రొవిజన్ పెట్టడం జరిగింది. ఏదైనా కంప్లైయింట్స్ వచ్చినా ఆ సెల్ ద్వారా న్యాయం పొందడానికి పబ్లిక్‌కు ఒక డిఫరెంట్ ఛానల్ కూడా ఉంటుంది. అది డి.జి.కి గాకుండా ఇండిపెండెంట్ అథారిటీ ఉంటుంది. అక్కడ న్యాయం జరగడానికి మనకు ఆటోమాటిక్‌గా ఏది వచ్చినా అక్కడకు వెళ్లడానికి ప్రజలకు అవకాశం ఉంటుంది. అదేవిధంగా నర్సింహయ్యగారు ఆర్థిక నేరాల గురించి చెప్పారు. ఆర్థిక నేరాలు ఇందులో పొందుపరచడం జరుగుతూ ఉన్నది. కాకపోతే వాళ్లు సమాచారం కావాలని అనుకుంటే సపరేట్ క్వశ్చన్ వేస్తే చెబుతాను.

I am not aware as to which Bill he is talking about. What I am aware of it టోటల్‌గా మాకున్న డిపార్ట్‌మెంటల్ ఎక్సర్‌సైజ్ కొంత చేసిన తరువాత కమిటీ కన్సిడర్ చేసింది. అప్పుడు మైసూరారెడ్డిగారు ఉన్నప్పుడు కూడా వారితో చర్చచేశారు. ఫైనల్లీ చాలా మీటింగ్స్ ఏర్పాటు చేశాము. ఈ డిఫరెంట్ కమిషన్స్ రిపోర్టు పర్సనల్‌గా నేను కూడా చదివాను. చాలా మార్పులు దీనిలో తీసుకువచ్చాము. ఫైనల్‌గా అది క్యాబినెట్ స్టేజ్‌కి వచ్చేసింది. అందరితో చర్చ చేసిన తరువాతనే ఇక్కడ ప్రవేశపెట్టాలని అనుకుంటున్నాము. చాలా ఛేంజెస్ ఇందులో మనకు కనబడుతున్నాయి. ఈ ప్రజెంట్ డే రిక్వైర్‌మెంట్‌కు అనుగుణంగా డెమక్రటిక్ స్పిరిట్‌ను దృష్టిలో పెట్టుకుని దీనిని డ్రాఫ్ట్ చేయడం జరుగుతూ ఉన్నది. అందరితో చర్చ చేసిన తరువాత ప్రవేశపెడతాము.

**15 మార్చి, 2002**

**ప్రశ్న: రాష్ట్రంలో ప్రత్యేకంగా జంటనగరాలలోను ముఖ్యమైన పట్టణాలలో రోడ్లను వెడల్పు చేసినప్పటికీ విపరీతంగా ట్రాఫిక్ సమస్యలు పెరిగిన విషయం వాస్తవమేనా?**

**అయితే, ఆ సమస్యలను పరిష్కరించడానికి తీసుకోదలచిన చర్యలు ఏమిటి?**

అధ్యక్షా, గౌరవసభ్యులు తెలియచేసినట్లుగా ట్రాఫిక్ అనేది ప్రధానమైనటువంటి సమస్యగా తయారు అయినది. ముఖ్యంగా హైద్రాబాదులో రోజు రోజుకి పెరిగిపోతున్న వెహికల్స్ మూలంగా చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఇది వాస్తవం. ఇప్పటికే 11లక్షల వెహికల్స్ వచ్చాయి, ప్రతి సంవత్సరం లక్ష వెహికల్స్ ఇంకా హైద్రాబాదులో యాడ్ అవుతున్న మూలంగా సమస్యలు పెరిగిపోతున్నాయి. ఒక డిపార్టుమెంటే కాకుండా పోలీసుతో బాటు ఎంసిహెచ్, హుడా, ట్రాన్సుపోర్టు, ఆర్అండ్‌బి, వాటర్‌వర్క్సు, ఆర్‌టిసి, ట్రాఫిక్ పోలీస్ వీళ్ల అందరి కోఆర్డినేషన్‌తో ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ విధంగా రెగ్యులర్‌గా మీటింగ్ పెట్టుకొని ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో వాటిని పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తున్నాము. అదే

విధంగా రాష్ట్రంలో ఇతర ప్రాంతాలలో ఇదేవిధమైన ఇంటర్ డిపార్టుమెంట్సుతో కోఆర్డినేషన్ చేసుకోమని చెప్పడం జరిగింది. ఇంకా సమస్య మాత్రం చాలా తీవ్రంగా ఉంది. బాగా ఇంప్రువ్‌మెంటు చేయమని ట్రాఫిక్ ఇంజనీర్సును కూడా సిగ్నల్ సిస్టమ్‌ను, వాటి అన్నిటిని పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకొవడం జరుగుతుంది. కొన్ని ఫలితాలు ఇప్పుడిప్పుడే వస్తున్నాయి, ఇంకా ఇంప్రూవ్‌మెంటు చేయాలని ఆలోచన ప్రభుత్వానికి ఉంది. మ్యాన్ పవర్‌ని కూడా పెంచడం జరుగుతుందని మీ ద్వారా తెలియ చేస్తున్నాను.

అలాగే రోడ్డును ఉపయోగించే వారిని చైతన్య వంతులను చేసే చర్యలను, ట్రాఫిక్ నియంత్రణ కోసం అవసరమయిన ఇంజనీరింగ్ సంబంధ చర్యలను అధికం చేయటమవుతున్నది. వీటికి అదనంగా, అమలు చర్యలను కూడా తీవ్రతరం చేయడమయింది. గత సంవత్సరం మోటారు వాహన చట్టం క్రింద 9,05,947 కేసులను బుక్ చేయడమయింది.

**15 మార్చి, 2002**

**ప్రశ్న: అనంతపురంజిల్లాలో చీనీ తోటల (బత్తాయి చెట్లు) ను ఫ్యాక్షనిస్టులు ధ్వంసం చేసిన విషయం వాస్తవమేనా?**
**అయితే, ఆ తోటల రైతులకు ఏదైనా నష్టపరిహారం చెల్లించారా?**

గౌరవసభ్యులు చెప్పినట్లు ముఠా నాయకులు మనుషులను చంపటమే కాకుండా ఈ మధ్య కాలంలో తోటలన్నింటినీ నరికివేయటం చేస్తున్నారు. అవతలి వారిని ఆర్థికంగా క్రుంగదీయాలనే ఉద్దేశ్యంతో ఈ విధంగా తోటలను నరకటం ఒక పద్ధతి ప్రకారం చేపడుతున్నారు. వీటిని అరికట్టటానికి ఇప్పుడు ఉన్న చట్టాలలో సరైన ప్రొవిజన్స్ లేవు. అనంతపురం ఎస్.పి. గారు కొన్ని రికమండేషన్స్ చేస్తూ గవర్నమెంట్‌కు లెటర్ వ్రాశారు. ఇప్పుడు ఉన్నటువంటి ల్యాండ్, ట్రీస్, వాటర్ ఆర్డినెన్స్‌లో ప్రాపర్ ప్రొవిజన్స్ లేవు కాబట్టి ఇటువంటి క్రిమినల్ చర్యల విషయంలో పోలీసులకు అధికారాలు కలుగచేయాలని చెప్పారు. అది గవర్నమెంట్ పరిశీలనలో ఉన్నది. ఇదే హౌస్‌లో రేపు యాక్ట్ రాబోతోంది. యాక్ట్‌లో ప్రొవిజన్స్ మార్చి కొన్ని పవర్స్ ఇవ్వటం జరుగుతుంది. ఇది చాలా నీచమైన కార్యక్రమం. మనం తోటల పెంపకాన్ని పెద్దయెత్తున ప్రోత్సహిస్తున్నాము. అనంతపురం వంటి జిల్లాలో, కరువు కాటకాలతో బాధపడుతున్న ఇటువంటి జిల్లాల్లో కష్టపడి పండించుకుంటున్న తోటలను నరికి వేయటం అనేది చాలా తీవ్రమైన చర్య. దానికి కావలసిన ప్రొవిజన్స్ ఈ యాక్ట్‌లో పెడతామని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

నార్మల్‌గా ట్రీ కటింగ్‌కు సంబంధించి యాక్ట్‌లో సరైన ప్రొవిజన్స్ లేవు. దానికి కావలసిన ప్రొవిజన్స్ సెపరేట్‌గా ఇన్‌కార్పొరేట్ చేస్తాము. క్రిమినల్ ఇంటెన్షన్‌తో పెద్ద యెత్తున ఈ విధంగా చేసినట్లయితే మీరు చెప్పినటువంటి ప్రొవిజన్స్ పెట్టటానికి అవకాశం ఉన్నదేమో లా డిపార్ట్‌మెంట్

నుండి ఒపీనియన్ తీసుకుంటాము. ఎప్పుడైతే దీనికి సివియర్ పనిష్‌మెంట్ పెట్టామో అప్పుడు ఇటువంటి నేరాలు తగ్గటానికి అవకాశం ఉన్నది. ఐ.పి.సి.ని అమెండ్ చేయాలంటే గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపాలి.ఆల్‌రెడీ ఇప్పుడు, ఈ హౌస్‌లో, ఇదే సమావేశంలో ఒక యాక్ట్‌ను తీసుకు రావటానికి ప్రయత్నం చేస్తున్నాము. లా డిపార్ట్‌మెంట్ ఒపినియన్ కూడా తీసుకుని మీరు కోరిన కఠిన శిక్షను ఇందులో ఇన్‌కార్పొరేట్ చేస్తాము. సెలెక్ట్ కమిటీ నుండి రిపోర్ట్ వచ్చింది. ఇదే సభలో పెట్టాలని ప్రయత్నిస్తున్నాము. రెండు, మూడు రోజుల్లో సభలో పెడతామని అంటున్నారు. సెలెక్ట్ కమిటి రిపోర్ట్‌లో ఈ ప్రొవిజన్స్ ఖచ్చితంగా పెడతాము.

మేడమ్ స్పీకర్, గౌరవ సభ్యులు చెప్పిన విషయం మా దృష్టికి కూడా వచ్చింది. దీనిపై ఇన్వెస్టిగేషన్ కూడా జరుగుతోంది. దోషులపై ప్రాపర్ యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది.

**16 మార్చి, 2002**

## హైదరాబాద్ అల్లర్లపై

మేడమ్ స్పీకర్‌గారూ, నిన్న జరిగిన సంఘటనలు మీరు చూసారు. నిన్న ఏ విధమైన సంఘటనలు జరిగాయి అనే దానికి సంబంధించి అన్ని పత్రికలూ రిపోర్ట్ చేసాయి. ఆ సంఘటనలపై ఈనాడు ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చారు. దానిపైన నేను ఇమ్మీడియట్‌గా ఏమీ స్టేట్‌మెంట్ ప్రిపేర్ చేసుకోలేదు. కాని ఒక్క విషయం చెప్పదలచుకున్నాను. ఒక వైపున అవుట్ సైడ్ లేనిపోని అపోహలూ, అనేక సమస్యలూ ఉన్నాయి. హైదరాబాదు నగరంలో కాని, ప్రత్యేకించి పాతబస్తీలో కాని ప్రజలెవరూ అల్లర్లను కోరుకోవడం లేదు. వారు ప్రశాంతమైన వాతావరణం ఉండాలనే కోరుకుంటున్నారు. నిన్న వాలంటరీ ఆర్గనైజేషన్స్ ఇన్‌క్లూడింగ్ మహిళలు ఏ విధంగా అల్లర్లు జరగకుండా పోలీసులతో సహకరించారో మనకు తెలుసు. ఆ విధంగా హిందువులు కాని, ముస్లిమ్స్ కాని అన్నదమ్ములలాగ ఉండాలనే భావనతో ఉన్నారు. ఇక్కడ మీరు అనవసరంగా ఏదోచెప్పి, ఒకరిపైన మరొకరు అనవసరమైన విషయాలను రెయిజ్ చేసి అపోహలు సృష్టించవద్దు.

> **ప్రజలెవరూ అల్లర్లను కోరుకోవడం లేదు. వారు ప్రశాంతమైన వాతావరణం ఉండాలనుకుంటున్నారు. నిన్న వాలంటరీ ఆర్గనైజేషన్స్ ఇన్‌క్లూడింగ్ మహిళలు అల్లర్లు జరగకుండా సహకరించారు.**

నిన్నరాత్రి అంతా మాకు నిద్రలేదు. ఆ ఏరియాలో ఉండే ఆఫీసర్స్ కూడా నిద్రపోకుండా పనిచేసారు. ఇప్పుడు ఎగ్జామ్స్ అవుతున్నాయి. చిన్న పిల్లలు ఎగ్జామ్స్ వ్రాస్తున్నారు. ఆ విధంగా ప్రశాంతకరమైన వాతావరణాన్ని కలుగజేయడానికి అన్ని ప్రయత్నాలూ జరిగాయి. దానిపైన ఇక్కడే డిస్కషన్ పెట్టి హిందువులకు రక్షణ లేదని వీరు, ముస్లిమ్‌లకు రక్షణ లేదని వారు అంటున్నారు. అందుకని అధ్యక్షా, బి.జె.పి., ఎం.ఐ.ఎం. వారిని కామ్‌గా ఉండమనండి. వారు ఇక్కడ లేనిపోని

సమస్యలు సృష్టిస్తున్నారు. ప్రతి ఒక్కరూ అన్నదమ్ములలాగ కలసి మెలసి ప్రశాంతంగా ఉండాలని కోరుకుంటున్నారు. రాజకీయంగా ఎవరు చేసినా, అనవసరమైన ఇబ్బందులు ఏర్పడతాయి. ఆ విధంగా చేయడం చాలా పొరపాటు. Let them cooperate with the Government. ఆ విధంగా చేయమని చెప్పండి కాని ఇంకా ఇందులో అనవసరమైన సమస్యలను సృష్టించి ఉన్న వాతావరణాన్ని వేడెక్కించి, సమస్యలను పొడిగించడం భావ్యంకాదు. ఇది నా రిక్వెస్ట్. Let them cooperate with the Government. అన్ని విధాలుగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది, సభ్యులందరినీ సహకరించమని కోరుకుంటున్నాను.

**(అంతరాయం)**

నేను ఎప్పుడూ కూడా వ్యక్తిగతంగా ఎవరినీ ఏమీ అనలేదు. ఒకే విషయం చెప్పాను. ఆల్‌వేస్ హౌజ్‌లో డిబేట్ వస్తే మేమంతా ముస్లిం ప్రతినిధులుగా ఎం.ఐ.ఎం.వారు, మేమంతా హిందూ ప్రతినిధులుగా బిజేపి వారు అదే విధంగా ఇద్దరూ మాట్లాడడం పద్ధతి కాదని చెబుతున్నాను. I stand by it. ఎవరూ కూడా కొట్లాడాలని, తగాదాలు పెట్టాలనీ అనుకోవడం లేదు. అనవసరమయిన విషయాలకు వెళ్లడం, విషయాలను కాంప్లికేట్ చేయడం, ఆ విధంగా మాట్లాడడం పద్దతి కాదు. MIM represents certain section of the people. BJP also represents certain section of people. We represent both. కాంగ్రెస్ వారందరూ, ఇక్కడున్న వారందరికి చెప్పేదేమంటే, ఆలోచన చేస్తే సమస్యలు పరిష్కారమవుతాయి తప్ప ఇంకొకటి కాదు. ఆ విధంగా ఉండమని చెబుతున్నాను. నేనన్న ఆ మాటలకు నేను కట్టుబడి ఉన్నాను.

ప్రతీ దానికి మేము హిందువులకు ప్రతినిధులుగా హిందువులకు అన్యాయం జరిగినట్లుగా, ముస్లింలకు ప్రతినిధులుగా ముస్లింలకు అన్యాయం జరుగుతున్నట్లుగా మాట్లాడడం మంచిది కాదు. పొలిటికల్ పార్టీస్ ఒక బాధ్యతతో మనం అంతా కూడా అబొవ్‌రిలీజియస్‌గా, అబొవ్‌ఇండివిడ్యుల్‌గా రైజ్ కావాలి. ఇటువంటి ఇష్యూస్ వచ్చినప్పుడు వాటిని ప్రక్కన పెట్టాలి. ప్రశాంత వాతావరణంలో ఆలోచన చేసి వదిలి పెట్టాలి. ఇంకా దానిని లేనిపోని ఇబ్బందులు కలగచేయడానికి ప్రయత్నం చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. నాకు ఇండివిడ్యుల్‌గా ఎవరి మీదా ఏమీలేదు. ఇండివిడ్యుల్‌గా చెప్పవలసిన అవసరంలేదు. పొలిటికల్‌గా ఆ విధమయిన లైన్ తీసుకుంటున్నారు. అది రెండు పార్టీలకు మంచిది కాదని చెప్పాను. ఐ స్టాండ్ బై ఇట్.

**(అంతరాయం)**

అధ్యక్షా, ఒక particular section of the peopleని రిప్రజెంట్ చేసినట్లు మీరిక్కడ మాట్లాడుతున్నారు అది మంచిది కాదు. ముస్లిలకు అన్యాయం జరిగినట్లు వారు మాట్లాడుతున్నారు. హిందువులకు అన్యాయం జరిగినట్లు వీరు మాట్లాడుతున్నారు, ఆ విధంగా ప్రవర్తిస్తున్నారు. ఆవిధంగా inside and outside వారి ప్రవర్తన ఉంది. అది మంచిది కాదని చెప్పాను.

**(అంతరాయం)**

నేను చెప్పింది, రాజకీయ పార్టీలు అబౌవ్ రిలీజియన్ రైజ్ కావాలి. పొలిటికల్ పార్టీలు అందరిని రిప్రజెంట్ చేయాలి. అందరిని రిప్రజెంట్ చేస్తున్నట్లు ఉద్దేశ్యం ఇవ్వాలి. ఈ విషయాన్ని నేను క్రొత్తగా అనడం లేదు. ఈ సభలో ఎప్పుడైనా మత కలహాలకు సంబంధించిన అంశాలు ప్రస్తావనకు వచ్చినప్పుడు మీరు ఒకసెక్షన్ ఆఫ్ పీపుల్ గురించి, వారు ఒక సెక్షన్ ఆఫ్ పీపుల్ గురించి మాట్లాడుతున్నారు. పేదవారు సఫరవుతున్నారు. పేదవారికి ఎటువంటి మతాలు లేవు. సఫరవుతున్న వ్యక్తుల గురించి మాట్లాడితే నేను ఒప్పుకొంటాను. మీరు ఏ విధమైన ఇంప్రెషన్ ఇస్తున్నారో అది మంచిది కాదు. మంచి పద్ధతి కాదు. ఆ విధంగా మీరు ఉండకండి. ప్రశాంత వాతావరణాన్ని కలుగ చేయడానికి మీరు సహకరించాలని కోరుతున్నాను. లేనిపోని అపోహలు కల్గించడానికి వీలు కలిగేటటువంటి వాతావరణం మనం చేయవద్దు.

ఈ రోజు ఇటువంటి డిబేట్ చేస్తే మీకేమి వస్తుంది. ఈ రోజు what are they expecting? ఈ రోజు పూర్తిస్థాయిలో పోలీసు అరేంజ్‌మెంట్స్ చేశాము. సీనియర్ పోలీసు అధికార్లు రేయింబవళ్లు తిరుగుతున్నారు. అక్కడ ఎటువంటి సంఘటనలు జరగకుండా చూస్తున్నారు. ప్రతిసారీ మీరు గమనిస్తున్నారు. పోలీసులపై రాళ్లు వేసి కొట్టడం జరుగుతోంది. అయినా, ఓపికతో ఉండి ప్రజలందరి సహకారంతో ఏ విధమైన వాతావరణం కల్పించాలో అది కల్పిస్తున్నాము. ఇక్కడ డిబేట్ పెట్టి, డిస్కషన్ పెట్టుకొని what are they expecting? I do not know. ఇంకా రాంగ్ ఇంప్రెషన్ ఇస్తున్నారు. అది ఇవ్వవద్దని కోరుతున్నాను.

**(అంతరాయం)**

మేడమ్ స్పీకర్, మీరు కావాలంటే నేను మాట్లాడిన రికార్డులను చూడండి. నేను ఎవరినీ హర్ట్ చేయాలనే ఇంటెన్షన్‌తో మాట్లాలేదు. ఇప్పటికీ హర్ట్ చేయాలన్న ఆలోచన నాకులేదు. నేను అన్నదేమంటే మీరు అనవసరమైన ఒక ఇంప్రెషన్ ఇస్తున్నారు. అలా ఇవ్వకూడదు అని ఎడ్వైజ్ చేశాను. ఆ విధంగా అపీల్ చేశాను. దానిని కూడా పొరపాటు అంటే ఎలా? నా రిక్వెస్ట్ ఒకటే. ఎవరినీ కూడా హర్ట్ చేయాలనీ, ఎవరి మనసునూ బాధ పెట్టాలన్న ఉద్దేశ్యం నాకులేదు. మీరు కావాలంటే ఫ్లోర్ లీడర్స్‌ను పిలవండి. I will explain. నేను explain చేసి అక్కడ ఏమి జరుగుతున్నదో చెబుతాను. నేను explain చేసిన తరువాత మీరు ఏదో రకంగా డిబేట్ ఎలవ్ చేయదలచుకుంటే అది మీ ఇష్టానికే వదలి పెడతాను. But let them understand the gravity of the problem. ఫ్లోర్ లీడర్స్‌ను ఒకసారి మీ వద్దకు పిలవండి. నేను వారికి ఎక్స్‌ప్లైన్ చేస్తాను. వాళ్లు కన్విన్స్ కాకపోతే అప్పుడు మీరు ఎలవ్ చేయండి. దానికి నేను సిద్ధంగా ఉన్నాను. అందుకు నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. ఇక్కడ లేనిపోని అపోహలు లేవనెత్తడానికి ప్రయత్నం చేయడం మంచి పద్ధతి కాదు. ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పడంలో మీరు కంట్రిబ్యూట్ చేయండి. అదీ నా రిక్వెస్ట్. దయచేసి అమాయకులైన వారిని అనవసరమైన ఇబ్బందులు పెట్టవద్దని మీ ఇద్దరిని నేను కోరుతున్నాను. కైండ్లీ కోఅపరేట్ విత్ ది గవర్నమెంట్.

※ ※ ※

**18 మార్చి, 2002**

## పోలీసు శాఖలో మహిళా సిబ్బందిని పెంచుట

ప్రశ్న: **పోలీసులలో మహిళా సిబ్బంది శాతాన్ని ప్రస్తుతమున్న 1.5% నుండి 10% పెంచుటకు ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా?**

**తమ విధుల నిర్వహణలో ఏవైనా సమస్యలు వస్తే ఎదుర్కొనడానికి అవసరమైన సదుపాయాలను కల్పించడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటున్నదా?**

**అయినచో, వాటిని ఎప్పటిలోగా అమలు చేస్తారు?**

> **మహిళలను అరెస్ట్ చేయటానికి మగవారిని పంపించటం జరుగుతోందని చెప్పారు. మహిళా పోలీసులు అందుబాటులో ఉన్నట్లయితే సాధ్యమైనంత వరకు వారినే పంపిస్తున్నాము.**

మేడమ్ స్పీకర్, పోలీసులలో మహిళల సంఖ్య తగ్గిపోతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించింది. కనుక ఆ సంఖ్యను పెంచటానికి చర్యలు తీసుకోవటం జరుగుతున్నది. రిక్రూట్‌మెంట్స్ ద్వారా ఆ సంఖ్యను పెంచటం జరుగుతున్నది. వారు కోరినట్లుగా ఈ విషయమై మహిళా పోలీసు ఆఫీసర్స్‌తో మిగిలిన వారితో చాలాసార్లు డిస్కస్ చేయటం జరిగింది. వారికి కల్పించే ఫెసిలిటీస్ విషయంలో, వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం విషయంలో వారందరి సలహాలను తీసుకోవటం జరుగుతోంది. చాలా పోలీస్‌స్టేషన్స్‌లో కొన్ని ఫెసిలిటీస్ కల్పించాము. మహిళలను అరెస్ట్ చేయటానికి మగవారిని పంపించటం జరుగుతోందని గౌరవసభ్యులు చెప్పారు. మహిళా పోలీసులు అందుబాటులో ఉన్నట్లయితే సాధ్యమైనంత వరకు వారినే పంపిస్తున్నాము. అటువంటి సంఘటనలు ఏమైనా జరిగి ఉంటే గౌరవసభ్యులు మా దృష్టికి తీసుకు వచ్చినట్లయితే చర్యలు తీసుకుంటాము.

※ ※ ※

**19 మార్చి, 2002**

**ప్రశ్న: ఎన్.హెచ్.7 పై వాహనాల ప్రమాదాల వలన చాలామంది వ్యక్తులు మరణిస్తున్నారన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? అట్టి ప్రమాదాలను అరికట్టడానికి ప్రభుత్వం ఏవేని ప్రత్యేక చర్యలు తీసుకుంటుందా? అయితే, వాటి వివరాలు ఏమిటి? ప్రమాదాలకు గురైన వ్యక్తులకు చికిత్స చేయడానికి, ఎన్.హెచ్.7 వెంబడి మొబైల్ ఆసుపత్రులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నదా?**

ఎన్.హెచ్.7పైన తరచూ ప్రమాదాలకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించడమయింది. రోడ్లపై ఉన్న లోపాలను సరిదిద్దడానికి తగు నివారణాచర్యలను తీసుకోవలసినదిగా హైదరాబాదులోని జాతీయ రహదార్ల చీఫ్ ఇంజనీరును కోరడమయింది. జిల్లాలో లభ్యంగా ఉన్న వాహనాలతో రోడ్లపైన హైవే పెట్రోలింగ్‌ను సమర్ధవంతముగా అమలు చేయమని సూచించడమయింది. నేషనల్ హైవే అథారిటి ఆఫ్ ఇండియా, ఎన్.హెచ్. 7ను నాలుగు లేన్ల హైవేగా చేస్తునా, మొత్తం తరచూ ప్రమాదాలకు గురయ్యే పూర్తి స్ట్రెచెస్‌లను ప్రమాదాలను తగ్గించడానికి వీలుగా ఆ రోడ్లను స్టేట్‌గా మార్చడమవుతుంది.

అధ్యక్షా, మీరు చాలా ఉదారంగా చాలామంది సభ్యులతోటి మాట్లాడనిచ్చారు. ఈ విషయం లోపల మన నేషనల్ హైవేస్ ఒకసారి చూసినట్లయితే మొత్తం 777 కిలోమీటర్లు మన రాష్ట్రం నుంచి నేషనల్ హైవే బైపాస్ అవుతుంది. ఈ నేషనల్ హైవే 7 సంబంధించినంత వరకు 4 లైన్సుగా మార్చుడానికి చర్యలు చేపట్టడం జరిగింది. ముఖ్యంగా నా నియోజక వర్గం అయిన మేడ్చల్ పనిపూర్తి అయి దాటిపోయింది. ఇటు శంషాబాదు నుంచి కూడా వర్కు స్టార్టు అయినది. వర్క్ కూడా చాలా ఫాస్టుగా జరుగుతున్నది, శాసనసభ్యులు చూస్తాఉన్నారు. కొన్ని ప్లేసెస్‌లలో కొద్దిగా హుడా పర్మిషన్‌తో చెట్లు పూర్తిగా తీసి వేయడానికి, వాటికి కొంచెము డిలే అయినది. నేను పర్సనల్‌గా చాలాసార్లు రివ్యూ చేశాను. అదిలాబాదు, నిజామాబాదు, మెదక్, రంగారెడ్డి, హైద్రాబాదు, మహబూబ్‌నగర్, కర్నూలు, అనంతపూర్.. ఈ జిల్లాలు అన్నీ కవర్ అవుతూ వెళు తున్న ఇంపార్టెంటు రోడ్డు. మన రాష్ట్రంలో నేషనల్ హైవేస్ వచ్చేసి 4,104 కిలోమీటర్లు ఉంది. స్టేట్ హైవేస్ వచ్చేసి 7,952 కిలో మీటర్లు ఉన్నాయి. జరుగుతున్న యాక్సిడెంట్సులో 30శాతం నేషనల్ హైవేస్, ఇంపార్టెంటు హైవేస్ పైన జరుగుతున్నాయని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

గత సంవత్సరం 36 వేల యాక్సిడెంట్సు అయినాయి. అందులో 8,288 మంది చనిపోయారు. లాస్ట్ రెండున్నరేళ్ల నుంచి కాన్‌స్టెంటుగా దీనిపైన రెవ్యూ పెట్టి ఎస్.పి.లతో నేను చాలాసార్లు మాట్లాడాను. 1999లో 8,263 మంది చనిపోయారు, రెండువేల సంవత్సరంలో 8,263 మంది చనిపోతే ఈ సంవత్సరం 8,208 మంది చనిపోయారు. స్లైట్ డిక్రీజ్ కూడా జరిగింది. కొంతవరకు పెట్రోలింగ్ సదుపాయాలు కొన్ని పెంచడం జరిగింది. చల్లారామకృష్ణారెడ్డిగారు చాలా విషయాలు చెప్పారు. ఇన్‌క్లూడింగ్ నేచర్ ఆఫ్ వెహికల్స్, ఈ

వివరాలు చెక్‌పోస్టు దగ్గర తీసుకున్నారో, ఎక్కడ తీసుకున్నారో కాని వివరాలు మాత్రం బాగా సేకరించారు. వెహికల్స్ పర్టిక్యులర్స్‌తో సహా పూర్తిగా వారు ఇవ్వడం అనేది హోంవర్కు బాగా చేశారు. ముఖ్యమైన సమాచారం వారు ఇచ్చారు, వారు చెప్పిన దాంట్లో నైట్ చెకింగ్, లిక్కర్ షాపు, చెక్‌పాయింట్సు, డ్రైవర్సు యొక్క రెస్టు హౌసెస్, స్టాపింగ్ ఆఫ్ ద ట్రాఫిక్, ఇంచుమించు అందరూ కూడా చాలా రిపిటీషన్సు ఉన్నాయని చెప్పి మీ ద్వారా తెలియచేస్తున్నాను. స్టేటులో హైవే అథారిటీని క్రియేటు చేయాలని చెప్పి మేము ప్రపోజ్ చేసి డ్రాఫ్టు యాక్ట్ కూడా తయారు చేశాము.

ఒక డిపార్టుమెంటు లేదు. అందుకనే మాకు డిలే అవుతుంది. వచ్చే శాసనసభ సమావేశంలో ఖచ్చితంగా దానిపైన యాక్టు అయినా తీసుకొచ్చి లేకపోతే ఇంతలోపల కూడా రెగ్యులేషన్సుతో అథారిటీని క్రియేట్ చేయించి దానికి మెయిన్ ఫంక్షనింగ్ చేయించి, మొదలు పెట్టిస్తామని చెప్పి మీ ద్వారా తెలియచేస్తున్నాను. పోలీసు డిపార్టుమెంటు, ఆర్అండ్‌బి, మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంటు, రెవెన్యూ డిపార్టుమెంటు, ఇవి అన్నీ డిపార్టుమెంట్సు ఇన్‌వాల్వు అవుతున్నాయి. ఎందుకంటే ఎన్‌క్రోచ్‌మెంట్సు ఉన్నాయి. రోడ్స్ ఒకసారి చూసినట్లయితే పర్‌ఫెక్టు ఇంజనీరింగ్ లేదు. రోడ్స్ వేయడానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాము. ఇటువంటి దానిలో రోడ్డు ఇంజనీరింగ్ అనేది బాగా స్టేటులో ఇంప్రూవ్ కావలసిన అవసరం ఉంది. ఆ విషయంలో కూడా చాలాసార్లు డిస్‌కషన్‌లో ఆ పాయింట్ రెయిజ్ చేయడం జరిగింది. నేషనల్ హైవేస్ పైన ప్రోన్ ఏరియాస్‌ను ఐడెంటి ఫై చేశాము. ఆర్ అండ్ బి డిపార్టుమెంటు నేషనల్ హైవేస్ అథారిటీస్ దృష్టికి తీసుకొని వచ్చాము. వాటిని ఇంప్రూవ్ ఏ విధంగా చేసుకోవాలో చెప్పి కొన్ని సజిషన్సు హోం డిపార్టుమెంటు తరుపున వారికి ఇవ్వడం జరిగింది. నేషనల్ హైవేస్ అథారిటీ లోపల అంబులెన్సు ఒకటి. ఎక్కడైనా యాక్సిడెంటు జరిగినట్లయితే 5, 10 నిముషాల లోపు అక్కడకు చేరే విధంగా ఉండాలి.

అరగంట లోపల యాక్సిడెంటు జరిగిన ప్రదేశం నుంచి ఆ వ్యక్తిని హాస్పిటల్‌లో జాయిన్ చేయించి ఆదుకున్నట్లయితే చాలామటుకు అనేకమంది ప్రాణాలు కాపాడుకోడానికి అవకాశం ఉంది. హాస్పిటల్స్ అంబులెన్స్ We are identifying private hospitals. ప్రైవేటు హాస్పిటల్స్ కూడా ఐడింటిఫై చేయమని ఇన్‌సూరెన్సు కంపెనీతో కూడా నేను ఒకసారి ఇంటరాయాక్ట్ అయ్యాను. ఎంతవరకు యాక్సిడెంట్స్ తప్పితే ఇన్‌సూరెన్స్ ఎమౌంట్ వాళ్లకి తగ్గుతుంది. ప్రైవేట్ అంబులెన్స్, వాళ్లతో కూడా ఇంటరాయాక్ట్ చేస్తున్నాను. We are requesting them to provide some ambulances.

ఆ విధంగా నేషనల్ హైవేస్ పైన ఉన్న హాస్పిటల్స్, ఇన్‌క్లూడింగ్ ప్రైవేటు హాస్పిటల్స్‌ను కూడా ఐడింటిఫై చేసి వీటి అన్నీటిని కూడా ఉపయోగించుకోడానికి వర్కవుటు చేస్తున్నాము. ఇంత లోపల మాత్రం కొంతవరకు పెట్రోలింగ్ పెంచమని చెప్పాము. ఇంపార్టెంటు నేషనల్ హైవేస్ పైన అన్నింటికి కూడా సైన్ బోర్డ్సు వేయడం జరుగుతుంది. నేషనల్ హైవే 7 పైన ఆల్‌రెడీ వేయడం జరుగుతోంది. కేర్ తీసుకోమని చెప్పాము. పోలీసు కూడా వాళ్లతో పూర్తిగా టచ్‌లో ఉన్నారని మీ ద్వారా గౌరవ శాసనసభ్యులకు తెలియచేస్తున్నాను. గౌరవ శాసనసభ్యులు ఆందోళన చెందుతున్నారు, కరక్ట్‌గా మేము తగ్గించడానికి అన్నీ ప్రయత్నాలు చేస్తున్నాము. పెద్ద సబ్జెక్టు అనేక

డిపార్టుమెంట్స్ ఇన్‌వాల్వ్ అయి ఉన్నాయి. దీంట్లో సెన్సటైజ్ చేసి వాటిని ఇన్‌వాల్వ్ చేసిన తరువాత కొద్దిగా ఫలితాలు వస్తాయని మేము ఆశిస్తున్నాము.

**27 మార్చి, 2002**

**ప్రశ్న: సినిమా పరిశ్రమ ఇబ్బందుల్లో ఉన్న మాట వాస్తవమేనా ? అయితే, అందుకుగల కారణాలు ఏమిటి? దానిని పునరుద్ధరించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?**

మేడమ్ స్పీకర్, ఈ రాష్ట్రంలో1995-96లో 25 సినిమాలు, 1996-97లో 56, 1997-98లో 78, 1998-99లో 74, 1999-2000లో 57, 2000-2001లో 80 అదేవిధంగా 2001వ సంవత్సరము మార్చి నెల నుంచి డిసెంబర్ నెల వరకు 89 సినిమాలు రిలీజ్ అయ్యాయి. అయితే థియేటర్స్‌కు, సినిమా ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్స్‌లో కొంత కన్సెషన్ గత సంవత్సరములో ఇవ్వడం జరిగింది. పవర్ టారీఫ్‌లో మాత్రం మొత్తం కమర్షియల్‌గా ఉన్న దానిలో తగ్గించాలని ఎలాంటి కంప్లయింట్స్ ఇంతవరకు రాలేదు. అంతేగాకుండా ఎపిఇఆర్‌సి వాళ్ల ముందుకు పోయి వాళ్ల యొక్క ఇష్యూ ఏదన్నా ఉంటే చెప్పాలి తప్ప ఎలాంటి ఆలోచన ఇప్పుడు ప్రస్తుతానికి ప్రభుత్వం దగ్గర లేదు.

మేడమ్ స్పీకర్, కేబుల్ నెట్‌వర్కు పైన స్పెసిఫిక్‌గా కంప్లయింట్స్ ఉంటే చర్య తీసుకుంటాము. శివరాంగారు, అంబికా కృష్ణగారు ఫిల్మ్ ఇండస్ట్రీ గురించి చెప్పారు. కేబుల్ పోటీ గురించి అడిగారు. కేబుల్ నెట్‌వర్కు విపరీతమైన పోటీ ఇస్తోంది. టెక్నాలజీలో వస్తున్న మార్పు ఇది. దీనిని కాదనలేము. గతంలో నాటక రంగం కూడా సినిమాల వల్ల, టీవీల వల్ల పోటీని ఎదుర్కొన్నది. ఈ పరిణామాలు టెక్నికల్‌గా వస్తున్న అడ్వాన్స్ విధానం. ఇది తప్పని పరిస్థితి. సొంతబలంతో సాధ్యమైనంత వరకూ పోటీ పడుతున్నారు. గవర్నమెంటు కూడా వాళ్లను ఎంకరేజ్ చేస్తోంది.

**16 జూలై, 2002**

**ప్రశ్న: రంగారెడ్డిజిల్లా, బాలాపూర్‌లో ఖన్‌జుల్ ఉలూంధర్మ సంస్థచే అక్రమ నిర్మాణాలు**

మేడమ్ స్పీకర్, ఆ ఛారిటబుల్ ట్రస్ట్‌వారు పేద విద్యార్థుల చదువుకోసం చాలా డబ్బు ఖర్చు చేస్తూ ఒక మంచి ఉద్దేశంతో ఈ స్కూలు కట్టే కార్యక్రమం చేస్తున్నారు. వాళ్లు చెరువులో పర్మిషన్ లేకుండా కొన్ని కట్టడాలను చేపట్టారని సరౌండింగ్ విలేజర్స్ చెప్పారు. వాళ్లు ఎఫ్.టి.ఎల్.లో స్కూల్ బిల్డింగ్ కడుతున్నారన్న విషయంతో కాంట్రవర్సీ స్టార్ట్ అయింది. ఆ విషయాన్ని

తెలుసుకోడానికి నేను వి.ఆర్.ఓ.ను అడిగితే అది ఎఫ్.టి.ఎల్.లో లేదని చెప్పారు. విలేజర్స్ కంప్లెయింట్ చేస్తున్న దానిని బట్టి ఆ విషయాన్ని వెరిఫై చేయమని కలెక్టర్‌గారికి చెప్పాను. కలెక్టర్‌గారు వెరిఫై చేసిన తరువాత ఆ విషయంలో వాస్తవాలు తెలుసుకోవచ్చు. అవసరమయితే ఈ విషయంలో కలెక్టర్‌గారిని సంబంధిత అధికారులను ఛాంబర్‌లో పిలిచి మాట్లాడి గౌ. సభ్యులకు వాస్తవాలు తెలియజేస్తాను. అంతేగాని ఈ విషయంలో వాళ్లను అరెస్ట్ చేయమని చెప్పడం లాంటి పదాలు వద్దు. If at all it is under FTL level, we can ask them to stop. They are good people. Definitely they will stop. We can convince them. We can resolve the issue.

మేడమ్ స్పీకర్, రేపు ఉదయం వాటికి సంబంధించిన మ్యాప్స్ తదితర డీటెయిల్స్‌తో రమ్మని కలెక్టర్ గారికి, ఇరిగేషన్ అధికారులకు చెప్పి నా ఛాంబర్‌లో ఒక మీటింగ్ ఏర్పాటు చేస్తాను. ఆ మీటింగ్‌లో వాస్తవాలు తెలుసుకోవచ్చు.

**17 జూలై, 2002**

ప్రశ్న: **రాష్ట్రంలో ప్రధాన రహదార్లలో దోపిడీలు రోజురోజుకీ పెరగుతున్న విషయం వాస్తవమేనా?**
**గత ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో నమోదైన అట్టి కేసుల సంఖ్య ఎంత? ఆ దోపిడీలలో మరణించిన వ్యక్తుల సంఖ్య ఎంత? రహదారి దోపిడీలను భవిష్యత్తులో సమర్థవంతంగా నివారించడానికి తీసుకున్న చర్యలేమిటి?**

మేడమ్ స్పీకర్‌గారూ, గవర్నమెంట్ తీసుకుంటున్న పకడ్బందీ చర్యల మూలంగా దోపిడీలు, దొంగతనాలు చాలా వరకు తగ్గుముఖం పట్టాయి. ఒకసారి స్టాటిస్టిక్స్ చూస్తే 1991లో 956 ఉన్న హైవే దోపిడీలు ఈ రోజు 82 వరకు తగ్గించగలిగాము. ఈ సంవత్సరం ఇప్పటి వరకు 82, గత సంవత్సరం 216 జరిగాయి. అదేవిధంగా దొంగతనాలు. ఈనాడు 1976 వరకు తగ్గించగలిగాము. దీనికి పకడ్బందీ చర్యలు తీసుకోవడం వలన మంచి ఫలితాలు వచ్చాయి. రేంజ్ క్రైం కంట్రోల్ స్క్వాడ్‌లను ప్రతిరేంజ్ డిఐజి దగ్గర పెట్టాము. ఒక ఎడిషనల్ ఎస్‌పిని, ముఖ్యమైన ప్రాంతాలలో అనుభవం ఉన్న సి.ఐ.ఆఫీసర్స్‌ను స్క్వాడ్‌గా వేసి, తద్వారా దోపిడి గ్యాంగ్‌లను, ముఠాలను ఛేజ్ చేయించడం వలన మంచి ఫలితాలు వచ్చాయి. చాలా మందిని అరెస్ట్ చేసి కేసులు పెట్టాము. దీనికోసం 8 స్పెషల్ కోర్టులను హైదరాబాదు, కరీంనగర్, వరంగల్, ఆదిలాబాదు, కర్నూలు, అనంతపురం, విశాఖపట్టణం, గుంటూరు, తిరుపతిలలో ఏర్పాటు చేశాము. దీని మూలంగా చాలా మందికి చాలా కేసులలో కన్విక్షన్స్ రావడం జరిగింది. 1694 కేసులలో డెకాయిటిస్‌పై విపరీతమైన ప్రెషర్ పెట్టడం వలన చాలా వరకు జైళ్లలో పెట్టగలిగాము. దాని ఫలితంగా మంచి ఫలితాలు వస్తున్నాయని తెలియజేస్తున్నాను. ఈ రోజు వీటితోపాటు హైవే

పెట్రోలింగ్, నైట్ పెట్రోలింగ్ పెంచడం మొబైల్ ఇంటిలిజెన్స్‌ను సెటప్ చేశాము. దాని మూలంగా మంచి ఫలితాలు వస్తున్నాయి. ఇంటర్‌స్టేట్ గ్యాంగ్‌స్టర్స్ ఇతర రాష్ట్రాల నుండి వస్తుంటారు కనుక బార్డరు స్టేట్ ఎస్‌పిలతో పక్క రాష్ట్రాల పోలీసు అధికారులతో కోఆర్డినేషన్ ఉండడం వలన క్రైం రేటు తగ్గించగలిగామని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

మేడమ్ స్పీకర్‌గారు, చల్లారామకృష్ణారెడ్డిగారు ఇంటర్ స్టేట్ డిస్ట్రిక్ట్స్‌లో ఉన్న ఎస్.పి. ల మధ్య కో ఆర్డినేషన్ లేదని అన్నారు. ఆయనకు ఎవరు ఆ సమాచారం ఇచ్చారో నాకు తెలియదు కాని, We are regularly conducting meetings. ఇంటరాక్షన్ జరుగుతోంది. ఆ విధంగా ఎఫెక్టివ్‌గా ఇంటర్ స్టేట్ గ్యాంగ్స్‌ను పట్టుకోవడానికి కావలసిన అన్ని ప్రివెంటివ్ మెజర్స్ తీసుకోవడం జరుగుతోంది. అదేవిధంగా స్టేట్ హైవేస్ పైన - కర్నూలు, నంద్యాల, ఇంకా కొన్ని సెంటర్ల పేర్లు వారు చెప్పారు, ఎక్కడెక్కడైతే రాష్ట్రంలో స్పెసిఫిక్‌గా ఇంపార్టెంట్ సెంటర్స్ వున్నాయో, ఇటువంటి సంఘటనలు ఎక్కడెక్కడైతే ఎక్కువగా జరుగుతున్నాయో, వాటిని అన్నిటినీ ఐడెంటిఫై చేయడం జరిగింది, అక్కడ స్పెషల్‌గా కొన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. కనుకనే ఈ రోజు క్రైమ్ రేటు బాగా తగ్గింది. అలాగే వారు చెప్పిన రోడ్స్ కూడా ఇందులో ఉన్నాయి.

**చాలా వెహికిల్స్ పాతవి అయిపోయాయి. వాటిని రిప్లేస్ చేయాలని అనుకుంటున్నాము. హైవేస్ పైన పెట్రోలింగ్ కోసం కొన్ని వెహికిల్స్‌ను స్పెషల్‌గా డిజైన్ చేయమని చెప్పాము.**

డా॥ ఉమగారు పోలీస్ ఇన్ ఫర్మేషన్ సిస్టమ్స్ గురించి చెప్పారు. It is a good suggestion. దాని గురించి తప్పకుండా ఆలోచన చేస్తాము. ఇటువంటి సంఘటనలు జరిగినపుడు పబ్లిక్ ఏ విధంగా రెస్పాండ్ కావాలి, ఒక సంఘటన జరగగానే దానిపైన ఏవిధంగా సిస్టమ్స్ పెడితే బాగుంటుంది అనే వాటిని తప్పనిసరిగా పరిశీలిస్తాము. అలాగే ఆనం వివేకానందరెడ్డిగారు కొన్ని సజెషన్స్ ఇచ్చారు. ఈ మధ్య కాలంలో అందరు ఎస్.పి.లకూ చెప్పాను. పెట్రోలింగ్ బాగా పెంచమని చెప్పాను. యాక్సిడెంట్స్ ఎక్కువగా పెరిగాయి. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం కొంచం తగ్గాయి కాని, ఇంకా తగ్గించవలసిన అవసరం ఉంది. అందుకోసం హైవే పెట్రోలింగ్‌ను బాగా పెంచమని కూడా చెప్పాము. చెకింగ్స్ ఎక్కువ చేయడంవల్ల వాటి ఎఫెక్ట్ బాగా వస్తోంది.

వారు చెప్పినట్లుగా వెహికిల్స్ చాలా తక్కువగా ఉన్నాయి, చాలా వెహికిల్స్ పాతవి అయిపోయాయి. వాటిని రిప్లేస్ చేయాలని అనుకుంటున్నాము. హైవేస్ పైన పెట్రోలింగ్ కోసం కొన్ని వెహికిల్స్‌ను స్పెషల్‌గా డిజైన్ చేయమని చెప్పాము. ఫస్ట్ ఎయిడ్‌లో కొంత ట్రైనింగ్ కూడా ఇస్తున్నాము. దోపిడీ దొంగలు వచ్చినపుడు ఏ విధంగా రెస్పాండ్ కావాలి అనేదాంట్లో ట్రైనింగ్ ఇచ్చి, స్టేట్ హైవే పెట్రోలింగ్‌ను బాగా స్ట్రెంతెన్ చేస్తున్నాము. సిబ్బంది గురించి కూడా చెప్పారు. పోలీసుస్టేషన్లలో ఉన్న సిబ్బందినే ఇందుకు ఉపయోగించడం వల్ల పోలీస్‌స్టేషన్లలో సిబ్బంది తగ్గుతున్నారని చెప్పారు. అందువల్ల కొంత ఇబ్బంది ఉంది. ఇంటర్నల్‌గా ఉన్న మ్యాన్‌పవర్‌ను యుటిలైజ్ చేసుకోమని చెప్పాను.

అక్కడఉన్న పోలీసుస్టేషన్లలో ఇబ్బంది కలుగకుండా ఆలోచన చేస్తున్నాము. అలాగే బాంబేరోడ్ గురించి చెప్పారు. దాని గురించి కూడా పరిశీలిస్తున్నాము. అలాగే అంబులెన్స్ గురించి చెప్పారు. హైవే పెట్రోలింగ్ వెహికిల్స్ వారికి చిన్న మెడికల్ కిట్స్ కూడా ఇద్దామని అనుకుంటున్నాము. దానికి తోడుగా కొంత ట్రైనింగ్ ఇచ్చినట్లయితే వారు బాగా పెట్రోలింగ్ చేస్తారు, ఇటువంటి ఇన్సిడెంట్స్ ఏమైనా జరిగితే, ఇమ్మీడియట్‌గా అటెండ్ అయ్యేలా ఏర్పాటు చేయడం జరుగుతుంది. అలాగే, ఇంద్రసేనారెడ్డిగారు రోడ్స్ కండిషన్స్ గురించి చెప్పి, స్ట్రీట్‌లైట్స్ పెట్టాలని అన్నారు. ప్రాక్టికల్‌గా ఎంతవరకూ సాధ్యమో చూడాలి. I think that it may not be possible.

దొంగతనం చేసేవారు దానిని పగులగొట్టి చేస్తారు. చేయదలచుకున్నవాడు తాను ఏమి చేయాలనుకున్నాడో అదిచేసి తీరతాడు. పైగా హైవేస్ పైన వాటిని కాపాడడం కష్టమవుతుంది. నాలుగు రాళ్లు తీసుకుని పగలగొట్టి వారు చేసేపని వారు చేస్తారు. అది ప్రాక్టికల్‌గా సాధ్యం కాకపోవచ్చని నా అభిప్రాయం.

అందుకనే సాధ్యాసాధ్యాలు చూస్తామని నేను చెప్పాను. నర్సింహయ్యగారు మాట్లాడుతూ ఇన్వెస్టిగేషన్ స్కిల్స్ పెంచాలని చెప్పారు. ఇన్‌వెస్టిగేషన్ స్కిల్స్‌కు సంబంధించి చాలా ఎఫెక్టివ్‌గా చేస్తున్నాము కాబట్టే నేరాలు బాగా తగ్గాయి. అయితే టైమ్ పర్మిట్ చేయడం లేదు, Otherwise, I can give the statistics with regard to the number of cases, ఎన్ని కేసులు ఎక్కడెక్కడ ఎఫెక్టివ్‌గా ట్రయల్ చేసాము, ఎంతమందిని జైళ్లలో పెట్టామో, ఆ వివరాలన్ని కూడా ఉన్నాయి. ఆ విధంగా ఉంది కాబట్టే చాలా వరకు క్రైమ్ తగ్గినట్లుగా ఫిగర్స్ చెబుతున్నాయి. ఇవి మనం చెప్పేదికాదు, ఎన్.సి.ఆర్.బి. ఇచ్చిన ఫిగర్స్. కేంద్రంలో చాలా తక్కువ క్రైమ్ రేట్ ఉన్న రాష్ట్రంగా మనరాష్ట్రం ఉంది. మేమంత రెగ్యులర్‌గా దీనిని మానిటర్ చేస్తున్నాము. ఏ జిల్లాలో ఏ టైపాఫ్, ఏ నేచరాఫ్ క్రైమ్ జరుగుతోంది, దానిని ఏ విధంగా తగ్గించాలి, ఏ విధంగా ప్రివెంట్ చేయాలి అనేది సైంటిఫిక్‌గా ఒక మెథడాలజీతో చూస్తున్నాము. ఆ విధంగా చేయడం వల్ల మంచి రిజల్ట్స్ వస్తున్నాయి.

**25 జూలై, 2002**

**ప్రశ్న: హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో తయారుచేసిన రౌడీషీట్‌ల సంఖ్య ఎంత? 5 సంవత్సరాల కాలంపాటు ఏ నేరానికీ పాల్పడని ఆయా వ్యక్తుల పేర్లను జాబితానుండి పోలీసులు తొలగించే విషయం కూడా వాస్తవమేనా? జాబితా నుండి పేర్లను తొలగించడానికి పాటించే ఖచ్చితమైన ప్రమాణాలు ఏమిటి?**

Madam Speaker, as the Hon'ble Member pointed out, in this specific case there is a clear judgment by High Court and we are honoring the same. The

Member also very well knew that there is also police manual in which certain formalities were laid down for opening and closing the rowdy sheet against a person.

పోలీస్ మాన్యువల్‌లో క్లియర్‌గా ఉన్నది. రీసెంట్ జడ్జిమెంట్‌ను కూడా దృష్టిలో పెట్టుకుని రౌడీషీట్స్ ఓపెన్ చేస్తున్నాము. రౌడీషీట్స్ ఓపెన్ చేసినా, క్లోజ్ చేసినా we are following the same thing. గౌరవ సభ్యులు రౌడీషీట్స్ ఏవిధంగా ఓపెన్ చేస్తున్నామని అడిగారు. అందుకొరకు there are certain rules and we have directed the police officers to follow them in letter and in spirit. There is also a clear cut definition about opening and closing a rowdy sheet in the police manual. According to that manual, not only in Hyderabad twin cities, but also in the entire state, the senior most officers of the police department are regularly reviewing the cases without waiting for the year ending. During the current year, a senior officer at the rank of DCP or SP at the district level are reviewing this particular case and if they are satisfied, they may even close the rowdy sheets against the persons concerned. This is the actual position which I would like to inform to the Members. ఒకవ్యక్తి ఏవిధంగా క్రైమ్ చేస్తున్నాడు, అతని మీద రౌడీషీట్ ఏవిధంగా ఓపెన్ చేయాలి తదితర విషయాలకు సంబంధించిన సమాచారమంతా నా దగ్గర ఉంది, కావాలంటే మైసూరారెడ్డి గారికి పంపిస్తాను.

మేడమ్ స్పీకర్, గౌరవసభ్యులు ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ, చిన్నచిన్న కేసులకు, పొలిటికల్ మోటివేషన్‌తో జరిగినవాటికి సంబంధించి రౌడీషీట్స్ ఓపెన్ చేస్తున్నారని చెప్పారు. అందుకనే రౌడీషీట్ ఓపెన్ అయిన వెంటనే దాన్ని రెవ్యూ చేయమని ఒక సీనియర్ ఆఫీసర్‌కు చెబుతున్నాం. Regular reviews are going on. గతంలో ఓపెన్ చేసిన కొన్ని పాత రౌడీషీట్స్‌ను క్లోజ్ చేశాం. మొన్న జరిగిన మీటింగులో నేను చాలా స్పెసిఫిక్‌గా ఆఫీసర్స్‌కు చెప్పాను. సమాజంలో ఒకవ్యక్తి పొరపాటు చేస్తే, అతను కంటిన్యూగా చేయడు. తర్వాత అతనిలో మార్పు రావచ్చు. అతను కొన్ని నేరాలు తెలిసో, తెలియకో చేయవచ్చు. అంతమాత్రాన అతని మీద రౌడీషీట్ ఓపెన్‌చేసి, ఆ ఇన్సిడెంట్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రతిసారీ పోలీసుస్టేషన్‌కు పిలిపించి, ఇబ్బందిపెట్టి ఇంకా నేరస్తుడిగా తయారుచేయడం తప్పు. అతనిలో మార్పులు తీసుకురావడానికి ప్రయత్నం చేయాలని నేను చాలా స్పెసిఫిక్‌గా చెప్పాను. చాలా కేసులను అప్‌డేట్ చేశారు. ప్రతి సంవత్సరం కూడా అప్‌డేట్ చేయడం జరుగుతోంది. మధ్యలో సీనియర్ ఆఫీసర్స్ ఓపెన్ అయిన రౌడీషీట్స్‌ను తెప్పించుకుని, రెవ్యూ చేసి సదరు వ్యక్తి ఎలిజిబుల్ అనుకుంటే దాన్ని కంటిన్యూ చేస్తారు, లేదంటే మూసివేయడం జరుగుతుంది.

Reasons for opening the rowdy sheets ను రైటింగులో కరెక్ట్‌గా రికార్డు చేయమని చెప్పడం జరిగింది. ఓవైసీగారు మాట్లాడుతూ, రౌడీషీట్స్ ఓపెన్ చేయబడిన వారిలో ఎంత మంది చనిపోయారు, ఎంత మంది బ్రతికి వున్నారని అడిగారు. లేటెస్ట్ అప్‌డేషన్ జరుగుతోంది. హైదరాబాదు సిటీలో మొత్తం 1239 రౌడీషీట్స్ ఉన్నాయి.

In the city itself, 62 rowdy sheets were recently closed. They opened 34 new rowdy sheets in the city and in total, there are 1211 rowdy sheets as on today. Regular reviews are going on. It is not true that the names of the dead people are also figuring. In the recent days, whenever the senior officers are visiting the police stations, they are verifying the records and if they are satisfied, they are closing the rowdy sheets then and there itself. They are not waiting for the year ending. If there are any specific issues, they can pass on the information to me. I will get it verified.

I would first like to answer to the queries raised by Sri Asaduddin Owaisi. We would definitely incorporate the guidelines prescribed by the Hon'ble High Court in S.Satyanarayana's case in the new Manual. We will update the Manual. We will take appropriate action in this particular issue. Secondly, with regard to the production of 1211 files pertaining to rowdy sheeters, we have no objection. The Members can see the files in the Chambers of the Hon'ble Speaker. Sri N.Indrasena Reddy has mentioned a specific case and I will definitely verify it.

**26 జూలై, 2002**

ప్రశ్న: **నకిలీ రిజిస్ట్రేషన్ నంబర్లతో అనేక లక్షల రూపాయల విలువ గల సరుకుతో లారీలు మాయమవుతూ రవాణా శాఖను ఇబ్బందులకు గురి చేస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?**

**అట్టి నకిలీ రిజిస్ట్రేషన్ నెంబర్లతో నడుస్తున్న లారీల ఓనర్లు, డ్రైవర్లు మన రాష్ట్రానికి చెందిన వారే కాకుండా ఇతరులు కూడా ఉన్నారా?**

**ఈ కుంభకోణాన్ని పటిష్టవంతంగా అరికట్టడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?**

రామకృష్ణారెడ్డిగారు స్పెసిఫిక్ ఇష్యూస్ చెప్పారు. రాష్ట్రంలో 29 కేసులు గత మూడు సంవత్సరాలుగా రిజిస్టర్ అయినాయి. వాటిలో ఒకటి కూడా పట్టుకోలేదన్నారు. 12 కేసులను మనం డిటెక్ట్ చేశాము. ఆల్‌రెడీ వాటి మీద కేసులుపెట్టాము. 29 కేసులలో 7 కేసులు పెండింగ్ ట్రయల్‌లో ఉన్నాయి. 4 కేసులు ఆల్‌రెడీ కన్విక్ట్ అయ్యాయి. అండర్ ట్రయల్‌లో 13 వరకూ ఉన్నాయి. 4 కేసులు అన్ డిటెక్టెడ్. లారీ యజమానులను డిటెక్ట్ చేస్తున్నాము. హైవే చెకింగ్ బాగాపెట్టమని చెప్పాము. ఈ మధ్యనే కొత్తగా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. నాగేందర్‌గారు అడిగారు. ఎక్కడెక్కడ జరిగాయన్నారు. అదిలాబాదులో 9 కేసులు, కరీంనగర్‌లో5, కర్నూలులో 1, ప్రకాశంలో 1, విజయవాడలో 4, నల్గొండలో 7, విశాఖపట్నం రూరల్‌లో 1, సిటీలో 1 ఆ విధంగా ఉన్నాయి.

ఈ ప్రశ్న వచ్చిన తరువాత రాత్రి కూర్చుని రెవ్యూ చేశాము. ఇటువంటివి కొన్ని స్పెసిఫిక్ ఏరియాస్‌లో జరుగుతున్నాయి. గతంలో మా దృష్టికి రాలేదు. దాని మీద పెద్దగా దృష్టి పెట్టలేదు. స్పెసిఫిక్ ఏరియాస్‌లో జరుగుతున్నాయి కనుక తప్పకుండా ఎఫెక్టివ్ స్టెప్స్ తీసుకుంటాము. బాబూరావుగారు కొన్ని విషయాలు చెప్పారు. హైవే మీద లారీ డ్రైవర్స్ ఫొటోలు తియ్యాలన్నారు. అయితే మనకు హైవేల మీద టోల్స్ వద్ద ఏ రకంగా బ్లాక్ అవుతోందో, లారీలు ఆపి ఫొటోలు తీసి, ఐడింటిఫికేషన్ చెయ్యాలంటే అదే రకంగా ఇబ్బందికరమైన పరిస్థితి వస్తుంది. అయితే టెక్నాలజీ బాగా పెరిగింది. హై సెక్యూరిటీ ప్లేట్స్ ఇంట్రడ్యూస్ చెయ్యాలని నిర్ణయించాము. 2005 నాటికి వస్తాయి. అవి కనుక ఇంట్రడ్యూస్ చేస్తే, ఆ ప్లేట్స్‌ను తొలగించడం సాధ్యం కాదు. ఒకసారి ఫిక్స్ చేసిన తరువాత దాన్ని మరొక దానికి ఫిక్స్ చెయ్యడానికి వీలు ఉండదు. అవి కనుక వస్తే చాలావరకూ కంట్రోల్ చెయ్యవచ్చు. జి.ఐ.ఎస్., జి.పి.ఎస్. సిస్టం మనం చేసుకోవచ్చు.

అయితే వాటి కాస్ట్ కాస్త అఫర్డబుల్‌గా ఉండాలి. అదివస్తే, తెలుసుకోవచ్చు. ముందు పోలీస్ శాఖలోని వెహికిల్స్‌కు ఇంట్రడ్యూస్ చేస్తాము. తరువాత హైవే వెహికిల్స్‌కు, అన్ని వాహనాలకు ఈ సౌకర్యం కల్పించే అవకాశం ఉంది. లారీ మూవ్‌మెంట్స్‌ను మానిటర్ చెయ్యడానికి వీలుంటుంది. ఆ స్థాయికి ఎదగాలంటే కొంత కాస్ట్‌లీ కనుక ప్రస్తుతం చెయ్యలేక పోతున్నాము. తెఫ్ట్ కాకుండా, మిస్‌యూజ్ కాకుండా రెగ్యులర్‌గా మానిటర్ చేసుకునే అవకాశం ఉంటుంది. ఆ సిస్టివమ్‌ను ఇంట్రడ్యూస్ చేసే ప్రయత్నం చేస్తాము.

**12 నవంబర్, 2002**

ప్రశ్న: **కస్టమర్లకు లిక్కర్‌ను సరఫరా చేయడానికి వైన్‌షాప్‌లో బాలకార్మికుడిగా పనిచేసినట్టి గుంటూరు జిల్లా, చేబ్రోలు, కొత్తరెడ్డి పాలెంలోని చిన్నారెడ్డి కాలనీకి చెందిన 10 సంవత్సరాల వయస్సు గల బాలుడిని రూ. 10లు దొంగతనం చేశాడనే నేరంపై వైనుషాపు యజమానులు క్రూరంగా చిత్రహింసలు గురిచేశారనే విషయం వాస్తవమేనా? అయితే, ఈ విషయంలో వైన్‌షాప్ యజమానులపై తీసుకున్న చర్య ఏమిటి?**

మేడమ్ స్పీకర్‌గారు, క్వశ్చన్ ఒక బాల కార్మికునికి సంబంధించింది. యాక్షన్ తీసుకున్నాము. గౌరవ శాసనసభ్యులు కె.ఆర్. సురేష్‌రెడ్డిగారు, ముఖ్యంగా సోషల్ అవేర్‌నెస్ గురించి చెప్పారు. ప్రస్తుతం ఉన్న చట్టాలు సరిపోకపోతే అవసరం అయితే శాసనసభలో కొత్త చట్టాన్ని అయినా తీసుకొచ్చి ఆ వ్యవస్థను మనమందరం కూడా నిర్మూలించాలని ప్రయత్నం చేయాలని చెప్పారు. మీకందరకు తెలుసు. గత సంవత్సర కాలం నుంచి ప్రభుత్వపరంగా 'మళ్లీ బడికి పోదాము' కార్యక్రమం కింద పెద్ద ఎత్తున రాష్ట్రంలో ఒక ఉద్యమరూపంలో దీనిపై అవేర్‌నెస్ కొరకు చేయడం

జరిగింది. వేలాది మంది బాలకార్మికులను బడిలో చేర్పించాము. బ్రిడ్జి స్కూలులో చేర్పించాము, ఈ విధంగా పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది. అయినా, అక్కడక్కడ ఈ వ్యవస్థ ఇప్పటికీ కనిపిస్తున్నది. దానిపై గవర్నమెంటు యాక్షన్ తీసుకుంటున్నది. రెగ్యులర్‌గా ముఖ్యమంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ప్రతి డిపార్టుమెంటు రివ్యు మీటింగులో చాలా స్పష్టంగా అధికారులకు చెబుతున్నారు. దానిపై అవేర్‌నెస్ తీసుకు రావడానికి కలెక్టర్ల కాన్ఫరెన్సులో డిస్కస్ చేశాము. ఇవన్ని జరుగుతున్నాయి. శ్రీ జి. చిన్నారెడ్డిగారు మాట్లాడుతూ రిహ్యాబిలిటేషన్ చేశారాయని అడిగారు.

నార్మల్‌గా అయితే పోలీసు డిపార్టుమెంటులో ఒక ప్రాజెక్టు ఉంది. అందులో మూడువేల మంది పిల్లలను (స్ట్రీట్ చిల్డ్రన్‌ను) ఇళ్లనుంచి పారిపోయిని వారిని, డా. రెడ్డీస్ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ సహకారంతో, రిహ్యాబిలిటేషన్‌ను తీసుకోవడం జరిగింది. ఇలా ఒక మంచి ప్రోగ్రామ్ చేస్తున్నాము. రాష్ట్రంలో అన్ని జిల్లాలలో కూడా చేయాలని స్వచ్ఛంద సంస్థల కోఆర్డినేషన్ ద్వారా ఆ కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేయాలని సీనియర్ పోలీసు ఆఫీసర్ల కాన్ఫరెన్స్‌లో నిర్ణయం తీసుకోవడం జరిగింది. దాని ప్రకారం అన్ని జిల్లాలలో కూడా ఈ విధంగా రిహాబిలిటేషన్ చేయడానికి కార్యక్రమాలు చేపడుతున్నాము. శ్రీమతి కుతూహలమ్మగారు కాంగ్రెసును అంటారని అన్నారు. నేను ఏమీ అనకుండానే వారు అన్నారు. దానిపై నేను ఏమా అనదల్చుకోలేదు. సమాజంలో ఉన్న వారందరిపై ఈ విషయంలో బాధ్యత ఉందని నేను అంటున్నాను. కనుక మొదటి నుంచీ వస్తోంది. ఇప్పటికీ ఉంది. పూర్తిగా పోయిందని చెప్పను. ఇది చాలా పెద్ద సమస్య. కొన్ని లక్షల మంది పిల్లల సమస్య. వారిని రీహాబిలిటేట్ చేసి మళ్లీ స్కూలులో చేర్చి, సమాజంలో అందరితో సమానంగా తీర్చిదిద్దడం చాలా పెద్ద సమస్య. అందరం కలసి ఉంటే తప్పు కాదు. ఎవరో ఒకరు చెయ్యడమో, ప్రభుత్వం చెయ్యడమో కాదు, అందరం కలసి చెయ్యాలి.

**బ్రిడ్జి స్కూల్స్‌లో పిల్లలకు ప్రత్యేకంగా కోర్సులను ప్రవేశపెట్టాము. ఆ తరువాత రెగ్యులర్‌గా నార్మల్ పిల్లలతో వేస్తారు. బ్రిడ్జి స్కూల్స్‌లో పిల్లలను చూశాను. ఎవరికీ తీసి పోనంత షార్ప్‌గా ఉన్నారు.**

మొన్నటి కార్యక్రమంలో అందరూ సహకరించారు. భవిష్యత్తులో కూడా అందరూ సహకరిస్తే తప్ప ఈ సమస్య పోదు. డా. ఉమగారు అడిగారు. ట్రెయినింగ్ కార్యక్రమం గురించి చెప్పారు. బ్రిడ్జి స్కూల్స్‌లో పిల్లలకు ప్రత్యేకంగా కోర్సులను ప్రవేశపెట్టాము. ఆ తరువాత రెగ్యులర్‌గా నార్మల్ పిల్లలతో వేస్తారు. బ్రిడ్జి స్కూల్స్‌లో పిల్లలను చూశాను. ఎవరికీ తీసి పోనంత షార్ప్‌గా ఉన్నారు. ఆ విధంగా వారిని రెగ్యులర్ స్కూల్స్‌లో వెయ్యడం జరుగుతుంది. టైం ఉంటే హౌస్‌లో దీని మీద డిస్కషన్ పెట్టి, ఉన్న యాక్ట్స్ చూసి, చేసే కార్యక్రమాల మీద ఇంకా అవేర్‌నేస్ కోసం చెబుతున్నాను. చాలా విషయాలు డిస్కస్ చేస్తున్నాము. ఇది చాలా ముఖ్యమైన అంశం, నాకు నచ్చే అంశం కూడా. లక్షలాది మంది పేదపిల్లలకు సంబంధించిన సమస్య. ప్రభుత్వ పరంగా దీనిమీద అవేర్‌నెస్ బిల్డప్ చేసినా, దీనిమీద చర్య పెడితే, లొసుగులు, సూచనలు అన్నీ కూడా ప్రభుత్వ పరంగా తీసుకోడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నాము. ఈ సమస్య పరిష్కారం కావాలనేదే ప్రభుత్వ ఉద్దేశం కూడా.

## 12 నవంబర్, 2002

**ప్రశ్న: దళితులపై అత్యాచారాలను నిరోధించడానికి ప్రతి జిల్లాలో ఒక పోలీస్ స్టేషన్‌ను నెలకొల్పడానికి, రాష్ట్రంలో అట్టి అత్యాచారాలకు సంబంధించిన కేసుల విచారణను శీఘ్రతరం చేయడానికి ప్రతి రెండు జిల్లాలకు ఒక ప్రత్యేక కోర్టును నెలకొల్పేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయించిన విషయం వాస్తవమేనా? అయితే, దానిని ఎప్పుడు ప్రారంభించడం జరుగుతుంది?**

అధ్యక్షా, స్పెషల్ కోర్టులు పెట్టాలని పెద్దలు పున్నయ్యగారి రెకమెండేషన్‌లో ఉంది. ఆ రెకమెండేషన్‌ను యాక్సెప్ట్ కూడా చేశాము. దానికి తగినట్లుగా చర్యలు కూడా తీసుకోవడం జరుగుతోంది. అయితే, రిక్రూట్‌మెంట్ దగ్గర హైకోర్టు కొన్ని క్లారిఫికేషన్స్ అడగడంతో అక్కడ ఆగింది. దానిని కూడా రిజాల్వ్ చేస్తాము.

మేడమ్ స్పీకర్‌గారు, ఉమగారు మాట్లాడుతూ, స్పెషల్ కోర్టులను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జి.ఓ. జారీ చేసిన మాట వాస్తవమేనా? అని అడిగారు. నేను ఇంతకుముందే చెప్పాను గవర్నమెంట్ జి.ఓ. ఇష్యూ చేసింది. అయితే స్టాఫ్ అపాయింట్‌మెంట్ విషయంలో హైకోర్టు క్లారిఫికేషన్స్ అడగడంతో కొద్దిగా డిలే అయింది. దానిని క్లారిఫై చేసి ఇవ్వడం జరుగుతుంది. తరువాత లోక్‌అదాలత్ గురించి అడిగారు. సాధారణంగా ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన కేసులు సెషన్స్ కోర్టులో ట్రయల్ చేయడం జరుగుతుంది. ఏదైనా వెరీ సింపుల్ కేసులున్నట్లయితే, వాటిని లోక్‌అదాలత్‌కు రిఫర్ చేయడానికి ఇబ్బంది ఉండదు. రాజయ్యగారు మాట్లాడుతూ, కేసుల గురించి అడిగారు. కేసులు రిజిస్టర్ అవుతున్నాయి. ఈ సంవత్సరం ఎక్కువగా కేసులు రిజిస్టర్ అయ్యాయి అని మీకు తెలియచేసుకొంటున్నాను. ఫ్రీక్వెంట్‌గా ఆఫీసర్స్ కంపల్సరీగా విలేజెస్‌కు వెళ్లి అక్కడ మీటింగ్స్ పెట్టడం జరుగుతున్నది. శంకర్‌రావుగారు కూడ ఎన్ని కేసులు రిజిస్టర్ అయ్యాయి అని అడిగారు. ఈ సంవత్సరం ఇప్పటి వరకు 2251 కేసులు రిజిస్టర్ అయ్యాయి. కన్విక్షన్ రేటు వచ్చి 11 పర్సెంట్ మాత్రమే. దానికి వివిధ కారణాలున్నాయి. కొందరు ఎదురు తిరుగుతున్నారు. జనార్దన్‌గారు చెప్పినట్లుగా ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల కేసుల విషయంలో ప్రభుత్వం తగిన విధంగా చర్యలు తీసకోవడం జరుగుతున్నది.

※ ※ ※

**12 నవంబర్, 2002**

**ప్రశ్న:** **గత అనేక సంవత్సరాలుగా శ్రీ సయ్యద్ తారుణ్ అహ్మద్ ఛైర్మన్‌గా ఉన్న హైదరాబాద్ లోయర్ ట్యాంక్‌బండ్ వద్ద అసంజుబీ పరిశ్రమలు దాని శాఖలు. ప్రాంజెద్ కంపెనీలు వంటి ఫైనాన్షియల్ కంపెనీలో మన రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్ ప్రజలు కోట్లాది రూపాయలు డిపాజిట్ చేసిన విషయం వాస్తవమేనా?**
**ఆ కంపెనీలు డిపాజిట్లు మొత్తాన్ని చెల్లించకుండా 1999 నుండి వాటిని మూసివేసిన విషయం కూడా వాస్తవమేనా? అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?**

Madam Speaker, in this particular case there is a delay because many people have approached the Single Bench of High Court and then again approached the Division Bench and it gave some direction. Upon the direction of the Division Bench, some of them have gone to Supreme Court of India, I totally agree with what the Hon'ble Member has said just now. But, unfortunately, these companies are not covered under the existing legislation. However, the police have registered a case under Sections 420 and 409 of Cr.P.C. and the necessary investigation is also going on. The only problem is that these companies did not cover under the existing legislation. Even then, necessary investigation is going-on.

Madam Speaker, when this particular case came up before the Supreme Court of India for hearing, they thought that it is covered under the existing legislation and gave its direction. We are filing revision petition before the Supreme Court. As I have just now said, necessary invesgitation by the police is going on and the cases have also been booked against them under the relevant sections.

※ ※ ※

**21 నవంబర్, 002**

**ప్రశ్న: చర్లపల్లి ఆధునిక సెంట్రల్ జైలులో తరచుగా వ్యాధుల కారణంగా ఖైదీలు అత్మహత్యలకు పాల్పడుతూ, మరణిస్తున్న మాట నిజమేనా?**

**కొంతమంది డాక్టర్లు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా వ్యాధులతో బాధపడుతున్న ఖైదీలు ఇబ్బందులను ఎదుర్కొంటున్న మాట నిజమేనా?**

**జైలులోని ఆసుపత్రిలో నియామకమయిన డాక్టర్లు క్వార్టర్లలో నివసించకుండా నగరంలో ఉంటున్న మాట కూడా నిజమేనా?**

**అయితే, ఈ విషయంలో పరిస్థితులను చక్కదిద్దేందుకు ప్రభుత్వం తీసుకునే చర్యలేమిటి?**

తమకు సమకూర్చిన క్వార్టర్లలో డాక్టర్లు ఉండేటట్లు చూడడానికి అవసరమయిన చర్యలను ప్రభుత్వం ప్రారంభించింది. అవసరమయిన డాక్టర్ల నియామకం కోసం తగు చర్యలను ప్రభుత్వం తీసుకుంటున్నది.

అధ్యక్షా, రామకృష్ణారెడ్డిగారు చాలా మంచి హోంవర్క్ చేస్తారు. ఆ విషయంలో వారిని అభినందిస్తున్నాను. వారు చర్లపల్లిజైలుకు వెళ్లి చూసి వచ్చారు. తెలుసుకుని అడిగారు. నేను కరెక్ట్ జవాబు ఇవ్వలేదన్నట్లు చెప్పారు. ఆయన ప్రశ్నలో "వ్యాధులకు గురి అయిన కారణంగా ఖైదీలు ఆత్మహత్యలకు పాల్పడుతున్న విషయం వాస్తవమా" అంటే నేను కాదు అన్నాను. వారు రెండు పేర్లు చెప్పారు. అవి కరెక్ట్. ఆ ఇద్దరూ ఆత్మహత్య చేసుకున్న మాట వాస్తవమే. ఒక ఖైదీ ఉరి వేసుకున్నాడు. మరొకరు యాసిడ్ తాగి చనిపోయారు. వ్యాధులవల్ల చనిపోలేదు. అందుకే 'కాదు' అని జవాబు చెప్పాను. అధికారుల నిర్లక్ష్యం వల్ల వ్యాధులు వస్తున్నాయని వారన్నారు. చక్కటి సౌకర్యాలు, చక్కటి వాతావరణం ఎక్కడా లేనంతగా అక్కడ ఉంది. హ్యూమన్‌రైట్స్ వారు ఇచ్చిన స్టాండర్డ్స్‌తో పూర్తి సౌకర్యాలతో దేశంలోనే ఉన్న ఏకైక జైలు ఇది. అంత చక్కగా కట్టారు. నెగ్లిజెన్స్ వల్ల కానీ, అట్మాస్ఫియర్ పాడయి కానీ వారు చనిపోలేదు. మిగతా విషయాలకు వస్తే, 50 బెడ్ హాస్పటల్ కట్టించాము. చాలా చక్కటి హాస్పటల్ ఉంది. నేను రెండు, మూడుసార్లు సర్ప్రైజ్ విజిట్స్ చేశాను. డాక్టర్లల సంఖ్య చాలడంలేదు. పారా మెడికల్ సిబ్బంది కూడా అవసరం. ఫార్మసిస్ట్‌ల అవసరం ఉంది. తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

※ ※ ※

**18 ఫిబ్రవరి, 2003**

**ప్రశ్న: కేబుల్ ఆపరేటర్లు కేబుల్ ఛార్జిల పేరుతో టి.వి. ప్రేక్షకులపై పెనుభారాన్ని మోపుతున్న విషయం వాస్తవమేనా?**
**కేబుల్ టి.వి. ఆపరేటర్లపై వివిధ ప్రభుత్వ శాఖలు విధిస్తున్న సర్వీసు పన్ను, వాణిజ్య పన్ను, వినోద పన్నులను వినియోగదారులే భరిస్తున్న విషయం వాస్తవమేనా?**
**అయితే, ఈ పన్నుల నుండి ప్రజలకు ఉపశమనం కల్పించడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?**

కేబుల్ టి.వి. ఆపరేటర్లవి ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క రేటును ఛార్జ్ చేస్తున్నారు.

లేదండీ.. మునిసిపల్ కార్పొరేషన్లవి, ఇతర మునిసిపాలిటీలలో ఒక్కొక్క కనెక్షన్‌కు నెలకు రూ. 5 నుండి 9 వరకూ వినోదపు పన్నును మాత్రమే విధించడం జరుగుతున్నది. అదిపెద్ద, చిన్న గ్రామ పంచాయతీలలో కనెక్షన్ సంఖ్యతో నిమిత్తం లేకుండా నెలకు రూ. 200/- మరియు రూ. 100/- గా ఉన్నది.

లేదండీ.. ప్రభుత్వానికి సంబంధించినంత వరకూ వినోదపు పన్ను మాత్రం లెవీ చేస్తున్నాము. అది కూడా మునిసిపల్ కార్పొరేషన్ ఏరియాలలో రూ. 5 మాత్రమే కనెక్షన్‌కు వసూలు చేస్తున్నారు. సెలెక్షన్ గ్రేడ్ మునిసిపాలిటీలలో రూ. 4, గ్రేడ్ - 1, గ్రేడ్ - 11లలో రూ. 3, మిగతా మునిసిపాలిటీలలో రూ. 2, మేజర్ గ్రామపంచాయతీలలో కనెక్షన్స్‌తో సంబంధం లేకుండా రూ. 200 మాత్రమే ఉంటుంది. మైనర్ గ్రామపంచాయతీలలో రూ. 100 మాత్రమే ఉంది. అధికంగా ఏమీలేదు. ట్యాక్స్ కలెక్షన్‌కు సంబంధించి గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం తగ్గింది. రూ.65 లక్షలు మాత్రమే వచ్చింది. 1999-2000లో రూ.1 కోటి, 47 లక్షలు రాగా 2000-01లో రూ. 96 లక్షలు వచ్చింది. ఈ సంవత్సరం రూ.65 లక్షలు మాత్రమే కలెక్షన్ వచ్చింది. ట్యాక్స్ మూలంగా భారం లేదు. కేబుల్ ఆపరేటర్లవి వారి ఇష్టానుసారంగా ప్రాంతాన్ని బట్టి పెంచుతున్నారు. దానికి సెంట్రల్‌యాక్ట్ ఉంది. దానిని రెగ్యులేట్ చేసే అవసరం ఉంది. ఆ విధంగా రెగ్యులేట్ చేస్తాము.

※ ※ ※

**24 ఫిబ్రవరి, 2003**

**ప్రశ్న: రాకపోకల రద్దీని తగ్గించడానికి హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలలోని ప్రధాన రోడ్లపై నెమ్మదిగా వెళ్లే వాహనాలను నియంత్రించాలని ప్రభుత్వం ఏదేని నిర్ణయం తీసుకున్నదా? అయితే, వాటి వివరాలేమిటి?**

అవునండి. రాకపోకలు సజావుగా జరిగేందుకు ఉదయం 8 గంటల నుండి 12.30 గంటల వరకు, సాయంత్రం 3.30 గంటల నుండి రాత్రి 9.30 గంటల వరకు నెమ్మదిగా వెళ్లే సైకిలు రిక్షాలు, పవర్ టెల్లర్లు, ట్రాక్టర్లు, తోపుడు బళ్లు, ఎడ్లబళ్లు, మొదలైన వాటిని నియంత్రించాలని పోలీసుశాఖ నిర్ణయం తీసుకున్నది. దిల్‌సుఖ్‌నగర్ రాజీవ్‌గాంధీ విగ్రహం నుండి మూసారాంబాగ్, మహబూబ్ మాన్షన్, నల్గొండ క్రాస్‌రోడ్స్, లైజార్ క్రాస్‌రోడ్స్, చాదర్‌ఘాట్ రోటరీ, సాలార్ జంగ్ రోటరీ, సాలార్‌జంగ్ మ్యూజియం ద్వారా నయాపూల్ వరకు, అబిడ్స్ జనరల్ పోస్టాఫీసు నుండి బ్యాంక్‌స్ట్రీట్, కోఠీరోడ్డు, ఇసామియా బజార్ ద్వారా చాదర్‌ఘాట్ క్రాస్‌రోడ్స్ వరకూ, తార్నాక జంక్షన్ నుండి ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్, విద్యానగర్, ఫీవర్ ఆసుపత్రి, బర్కత్‌పురా, టూరిస్ట్ హోటల్, కాచిగూడా పోలీసు స్టేషన్, నింబోలి అడ్డ, చాదర్‌ఘాట్ క్రాస్‌రోడ్స్, రంగ్‌మహల్, అఫ్‌జల్‌గంజ్ ద్వారా అఫ్‌జల్‌గంజ్ బస్టాండ్ వరకు, అంబర్‌పేట క్రాస్‌రోడ్స్ నుండి అంబర్‌పేట 6వ నెం. క్రాస్‌రోడ్స్, గోల్నాక, నింబోలి అడ్డా ద్వారా నింబోలి అడ్డా వరకు నియంత్రించడమైంది.

**రాకపోకలు సజావుగా జరిగేందుకు నిర్ణీత సమయాలలో నెమ్మదిగా వెళ్లే సైకిలు రిక్షాలు, పవర్ టెల్లర్లు, ట్రాక్టర్లు, తోపుడు బళ్లు, ఎడ్లబళ్లు, మొదలైన వాటిని నియంత్రించాలని పోలీసుశాఖ నిర్ణయించింది.**

అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు తెలియజేసినట్లుగా మేము టోటల్‌గా వాటిని బ్యాన్ చేయలేదు. పీక్‌పీరియడ్‌లో ఉదయం 8.30 గంటల నుంచి 12.30 గంటల మధ్యలో ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుంది. అదేవిధంగా సాయంకాలం 3.30 నుంచి 9.30 వరకూ కూడా ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుందనే ఉద్దేశ్యంతో కేవలం కొన్ని రూట్స్‌లో మాత్రమే బ్యాన్ చేయడం జరిగింది. అదే విధంగా వీరిని ఎవరూ హెరాస్ చేయకుండా కూడా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇంకా.. రిహాబిలిటేషన్ కార్యక్రమం పోలీసు శాఖలో లేకపోయినప్పటికీ మిగిలిన గవర్నమెంట్ ఏజన్సీలలో ఉన్నాయి కనుక ఆ విధంగా వారికి అవసరమైన సహాయాన్ని అందించేందుకు తగిన చర్యలను తీసుకోవడం జరుగుతుంది.

※ ※ ※

**26 ఫిబ్రవరి, 2003**

**ప్రశ్న: హైదరాబాద్ బేగంబజార్‌లో గల శాంతి ఫైర్‌వర్క్స్ దుకాణం చాలాకాలం నుండి ట్రేడ్ లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న విషయం వాస్తవమేనా?**

**23.10.2002వ తేదీన సదరు షాపులో అగ్నిప్రమాదం సంభవించి, అనేకమంది మరణించిన, కాలిపోయిన విషయం వాస్తవమేనా?**

**అయితే, ఏదేని నష్టపరిహారాన్ని చెల్లించడం జరిగిందా? బాధ్యులైన అధికారులపైన, దుకాణం యజమానిపైన తీసుకున్న చర్య ఏమిటి?**

సర్వశ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్), వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి, పి. శంకరరావు (షాద్‌నగర్) – గౌ. హోంశాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా: హోంశాఖామంత్రి (శ్రీ టి. దేవేందర్‌గౌడ్)

లేదండీ.. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు అదే కాంప్లెక్స్‌లో మెస్సర్స్ శాంతి ఫైర్‌వర్క్స్ పైన ఉన్న కార్తికేయ హోటల్ గదిలో నిద్రపోతున్న12 మంది వ్యక్తులు మంటల్లో కాలి, ఊపిరి ఆడకపోవడం వల్ల మరణించారు. నల్గురు వ్యక్తులకు గాయలయ్యాయి. ప్రభుత్వం నష్ట పరిహారాన్ని ప్రకటించింది. దీనిని చెల్లించడమవుతున్నది. నిందితులైన కీ.శే.అంబాజీరావు భూపే కుమారుడైన శ్రీమాణిక్‌రావు భూపేను, మాణిక్ రావుభూపే కుమారుడైన శ్రీసంజయ్ కుమార్ భూపేలను అరెస్టు చేసి జ్యుడీషయల్ కస్టడీకి రిమాండు చేయడమయింది. ప్రభుత్వం ఈ సంఘటనపై విచారణను జరపడానికి ఏ సభ్య సంఘాన్ని కూడా నియమించింది.

మేడమ్ స్పీకర్ గారూ, గౌరవసభ్యులు నాగేందర్, ఓవైసీ, ఇంద్రసేనారెడ్డి, రఘువీరారెడ్డిగారు చెప్పారు. టోటల్‌గా ఒకసారి మనం దీనిని చూసినట్లయితే, ఎక్స్‌ప్లోజివ్ లైసెన్స్‌ను ఆ షాప్‌కు ఇవ్వడం జరిగింది. అది దాదాపు 1969 సంవత్సరం నుండి నడుస్తూ ఉంది. ప్రతి సంవత్సరం వాళ్లు తమ లైసెన్స్‌ను రెన్యూ చేసుకొంటూ వస్తున్నారు. ఈ ఇన్సిడెంట్ జరిగిన తరువాత, పోలీసు వారు ఒకసారి థరోగా సిటీ అంతా చెక్ చేశారు. ఆ సందర్భంగా 44 కేసులు బుక్ చేశారు. 30 షాపుల లైసెన్సులను క్యాన్సిల్ చేయడం జరిగింది. అదేవిధంగా 45 మందిని అరెస్టు చేయడం జరిగిందని కూడా మీ ద్వారా తెలియ చేసుకొంటున్నాను. అదే విధంగా ఆ రోజు ఈ ఇన్సిడెంట్ జరిగిన తరువాత ఒక దొంగతనం కేసుకు సంబంధించి కొంతమందిని పట్టుకున్నారు. వారి యొక్క ఇంటరాగేషన్‌లో నయీముద్దీన్, He is a small petty criminal. తను చెప్పాడు ఆ లాడ్జిలో మాకు 690రూ. లు మాత్రమే దొరికాయని. ఈయనతో పాటు మరో ముగ్గురు కూడ ఆ లాడ్జికి వెళ్లారు. ఆ విధంగా వాళ్లు అందులోకి వెళ్లినపుడు కాకతాళీయంగా ఫైర్‌ను అక్కడ పడేసి వెళ్లడంతో ఈ ఫైర్ యాక్సిడెంట్ జరిగింది.

ఆ తరువాత వారిని పట్టుకోవడం జరిగింది. ఆ తరువాత పోలీస్ వారు సెక్షన్స్ కూడా మార్చారు. వీరి మీద కూడా కేసు పెట్టడం జరిగిందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. అదే విధంగా

రఘువీరారెడ్డిగారు చెప్పింది నూటికి నూరు శాతం కరెక్ట్. లైసెన్స్ కండిషన్స్‌ను చాలామంది వయొలేట్ చేస్తున్నారు. ఓపెన్ స్పేస్ ఉండాలి.

పైన కట్టడం ఉండకూడదు మొదలైన కండిషన్స్ వున్నా చాలామంది పట్టించుకోవడం లేదు. లాస్ట్‌యియర్ చాలా హెవీగా కేసెస్ బుక్‌చేశారు. వారు చెప్పినట్లు సిటీలోనే కాకుండా రాష్ట్రం మొత్తం మీద ఆ రకంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమద్వారా తెలియజేస్తున్నాను. అంతే కాకుండా ఎక్స్‌ప్లోజివ్స్ యాక్ట్ సెంట్రల్ యాక్ట్. వారు లైసెన్స్‌లు యిస్తున్నారు. యాక్ట్‌లో పొరబాటు లేదు. యాక్ట్ ప్రకారం లైసెన్స్‌లు యిస్తే మాకు సమస్యలు ఉండవు. పర్మిషన్స్ తీసుకున్న తరువాత యిష్టం వచ్చినట్లు చేయడం జరుగుతోంది. ప్రమాదానికి అది కారణంగా నేను తెలియజేస్తున్నాను. లైసెన్స్ యొక్క కండిషన్స్‌ను ఎట్టి పరిస్థితుల్లోను వయొలేట్ చేయకుండా ఖచ్చితంగా చర్యలు తీసుకోవలసిందిగా డిపార్ట్‌మెంట్‌కు చెప్పడం జరిగింది. ఆ విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఒక కాంగ్రెస్ సభ్యుడేమో ఎందుకు డిలే జరిగింది? ఎందుకు ఎక్స్‌గ్రేషియా యివ్వలేదని అడిగారు. నాగేందర్‌గారేమో ఎక్స్‌గ్రేషియా యివ్వవద్దని అంటారు. ఎవరేమన్నా మేము యిస్తాము అధ్యక్షా.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: కాంగ్రెస్‌లో ఉన్న కన్‌ఫ్యూజనే యిది. వారి కన్‌ఫ్యూజన్‌తో మాకు సంబంధం లేదు. మేము చాలా క్లియర్‌గా వున్నాము. ఆ సంఘటనలో చనిపోయిన వ్యక్తులకు ఎక్స్‌గ్రేషియా యివ్వడం జరుగుతుందని చెప్పాను. ఆ విధంగా చనిపోయిన వ్యక్తికి లక్షరూపాయల చొప్పున యిస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను. అదే విధంగా వన్ మ్యాన్ కమిషన్ రిపోర్ట్ వచ్చింది. సేఫ్టీ మెజర్స్ గురించి సూచించారు. సభ్యులు కావాలంటే తప్పకుండా యిస్తాము. ముఖ్యంగా ఇంద్రసేనారెడ్డి గారు పట్టుపడిన వారి పర్టిక్యులర్స్ గురించి అడిగారు. ఈ ముగ్గురు క్రిమినల్స్ పాతవారే. సిబిసిఐడి ఆఫీసు నుంచి ఒక కేసులో తప్పించుకున్నారు. కాని తర్వాత ఆ ఇన్సిడెంట్ చేసినట్లు ఒప్పుకున్నారు. వాళ్లు ఎక్స్‌ట్రీమిస్టులు కారు. వేరే రాష్ట్రాలవారు కూడా కారు. హైదరాబాదుకు చెందినవారే. చిన్న చిన్న దొంగతనాలు చేసేవారు. వీరి మీద కేసులు పెట్టడం జరిగింది.

ఒవైసీగారు లైసెన్సు కండిషన్సు వయొలేట్ చేస్తున్న విషయం గురించి అడిగేరు. నేను అంగీకరిస్తున్నాను. నిన్న, మొన్న చూశాను. ఇంతకు ముందు కూడా చూశాను. అది వాస్తవమే. సూపర్‌విజన్ పెర్‌ఫెక్ట్ గాలేదు. ఎఫెక్టివ్‌గా చేయమని చెప్పాము. నాగేందర్ చెప్పినట్లు ఇవి ఎక్కడైనా ఓపెన్ ప్లేసెస్‌లో పెట్టాలని సూచన చేశారు గౌరవసభ్యులు. ఎక్స్‌ప్లోజివ్స్ యాక్టులో కండిషన్సు క్లియర్‌గా ఉన్నాయి. సేఫ్టీ మెజర్సు క్లియర్‌గా ఉన్నాయి. నిన్న రాత్రి కూడా చూశాను. ఆ ప్రకారంగా పెడితే ఇబ్బందులు ఉండవు. కనుక ఆ ప్రకారంగా ఉంటేటట్లు చర్య తీసుకుంటాము. అంతే కాకుండా ఇల్లీగల్‌గా ఆ యాక్టుకు వ్యతిరేకంగా, లైసెన్సు కండిషన్సుకు వ్యతిరేకంగా ఉంటే వాటిని క్లోజ్ చేయించడం జరుగుతుంది. పర్మిషను కూడా అటువంటి సందర్భాలలో ఇవ్వడం జరగదని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నాగేందర్ ఈ రోజెందుకో ఫైర్ అయిపోతున్నాడు. ఫైర్‌వర్క్స్ అవుతున్నాయి. ఇంద్రసేనారెడ్డిగారు సిటీలో లైసెన్సు కండిషన్సు 2 రకాలన్నారు. చెక్‌లిస్టు ఇవ్వమని అన్నారు. ఎవరైతే లైసెన్సు కోసం అప్లయి చేసుకుంటారో వారికి క్లియర్‌గా చెక్‌లిస్టు ఇప్పిస్తాము. దాని ప్రకారం వారు చేసుకోవచ్చు. గోడౌన్సు సెపరేట్‌గా ఉంటాయి. పండగ టైములో చిన్నగా పెట్టుకునే వారికి టెంపరరీ లైసెన్సులు ఉంటాయి. టెంపరరీ లైసెన్సులకు కొన్ని కండిషన్సు ఉంటాయి. ఆ కండిషన్సు వయెలేట్ చేయకుండా చెక్‌లిస్టు ప్రకారం ఇవ్వడానికి చర్యలు తీసుకుంటాం. ఓవైసీగారు చెప్పిన దానిలో కూడా పాయింటు ఉంది. లొకాలిటీస్‌లో ఎవరు పడితే వారు షాప్సు పెట్టడం, రెసిడెన్షియల్ ఏరియాస్‌లో పెట్టడం వల్ల ఏ చిన్న ప్రమాదం జరిగినా మొత్తం రెసిడెన్స్‌లు దెబ్బతింటాయి. ప్రాపర్ సూపర్ విజన్ లేకుండా ఉండటం వల్ల ఈ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

**ఫైర్ వర్క్స్ చెందిన లైసెన్సు కండిషన్సు వయిలేట్ చేసి ఎవరైనా షాప్సు పెడితే కేసులు పెట్టడం జరుగుతుంది. సీజ్ చేయడం జరుగుతుంది. ఖచ్చితంగా రూల్స్‌ను పాటించాలి.**

ఈసారి ఖచ్చితంగా లైసెన్సు కండిషన్సును ముందుగానే అందరికీ తెలియజేయమని చెబుతాము. లైసెన్సుల కొరకు అప్లయి చేసుకునేవారికి ఈ కండిషన్సు ప్రకారం ఉంటే తప్ప ఇవ్వడం జరగదు. క్రితంసారి మేము చూశాము. ముందే ఎడ్వాన్సులు ఇచ్చామని, అన్నీ తెచ్చేసుకున్నామని, ఈసారికి ఎలవ్ చేయమని రిప్రజెంటేషన్సు వచ్చాయి. ఈసారి ఎడ్వాన్సుగా చెప్పదలచుకున్నాము. లైసెన్సు కండిషన్సు వయిలేట్ చేసి ఎవరైనా షాప్సు పెడితే కేసులు పెట్టడం జరుగుతుంది. సీజ్ చేయడం జరుగుతుంది. ఖచ్చితంగా వీటిని పాటించాలని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఎక్స్‌గ్రేషియా గురించి చెప్పారు. డిలే జరిగింది. ఎందుకంటే వారు గుజరాత్ నుంచి వచ్చారు. వారిని లొకేట్ చేయడం వంటి ఎడ్మినిస్ట్రేటివ్ డిలేస్ జరిగాయి. ఎక్స్‌గ్రేషియా త్వరగా ఇప్పించే ఏర్పాటు చేస్తాము.

మేడమ్ స్పీకర్, రాజశేఖరరెడ్డిగారు చెప్పినట్లు ఈ క్రేకర్సు వల్ల చాలా విపరీతమైన పొల్యూషను, సౌండ్ పొల్యూషను, ఎయిర్ పొల్యూషను చాలా వస్తోంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: ఇది సెంటిమెంటు. మరి గవర్నమెంటు నేషనల్ గేమ్సులో క్రేకర్సు ఎందుకు కాల్చింది?

నేషనల్‌గేమ్సులో కాల్చడం వేరు, మనం ఇంటి ముందు కాల్చడం వేరు. పొల్యూషను తక్కువ చేయాలనే ఉద్దేశంతో చెబుతున్నాం.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: నా ఇంటి ముందు దీపావళి పండగను చేసుకోవద్దనడానికి మీరెవరు?

ఇంద్రసేనారెడ్డిగారు ఫైర్ క్రేకర్సు కాల్చుకుంటే కాల్చుకోమనండి. పక్కవాళ్లకు ఇబ్బంది కలగకుండా చూడాలి. వయెలేషను లేకుండా చూడాలి. అపీల్ చేస్తూ ఉంటాము ప్రతిసారీ. ఈ సారీ చేస్తాము.

**10 మార్చి, 2003**

**ప్రశ్న: పెరుగుతున్న సైబర్ నేరాలను ఎదుర్కొనే కృషిలో భాగంగా ఇ-కాప్ సిస్టంను ప్రారంభించాలని పోలీసు పరిపాలన విభాగం నిర్ణయించిన విషయం వాస్తవమేనా?**
**ఈ సిస్టంను హైదరాబాద్, రంగారెడ్డి, శ్రీకాకుళం జిల్లాలలో ప్రవేశపెట్టడం జరుగుతుందా?**
**అయితే, ప్రభుత్వం దానిని రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరింప చేస్తుందా?**

అవునండీ. ఇ-కాప్స్ పైలట్ ప్రాజెక్ట్‌ను ఇప్పటికే హైదరాబాద్, శ్రీకాకుళం జిల్లాలలో ప్రవేశపెట్టడం జరిగింది. త్వరలో రంగారెడ్డి జిల్లాలో ప్రవేశపెట్టడం జరుగుతుంది.

అవునండీ, వచ్చే రెండు సంవత్సరాలలో దశలవారీగా ఈ ప్రాజెక్టును అన్ని జిల్లాలకు విస్తరింప చేయడం జరుగుతున్నది.

అధ్యక్షా, ఇంతవరకు దీని ఇంపాక్టు ఒకసారి చూసినట్లయితే మొత్తం 4 ప్రాంతాలలో స్టార్టు చేశాము. హైద్రాబాదు, విజయవాడ, విశాఖపట్టణం, శ్రీకాకుళం. దీంట్లో 695 చార్జీషీట్సు, కేసుడైరీ1752, పార్టు1కేసు డైరీ 3171, వీటిద్వారా చేయడం జరిగింది. 27, 749 ఎఫ్.ఐ.ఆర్‌లు బుక్ చేయడం జరిగిందని మీ ద్వారా తెలియ పరుస్తున్నాను. ఇంకా చేయవలసింది చాలా ఉంది. ఫస్టు ఫేజ్ క్రింద 22 కోట్ల17లక్షల రూపాయలు ఖర్చు పెట్టాలని చెప్పి నిర్ధారణ చేశాము, దీంట్లో 11 కోట్ల 29 లక్షల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. క్లూస్ టీమ్ గురించి చెప్పారు. ఈ మధ్యనే జిల్లాలో స్టార్టు చేశాము. సైంటిఫిక్ ఇన్‌వెస్టిగేషన్ అయితే నేరాల నుంచి తప్పించుకోకుండా ఉంటారు. శిక్షలు పడటానికి బాగా ఉపయోగపడుతుంది. చాలా సైంటిఫిక్‌గా క్లూస్ టీమ్ అన్నీపెట్టాము ఇంకా ఫర్దర్ స్ట్రెంథన్ చేయాలని అనుకుంటున్నాము. దేశంలో ఎక్కడలేనటువంటి అంతచక్కగా లేబరేటరీస్ మన దగ్గర ఉన్నాయి. ఆ విధంగా చక్కని సపోర్టింగ్ సిస్టమ్ ఎస్టాబ్లిష్ చేయదల్చుకున్నామని చెప్పి మీ ద్వారా తెలియచేస్తున్నాను. సైబర్‌క్రైమ్ గురించి అడిగారు. సిఐడిలో ఒకపోలీస్‌స్టేషన్ మనదగ్గర తెరవడం జరిగింది. మహిళలకు సంబంధించిన నేరాలపైన ఒక ప్రత్యేకమైన దృష్టిని పెట్టడం జరిగింది. దానికి కావలసిన కౌన్సిలింగ్‌సెంటర్సును ఓపెన్ చేయబోతున్నాము.

We are also worried about the increasing number of atrocities. దానికి గాను కారణాలు ఉన్నాయి, దానిని ఎనలైజ్ చేశాము. ఫలితాలు బాగుంటున్నాయి కనుక రాష్ట్రం మొత్తం ఎక్స్‌టెండ్ చేయాలని అనుకుంటున్నాము. మొత్తం నేరస్థులను అదుపులోపెట్టాము. ఒక చిన్న ఫింగర్‌ప్రింట్ వచ్చినా సరే వెంటనే ఇన్‌వెస్టిగేషన్ ఆఫీసరును పంపించి అక్కడ నుంచి డేటాబేసిక్ ఆ ఫ్రింగర్ ప్రింట్సు ఎవ్వరవని తెలుసుకుంటాము. ఆ విధంగా ఫెసిలిటీస్ దీంట్లో ఉన్నాయి. చాలా ఉపయోగపడుతుంది. రాష్ట్రం మొత్తం దీనిని ఎక్స్‌ప్యాండ్ చేయడం జరుగుతుంది.

As far as my knowledge goes, e-Cop System is a totally diffferent system. But it is a fact that there is certain crime taking place in the internets. Regularly the police are booking cases whenever it is coming to their notice.

**10 మార్చి, 2003**

**ప్రశ్న: విశాఖపట్నం నగర శివారులోని మధురవాడవద్ద ఆ ప్రాంతంలో పెరుగుతున్న నేరాల సంఖ్యను అదుపు చెయ్యడానికి ఒక పోలీసు స్టేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదన ఏదైనా ఉందా?**
**అయితే, అందుకు సంబంధించిన వివరాలేమిటి?**
**లేనట్లయితే, అందుకు గల కారణాలేమిటి?**

అవునండీ. ఈ ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

అధ్యక్షా, పెరుగుతున్న సిటీలకు చివరిగా టౌన్‌షిప్స్ కొత్తగా వస్తున్నాయి. కొందరు నేరస్థులు అక్కడ దాక్కోడానికి వీలుంటుంది. చాలాచోట్ల ఈ సంఘటనలు జరుగుతున్నాయి. ఎక్స్‌ప్యాండ్ అయిన ప్రతిటౌన్‌లోను పోలీస్ స్టేషన్ పెట్టడానికి మ్యాన్ పవర్‌చాలా అవసరం ఉంటుంది. అది కాకుండా రీ ఆర్గనైజేషన్ చెయ్యాలని చెప్పాము. 20, 30 సంవత్సరాల క్రితం ఏర్పడిన పోలీస్ స్టేషన్స్ ఉన్నాయి. ఆ ప్రాంతాలలో నేరాల సంఖ్య తగ్గినప్పుడు, మిగతా ఎక్స్‌టెండ్ అయిన ప్రాంతాలున్నాయి కనుక, జ్యూరిస్ డిక్షన్స్ విషయంలో రీథింక్ చెయ్యాలని చెప్పాము. ఆల్‌రెడీ రంగారెడ్డి జిల్లాలో, హైదరాబాద్ సిటీలో చేయడం జరిగింది. మిగతా ప్రాంతాలలో కూడా ఎక్సర్‌సైజ్‌చేసి, అవసరాన్ని బట్టి జ్యూరిస్ డిక్షన్ ఛేంజ్ చేసే విధంగా చూస్తున్నాము. ఇక్కడ కూడా ఆ విధంగా చెయ్యడం జరుగుతుంది.

**17 మార్చి, 2003**

**ప్రశ్న: రాష్ట్రంలో50 కిలోమీటర్లకు మోటారు వాహన వేగ నియంత్రణా తనిఖీకేంద్రాలను ఏర్పాటు చేయాలనుకుంటున్న విషయం నిజమేనా?**
**ఆ ప్రాంతాన్ని రోజంతా గస్తీ తిరిగేందు కోసం ప్రతి చెక్‌పోస్టుకు ఒక గస్తీవాహనాన్ని సమకూర్చిన విషయం కూడా నిజమేనా?**
**అయితే, వాటిని ఎప్పుడు ఏర్పాటుచేస్తారు?**

రోడ్డుభద్రత, ప్రమాదాల నివారణ, అదేవిధంగా విపత్తులో ఉన్న పౌరులకు సకాలంలో స్పందించడానికి సంబంధించిన అన్ని విషయాల పర్యవేక్షణ, సమన్వయపరచడానికి ఆంధ్రప్రదేశ్

రాష్ట్ర రహదారుల సంస్థను ఏర్పాటు చెయ్యడం జరిగింది. దీనికి అదనంగా రోజంతా సంచార గస్తీ వంటి అనేక ఇతర చర్యల కోసం మొదటి దశలో మొత్తం 60 వాహనాలను సమకూర్చడమవుతుంది. ప్రతి వాహనం రహదారిలోని నిర్దింంష్ట భాగంలో గస్తీ తిరుగుతుంది. రహదారిపై వేగంగా వెళుతున్న వాహనాన్ని వివిధ పాయింట్ల వద్ద ఆకస్మికంగా తనిఖీ చెయ్యడానికి అధునాతన పరికరాలను కూడా వారికి సమకూర్చడమవుతుంది. రహదారి గస్తీ వాహనాలు 2003 మార్చి ఆఖరు నాటికి సిద్ధంగా ఉంటాయి.

అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు కొన్ని సూచనలు చేశారు. రమేష్ రాథోడ్ గారు 60 వెహికల్స్ ఎప్పటిలోగా ఇస్తారన్నారు, అదే విధంగా మత్తు పదార్థాలు తీసుకునే డ్రైవర్స్ పైన ఏమి చర్యలు తీసుకుంటున్నారని అడిగారు. దానికి ఒక అనలైజ్ మేము పెట్టాము. ఆ చెకింగ్ అనేది దీంట్లో పార్ట్ క్రింద ఉంటుందని చెప్పి గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఎవరైతే మత్తు పదార్థాలు తీసుకుంటున్నారో అటువంటి వ్యక్తులకు కూడా చెక్ చేయడానికి ఎక్విప్‌మెంట్ వాళ్లకు ఇస్తామని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ వెహికల్స్ మంత్ ఎండింగ్ లోపల పెట్టడం జరుగుతుంది. అయితే అన్ని డిస్ట్రిక్స్‌కి ఇవాళ హైవేస్‌లో పెడుతున్నాము తరువాత గ్రాడ్యువల్‌గా పెట్టాలని అనుకుంటున్నాము. ఎందుకంటే డిస్ట్రిక్ట్ హైవేస్‌లో కూడా చాలా చక్కగా అవుతుంది. at a time 60 వెహికల్స్‌ను మేము ఇంట్రొడ్యూస్ చేస్తున్నాము. అదే విధంగా కొండబాల కోటేశ్వరరావుగారు నేషనల్ హైవేస్ పైన, స్టేట్ హైవేస్ పైన సలహాలు ఇచ్చారు. అక్కడ కూడా ఎక్కువ పెట్టాలి, ఎందుకంటే హైవేస్ ఎక్కువగా వున్నాయని చెప్పారు. అదే విధంగా రఘునాథరెడ్డిగారు క్లీనర్స్ కొంతమంది డ్రైవర్స్‌కి బదులుగా నడిపిస్తున్నారని చెప్పారు, ఇవి వాస్తవాలే. చెకింగ్‌లలో ఇవన్నీ బయటకి వస్తాయి. అదే విధంగా మధ్యలో రిపేర్స్ కోసం వెహికల్స్ వచ్చేటప్పుడు కొన్ని రాళ్లు పెట్టడం, తరువాత వాటిని తొలగించక పోవడం ఇవన్నీ జరుగుతున్నాయి. అవి కూడా one of the reasons యాక్సిడెంట్స్ జరగడానికని తెలియజేస్తున్నాను. వాటిని నిరోధించడానికి సరైన కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పి తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, డా. శివరాంగారు ఉదయం నాలుగు నుండి ఆరు మధ్యలో యాక్సిడెంట్స్ జరుగుతున్నాయని చెప్పారు. విధంగా 50 కి.మీ దగ్గర చెక్‌పోస్ట్‌ని స్పీడ్ చెక్‌ని చేయాలని వారు సూచనలిచ్చారు. మేము దీనిని కూడా అనలైజ్ చేయించాము. వారు అన్నట్లుగా యర్లీ అవర్స్‌లో ఎక్కువ యాక్సిడెంట్లు జరుగుతున్నట్లుగా, ఆల్ డిస్ట్రిక్ట్స్‌లో జరుగుతున్నటు వంటి యాక్సిడెంట్స్ పైన అనలైజ్ చేయించాము. ఏ టైంలో, ఏ వెహికల్‌లో, ఏ క్యాటగిరీ ఆఫ్ వెహికల్, ఏ ప్రదేశంలో ఎక్కువ యాక్సిడెంట్స్ జరుగుతున్నాయని సైన్‌టిఫిక్‌గా అనలైజ్ చేయించడం జరిగింది. ఆల్‌డిస్ట్రిక్స్ లోపల చేసిన తరువాత ఈ వెహికల్స్ ఎక్కడ పెట్టాలన్న నిర్ణయానికి వచ్చాము. అక్కడ నుండి ఆ వెహికల్స్‌కి అన్నీ కూడా పెట్రోలింగ్ పెట్టడం, అదే విధంగా ఆర్ అండ్ బి డిపార్టుమెంటు వారికి ఎక్కడ కర్వ్స్ అన్నీ సరిచేయడానికి, రెడ్ మార్కింగ్స్ చేయించడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పి వాళ్లకు కూడా లిస్టౌట్ చేసి పంపిస్తున్నామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, పాపారావుగారు ఓవర్ టేకింగ్, రెడ్‌స్టికర్స్ పైన కొన్ని సలహాలిచ్చారు. మొన్న జరిగినటువంటి 304 అయిన తరువాత నేను అఫీషియల్స్‌తో మీటింగ్ ఏర్పాటు చేశాను. అక్కడ వారిచ్చిన సలహాలు తీసుకోవడం జరిగిందని, దాంట్లో ఇంప్లిమెంటేషన్ షార్ట్‌లీ వస్తుందని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేసుకుంటున్నాను. అదేవిధంగా నరసింహయ్యగారు లారీల గురించిచెప్పారు. వచ్చింది. వాటిపైన కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెబుతున్నాను. చాలా వేగంగా లారీలు వెళ్లడం, అదే విధంగా ఇసుక తీసుకొని వెళ్లేటప్పుడు పైన కవర్ లేకపోవడం ఇవన్నీ కూడా చాలా యాక్సిడెంట్లకు దారి తీస్తున్నాయి. త్వరలో అందరు ఎస్.పి.లకు కూడా కమ్యూనికేట్ చేస్తామని చెబుతున్నాను. వీటన్నిటికి కూడా సరైన చర్యలు తీసుకుంటామని మీ ద్వారా తెలియజేస్తున్నాను. అధ్యక్షా, నక్రెకల్ దగ్గర రోడ్ డివైడర్‌ల గురించి చెప్పారు, అదికూడా నేను కన్‌సర్న్‌డ్ డిపార్టుమెంటు వారికి తెలియజేస్తానని చెబుతున్నాను. ధర్మారావుగారు ఉదయం 2 గంటల నుంచి 3.30 వరకు బ్యానింగ్ ఆఫ్ వెహికల్స్ గురించి సలహాలిచ్చారు. ఇందులో రెండు ప్రాబ్లమ్స్ మా వాళ్లు చెబుతున్నారు.

ఏ టైమింగ్‌లో నైనా వాళ్లు బ్యాన్ చేసినట్లయితే మొత్తం పార్కింగ్ ప్రాబ్లమ్ అయి, హైవేస్ అన్నీ కూడా బ్లాక్ అయిపోయే ప్రమాదం ఉంది. ఆ టైమింగ్ కాగానే ఇమ్మీడియేట్‌గా మనం వదిలేస్తే కనుక సడన్‌గా అన్ని వెహికల్స్ ఒకసారి బయలుదేరిన తరువాత ఇంకా ప్రమాదాన్ని పెంచుతుంది కాని ప్రమాదం అరికట్టబడదు. అది మంచి సలహా కాదేమో అని అనుకుంటున్నాను. స్పీడ్ కంట్రోల్ చేయడం తప్ప మొత్తం స్పెసిఫిక్ టైమింగ్ లోపల వెహికల్స్ బ్యాన్ చేయడం మొదలు పెడితే ఇబ్బంది కలుగుతుంది. అట్ యర్లీ అవర్స్ లోనే యాక్సిడెంట్లు ఎక్కువ జరుగుతాయినేది 100% కరెక్టు. because drivers అందరూ కూడా చాలామంది నిద్రపోతూ ఉంటారు. ఆ టైంలో కొద్దిగా ఇబ్బందులు ఉన్నాయి. కాని banning that specific time will create further problem అని మా వాళ్లు స్టడీ చేసి చెప్పారు. అందుకే అది విరమించుకున్నామని మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

అదే విధంగా లైసెన్స్ క్యాన్సిలేషన్ గురించి చెప్పారు. మత్తు పదార్థాలు తీసుకునే వారిపైన చర్యలు తీసుకోవడం, ఫైన్ వేయడం, ఆ తరువాత లైసెన్స్ క్యాన్సిల్ చేయడం జరుగుతుందని చెప్పి తెలియజేస్తున్నాను. బాబూరావుగారు స్పీడ్ లిమిట్ రికార్డర్స్ గురించి చెప్పడం జరిగింది. దానిలో ముఖ్యంగా చెక్‌పోస్ట్‌ల దగ్గర మహబూబ్‌నగర్ దగ్గర కొత్తగా ఇంట్రడ్యూస్ చేశాము. ఒక ప్రాంతం నుండి ఎంటర్ అయ్యేటప్పుడు అతనికి టైమింగ్ వేసి ఇస్తూ, నెక్స్ట్ చెక్‌పోస్ట్ దగ్గర ఆ టైం వేసినటువంటి స్లిప్ ఇవ్వాలని కండిషన్ పెట్టాము. ఎక్స్‌పెరిమెంటల్‌గా అక్కడ మొదలు పెట్టాము, దానివల్ల యాక్సిడెంట్స్ ఆ పర్టిక్యులర్ జోన్ లోపల తగ్గుముఖం పట్టాయని మా వాళ్లు చెబుతున్నారు. గౌరవ సభ్యులు కూడా మాతో బాటు అది ఇనాగ్యురేట్ చేసినప్పుడు ఉన్నారు. కాని, అక్కడ వీళ్లు స్లిప్స్ ఇవ్వడానికి, అది రాయడానికి రొడ్స్‌పైన వెహికల్స్ అరగంట సేపు లేక గంట సేపు డిలే అవుతుందని చెప్పి ఒక కంప్లయింట్ ఇచ్చారు. ఒక చెక్‌పోస్ట్‌లో స్లిప్స్ రాయాలి, రెండవ చెక్‌పోస్ట్‌లో స్లిప్స్ ఇవ్వాలి. ఈ రెండింటి దగ్గర టైమింగ్స్ కొద్దిగా ఇబ్బందవుతుందని చెప్పారు.

అందుకని స్పెషల్ చెకింగ్ ఎక్విప్‌మెంట్స్ మనకు ఉన్నాయి, అవి కొద్దిగా కాస్ట్‌లీగా ఉంటాయి. అవి కొన్ని అయినా సరే తీసుకురావాలని అనుకుంటున్నాను. ఆ విధంగా కొన్ని ఇంపార్టెంట్ జంక్షన్స్ ముఖ్యంగా యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాలలో వాటిని ప్రవేశ పెట్టాలని అనుకొంటున్నాము. సో దట్, దానిని పెడితే ఆటోమేటిక్‌గా రికార్డ్ అవుతుంది. దానిపైన చర్యలు తీసుకోవడానికి అవకాశం బాగాఉంటుంది. అదేవిధంగా శంకర్‌రావుగారు మొబైల్ అంబులెన్స్‌స్ గురించి అడిగారు. హైవే పెట్రోలింగ్‌లో అంతర్ భాగంగా ఇప్పుడు మేము ఇంట్రడ్యూస్ చేయబోతున్నటు వంటి 60 వెహికల్స్‌తో పాటుగా ఈ వెహికల్స్‌లో ఉన్నటువంటి వ్యక్తులకు పారా మెడికల్ ట్రైనింగ్ ఆల్‌రెడీ స్టార్ట్ చేశాము. 400 మందికి మొదట్లో ఇవ్వాలని అనుకున్నాము. ఆల్‌రెడీ 200 మందికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఆ విధంగా వారికి అన్నివిధాలుగా ఇంటిగ్రేటెడ్‌గా ఇవ్వడం జరుగుతుందని మీ ద్వారా తెలియ జేసుకుంటున్నాను. దీని తరువాత అంబులెన్స్‌స్ పెట్టాలని అనుకుంటున్నాము. ఇంపార్టెంట్ జంక్షన్స్‌లో ఆల్‌రెడీ ప్రైవేట్ నర్సింగ్ హోమ్స్‌తో కూడా మాట్లాడాము. గవర్నమెంట్ హైవేస్ పైన ఉన్నటు వంటి గవర్నమెంట్ హాస్పిటల్స్ దగ్గర కొన్ని అంబులెన్స్ ప్రొవైడ్ చేయాలని అనుకున్నాము.

**రోడ్డు ప్రమాదాలను తగ్గించాడానికి ఉపయోగించే స్పెషల్ చెకింగ్ ఎక్విప్‌మెంట్స్ మన వద్ద ఉన్నాయి. అవి కొద్దిగా కాస్ట్‌లీగా ఉంటాయి. అవి కొన్ని అయినా సరే మరికొన్ని తీసుకువస్తాము.**

ఆ విధంగా అంబులెన్స్ ఉంటాయని, ఇంతవరకు మాత్రమే ఇప్పుడున్న పెట్రోలింగ్ వెహికల్స్‌లో వీళ్లకు కూడా ఆక్సిజన్ సిలిండర్స్ లాంటివి కొన్ని ఇస్తే ఏదైనా ఎమర్జెన్సీలో వాడుకోవడానికి అవకాశం ఉంటుందని, ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

**17 మార్చి, 2003**

ప్రశ్న: **రాష్ట్రంలో తరచుగా సంభవిస్తున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వం ఏవేని చర్యలను తీసుకుంటున్నదా?**

**అయితే అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?**

**రోడ్డు ప్రమాదాలలో మరణించిన వ్యక్తుల కుటుంబాలకు ప్రభుత్వం సమకూరుస్తున్న ఆర్థిక సహాయం వివరాలు ఏమిటి?**

అవునండీ. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు, గాయపడిన వ్యక్తులకు తక్షణ సహాయం అందించడానికి తీసుకోవలసిన అన్ని రకాల నివారణ చర్యలను అమలు పరిచేందుకు ఒక ఏకీకృత ప్రణాళికను తయారు చేయడానికి రాష్ట్రహైవే అథారిటీని ఏర్పాటు చేయడం జరిగింది. 26 రోడ్డు ప్రమాదాలలో మరణించిన వ్యక్తుల కుటుంబాలు బీమా సంస్థల నుండి ఆర్థిక సహాయాన్ని క్లెయిమ్ చేస్తున్నాయి.

మేడమ్ స్పీకర్, గౌరవ సభ్యులు యిన్సూరెన్స్ గురించి అడిగారు. ఇన్సూరెన్స్ కవర్ లేని వ్యక్తులకు 'ఆపద్బంధు' ద్వారా సహాయం చేయడం జరుగుతూ ఉంది. లోకల్‌గా క్లెయిమ్ చేస్తున్నారు. అదే విధంగా కన్సాలిడేటెడ్ ప్లాన్ ఒకటి తయారు చేశాము. మొదటి ప్రశ్నకు సమాధానం చెప్పడం జరిగింది. చెక్‌పోస్టులను గురించి వారన్న దానిలో కొంత వాస్తవం ఉంది. చెక్‌పోస్ట్‌లు పెడితే ఇలాంటి సమస్యలు రావడానికి అవకాశం ఉంటుంది కనుక కొంతవరకు స్పీడ్ కంట్రోల్ ఎక్విప్‌మెంట్ పెట్టాలని అనుకుంటున్నాము. కాస్ట్లీ ఎక్విప్‌మెంట్ కాబట్టి ఒకేసారి పెట్టడం సాధ్యంకాదు. ఫేజ్డ్ మ్యానర్‌లో పెట్టాలనే నిర్ణయానికి వస్తున్నాము. ఆ విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా త్రాగి నడిపే వ్యక్తులను గురించి అడిగారు. దాన్ని ఎనలైజ్ చేయడానికి చెక్‌పోస్ట్‌లే కాకుండా పెట్రోలింగ్ వెహికిల్స్ పెడుతున్నాము. అందులో ఎక్విప్‌మెంట్ పెట్టాలనే నిర్ణయం తీసుకున్నాము. సుప్రీంకోర్ట్ డైరెక్షన్ డిటెయిల్స్ చూశాను. చనిపోయినవారికి యిన్సూరెన్స్ కవర్ లేకపోతే, మనరాష్ట్రంలో ఆపద్బంధు క్రింద తీసుకోవడానికి అవకాశం యిస్తున్నాము. మిగతా ఏదయినా ఉంటే, జడ్జిమెంట్ అమల్లోకి వస్తే అందరికీ మంచిగా ఉంటుంది.

నేను పేపర్‌లో చూశాను. డిటెయిల్డ్‌గా జడ్జిమెంట్ కాపీ చూడలేదు. ఇన్సూరెన్స్ కంపెనీల కోసం 27 యిచ్చిన జడ్జిమెంట్‌గా చూడడం జరిగింది. డిటెయిల్స్ వచ్చాక చర్యలు తీసుకుంటాము.

**20 మార్చి, 2003**

ప్రశ్న: **వరంగల్‌జిల్లా, శాయంపేట మండలం, పెద్దకొడెపాక గ్రామంలో 9.1.2003 తేదీన మహిళలు, పిల్లలు, వృద్ధులను వారి గృహాలనుండి బయటకి లాగి పోలీసులు విచక్షణా రహితంగా కొట్టి లాఠీఛార్జికి పాల్పడిన విషయం వాస్తవమేనా?**
**పోలీసులు జరిపిన క్రూరమైన లాఠీచార్జీలో 45 సంవత్సరాల వయస్సు గల దళితుడు మరణించిన విషయం కూడా వాస్తవమేనా,**
**అయితే, పోలీసు సిబ్బందిపై తీసుకొన్న చర్య ఏమిటి?**

మేడమ్ స్పీకర్, ఇది 304 గా వేస్తే బాగా ఉండేది. అభిప్రాయాలు క్లియర్‌గా చెప్పుకునే అవకాశం ఉండేది. ఇది క్వశ్చన్ అవర్ కాబట్టి, లిమిటేషన్స్ ఉన్నాయి. ఇబ్బంది ఉంటుంది. ఆ రోజు దురదృష్టకరమైన సంఘటన జరిగింది. అక్కడ ఒక అమ్మాయి డెడ్‌బాడీ అగుపించడం, గ్రామస్తులు గం. 6.30 మధ్యలో చెప్పారు. 9వ తారీఖున. అర్ధగంటలో రీచ్ అయి, ఇన్వెస్టిగేషన్ కంప్లీట్ అయింది. పోస్టుమార్టం చేయడానికి పోలీసులు ప్రయత్నం చేశారు. చేస్తే, వారు బాడీని తీసుకెళ్లడానికి వీలు లేదని అన్నారు. ఈ చిన్న అమ్మాయి మర్డరు అయిందని తీసుకెళ్లడానికి వీలులేదని గొడవచేశారు. అంతవరకు కూడా పోలీసువారు సంయమనంతో వున్నాయి. మీన్‌వైల్

బాడీని తీసుకెళ్లాలి? ఎవరు అయితే ఇద్దరు అనుమానితులు వున్నారో, వారి ఇళ్లపై వెళ్లి తలుపులు పగలుగొట్టి, డామేజ్ చేయడం, చివరకు ఇద్దరిని పట్టుకుని శిక్షిస్తామని చెప్పడం, ఇళ్లను డామేజ్ చేయడమే కాకుండా కాల్చడానికి ప్రయత్నం చేశారు.

ఇవన్నీ జరుగుతుంటే, ఫోర్స్‌ఫుల్‌గా కాకుండా వారిని డిస్‌బర్స్ చేశారు. చేసి, ఆ బాడీని తీసుకెళ్లడం జరిగింది. అవసరం అనుకుని, ఫోర్స్ ఫుల్‌గా డిస్‌బర్స్ చేశారు. చెదర గొట్టారు. లాఠీఛార్జి కూడా అయింది. లాఠీఛార్జి చేసి ఉండవచ్చు. To control the situation, they might have resorted to lathi charge. మాబ్‌ను డిస్‌బర్స్ చేసి బాడీని తీసుకెళ్లారు. ఆ విధంగా జరిగిందా? అక్కడ ఒక సమస్య ఏమంటే అనే వ్యక్తి చనిపోయాడని మళ్లీ ఒక రిపోర్టుచేశారు. వరంగల్‌కు తీసుకు వచ్చారు. జిల్లా కలెక్టరు ఆఫీసు దగ్గర లాఠీఛార్జి చేశారని ఎం ఎల్ ఏ గారు ధర్నా చేశారు. వీరందరు రిపోర్టు చేయడం జరిగింది. కేసు బుక్ చేశారు. ఎఫ్.ఐ.ఆర్. ఇష్యూ చేశారు. పోస్టుమార్టెమ్ చేశారు. రిపోర్ట్సు కూడా వచ్చాయి. బాడీలో ఎలాంటి ఇన్‌జూరిస్ లేవు. నేచురల్ డెత్ అని వచ్చింది. మళ్లీ ఆర్గాన్సు డిసీజ్ ఉన్న వ్యక్తి అని రిపోర్టు వచ్చింది. ఆ విధంగా చనిపోయారు అని రిపోర్టులో ఇచ్చారు. ఈ అమ్మాయి కేసు ఇన్‌వెస్టిగేషన్‌లో ఉంది. ఫైనల్ రిపోర్టు కోసం వెయిట్ చేస్తున్నారు. ఇన్‌వెస్టిగేషన్ జరుగుతా ఉంది.

నేను ఫాక్ట్స్ చెబుతాను. నాకు తెలిసినంత వరకు, నాకు ఇచ్చిన సమాచారాన్ని ఆధారం చేసుకుని చెబుతాను. ఒకసారి ప్రశ్న చూడండి అధ్యక్షా... కొట్టారా? అని ప్రశ్న వేసినందుకు 'లేదు' అన్నాను. డిస్‌బర్స్ చేసినది వాస్తవమని నేను చెబుతున్నాను. ఎఫ్ ఎస్ ఎల్., అమ్మాయి మర్డర్ కేసులో రిపోర్టు అఫిషియల్‌గా తొందరగా వస్తుంది. తొందరగా ఇవ్వాలని కోరడం జరిగింది. 19 మందిని ఇంటరాగేషన్ చేశారు. ఆ కేసు ఇన్‌వెస్టిగేషన్ లో ఉంది. తప్పనిసరిగా నిందితులను పట్టుకోవడం జరుగుతుందని తెలియచేస్తున్నాను. కేసు రిజిస్టరు చేశారు. ఇన్‌వెస్టిగేషన్ చేస్తున్నారు. 19 మంది స్టేట్‌మెంట్స్ రికార్డు చేశారు. The case is under investigation. They are waiting for FSL Report.

కేసు ఇన్‌వెస్టిగేషన్‌లో ఉంది. గ్రామస్తులపై పెట్టిన కేసుల గురించి చెప్పారు. అక్కడ ఆ రోజు ఒక ఎస్.ఐ. ఒక హెడ్ కానిస్టేబుల్, ఆరుగురు కానిస్టేబుల్స్ ఇంజ్యూర్ అయ్యారు. ఆ విధంగా... (అంతరాయం) వారిపై అటాక్ చేశారు. ఎమోషన్స్ ఉన్నాయి అంతవరకు ఒప్పుకుంటాను. ఏమి చేయాలని ఆలోచన చేయవచ్చు. కేసు ఇన్‌వెస్టిగేషన్‌లో ఉంది. ఎఫ్ ఎస్ ఎల్. రిపోర్టుకోసం వెయిట్ చేస్తున్నాము. తప్పకుండా నిందితులను పట్టుకోవడం జరుగుతుంది. తగిన విధంగా శిక్షించడం జరుగుతుంది.

※ ※ ※

**22 మార్చి, 2003**

**ప్రశ్న: పూర్వాపరాలను ధృవీకరించే విషయంలో రాష్ట్రంలోని పోలీసులకు, పాస్‌పోర్ట్ అధికారులకు మధ్య సమన్వయం కొరవడుతున్న విషయం వాస్తవమేనా? దరఖాస్తులను సరిచూసే పోలీసులు అవినీతికి పాల్పడుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?**

**ధృవీకరణ కోసం పాస్‌పోర్టు అధికారులు పోలీసు శాఖకు చెల్లిస్తున్న రుసుం ఎంత? నకిలీ పాస్‌పోర్టును కలిగి ఉన్నందుకు రాష్ట్రంలో ఎంతమందిని నిర్బధించారు?**

**నకిలీ పాస్ పోర్టులను అదుపు చేయడానికి తీసుకుంటున్న చర్యలేవి?**

లేదండీ.. పోలీసుల దరఖాస్తుల పరిశీలనలో అవకతవకలకు పాల్పడిన కొన్ని సంఘటనలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయి. వారిపై శాఖా పరంగా చర్య తీసుకోవడమయింది.

**26 మంది పాకిస్థాన్ జాతీయులు ఓవర్ స్టే ఉన్నట్లుగా తెలిసింది. వాళ్లలో మెజార్టీ మహిళలు, పిల్లలే. అదే విధంగా ఓవర్ స్టేలో ముఖ్యంగా 30 మంది కనపడకుండా పోయారు.**

పాసుపోర్టు కార్యాలయం రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 200/- లను చెల్లిస్తున్నది.

రాష్ట్రంలో నకిలీ పాసుపోర్టులను కలిగి ఉన్నందుకు 71 మందిని అరెస్టు చేయడం జరిగింది. నకిలీ పాస్టుపోర్టుల సమస్యను అరికట్టడానికి పరిశీలన ప్రక్రియను కట్టుదిట్టం చేయడం, పరికరాలు, మౌలిక సదుపాయాలు సమకూర్చడం, సిబ్బందికి శిక్షణ ఇవ్వడం వంటి వాటితో పాటు సాధ్యమయ్యే చర్యలన్నింటిని తీసుకోవడ మవుతున్నది

మేడమ్ స్పీకర్‌గారు, డా లక్ష్మణ్‌గారు చెప్పినది చాల ఇంపార్టెంట్ ఇష్యూ. Verification of the persons before issuing passports స్ట్రీమ్‌లైన్ చేయవలసిన అవసరం ఉంది. ఆ విధంగా చేస్తున్నాం. అధ్యక్షా, ఎంతమంది అధికారుల మీద మీరు చర్య తీసుకున్నారని గౌరవసభ్యులు అడిగారు. గత అయిదు సంవత్సరాల్లో నల్గురు ఎస్.ఐ.ల మీద, ఒక ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్స్ మీద, ఒక క్లర్క్, ఒక డిపిఓ మీద యాక్షన్ తీసుకున్నాం. ఒక హెడ్ కానిస్టేబుల్‌ను, ఒక క్లర్క్‌ను, ఒక డిపిఓను అరెస్టు కూడా చేశామని మీ ద్వారా గౌ. సభ్యులకు తెలియచేస్తున్నాను. ఇంతవరకు 71 కేసులను రిజిస్టర్ చేయడం కూడా జరిగిందని ఇంతకు ముందే చెప్పాను. ఎంతమంది ఓవర్‌స్టే ఉన్నారని అడిగారు. 26 మంది పాకిస్థాన్ జాతీయులు ఓవర్ స్టే ఉన్నట్లుగా తెలిసింది. వాళ్లలో మెజార్టీ మహిళలు, పిల్లలే. అదే విధంగా ఓవర్ స్టేలో ముఖ్యంగా 30 మంది కనపడకుండా పోయారని కూడా మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియ చేస్తున్నాను. వీరిలో కూడ చాలా మంది మహిళలు, పిల్లలే అని కూడ మీకు తెలియ చేసుకుంటున్నాను.

అధ్యక్షా, లక్ష్మణ్‌గారు మాట్లాడుతూ, స్ట్రీమ్‌లైన్ చేయడానికి ఏమి స్టెప్స్ తీసుకొంటున్నారు ఫ్యూచర్‌లో అని అడిగారు. నాగేందర్‌గారు చెప్పినట్లుగా ఇంతకు ముందే నేను పాస్‌పోర్టు అధికారులను పిలిపించి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి డిస్‌కస్ చేయడం జరిగింది. పాస్‌పోర్టు కార్యాలయ ఉద్యోగస్తులు చేయవలసిన కార్యక్రమాలేమిటి, పోలీసులు ఏ విధంగా తమ విధులను నిర్వర్తిస్తే బాగుంటుంది, స్టేట్ గవర్నమెంట్ ముఖ్యంగా పోలీసు డిపార్టుమెంట్ ఏ విధంగా ఈ విషయంలో కో ఆర్డినేట్ చేయాలి అనే విషయాల మీద చాలా డిటేల్డ్‌గా డిస్‌కస్ చేసి, యాక్షనబుల్ పాయింట్స్‌ను కొన్ని తయారు చేశాం. ఫీల్డ్ వెరిఫికేషన్‌కు సంబంధించి కొత్త ఫార్మేట్ డిజైన్ చేయడం జరిగింది. అదే విధంగా మొత్తం మన రాష్ట్రంలో క్రిమినల్స్‌కు సంబంధించి డేటా బ్యాంక్ ఒకటి క్రియేట్ చేశాం, so that Intelligence Department can immediately verify whether the particular persons are in the data bank or not verify whether the particular persons are in the data bank or not అంతే కాకుండా, పాస్‌పోర్ట్ ఆఫీస్, డిస్ట్రిక్ హెడ్ క్వార్టర్స్, ఇంటిలిజెన్స్ ఆఫీసులు వీటన్నింటిని అనుసంధానం చేస్తూ ఆన్‌లైన్ కనెక్టివిటీ ఇవ్వబోతున్నాం.

తొందరలోనే అది అయిపోతుంది, దానివల్ల వెరిఫికేషన్‌కు ఎక్కువ టైమ్ పట్టకుండా పర్‌ఫెక్ట్‌గా వెరిఫికేషన్ జరగడానికి అవకాశం ఉంటుందని కూడ గౌరవసభ్యులకు మీ ద్వారా తెలియచేస్తున్నాను. అంతే కాకుండా, ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహించేందుకు కావలసిన సిబ్బంది తక్కువగా ఉన్నారు. కాబట్టి వారి సంఖ్యను పెంచాలనుకొంటున్నాం. అదే విధంగా వారికి కొన్ని ఫెసిలిటీస్ ఇవ్వాలనుకొంటున్నాం. పాస్‌పోర్టు ఆఫీసు కలెక్టు చేస్తున్న 200 రూ. లు మొత్తం ఇవ్వాలని అడుగుతున్నాం. పాస్‌పోర్టు ఇష్యూ చేసే దాంట్లో ముఖ్యమైన పని వెరిఫికేషన్. దానిని ఎస్.పి. ఇంటిలిజెన్స్ వాళ్లు చేస్తారు. కాబట్టి వారికి కూడ కొన్ని ఫెసిలిటీస్ ఇచ్చి, ఆ వ్యవస్థను కూడ ఇంకా స్ట్రీమ్‌లైన్ చేయించాలి. పాస్‌పోర్టు ఆఫీసు నుండి వచ్చే డబ్బును దానికి కేటాయించాలను కొంటున్నాం, ఆ విధంగా మొత్తం వ్యవస్థను స్ట్రీమ్‌లైన్ చేస్తే భవిష్యత్‌లో సిస్టమ్యాటిక్‌గా పాస్‌పోర్టులను ఇష్యూ చేయడానికి అవకాశం ఉంటుందని తెలియచేస్తున్నాను. ఎందుకంటే మన పాస్‌పోర్టు కార్యాలయమే అత్యధిక సంఖ్యలో పాస్‌పోర్టులు జారీ చేస్తున్నది.

ఈ మధ్య కాలంలో పాస్‌పోర్టు ఇష్యూలో కొంత స్ట్రింజెంట్‌గా ఉండటం వల్ల కొంత ఇబ్బంది కల్గిన మాట వాస్తవమే. I do agree with you. కాకపోతే దానిని కూడ స్ట్రీమ్‌లైన్ చేస్తే ఈ సమస్యలు పోతాయని మీకు తెలియచేస్తున్నాను. హౌజ్‌కు సంబంధించి ఎవరయితే వెళ్లాలనుకొంటారో వారి పట్ల మేము ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటున్నామని తెలియచేస్తున్నాను. 24,965,303 పాస్‌పోర్టు వివరాలను మొత్తం కంప్యూటరైజ్ చేయడం జరిగింది. మన రాష్ట్రంలో 2 లక్షల 13 వేల మందికి ప్రతి సంవత్సరం పాస్‌పోర్టులను ఇష్యూ చేస్తున్నాం. అయిదు వేల మందికి వీసాలు వస్తున్నాయి. కనుక దానివల్ల చాల హెవీ బర్డన్ అవుతున్నది. దానికి తగినట్లుగా డిపార్టుమెంట్‌ను స్ట్రీమ్‌లైన్ చేయడం జరుగుతున్నది.

ఇంద్రసేనారెడ్డిగారు సజెషన్ ఇచ్చారు. మంచి సజెషనే అయినా ఆ మధ్య కాలంలో క్రిమినల్ యాక్టివిటీస్ ఉంటే వెరిఫై చెయ్యక తప్పదు. కాలేజీలో ఉన్నా, క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్ వెరిఫై

చెయ్యవలసి ఉంటుంది. శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: పాస్‌పోర్ట్ పీరియడ్ 10 సంవత్సరాలుంటే, పాస్‌పోర్ట్ తీసుకున్న తరువాత కూడా క్రిమినల్ యాక్టివిటీస్‌లో ఇన్‌వాల్వ్ కావచ్చు కదా?

తప్పకుండా ఒకసారి పరిశీలిస్తాము. రామనారాయణరెడ్డి గారు చెప్పారు. గుజరాత్ గురించి చెప్పారు. వారు చెప్పింది కొంతవరకూ వాస్తవమే. 2001-02 లో 8 మందిని అరెస్ట్ చేశాము. 2002-03 లో 29 మందిని అరెస్టు చేయడం జరిగింది. ఈ సంవత్సరం 5 మందిని అరెస్టు చేశాము. 8 మందినీ, 14 మందినీ ఎయిర్‌పోర్ట్, ఇమిగ్రేషన్‌కు సంబంధించిన వారికి సంబంధించి చర్య తీసుకోవడం జరిగింది.

**22 మార్చి, 2003**

**ప్రశ్న: భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి సమక్షంలో వరంగల్‌లో 2003 జనవరి 3వ తేదీన జరిగిన జన్మభూమి సమావేశం నుండి పోలీసులు మహిళలను జుట్టు పట్టుకుని ఈడ్చి, భయాందోళనలను కలుగ చేసిన విషయం వాస్తవమేనా?**
**అయితే, మహిళలపై అట్టి క్రూర చర్యకు పాల్పడిన పోలీసు సిబ్బందిపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?**

లేదండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

అధ్యక్షా, వారి ప్రశ్న చూడండి. జుట్టుపట్టుకుని ఈడ్చి, భయాందోళనలను కలుగచేసిన విషయం వాస్తవమా అన్నారు. ఆ రోజు 3.1.2003. 45వ వార్డ్, కరీమాబాద్‌లో జన్మభూమి కార్యక్రమం నడుస్తోంది. మంత్రిగారు కడియం శ్రీహరిగారి సమక్షంలో నడుస్తోంది. రాజేశ్వరరావు అని బి.జె.పి మేయర్ ఉన్నారు. కమీషనర్ ఉన్నారు. కార్యక్రమం సాగుతోంది. ఆ టైంలో అరికల రాణి నాయకత్వంలో గొడవ చెయ్యడం మొదలు పెట్టారు. పోలీసులు చెప్పారు. రిప్రజంటేషన్ కావలంటే మంత్రి గారికి ఇవ్వండి అన్నారు. అయినా కూడా వినిపించుకోకుండా, గొడవపెట్టుకుని, ముందుకు వచ్చారు. అక్కడగల కొంతమంది వారిని ప్రివెంట్ చెయ్యడానికి పోతే, ఇద్దరి మధ్య ఒక సిట్యుయేషన్ వచ్చింది. వారిని పోలీసులు పక్కకు తీసుకు పోయిన సంగతి తెలియచేస్తున్నాను. వారు ప్రెస్‌కు పోతే, ఆ విధంగా తీసుకు పోయారు తప్ప మరొకటి కాదని పోలీసులు కండెమ్ చేస్తూ ప్రకటన ఇచ్చారు. గౌరవసభ్యులు జన్మభూమి కార్యక్రమాలలో పాలు పంచుకుంటున్నారు. అక్కడ గొడవలు తెస్తే, ఏ విధంగా ఉంటుందో సీన్ మనకు తెలిసిందే. జన్మభూమి కార్యక్రమాన్ని డిస్ట్రబ్ చెయ్యాలనే ఉద్దేశంతో వస్తే, గొడవ చేస్తూనే ఉంటారు. దానివల్ల పోలీసులు దానిని సబ్‌సైడ్ చెయ్యడానికి, పక్కకు తీసుకుపోవడం చేస్తారు. రిప్రజెంటేషన్స్ ఇవ్వడానికి కోరడం జరుగుతూనే ఉంటుంది. వారు కావాలంటే ఇవ్వవచ్చును. జన్మభూమి వద్దు అనే ధోరణితో ఉండడంతోనే ఇటువంటి సమస్యలు ఏర్పడతాయి.

ఏదయినా గ్యాదరింగ్ ఉంటే, గొడవ జరిగితే పక్కకు తీసుకుపోవడం చేస్తారు. జుట్టు పట్టుకుని ఈడ్చడం కాదు. మహిళా పోలీసులు కూడా ఉన్నారు. వారిని ఉపయోగిస్తారు. లక్ష్మయ్యగారికి తెలుసు. అటువంటి సీన్స్ డిస్క్రైబ్ చెయ్యడం చాలా కష్టం. మాబ్‌తో ఏ విధంగా జరిగిందనేది, ఏ విధంగా పక్కకు పంపారనేది, ఏ విధంగా జరిగిందనేది డిస్క్రైబ్ చెయ్యడం సాధ్యం కాదు. పక్కకు పంపడానికి జరిగింది. డి.ఎస్.పి వెళ్లారు. వారు వచ్చిన తరువాత వెరిఫై చేసి, ప్రెస్‌లో కండెమ్ చెయ్యడం జరిగింది.

అధ్యక్షా, జన్మభూమిలో రిప్రజెంటేషన్స్ తీసుకువస్తారు. ఏదైనా ఇబ్బందులుంటే చెబుతూ ఉంటారు. అవి జరగలేదని చెబుతారు. వాటిని వెల్‌కం చేస్తాము. చాలా జన్మభూమి కార్యక్రమాలలో ఇది జరుగుతూ ఉంటుంది. జన్మభూమి మాకు వద్దని గొడవ పెట్టడం, దానిని డిస్టర్బు చేయాలని చూడటం వల్ల ఈ సంఘటనకు దారి తీసింది. గౌరవ పెద్దలు ఆలోచన చేయాలి. అక్కడ మంత్రి కడియం శ్రీహరిగారు ఆ కార్యక్రమంలో పాలుపంచుకుంటున్నారు. అది ఎక్స్‌ట్రీమిస్టుల ఎఫెక్టెడ్ గ్రామం. చాలా గొడవ పెట్టి, ఎంత చెప్పినా వినకుండా ఉంటే, పక్కకు తీసుకు పోయారు. శ్రీహరిగారికి థ్రెట్ ఉంది. లక్ష్మయ్యగారికి కూడా తెలుసు. అందువల్ల పోలీసులు కొంచెం దూరం పెడతారు. ఎవరు పోయినా థ్రెట్ పర్సన్స్ గురించి ఎక్స్‌ట్రా కేర్ తీసుకుంటారు. ఇంటెన్షనల్‌గా పోలీసులు వాళ్లను ఇబ్బంది పెట్టే క్వశ్చన్ లేదు.

ప్రతిపక్ష నాయకులు మరీ ఇంత అన్యాయంగా మాట్లాడితే ఎట్లా? డిస్టర్బెన్సు అవుతోందని, ఆ సీను చెప్పాను. డిస్టర్బెన్స్ కాకుండా పక్కకు తీసుకువెళ్లారని చెబుతున్నాను. అంతే తప్ప వాళ్లను లాక్కు వెళ్లమని మాన్యువల్‌లో ఉందా అంటే అది సాధ్యమా? ఎక్కడా ఉండదు. పీస్‌ఫుల్ ఎట్మాస్ఫియర్ క్రియేట్ చేయడానికి పోలీసులు ప్రయత్నం చేస్తున్నారు.

※ ※ ※



జెండా ఊపి రక్షక్ వాహనాల్ని ప్రారంభించిన హోంమంత్రి శ్రీ టి.దేవేందర్ గౌడ్




రక్షక్ వాహనాలతో
పోలీసు ఉన్నతాధికారులు




రక్షక్ వాహనాల ప్రారంభోత్సవ
కార్యక్రమంలో హోంమంత్రి
శ్రీ టి.దేవేందర్ గౌడ్,
ప్రసంగిస్తున్న పోలీసు అధికారి
శ్రీ ఎ.కె.ఖాన్




శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా నూతనంగా పోలీసులకు 'రక్షక్' వాహనాల్ని అందించిన సందర్భంగా హోంమంత్రి శ్రీ టి.దేవేందర్ గౌడ్, పోలీసు ఉన్నతాధికారులు




రక్షక్ వాహనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో హోంమంత్రి శ్రీ టి.దేవేందర్ గౌడ్, ప్రసంగిస్తున్న రాష్ట్ర డిజిపి శ్రీ ఎస్.ఆర్.సుకుమార

కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది






ఆఫ్రో ఏసియన్ గేమ్స్ సందర్భంగా ఐఒఏ అధ్యక్షుడు శ్రీ సురేష్ కల్మాడీ, సిఎం చంద్రబాబునాయుడులతో హోంమంత్రి శ్రీ టి.దేవేందర్ గౌడ్, క్రీడాశాఖామంత్రి శ్రీ పి.రాములు



పోలీసు గృహాల సముదాయానికి ప్రారంభోత్సం చేస్తున్న హోంమంత్రి శ్రీ టి.దేవేందర్ గౌడ్,



మిత్రుడు, సహచర మంత్రి శ్రీ ఎలిమినేటి మాధవరెడ్డితో హోంమంత్రి శ్రీ టి.దేవేందర్ గౌడ్



ఆసుపత్రిలో సిఎం చంద్రబాబు, సహచర మంత్రులు,
నాయకులతో హోంశాఖామాత్యులు శ్రీ టి.దేవేందర్ గౌడ్



ప్రభుత్వ కార్యక్రమంలో
సిఎం చంద్రబాబుతో హోంమంత్రి
శ్రీ టి.దేవేందర్ గౌడ్,
డిజిపి రాములు



తన కార్యాలయంలో..

# సభాపతి ఎన్నిక

**11 నవంబర్, 1999**

## సభాపతిగా శ్రీమతి ప్రతిభా భారతి ఎన్నిక

**అభినందన తీర్మానంపై హోంశాఖ మంత్రి టి. దేవేందర్ గౌడ్ ప్రసంగం**

మేడం స్పీకర్, ఈ రోజు మాకు ఎంతో ఆనందదాయకమైన దినం, ఈ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి చాల ప్రధానమయిన భూమిక వహించిన మహిళలు మిమ్ములను అక్కడ చూచి ఆనందిస్తారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఒక మహిళగా అతి ఉన్నతమయిన స్థానంలో మీరు అక్కడ ఉన్నారు. అదే విధంగా సమాజంలోని అట్టడుగువర్గాల నుండి వచ్చిన వ్యక్తిగా వారి సమస్యలను పూర్తిగా అవగాహన చేసుకొన్న వ్యక్తిగా అనేక సంవత్సరాలు సోషల్ వెల్ఫేర్ మంత్రిగా చేసి అట్టడుగు వర్గాల సమస్యలను అవగాహన చేసుకొన్న వ్యక్తిగా మీరు అక్కడ ఉండడం మాకు ఎంతో ఆనందం కలుగజేస్తున్నది. మీకు తెలియంది కాదు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు అవుతున్నా ఈనాటికీ సమాజంలోని బడుగు, బలహీనవర్గాలు అనేక రకాలుగా వివక్షకు గురికావడం ఈ రాష్ట్రంలోనే కాదు దేశంలోనూ కొనసాగుతోంది. ఇది చాలా బాధాకరమయిన విషయం.

శాసనసభలో ఇక్కడ జరుగుతున్న పరిణామాలు ఇక్కడికే పరిమితం కాకుండా ఇక్కడి ప్రతి సంఘటన రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ప్రభావం చూపిస్తున్నది. మనం ఇక్కడ టెలివిజన్స్ ఏర్పాటు చేసిన కారణంగా ఏ చిన్న సంఘటన జరిగినా కూడా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ చూడడానికి అవకాశం ఉంటుంది. ప్రతి ఒక్క శాసనసభ్యుడు, అటు ప్రభుత్వంలో గానీ, ఇటు ప్రతిపక్షంలో గానీ ఉన్న వారంతా చాలా బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన విషయాన్ని గ్రహిస్తారని ఆశిస్తున్నాను. స్థానిక సంస్థలలో గానీ, లోకల్ బాడీస్, మునిసిపాలిటీలు, జడ్.పి.పి.లు మండలాలు, గ్రామ పంచాయతీలలో గానీ ప్రజా ప్రతినిధులు కూర్చొని చర్చించుకొంటున్నారు. ఇక్కడ మనం ఏ విధంగా ప్రవర్తిస్తామో తప్పనిసరిగా ఆ ప్రభావం వారి మీద ఉంటుంది. ఆ విషయాలను దృష్టిలో పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను. కొంతమంది సభ్యులు తమ అభిప్రాయాలను తెలియజేయాలనో లేక అందరి దృష్టిని ఆకర్షించాలనో కొన్ని సంఘటనలు చేస్తుండడం గత శాసనసభలో మనం చూశాము. మైకులు విరగ్గొట్టడం, అల్లరి చేయడం ఏ విధమయిన కారణం లేకున్నా అనేక రకాల సంఘటనలు చోటు చేసుకొన్నాయి. ఇవన్నీ అందరూ చూస్తుంటారు. దీనిని ఉదాహరణంగా తీసుకొంటూ స్థానిక సంస్థలలో కూడా

ఇటువమటి కార్యక్రమాలు చేస్తున్నారు. నేను జడ్.పీ.పి. ఛైర్మెన్‌గా ఉన్నప్పుడు ఇటువంటి సంఘటనే జరిగింది. అక్కడఉన్న వ్యక్తి మైక్ విరగ్గొడితే, ఈ విధంగా చేస్తే ఎట్లా అన్నప్పుడు శాసనసభ్యులు విరగ్గొడితే అడిగేవారు లేరు గానీ మీరు ఏమిటి అన్నారు. నేను వదిలి పెట్టలేదు. అతని తోటి డబ్బు ఖర్చు చేయించి ఆ మైక్‌ను రిపేరు చేయించాము. ఇది పబ్లిక్ మనీ వారు తమ భావం వ్యక్తం చేయవచ్చు కానీ ఉన్న ప్రాపర్టీస్ వారు డ్యామేజ్ చేస్తే తమరు చూస్తూ ఉండరని ఆశిస్తున్నాను. మీకు ఉన్న అనుభవంతో ప్రతిపక్షంలో చేశారు. ప్రభుత్వంలో ఉన్నారు. మా సమస్యలన్నీ తమకు తెలుసు కనుక మీరు మంచి స్పీకర్‌గా రాణిస్తారని ఆశిస్తున్నాను. మీరు వ్యక్తిగతంగా లెజిస్లేచర్ పార్టీ ట్రెజరర్‌గా ఉన్నప్పుడు మాకు ఎప్పుటు ఆకలి వేసినా ఇమీడియట్‌గా వేడివేడిగా తెప్పించి మాకు పెట్టేవారు. ఇప్పుడు రోజంతా కంటిన్యూగా చర్చలో ఉన్నాము కనుక మా ఆకలిని అర్థం చేసుకొని అందరు సభ్యులతో ఉదారంగా సహకరిస్తారని ఆశిస్తున్నాను.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న ప్రతి సంఘటన ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నది. ఇక్కడ జరుగుతున్న ప్రతి కార్యక్రమం యావత్ ప్రపంచం చూస్తున్నది. ప్రభుత్వం వినూత్నమయిన పద్ధతిలో ఏ విధంగా ముందుకు పోతున్నదో మీకు తెలియంది కాదు. ప్రతి సంఘటన ప్రతి ఒక్కరిని ఆకర్షిస్తున్న ఈ సమయంలో మీరు స్పీకర్‌గా ఉండడం చాలా ఆనందకరమయిన విషయం. మా నాయకులు లోకసభకు ఒక దళితున్ని ప్రపోజ్ చేశారు. శాసనసభకు దళిత మహిళను స్పీకర్‌గా చేశామని మేము సగర్వంగా చెప్పుకొనే విధంగా మాటలలో కాకుండా చేతలలో చూపించి అందరికీ ఆదర్శప్రాయమైన మంచి నిర్ణయం తీసుకొన్నందున సభా నాయకున్ని మేము అభినందిస్తున్నాము. మేము ఏ నమ్మకంతో అందరమూ మిమ్మల్ని ఎన్నుకున్నామో మా నమ్మకాన్ని వమ్ము చేయరని, మా యొక్క హక్కులను సరియైన విధంగా రక్షిస్తారని మేము భావిస్తున్నాము. ఎందుకంటే హోంమంత్రికి అనేక సమస్యలు వస్తూనే ఉంటాయి. ప్రత్యేకంగా స్పీకర్‌గా మీరు అక్కడ ఉన్నారు కనుక చర్చ అనేది పాజిటివ్‌గా, కన్‌స్ట్రక్టివ్‌గా జరగాలని కోరుకుంటున్నాము. చర్చ అనేది only for the sake of discussion అనేది కాకుండా, కన్‌స్ట్రక్టివ్ డిబేట్‌గా ఉండేలా సహకరిస్తారని, ఆ విధంగా కొనసాగించాలని కోరుకుంటూ, మరొక్కసారి మనస్ఫూర్తిగా మిమ్మల్ని అభినందిస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

※ ※ ※

**17 నవంబరు, 1999**

# ఉపసభాపతిగా కె. చంద్రశేఖరరావు ఎన్నిక

**అభినందన తీర్మానంపై హోంశాఖ మంత్రి టి. దేవేందర్ గౌడ్ ప్రసంగం**

అధ్యక్షా, ఈరోజు మీరు శాసనసభకు ఉపసభాపతిగా ఎన్నికైన సందర్భంలో మనస్ఫూర్తిగా నేను మిమ్మల్ని అభినందిస్తున్నాను. ఎంతో అనుభవమున్న వ్యక్తిగా, మనస్ఫూర్తితో, వ్యవహరించేటటువంటి వ్యక్తిగా మేమందరం కూడా మిమ్మల్ని బాగా ఎరుగుదుము. అధ్యక్షా, మీకు ఉన్న అనుభవంవల్ల ఈ సభ హుందాతనం, గౌరవం ఇంకా పెరుగగలదు. ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న ప్రతి పరిణామాన్ని దేశం మొత్తమే కాకుండా ప్రపంచ దేశాలన్నీ అధిక ప్రాముఖ్యత ఇస్తున్న రోజులలో మీరు ఈ సభకు ఉపాధ్యక్షులుగా ఇక్కడకు వచ్చారు.

ఇక్కడ జరిగే ప్రతి కార్యక్రమం చాలా ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. కాబట్టి మీ యొక్క అధ్యక్షతలో ఆ స్థానానికి మీ ద్వారా ఇంకా ఎక్కువ ప్రతిష్ట పెరుగుతుందని నేను మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను. మేమందరం కూడా మీకు సహకరిస్తాము. ఈ సభ ప్రతిష్ట మరింత ఇనుమడించే విధంగా మీరు వ్యవహరిస్తారని, అందుకు భగవంతుడు సహాయపడతారని ఆశిస్తూ సెలవు తీకుంటున్నాను.

※ ※ ※

# ప్రభుత్వ తీర్మానాలు

**15 ఫిబ్రవరి, 2001**

## గుజరాత్ పెను భూకంపంలో జరిగిన అపార ప్రాణ, ఆస్తి నష్టాలపై తీర్మానం

**ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానంపై హోంశాఖ మంత్రి టి. దేవేందర్ గౌడ్ ప్రసంగం**

అధ్యక్షా, జనవరి 26వ తేదీన గుజరాత్ రాష్ట్రంలో సంభవించినటు వంటి భూకంపం యావత్ జాతికి, మనదేశానికి ఒక విషాదాన్ని మిగిల్చిందని చెప్పి తెలియచేసుకుంటున్నాను. రెండు నిమిషాల్లో వేలాది కుటుంబాలు కనుమరుగయిపోయాయి. వేలాది మంది పిల్లలు చనిపోయారు. తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలు, పిల్లల్ని కోల్పోయిన తల్లిదండ్రులు కొన్నివేల మంది ఉన్నారు. మనం సైంటిఫిక్‌గా ఎంత డెవలప్ అయినా, ఈనాటికీ ప్రకృతి వైపరీత్యాల నుండి మనం బయట పడలేకపోతున్నాం. తుఫాను, వరదలు వంటి కొన్ని నేచరల్ కెలామిటీస్ విషయంలో మాత్రం మనం కొంత ముందుగానే ఊహించడం, కనుక్కోవడం వల్ల ఆస్తి, ప్రాణ నష్టం ఎక్కువ జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకొంటున్నాం. కాని ఈ భూకంపం విషయంలో ముందుగా ఎవరూ ఊహించలేకపోతున్నారు. భూకంపం ఏ స్కేల్‌లో ఉంటుందో, దాని పరిణామాలు ఏ రకంగా ఉంటాయో ముందుగా చెప్పలేకపోతున్నాం. దాని ఫలితంగా ఈ రోజున ఇంత పెద్ద భూకంపం వల్ల వేలాది కుటుంబాలు నేలమట్టం అయ్యాయి. వేలాది బిల్డింగులు పేకమేడల్లాగా రెండు నిమిషాల్లో కూలిపోయాయి. గ్రామాలకు గ్రామాలు కనుమరుగై పోయాయని చెప్పి మనవి చేసుకుంటున్నాను. గుజరాత్‌లో భూకంపం రాగానే గౌరవ ముఖ్యమంత్రిగారు వెంటనే స్పందించి సహాయచర్యల కొరకు అధికారులను పంపించారు. దేశంలో మన ప్రభుత్వమే మొట్ట మొదటిసారిగా స్పందించింది. వెంటనే మనకు అందుబాటులో ఉన్న బ్లాంకెట్స్ పంపించడంతోబాటు, రిలీఫ్ కమీషనర్‌ను, అడిషనల్ డి.జి.ని అక్కడకు పంపించడం జరిగింది. ఆ విధంగా స్పందించి, అక్కడి పరిస్థితిని అవగాహన చేసుకుని మన పరిధిలో మనకు సాధ్యమైనంత వరకు గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో సహాయ చర్యలు చేపట్టడం జరిగింది.

అధ్యక్షా, ప్రకృతి వైపరీత్యాల విషయంలో ఏలాంటి తేడాలేదు ఎంత అభివృద్ధి చెందిన దేశాల్లో అయినా వీటిని చూస్తూనే ఉన్నాం. నిన్ననే ఎల్‌సెల్వడార్‌లో మళ్లీ భూకంపం వచ్చింది.

స్ట్రక్చరల్ డిజైన్స్‌లో మార్పులు తీసుకొనిరాగలిగితే కొంత వరకు విత్‌స్టాండ్ కావడానికి అవకాశం ఉంటుంది. నేను రెవెన్యూ మినిస్టర్‌గా ఉన్నప్పుడు మన రాష్ట్రంలో కూడ భూకంపాలు వచ్చే అవకాశం గలకొన్ని ప్రాంతాలను ఐడెంటిఫై చేయడం జరిగింది. కాకపోతే ఈ మార్పులు తీసుకొనిరావాలంటే ఇందులో కాస్ట్ ఇన్‌వాల్వ్‌మెంట్ ఉంది. అయినా సరే ఈ ఐడెంటిఫై చేసిన ప్రాంతాల్లో స్ట్రక్చరల్ డిజైన్స్‌ల్లో మార్పులు తీసుకొని రావలసిన అవసరం ఉంది. గుజరాత్ సంఘటన మన అందరికీ కనువిప్పు కలిగిస్తున్నది. తుఫాను, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల విషయంలో మనకు 36 గంటల ముందుగానే ఇన్‌ఫర్మేషన్ పొందే విధంగా టెక్నాలజీ అభివృద్ధి చెందడం వల్ల ఆస్థి, ప్రాణనష్టాలను కొంతవరకు అయినా తగ్గించుకోగల్గుతున్నాం. కాని భూకంపం రాక గురించి ముందుగా ఊహించే శాస్త్రవిజ్ఞానం ఇంకా అభివృద్ధి చెందని కారణంగా భూకంపం బారి నుండి తప్పించుకోలేకపోతున్నాం. భవిష్యత్‌లో అయినా ఈ ప్రకృతి వైపరీత్యం నుండి తప్పించుకొనే టెక్నాలజీ గురించి కాన్‌సన్‌ట్రేషన్ చేయాలి.

గుజరాత్ భూకంప బాధితులను ఆదుకోవడంలో అన్ని పార్టీలు రాజకీయాల కతీతంగా స్పందించి, సహాయ చర్యల్లో పాలుపంచుకున్నారు. మన దేశం ఏదైన ఒక క్రైసిస్‌ను ఎదుర్కొనేటప్పుడు యావత్ దేశం ఒకటవుతుందని గుజరాత్ భూకంప సంఘటన మరోసారి ఋజువు చేసింది. ఏది ఏమైనప్పటికీ ఆ కుటుంబాలకు తీరని అన్యాయం జరిగింది. వారికి నిజంగా నా ప్రగాఢమైన సానుభుతిని, సంతాపాన్ని తెలియచేసుకొంటూ, వారికి మనో ధైర్యాన్ని కల్పించవలసిందిగా భగవంతుడిని ప్రార్థిస్తూ, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

※ ※ ※

**13 సెప్టెంబర్, 2001**

# న్యూయార్క్ ట్విన్ టవర్స్‌పై తీవ్రవాదులు 11.9.2001న జరిపిన దాడిని ఖండిస్తూ తీర్మానం

**హోంశాఖ మంత్రి టి. దేవేందర్ గౌడ్ ప్రసంగం**

మేడమ్ స్పీకర్, మొన్న 11వ తారీఖున అమెరికాలోని రెండు ముఖ్యనగరాలలో, ప్రపంచ వ్యాప్తంగా మనందరిని దిగ్భ్రాంతిని కలుగజేసే విధంగా తీవ్రవాదులు దాడులు చేశారు. ఆ దాడిలో కొన్ని వేలమంది ప్రాణాలు కోల్పోవడం మనమందరమూ చూశాం. తీవ్రవాదుల చర్యల మూలంగా దేశంలో చాలా విధాలుగా ఎంతో నష్టపోతున్న వ్యక్తులలో మనం ఒకరం. అనేక సంఘటనలు ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో ఇంకా జరుగుతూనే ఉన్నాయి. కొంత మంది వ్యక్తులు, కొన్ని సంస్థలు సొంతంగా తమ ఎజెండాలను ఫిక్స్ చేసుకుని వాటిని అమలుజేయడానికి, మేము చెప్పినదే కరెక్ట్, మేము చెప్పేవిధంగా మీరంతా నడుచుకోవాలనే విధంగా ప్రవరిస్తూ ఉంటారు. ఈరోజు అమెరికాలో జరిగిన సంఘటనను మనం ఒకసారి విశ్లేషించినట్లయితే ఇది ఏదో రెండు దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం కాదు. కొన్ని సంస్థల మధ్య ఏర్పడిన భేదాభిప్రాయంకాదు.

సివిలియన్స్‌తో ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వెళుతున్న విమానాన్ని తీవ్రవాదులు దారి మళ్లించి, వరల్డ్ ట్రేడ్ సెంటర్, పెంటగాన్‌లపై దానితో దాడి చేయించిన సంఘటనలో అమాయకులైన సివిలియన్స్ ఏవిధంగా బలిపశువులయ్యారో దాన్ని మనం ఇక్కడ ముఖ్యంగా ఆలోచన చేయాలని నేను గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఇటీజ్ నాట్ ఎ వార్ బిట్వీన్ నేషన్స్. యుద్ధాలలో ఎన్నో లాభనష్టాలు జరుగుతుంటాయి. కాని ఇది ఒక యుద్ధంకాదు, ఇది ఒక టెర్రరిస్ట్ యాక్టివిటీ. ఒక దేశాన్ని, ఒక జాతిని అందులో డెమొక్రటిక్‌గా ఎలెక్ట్ అయిన ప్రభుత్వాలను ఏవిధంగా బ్లాక్‌మెయిల్ చేయడానికి ఈ సంస్థలు, ఈ వ్యక్తులు ప్రవర్తిస్తూ ఇటువంటి మెథడ్స్‌ను వాడుతుంటారో చెప్పడానికి ఇది ఒక నిదర్శనమని తెలియజేస్తున్నాను.

ఈరోజు యావత్ భారతదేశం కాకుండా ప్రపంచదేశాలన్నీ కూడా ఖండించదగ్గ తీవ్రమైన సంఘటన ఇది. సాధారణంగా ప్రజాస్వామ్యంలో భేదాభిప్రాయాలు, సమస్యలు వస్తుంటాయి.

వాటి పరిష్కారానికి మార్గాలు కూడా ఉంటాయి. కాని ఈ విధంగా మేము చెప్పిందే మీరు వినాలనే ధోరణిలో ఈ తీవ్రవాద సంస్థలు పనిచేయడాన్ని చాలా తీవ్రంగా ఖండించవలసిన అవసరం ఉన్నది. ఈవిధమైన సంఘటలను మనం ఒకసారి విశ్లేషించి చూసినట్లయితే మనకు భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడానికి అవకాశాలు ఎక్కువగా ఈ దేశంలోనే కాదు, అనేక దేశాలలో కూడా ఉన్నాయి. మనకున్న బౌండరీస్ వల్లగాని, మనకున్న అనేక సామాజిక, ఇతర సమస్యలవల్ల ఎప్పటికప్పుడు మనం సఫర్ అవుతూనే వున్నాం. వీటిని అందరూ కూడా రాజకీయాలకు అతీతంగా ఏకత్రాటిపై ఎదుర్కోవలసిన అవసరం ఉన్నది. ఇక్కడితో ఇది ఆగిపోతుందని మనం అనుకోవడంలేదు. ఇంకా భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరుగడానికి అవకాశాలున్నాయి.

కొంత మంది కొన్ని వేల మందిని ఏవిధంగా చంపగలుగుతారో, ఒక పటిష్టమైన ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చ గలుగుతారో, ఒక రాజకీయ వ్యవస్థను ఏవిధంగా కుప్పకూల్చ గలుగుతారో, వాళ్ల శక్తి ఏమిటో మనం ఒకసారి ఎనలైజ్ చేసుకోవలసిన అవసరం ఉన్నది. ఎంతో కష్టపడి కోట్లాది ప్రజానీకం ఒక వ్యవస్థను నిర్మించుకున్నారు. మానవ జాతికి డెమోక్రటిక్ వ్యవస్థ చాలా కీలకమైనది. ఈ రోజు యావత్ ప్రపంచమంతా ఈ డెమోక్రసీ దిశలో పయనిస్తోంది. ఆ విధంగా రెండో ప్రత్యామ్నాయం లేని పరిస్థితుల్లో, ప్రజాస్వామ్య పునాదులను గట్టిగా వేస్తున్న పరిస్థితుల్లో తీవ్రవాద సంస్థలు ఆ యొక్క పునాదులను కదలిస్తున్నాయనే విషయాన్ని మనం మరచిపోవద్దని మీకు తెలియజేస్తున్నాను. యుద్ధ సమయంలో ఇటువంటి సంఘటనలు జరుగుతే మనం యిక్కడ పునరుద్ఘాటించవలసిన అవసరంలేదు. It is not a war between the nations. It is purely a terrorist activity which has to be condemned. దీన్ని అదుపు చేయవలసిన అవసరం ఉందని మీకందరికీ తెలియజేస్తున్నాను. ఇది కేవలం అమెరికాపైననో, మరొకదేశం పైననో జరిగిన సంఘటనకాదు. ఇది యావత్ మానవజాతిపైన జరిగిన సంఘటన. దీన్ని మనమంతా ముక్తకంఠంతో ఖండించవలసిన అవసరం ఉందని తెలియజేస్తూ, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**19 నవంబర్, 2002**

## పీపుల్స్‌వార్ నక్సలైట్స్‌చే 18.11.2002న వరంగల్ జిల్లాలో బస్సు పేల్చివేతను ఖండిస్తూ

అధ్యక్షా, నిన్న వరంగల్ జిల్లాలో జరిగిన సంఘటనలో అమాయకులైన ప్రజల ప్రాణాలు ఏ విధంగా బలయ్యాయో, నక్సలైట్ల హింసలో అమాయకులైన ప్రజలు ఏ విధంగా బలిగొనబడ్డారో చూస్తే ఈ రాష్ట్రంలో నక్సలైట్లు పాల్పడుతున్నటువంటి సంఘటనలకు ఇది పరాకాష్ట అని నేను తెలియజేస్తున్నాను. ఈ హింసాయుతమైన సంఘటనలో ఎవరికీ ఎలాంటి సంబంధంలేని అమాయక ప్రజలు, గిరిజనులు, మైనారిటీ ప్రజలు, అదే విధంగా ఆ

ప్రాంతంలో ఎంతో కష్టపడి జీవనాన్ని గడుపుతున్న ప్రజానీకాన్ని పొట్టన పెట్టుకోవడం చూస్తే నక్సలైట్ల ఉద్యమం ఎటువైపు ప్రయాణం చేస్తున్నదో, వాళ్లు తీసుకొనే చర్యల ఫలితాలు ఏవిధంగా ఉంటున్నాయో ఒకసారి మనందరం ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. దారి తప్పిన వారి ఉద్యమం ఎలాంటి సంఘటనలకు దారితీస్తున్నదో, దీనివల్ల ఎంతమంది అమాయకులు బలైపోతున్నారో మనందరం ఆలోచించవలసిన అవసరం ఉందని కూడా తెలియజేస్తున్నాను. అధ్యక్షా, మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాం.

అత్యధిక సంఖ్యాకులైన ప్రజలందరం ప్రజాస్వామ్యాన్ని ఎంచుకొన్నాం, దానిలో ఉన్న ఒడిదుడుకులను అధిగమించుకొంటూ ఈనాటికీ పెద్ద ప్రజాస్వామ్య దేశంగా మనుగడ సాగిస్తున్న భారతదేశంలో ఎన్ని సమస్యలు వచ్చినా ఇప్పటికీ ఈ వ్యవస్థలో తమ సమస్యలు పరిష్కారం కాకపోయినా, తమకు అన్యాయం జరిగినా ప్రజాస్వామ్యం ఒక్కటే మాకు ఈ మాత్రమైనా రక్షణ ఇస్తోంది, ఈ మాత్రమైనా స్వేచ్ఛనిస్తోంది, ఈ దేశంలో ప్రజాస్వామ్యం ఉంటేనే మేము ముందుకు వెళ్లగలుగుతాము అని అనేక సందర్భాలలో ఈ వ్యవస్థలో ప్రజలు పాలుపంచుకొని నిరూపించారు. ఎక్స్‌ట్రీమిస్ట్‌లు అనేక సందర్భాలలో ఎన్నికలు వచ్చినప్పుడల్లా మీరెవరూ ఎన్నికలలో పాలుపంచుకోవద్దని బెదిరించినా, ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ బూటకపు వ్యవస్థ, ఈ వ్యవస్థలో ఎవరికీ స్థానం లేదని చెప్పినా నూటికి 80 మంది ప్రజలు ఒక్కరోజులో బయటకు వెళ్లి, ఎన్నికలలో పాలు పంచుకొని ప్రతినిధులను ఎన్నుకొని అనేక సంస్థలకు వారిని పంపించారు. ఆ విధంగా ప్రజాస్వామ్య వ్యవస్థపైన ప్రజలకు ఉన్న ప్రగాఢ విశ్వాసానికి ఇది ఒక నిదర్శనమని మనవి చేస్తున్నాను. ఆ విధంగా ఎన్నుకోబడ్డ ప్రజా ప్రతినిధులను చంపడం, మీరు రాజకీయాలలో ఉండకూడదు, రిజైన్ చేయండి అని హెచ్చరించడం. ఈవిధంగా దశలవారీగా ఎన్ని విధాలుగా ఇబ్బంది పెడుతున్నారో ఒకసారి ఆలోచన చేయమని మీకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈనాడు ఈ ఉద్యమ స్వరూపం కూడా పూర్తిగా మారిపోయింది. 30 సంవత్సరాల క్రితం మేము కాలేజీలో చదువుతున్న రోజులలో ఎక్స్‌ట్రీమిజం గురించి చాలా గొప్పగా చెప్పుకొనేవారు, వెనుకబడిన ప్రాంతాలలో ఫ్యూడల్ వ్యవస్థను ఎదిరించి పేద ప్రజల హక్కుల రక్షణ కోసం, వారికి మౌళిక సదుపాయాలు కల్పించడంకోసం పోరాటం చేస్తున్నామన్న భావన తీవ్రవాదులలో ఉండి అక్కడక్కడా ప్రజల మద్దతును కూడా కూడగట్టుకొన్నారు. చాలామంది హైలీ ఎడ్యుకేటెడ్ పీపుల్ 54 మంది ఉండి ఉద్యమాన్ని నడిపించారు. కాని ఈనాటి పరిస్థితిని చూసినట్లయితే ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాల వల్ల ప్రజలు అభివృద్ధి చెంది ప్రజాస్వామ్యంపై పూర్తి నమ్మకంతో ఉన్న సమయంలో ఈనాడు తీవ్రవాద ఉద్యమంలోకి ఎవరు వస్తున్నారో మీరు ఒకసారి ఆలోచించ వలసిన అవసరం ఉంది. మేము సరెండర్ అవుతున్న వారితో అప్పుడప్పుడు ఇంటరాక్ట్ అవుతుంటాము. ఇటీవల నేను మహబూబ్‌నగర్ వెళ్లినప్పుడు సరెండర్ అయిన వారితో మాట్లాడాను. అక్కడ 50 మంది సరెండర్ అయ్యారు. అందులో18-20 సంవత్సరాల పిల్లలు ఆరు మంది సరెండర్ అయ్యారు.

నేను వారితో మాట్లాడితే కనీసం వాళ్లకు మావోఇజం అంటే ఏమిటో తెలియదు, కమ్యూనిజం అంటే తెలియదు. కమ్యూనిజం సిద్ధాంతం అంటే ఏమిటని వారిని అడిగితే ఏమీ చెప్పలేక పోయారు. ఇందులో ఎందుకు చేరారు అని అడిగితే మాకు ఊరిలో కొన్ని తగాదాలు వచ్చాయి, మమ్ములను కొంత మంది ఇబ్బంది పెడుతున్నారు అని చెప్పారు. నక్సలైట్లు వచ్చి పాటలు పాడినప్పుడు మేము బాగా ఆకర్షితులమైనాము, ఆ విధంగా పోయాము తప్ప వారు ఏం చేస్తున్నారో, ఎందుకు చేస్తున్నారో పెద్దగా మాకు తెలియదు అన్నారు. ఈ రకంగా మెజారిటీ ఆఫ్‌ది పీపుల్ చెపుతున్నారు, కాబట్టి ఉద్యమం అనేది పూర్తిగా దారి తప్పింది, దారి మళ్లింది అనేది స్పష్టంగా కనపడుతున్నది.

మీరు ఏ లక్ష్యాన్ని సాధించాలని అనుకొంటున్నారో, ఆ లక్ష్యం నుంచి, ఆ సిద్ధాంతం నుంచి మీ దిశ ఎంత మారిపోయిందో చెప్పడానికి ఈ రోజు జరుగుతున్న సంఘటన లే నిదర్శనం అని తెలియజేస్తున్నాను. అనేక విధాలుగా వ్యవస్థలున్నాయి. మీరు కూడా మెయిన్ స్ట్రీమ్‌లోకి రండి? ముందుకు వచ్చినట్లయితే ప్రజాస్వామ్యంలో అనేక విధాలుగా అవకాశాలు ఉన్నాయి. అతి పేద ప్రజలకు కూడా ప్రజాస్వామ్యంలో అనేక ఉన్నతమైన పదవులకు పోవడానికి అవకాశం ఉంది. ఎన్నికల్లో అన్యాయం జరిగితే దింపివేయడానికి అవకాశం ఉంది ఈ రోజు. ప్రజలను చైతన్యవంతులను చేయడానికి ప్రజాస్వామ్య వ్యవస్థ సరైన వేదిక.

**కమ్యూనిజం అంటే ఏమిటని వారిని అడిగితే ఏమీ చెప్పలేక పోయారు. ఇందులో ఎందుకు చేరారని అడిగితే మాకు ఊరిలో తగాదాలు వచ్చాయి, కొంత మంది ఇబ్బంది పెడుతున్నారని చెప్పారు.**

చైతన్యవంతులైన ప్రజలు సరైన నిర్ణయాలు తీసుకుంటారు. తుపాకీ తూటాలతో, 10 మందికి గురిపెట్టి, పొట్టన పెట్టుకుని సాధిస్తామంటె అది ఎంత మాత్రం కూడా సమంజసమైన పద్ధతి కాదని తెలియ చేసుకుంటున్నాను. ఒకసారి చూడండి? ప్రపంచం ఏ దిశలో పోతున్నది చూడండి? ఈవెన్ కమ్యూనిస్టు దేశాలు కూడా మొత్తం ప్రజాస్వామ్యం వైపు పోతున్నవి. ప్రజాస్వామ్యం సరైన విధానం-సరైన పద్ధతి అనే దిశలో ఒకవెపు ప్రపంచం అంతా ప్రయాణం చేస్తున్నది. మన దగ్గర ఉన్న కొద్ది మంది, 100 మంది వ్యక్తులు, సరైన అవగాహన లేని వ్యక్తులు ఆయుధాలు ధరించి సమ సమాజాన్ని నిర్మిస్తామని అనడం ఆచరణ సాధ్యంకాదు- సాధ్యంకాని విధానాలను ముందు పెట్టుకుని వారు ఇబ్బందిపడతూ, ప్రజలను ఇబ్బంది పెడుతూఉన్నారు.

వందల కోట్లరూపాయలు ప్రజా ధనాన్ని ఈనాడు ఖర్చు చేసింది నష్టపరుస్తున్నారు. సేకరించిన డబ్బు అంతా కూడా ప్రజల యొక్క సంక్షేమానికి ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉంది. ఈ రోజు గ్రామాలకు రోడ్లు వేయడానికి, మౌలిక సదుపాయాలు కల్పించడానికి ఖర్చు పెట్టాల్సిన డబ్బులు కొద్దిమంది చేస్తున్న అరాచక కార్యక్రమాల వల్ల నష్టపోతున్నాము. ఒకసారి ఆలోచన చేయండి? వారు చేస్తున్న చర్య ఏ విధంగా ఉంది? మిలిటరైజేషన్ చేపట్టి యుద్ధం

ప్రకటిస్తున్నారు. ఎవరి మీద, ఎవరికోసం యుద్ధం చేస్తున్నారు? ఏ ప్రజల మద్దతుకోసం మాట్లాడుతున్నారు? ఎంతవరకు ఇది ప్రజలకు దోహదపడుతుందో ఒకసారి ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. కనుక, ఇట్ ఈజ్ ఎ మైండ్ లెస్ యాక్టు చేసే కార్యక్రమం ఏమిటి? అమాయక ప్రజలను, ఏమీ సంబంధంలేని ప్రజలను నష్టపరచడం, నిండు ప్రాణాలను తీయడం జరుగుతున్నది.

తరువాత ఒకే ఒక వర్డ్ వస్తుంది – మాకు తెలియదు – పొరపాటు పడ్డాము – క్షమించాలని – ఇంత 55 మంది ప్రాణాలు తీయగలుగుతారా? ఒకసారి ఆలోచన చేశారా? కనుక మెదటి నుంచి వీరందరిని కోరుతున్నాను. చాలా స్పష్టంగా చెప్పదల్చుకున్నాను. సమాజంలో కొన్ని ఇబ్బందులున్నాయి. సిస్టమ్‌లో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ఇవాళ కొంతమంది సభ్యులు మాట్లాడుతూ అన్నారు – దీనికి ప్రధాన కారణం పేదరికం, నిరుద్యోగం, అసమానతలు కారణమని చెప్పారు. అయితే, మార్చాలి. పేదరికం పోవడానికి ఏమి చేయాలి? ఏమి చేస్తే అసమానతలు పోతాయి. ఏమి చేస్తే దోపిడి సమాజం తగ్గుతుంది? ఆ విషయాలు ఆలోచించాలి. లేదు – మేము చెప్పే పద్ధతిలోనే ఈ సమ సమాజం నిర్మాణం అవుతుంది. ఎవరు చెప్పినా అది అంతా తప్పు అనే విధానం ఎంతవరకు సమంజసమో ఒకసారి ఆలోచించాలి? ఏ దేశంలో అయినా సరే డిఫరెన్సు ఆఫ్ ఒపినియన్ ఉంటుంది. ఆ డిఫరెన్సు ఆఫ్ ఒపీనియన్‌ను చెప్పుకోవడానికి అవకాశం ఉన్న వేదిక ప్రజాస్వామ్య వ్యవస్థ. దీనిపై ఇప్పటికి అయినా వారు ఆలోచన చేయాలి.

ఈనాటికి అయినా సరే తప్పుదారి పట్టకుండా యువతీ యువకులు శాసనసభ ద్వారా నేను ఒక రెక్వెస్టు చేస్తున్నాను. ఎలాంటి సమస్యలు అయినాసరే, ప్రజల వద్దకు పరిపాలన తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నాము. అనేక సమస్యలు ఉన్నాయి. అంత ఈజీగా అన్ని సమస్యలు పరిష్కారం కావు. ఎక్కువ కష్టపడాలి, నిధులు కావాలి, వనరులు కావాలి, వాటిని సరిగా వాడాలి. వాటి అన్నిటిని కూడా ప్రయత్నం చేస్తాము. అప్పుడే బీదరికం పోతుంది తప్ప, మాటలతో, ఉపన్యాసాలతో పోదు. ఎక్కడ ఎండ్ అవుతుంది? దానికి కూడా దూరంగా ఉండాలి. ఆ విధంగా చేయడానికి ముందుకు పోదాము. పేదరికం ఉంటే, ప్రభుత్వాలు ఉంటే, ఇలాంటి ఎన్నో అమలు చేయడానికి చర్చించు కుంటున్నాము. కావాలంటే, అభిప్రాయాలు చెప్పు కుంటున్నాము. ప్రభుత్వాలను మార్చుతున్నాము. ఎంతోమంది పేద ప్రజలకు ఇంతకు ముందు రాజకీయ వ్యవస్థలో అవకాశం ఉండేకాదు. గ్రామీణ ప్రాంతాలలో కూడా అనేకమంది ప్రజలు ఈనాడు సర్పంచులు, మండలాధ్యక్షులు, మినిష్టర్లు కాగలుగుతున్నారు. ఉత్తమమైన వ్యవస్థ ఉంది. వారు భాగస్వాములు అయి నిర్ణయాలు తీసుకుంటున్నారు. పాత పద్ధతిలో – ఫ్యూడల్ వ్యవస్థలో ఎవరు అయినా సరే మళ్లీ ప్రయత్నం చేస్తే కబడ్దార్ అని చెప్పడం జరుగుతుంది.

ధైర్యం, శక్తి ఉన్న వీకర్ సెక్షన్స్‌లో చైతన్యం వస్తున్నది – వచ్చింది. అలాంటి శక్తిని పెంపొందించడానికి ప్రయత్నం చేయండి. అలాంటి హక్కులు తీసుకు రావడానికి ప్రయత్నం చేయండి. ప్రజలలో చైతన్యం తీసుకు రావడానికి ప్రయత్నం చేయండి. సమాజంలో దోపిడి

లేదని చెప్పను – అనేక విధాలుగా సమాజం సాగుతున్న విషయం చెప్పాను. డెమాక్రసిలో ఉన్న వీక్ పాయింట్సును అడ్డం పెట్టుకుని ఇప్పటికీ ఎక్సుప్లాయిట్ చేస్తున్నారు. ప్రజలలో చైతన్యం రావాలి. ఏ ప్రజలు అయితే ప్రభుత్వంలో ముందు వస్తున్నారో, ఏ ప్రజలు అయితే పూర్తిగా అన్ని రకాలుగా ముందుకు ఉండాలని చెప్పి మీరు కోరుకుంటున్నారో, ఆ ప్రజలను చైతన్యవంతం చేయకుండా, ఉద్యమాన్ని నడిపిస్తున్నారో ఒకసారి ఆలోచించాలి. 10 మంది కూర్చుని నిర్ణయం తీసుకుని, వారి నిర్ణయమే సబబు అనుకోవడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. ఈ విషయంలో మేము మళ్లీ విజ్ఞప్తి చేస్తున్నాము. మీరు పోతున్న మార్గం సాధ్యంకాదు. ఈ మార్గం ఇప్పటికే చూస్తున్నాము.

అనేక విధాలుగా పబ్లిక్ ప్రాపర్టీస్‌ను డామేజ్ చేస్తున్నారు. టెలిఫోన్ ఎక్సుఛేంజిలను, ఎంఆర్‌వో ఆఫీసులను, పోలీసు స్టేషన్లను డామేజి చేస్తున్నారు. అనేక ఇబ్బందులు పడి వనరులను సమీకరించుకుంటుంటే, మీరు వాటిని డామేజి చేస్తున్నారు. ఇంతకు ముందు సభ్యులు చెప్పినట్లుగా, ఒక స్కూలు బిల్డింగు కడతాము. ఇంకో సదుపాయం చేయడానికి వీలులేని పరిస్థితులను కల్పిస్తున్నారు. ఏ విధంగా ముందుకు పోవాలి? రోడ్డు వేయకూడదు అంటారు, ఏ విధంగా కావాలి? ఎన్ని సంవత్సరాలు కావాలి గమ్యం చేరడానికి? ఎంతదూరం చేరగలుగుతారు? ఆవన్నీ ఆలోచించకుండా, ప్రజలను ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలని తెలియ చేసుకుంటున్నాను. కాబట్టి ఈ విధమైన కార్యక్రమాలను మానుకోవాలని కోరుకుంటున్నాను. శాసనసభలో మాట్లాడిన వ్యక్తులు అందరు కూడా అభిప్రాయాలు చెప్పారు. ప్రజాస్వామ్యము ఒక్కటే సరైన మార్గము. ప్రజాస్వామ్యంలో, ఒడిదుడుకులు, అవకతవకలు ఉంటే, పరిశీలించి వాటిని పరిష్కరించు కోవడం ప్రజాస్వామ్యం అవుతుందితప్ప – సాయుధ పోరాటం చేస్తాము, ఆయుధాలు ధరిస్తాము, ఏదో కొంతమందిని చంపడం, నాలుగు పోలీసు స్టేషన్లను, పోలీసులను మట్టుపెట్టడం, తరువాత తప్పిదమని తరువాత చెప్పవచ్చు. అయితే 10 మంది పోలీసులను, 1056 మంది రాజకీయ నాయకులను, 4 మంత్రులను ఇంకెవరినో చంపినంత మాత్రాన మీ ఉద్యమం ముందుకు పోదు. మీరు అనుకున్న ఉద్యమాన్ని సాధించ గలుగుతాము అనుకోవడం పొరపాటు. ఒకసారి ఆలోచించాలి. కొంతమంది ప్రాణాలతో కూడిన సమస్యకాదు. ఇది మొత్తం వ్యవస్థ మీద ప్రకటించిన యుద్ధం. ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. సంఘంలో వారికి ఉన్న సంబంధాలు తెగిపోతున్నాయి. మిలటరైజేషన్ అయిపోతున్నది. ప్లాటూనుగా తయారు చేసుకుని, ముందుకు పొతామంటున్నారు. ఎవరికోసం? ఒకసారి ఆలోచించాలి. మళ్లీ అప్పీలు చేస్తున్నాను.

మీరు అనుకున్న మార్గం అంత మంచి మార్గంకాదు. ప్రజాస్వామ్యంలోకి రండి. ఇతర వేదికలు ఉన్నాయి. ఎలక్షన్స్‌లో నిలబడి ప్రభుత్వాన్ని ఫామ్ చేయండి. నమ్ముకున్న సిద్ధాంతాలను అమలు చేయండి. ఇదే శాసనసభలో చేయండి? ఈ రాజ్యాంగం స్వేచ్ఛ నిచ్చింది. ఏ వ్యక్తి అయినాసరే అతి ఉన్నతమైన స్థానాన్ని ఆక్రమించడానికి రాజ్యాంగం అవకాశం ఇచ్చింది. దాని ద్వారా రావడానికి ప్రయత్నం చేయాలి. ఈనాడు గౌరవసభ్యులు

ఇచ్చిన సూచనలను తప్పనిసరిగా తీసుకుంటాము గౌరవ ముఖ్యమంత్రిగారు ఇంతకుముందు చెప్పారు. సాధ్యమైనంత వరకు ప్రభుత్వం పరిధిలో ఆదుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాము. కాని ప్రాణాలు తెప్పించడానికి ఎవరికీ సాధ్యంకాదు. ఇది దురదృష్టకరము. వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియచేసుకుంటున్నాను. ఒకవైపున ఎంతో దూరంలో, అడవి ప్రాంతంలో, ఏ మాత్రం మౌలిక సదుపాయాలు లేని ప్రజానీకం ఇప్పటికీ ఎంతోమంది ఉన్నారు. ట్రాన్స్‌పోర్ట్ ఫెసిలిటీకి ఏదో ఒక బస్సువేస్తే, హాస్పటల్‌కు పోవాలనో, పండించిన పంటను అమ్ముకోడానికో, దేనికయినా ఆ ప్రాంతాలలో బస్సుసౌకర్యం ఈ మధ్య కాలంలో వేస్తే, ఆర్.టి.సి సిబ్బంది కూడా భయపడుతున్నారు, వెళ్లము అంటున్నారు. అందరినీ ఒప్పించి, ఈ మాత్రం సౌకర్యం కలుగచేసి, ముందుకు పోతుంటే, ఈ రకంగా జరగడం చాలా ఇబ్బందికరమైన, బాధాకరమైన పరిస్థితిగా ఉంది.

గౌరవసభ్యులు ఇచ్చిన సూచనలు తప్పకుండా తీసుకోవడం జరుగుతుందని తెలియ చేస్తున్నాను. మరొకసారి వారికి అప్పీల్ చేస్తున్నాను. ఇప్పటికయినా నక్సలైట్స్ తమ పంథాను మార్చుకుని, జన జీవన స్రవంతిలోకి కలవాలని కోరుతున్నాను. ఎవరు సరెండర్ అయినా, సాధ్యమైనంత వరకూ వారికి సరైన సౌకర్యాలు ఇచ్చి, మెయిన్ స్ట్రీమ్‌లోకి తెచ్చే కార్యక్రమాలు చేస్తున్నాము. చాలామందికి ఆ రకంగా చాలా డబ్బు ఖర్చు చేస్తున్నాము. సింపథిటిక్‌గా ఆలోచించి, చాలా వరకూ వారిపై గల కేసులను తీసేసే ప్రయత్నం చేస్తున్నాము. సరెండర్ అయిన వారిని కొందరిని కూడా ఇబ్బంది పెట్టడం చూస్తున్నాము. ఈ విష సర్కిల్ నుంచి రావాలంటే, ఆ ఉద్యమ స్వరూపం మారాలి. అప్పుడే తప్ప, ఈ సమస్యపోదు. జనజీవన స్రవంతిలోకి రావాలి. ఏదయినా ఇబ్బంది ఉంటే, చైతన్యవంతులైన ప్రజలద్వారా ఆ ఇబ్బందులను ఎదుర్కోండని, వాటిని పరిష్కారం చేసుకునే ప్రయత్నం చెయ్యండని కోరుతున్నాను ఈ విధంగా ల్యాండ్‌మైన్స్ పెట్టి, తుపాకులతో మనుషులను చంపి, ఉద్యమం చేస్తామని భ్రమ పడవద్దని. చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢమైన సానుభూతిని తెలియ చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

※ ※ ※

# సంతాప తీర్మానాలు

16 మార్చి, 2000

## శ్రీ ఎలిమినేటి మాధవరెడ్డికి సంతాపం

**తీర్మానంపై హోంశాఖ మంత్రి టి. దేవేందర్ గౌడ్ ప్రసంగం**

అధ్యక్షా, ఈ రోజు ముఖ్యమంత్రిగారు ఈయొక్క సంతాప తీర్మానం ప్రవేశపెట్టవలసి ఉండింది, ఇటువంటి దురదృష్టకరమైన రోజు వస్తుందని నేను ఎప్పుడు కూడా ఊహించలేదు. దానిని నేను బలపరుస్తూ మాట్లాడుతూ ఉంటే నాకు నిజంగా ఎంతో బాధగా ఉన్నదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మేము ఇద్దరం ఒకే సీట్లో కూర్చునే వాళ్లం. శాసనసభలోనే గత 5 సంవత్సరాల నుంచి ప్రక్క ప్రక్కనే ఉండి ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉండేటటువంటి మనిషి. ఎటువంటి విషయాన్ని అయినా నిర్మొహమాటంగా మాట్లాడేటటువంటి మనిషి. స్నేహపూర్వకంగా, ఎలాంటి కల్మషం లేనటువంటి మనిషి ఈ రోజు మన మధ్య లేకపోవడం నిజంగా ఎంతో బాధ వేస్తుందని మీకు తెలియజేస్తున్నాను.

శాసనసభలో చర్చ జరుగుతాఉంటే మధ్యాహ్నం కాగానే ముందు నన్ను భోజనం చేయమని చెప్పేవారు, వారు భోజనం చేశావా అని అడిగేవారు. మనం ఉన్న నలుగురిలో మొదట బెంచిలో లేకపోతే బాగుండదు ముందు నీవు భోజనం చేసి రా పో, తరువాత నేను భోజనం చేసి వస్తాను అని చెప్పేవారు. ఆ విధంగా చెబుతూ ఉండేటటువంటి వ్యక్తి చాలా ఆప్యాయతతో, ఎంతో ప్రేమతో ఉండే ఇలాంటి మిత్రుడిని నేను కోల్పోయాను. అధ్యక్షా, మొదటి నుండి శాసనసభలోను, ప్రభుత్వంలోనూ కాకుండా ప్రజాజీవితంలో కూడా ప్రజలకు సన్నిహితంగా, సామాన్యులకు సన్నిహితంగా ఉండాలని బాగా తాపత్రయపడే వ్యక్తి, మేమిద్దరం ప్రక్క ప్రక్క ఇండ్లలోనే ఉండేవారము. 'మన ఇద్దరి మూలంగా ఈ ప్రాంతమంతా డిస్టర్బ్ అవుతుందని' ఎప్పుడూ అనేవారు. ప్రతిరోజూ ప్రొద్దున్నే నా దగ్గరకు, ఆయన దగ్గరకు ఎంతోమంది వ్యక్తులు వచ్చేవారు. ఆ వీధి అంతా ఎప్పుడూ సందడిగా ఉండేది. మన మూలంగా వీధి వారందరూ ఇబ్బందులుపడుతున్నారు అని వారు అప్పుడప్పుడు బాధపడుతుండేవారు. తను లేనపుడు ఆ జనమంతా నా వద్దకు వచ్చేవారు.

నేను లేనప్పుడు నా కోసం వచ్చిన జనం అంతా తన వద్దకు వెళ్లి ఫోన్ చేపించుకోవటమో, అవసరమైన పని చేపించుకోవటమో చేసేవారు. మా నియోజకవర్గాలు ప్రక్కప్రక్కనుండటం కూడా ఇందుకొక కారణం. మేమిద్దరం ఆ విధమైన అవినాభావ

సంబంధంతో మెలిగేవారమని మీ అందరికి తెలుసు. ప్రజా జీవితంలో నిజమైన ప్రజా ప్రతినిధి వారు. ఎలాంటి సంఘటన జరిగినా, ఎలాంటి సమస్య వచ్చినా తాను ఏ విధంగా పరిష్కారం చేయాలా అని తహతహలాడే వ్యక్తి ఆయన. ఒక సామాన్య కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి, చాలా కష్టపడి ఈ రోజు ఒక స్థాయికి వచ్చాడు, మా పార్టీలో కూడా ప్రముఖుడుగా ఉన్నాడు. మా పార్టీ కార్యకర్తలు గాని, ముఖ్యమంత్రిగారు గాని ముందు ఈ పని కావాలంటే ఎన్నడూ చేయలేననిగాని, నా వల్ల కాదని గాని చెప్పేవారు కాదు.

ఇంకా రెండు పనులు యాడ్ చేసుకుని, అవన్నీ తలమీద వేసుకుని పూర్తి చేసేవారు. పార్టీ కోసం కష్టపడిన వ్యక్తి. ఆ విధంగా ఉన్న వ్యక్తి ఈనాడు మన మధ్యలో లేకపోవడం మనందరికీ తీరని లోటు. మనం చూస్తూనే ఉన్నాము. ప్రజాస్వామ్యం సామాన్యుని నుండి మొదలుకుని ప్రతి ఒక్కరికీ ఒక అవకాశం దానితోపాటు బాధ్యతలను ఇచ్చింది. ఆ విధమైన ఒక బాధ్యతను వీరు చేపట్టారు. ఆ బాధ్యతలు నిర్వహిస్తున్నపుడు అనేక రకాలైన ఇబ్బందులు వస్తాయి. ఈనాడు ప్రజాస్వామ్యంలో మనకు ఎంతో స్వేచ్ఛ ఉంది. ఫ్రీ ప్రెస్ భారతదేశంలో ఉంది. చట్టసభలు ఉన్నాయి. అందరూ తమ తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించే వెసులుబాటు ఉంది. అయితే మేము నడుస్తున్న బాటే కరెక్ట్ బాట. ఆ బాటలోకి అందరూ రావాల్సిందే, ఎవరు రాకపోతే వారిని చంపేస్తాము, మా దారి నుండి తొలగిస్తామని కొంతమంది వ్యక్తులు మూఢ నమ్మకంతో ప్రపంచంలో ఎక్కడా సాధ్యంకాని సిద్ధాంతాన్ని ముంగిట వేసుకుని వారు బాధపడుతూ కోట్లాదిమంది ప్రజానీకాన్ని బాధపెడుతూ సమస్యలు సృష్టిస్తున్నారు. దానిని మనందరం తీవ్రంగా ఎదుర్కోవాలి. రాజకీయ పార్టీలన్నీ ఒకసారి ఆలోచన చేయాలి. ఇది ఒక వ్యక్తికి సంబంధించిన సమస్య కాదు.

మాధవరెడ్డిగారికి తీవ్రవాదులతో సంబంధం ఏముంది? ఆయన రాజకీయాలలోకి రాకపోతే, మంత్రి కాకపోతే ఈ విధంగా జరిగి ఉండేదే కాదు. ఒక బాధ్యతను నిర్వర్తించటానికి ముందుకెళ్తారు. రాజ్యాంగపరమైన ఒక బాధ్యతను ఆయనకు అప్పచెప్పినప్పుడు దానిని నిర్వర్తించటానికి ఆయన ముందుకెళ్లారు. నొప్పి తగిలిన వ్యక్తులు అడ్డుతొలగించుకోవటానికి చేసిన ప్రయత్నం తప్ప మరొకటి కాదు. రాజకీయ పార్టీలన్నీ ఆలోచన చేయాలి. కొన్ని సంస్థలు తుపాకీ గొట్టం ద్వారానే అధికారంలోకి రావటం సాధ్యమని అనుకుంటున్నాయి. అది పొరపాటని, అది సాధ్యంకాదని, వారందరూ జన జీవన స్రవంతిలోకి రావాలని తెలియచెప్పాలి.

ఈ విధమైన సిద్ధాంతం విజయవంతమైన దాఖలాలు ప్రపంచంలో ఏ దేశంలో కూడా లేదు. ఏనాడో ఒకనాడు వారందరూ లొంగిపోవడం జన జీవన స్రవంతిలో వారు కలిసిపోవడం తప్ప మరొక మార్గం లేదనే విషయాన్ని రాజకీయ పార్టీలన్నీ ఒకే కంఠంతో నొక్కి చెప్పాలి. ఇక్కడ రాజకీయాలకు తాఉండకూడదు. ఎవరైతే ప్రజాస్వామ్యాన్ని నమ్ముకున్నారో వారందరూ నిష్పాక్షికంగా, నిర్మొహమాటంగా చెప్పాలని తెలియజేస్తున్నాను ఈ సమస్యపైన ఇదే చట్టసభలో రాష్ట్ర ప్రజాప్రతినిధులందరూ ఆలోచనచేయాలి. దీనికి ఒక

పరిష్కారాన్ని కనుగొనాలి. పొరపాటేదైనా జరిగితే సరిదిద్దుకోవాలి తప్ప ఈ విధమైన పద్ధతులు అవలంభించటం మంచిదికాదు. రాజకీయ పార్టీలన్నీ ఆలోచన చేయాలి.

ఇది ఒక ప్రభుత్వానికి, వ్యక్తికి, అధికారికి, పోలీసుకు నక్సలైట్‌కు సంబంధించిన సమస్య కాకూడదని మీ అందరికీ తెలియచేస్తున్నాను. ఆ తీరులో అందరూ ఆలోచన చేయాలి. నిరంజన్, రాంభూపాల్‌రెడ్డిలు బెస్ట్ ఆఫీసర్స్, వీరందరినీ కోల్పోయాము. రాంభూపాల్‌రెడ్డి మంత్రిగారి రక్షణపట్ల ఎంతో శ్రద్ధ తీసుకునేవారు. డ్రైవర్ కూడా మా డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన వ్యక్తే. వారు కూడా సామాన్య కుటుంబంనుండి వచ్చిన వ్యక్తులే. ఈనాడు ఒక చక్కని మిత్రుణ్ని, మా అందరికీ సన్నిహితుణ్ని, మా కుటుంబ సభ్యుణ్ని కోల్పోవడం మాకు తీవ్ర బాధను కలుగజేస్తుంది. ఆ కుటుంబాన్ని చూస్తుంటే, పిల్లల్ని చూస్తుంటే, కుటుంబ సభ్యుల్ని చూస్తుంటే చాలా బాధేస్తుంది. ఆ కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

**09 ఆగష్టు, 2000**

# శ్రీ పి. ఇంద్రారెడ్డికి సంతాపం

**తీర్మానంపై హోంశాఖ మంత్రి టి. దేవేందర్ గౌడ్ ప్రసంగం**

మేడం స్పీకర్, ఈ రోజు ఈవిధంగా ఇంద్రారెడ్డిగారి సంతాప తీర్మానం ఈ హౌస్‌లో పెట్టవలసి వస్తుందని ఎప్పుడూ ఊహించలేదు. ఇది చాలా దురదృష్టకరమైన విషయం. గత ముప్పది సంవత్సరాలుగా ఆయన నాకు ఒక మంచి స్నేహితునిగా ఉండేవారు. మేమిరువురం ఇంటర్‌మీడియేట్ ఒకే కాలేజ్‌లో చదువుకున్నాం. ఆయన నాకంటే ఒక సంవత్సరం జూనియర్. ఆయన రంగారెడ్డిజిల్లా అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఎంతో చురుగ్గా తిరిగి చిన్నప్పటి నుండి బాగా కష్టపడి పైకి వచ్చారు. ఎన్నో రకాల ఇబ్బందులను ఎదుర్కొని, చాలా స్ట్రగుల్ చేసి పైకి ఎదిగిన వ్యక్తి ఆయన. ఏ విధంగాను అధైర్యపడకుండా ఆయన ముందుకు కొనసాగుతూ పోయారు. ఆయనను మనం మరచిపోలేము. ఆయన చిన్న విషయం అయినా సరే సీరియస్‌గా తీసుకొని ఆ పని సక్సెస్ అయ్యే వరకు నిద్రపోయేవారు కాదు. ఆయన రేయింబవళ్లు తిరుగుతూ ఉండేవారు.

నేను చాలా సందర్భాల్లో రాత్రంతా తిరగడం ఎందుకని గట్టిగా చెప్పేవాడిని. ఇంతకు ముందు గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా జిల్లాపరిషత్తు ఎన్నికల నుండి వారు రాజకీయంగా తెలుసు. అంతకు ముందు కుటుంబపరంగా పరిచయాలు వున్నా, పొలిటికల్‌గా జిల్లాపరిషత్ ఎన్నికల్లో 'నువ్వు నిలబడితే బాగుంటుంది' అని చెప్పి నన్ను పరిచయం చేసి ఎలక్షన్స్‌లో నిలబెట్టడమే. కాకుండ కష్టపడి వారు నా గెలుపు కోసం కృషి చేశారు. ఆ రోజున ఆయన కాలికి దెబ్బ తగిలినా కూడా, బాగా తిరిగి పని చేసిన వ్యక్తి. చాల కష్టపడి అన్ని

రకాలుగా, అన్ని రంగాల్లో కూడ అందరినీ కలుపుకొని తిరిగే వ్యక్తి. నేను ఎప్పుడూ ఊహించలేదు. సరే, రాజకీయంగా కొన్ని విభేదాలుంటాయి. ఎవరి ఆలోచనలు వారివి, ఎవరి అవకాశాలు వారివి. ఎన్ని విభేదాలున్నా, వ్యక్తిగతంగా మనిషి ఎప్పుడూ ఎంతో సన్నిహితంగా, స్నేహపూర్వకంగా ఉండేవారు. చిట్టచివరిగా గత సమావేశాల సందర్భంగా మేము అసెంబ్లీ కారిడార్‌లో కలుసుకొని, పరస్పరం కుటుంబ విషయాలు గురించి మాట్లాడు కోవడం జరిగింది. అదే మా యొక్క చివరి సమావేశం. ఆ తరువాత మళ్లీ మాట్లాడుకోవడానికి అవకాశం చిక్కలేదు. ఆ విధంగా వారు చనిపోయిన సంఘటన సడన్‌గా మాకు తెలిసేసరికి మా కుటుంబ సభ్యులందరం కూడ చాల బాధపడ్డాం. ఏమిటి ఇలా జరుగుతున్నది రెండు నెలల తేడాలోనే మాధవరెడ్డిగారు, ఆ తరువాత వెంటనే ఇంద్రారెడ్డిగారు చనిపోవడం అని.

ఆ విధంగా వెంట వెంటనే ఇద్దరు నాయకులను కోల్పోవడం మాకు ఎంతో బాధ కల్గించింది. వారి కుటుంబానికి తీరనిలోటు. ముఖ్యంగా వారి పిల్లలకు. వారికి ముగ్గురు పిల్లలున్నారు. వారికి భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని కోరుతూ, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. మా జిల్లా ప్రజలంతా కూడ ఒక మంచి లీడర్‌ను కోల్పోయామని చెప్పి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

**30 డిసెంబర్, 2001**

# శ్రీ జి. రాగ్యానాయక్‌కి సంతాపం

**తీర్మానంపై హోంశాఖ మంత్రి టి. దేవేందర్ గౌడ్ ప్రసంగం**

అధ్యక్షా, ధీరావత్ రాగ్యానాయక్‌గారు, నిన్న జరిగిన సంఘటనలో హత్యకు గురి కావడం జరిగింది. ఈ సందర్భముగా ముఖ్యమంత్రిగారు పెట్టిన సంతాప తీర్మానాన్ని నేనూ బలపరుస్తున్నాను. రాగ్యానాయక్‌గారు ఒక ట్రైబల్‌గా బలహీనవర్గాలకు చెందిన శాసనసభ్యుడుగా, ఎంతో చురుకుగా మన మధ్యన ఉండేవారు. నా దగ్గరకు ఆయన వచ్చి, సార్, నేను ఒక వీకర్ సెక్షన్ నుండి శాసనసభకి రావడం జరిగిందని, నన్ను ఎంకరేజ్ చేయాలని అంటుండేవారు. నిన్న సాయంత్రం 4.10ని.లకు వారి సతీమణి పోలీసు స్టేషన్‌కి వచ్చి చెప్పిందన్న విషయం, హెడ్‌క్వార్టర్స్ నుండి నాకు మెసేజ్ వచ్చింది. మా ఆఫీసర్లు ఈ విధంగా అన్‌ఫార్చునేట్ ఇన్‌సిడెంట్ జరిగిందని చెప్పగానే నాకు చాలా బాధ వేసింది. ప్రజా జీవితంలో ఒక శాసనసభ్యునిగా ఎదగడం అంటే, ఎంతో స్ట్రగుల్ చేస్తే తప్ప ఆ స్థాయికి రాలేరు. ఏదో కొంత మంది అప్పటికప్పుడు రావచ్చు. ఒక సర్పంచ్‌గా, సమితి ప్రెసిడెంట్‌గా, ఒక రాజకీయ పార్టీకి జిల్లా అధ్యక్షునిగా వారు పనిచేశారు.

ఆ విధంగా రాజకీయాల్లో స్ట్రగుల్ చేస్తూ, చేస్తూ, వచ్చిన వ్యక్తి, మొట్టమొదటి సారిగా

శాసనసభ్యునిగా గెలిచి ఇక్కడకు వచ్చారు. ప్రజలకు, తాను ప్రాతినిధ్యం వహించే ప్రాంతానికి, ఏదో చేయాలన్న తాపత్రయం ప్రతి శాసనసభ్యునిలోనూ ఉంటుంది. ఇతను ఏ పొరపాటూ చేయలేదు. ఈ ఉద్యమంతో సంబంధం లేదు. ఎవ్వరితోనూ తగాదాలు లేవు. కేవలం అతను ఒక శాసన సభ్యుడు. ఒక ప్రజాప్రతినిధి. డెమాక్రెటిక్ సిస్టమ్‌లో ఒక ప్రజా ప్రతినిధిగా ఎన్నిక కాబడ్డాడు, కనుకనే మేము ఇతన్ని చంపేస్తామనే పద్ధతిలో వారు దారుణంగా హత్య చేయడం ఎంతవరకు సమంజసమని అడుగుతున్నాను. ఈ దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ ఎన్నిక కావడానికి అవకాశం ఇచ్చింది. కనీసం రెండు పూటల తిండిలేనివారు, అతి పేద కుటుంబాల నుండి వచ్చినవారు ఈ రాష్ట్రములో, దేశములో అత్యున్నత పదవులకు వెళ్లడానికి ఈ డెమాక్రటిక్ సిస్టం అలౌ చేస్తోంది.

దీంట్లో ఉన్న స్ట్రెంథ్ అటువంటిది. అటువంటి డెమాక్రటిక్ సిస్టమ్‌లో నిజమైన స్వేచ్ఛ, సమానత్వం, స్వాతంత్ర్యం ఉన్నందుకే, ప్రజాస్వామ్యంలో ఇక్కడకి అందరూ రాగలుగుతున్నారు. కనుక అలాంటి డెమొక్రసీలో ప్రజా ప్రతినిధులుగా ఉన్న వ్యక్తులను, ప్రజలకోసం పని చేస్తున్న వ్యక్తులను, ఏ తప్పూ చేయని వ్యక్తులను, ఏలాంటి తగాదాలూ లేని వ్యక్తులనూ ఈ విధంగా దారుణంగా హత్య చేయడం, ఇది వాళ్లు ఒక సందేశం ఇవ్వదలచుకున్నట్లు ఉంది. వారు ఏ విధమైన సందేశం ఇస్తున్నారో ఒకసారి మనందరం ఆలోచించాలని తెలియజేస్తున్నాను. అదే సందర్భంలో నేను గౌరవసభ్యులకు ఒక రిక్వెస్టు చేస్తున్నాను. చాలా మంది అనుకుంటారు. దీనితో మాకు ఏమీ సంబంధం లేదు. ఇది ఎక్కడో తెలంగాణాలోని కొన్ని జిల్లాలలో, కొన్ని ప్రాంతాలకు సంబంధించిన సమస్య. మాకు అసలు నక్సలైట్స్ అంటే తెలియదు. మేము ఆ ఉద్యమం గురించి వినలేదు.

ఆ ఉద్యమంతో మాకు సంబంధం లేదని చాలామంది అంటూ ఉంటారు. అదే విధంగా కొంతమందికి ప్రభుత్వపరంగా గన్‌మెన్‌లను ప్రొవైడ్ చేయడం జరిగింది. అలాంటి వారు కొందరు కొన్ని చోట్లకు తమతో బాటు గన్‌మెన్‌లను తీసుకువెళ్లరు. వదలి వెడతారు. నిన్న కూడా మీరు చూశారు. ముగ్గురు గన్‌మెన్‌లు ఉండగా వారు ముగ్గురినీ తీసుకు వెళ్లలేదు. వారు ఉన్నట్లయితే పరిస్థితి మరోలా ఉండేదని పోలీసు ఆఫీసర్స్ చెప్పారు. ఆవచ్చే అయిదుగురు ముగ్గురు గన్‌మెన్ ఉన్నట్లయితే వచ్చేవారో కాదో. ఒకతను ఉండటం మూలంగా ఆ గన్‌మన్ దగ్గర నుంచి గన్ లాక్కున్నారు. ముగ్గురు ఉన్నట్లయితే పరిస్థితి మరోలా ఉండేదని అంచనా వేస్తున్నారు. ఎవరికి ఉన్న బాధలు వారికి ఉన్నాయి. పేదవర్గాలనుంచి వచ్చినవారు. కనీసం ఒక కారును కూడా మెయిన్‌టెయిన్ చేయలేని పరిస్థితులలో చాలామంది ఉన్నారు. చాలామంది నాతో చెపుతూ ఉంటారు. నాకు చాలా బాధగా ఉంటుంది మీరు ఎప్పుడు మాట్లాడినా మీ గన్‌మెన్ ఎక్కడ అంటారు గాని, అసలా గన్‌మెన్‌లను మేము ఎక్కడికి తీసుకు వెళ్లి ఎక్కడ పెట్టాలి? వెహికల్ లేదు.

నేను బస్సులో వెళ్లే వాడిని అతనిని ఎలా తీసుకు వెళ్లాలని అంటారు. ఎంతో మంది ఆ విధంగా కూడా బాధపడుతున్నారు. దాని మీద మనం ఏ విధంగా చేస్తే బాగుంటుందో

ఒకసారి ఆలోచన చేయాలి. ముఖ్యమంత్రిగారు ఆ విషయమై ఆలోచన చేస్తున్నారు. చాలామంది పరిస్థితి ఆ విధంగా ఉంది. పోనీ గన్‌మెన్ వద్దని అంటే పరిస్థితులు ఈ విధంగా ఉన్నాయి. కనుక దయచేసి మీరు అందరూ కూడా మీకు ఈ ఉద్యమంతో సంబంధంలేదని అనుకోవద్దు. నిన్న నేను మా మంత్రులను అదేవిధంగా రిక్వెస్టు చేశాను. ఎందుకంటే వాళ్లవి డాక్యుమెంట్స్, వాళ్ల ధోరణి వాళ్ల పరిస్థితి రకరకాలుగా చేస్తున్నారు. వాళ్లు ఒక యుద్ధం ప్రకటించినట్లు ఎవరు వస్తే వాళ్లను చంపేస్తామన్న ధోరణితో ప్రవర్తిస్తున్నారు. అందుకు రాగ్యా నాయక్‌గారి హత్య ఒక నిదర్శనమని తెలియజేస్తున్నాను. కనుక అందరూ జాగ్రత్త వహించాలి. వ్యక్తిగతంగా, ఏ వ్యక్తికీ సంబంధమని అనుకోకూడదు. అందరికీ సంబంధించిన విషయమని అందరూ ఆలోచనచేసి యంత్రాంగంతో కొద్దిగా సహకరించితే తప్ప మనం ఇటువంటి వాటిని నివారించలేము.

ఆ విధంగా లోకల్‌గా యంత్రాంగాన్ని సెన్సిటైజ్ చేయడం జరిగింది. ఆ విధంగా ప్రోగ్రామ్ ఇస్తే కనీసం వాళ్లు ముందుగా కొంత అరెంజ్‌మెంట్స్ చేసుకోగలుగుతారు. ఆ విధంగా ముందుగా అడ్వాన్స్ ఇంటిమేషన్ ఇవ్వడం, లోకల్ ఆఫీసరులతో ఇంటరాక్ట్ కావాలని మీకు తెలియజేస్తున్నాను. అలాగే చంద్రశేఖరరావు మాట్లాడారు. మిగతా పెద్దలు చాలా విషయాలు మాట్లాడారు. ఏ విధంగా హింసకు దారి తీస్తున్నదీ చెప్పారు. ఇటు ప్రభుత్వానికీ, మనకు అందరికీ కూడా ఇక్కడ ఎవరికీ వ్యక్తిగత కక్షలు ఏవీ లేవు. ఈ సభలో ఉన్న ఏ వ్యక్తికీ కూడా నక్సలైట్స్‌తో కక్ష ఉందని నేను అనుకోను. వ్యక్తిగతంగా కక్షలతో ఉండవలసిన అవసరం లేదు. ప్రజాస్వామ్యంలో మనం రాజ్యాంగబద్ధంగా ఎన్నిక అయిన ప్రతినిధులము. ఈ రోజు అధికారంలో వున్నాము. అధికార పార్టీగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నాము. మరి ఆ విధంగా ప్రభుత్వానికి బాధ్యత ఉంది.

ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజల యొక్క శాంతి భద్రతలను పరిరక్షించాలి. వారి ప్రాణాలను రక్షించాలి, ఆస్తులను రక్షించాలి. ఆ విధంగా ఒక సిస్టాన్ని ఫంక్షన్ అయ్యేలా చూడవలసిన బాధ్యత ఉంది. ఈ విధమైన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. అవతలి వ్యక్తులు యింకో విధంగా మాట్లాడుతున్నారు. కనుక అందుకు ఏ విధమయిన పంథాను మనం అవలంభిస్తున్నాము, మనం ఏ విధమయిన పంథాను అవలంభించాలి అన్న దానిని గురించి ప్రభుత్వం చర్చ చేయడానికి సిద్ధంగా వున్నాము. అందుకు పొలిటికల్ పార్టీలన్నీ కలిసి మాట్లాడదాము. ఇది క్లియర్ కట్‌గా ఒక ఇండికేషన్ వాళ్ల ఇస్తున్నారు. They are not against the Government alone, but against the whole democratic system itself. ఈ విషయాన్ని బేసికల్‌గా అర్థం చేసుకోవాలని తెలియజేస్తున్నాను. ఒక వ్యవస్థనే మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామనే ధోరణిలో వారున్నారు.

కనుక వారు ఎవరినీ వదలిపెట్టరు. అధికారపార్టీ కనుక అధికారంలో ఉన్నారు, నిర్ణయాలు తీసుకుంటారు కనుక అధికార పార్టీ వ్యక్తులను చాలా మందిని వారు చంపుతున్నారు. మిగతా అందరినీ సమయం దొరికితే ఎవరినీ వదలరనే విషయం ఈ

రాగ్యానాయక్‌గారి సంఘటన తెలియజేస్తున్నది. మనం ప్రభుత్వపరంగా పంతాలు, పట్టింపులకు పోవలసిన అవసరంలేదు. చంద్రశేఖరరావుగారు చెప్పారు, I totally agree with him. నాకు తెలిసినంత వరకూ వారికి వ్యతిరేకమైన ఎటువంటి స్టాండూ తీసుకోలేదు. అందరిలా ప్రభుత్వంలో ఉన్నాము. ప్రజా ప్రతినిధులుగా ఉన్నాం అన్నారు.

He was not allowed even to cast his vote .ఆ రోజు అతను అక్కడకు వెళ్లలేక పోయారు. సిద్ధిపేటకు వెళ్లి, ఓటు వేయలేక పోయారు. ఆ విషయం మనం మరిచి పోకూడదు. That is the situation. దీనిని అర్థం చేసుకుని, ఏ విధంగా ఈ సమస్యను పరిష్కారం చేసుకోవాలో, పరిష్కారం కావాలని మనందరం ఖచ్చితంగా ఆలోచించాలి. ఆ విధంగా ముందుకు పోవాలన్న ఆలోచన చేయాలి. ఈ రోజు మనం ఎంతో ఖర్చు చేస్తున్నాం. మన రాష్ట్రంలో ఈ సమస్య లేకపోతే మన పిల్లలకు నాలుగు స్కూల్ బిల్డింగ్స్‌ను కట్టుకునే వాళ్లం. రోడ్లు వేసుకునే వాళ్లం. పేదరిక నిర్మూలనకు మనం ఖర్చు పెట్టేవాళ్లం. We are forced to spend a lot of money on this machinery. ఇబ్బందులు పడుతున్నాము.

**మనం పొలిటికల్ పార్టీలతో కూర్చుని మాట్లాడుకుని, రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి, రాష్ట్రం గురించి ఆలోచన చేయాలి. ఇది రాష్ట్రానికి వారు విసిరిన ప్రశ్న**

ఆస్థి నష్టం జరుగుతున్నది. టెలి కమ్యూనికేషన్స్‌ను డిస్ట్రాయ్ చేస్తున్నారు. స్కూల్ బిల్డింగ్స్ పోతున్నాయి. గవర్నమెంటు బిల్డింగ్స్ అన్నీ బ్లాస్ట్ చేస్తున్నారు. ఈ విధమైన పరిస్థితులలో వాళ్లు చేస్తున్న దానిని గురించి మనం ఒకసారి ఆలోచించాలని తెలియజేస్తున్నాను. మనం పొలిటికల్ పార్టీలతో కూర్చుని మాట్లాడుకుని, రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి, రాష్ట్రం గురించి ఆలోచన చేయాలి. ఇది రాష్ట్రానికి వారు విసిరిన ప్రశ్న. ఏ విధంగా పరిష్కరించాలో తెలుసుకోవాలని, ఆలోచన చేయాలని తెలియ జేస్తున్నాను. వారి కుటుంబానికి ఇది చాలా బాధాకరమైన విషయం. ఈ రోజు, వారి కుటుంబ పరిస్థితుల గురించి, రాజశేఖరరెడ్డి గారు వివరించినట్లు, వాళ్ల పార్టీ సభ్యులు వారి గురించి వారికి బాగా తెలుసు. వాళ్ల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. వారి కుటుంబం రేపు ఎక్కడో ఏమో. మనం ఎవరి పనుల్లో వాళ్లం పడతాం. వారి బాధల్లో వారుంటారు. కాబట్టి ప్రభుత్వ పరంగా మనం ఖచ్చితంగా ఆదుకోవడానికి అన్ని విధాలుగా సహకరించడం జరుగుతుంది.

ముఖ్యమంత్రిగారు ఇప్పుడే ఈ విధంగా ప్రకటన చేశారు. ఆ విధంగా సహకరించడం జరుగుతుంది. పొలిటికల్ పార్టీలలో we must send a message వారదగడం, ముఖ్యమంత్రిగారు వెంటనే రెస్పాండ్ కావడం, it is not just a gesture. వాళ్ల కుటుంబానికే కాదు It is a message to the Naxalites. It is a message to the terrorist organisations మేము అందరం above political lines సమస్య వస్తే నిలబడతామని అనడానికి ఇది ఒక నిదర్శనం, ఒక మెసేజ్. నేను ఆనందంగా సంతోషంగా ఈ విషయాన్ని

అభినందిస్తున్నాను. అన్ని పొలిటికల్ పార్టీలు మేజర్ నిర్ణయం తీసుకున్నాము. ఇది ఒక సందేశం యిచ్చినట్లు అవుతుందని తెలియజేస్తున్నాను. ఈ దేశ ప్రజల, ప్రజానీకం కోరుకున్నన్ని రోజులూ ప్రజలు ఈ డెమోక్రటిక్ సిస్టమ్‌ను ఏలాంటి శక్తులూ ఆపలేవని వారికి మెసేజ్ యివ్వాలని శాసనసభ ద్వారా వారికి ఈ సందర్భంగా తెలియ జేస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తున్నాను. వారి కుటుంబ సభ్యులు చాలా చిన్న పిల్లలు. అక్కడ ఆ సంఘటన జరిగిన సందర్భంలో అక్కడఉన్న వారంతా చెల్లాచెదరయ్యారు. ఆయన భార్య కంప్లైంట్ చేశారు. వారి కుటుంబం అంతా చాలా బాధలో ఉంది. వారి కుటుంబానికి భగవంతుడు మనో ధైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను. ఆ కుటుంబాన్ని మన స్వంత కుటుంబంగా భావించి వారికి అన్ని విధాలుగా సహకారం అందించాలని, మనో ధైర్యాన్ని యివ్వాలని భగవంతుడిని కోరుతూ మీ ద్వారా ముఖ్యమంత్రిగారు చేసిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**4 మార్చి, 2002**

## లోక్‌సభ స్పీకర్ శ్రీగంటి మోహన చంద్ర బాలయోగికి సంతాపం

**తీర్మానంపై హోంశాఖ మంత్రి టి. దేవేందర్ గౌడ్ ప్రసంగం**

మేడమ్ స్పీకర్, నిన్న ఎంతో విషాదకరమైన దినం. ప్రొద్దున విజిటర్స్‌తో మాట్లాడుతున్న సమయంలో డి.ఐ.జి. గారు మాకు ఫోన్ చేసి ఈ విధంగా హెలికాప్టర్ కూలిపోయింది, అందులో బాలయోగిగారు ఉన్నట్లు మనవాళ్లు మెసేజ్ ఇచ్చారు.. డి.ఐ.జి. గారు దారిలో ఉన్నారు.. ఇంచుమించు బాలయోగిగారే అన్నట్లు చెబుతున్నారని చెప్పగానే మేము నమ్మలేక పోయాము. వైజాగ్ నుంచి ఢిల్లీ వెడుతున్నాను, కాకపోతే పాల్‌గారు హెలికాప్టర్‌లో వెళ్లమన్నారని అన్నారు. మిగతా హెలికాప్టర్లు కూడా వెళ్లాయి. అది ఏ హెలికాప్టరో కరెక్ట్‌గా కనుక్కోమని చెప్పగానే వారు పర్సనల్‌గా కనుక్కుని 10 నిమిషాలలోనే ఇమీడియట్‌గా నా దగ్గరకు వచ్చి సారీసర్, బాలయోగిగారే చనిపోయారని డి.ఐ.జి. గారు కన్ఫర్మ్ చేశారు.

సి.ఎం. గారికి చెప్పే ముందు మనం కన్ఫర్మ్ చేసుకుని చెబుదామనుకున్నాము సర్. అందుచేత ఇప్పుడే సార్‌కు కూడా మెసేజ్ పంపించామని చెప్పిన తరువాత ఇద్దరం కలిసి సి.ఎం. గారి దగ్గరకు వెళ్లాము. ఆ విధంగా విషాదమైన సంఘటన, నమ్మశక్యంగాని విషయం. బాలయోగిగారి జీవితంలో ఉన్న ఒక సందేశాన్ని మనం గమనించాలి. అత్యంత పేద కుటుంబంనుంచి వచ్చిన వ్యక్తి, పేదరికాన్ని అనుభవించిన వ్యక్తి ప్రజాస్వామ్యంలో అతి ఉన్నతమైన స్థానానికి ఎదగడానికి ఈ దేశ ప్రజాస్వామ్యం ఎలా చేస్తుందని చెప్పే సందేశం ఉన్నది. ఈ దేశంలో అట్టడుగు వర్గాల ప్రజానీకం, పేద ప్రజానీకం అవకాశాలు దొరకక ఎంతో ఇబ్బంది పడుతున్నారే తప్ప అవకాశం దొరికితే తప్పనిసరిగా ఎవరికీ తీసిపోని

విధంగా రాణించగలుగుతారనే ఇంకొక సందేశం ఉన్నది. ఈ రెండు సందేశాలు ముఖ్యం. పార్లమెంటరీ డెమాక్రసీలో ఏ కంట్రీ అయినా ఈడెమాక్రసీని ఏలొచేస్తే ఏ స్థాయికైనా ఎదగడానికి అవకాశం ఉంటుంది. కానీ వివిధ కారణాల మూలంగా బడుగు, బలహీన వర్గాలకు అవకాశాలు దొరకలేదు. ఈ ప్రజాస్వామ్యం ఆ అవకాశాన్ని ఇచ్చింది.

అవకాశం దొరికినప్పుడు ఎవ్వరికీ తీసిపోని విధంగా రాణించగలుగుతారని అతని జీవితం ఒక మంచి మెసేజ్‌ని ఇచ్చింది. అతి తక్కువ రాజకీయ జీవితంలో జిల్లా పరిషత్ అధ్యక్షులుగా నేను, వారు ఉండే వాళ్లం. ఈ హైదరాబాద్‌లో ఇంకా ముగ్గురు, నలుగురు మెంబర్స్ నారాయణస్వామి, ఇంద్రకరణ్‌రెడ్డి, దేవయ్యగారు, మేము ఆ రోజులలో జిల్లా పరిషత్ ఛైర్మన్లుగా డైరెక్ట్‌గా ఎలక్షన్స్‌లో గెలిచిన వాళ్లం. బాలయోగిగారు ఆ రోజులలో కూడా చాలా చురుగ్గా ఉండేవారు. వీళ్లందరు కలిసి అప్పుడు నన్ను కన్వీనర్‌గా పెట్టుకున్నారు. జిల్లా పరిషత్ ఛైర్మన్లకు కొన్ని సమస్యలు వచ్చాయి. గవర్నమెంట్ అప్పట్లో 1989వ సంవత్సరములో మారింది. గవర్నమెంట్ మారగానే ఇమీడియట్‌గా కొన్ని సమస్యలు వచ్చాయి. మేమందరం కూడా ఏక త్రాటిపైన ఉండాలని, ఆ విధంగా కన్వీనర్‌గా ఉండేవాళ్లం. రెగ్యులర్‌గా వచ్చేవారు. చాలామంది తగాదా పడేవారు.

ముఖ్యంగా మాతో ఏదో ఒక రకమైన సమస్య ఉన్నది. మనందరం వెళ్లి అక్కడ మాట్లాడాలి, గవర్నమెంట్ ఈవిధమైన జి.ఓ.లు ఇస్తున్నది. అప్పుడు, ఇప్పుడు ఏ మాత్రం డిస్టర్బ్ అయ్యేవాళ్లం కాదు. ఒక సమయంలో నాతో అనేవాడు కూడా క్రొత్తగా వాళ్ల గవర్నమెంట్ కూడా వచ్చింది కాబట్టి కొన్ని సమస్యలు ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వంలో ఈ విధంగా లోకల్ బాడీస్‌ను ఇబ్బంది పెడుతున్న సాంప్రదాయం మొదటి నుంచీ దేశంలో వస్తున్నది, భరించక తప్పదని ఆ విధంగా కన్సోల్ చేసేవారు. అంత నైతికంగా ఉండే వ్యక్తి. ఆ విధంగా రాజకీయ జీవితం ప్రారంభించిన వ్యక్తి పార్లమెంట్‌కు ఎన్నుకోబడడం, మరల శాసనసభకు ఎన్నుకోబడడం మంత్రిగా ఉండడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఆ రోజు పార్లమెంట్ సభ్యుడిగా మీరు వెళ్లాలని చెబితే ఒక్కమాట మాట్లాడకుండా, నేను ఉన్నాను, ఆయన సంభాషిస్తున్న సందర్భంలో వెళ్లారు.

ఎప్పుడూ ముఖ్యమంత్రిగారికి ఎదురుగా మాట్లాడిన సందర్భం లేదు. ఆయన అంటే అంత గౌరవంగా ఉండేవారు. ప్రైవేట్‌గా ఎప్పుడు మాట్లాడినా సి.ఎం. గారు ఎలా తిరుగుతూ ఉంటారని అడిగే వారు. ఆ విధంగా అంత అటాచ్‌మెంట్‌గా ఉండేవారు. ఆ విధంగా అతను మాకు ఎంతో సన్నిహితంగా ఉన్న వ్యక్తి. ఆయనను లైక్ చేయని వారంటూ లేరు. అజాతశత్రువు. మాకు ఇది చేశారని, రాజకీయాలలో సహజంగా ఏదో ఒక సమస్యలు ఉంటూనే ఉంటాయి. కానీ అతని నోటితో ఎవ్వరిని కూడా ఏమైనా అనగా వినలేదు. అంత బాగా అందరితో రిలేషన్స్ మెయింటెయిన్ చేసేవారు. సమస్య ఉంటే ఇమీడియెట్‌గా పరిష్కంచేంతవరకూ ఊరుకునేవాడు కాదు. పరిష్కరించి మళ్లీ తనే చెప్పేవాడు. మొన్న రాత్రి 11గంటలకు ఫోను చేశారు. ఫోను లేపగానే అన్నాను, ఎందుకండీ ఇంత రాత్రివేళ ఫోను,

రేపు తెల్లారేక మీరూ పార్లమెంటుకి పోవాలి, నేనూ హౌసుకి పోవాలి. ఎందుకింకా పడుకోలేదు? నేను కూడా ఇప్పుడిప్పుడే పడుకుంటున్నాను, మళ్లీ నిద్ర కూడా పట్టదు అన్నాను మాటల సందర్భంలో.

ఏం లేదు పాల్ ఫోను చేశాడు. కేంద్రంలో ఇక్కడ డిస్ట్రబెన్సెస్‌గా ఉంది. అక్కడ మీటింగు పెట్టుకుంటే ప్రోబ్లెం ఏమైనా ఉంటుందా, ఎడ్వయిజ్ తీసుకుందామని అన్నారు. సమస్యేం ఉండదు, ఆయన్ని రానివ్వండి. వాళ్ల మీటింగు వాళ్లు పెట్టుకుంటారు, అన్నాను. ఆ విధంగా ఏదైనా ఒక విషయం తన దృష్టికి వస్తే దాని మీద పూర్తిగా అటెండ్ చేసి, మళ్లీ వారికి చెప్పడం, బాగా పర్యూ్యా చేయడం చేసేవారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాలూ తనవి గానే భావించేవారు. ప్రతిసారీ తనే ఫోను చేసి చెప్పేవారు. ఇదేమిటండీ, మీకు స్పీకరుగా నిముషం టైము కూడా ఖాళీ దొరకదు. మీరే ఫోను చేసి అడగటం ఏమిటండీ అనే వాడిని. తాను లోక్‌సభ స్పీకరును అని హోదా ప్రదర్శించే వ్యక్తి కాదు. హెలికాప్టర్‌లో కూడా ఇవే విషయాలు మాట్లాడేవారు. రిఫామ్స్ వస్తున్నాయి. ట్రాన్సిషన్ పీరియడ్‌లో పేదలు ఇబ్బంది పడే పరిస్థితులుంటాయి. పేదరికం పోతుందని మనం అనుకుంటూ ఉంటాం.

ఒక పక్క వ్యత్యాసాలు పెరిగి పోతున్నాయి. సంపద కొద్దిమంది చేతులలోకే పోతోంది. సమతుల్యం దెబ్బతింటోంది. సమస్యలు వస్తున్నాయి. పేదలలో పర్చేజింగ్ పవర్ పెంచడం గురించి ఆలోచించాలి. ఇలా అనేక విషయాలు చెబుతూ ఉండేవారు. ముఖ్యమంత్రిగారు విదేశాలకు వెళ్లే సందర్భంలో మాట్లాడుతూ చైనా వెడదామనుకున్నాం. డెలిగేషనులో మీ పేరు ఇన్‌క్లూడ్ చేయిస్తాను, అసెంబ్లీ కాగానే పోదాము అన్నారు. పేదవారి డెవలప్‌మెంటు గురించి, ఎంతోకన్‌సర్న్‌తో పర్యూ్యా చేసి ఆలోచన చేసే వ్యక్తి. మాకు ఎంతో ఆదర్శంగా ఉంటూ, అనేక విషయాలు చర్చిస్తూ సన్నిహితుడుగా ఉండేవారు. మా అబ్బాయి అమెరికా వెళ్లినపుడు, చిన్నపిల్లాడు ఎందుకు పంపించావు, పిల్లలు ఏవో అంటూ ఉంటారు అన్నారు. నేను విద్యాశాఖమంత్రిగా ఉన్నపుడు, పిల్లలతో ఉన్నపుడు వెంటబడి తీసుకువెళ్లి ఫోటో తీయించి, మినిస్టర్సు ఛాంబర్సు వద్దకు తీసుకువెళ్లారు. వారి సాన్నిహిత్యాన్ని గురించి చెప్పాలంటే నాకు మాటలు రావడంలేదు. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

※ ※ ※

**15 జూలై, 2002**

# శ్రీ కరణం రామచంద్రరావుకి సంతాపం

**తీర్మానంపై హోంశాఖ మంత్రి టి. దేవేందర్ గౌడ్ ప్రసంగం**

అధ్యక్షా, కరణం రామచంద్రరావుగారి యొక్క మృతి ఒక్క మెదక్ జిల్లాకే కాకుండా, యావత్తు రాష్ట్రానికే తీరని నష్టం కలుగచేసింది. మనందరికీ తెలుసు ఎంతో రాజకీయ అనుభవం కలిగినటువంటి వ్యక్తి. క్యాబినెట్‌లో అందిరికన్నా వయస్సులో చాల పెద్దవారు, సీనియర్ పొలిటిషయన్. ఆయన వ్యక్తిగా వారిని మేమంతా గౌరవంగా చూసుకొనే వాళ్లం. ఒక గ్రామ సర్పంచ్ స్థాయి నుండి కో ఆపరేటివ్, విద్యాశాఖ మంత్రుల వరకు ఎదిగారు. గ్రామీణ వ్యవస్థ నుండి శాసనసభ స్థాయి వరకు ఎంతో అనుభవం గడించారు.

వారు పంచాయితీరాజ్ మినిస్టర్‌గా ఉన్నప్పుడే ఎంతో జటిలమైన వ్యవస్థకు సంబంధించిన మాండలిక వ్యవస్థ ఏర్పాటు గురించి ప్రయత్నం చేసి, ఎంతో సునిశితంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా, అందరికీ ఆమోదయోగ్యమైన విధంగా ప్రవేశపెట్టారు. ఆ విధంగా నూతన పంచాయితీరాజ్ వ్యవస్థకు అంకురార్పణ చేశారు. పంచాయితీ, విద్యాశాఖల మంత్రులుగా పూర్తిగా తమ పనిలో నిమగ్నమై పనిచేశారు. నిర్దిష్ట ప్రమాణాలతో వారు పనిచేశారు. గత సెషన్ టైమ్ లో వారు చాలవీక్‌గా కనిపించారు.

అంతకు ముందు రెండు రోజుల క్రితం కొంతమంది శాసనసభ్యులతో మా ఇంటికి రావడం జరిగింది. ఆనాడు సభలో జవాబులు చెప్పడానికి కూడ చాల బాధపడ్డారు. ఆ రోజు మధ్యాహ్నం మెదక్ జిల్లాలోని మైనర్ ఇరిగేషన్ పనుల కోసం ఒక సెపరేట్ ప్యాకేజ్ ఏర్పాటు గురించి ఆఫీసర్స్‌తో ఒక మీటింగ్ జరగవలసి ఉన్నది. ఆ మీటింగ్‌కు తాను వస్తానని ఆయన చెప్పితే, మీరు చాలా వీక్‌గా ఉన్నారు, కావాలంటే ఇంకొక రోజు మనం మీటింగ్ పెట్టుకోవచ్చునని చెప్పాను. లేదూ నేను వస్తానని మళ్లీ ఆయన అన్నా, నేనే వద్దని చెప్పాను. అంతలోనే సాయంత్రం అయిదు గంటలకు హాస్పిటలైజ్ అయ్యారని తెలిసింది.

మొదట్లో కోలుకొంటారని బాగా ఆశగా ఉండేది. ఆరోగ్యం గురించి ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారని డాక్టర్లు చెప్పారు. మనం సైంటిఫిక్‌గా ఎంత అభివృద్ధి చెందినా, ఎన్ని ఆధునిక పరికరాలు సమకూర్చుకొంటున్నా, విధిని మనం తప్పించుకోలేం. గౌరవ ముఖ్యమంత్రిగారు, హెల్త్‌మినిస్టర్‌గారు రెగ్యులర్‌గా వారి ఆరోగ్యం గురించి కనుక్కొంటూ వారిని రక్షించుకోవడానికి ఎన్నో విధాలుగా ప్రయత్నాలు చేశారు. కాని అది దైవ నిర్ణయం. మనం ఏమీ చేయలేకపోయాం. వారిపుడు మన మధ్యలేరు. వారు చేసిన కృషి, వారి సేవ ఎల్లవేళలా జిల్లాకే కాక, యావత్ రాష్ట్రం ఎప్పటికీ మరచిపోరు. వారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసుకుంటూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.